'05

విషయసూచిక.



గ్రంథకర్త,
జానపాటి పట్టాభిరామశాస్త్రి,
అష్టావధాని,
జానపాడు, పల్నాడు తాలూకా.

నాగరఖండము

—షష్ఠాశ్వాసము—

కం॥ శ్రీయాదవరవిసృష్టన్యాయాన్యాయా! విమర్శనావసరధృతా
మేయసమవర్తికాయ! మహోయా! వరబాకరాట్పురాంకుశరాయా! ౧

కం॥ అవధారు, నైమిశక్షేత్రవసచ్ఛౌనకముఖాఖ్యధాత్రీదేవుల్
వివిధపురాణార్థవిదుండవు సూతుంగాంచి యిట్లులనిరి మునీంద్రుల్, ౨

తే॥ "యాజ్ఞవల్క్యుని పేరట నతనిపౌత్రుఁడైన వరరుచి పేరట నతనిచేత
సుప్రతిష్ఠితుఁడై కడు శోభిలెడి వినాయకుని పేరటను బుణ్యదాయకములు ౩

తే॥ తీర్థములు మూఁడుగలవని తెలియఁబలికి తనఘ! యాయాజ్ఞవల్క్యుని యాత్మజాతుఁ
డైన కాత్యాయనుని పేర నట్టితీర్థ మేలలేకుండినదియొ యూహింపఁబడదు. ౪

తే॥ సిద్ధిదంబగు తీర్థ మాక్షేత్రభూమి నతఁడె నిర్మింపకుండినయట్టివాఁడొ
నిర్మితంబయియున్నను నీవె దానిఁ జెప్పమఱచితో వివరించి చెప్పుమయ్య" ౫

వ॥ అనియడిగిన సూతుండిట్లనియె, ౬

శా॥ "ఆకాత్యాయనమౌని వాస్తుపదమం చందొక్క తీర్థంబు సు
శ్లోకంబుం బొనరించె, వాస్తుపదమంచుఁ దాని కిబ్భంగి పేర్
రాకంగూర్చి వినుండు కారణము, ఘోరంబైన భూతంబొకం
డాక్రవ్యాదులు సృష్టిసేయుడు సురల్ వ్యగ్రాత్ములై యెల్లరున్ ౭

సీ॥ బ్రహ్మసృష్టంబైన ప్రజచేతఁ బూర్వమెన్నఁడుఁ గూడ వీక్షింపఁబడనియదియు
వీక్షితంబగుమాత్ర నెడఁద బ్రద్దలుచేయు నురుభీషణాకార మొనరునదియు
రంగునఁ బదునంగొంగగుద్దలితోడఁ దులఁదూఁగు బలుకోఱ లొలయునదియు
శస్త్రాస్త్రములచేతఁ జంపశక్యముగాక పీనుఁగుమొగముతోఁ బెనఁగునదియు
మోడులట్టులఁ గడునిక్కఁబొడుచుకొన్న చెవులుఁ దలవెంట్రుకలుఁగల్గి యవనిజనులఁ
దమ్ముఁ గబళించునదియునౌ నమ్మహాపిశాచమునుజూచి యాయుధాల్వైచి రపుడు,

వ॥ అట్లువైచినను నొక్కటియు దానికిఁ దగులదయ్యె, నయ్యది యాథర్వణ
సూక్తంబుచే నమృతబిందువునం బ్రభవించి దైత్యులచేఁ బంపఁబడినదికావున వేయి
యేండ్ల పర్యంతము నట్లయుండుటయుఁ జంపశక్తులుగాక క్రుద్ధులై తదుదరంబునం
బ్రవేశించి మహాయత్నంబున నుండిరి, యంత నయ్యసురులందఱు ౯

ఆ॥ "కావ్యసృష్టమైన కడుభయంకరపుటీభూతమునకు నొకఁడె భూర్యుపాయ,
మమరవరులఁబట్టి యసువులఁదీయుటే యది తదన్యమింక ననవసరము" ౧౦

వ॥ అని యన్యోన్య మాలోచించి వివిధాస్త్రశస్త్రంబులం బ్రయోగించి కోలా
హలం బొనరించుచుండుటయు వారి యరుదెంచి యాభూతంబు నాహ్లాద పెట్టుచు ౧౧

తే॥ "నీకళేబరమునయందు నిక్కటిలెడి నిర్జరు ల్పూజలంబొంది నిన్నుఁ దృప్తి
పఱుపఁజూచెద, రటువంటిపరమపూజ యెవ్వరికిఁగూడ సిద్ధింప దిద్ది నిజము" ౧౨

వ॥ అని వాక్రుచ్చుటయు నవికల్పచిత్తంబుతో నది యిట్లనియె, ౧౩

ఆ॥ "కరమునంచి సంధి కావించి, తిద్దాని కేను నిష్టపడుదుఁ, గాని నాకుఁ
బూజఁజేయునట్టి పూరుషులంబట్టి తినుట నిక్కువంబు వనజనాభ !" ౧౪

వ॥ అనుటయుఁ జక్రధరుండు "వల్లె" యని స్వాస్థ్యంబుఁజెంది చతుర్ముఖుం
దిలకించి యాభూతంబునకు "నామంబువిధింపు" మనుటయు నతండు ౧౫

కం॥ "ఏతద్భూతము నీతోఁ బ్రీతిని "వాస్తువిది" యనుచుఁ బ్రియవచనమ్ముల్
స్మితరవంబునఁ బలుకుటచేతం దా వాస్తువనఁగఁ జెల్లెడి నింకన్" ౧౬

వ॥ అనిపలికి విశ్వకర్మ నాహ్వానించి విస్తరాన్వితంబగు పూజావిధానంబు
బోధించుటయు యాజ్ఞవల్క్యసుతుండగు కాత్యాయనుండు తద్దేవశిల్పిం గనుంగొని ౧౭

ఆ॥ "హాటకేశ్వరమున నస్మదాశ్రమ మీవిధానమునను గట్టఁదలఁపుమయ్య,
యేను సకల మెఱిఁగి వృద్ధియొనర్చెద, లెమ్ము, పోదమటకు లీల నిపుడ" ౧౮

వ॥ అని పిలుచుటయు విశ్వకర్మ హాటకేశ్వరంబునకేగి పరమేష్ఠి చెప్పినవిధంబున
వాస్తుపూజ నిర్వర్తించెఁ, గాత్యాయనుండు విశ్వహితార్థ మద్దాని శాలాకర్మాదిపూర్వ
కంబుగా సహస్రధా విభజించె, వాస్తుపదంబు తత్క్షేత్రంబున నేర్పడినవిధం బియ్యది,
యీవాస్తుపూజం జేసి మానవుండు పాపవినిర్ముక్తుండయ్యెడు, ౧౯

అజాగృహోత్పత్తి

తే॥ అట్లజాగృహాయను పేర నలరుచుండు మఱియునొక దేవతయు నందు మౌనులార !
యఖిలలోకరక్షయొనర్చు యది, తదుద్భవప్రకారంబు వచియించువాఁడ వినుఁడు,

వ॥ సకలలోకంబులు నెప్పు డజారూపంబులై వర్తించియుండెనో యప్పు
డొకరాత్రి వాని నన్నింటిని గుంపుఁజేసి సర్వభూతహితరతుండగు నజాపాలుండు
తత్స్థానంబున నుంచియుండె, నంత నాప్రదేశం బజాగృహంబని సర్వజనులచేతను
జెప్పంబడుచు దర్శనమాత్రంబున వ్యాధినాశకంబైయున్న యది, యొకద్విజుం డొక
రాత్రి యట కరుదెంచి ౨౧

సీ॥ ఎయ్యవి తమతమ యిచ్ఛవచ్చిన చోటులను హాయిగాఁ బండుకొనినయవియొ
యెయ్యవి నరుఁగు బొట్టెల స్రవించెడిరీతిఁ దిన్నగా నెమరుచుచున్న యవియొ
యెయ్యవి మృగభీతి యేమాత్రమును లేక సుఖముగా నిద్రింపఁజూచునవియొ

యెయ్యది జడతమై నెవరును దము నేమియొనరింపరని నమ్మియున్న యవియొ
యట్టియజములఁబొడగాంచి యాతఁడచటఁబురుషుఁ డొక్కరుఁడుండంగఁబోలుననుచు
ఘాత్కృతుల్సేసి కడుఁబ్రొద్దుపోవువఱకు నెవరురామిని మనమునం దిట్టులనియె, ౨౨

తే॥ "ఎవ్వరునులేక విజనమౌ నియ్యరణ్యమునను రాతిరి యివి పండుకొనవుగాన
వీని రక్షణకొఱకుఁగా నేనరుండొ వచ్చు, భయమేది శయనించువాఁడ నిచట" ౨౩

వ॥ అనిపరుండుటయు శ్రాంతుండగుటచేఁ ద్వరితంబుగనే తెల్లవాఱెఁ, గాని తచ్ఛరీరంబు కుష్ఠవిశిష్టంబగుటయుఁ గాలుతీసి కాలుపెట్టఁజాలక ౨౪

ఆ॥ ఏమికారణంబొ యిటు లకస్మాత్తుగా మామకీనతనువు మాఱిపోయె,
నేమితెగులొ యిద్ది యెఱుఁగంగఁబడదయ్యెఁ, గదలమెదలఁజాలక యిటులుంటి"

వ॥ అనిచింతించుచుండ నొకపురుషుండు వచ్చి యయ్యూథంబును దగ్గఱకుం జీఱి పరామర్శించి రోగగ్రస్తుండై పడియున్న బ్రాహ్మణుం దిలకించి ౨౬

మ॥ "ఎవరయ్యా మహిదేవ! నీవు రహిమై నేతెంచినావిందు? నా
యవనిన్ వేనికిలేవె, నీకు నెటులీవ్యాధుల్, తటస్థించె? నీ
చెవులన్ మామకమైనయాఖ్య పడుచోఁ జెప్పంబడున్ విన్ము, త
ద్రవివంశంబున నాదుజన్మ, మజుఁడన్, ధాత్రీతలాధ్యక్షుఁడన్, ౨౭

చం॥ అజములసల్పి రోగముల, నన్నిటి నొక్కెడ గుంపుఁజేసితిన్,
బ్రజలకు మేలుగూర్చుటకుఁ బాలనసేయుచునుంటి వాని, నో
ద్విజవర! తావకంబయినదేహమునంగల జాడ్య మెయ్యదో
నిజముగ నాకుఁజెప్పుకొను, నిగ్రహముం బొనరింతుఁ జెచ్చెరన్" ౨౮

వ॥ అని వాక్రుచ్చుటయు బ్రాహ్మణుండిట్లనియె, ౨౯

ఆ॥ "తీర్థసేవకొఱకుఁ దిరుగుచు నీహాటకేశ్వరమున కోజ నేగుదేరఁ
బ్రొద్దుగ్రుంకుటయును భూమీశ! యెటనైన వసతి చూచుకొనఁగవలసివచ్చె, ౩౦

చం॥ ఇచటఁ బసు ల్కానంబడుదు నెవ్వరో మానిసులుండఁబోలునం
చచలుఁడనౌచు వీనికడ నట్టెపరుండితి, దస్సియుంతు సం
కుచితకళేబరుండనయి కూరుకుఁజెంది ప్రభాతమందు లే
చి చటుకునం గనుంగొనుడు క్షిత్యధినాయక! యిట్టులుండితిన్, ౩౧

కం॥ ఎఱుఁగనొకించుకయేనియు మఱియొకకత, మేల పెక్కుమాటలతోడన్,
ధరణీశ! యేమిజరిపెదొ జరిపి మదామయముఁబాప సమకట్టుమికన్" ౩౨

వ॥ అనినవిని యజాపాలుఁ డజంబుల దిక్కు మొగంబై ౩౩

ఆ॥ "తెగుళులార! యేమితెగులుపుట్టెనుమీకు, నాదుమదల దాఁటినార లిటుల?

దీనిగూర్చి నేను వేనినిశిక్షింపవలెనో చెప్పుడు మాఱుపలుకకుండ" ౨౦

వ॥ అని పలుకుటయు నయ్యావియిట్లనియె, ౩౫

కం॥ "కోపింపకయ్యామాపై భూపా! యీదుర్నివార్యపుంబనియెడలన్,
బాపనికిదాపరించిన పాపపుఁదెగుళులనుగూర్చి పరికింపుమిఁకన్ [ముల

తే॥ క్షయముఁ గుష్ఠము గజ్జియు క్ష్మాతలేంద్ర! యంటురోగంబు, లందుమంత్రౌషధ
కాద్యములరెంటఁ బోకార్ప నలవిగాదు, బ్రహ్మశపియించెనట్లు పూర్వమున నలిగి,

ఉ॥ కావున దీనిఁగూర్చి యెదికర్జమొ యయ్యది యాచరింపఁగా
నీవ కడున్ సమర్థుఁడవు, నేరము మేమునచింప, నీధరా
దేవుఁడు చేతిమీఁదుగను దెచ్చుకొనెంజుమి యీతెగుళ్ళ నో
భూవర! యంటురోగములఁ బోయి స్పృశించిన నారకుండు నే, ౩౮

తే॥ అఖిలజంతువులును సౌఖ్యమందుపొంటె నీవు శ్రేయోభివృద్ధియై నెగడుపొంటె
మఱియు నొకమాటవచియింప మనసుపుట్టె శ్రద్ధధానుఁడవై విను క్ష్మాతలేంద్ర!

మ॥ క్షయయుం గుష్ఠము గజ్జ కొంతవడి నేస్థానంబునందుండు న
య్యాయనంబందుఁ దదీయవిష్ఠపడు ఱేఁడా! యందుఁ గాలాంతరం
బ యగుంగాక సుఖార్థులైనమనుజు ల్వాదం బిడంగూడ, ద
ట్లయినన్ వారికి సంక్రమింపఁగల దావ్యాధిత్రయం బల్లనన్, ౪౦

ఉ॥ మమ్ముల నీవువిడ్చినను మంత్రము లౌషధము ల్దిరితమ్మ వ
శ్యమ్మునజేసికోఁగలవు క్ష్మాతలనాయక! యీక్షయమ్మఁ గు
ష్ఠమ్మను గజ్జయోని వరశాపమునం బ్రభవించియుంట సా
ధ్యమ్ములుగావు లోకమున ధట్టులకేని యిఁకేమిచెప్పనా" ౪౧

వ॥ నావుడుఁ దత్పార్థివుండు బ్రాహ్మణుం గనుంగొని ౪౨

తే॥ "నిష్ఠురంబైన యీ రోగనిచయమునకు భయముపడకయ్య యింక నో బాపనయ్య!
నిన్ను రక్షించెదను గానఁ గొన్నిదినము లెదురుచూచుచునుండుమీ వీస్థలమున" ౪౩

వ॥ అనిపలికి యహర్నిశంబులు నాక్షేత్రదేవత నారాధించుచు నీలరుద్రంబుల
వల్చుటయు హోమకుండంబునుండి క్షేత్రదేవత బయలువెడలి ౪౪

తే॥ "అనఘ! త్వత్క్రియమాణమా పావనపుం బ్రభావమునఁజేసి నేనిట్లు ప్రభవమైతి,
వార్షమయ్యెనుగాన నీయభిమతంబు చెప్పికొను, మిచ్చుటకుఁగాను సిద్ధముంటి" ౪౫

వ॥ అనవుడు రాజిట్లనియె, ౪౬

తే॥ "వ్యాధిసంసర్గదోష చిహ్నవసుమతికిఁ బొసంగకుండెడిరీతి నీస్థానమందు
నీవువసియింపవలయు నో దేవి! యెపుడు, నేఁటినుత విధియింపనొనీతి యిదియ,

శా॥ తేజస్సం బ్రిజ యీమహీసురుఁడు వోలెం బాద మీనేలకున్
డాఁకింపంగనె రోగయుక్తమగు నోతల్లీ! యటులొక్కకయున్
నాకున్ దోషముసంభవింపఁగల దెన్నాళ్ళో యిటన్ వ్యాధులన్
మేఁకల్గాఁగనొనర్చియుంచుట నీఁక న్నీకేమిచెప్పంగనౌ, ౪౮

ఆ॥ అట్లు భవదనుగ్రహంబునంజేసి యీభూమిసురునిరుజయుఁ బోవుఁగాక,
నిఖిలజగమునిట్లు నీరోగముంజేయు చిట వసింపుమింక నీవు జనని!" ౪౯

వ॥ అని యిట్లు వక్కాణించిన క్షేత్రదేవత ప్రసన్నయై. ౫౦

శా॥ "ఏతత్స్థానము వ్యాధిదోషములు తేకెంతేవిరాజిల్లు, సం
ప్రీతిన్ నేను వసించు చిచ్చట సదా పేర్గాంచి కుష్ఠాదికా
న్వీతుండయ్యును భక్తితోడ నిటకున్ వేవచ్చి నన్ గొల్చు నా
పూతాత్మున్ గతరోగుఁజేసి దయతోఁ బోషింతు రాజోత్తమా! ౫౧

ఉ॥ కావున నీమహీసురుఁడు కాదన కిప్పుడలేచి స్నాతుఁడై
భూవర! భక్తితోడ నను బూజయొనర్చునుగాక, యిచ్చటన్
బావనవారియైన యొకబావి చెలంగును, దానిలోన నే
యీవిబుధుండు ప్రత్యహము నెంతయుశ్రద్ధ మునుంగుఁ గావుతన్, ౫౨

ఉ॥ దక్షునిచే శపింపఁబడి తా క్షయరోగవిశిష్టుఁడౌచు వ్యా
ధిక్షితిగోరి చంద్రముఁడు దీని రచింపఁగఁజేసి క్రుంకి వే
యక్షయుఁడయ్యెఁ బూర్వమున, నప్పటినుండియు నోవసుంధరా
ధ్యక్షుఁడ! చంద్రకూపికయటన్న ప్రథంగనె సార్థకంబుగన్, ౫౩

తే॥ కుష్ఠరోగక్షయార్థమై కుసుమశరుఁడు త్రవ్వి సౌభాగ్యకూపికన్, దాన నాడి
ఖండశిలయను దేవత నిండుభక్తిఁ గొలిచె, నితఁడును నటుచేయఁ గుష్ఠ మెడలు, ౫౪

తే॥ ఉండెవటియొండు నప్సరఃకుండమనఁగ దండితారాతితండ! యేతత్స్థలమున,
భానువాసరమునఁ గృతస్నానుఁడైనఁ దీఁటుఁబాపెడి నది యొక్కపూఁటలోన" ౫౫

వ॥ అని యనుగ్రహించుటయు నాబ్రాహ్మణుఁడు చంద్రకూపికం గృతాభిషేకుండై యాదేవి నర్చించి రాజయక్ష్మచేతను సౌభాగ్యకూపికం దీర్థమాడి ఖండశిలను దర్శించి కుష్ఠవ్యాధిచేతను భానువాసరంబునం దప్సరఃకుండంబునఁ గృతావగాహుండై విషయాత్మకుండు బుద్ధిచేతంబోలెఁ బామచేతను మాసంబులోఁబరిత్యక్తుండై యవనీశ్వరు నాశీర్వదించి ఖండశిలా క్షేత్రదేవతలకుఁ బునఃపునఃప్రణామంబు లాచరించి యభిమతప్రదేశంబున కరుగం గలిగె, నజాపాలభూపాలుండు హాటకేశ్వరులో నైక్యంబు చెందనయ్యె, నిప్పటికిని యక్ష్మకుష్ఠపామాన్వితు లావిధంబున సేవించిరేని నీరోగులగుదురు,

—: ఖండశిలా సౌభాగ్యకూపికల యుత్పత్తి :—

క॥ మునివరులార ! పూర్వము వానప్రస్థాశ్రమమున వర్తిలి యట న
న్యూనతపమాచరించెను బూనిక హారీతుఁడనెడి భూమిసురుఁడు తాన్, ౫౭

వ॥ ఆయనకు విష్ణువునకు సాక్షాల్లక్ష్మివలెఁ బూర్ణకలయను సుందరి ధర్మపత్ని, యావిడంజూచినఁ దమ్మిచూలియును దక్షిణవు కామవశుఁడయ్యెడుఁ, గామేశ్వర సందర్శనార్థ మా క్షేత్రంబున కొక్కయెడ నరుదెంచిన కామదేవుండే వివస్త్రయై జలకమాడు పూర్ణకలంగని మోహించి రహస్థలస్థమగు నొక్కచెట్టుక్రింద బ్రహ్మను ధ్యానించు యోగిసాఁ దదేకదృష్టియై, జలంబులనుండి వెలుపలి కేతెంచి ముసిముసి నగవులతో వసనంబుధరియించు పూర్ణకల సమీపమునకు మెలమెల్లఁబోయి కృతాంజలి పుటుండై ౫౮

చం॥ « వివసనవౌచు నీసరసి వేడుక నాడుచునున్న దాన వీ
వెవరవొ యేమొ కాని మదిరేక్షణ ! ప్రాణములన్ హరించుచుం
టివి, యటుగాన నేనొకనుడిన్ వచియించెద విన్మ, దేవతా
ప్రవరుల మోసగించుసుమబాణుఁడ నేను, జగత్ప్రసిద్ధుఁడన్, ౫౯

సీ॥ మద్బాణనిహతిమై మహీధరాత్మజ శూలి యర్ధాంగమునఁ జేర్చి యాడినాఁడు,
మద్బాణనిహతిమై మతిశూన్యుఁడై బ్రహ్మ కన్నకూఁతు యత్నేచ్ఛఁగలసినాఁడు,
మద్బాణనిహతిమై మఘువ యహల్యకై దొంగకంతలలోన దూఁటినాఁడు,
మద్బాణనిహతిమై మహనీయులౌ సురల్ వారిజాక్షులకాళ్ళ వ్రాలినారు,
ఇంక నరుఁడనంగఁ బంకేజముఖి ! నాకుఁ జీడపురుగ, వేఱచెప్ప నేల ?
పద, పిపీలికాదిబ్రహ్మపర్యంతము మచ్ఛరాగ్ని చేత మండఁబడెడి, ౬౦

ఉ॥ ఈవిధ మెల్లలోకమును నేను మదీయసుమాస్త్రపావక
ప్రావృతముం బొనర్పఁగ నపాంగవిలోకనపావకంబుచే
నీవు నను న్దహించుటకు నేర్పడి, తందున నాదుప్రాణముల్
పోవకమున్న తిన్న సురతోత్సవసేచన మాచరింపుమీ" ౬౧

వ॥ అనినవిని యాయువతియుఁ దద్బాణనిర్భిన్నహృదయయై యేమియుం బలుక నేరక బొట్టనవ్రేల భూమి రాయుచుఁ దలవాంచి తడవునిలువఁబడుడు నక్కృతాశనుండగు హారీతుండు తదాగమనంబున కెదురుచూచిచూచి యందందు వెదకుచు నాస్థలంబునకుఁ జని యొక్కపాదమాటున డాఁగియుండి భ్రాంతుండై బహుభాషలాడు ప్రద్యుమ్నుని వ్రీడావనతవదనయై వినుచు నిలుచున్న తనపెండ్లమును బొడగాంచి కోపంబున ౬౨

కం॥ « పాపాత్మ ! యెదిరియెఱుంగని నా పెండ్లామును భ్రమించినా విదితగురా ?
చీ పో కుష్ఠవిశిష్టుఁడవై పోకిరి ! నీదురూప మదుగంటు నిఁకన్ ౬౩

చం॥ నినుఁగని సానురాగయయి నేలను వ్రేలను రాసికొంచు ని
ల్చినయది కాని యీచెడిపె లేశముగూడ ననిష్టజల్పనం
బొనరుప, దట్టిదాని నిఁక నొల్లను నేను, శిలాకృతిన్ భజిం
చినదయి యెల్లకాల మవనింబడియుండెడుఁగాక యీకెయున్" ౬౪

వ॥ అని శపించుటయుఁ గాముఁడు కేలుమోడ్చి యిట్లనియె, ౬౫

ఉ॥ "ఎఱుఁగ నోకించుకేనియు మునీశ్వర! యీయమ నీదుభార్యయం,
చెఱుఁగకె యీపెచక్కదన మెంతయు నన్ను భ్రమింపఁజేయ నీ
తెఱఁగున మాటలాడితిని, దీక్ష్ణమకీయశరంబు లీకెపైఁ
గురిసితి, నాపె దోష మొకకొంచెముగూడ నెఱుంగ దిందుసన్, ౬౬

ఉ॥ మామకపుష్పబాణములు మర్మము ఛేదిలఁజేసియుంట నీ
రామ సహింపలేక యనురాగమునూనె నెడంద నాపయిన్
మోమును లేవనెత్తి యొకముచ్చటయేనియుఁ జెప్ప, దింతకే
యేమని శాపమిచ్చితి మునీంద్ర! పదంపడి చింతఁజెందఁగన్, ౬౭

శా॥ రుద్రేంద్రాదిమరుచ్ఛరీరముల నారూఢింపుఁబూములక్కలన్
ఛిద్రంబుల్పడఁజుండ బిట్టుబల యీసింగారి, తాదృక్షనే
క్షుద్రగ్రావముగా శపించితిటు లోకక్షోణీసురాధ్యక్ష! బల్
రౌద్రంబియ్యది, పిట్టపిల్లపయి నా బ్రహ్మాస్త్రమున్ వైచుటల్, ౬౮

కం॥ అపరాధం బొనరించిన కృపణుఁడ నే, నొప్పుకొంటిఁ, గృపమాలి ననున్
శపియింపు, మంతెకానీ, చపలాత్ముల నిగ్రహింపఁజన దెయ్యెడలన్, ౬౯

ఉ॥ పాపము ముత్తెఱంగుల విభాజ్యము, మానస మొండు వాచిలో,
నాపయి వాచికంబు, మఱియావలఁ గర్మజ, మాదిమద్వయిన్
నాపయిమోపి కొంట కొకనాఁటి కసమ్మతముండఁబోదు నా,
కీపెఱఁజెందఁ దగ్గయఘ మెన్నఁగ మానసికం బదొక్కడే, ౭౦

ఆ॥ ధర్మపత్ని నీకుఁ,ద్రైలోక్యసుందరి, మానవతి, యఘంబు మానసికము,
అట్టిదానిఁబట్టి చట్టుగాఁ దిట్టితి, పాపభీతివలదె తాపసేంద్ర! ౭౧

కం॥ విలయించు మనస్తాపమువలనను మానసిక మఘము, వాచికము కృతాం
జలివలన మాయు, స్మృతులంగల ప్రాయశ్చిత్తమునను గర్మజ మడఁగున్ ౭౨

వ॥ అనియిట్లుపలుకుటయు వెండియు హారీతుం డిట్లనియె, ౭౩

చం॥ "మదన! స్థలాంతరస్థమగుమాట వచింపకు, మన్యసంగమా
ర్థదమగు దీనమానసమ తద్ద ప్రధానము, గాన నీపెకి
య్యదియ సుశిక్ష, పెక్కునుడులాడను నేనిఁక, నీకుఁ జేతనై
నది యొనరించుకొమ్ము చను, మక్కఱమాలినమాట లేటికిన్, ౭౪

తే॥ మొదట మనమునఁ జింతించినదియె నోటఁబలుకుఁ బలికినదానినే సలుపుఁగాన
మనమె సకలార్థములఁ బ్రథమ ప్రమాణ, మందునం బూర్ణనిగ్రహ మాచరితము'

వ॥ అనిపలికి హాకీతుండు వెళ్ళిపోవుటయుఁ దత్క్షణంబ పూర్ణకల ఖండాకాకార శిలయయ్యెఁ, గుసుమాస్త్రుండు కుష్ఠవిష్టుండై నిరుత్సాహంబున వర్తిలుటయు జగంబున సృష్టినిరోధంబు వాటిల్లె, నంత వేలుపులు

సీ॥ మత్స్యకూర్మగ్రాహమకరకర్కటముఖ్యజలజంతువులజాడ తెలియఁబడదు,
సురనరోరగనిశాచరఖగమృగకీటకాదులయభివృద్ధి యాఁగిపోయెఁ,
ద్రిజగంబులందుండు స్త్రీలలో నొకతెయు గర్భంబుధరియించి కానఁబడదు,
స్వేదజంబులఁదొట్టి చినచిన్న జీవాలపిల్లలే కలవయ్యెఁ బృథివియందుఁ,
'గుసుమధన్వి యింతకుం గుశలంబుగా నున్నవాఁడొ, మృతిని గన్నవాఁడొ,
యిట్లుగాను మరల నేమిమునింగెనో, యీవిపత్తు తొలఁగు టెట్లొ యింక ౨౮

వ॥ అనిచింతించి వ్యాధిగ్రస్తుఁడై యతఁ డాక్షేత్రమందుంట గుర్తెఱింగిపోయిచూచి

కం॥ " ఏమిర కామా ! చెడుకుష్ఠామయయుక్తుండవైతి ? వకటకటా ! నీ
యామోద మేలతలఁగె? నథోముఖమునఁజూచె దేమితొందర కలిగెన్ " ౨౯

వ॥ అనియడిగి తన్ముఖంబున శాపవృత్తాంత మెఱింగి ౩౦

ఉ॥ " యద్విషయంబునం బరుసమాడి యఘంబును జేసియుంటివో
తద్వధువున్ శిలామయి యథావిధిఁగొల్వుము కుష్ఠమేదు, నా
పద్వ్రతి ! నీవుచేసినది వాచిక పాపమ, గాదు కాయికం,
బాద్విజుఁ డోర్పులేక కరమాఱడిపుచ్చినవాఁడు నిన్నిటుల్, ౩౧

తే॥ కాయికంబో మహాపాపకర్మమునను సంభవించినయట్టి కుష్ఠంబుగూడ
నీదుసౌభాగ్యకూపిక నీరమాడి యీశిలం దాఁకఁగలుగుచో నాశమొందు" ౩౨

వ॥ అనిచెప్పి వెళ్లిపోవుడుఁ గాముండు తచ్ఛిలంబూజించి పూర్వరూపంబు వడసి దానికి గుడికట్టించి జగత్సృష్టివిధానంబున దిగె,నట్లుభక్తిచేఁ ద్రయోదశి నాఖండశిల సేవించినఁ బరపురుషపరదారసంబంధాపవాదము గలుగ దని కార్తికేయుండు వాకొన్చెఁ; నట్లు కామప్రతిష్ఠితుండగు కామేశ్వరుఁ గుంకుమపువ్వంబులచేఁ ద్రయోదశివాఁ డర్చించిన నభాగ్యుండు సౌభాగ్యంబును విరూపుండు సురూపంబును బొందెదరు, పతియుక్తయు సపత్నీజనసంవృతయుఁ గళత్రసంయుతుండగు నాదేవు నట్లు కుంకుమకేసరంబులం ద్రయోదశి నర్చించిన సౌభాగ్యవతియుఁ బ్రజావతియు ధనధాన్యసమృద్ధయు దుఃఖశోకవినిర్ముక్తయు సర్వదోషవివర్జితయునై ఖ్యాతిం గాంచెడి. ౩౩

షష్ఠాశ్వాసము.

—: దీర్ఘికయను నొకపతివ్రత చరిత్రము :—

ఆ॥ అట్లు దీర్ఘికాఖ్య నచ్చట పతియొక్కఁడుండె సరసి, సూర్యు నుదయవేళఁ
జొచ్చి యందు జ్యేష్ఠశుక్లచతుర్దశి నీరమాడఁ దొలఁగు నిఖిల మఘము, ౭౪

వ॥ వర్ధమానపురవరంబునఁ దొల్లి వేదవిద్యావ్రతస్నాతుండై వీరవర్మయను నొక బ్రాహ్మణుఁడు లోకవిఖ్యాతిం గాంచియుండె నతని కొకప్పుడు ప్రజ పరిహసింపఁ దగినంత పొడవుగలిగి దుర్లక్షణంబులతో నొకబిడ్డపుట్టి యట్టిరూపంబుతోన యౌవనవతియయ్యె, ౭౫

కం॥ అతిసంశ్లిష్టశిరోజయు నతిదీర్ఘవపుస్స్థితియును నతివామనయుక్
క్షితి నవివాహ్యలు, వారల పతులకు షణ్మాసములకె ప్రాప్తించు మృతుల్, ౭౬

వ॥ అట్లు గావున నెవ్వండును బరిగ్రహింపమి నాకె విరక్తయై ౭౭

సీ॥ చాంద్రాయణంబులఁ జరియించె నెన్నియో, కృచ్ఛ్రంబులొనరించి కృశయునయ్యె,
పారాకములఁగూడ బలుశ్రద్ధఁ గావించె, సాంతపనంబుల సలిపెఁ బెక్కు,
వ్రతములనన్నింటి వరుసఁబెట్టి పొనర్చె, నియమంబులన్నియు నెఱపఁజాలె,
సత్కర్మమనఁజెల్లు సకలంబు విడువక యత్యంతనిష్ఠమై నాచరించె,
ఉగ్రతపముండియిట్టు లయ్యువిద కడకు ముసలిదేయయ్యెఁ గాని తన్ముఖవికాస
మెచ్చ గాఁజొచ్చె దినదిన మేమనందు సూరులార! నెఱా జడదారులార! ౭౮

వ॥ ఆయమ దేవర్షిమతంబువినుటకై నిత్యంబును నిలింపనాథుసభకుఁ బోయి వచ్చుచుండెడిది, కాని లేచివచ్చినపిదప నింద్రసేవకులు తదాసనంబు గడుగుచుండెడివారలు, తద్విధం బొకదిన మాపెకంటఁబడుటయు నలుకవహించి యింద్రుని దిక్కుఁ మొగంబై ౭౯

ఉ॥ "ఏమిదొసంగుగానఁబడె నియ్యెడనీకు మహేంద్ర! నాకడన్?
మామకమాసనంబు పరిమార్జితమౌటకు హేతువెద్ది? నేఁ
దామసురాలనై జరుపు దండియఘం బెదొ చెప్పవేని నీ
యామునడంతు శాపమిడి, యాఁడుదియంచుఁదలంపకీ వెవన్" ౮౦

వ॥ అనివాక్రుచ్చుటయు నింద్రుండిట్లనియె, ౮౧

ఉ॥ "ఒక్కదొసంగు గానఁబడుచున్నది నీకడ నోకుమారి, యా
యొక్కటిచేయఁబట్టియె త్వదుజ్జ్వలపీఠముమీఁద నీరముల్
చిక్కఁగఁ జల్లఁగావలసెఁ, జేకొనఁ డెవ్వఁడు నిన్నుఁ బత్నిఁగా,
నక్కట! యట్టికన్యకకు నార్తవమూరుట తప్పుగాదొకో, ౮౨

ఉ॥ ఇప్పటికేని కన్నె చెఱ యీఁగుటె యెంతయు నీకు లెస్స, యీ
త్రిప్పులకన్న నొక్క మహిదేవుని బెండిలియాడు పొమ్ము, నా
చెప్పినచొప్పు దప్పితివొ చేకుఱఁబోవదు నీకు శుద్ధి, యి
ట్లెప్పటికిం ద్వదంగమున కీయపవిత్రత యుండియుండెడిన్" ౯౩

వ॥ అనియిట్లువక్కాణించుటయు దీర్ఘకన్యక లజ్జపడి పుడమికి దిగివచ్చి వర్ధ
మానపురస్థ చతుష్పథంబుల నిలువఁబడి కుడిచేయి లేవనెత్తి యటునిటుం దిరుగుచు ౯౪
కం॥ "కులమున బ్రాహ్మణులగువా రెలమిని నను బెండ్లియాడు డెవ్వరొయొక, శే
సలిపినతపమున సగమిడి బలుభక్తిం గొలుచుదానఁ బతియగు నతనిన్" ౯౫

వ॥ అని చాటుచుండఁగని పిచ్చిదానింగా భావించి జను లాండ్రొరు పరిహ
సింపంగడంగిరి, యిట్లు కొంతకాలంబు గడవఁ గుష్ఠరోగియగు నొకజన్నిగట్టు చను
దెంచి మెలమెల్ల నాయమం బిలిచి ౯౬
ఆ॥ "పడఁతి! నేను నీదు పాణిని గ్రహియించి పెండ్లియాడువాఁడఁ బ్రీతితోడ,
నస్మదుక్తమెల్ల నత్యంతనియతిమైఁ జేయఁగలుగుదేని చేయి యిమ్ము" ౯౭
వ॥ నావుడు దీర్ఘికయిట్లనియె, ౯౮
కం॥ "భవదాజ్ఞ లేశమేనియు జవదాటక సలుపుదాన క్ష్మాసురవర! య
వ్యవధానంబుగ నను శాస్త్రవిధిం బెండ్లాడు, వలదు సందేహ మిటన్," ౯౯

వ॥ అని యిట్లుపలుకుటయు నతండు గృహ్యోక్తవిధానంబున దేవాగ్నిగురు
సన్నిధిం దత్కుమారికపాణి నిజదక్షిణపాణిచే గ్రహించె, నంతఁ గృతవివాహమంగళ
యగు నాపె ౧౦౦
ఆ॥ "ప్రాణనాథ! యేమిపనిచేయవలయునో యాలసింపకుండ నాజ్ఞయిమ్ము,
చెప్పినట్టిదెల్ల శిరసావహించి నే నిర్వహించుచుంట నిశ్చయంబు," ౧౦౧
వ॥ అనివక్కాణించుటయుఁ బతియిట్లనియె, ౧౦౨
కం॥ "అరువదియెనిమిది క్షేత్రాల్ దరిసించి మునుంగవలయుఁ దత్తీర్థములన్,
విరిబోఁడి! సాధ్యమగుచోఁ ద్వరగం గొనిపొమ్మనన్నుఁ దత్స్థలములకున్," ౧౦౩
వ॥ అనవుడుఁ బతివ్రతవల్లెయావిరయంబ ౧౦౪
సీ॥ తచ్ఛరీరమునకుఁ దగినరీతి వైశాల్య మాయానమునుగూడ నచ్చుకట్టి
చిరకాలమును జెక్కుచెదరకుండెడియంత శిల్పనైపుణ్యంబుఁ జేరిపించి
చూచువారల మనస్సులు హరింపఁగఁజాలు చక్కనికుదిరిక సంతరించి
కదల మెత్తనగుచు సౌఖ్యము నొడఁగూర్చెడి బాగైన బలు దూదిపఱుపు వైచి
వింతవింతగాను వేణువండంబులచేత డోలియొకటి సిద్ధపఱచి
పొలతలమునందు మేలైనకట్లకుఁ గొలమిఁ గీలుకొలిపి యిట్లులనియె, ౧౦౫

కం॥ "ఈ రమ్యకుటీరము నీ కై రహిఁ జేయించియుంటి, నాలస్యంబే
లారోహింపుము, శిరమునఁ జేరిచికొని యేగుదాన క్షేత్రంబులకున్" ౧౦౬

వ॥ అనవుడుఁ గుష్ఠరోగి సంతసించి భూతలంబునుండి మెల్లగా లేచి తొట్టెలోఁ బరుండుటయు నది మస్తకంబునం బెట్టుకొని క్షేత్రంబులుతిరుగుచుఁ దీర్థమ్ములమునిచిన, కొలఁది నతనియంగంబు తేజోవంతంబయ్యె, నట్లు త్రిప్పిత్రిప్పి ౧౦౭

సీ॥ బలువైన యెండదెబ్బకు వాడఁబాఱుచు మోటుదేలిన ముదిమొగముతోడ
బహుదూరగమనసంభవమైన తీపుచేతను దూలు హస్తపాదములతోడ
నతిభారవహనసంహాతిఁ గుదియంబడి నరములుసడలిన శిరముతోడ
నిడుచోటుఁబడక యెుండెడఁబడి నడక బొత్తిగ సాఁగనీని యడుగులతోడ
వేఁడినిట్టూరుపులతోడ వివశఁజేయు నిదురకన్నులతోడ నామదినెలంత
పాటుకేశ్వరమున కొక్కనాఁటి ప్రొద్దుగ్రుంకుతఱిఁ జేరఁబోయెఁదాఁగొనకుసెటులొ,

వ॥ అక్కాలమ్మున కచటు శూలారోపితగాత్రుండై శోకించుచుండు మాండవ్యుండు తత్పతివ్రతాశిరస్థ డోలాసంస్పృశ్యసంబునఁ జలితుండై బాధసహింపనోపక

తే॥ "శూలమున గ్రుచ్చఁగాఁబడి చాల బాధఁబొందుచున్నాఁడనే నితఃపూర్వమునసె
నైని గదలించి మఱికొంతబాధపెట్టుచుండె, నెవ్వఁడురా పాపిముండకొడుకు?"

వ॥ అనివిలపించుటయు దీర్ఘికయిట్లనియె, ౧౧౧

ఆ॥ "నిద్రమబ్బుతోడ నేనరుదెంచుచుఁ జూడనైతి నిన్ను క్షోణిదేవ!
యధికపాపకారి వస్పృశ్యుఁడవునైన నిను స్పృశింపవలసెఁ గనుక నిపుడు, ౧౧౨

కం॥ కొఱడున దిగవేయఁగఁబడి కఱకఱ తఱుగంగఁబడుచుఁ గటకట! యసువుల్
ధరియించియుంటివి నీతోఁబురుడగు దురితాత్ముఁడున్నె భూలోకమునన్, ౧౧౩

ఉ॥ నేను బతివ్రతన్, మగని నెత్తినిదాలిచి యంగహీనుఁ గ
ష్టానకునోర్చి తీర్థముల స్నాతు నొనర్చుచునున్నదాన, న
న్లైనను నీవు గుర్తెఱుఁగ కజ్ఞునబోలె ననుం దిరస్కృతియా
ధీనుజేసె దెందులకొ తెల్పుము మూఢమతీ! రయంబుగన్" ౧౧౪

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు మాండవ్యుండు ౧౧౫

తే॥ "నేను భవదుక్తవిధమున నిశ్చయముగ ముట్టరానట్టివాఁడను మూఢతముఁడ
నధికపాపాత్ముకుండనే యగుట కించుకయును సంశయముండ దోకలికి! కాని

తే॥ ప్రాణములు వోవునంతటిబాధనాకుఁ గలుగఁజేసెను నీపతి, కాన నతఁడు
సూర్యకిరణంబు లొడలిపై సోఁకఁగానె ప్రాణములఁబాయుఁ, దప్పదీపలుకువొకో"

వ॥ అని శపించుటయు దీర్ఘిక యిట్లనియె,

క॥ "సూర్యాంశు కిరణంబులు మా యార్యునిపైఁ బాఱి విలయ మందించెడిచోఁ
గార్యము మతిమిగులదు, సూర్యుం డెటుపొడువఁగలఁడో చూచెదనింకన్" ౧౧౯

వ॥ అని యిట్లుపలికి యా పతిసమేతయగు డోలికం బుడమిపైనుంచి యొకచోఁ
గూరుచుండుటయు నాకుష్ఠరోగి ౧౨౦

క॥ దప్పికబాధించెడినను, జప్పున నెటకేనిపో యిచల్లనిజలమీ
విప్పుడ కాని తేవలయును, దప్పక ప్రాణములువోవుఁ దడసినయెడలన్" ౧౨౧

వ॥ అనితొందరించుటయు నాయమ పానీయంబులకై యిటునటుం బరికించి
యెచ్చటం గానక యట్టియశక్తుని బులులబారిం బడఁద్రోసి దూరంబు చనవొల్లక కూ
ర్చుండి పెనిమిటిపాదంబులు స్పృశించి విలపించుచు ౧౨౨

తే॥ "తథ్యమైన పతివ్రతాధర్మ మేను జరిపియే యుంటినేని యీస్థలమునందు
నిర్మలజలంబు వెడలి యీనిమిసమున మదీయహృదయేశ్వరుని దగ దీర్పఁగాక ,,

వ॥ అనిపలికి పతిభక్తిం బురస్కరించుకొని తజ్జీవితంబు నిచ్ఛయించుచుం బాదం
బున నేలం దన్నుటయు మాండవ్యుండు చూచుచుండ స్వచ్ఛంబును స్వాదువు నగు
జలంబు బయలువెడలె, నాజలంబుల శ్రీమాతురుండగు మగండును నావిడయు స్నాన
పానాదికంబుల సంతృప్తింజెందిరి, యంతఁ గాలాతిక్రమం బైనను సూర్యుం డుదయింప
వెఱచుటయు దీర్ఘంబగు రాత్రిని విలోకించి ౧౨౪

సీ॥ ఘూకంబు లపగతశోకంబులై కూడె, లీలఁ బిశాచముల్ లేచియాడెఁ,
గన్నములొద్దువ దొంగలకుఁ గాలంబబ్బె, విటవిటీజనముల వేడ్కలుబ్బె,
స్నానాదులొనరించుసమయంబు రాదాయెఁ, బైతృకకృత్యముల్వడియపోయె,
ధర్మకర్మంబుల తలఁపులు తుదముట్టె, వ్యవహారమంతయు నడుగువట్టెఁ,
బూర్వదేవతాళి పూర్తిగాఁ జెలరేఁగె, భూమిదేవతాళిబుద్ధు లాఁగె,
దేవతాళి యట్టితీరును బిలకించి యనునిమొల్లకేగి యిట్టులనియె, ౧౨౫

తే॥ "ఏలయుదయింపవైతివో యీవుసూర్య! లోకమెల్లను నినువినా వ్యాకులితము,
కాన లోకహితార్థమై క్రమ్మఱ నుదయింపు మధ్వరములుసాఁగ నిద్ధరిత్రి ,, ౧౨౬

వ॥ అనవుడు సూర్యుండు ౧౨౭

తే॥ "ఒకపతివ్రతయాజ్ఞచే మదయమందక కిట్టులుంటిని సురలార! యేను, గాన
మీర లాసాధ్వి మ్రోలకే యేగియస్మదుదయముం గూర్చి యత్నింపుఁ డోపినంత" ౧౨౮

కం॥ ఆయమయానతిన్ శిరమునందు ధరించుచునుంటి, నన్యథా
నేయు శపించు, మేలుపమూచేసి తదంగన తాఁ బతివ్రతా

త్వాయతకీర్తియయ్యె, నటులౌటఁ దదుక్తము వేఱుసేయనే
ధీయుతుఁడే నశక్తుఁడగు, బెనన భీతిలి వెళ్ళకుంటితిన్, ౧౨౯
క॥ ప్రీతిఁ గ్రతుశతమొనరిచి ఖ్యాతింగయికొన్న వారికబ్బెడి ఫలమున్
పాతివ్రత్యముచే లలనాతతి గడియించుఫలమునకు సరియగునే ;, ౧౩౦
వ॥ అనివివరించుచుండియుఁ దేవగణంబులెల్లరు నుత్తమంబగు తత్క్షేత్రంబునకుం
బోయి దీక్షితకన్యాగ్రంబున నిలిచి ౧౩౧
ఉ॥ "భూమిని ధర్మకర్మములు బొత్తిగ నష్టములౌటఁజేసి యో
శ్రీమతి! నీవు భాస్కరు నిషేధముచేయుటఁజూడ నెంతయున్
క్షేమముగాదు, కాన సుఖకృత్యము లెప్పటియట్ల సాఁగ నా
ధామనిధిన్ మహీప్రజకు దర్శనమిచ్చి వెలుఁగనిమ్మిఁకన్ ,, ౧౩౨
వ॥ అనుటయు నాపతివ్రతయిట్లనియె, ౧౩౩
తే॥ "ప్రాణములకంటెఁ బ్రియుఁడు, నాభర్త యీతఁ
డతఁడు సూర్యోదయంబైన యాక్షణమునఁ
బ్రాణములఁ బాయఁగలఁ, డిట్లు పాపియైన
యట్టి మాండవ్యముని శాప మరయకుండ ౧౩౪
మ॥ శపియించెన్ సురలార! యెట్లిక జగచ్చక్షుస్సునుం బ్రాజ్ఞమహీ
ధ్రపుశృంగంబున నెక్కుమందు? నవలం బ్రాణేశు ప్రాణంబువో
నిపుడా జన్మము లార్జికంబులని నా కీరల్ప్రబోధించు? టీ
యుపదేశంబులతోడ నేమిపనిలే, దుండుండు కేల్మోడ్చెదన్ ,, ౧౩౫
వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు వేల్పులొక్కరిమొగ మొక్కరు చూచుకొని
శోకించుచు వినయోపేతులై ౧౩౬
మహాస్రగ్ధర॥ "ఉదయించుంగాక సూర్యుం, డుదితుఁడయినపై నోజ నీభర్త మూర్తిన్
వదలుంగా, కీవు శోకింపవలదు పతిపై వత్సలత్వమ్ముచేతన్,
బ్రదికింపన్ సిద్ధమున్నారము, మఱి యతఁ డాపంచబాణుండునా ని
ర్వదియైదేఁడుల్లలాఁడౌ, వఱలెడు తిథిసంవత్సరప్రాయ వీవై, ౧౩౭
క॥ ఈమునిశార్దూలుండును సీమంతిని! శూలవేధచే నిర్ముక్తుం
డై మహితసౌఖ్యమందును దా ముం జేసినయఘంబు దగ్ధముగాఁగన్ ,, ౧౩౮
వ॥ అనివక్కాణించి యాయమచే నొల్లెయనిపించుటయుఁ దక్షణంబ యతివే
గంబుగా సూర్యభగవానుం డుదయించె, దదంశుసంస్పృష్టుండై కుష్ఠరోగి మర

ణించియు విబుధకరస్పర్శంబున మరలలేచి పంచవింశతివర్షప్రాయంబున రెండవమన్మథుండునాఁ గనంబడియె, దీర్ఘికయు సాక్షాచ్ఛంభునిచేతనే స్పృశింపఁబడి ౧౩౯

సీ॥ అదితినందనయోషి దనవద్యతమశోభ నవ్యసౌవసులక్షణములతోడఁ
పరిపూర్ణచంద్రబింబము గేలి సేయుచు ముద్దుగారెడి లేఁతమోముతోడఁ
కరికుంభములతోడఁ బరిహాసమాడెడి రమ్య పీన పయోధరములతోడఁ
పద్మపత్రముల శోభను జేరలకుమించి కళలూరు కాటుకకనులతోడఁ
పిడికిటం బట్టఁదగిన నెన్నడుముతోడ డంబువహియించు గౌరవర్ణంబుతోడఁ
గాంచువారల మనముహరించుకొనుచుఁ బదియునైదేండ్లవయసుదై యెదుటనిలిచె,

వ॥ అంత నగరనరులు మాండవ్యు శూలాగ్రంబునుండి దింపి హర్షంబున ౧౪౧

ఆ॥ "త్వత్సమీరితం బతథ్యంబుగాకుండ సలిపినాము, మాటనిలిపినాము,
మృతినిగన్నకుష్ఠి బ్రతికించి పరువంబు గూర్చినాము, కోర్కె తీర్చినాము, ౧౪౨

కం॥ మాదర్శనంబు వ్యర్థముగాఁ దలఁపఁ దటస్థపడదు, కావున నీవి
ష్టైదేనియుఁ గాంక్షింపుము, కాదన కీఁగల మదెట్టికాంక్షితమైనన్ ,, ౧౪౩

వ॥ అనివచించుటయు మాండవ్యుండిట్లనియె, ౧౪౪

ఉ॥ "ఈరిదు వాంఛితంబు గ్రహియింతునుగాని సుపర్వులార! నన్
గూరిచి యీకృతాంతుఁ డొకకొంత వచింపఁగనున్న, దేమనన్
ధారుణిలోన నెవ్వరెవి తా రొనరింతురొ పుణ్యపాపముల్
వారలు తత్ఫలంబు గుడువం దగియుండుట నిశ్చయంబయా, ౧౪౫

క॥ కొఱమున వేయఁగఁబడుటకు జరిపినఘోరాఘ మెద్ది? సత్వర మసువుల్
దొరఁగక వ్యథనొందుచు నీకరణిని వసియించుటకును గారణ మేమో?" ౧౪౬

వ॥ అనియడుగుటయు యముండు ౧౪౭

చం॥ "తొలిజని బాల్యమందుఁ గడుధూర్తుఁడవై యొకకొంగఁ దెచ్చినీ
వలఘుతరంపుశూలమున నయ్యది హాయన గ్రుచ్చియుంటి, వీ
కొలకయు శూలఘాతమునఁ గూలఁగనైనది యిప్పు డిట్టు, ల
వ్వలుఁగును నప్డు ప్రాణములుపోవక శూలమునందుఁ గుందదే" ౧౪౮

వ॥ అని వాక్రుచ్చుటయుఁ గోపఘూర్ణితలోచనుండై మాండవ్యుండిట్లనియె, ౧౪౯

ఉ॥ "ఈయధమాపరాధమున కింతటిదండనమున్ విధింతె దు
ష్టా! యమ! తత్ఫలంబుగ రసాస్థలి శూద్రకుఁబుట్టు, మెన్నఁడా
[illegible]లోపల మహాఘమొనర్చినవారుగూడ నా
[illegible] శాస్త్రములు గారు పాపమ్ములకున్" ౧౫౦

వ॥ అనిశపించి వెళ్ళంబోవుటయుఁ గ్రతుభుజులు నడుమ నొదవ వడంకుచు ౧౫౧

కం॥ "భగవానుఁడ! యీయంతకుఁ డనఘా కృతాపరాధుఁ, డంతకె శాపమ్రిం
డుగ శపియించు టన్యాయము, నుపశమించి వరంబు గొనుము మాకలన నీకన్" ౧౫౨

వ॥ అనిప్రార్థించుటయు మాండవ్యుండు వెండియు నిట్లనియె, ౧౫౩

శా॥ "నానోటం బలుకంగ బడ్డనుడి యేనాఁడున్ వృథాగా, వటుల్
గానన్ ధర్మసనాథుఁడు న్నృపతిగర్భంబునం బుట్టుచే
నూనం, బైనను మానుషాకృతుఁడగుచుం గొన్నాళ్ళ శేతత్త్వవి
చీనంబైన స్వధర్మరాజపదమున్ సేవించుఁ దాఁ గ్రిత్నుఁడున్. ౧౫౪

క॥ ఈసుక్షేత్రమునన దిగ్వ్యాసు వచనపటిమ నిక్కపు భజియించును గా,
కాసర్వేశ్వరుకృపచే వాసిం ద్వాపరలోనె మృత్యువశుఁడయ్యెడుఁ దాన్; ౧౫౫

కం॥ నాకు వరంబీవలెనని మీకుం గలదేని నామమెయితోడఁ జిరం
బాకలితమైనశూలిక ప్రాకటముగహింసంబుగలిగి పరఁగెడుఁ గాతన్" ౧౫౬

వ॥ అనినవిని దేవతలు మాండవ్యునుద్దేశించి ౧౫౭

కం॥ "ఏతచ్ఛూలము నెవ్వఁడు ప్రాతఃకాలంబునందు భక్తి స్పృశించున్
ధూతాఘుఁడగుచు వాఁ డీభూతలమున దేహయాత్ర పొనరుపఁగలుగున్" ౧౫౮

వ॥ అనిపలికి భర్తృయుక్తయగు పతివ్రతదిక్కు మొగంబై ౧౫౯

కం॥ "నీవును వరవర్ణినియో! మావలన వరంబొకండు మానక కొను, నీ
భావము వెలిపుచ్చినచోఁ గావలసిన దిప్పుడె తప్పకయ యీఁబడెడిన్" ౧౬౦

వ॥ నావుడుఁ బతివ్రతయిట్లనియె ౧౬౧

కం॥ "నా పెనిమిటి దగదీర్చుటకై పదమున నేలఁదన్నినట నొకగర్తం
బై పానీయమునిడియెను, నా పేరట నదియె పుణ్యనదమగుఁ గాతన్" ౧౬౨

వ॥ అనియిట్లు కోరుకొనుటయు నిర్జరులు ౧౬౩

కం॥ "ఇదిమొదలీగర్తము పుణ్యదమై మహిఁ దీర్ఘికాఖ్య నలరారు మఱ
వ్యుదయమునఁ దీని బవిత్రపుటుదకములం దాడువారి యుర్వ్యఘము మణఁచున్ ౧౬౪

కం॥ రవి కన్యనుండఁ బంచమిఁ దవిలి యపుత్రకులు వచ్చి తత్తీర్థమునం
దవగాహనమొనరించినఁ బువ్వుబోఁడి! సపుత్రులగుచుఁ బొలిచెద రంతన్" ౧౬౫

వ॥ అనిచెప్పి స్వర్గమునకు వెళ్లిపోవుటయు

సీ॥ రత్నవంపుగనులతో రమణీయతరములై చెలువారు భూమిభృచ్ఛృంగములను
జల్లజల్లగవీచు పిల్లగాడ్పులకు నెలవైన ఘన నదీపులినములను

మల్లికా చాంపేయ మాలతీముఖర ప్రసూనపూరిత మహోద్యానములను
శుకపికారావ విస్ఫురణఁ జెన్నొందుచు విభ్రమంబునుఁగొల్పు విపినములను
జేరి నూతనమన్మథాకారుఁడైన మగనితోఁ గూడ నేప్రొద్దు మనసు దీర
రతులఁ దేలెఁ బతివ్రతారత్నమైన కల్కి రికా మోహ ధృతరత్న దివ్యభూష, ౧౬౭

వ॥ అంతఁ గొంత కాలంబునకుఁ బశ్చిమవయస్సు ప్రాప్తించుటయుఁ బతియుం దానును నాత్మీయంబగు తత్తీర్థంబున సేవించుచుఁ దత్తోయంబుల న కాయంబుల వదలి బ్రహ్మలోకంబునకరిగిరి ,, యని యిట్లువక్కాణించుటయు శౌనకాదులు ౧౬౮

—♦ మాండవ్యమహామునిని గొల్లవాండ్రు కొఱతవేయుట ♦—

తే॥ " మునివరేణ్యుఁడు, నత్యంతముం దపస్వి, యట్టిమాండవ్యుఁ డెవనిచే నకట! యట్లు
కొఱతవేయంగఁబడె? నింతఘోరశిక్షనంద నేయపరాధంబు నాచరించె? " ౧౬౯

క॥ అనియడిగిన సూతుండిట్లనియె, ౧౭౦

కం॥ ఆ మాండవ్యమునీంద్రుఁడు తా ముం దీర్థాటనంబు దలపడి యొకచో
నీమహితహాటకేశ్వరసామీప్యమ్మునకువచ్చె శ్రీద్ధాన్వితుఁడై, ౧౭౧

వ॥ అట్లువచ్చి విశ్వామిత్రీయంబను విశ్రుతతీర్థంబున భాస్కరుంగూర్చి వ్రతస్థుండై విభ్రాట్టను సూక్తంబును జపించి పితృతర్పణంబుఁ జేయుచుండుటయు నొక తస్కరుం డొకగొల్లని ద్రవ్యంబు హరియించి జనులు తఱుముకొనివచ్చుచుండఁ బరువెత్తివచ్చి మౌనవ్రతమూనియున్న యమ్మునిసత్తము నగ్రంబునఁ బడవైచి గుహాంతరంబునం బ్రవేశించె, నింతలోపలఁ దల్లోప్త్రంబునకై వాని వెన్నంటిన జనంబులాయన యగ్రమందున్న యద్ధానివీక్షించి ౧౭౨

తే॥ " హస్తమందున నొకలోప్త్రి మమరఁబట్టి యీపథంబున నొకచోరుఁడేగుదెంచె,
నిచటుండి మఱెచ్చటి కేగినాఁడొ శీఘ్రముగమాకు బాపఁడా చెప్పవయ్య,, ౧౭౩

వ॥ అనిపలుమాఱు ప్రశ్నించినను మలిమ్లుచుండు బిలంబునందుండుట యెఱింగియుఁ దక్షిణితంబుఁ గాపాడుచు మౌనవ్రతంబూని పరచింతాపరాయణుండై యుండు నాప్రాజ్ఞుఁ డొకించుకయు మాఱుపలుకమికిం గినిసి యాగొల్లలెల్లరును

తే॥ " వాస్తవముగ మదీయమౌ వస్తు వెత్తుకొని యిటుల్చను దెంచిన కూళవీఁడె,
మనము వెన్నంటివచ్చుట మాఱుపలుక నెదియుఁ దోఁపక మునివేస మేసినాఁడు,,

వ॥ అనితూలోచించి దురాత్ములై యవిచారంబుగా వనాంతరంబునకుం గొనిపోయి శూలంబునం బడఁద్రోసిరి, దోషహీనుండును బుద్ధిమంతుండును నగు నమ్మునికిఁ బూర్వకర్మవిపాకంబునం జేసి కఠినంబగు దండనంబు సంభవించుటకుం దు కారణం బియ్యదియని యిట్లు తెలంగించిన విని వెండియు నమ్మహార్షులు ౧౭౪

యముండు దాసీగర్భంబునం బ్రభవించుట *—

కం॥ "మాండవ్యునిశాపంబుననుండి విముక్తుండుగా మహోద్దండుండా
దండధరుం డెవ్విధిఁ దపముండుచు ధ్యానంబుచేసెనో చెప్పుమయ్యా!" ౧౬౬
వ॥ అని పృచ్ఛఁజేయుటయు సూతుండు వెండియునిట్లనియె, ౧౬౭
శా॥ "మాండవ్యుండు శపింప దుఃఖయుతుఁడై మార్తాండసూనుం డట
న్జండీనాథున కాలయంబు పరల న్గట్టించి యవ్యగ్రచి
త్తుండై పుష్పసుగంధధూపముల సంతుష్టాత్మఁగావించు చు
ద్దండం బైనతపంబు సల్పసలుపం దచ్ఛూలి ప్రత్యక్షుడై ౧౬౮
వ॥ వరంబడుగుమనుటయు నతండు ౧౭౦
శా॥ "నే నోయీశ! స్వధర్మమందు మనుచు న్నిర్దోషినైయుండఁగా
మౌనీంద్రుండు నమర్షపూరితుఁడునై మాండవ్యుఁ డుగ్రుండ్వైభవా
యోనిం బుట్ట శపించె, జ్ఞాతిజనము ల్యుద్ధంబున న్బ్రమంద న
న్యానంబా వ్యథగూడఁ గల్గునఁట, యయ్యో! యేమిచేయంగనౌ, ౧౭౧
ఆ॥ శూద్రయోనిఁబుట్టి శోకింపకుండంగఁ గరుణతోడ నన్నుఁ గావవలయు,
నందుకొఱకె నిన్ను నాశ్రయించినవాఁడ, నంబరీకృతాశ! యఘవినాశ!" ౧౭౨
వ॥ అని యభ్యర్థించుటయు భగవానుండిట్లనియె, ౧౭౩
ఆ॥ "అమ్మునీంద్రువాక్య మన్యథాయొనరింపఁ దరముకాదునాకు ధర్మరాజ!
కాన నీవు శూద్రగర్భంబునం బుట్టి జ్ఞాతిజనులవధయుఁ గాంచవలయు, ౧౭౪
ఆ॥ శూద్రకులమునం బ్రసూతుండవయ్యును బుత్రపుత్రికలను బొందవీవు,
జ్ఞాతిజనవధంబు కనులారఁ గాంచియు నుమ్మలికము నొందకుండఁగలవు, ౧౭౫
చం॥ వలదని నీవు చెప్పినను వారు త్వదుక్తము నాలకింప, రం
దులకె సపిండనాశనము దుఃఖకరంబయి కానుపింప, ద
ట్లిలపయి నూఱువత్సరము లీవు జపుస్యుఁడై వసించి య
త్యలఘుతరంపుధర్మమున నాస్థవహించి చెలంగు దెంతయు న్, ౧౭౬
తే॥ సర్వదా పాపకర్మము ల్జరుపుకొనుచు శ్రద్ధలేకయయున్నను జ్ఞాతిజనుల
మేలుకై యుపదేశము ల్చాలఁజేసి వర్షశతపూర్తియగుటయు వసుధ రోసి
బ్రహ్మద్వారమునుండియు బ్రహ్మధ్యానమున వదలి ప్రాణంబులు త
ద్బ్రహ్మమున నైక్యమొందెదు బ్రహ్మదిసుపర్వులెల్ల బాగనియనఁగ న్" ౧౭౭
వ॥ అని యిట్లువాక్రుచ్చి భగవానుఁ డదర్శనంబుఁ జెందుటయుఁ బరేతరాట్టు
వ్యాసునివలన దాసీగర్భంబునం బ్రభవించి విదురరూపంబునఁ బృథివీస్థలం బలంకరించె

—♦ మరణించిన విప్రబాలకుఁడు మరలజీవించుట ♦—

హాటకేశ్వరంబునఁ దొల్లి యుపాధ్యాయుం డను బ్రాహ్మణుండు కశ్యపాన్వ
యాభరణంబునా జనించి వేదవిద్యాపరాయణుండై వర్తిలుచుండుటయు నపరవయ

సునం దతని కొక యాత్మజుం డుదయించి తలిదండ్రుల దాటరాని దుఃఖసాగరంబునం
బడఁద్రోసి పంచమవత్సరంబునన పంచత్వంబునొంద నయ్యవనీసురుండు హాయని వాపో
వుచు యమునిపై నలిగి హస్తంబున నంబువులఁ బట్టి ౧౮౯

తే॥ ‟నను నపుత్రకుఁగావించెఁగనుక దుష్టుఁడైన యముఁడు నపుత్రకుం డగునుగాక,
యన్యదేవతలకుఁబోలె నతని కిలను బూజ నైవేద్యమును లేకపోవుఁగాక, ౧౯౦

తే॥ అతని నామంబుసహిత మియ్యవనిజనము లొక్కమాఱును గీర్తింపకుంద్రుగాక,
ప్రొద్దుపొడుపునఁ దన్నామమును స్మరింపఁ గార్యవిఘ్నంబు వాటిల్లుఁగాక ప్రజకు”

వ॥ అని శపించుటయు జముండు చింతించుచుం దాతపాలికిఁ బోయి ౧౯౨

శా॥ ‟నాధర్మంబున నేను వర్తిలుదు, నన్యాయంబునా నెట్టిదో
బోధింపంబడియుండ, దట్టులయినన్ భూదేవుఁడొక్కండు స
క్రోధుండై శపియించెనన్నుఁ, గను మీఘోరంబు నోభారతీ
నాథా! కావున నీదుశాసనము నీనాఁడే విసర్జించెదన్, ౧౯౩

తే॥ మున్ను మాండవ్యముని శాపమునను జేసి యుద్భవించితి నల శూద్రయోనిలోనఁ
బ్రస్తుత మపుత్రకుఁడఁ జేయఁబడినవాఁడఁ, బూజనీయుండఁ గాకుండఁబోయినాఁడ”

వ॥ అనిచెప్పుకొనుచుండుటయుఁ దత్కాలోచితంబుగా శతక్రతువిట్లనియె, ౧౯౫

ఉత్సాహము॥ ‟వాగధీశ! త్వన్నియోగవర్తియౌటఁజేసి బ
ల్బాగుగా వచించినాఁడు పాకశాసనుండుతాఁ,
బ్రాగుపార్జితాఘవశత బాల్యయౌవనాదులన్
వేగ వధ్యులౌను జనము, వింతయేమి యిందుకున్, ౧౯౬

తే॥ మర్త్యలోకంబునం దెల్లమానవులు నవశ్య మీసమయంబున వర్తిలుదురు,
అందుకై కాదె ధర్మరాజాఖ్యయిడితి వీవు సమమిత్రశత్రుఁడౌ నితని కార్య! ౧౯౭

శా॥ కాలాకాలవివేచనంబు సలుపంగాఁబోక తత్తత్కృతా
ఖిలాఘంబుల లెక్కవేసి యెవఁడే వేళన్ వధార్హుండొ యా
వేళన్ వానిఁ ద్రుంచుచుంటు విధిగా విప్రార్భకుం జంపు టిం
కేలాతప్పగు? దోషియేలయగుఁదా నీతండు చర్చింపఁగన్, ౧౯౮

కం॥ కావున బాగుగ యోజనగావించి యితండు దోషకలితుఁడుగాన
ట్లీవ విధింపు ముపాయము తావకమగుశాసనంబు తల ధరియింపన్” ౧౯౯

వ॥ అనినవిని బ్రహ్మదేవుండు ౨౦౦

తే॥ ‟బ్రాహ్మణోత్తముఁడిడిన శాపంబు ద్రిప్ప నాకుమాత్రము వశమౌనె నాకనాథ!
యెడఁదయోజించి సదుపాయమెదొ వచింతుఁగూరుచుండుఁడు మీరిందుఁగొంతతడవు”

వ॥ అని సమాహితుండై కూర్చుండి కొంతతడవు ధ్యానించుటయు భయంక
రంబులగు వాతగుల్మకఫా ద్యష్టోత్తరశతజాడ్యంబులు సశరీరంబులై చనుదెంచి ౨౦౨

ఆ॥ ‟ఎందుకొఱకుమమ్ము నీవు సృజించితో యాలసింపకుండ నాజ్ఞయిచ్చి
దేవ! తావకీన దివ్యపదంబుల సేవనంబు కరుణ సేయుమయ్య” ౨౦౩

వ॥ అని విన్నవించుకొనినఁ జతుర్ముఖుండు ౨౦౪

క॥ "చనుఁ డవనికి శీఘ్రంబుగ, మనుఁ డచ్చట సంశయంబు మదినుంపక యా
యినతనయుముదల మానవతనువులలోఁ జేరియుండఁ దలఁపడుఁ డింకన్" ౨౦౫

వ॥ అనివక్కాణించి యధోముఖుండైయున్న ధర్ముం బొడగాంచి ౨౦౬

ఉ॥ "ఈ సకలామయంబులు మదీరితముగ్ శిరసావహించి నీ
చేసెడి యెల్లచేఁతలను జేయుచునుండును సహ్య, మాయువుల్
బాసినయట్టిమానవులపజ్జను వానిన పంపుచుండు, మీ
మోసముచేత నవ్వి పొరిపుచ్చెనటంచుఁ దలంత్రు భూజనుల్, ౨౦౭

క॥ లోకాపవాదమంతయుఁ బ్రాకటరోగములపైని బడుఁగాని నినున్
సోఁక దొకించుకయేనియు, నీకృత్యం బెప్పటట్ల నెఱవేఱు నొగిన్, ౨౦౮

క॥ నాయానతి తలఁదాలిచి నీయుద్యోగంబునీవు నెఱవేఱుచు హా,
మ్మోయము! హంతకుఁడితఁడని యేయవనీజనుఁడుగూడ నిం కనఁడు నినున్, ౨౦౯

వ॥ అని వారుచ్చుటయు వ్యాధులందోడ్కొని స్వలోకంబునకరిగె ౨౧౦

చ॥ "అనఁ గుఁడుచిత్రగుప్త, నతఁ డాజ్ఞయొసంగినవారి ప్రాలకున్
వడిఁజని తచ్ఛరీరముల వాసముఁ జేసి వధింపుచుండుఁ, డ
ప్పుడమిని హాటకేశము పుణ్యపుక్షేత్రమునందు నే నొక
ప్పుడు శివలింగము న్నిలిపి పూజయొనర్చినవాఁడ భక్తిమై ౨౧౧

ఆ॥ అఖిలకలుషహారియైన తల్లింగంబుఁ గల్యమందలేచి కాంచుజనుల
వదలి దూరమంద వర్తింపుచుండుఁడీ తెగుళులార! నేను వెలుపరీతి" ౨౧౨

వ॥ అనిబోధించి బ్రాహ్మణవేషధారియై బ్రాహ్మణబాలుం దోడ్కొని తన్మం
దిరంబున కరుగుటయు నుపాధ్యాయుండు సంతోషంబుతో సకళత్రంబుగా హరికుమార
యని యెదురేగి కౌఁగలించుకొని కనుల నీళ్లు గార్చుచు శిరంబుమూర్కొని ౨౧౩

చ॥ "యమపురినుండి యెప్పగిది నాగతుఁడైతివిరా కుమార! యీ
క్రమమున నెంతగట్టిఁడును గ్రమ్మఱిరాఁ గనియుండ, నింద్రజా
లమొయిది, దృష్టిదోషమొ, కలంగనినాఁడనొ యేమొ, నీదుపా
ర్శ్వమునను దివ్యతేజమున వర్తిలు విప్రుఁడెవండొ చెప్పుమా" ౨౧౪

వ॥ అనియడిగినఁ బుత్రుండిట్లనియె, ౨౧౫

ఉ॥ "ఈయన యంతకుండు, కరమేర్చుచునుంటివి నీవటంచు న
త్యాయతమౌకృపన్ మహీసురాకృతిఁ దాలిచి తా స్వయంబుగా
నీయిలు సేరవచ్చె, మరణించినన న్గొనితెచ్చియిచ్చె, నో
నాయన! శాపమోక్షణమొనర్చి సమాదరణంబు సేయవే, ౨౧౬

వ॥ అనివాక్రుచ్చుటయు బ్రాహ్మణోత్తముండు యమునకు నమస్కరించి ౨౧౭

తే॥ "ఇపుడు నాజన్మసాఫల్య మెనయనయ్యె, జీవితముగూడ నిపుడు సుజీవితంబు,
నడసినటువంటివాఁడు కను మగుడఁబడయుకంటె వేఱైనభాగ్య మొకండుగలదె"
వ॥ అనినవిని యాతనికొమరుండు ౨౧౯
కం॥ "నీవు సహపుత్రకుఁడవయి కావలసినయంతముదము గాంచితిగానన్
వైవస్వతుని సపుత్రకుఁగావింపుముజనక! పూర్ణకరుణామతివై" ౨౨౦
వ॥ అనుటయుఁ దండ్రియిట్లనియె, ౨౨౧
తే॥ "హాస్యమున నేనుబలికినయట్టిమాటగూడ సనృతంబుగా, దింకఁ గొడుకుమృతికి
గోడుమని యేడుచుచుఁ గిన్క నాడినట్టి బాకు నెట్టు లబద్ధమౌరా కుమార! ౨౨౨
ఉ॥ కావున నీకృతాంతునకుఁ గల్గఁడుపుత్రుఁడు దేవయోనిలోఁ,
గావలెనన్న నింక నరకామినిగర్భమునన్ జనించు, స
ర్వావనికిం బ్రభుండునయి యాతఁ డొనర్చెడి రాజసూయమున్,
వేవచియింప నేమిటికి విన్ము తదీయకరిష్యమాణమున్ ౨౨౩
కం॥ హయమేధపురోగములౌ నయములఁ బెక్కింటిఁజలిపి యాత్మజుఁ డుదయం
బయి చేయందగు పనియంతయుఁ బూర్తియొనర్చుఁ దండ్రి తరియించునటుల్ ౨౨౪
ఆ॥ పూజ్యతయును లేకపోవుఁగాకయటంచు నింకనొక్కశాప మిచ్చియుంటి,
దానిఁగూర్చికూడఁ దనయా! వచించెద, వినుము సావధానమనసుఁడగుచు, ౨౨౫
కం॥ శ్రుతి మర్త్యమంత్రముల నర్చితుఁజేతురుగాని తక్కత్రిదశులఁబోలెన్
శ్రుతిమంత్రంబుల నీపితృపతిపూజం జేయ రెట్టిపట్లను మనుజుల్" ౨౨౬
వ॥ అని యిట్లువక్కాణించుటయుఁ బుత్రుండు ౨౨౭
కం॥ "తక్కంగలవేల్పులతో నక్కటి నా కొక్కయింతయైనసులే, దీ
దక్కినపుంబతిప్రతిమను జక్కఁ బ్రతిష్ఠించి పూజసల్పెద నింకన్, ౨౨౮
ఆ॥ భవదనుగ్రహంబు పరిపూర్ణముగనున్న మానవీయవరా విధానమునసె
మానవీయమైన మంత్రింబులే పఠించుచుఁ దదర్చనేతుఁ, జూడుతండ్రి!" ౨౨౯
వ॥ అని "సుగంధఃపంథా" యను మంత్రంబును జపించుచు నర్చించుటయు
యముండు ప్రసన్నుండై హర్షగద్గదస్వరంబున నుపాధ్యాయునితో నిట్లనియె, ౨౩౦
కం॥ "నను దొట్టివేలుపులదర్శన మెప్పటికిని వృథాగ సంప్రాప్తముకా,
దనఘాత్మ! యేదియొయొక ఘనవరముం గోరుకొనుము కాదన కిత్తున్" ౨౩౧
వ॥ అని నొడువుటయు నతండు ౨౩౨
కం॥ "భవదీయవిగ్రహంబును దనిలి ప్రతిష్ఠించె నాదుతనయుం డిచటన్,
రవినందన! పూజితమై యవని నభీష్టంబునిడిన నది సార్థకమౌ, ౨౩౩

ఉ॥ కావున నొక్కయబ్ద మధికంబగుభక్తిని బంచమీతిథిన్
దావకమైన తత్ప్రతిమ దైవతబుద్ధి భజించుమానవుల్
జీవములుండుదాఁకను గృశింపఁగఁజేసెడి పుత్రదుఃఖమున్
గ్రేవకుఁజేరనీక కడుఁబ్రీతిమనంగ వరంబొసంగవే'' ౨౩౪

వ॥ అని వేఁడుకొనుటయు నతం డవ్వుఁగాకయని యాత్మీయలోకంబునకరిగి తన మహోద్యోగంబునఁ దాఁబ్రవేశించె, భూసురడింభకుండు గొప్ప కోవెలం గట్టించి తన్మధ్యంబున దండధరుం బ్రతిష్ఠించి పూర్వోక్తమంత్రంబునన పూజించి పౌత్రులంగూడఁ బడసి బహుకాలంబునకుఁ బంచత్వంబునొందెఁ, బంచమీదినంబున నెవఁ డీకథఁ బఠించు వానికిఁ బుత్రదుఃఖంబు లేకుండెడి''నని యిట్లు పాఱుచుప్పుడు మహర్షులిట్లనిరి,

—♦ యుధిష్ఠిరోపాఖ్యానము ♦—

కం॥ ''యమునికి మానుషవిగ్రహుఁ డమలగుణుం డుదయమందెనని చెప్పితి, వ
య్యమరవరేణ్యునకుం బ్రియతముఁడై యెవ్వండుగలిగె దయ నుడువఁగదే'' ౨౩౬

వ॥ అనియిట్లు ప్రశ్నించిన సూతుండు ౨౩౭

కం॥ ''అతనికిఁ బాండుక్ష్మావిభుసతిగర్భమునను జనించె సత్పుత్రుఁడు, త
త్క్షితిపతి యుధిష్ఠిరాఖ్యను బ్రతిగానక యఖిలభూమిభరము వహించెన్, ౨౩౮

వ॥ మఱియు నతండు శౌర్యాతిరేకంబున సకలక్ష్మాపాలురవలనను గప్పంబు పుచ్చుకొని సంపూర్ణదక్షిణంబగు రాజసూయం బొకండును ధరయంతయుం దురగంబును జరింపఁజేసి యశ్వమేధంబు లైదును గావించి సద్గతిం బొందె, నొక్కఁడైనను దయకుఁబోయి పిండంబువేయునుగానఁ బడసినఁ బెక్కండ్రుకొడుకులనే పడయవలయుఁ, జేసిన నశ్వమేధంబునే చేయవలయు, వేసిన నల్లయెద్దునే వేయవలయు, బ్రాహ్మణానుగ్రహంబునఁ బుత్రవంతుఁడైనందులకుఁ దత్పుత్రుఁ డనేకాశ్వమేధయాగంబు లాచరించుటం జేసి శ్రీద్ధదేవుండు తన్నుఁ గృతకృత్యుంగాఁదలంచుకొనియెఁ, గన్నబిడ్డకొడుకులఁ గనవలయుఁగాని వంశముద్ధరింపలేనివారి నెంతమందిని గన్న నేమి, తొల్లి బృహత్కల్పంబున వసుసేనుఁడనునొకరాయుడయఁ డానర్తదేశంబునుబాలించుచు

—♦ అన్నోదక దాన ఫల ము ♦—

సీ॥ సమధికాప్తైశ్వర్యసహితుఁడై మహితుఁడై యఖిలభోగంబుల ననుభవించె
గజవాజిరథపత్తికలితుఁడై లలితుఁడై యరులకు దుర్భేద్యుఁడై రహించె,
విజితాఖిలద్విషద్వీరుఁడై ధీరుఁడై నిఖిలేంద్రియంబుల నిగ్రహించె,
ధర సాటిలేని వదాన్యుఁడై మాన్యుఁడై సంచితమఖిలముం బంచిపెట్టె
గ్రహణసంక్రాంతిముఖపర్వకాలములను వజ్రవైడూర్యమౌక్తికవ్రజముచేత
భూనిలింపుల కభిషేకము లొనర్చి కరులఁ దద్ద్వారసీమలఁ గట్టిపెట్టె, ౨౪౦

వ॥ కాని సులభంబుగాఁదలంచి యన్నోదకంబులమాత్ర మొక్కఁనికేని యొసంగక చిరకాలంబు ధరాతలంబుం బాలించి కొడుకులకొడుకులంగూడఁ బొడగాంచి కాలధర్మంబునొందుటయు నంతఁ నతని తనూజు సత్యసేనుఁడనువానిఁ దద్రాజ్యంబునకుఁ బట్టంబుగట్టిరి. వసుసేనుండు తాసలిపిన దానధర్మంబులవలన స్వర్గంబునకుఁ బోయి దివ్యాంబరధరుండును దివ్యరత్నవిభూషితుండునునై విమానశ్రేష్ఠం బధిరోహించి సకలలోకసంచారంబును జలుపఁగలిగెంగాని యాఁకలిదప్పికలచేమాత్ర మత్యంతచింతనొందవలసినవాఁడై వాఁడుబాధింపబడకుంజంబుతో నెటు చూచినను నన్నభక్షకులుగాని యుదకపాయులుగాని యన్నోదకంబులుగాని కానరామిని సహస్రాక్షుపాలికింజని మొగంబువ్రేలవేసికొని ౨౪౧

ఉ॥ ' ఏనొకరుండఁదప్ప నిట నింకొకఁ డీక్షుధకుం బిపాసకున్
లోనయి తాఁ గనంబడఁడు, లో జఠరాగ్ని దహింపఁజేయఁగా
నీ నగలేల చేలముల నేమిప్రయోజనముండెడి ? దేవతా
యానముతోడ నేమిపని, యంతయు వ్యర్థముగాక వృత్రహా !, ౨౪౨

ఉ॥ ఏమయియుండునిద్ది యమరేశ ! త్రివిష్టపరూప నారకం
బై మది నిప్పువెట్టినటు వ్యాకులపెట్టె, క్షుధోపశాంతికై
శ్రీమదనుగ్రహంబు ప్రసరింపఁగఁజేయుము, మటు లొప్పెనర్పఁగా
నీమన సొప్పదేని పడనెట్టుము దుర్గతిలోనె కూలెదన్ ' ౨౪౩

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నింద్రుండు ౨౪౪

చం॥ నిరయమునన్ వసించుటకు నీవెటు లర్హుఁడవౌదువయ్య ? నీ
జరిపినదానధర్మములు చాలఁగనున్నవి, కాని యేరికిన్
గరము సుసాధ్యమంచు నుదకమ్మిడ, వన్నముగూడఁబెట్ట, వా
దురితమ క్షుత్పిపాసలయి తోఁచరుదెంచె నిఁకేమిచెప్పఁదున్, ౨౪౫

సీ॥ గుఱ్ఱంబు లేనుఁగుల్ గొల్లపెట్టితి కాన దేవయానము నెక్కి తిరుగుచుంటి,
మంచి స్వెల్లోదులా బంచిపెట్టితి కాన దివ్యాంబరాల్గట్టి తేజరిలెదు,
హేమంబు వీథులం దెగఁజల్లితివి కాన స్వర్ణభూషల మోయఁజాలకుంటి,
మణులు దోసిళ్ళనే మఱి వెట్టితివి కాన మణిహారములఁదాల్చి మసలుచుంటి,
నీచమనియెంచి చెంబెఁడు నీరమేని పిడికెఁ డన్నంబు నేనియుఁ బెట్టవుంట
నిట్టు లాఁకలిదప్పిక లుట్టినిన్నుఁ గరము వేధించుచున్న వో ధరణిపాల ! ౨౪౬

కం॥ అన్నోదకంబు లెన్నఁగఁ జిన్నవియొకొ, యవియ పెద్దజేసెడి దాతన్,
డ నన్నద్ధరించుకొనఁ దలఁపున్నన్ వానిన యొసంగు నున్నతుఁ డెపుడున్, ౨౪౭

కం॥ మన్నీఁడ! యిహపరంబుల నౌన్నత్యమునొందఁగోరునటువంటి జనుం
డన్నము సదక్షిణముగను సాన్నముగ జలంబు నొసఁగనగు నతిథులకున్ ౨౮౯
వ॥ అనిచెప్పిన రాజిట్లనియె,
కం॥ నాకాధినాథ! మందులు మాఁకులు నున్నయవి యెన్నొ మదినారసి నా
యాఁకలిదప్పికలను వెసఁ బోకార్పఁగదయ్య కేలు మోడ్పులొనర్తున్" ౨౯౦
వ॥ అని యిట్లనొడువుటయు మఱియు నమ్మహేంద్రుండు ౨౯౧
ఉ॥ "నీకొక పుత్రుఁడుండి యవనిన్ నినుఁగూరిచి భక్తియుక్తుఁడై
యాఁకలిగొన్న పేదలకు నన్నమునీకులఁ దృప్తిసేయుచో
నీకును దృప్తియౌనిచట, నీచమటంచని యెక్కిరించయున్
గాకికి నేనియీని నినుఁ గాల్పదె యాఁకలి కాకయుండినన్, ౨౯౨
కం॥ నీకు జలాంజలినీయక యాఁకలిగొనువారి కుదక మన్న మిడక యె
ట్లో కాలముగడపినచో నీకొడుకును దా క్షుధార్తి నీవలెఁ గుడుచున్", ౨౯౩
వ॥ అనివాక్రుచ్చుచుండ బ్రహ్మలోకంబునుండి నారదమహాముని యరుదెం
చుటయుఁబాకశాసనుండు దిగ్గునలేచి యర్ఘ్యంబొసంగి ౨౯౪
కం॥ ఎచ్చోటనుండివచ్చెదొ యెచ్చోటికిఁబోవుచుంటొ యెయ్యదొపని వా
క్రుచ్చుటకును వీలుండినఁ జెచ్చెరఁజెపు మేను సంతసింతు మునీంద్రా! ౨౯౫
వ॥ అనియడిగిన నతండిట్లనియె, ౨౯౬
తే॥ "బ్రహ్మలోకంబునుండి నేఁ బ్రస్తుతమున వెడలివచ్చుచున్నాఁడ, వేల్పుఱేఁడ!
తీర్థసేవార్థ మవనిపై దిగుదునింక, నింతకన్నను గలచైద మేది నాకు," ౨౯౭
వ॥ అనవుడు వసుసేనుండు హృష్టుండై ౨౯౮
శా॥ "దీనాత్ముండ, ననుగ్రహింపవలయున్ దేవర్షి! భూలోకమం
దానర్తంబను దేశమేలు పురుషుం డస్మత్తనూజుండు, త
త్స్త్రీనాథుం డట సత్యసేనుఁడను సత్సంజ్ఞం బ్రవర్తిల్లు, న
వ్వానింగూరిచి వక్ష్యమాణమగు నీవాక్యంబులం జెప్పనౌ, ౨౯౯
సీ॥ నీతండ్రి వసుసేనుఁ బ్రీతిఁగన్గొని మాటలాడి నేనరుదెంచినాఁడననుము,
స్వర్గంబునం దింద్రసభలోనఁ దెలిగంట్లదండఁ దాఁ గూర్చుండియుండెననుము,
క్షేమంబకాని యాభూమిమీఁదు నచటను క్షుత్పిపాసలు పీడఁజూఁడననుము,
సత్యముం బాలించు సత్పుత్రుఁడవయైన నతని వెవ్వగఁదీర్చు టర్హమనుము,
పిలిచి పేదల కన్నంబుఁ బెట్టుమనుము, ఉదకమిప్పించి తద్దాహ ముడుపుమనుము,
అట్లు కావింపకున్న నీయయ్య యచట నాఁకటను దప్పి కడువంత నందుననుము"

వ॥ అనుటయు నతండు భూతలంబున కవతరించి యాన్తర్దేశంబునకుం జని సత్యసేనుం గని పితృసందేశంబు నాకర్ణింపుటయు నాతండు చలిపందిరులు సంస్థాపించి నిత్యసహస్రబ్రాహ్మణభోజనంబు నిర్వర్తింప మొదలిడియెం గాని కొంతకాలంబునకు ద్వాదశవర్షక్షామంబు రాఁ సంకల్పితమ్ము సాఁగింపమిని జనకుండు స్వప్నంబున వచ్చి ౨౬౧

ఉ॥ నీవు సుతుండవౌ కతన నేను దివంబుననుండియుండియుం
దేవురు కొట్టుఁ గాకల సెఁడెజనియాఁకట దప్పిఁ గుందుచు
న్గావున నీవు నిక్కముగ నాకె జనించితివేని నాకుఁ గాఁ
బావనవారియుక్తముగ బాపల కన్నముఁ బెట్టు లెమ్మికన్" ౨౬౨

వ॥ అనిపల్కుటయు నతండు మేల్కాంచి యంతయు మంత్రులకు వినిపించి

కం॥ "ఏను వృషధ్వజుఁ గొల్తును, బూని సుభిక్షంబొనర్తుఁ బుడమిని, మగుడన్
సేనరుగుదెంచువఱకుఁ బ్రధానులు! మీ రేలుఁడయ్య ధాత్రీతలమున్" ౨౬౩

వ॥ అని చెప్పి హాటకేశ్వరంబునకేతెంచి యీశ్వరుం బ్రతిష్ఠించి పూజింప నాతఁ డద్దాంతంబున నుదెంచి వరంబడుగుమనుడు రాజిట్లనియె, ౨౬౪

కం॥ అన్నప్రదాన మొనరుప సన్నియమము పట్టియుంటి, సస్యోజ్ఝితమై
యున్నది పంటవలంతి, యిఁక న్నాకు సువృష్టికన్నఁ గాంక్షితమున్నె, ౨౬౫

కం॥ జలసస్యసమృద్ధం బై యిల యెల్లఁ జెలంగవలయు, నేఁ బట్టిన యా
బలునియమము సాఁగించుడు నల స్వర్గతుఁడైన తండ్రి యలరఁగవలయున్" ౨౬౬

వ॥ అనియిట్లు కోరుటయు భగవానుండు ౨౬౭

చం॥ "కురియుఁ బ్రభూతవృష్టి ధరఁ, గోరిన సస్యజలాదు లన్నియుం
బిరివిగఁ గల్గుఁ గాన నిజవేశ్మముఁ జేరఁగఁ బొమ్ము నీవికన్,
మఱియును ద్వత్ప్రతిష్ఠితము మద్వరలింగ మహార్కముఖంబునన్
బోకి దరిసించువాఁడు ప్రతిపుట్టువునం దిను మృష్టమన్నమున్, ౨౬౮

వ॥ అనిపలికి యంతర్ధానంబుఁ జెందుటయు నయ్యొడయండు స్వస్థానంబునకుఁ జేరంజని యన్నోదకదానంబునం గన్నతండ్రి కసుపుమంటఁ జల్లార్చెఁ, గష్టతరంబగు కలికాలంబుననైతె మామృష్టాన్నదేశ్వరుఁ బ్రొద్దుప్రొద్దున దర్శించిన నకాముండు మృష్టాన్నంబును విష్ణుముండు శివపదంబును జెందఁగలిగెడిని, ౨౬౯

—• పార్వతి గణపతిని సృష్టించుట •—

సీ॥ యత్సేవనంబున నైహికాముష్మికకాల్ సమకూరుచుండు భూజనములకును
యత్సమర్చనము సర్వాంతరాయంబుల వారింపఁ బెట్టిన పేరు జగతి
యత్పదయుగము సర్వార్థసమారంభమునను వాగీశాదులును భజింత్రు
యత్పూజనము నిరయాధ్వముం దప్పించి దేవతానగరికిం ద్రోవఁజూపు
యత్సంకీర్తన మవనిపై యశము విద్య మొదలుగాఁగలవాంఛితతతుల నొసంగు
దన్మహోత్తమ గణపతిత్రయముగూడఁ దత్స్థలంబున వర్తించు ధన్యులార!" ౨౭౨

వ॥ అనిచెప్పుటయు ఋషులిట్లనిరి, ౨౭౨

ఉ॥ "ఉత్తమమధ్యమాధమత నుద్భవమందుచునుండు భూజనం,
బుత్తమ మెత్తతిక్ మరల నుర్వికిఁదాఁ జనుదేరకుండ న
త్యుత్తమమైనమోక్షమున నొంద యతించును, మధ్యమంబు స
ద్వృత్తి సురాంగనారతుల దివ్యసుఖానుభవంబుఁ గోరెడుక్, ౨౭౩

చం॥ అధముల కేమిపుట్టె, విమయాత్మకులై విమకీటమట్టు లీ
పృథివియె స్వర్గమంచుఁ గడుఁబ్రీతి వసింత్రు? తదర్చ్యమానుఁడై
మధువును మాంస మాదియగు మర్త్యసుఖంబులొసంగిప్రోవ నే
విధముగ నీగణాధిపతి వేడ్కపడుం గృపఁజేసి చెప్పవే, ౨౭౪

ఆ॥ హాటకేశ్వరమున నా గజవదనులం బూర్వ మెవఁడు నిల్పి పూజచేసె?
ననఘ! యెప్పుడెపుడు జనము తద్దర్శన మాచరింపవలయు? నానతిమ్ము" ౨౭౫

వ॥ అనవుడు సూతుండు ౨౭౬

శా॥ "ఉర్విం బూర్వము సర్వమానవగణం బుద్యత్తపశ్చర్యచే
స్వర్వాప్తవ్యలు కాఁదొడంగుటయుఁ దత్సంబాధమీక్షించి యా
గీర్వాణేశుఁడు పర్వపర్వనను దాఁ గ్రేవ ల్సుర ల్సర్వఁగాఁ
బార్వత్యన్విత మొక్కయాసనముపై భాసిల్లు గంగాధరుక్ ౨౭౭

వ॥ చేరంజని యిట్లనియె, ౨౭౮

శా॥ "దేవా! కావవె, నీవె మాకు జగతిక్ ది, క్కెల్లమర్త్యుల్ తపః
ప్రావీణ్యంబున స్వర్గమంతయును దా వ్యాపింపఁగంజొచ్చినా,
రేవేళ్ళంబున కేగిచూచినను వారేయెరి; మా కచ్చటక్
దావే చిక్క, దిఁకేదొ ముందుగతి నిర్ధారింపు మీవే దయక్" ౨౭౯

వ॥ అనినవిని విరూపాక్షుండు గౌరీవదనచంద్రుం గనుంగొనుటయు నాయమ
యొడలంతతయు నలిచి యటువెడలినమట్టిచే ౨౮౦

సీ॥ చేటలయంత్రేసి చెవులుఁ బొందము గల్గి నగవుపుట్టించు నేనుఁగు మొగంబు
గుజ్జుముల నుండ్రాళ్ళ గొబ్బెరకాయలం బూర్ణంబుతో నాల్గు పొట్టచేతు
భక్షించువారల కెంతవింతో యొనర్చుచుం బొల్చు వాఁ డేఁడు స్థూలకాయ
మాకంఠపూర్తిగా నన్నంబు దిన్నట్లు పరఁగుచుండెడు పెద్దబానపొట్ట
పెట్టి యొకపామ్ముఁ జేసి నాపొట్టి వేలు పట్టి సప్రాణుఁడై లేచి యమరు లలర
వినయ మొప్పఁగ మ్రొక్కి "యోజననీ! నన్ను నేల పుట్టించి" తన నాకె యిట్టులనియె,

కం॥ "తనయా! జనమంతయు దివమునకుం జనుదెంచుచుండెఁ బుణ్యప్రగ్రహతులక్,
గొనసాఁగకుండ నీవప్పనులకు విఘ్నంబు సలుపఁ బొల్పడు మింకక్, ౨౫౨

సీ॥ తనుజ! ముప్పది సముద్రముల డెబ్బది యేడు కోంకుల యఱువది సరసిజముల
యిఱువది శార్వాల మఱియును బది వేల యర్బుదంబుల తొంబదై దుకోట్ల
యేబది లక్షల యిఱువదేశ్వేయిల యఱువది తొమ్మిది యశేశతముల
గణములున్న వియిందు గణియింపఁబడినవి, గణియింపఁబడనివి కలవిఁ కెన్నొ,
నందియును మహాకాలుండు నెందుఁ బెద్ద, లిందఱును నీకుఁ గైవస, మీవు మేటి,
వాధిపత్యంబొసంగితి, ననివహించి యుర్వి విఘ్నంబులొనరించు చుండు మింక"

వ॥ అనియిట్టు వాకుచ్చి యాదేవి యోషధీశరితంబులును దీర్ఘాంభఃపూరితంబులును మహోదయంబులును నగు బంగరుకుంభంబులం దెప్పించి గీతవాద్య వినోదంబులతోడను నృత్యంబుల శంఖస్వనంబులతోడను దనచేతిమీఁదిగా నభిషేకంబు గావించెఁ, బ్రయత్నంబుతో నట్టి దేవతలును దత్సమయంబునం దరుదెంచి మంగళాశీర్వాదంబులొసంగిరి,

సీ॥ కటకెనగొడ్డలి కటకంతుఁడును దండికుడుములపళ్ళెముం గుధరతనయ
మూషకవాహనమ్మును గుమారస్వామి జ్ఞానముం దైత్రికాలికము విధాత
ప్రజ్ఞావిశేషముం బంకజనాభుఁడు సౌభాగ్యమును బాకశాసనుఁడును
సుందరాకారంబు సూనశరోదయముంకు వైభవంబును నరవాహనుఁడును
భూరితరమౌ ప్రతాపంబు వాడిజాప్తుఁ డూర్జితంబగు కాంతి నయ్యోషధీశుఁ
డెవరికుండినయది వారలెల్లసుకలు గణపతి కభీష్టములనీయఁగలిగి రప్పుడు, ౨౫౪

వ॥ దేవీదేవులసంతుష్టికై యెవరివస్తువులు వారట్టు లిచ్చుటయు లబ్ధవరుండగు గణనాథుండు దేవకృత్యపరత్వంబున నిత్యము నాముష్మికార్థమై యత్నించు భూజనుల పుణ్యకార్యంబుల విఘ్నంబు సేయంగడంగ, నంతఁ గొంద ఱాగణేశున తావి తెచ్చి హాటకేశ్వరంబున స్థాపించుటయు స్వర్గకాములు సర్వార్థోపక్రమంబునను విఘ్ననివారణార్థ మాతనిం బూజించిరి, కొందఱు సత్యగణపతిని నిల్పిరి. మఱికొందఱు మర్త్యద గణపతిం బ్రతిష్ఠించిరి. తద్దేవుఁ బూజింప నెన్నటికిని నరకాదికంబు గాని తిర్యక్త్వంబు

గాని కృమిత్వంబుగాని స్థావరత్వంబుగాని సంభవింపదు, భాద్రపద శుక్లచతుర్థి నతనిఁ బూజించువారి కొకయేఁడాదిపర్యంతము విఘ్నంబులు కలుగనేరవు, ౨౮౮

—* రంభ జాబాలి తపోవిఘ్నంబొనర్చుట *—

తే॥ అట్టు లాహాటకేశ్వరమందుఁ జిత్రపీఠమధ్యస్థలస్థుఁడై పేరుగాంచి
యుండెఁ జిత్రేశ్వరుండను నొక్కదేవుఁ డొసఁగుచుం జిత్రసౌఖ్యంబు లుర్విఁ బ్రజకు

వ॥ ఆదేవున కభిషేకంబుఁజేసినను బూజించినను దర్శించినను బరభార్యాసంగమపాతకంబును నుపపాతకంబులును నాశంబునొందు,మఱియును ౨౮౯

సీ॥ పుత్రవత్సలతమైఁ బూర్ణానురాగయౌ గురుపత్నిఁ జపలుఁడై కోరుఁగాక,
పక్కలఁ జిక్కలంబడి బిడ్డవలెనుండు జ్ఞాతికన్యకతోడఁ గలయుఁగాక,
కనుముక్కు చక్కనై కానుపించెనటంచుఁ గడజాతిదానిపైఁ బడునుగాక,
వ్రతవర్ధమానసుద్యుతితోడఁ బావనించు స్త్రీని బలాత్కృతిం జెఱచుఁగాక,
చైత్రశుక్లచతుర్దశిం జిత్రపీఠసంస్థుఁ జిత్రేశ్వరుని బూజసల్పునెడలఁ
బాతకమునుండి విడువంగఁబడుటెకాక స్వర్గలోకంబునకుఁగూడ సరగ నరుగు,

వ॥ అట్లు తత్క్షేత్రంబున వివస్త్రయగుతనూజతోడంగూడి జాబాలియు జాబాలిచే శపింపఁబడిన చిత్రాంగదుండును నున్నవారు. తచ్చతుర్దశీదినంబునం దాముచ్చారిం బూజించు పురుషుండు కోరుకొన్న నారీమణిని మనోభీష్టంబును బడయును'' ననినవిని మును లిట్లనిరి, ౨౯౦

తే॥ "ఏల చిత్రాంగదుండు జాబాలిచేత శప్తుఁడయ్యెను? తత్తనూజాతయచట
నిప్పటికిని వివస్త్రయై యేలయుండవలసె లోకులుహసియింపఁ? దెలుపుమయ్య''

వ॥ అనియిట్లుప్రశ్నించిన రౌమహర్షణి యిట్లనియె, ౨౯౧

స్రగ్ధర॥ "కౌమారబ్రహ్మచర్యాకలితుఁడగుచు సుశాంతి జాబాలి తా ముక్
శ్రీమత్త ద్ధాటకేశస్థితుఁడయి తపముంజేయ ఘోరంబుగా స్వ
ర్ధాము ల్భీతాత్ములై తత్తపమునకెదియో దండివిఘ్నం బొనర్పన్
దామా హేమాద్రిపై నందఱునొకటయి మంత్రంబుగావించి రిట్టుల్ ౨౯౩

ఆ॥ "దినదినాభివృద్ధిగనినచో నీతప మింద్రుఁ గ్రిందుపఱుచు, నిదినిజంబు,
గాన రంభ నితనికడకుఁబంపంగనౌ బ్రహ్మచర్య మడుగుఁబట్టఁజేయు ౨౯౪

క॥ తపమునకెల్లనుమూలము విపులంబగుబ్రహ్మచర్యవిధి, యదిలే కే
యుపవాసంబులతోడనో జపములుగావింప రిత్తశ్రమమ ఫలంబౌ'' ౨౯౫

వ॥ అనియిట్లునిశ్చయించుకొని మహేంద్రసహితంబుగా సకలదేవతలు నప్సర
శ్శ్రేష్ఠయగు రంభను శీఘ్రంబిలిచి ౨౯౬

తే॥ "తరుణి! జాబాలిముని యుగ్రతపముఁజేయు హాటకేశ్వరమునకు నీవరుగు సరగ,
నీటు గోటునుజూపి నీచేష్టకోలఁది మోహమునముంచి చెఱుపు మమ్మునితపంబు"

వ॥ అని పలికిన నది యిట్లనియె, ౨౯౮

కం॥ "ఆముని యిదివఱకెన్నఁడుఁ గాముకధర్మంబు నడపఁగడఁగియెఱుంగం,
డేమని యరసిన నైఁబడి నామునికిమెయిదీర్తు నమరనాయక! చెపుమా" ౨౯౯

వ॥ అనియిట్లునోడఁవుటయు మహేంద్రుండు ౩౦౦

మత్తకోకిల॥ ఈవసంతుఁడు నీకుఁదోడుగ నేఁగుదెంచి మహాజ్ఞచే
భావజాతవికార మావెడబాపనయ్యమనస్సునం
దావహింపఁగఁజేయుఁగావున యామినీముఖి! యేగి వే
దేవకార్యము నిర్వహింపుము, దీన నీకు యశంబగుఞ్" ౩౦౧

వ॥ అని సెలవిచ్చుటయు నాబిడ యతనికి దండమర్పించి సహవసంతంబుగా
క్షేత్రతలంబునకుఁ బయనంబయ్యె, నంత ౩౦౨

సీ॥ శ్రీపాదహతిలేక స్థిరసకస్మాత్తుగాఁ బూసె నశోకము ల్భాసురముగఁ,
తీయతీరగు దండితియ్యమామిడులెల్లఁ బూగుత్తులం బరిపూర్ణమయ్యె,
శరదృతువునయంద సరసులం దెల్లెడ వికసించెఁ బద్మము ల్వేలకొలఁది,
మలయానిలమువీచె మందమందంబుగాఁ గమ్మనివాసనల్గలదియగుచు,
నట్టియెడ రంభ యొకసలిలాశయంబుదరిని రుద్రాక్షమాలికం దాల్చి చాల
శ్రద్ధమై నిష్టమంత్రంబుజపముసేయు ఘనుఁడు జాబాలియెదుట సాక్షాత్కరించె, ౩౦౩

వ॥ అట్లు సమీపించి యయ్యప్సరోవర యాయన యవలోకించుచుండ నధోంశుకంబువిడిచి యవగాహనార్థ మంబువులం బ్రవేశించుటయు నతండు యామ్యానిలస్పర్శంబునంజేసి యనంగవశుండు నఖిలాంగసంగతపులకుండు నై హస్తంబునుండి యక్షమాల జాఱిపో నక్షులనుండి యత్యుష్ణంబులగు నశ్రువులంగార్చుచు నవనీతలంబు నార్ద్రంబు గావించె, నంత నంతరంగవేదినియగు నచ్చరమచ్చెకంటి పానీయంబులనుండి పైకిఁబఱతెంచి పరిధానంబు మరల ధరియించి తత్సకాశంబుఁజేరి దండంబువెట్టి తగు నాదరంబున గనంబఱచుచుఁ దదీయహృదయవికారంబు పెంపొందించు మధురభాషణంబులతో నిట్లనియె, ౩౦౪

సీ॥ "స్వాధ్యాయపాఠము ల్చక్కఁగా నేఁప్రొద్దు జరుగుచున్నవటయ్య బ్రాహ్మణాగ్ర్య!
యేవిఘ్నములులేక యీవానప్రస్థతపంబు సాగుచున్నదికదా! సంయమీశ!
శిష్యులెల్లరు నీవుచెప్పినవిధముగా వర్తించుచుంద్రె విపశ్చిదింద్ర!
పక్షులు మృగము లేబాధలులేకుండఁ జక్కనున్న వియొకో సదయహృదయ!

తే॥ శ్రీమదాశ్రమ మాశ్రయించి వసియించు ప్రాణివర్గంబు కుశలంబె భావితాత్మ!
పెక్కులేటికి నినుఁగూర్చి ప్రీతినడుగ సకలమునుబాగెగా మునిసార్వభౌమ!" ౩౦౫

వ॥ అనియిట్లు పృచ్ఛఁజేయుటయు నమ్మునివర్యుండు ౩౦౬

తే॥ "అన్నిటంగూడఁ గుశలంబ యంబుజాక్షి! యఖిలసల్లక్షణాన్విత వైననీవు
స్వయముగా నిట కాగతవయితి కాన నెంతయుం గుశలంబిపు డేరుపడియె, ౩౦౭

సీ॥ భూభువనస్థితు ల్వాడగాంచవచ్చిన దైవతసుందరీతల్లజమవొ,
కాంతుతోడంగూడి కాంతారభూములం దిరుగవచ్చిన పూర్వదేవసతివొ,
కేళికూళిఁజరించువేళ నెట్టులో తప్పి పైకివచ్చిన భోగిపద్మముఖివొ,
వనవిహారమొనర్పఁ జనుదెంచినటువంటి మానవాధీశుని మానవతివొ,
యెవ్వరవో నీవు వచియింపు మిందువదన! మోహవారిధిలోన నన్ముంచుచుంటి,
కానఁబడవో నీకు నాకనులనుండి పడెడి యశ్రులు గగ్గురుపాటు వణఁకు?" ౩౦౮

వ॥ అనినవిని రంభ మఱియునిట్లనియె, ౩౦౯

కం॥ "కనఁబడుచున్నది కానీ, మునివర! యది నీదుకాయమునకు స్వభావం
బౌ వలియొ స్వాస్థ్యంబే తప్పెనొ యని యనుకొంటిఁగాని పెద్దగఁదలఁపక" ౩౧౦

వ॥ అనియిట్లు లెఱుంగనిదియుంబోలె వాక్రుచ్చుటయు మఱియు వాజాబాలి

కం॥ "కాయస్వభావముంగా, దీయది వ్యాధియునుగా, దిఁకేమన నీమై
చాయఁగనుంగొనుటాదిగ శ్రీయుత! నాకీయవస్థ సిద్ధంబయ్యెన్, ౩౧౧

తే॥ బ్రహ్మచర్యవ్రతంబును బట్టినట్టి దిట్టనగునన్ను లలన! త్వదీయదర్శ
నంబొనర్చుటయాది మన్మథగ్రహంబు పట్టి బాధింపఁగంజొచ్చె, నెట్టులైతు?"

వ॥ అనిచెప్పుటయు రంభయిట్లనియె, ౩౧౨

తే॥ "అట్టులగుచో ద్విజోత్తమ! హాయిగాను భోగమొనరింపు నాతోడ బుద్ధిధీర,
గణికనగుటను నాతోడికలయికొక్క తప్పుగాగణియింపరు తజ్జ్ఞజనులు, ౩౧౩

తే॥ సర్వసాధారణులనుగా స్రష్ట మమ్ము జగతి సృష్టించు చంద్రగజాతులకు వి
శేషబాధ్యతయుండంగఁజేసెఁ గాన నాదుసంబంధ మొకతప్పుగాదు నీకు, ౩౧౪

క॥ నేనును నూనశరాంగుఁడవౌ నినుఁగని వాఁడిపూవుటమ్ములచేతన్
మేనెల్లగుచ్చఁబడితిని, యానంబొనరింపజాల నావలకింకన్, ౩౧౫

సీ॥ అల జయంతుండొట్టి యమరకుమారులం బొడగాంచు చుందు నేప్రొద్దు నేను,
కిన్నరకుమారుల్ కిన్నరత్మ్రటుచు వెన్నంటియే తిరుగుదు నన్నుసతము,

విద్యాధరుల గ్నాదువిద్యావినోదముల్గని సెబాసనుచుందు రనుదినంబు,
యక్షగుహ్యకసిద్ధచక్షుశ్శ్రవోయువ ద్వీక్షింపఁబడుచుందు రేక్షణంబు,
మానవులనంగ నొకలెక్కలోనె లేరు, కాని నినువంటిసుందరాకారుఁడొక్క
రుఁడును వీరలలోఁ గనంబడఁడు నాకుఁ, గనుక నిను నేను వలచితి, మునికుమార!

తే॥ వలచి తనకయితావచ్చు కలువకంటిఁ గలయనొల్లనిమూర్ఖుండు కాలదండ
నిహతుఁడై కడుఘోరమౌనిరయమందుఁ గూలి కలకాల మంద తాఁగుందుచుండు"

వ॥ అని యిట్లు వక్కాణించి మునివర్యుఁ గౌఁగలించుకొనుటయు నతండు వలదు వలదని వాక్కుచే వారించినను హృదయంబున నిష్టపడియ యూరకుండె, నంతనాపె యాయన నొకలతానికుంజంబునకుం గొనిపోయి కామశాస్త్రోదితకృత్రిమభావంబులన్నియుం గనఁబఱచుచుం గ్రీడించె, ననంగసంగరాసక్తి నతఁడట్లు సంత్యక్తాశేషసత్కర్ముండై సాయంకాలంబువఱకు నాయమం గూడియుండి యపుడు నిష్కాముఁడగుచు నన్యూరు కనుగొందుగన్న సిగ్గుచే నప్సరసం దిగనాడి యవగాహనార్థ మవలనరిగె, నట్లతనిచేత విడువంబడి యవ్విలాసిని కృతకృత్యురాలగుట సంతసించుచు స్వర్గంబునకుంజని సనురుండగు శక్రుంగని ౩౨౦

—॥ జాబాలికి రంభాగర్భంబున ఫలవతి జనించుట ॥—

కం॥ "దేవా! దైవవశత సద్భావుఁడు జాబాలి కష్టపడిసల్పిన యా
యావ త్తపమును నష్టము గావించితి, హృదయమెల్లఁ గలఁచితిఁ, గానఁ ౩౨౧
సుముఖా! సుగముగ నందు సురేశ! యిఁకన్, దిగులేదఁబాసి దివానిశముల్,
[illegible] దేజమువోయి కడుం బొగులుచునుండె మునీంద్రుఁడటన్, ౩౨౨

వ॥ అనిచెప్పి బర్హిర్ముఖులచేఁ బ్రశంసింపఁబడి యమోఘరేతస్కుండగు నమ్మౌని వలన గర్భంబుధరించియుండె, జాబాలి పలువిధంబులఁ బశ్చాత్తాపపడి యయ్యాశ్రమంబునన మరలఁ దపంబునకు దొరకొనియె, నంత దశమమాసమం దాయప్సరఃప్రకాండము పద్మపత్రాక్షియు దివ్యలక్షణలక్షితయు నగు కన్నియంగని తదాశ్రమంబునకేతెంచి ఋషిసమక్షంబున విడిపించి ౩౨౩

శా॥ "నీవీర్యంబుననుండి భూమిసురమౌనీ! నాదుగర్భంబునం
దావిర్భావముఁ జెందినట్టినిసుఁ గీయంభోజపత్రాక్షి, దే
వావాసంబున మర్త్యు లుండఁజన, దట్లౌటన్ సమర్పింతునీ,
కీవే దీనిని బెంచి పెద్దయగు వర్యోర్వ్యాప్తుగావింపనా" ౩౨౪

వ॥ అనివార్తవచ్చి యాక్షణంబ స్వర్గంబునకు వెడలిపోవుటయు జాబాలి యక్కన్నియం బొడగాంచి సస్నేహుండై గుప్తంబగు నొకపొదరింటనుంచి సమృద్ధఫలరసంబులచే రాత్రిందివమ్ములుం బోషించె, నక్కన్నియ శుక్లపక్షచంద్రకలంబోలి దినదినప్రవర్ధమానయగుచు జాబాలిప్రేమంబును వృద్ధినిబొందించె, నట్లు శోభాయుక్తయగు నాబాల మచ్చికగలమృగంబులతోడం గ్రీడించుచు సంయమినిసంతోషపెట్టిపెట్టిబాల్యంబు దాటుటయు నారచీరలం గట్టిమొదలిడి యడవినుండి యత్కించిత్సమిత్కుశఫలపుష్పాదికంబులం దెచ్చియిచ్చుచును సర్వకృత్యంబుల సాయపడుచును ప్రీతి పెచ్చుపెరిఁగించి యొకయొండకాలంబునం బందులుత్రెంపికొనిరా దూరంబరుగ నయ్యెడఁ జిత్రాంగదుండను గంధర్వుండు విమానంబుపై నేఁగుచుఁ బూర్ణచంద్రనిభాననయై విజనప్రదేశంబున ధరాతలపతితచంద్రలేఖవిధంబున నున్నదాని నీక్షించి మోహించి భూతలంబున కవతరించి యంజలిఘటియించి ౩౨౫

—♦ ఫలవతీచిత్రాంగదుల సమాగమము ♦—

కం॥ "ఎవ్వరితవె బాలామణి! పువ్వుంబోఁడివయికూడఁ బొరుగున సాయం
బెవ్వరునులేక తిరిగెదవివ్వనమధ్యంబులోన నేకాకినివై" ౩౨౬

వ॥ అనియడిగిన నాకెయిట్లనియె, ౩౨౭

తే॥ "నేను జాబాలినామకమౌనినాథు ముద్దుకూఁతుర! ఫలపుష్పములకుఁగాను
వచ్చితిరుగుచునుంటి నివ్వనమునందు, ఫలవతీ యంచు ననుఁ దండ్రి పిలుచుచుండు"

వ॥ అనియిట్లనిన వెండియునతండు ౩౨౯

క్రీడ॥ "కుమారబ్రహ్మచారిణా క్షమకె నేనాతనికె విందుకె,
సుమాంగీ! పెండ్లమేలే కేక్రమం బాతండు నిన్గాంచెకె?" ౩౩౦

వ॥ అనవుడుఁ గన్యకయిట్లనియె, ౩౩౧

తే॥ "సత్యమియ్యది, యమ్మునీశ్వరుఁడుతాను బరిణయములేని నైష్ఠికబ్రహ్మచారి,
యట్టివానికి నేనెట్లుపుట్టినానో యవధరింపుము వైమానికాగ్రగణ్య! ౩౩౨

తే॥ రంభయనియెడి యప్సరోరమణి యొకపు డాబుషీశ్వరుదృష్టులం దట్టిపడుడుఁ
గామవశుఁడయి యామెతోఁ గలసెనతఁడు, పుట్టితిని నేను దద్గర్భమునను దివిని, ౩౩౩

కం॥ దివమునఁబ్రభవించిననను భువికింగొని తెచ్చి భక్తపూర్వుఁడు జాబా
లివశంబుఁజేసి చనె నయ్యువిద, యిఁకేమనివచింతు నో మహానీయా! ౩౩౪

చం॥ ఫలములతోడ నంతననుఁ బాయని ప్రేమను బెంచి పెద్దఁగా
జలిపినవాఁడు కష్టపడి సంయమివర్యుఁడు, సార్థకంబుగా
ఫలవతియంచు ముద్దునకుఁ బల్మరుఁ బిల్వఁగఁ బిల్వ నాదుపే
రిల నదెయయ్యె, నాకుఁబిత యాగతినయ్యె నతండు ఖేచరా!" ౩౩౫

వ॥ అనియిట్లువాక్రుచ్చిన విని చిత్రాంగదుండు వెండియునిట్లనియె, ౩౩౬

క౦॥ "నీరూపుఁగాంచి మారునిబారినిబడినాఁడ, నన్నుఁ బాలింపవె రం
భోరూ! చిత్రాంగదుఁడను పేరిటిగంధర్వుఁడను, లభించితి నీకున్" ౩౩౭

వ॥ అనవుడుఁ గన్యక మఱియునిట్లనియె, ౩౩౮

ఉ॥ "పెండిలి గాకయున్న పృథివీసురపుత్రిక నేను, మన్కి యా
తండ్రియధీనమందు, సుమధన్వునిచేష్ట లెఱుంగ బొత్తిగాఁ,
గొండికదానఁ, గాన మునిపుంగవుపాలికిఁబోయి వేఁడు, మా
తండ్రి సురూపయౌవననిధానము నాతగునీ కొసంగెడిన్, ౩౩౯

క౦॥ నాకును హృదయంబున నీవా కధిపతివయ్యెఁ, బుణ్యవతినగుచో నో
యాకాశచర! యథేచ్ఛగ నీకంఠాలింగనంబు నేఁ గావింతున్" ౩౪౦

వ॥ అనియిట్లునొడువుటయుఁ జిత్రాంగదుండు ౩౪౧

చ॥ "ఒకకడనుండి కామశిఖి హోరున నాదుకళేబరంబు గా
ల్చుకొనుచు వచ్చుచున్నయది, చూడఁగఁజాలనిఁ కంతదాఁక, నో
సకియ! యనుగ్రహింపఁగదె సంగమదానమునన్, భవత్పితృ
ప్రకృతియుఁ గిద్దృశంబుదొ యెవండెఱుంగంగలఁ డింత కిచ్చుటన్" ౩౪౨

వ॥ అనినవిని కన్యక మఱియునిట్లనియె, ౩౪౩

క౦॥ "కోపిష్ఠుఁడు నాజనకుం, డీపాటును నన్నుఁగూడి యీవుండుట యా
తాపసున కెఱుకయగుచో శాపాగ్నికి నీదుతనువు సమిధను జేయున్" ౩౪౪

వ॥ నావుడుఁ జిత్రాంగదుండు ౩౪౫

క॥ "నీయయ్య శాపశిఖిఁ బడఁదోసియుంగా కెపుడోవచ్చి తోయజముఖిరో!
యీయతనువహ్ని బూడిదెచేయుం దానిపుడ, యేమిచెప్పెద వింకన్," ౩౪౬

వ॥ అని లజ్జచే వడఁకుచున్న యాబాలికను జేయిపట్టి సమీపస్థశివాలయమ్ము
లోనికిం దోడ్కొనిపోయి కామజ్వరపీడితుండగు నతండు గ్రామ్యధర్మంబున కుపక్ర
మింప నావిదయుఁ దత్కాలజాతరాగాంధయై సిగ్గువిడిచి యందులకియ్యకొనియె,
నిట్లుతనింగూడి క్రీడించు కన్నియయుఁ బెద్దకాలంబు నిమిషంబువోలెఁ జనుటయు రవి
యస్తమించె, నంత జాబాలి బిడ్డ యాశ్రమంబునకు రామికిం జింతించుచు ౩౪౭

మ॥ "అకటా! పాములె పట్టిపీఁకినవొ, లోఁ దజ్ఞాతమైయుండ దీ
ర్ఘికకున్ నీళ్ళకుఁబోయి మున్గినదియో, వృక్షాగ్రమందుండి నే
లకుఁదాఁ గూలెనొ, యేమియైనయదొ, నాలావణ్యవారాశి పు
త్రిక, దానింగనుఁగోకయున్న నిఁక నీపృథ్విన్ మనన్ నేర్తునే, ౩౪౮

వ॥ అని విలపించుచు గహనంబగు వనమంతయుం గ్రుమ్మరి శుష్కకంటకవిద్ధాంగుండును క్షుత్పిపాసాసమాకులుండును నై రాత్రియగుట ఖగమృగరుతంబు విన్నను ఫలవతీభాషితంబుగాఁ దలంచి యచ్చోటికెల్లం జనుచుని క్రమంబుగా సంశయంబుడిగి కన్యకాజనంబులకును విశేషించి బ్రహ్మజాతులకు ననర్హంబులగు నానాప్రకారరాగవాక్యంబులు భాషించుచుఁ జిత్రాంగదోపేతంబుగా నక్కన్నెమిన్నయున్న శివాలయంబుచెంతకుం జని వాని నన్నింటిని దూరస్థుండై సాశ్చర్యంబుగా విని తచ్చేష్టితంబుం గని కోపఘూర్ణితలోచనుండై రయంబుమై వారి నిరువురం గొట్టించంపుటకుఁ గాఁ గట్టియుం బట్టుకొని బిట్టు బెదరించుచు ౩౪౯

స్రగ్ధర॥ "ఛీఛీ నీచాత్మురాలా! చెడిపెవగుచు నీచెట్టఁ జేపట్టినావే?
నీచేతం గన్యలెల్లన్ నిధువనరతులన్ నిందకుం బాత్రులైనార్,
ప్రాచీనోద్యత్సుకీర్తిప్రశమనచణమై బల్కళంకంబు నా కీ
త్మ్యాచక్రంబెల్ల నిండెం, గనుక నికనిమం జంపెదన్ రమ్ము ముండా!" ౩౫౦

వ॥ అని యెప్పుడు దెబ్బవైచెనో యప్పుడ చిత్రాంగదుండు గగనపథంబునకెగసి కానరాకుండనయ్యె, రతిమధ్యంబుననుండుటం జేసి యూడిపోయిన వస్త్రంబుతోడను మెయియెల్ల దిగజాఱెడి చెమ్మటలతోడను గూడి యక్కన్నియ పడుకొన్నచోటనుండి లేచి యడుగేని యిడఁజాలక పడియుండుటయుఁ గ్రోధపరిపూరితుండగు జాబాలి కట్టియలువిఱుగం గొట్టికొట్టి యూపిరివిడిచినదానింగాఁ దలంచి యంతనత్యంతభీతుండై యంబరమార్గంబునం బఱచు చిత్రాంగదుం గనుంగొని ౩౫౧

కం॥ "ఎవ్వాఁ డస్మత్పుత్త్రిక నవ్వలపాల్గాఁగఁ బట్టి రతమొనరిచెనో
యవ్వాఁ డెఱకలువిఱిగిన గువ్వగతిం బుడమిఁబడెడుఁ గుష్ఠయుతుండై" ౩౫౨

వ॥ అని శపించి యాక్షణంబ యాకాశమార్గంబునుండి యవనింబడి కుష్ఠవిశిష్టతం గ్రుళ్ళిన యవయవంబులతో నడుగుదీసి యడుగువెట్టఁజాలకుండు చిత్రాంగదు సమీపించి కాష్ఠోద్యతకరుండై కరంబు క్రోధంబున ౩౫౩

కం॥ "ఎవఁడవురనీవు పాపీ! యవివాహిత నాదుబిడ్డ నక్రమముగ దా
నవుఁడట్టు పట్టి చెఱిచితి?, భువి కిఁక బలియిత్తురమ్మ పొలియించి నినున్" ౩౫౪

వ॥ అనివాక్రుచ్చుటయుఁ జిత్రాంగదుండిట్లనియె, ౩౫౫

తే॥ "ఏను జిత్రాంగదుండన నెసఁగునట్టి యొక్క గంధర్వవరుఁడను యోగిచంద్ర!
తీర్థసేవాప్రసక్తిమైఁ దిరుగుకొనుచు వరుస నీ క్షేత్రమునకును వచ్చినాఁడ, ౩౫౬

ఉ॥ వచ్చుటలోన చుక్కవలెవచ్చి భవత్సుత నాదుదృష్టులన్
జొచ్చుటయున్ భ్రమించి బిససూనశరాహవమందుఁ దేలితిన్,

జెచ్చెర నన్ క్షమింపుమిఁకఁ, జేసినపాపము చెప్పఁబోను, యీ
ప్పచ్చరణాంబుజంబులకు సల్పెద వేయినమస్కృతుల్ ప్రభూ ! ౩౫౭

శా॥ మౌనీంద్రుండవునీవు, సజ్జనుఁడవున్, క్ష్మాదేవవర్యుండ, వె
ట్లైనం గ్రోధము చాల న్యాయముగ నీయందుండు, నట్లౌటచే
దీనున్ నన్ గృపఁజూచి యెప్పటివలెన్ దివ్యద్విమానంబుపై
నానాలోకములం జరింపుమనుచు రక్షాశంబు గావింపవే" ౩౫౮

వ॥ అనియిట్లు ప్రార్థించుటయు నత్తపస్వి ౩౫౯

తే॥ "ఇట్టిరూపంబుతోన నీ విటువసింపు మంచు నింకొక్కమాఅంటి నరుగు, దుష్ట !
కడుపుచెడఁబుట్టినట్టి యీచెడిపె యిట్లె దిసమొలం బడియుండు నీవెసను సతము,

కం॥ బ్రదుకదు వేవిధములకిది, బ్రిదికిన నీదిస్సమొలయ ప్రాప్తం, బటుగా
కెదఁ బటువ తొల్పఁదలఁచినఁ బదిపదివిధములయి శిరము పడుఁ బుడమిపయిన్ ౩౬౦

వ॥ అనిపలికి నిజాశ్రమంబునకుఁజనియెఁ, జిత్రాంగదుఁడు ఫలవతీసహితంబుగా నచట నదేవిధంబునం బడియుండె, నంతఁ గొంతకాలంబునకుఁ జైత్రశుక్లచతుర్దశీదినంబునం దాక్షేత్రంబునకుఁ జితేశ్వరపీఠసందర్శనార్థమై శశిశేఖరుండు గణంబులతోడను యోగినులతోడను గూడుకొని చనుదెంచుటయు నర్ధరాత్రంబునం దయ్యోగినులు మహామాంసంబు మహామాంసంబని పెద్దయెలుంగున నర్తమానులగు గణంబులతోడి స్పర్ధమై దేవదేవుముందఱ నర్తనంబొనరించిరి, యయ్యెడ జాబాలితనూజయగు ఫలవతియుఁ జిత్రాంగదుండును సమీపించి ౩౬౧

ఆ॥ "ఆస్మదీయమైనయట్టి మాంసంబు మే మిచ్చుచున్నవార మెలమి మీరు
బాగుగా గ్రహించి యోగినులార ! మీయిచ్చవచ్చినట్లు లిది తినుండు" ౩౬౩

వ॥ అనిపలుకుటయుఁ గుష్ఠవ్యాధిసమావృతుండగు నప్పురుషుని వివస్త్రయగు కన్యకం దిలకించి యోగినులును గణంబులును మహాదేవుండు నందియును వెఱఁగందిరి, యందుఁ ద్రిలోచనుండు చిత్రాంగదుఁ జేరంబిలిచి యిట్లనియె, ౩౬౪

ఉ॥ "చీమలకుం బ్రియంబయిన జీవమ యిచ్చెదమంచుఁ బూన్కిమై
వేమఱుఁ జాటుచుంటిరిటు, విస్మయమయ్యెను జూడ మాకుఁ గు
ష్ఠామయపీడ్యమాన ! యెవరయ్యెదవీవు ? వివస్త్రయైన యీ
భామిని దానెవర్తు ? తెలుపంగదె వేడుకయయ్యెడిన్ వినన్" ౩౬౫

వ॥ అనియిట్లనుగుటయు నతండు కన్యాసంగమ మునీశ్వరశాపప్రభృతి స్వకీయవృత్తాంతం బంతయు వక్కాణించె, నంత దేవతలలోఁజేరిన గంధర్వుండగుటవలనఁ దథారూపుండగు చిత్రాంగదునెడలఁ గృపాళుండై శంకరుండు ౩౬౬

కం॥ "ననుదర్శించితి కిరలు, చెనయదుమిము నృత్యువింకఁ జితాంగద! య
ట్లునుగాక నాదు సందర్శనము వృథాగాదు, కోరు సమ్మత, మిత్తున్" ౩౧౭
వ॥ అనిపలుకుటయు నతండిట్లనియె. ౩౧౮

ఆ॥ "వ్యాధి నన్నుఁబట్టి వేధించుచున్నది, వదలదద్ది తనువువదలువఱకుఁ,
గాన వ్యాధివీడి గగనచరుండఁగాఁ గరుణసేయు, సురపురికిఁ జనుదు" ౩౧౯
వ॥ అనియిట్లు వేఁడిన విని శంకరుండు. ౩౨౦

—• చిత్రాంగదేశ్వరుఁడు ఫలవతికి వరమిచ్చుట •—

ఉ॥ "నీవిట నాదులింగమును నిల్పి యొకబ్దము పూజసేయు మో
దైవతయోని! యెట్టులెటు దానికిఁ బూజలొనర్తు యట్టటుల్
తావకమైన జాడ్యమును దా తొలయమందును, ఖేచరత్వముల్
నీవశమౌ ననంతరము, నీవు త్రివిష్టపమొందు దొయ్యనన్, ౩౨౧
ఆ॥ పీఠమధ్యమునఁ బ్రవేశించుటుంజేసి ఫలవతియును యోగపట్టదాల్చి
వస్త్రహీనముగనె ప్రజ కర్చనీయయై తత్సమస్తకాంక్షితముల నొసఁగు, ౩౨౨
తే॥ ప్రథమ మీయమఁ బూజించి భక్తితోడఁ బిదపఁ జేయంగవలయును బీఠపూజ,
యట్లుగావించువారల కర్థసిద్ధి ఘనమె యరచేతి యుసిరికకాయగాక" ౩౨౩
వ॥ అని వచించుటయు ఫలవతి యత్యంతసంతుష్టస్వాంతయై యోగినీబృంద మధ్యంబున నిలిచి యాడందొడంగె, నానృత్యంబునకు మహేశ్వరుండు మహామోదంబునం దేలుచు నావిడం బిలిచి ౩౨౪

కం॥ "నీయాటయు నీపాటయు నాయంతటివాని నధికనవ్యామోద
శ్రీయుతుఁ గావించెను, వత్సా! యందున నస్మదుక్తి శ్రవణింపు మికన్, ౩౨౫
కం॥ ఎవఁ డాగమమంత్రంబుల నవనతుఁడై కల్లు మాంస మర్పించుచు నీ
దివసంపు టర్ధరాత్రిము భవదర్చనసేయు వాఁడు పగరం గెలుచున్, ౩౨౬
సీ॥ గగనచారికి నేని గట్టుగట్టి యతండు కదలకుండఁగఁజేయు గడియలోన,
మతిమంతునకు నేని మంతిరించి యతండు తెలివిదప్పఁగఁజేయుఁ దలఁచుమాత్ర,
బ్రహ్మరాక్షసు నేని పట్టుఁబట్టి యతండు పాఱఁదోలును కెప్పపాటులోన,
మేదినీశ్వరు నేని బూదిఁజల్లి యతండు తనవశంబుననుంచుఁ దక్షణమున,
దిట్టి యతఁ డెట్టిశ్రీమంతుపట్టి నేని బిచ్చమెత్తించిమఱి విడ్చిపెట్టు నవల,
ధీవనమొసంగి యతఁ డెంతదేబె నేని సమధికైశ్వర్యవంతుని సలిపితీరు, ౩౨౭

సీ॥ ఇంద్రాగ్నియమనైరృతేశాన యాదసాంపతిముఖ్య రాష్ట్రదిక్పాలకులను
గంటిని తెప్పవైఖరి ననుత్క్షణమును వెలుఁగుచుండెడి క్షేత్రదైవతమును
బ్రత్యహంబునువచ్చి వైపరాష్ట్ర్యంబు గానిందు నాకాశదేవతలను
నఖిలసత్కర్మంబు లాచరించుటకు మూలాధారమైన యీయాంగణమును
నిన్ను విధియుతముగ నిష్ఠఁ బూజించి త్రికోణకుండమందు గుగ్గులమునఁ
గాని నైరి యొడమకాలి ఘూళింగాని వేయువరు లెవంతు వేల్చు వాఁడు ౩౪౮

కం॥ శత్రుస్తంభనమొనరిచి ధాత్రిం బ్రసంయశేముగాంచుఁ దన్వంగి ! యిఁకన్
శత్రూచ్చాటనమోహనసూత్రములను వినుతు వినుము శుభ్రితిపేయముగన్, ౩౪౯

కం॥ శాత్రవు మదినిడుకొని తత్పత్రాద్యర్తనమలార్త ధాత్రీఫలముల్
పాత్రముగ వ్రేల్చునాతఁడు పుత్రీ ! సమ్మోహనంబు పూర్తిగ జరుపున్, ౩౫౦

కం॥ శివనిర్మాల్యముతో శతృవు స్నానముచేసినట్టి తోయముబుగదన్
భవదగ్నిమ్మున వ్రేల్వఁగనవు శత్రూచ్చాటనమున కబలామణిరో ! ౩౫౧

కం॥ ఈచిత్రాంగదుఁడును దా నీ చెట్టంబట్టి బిట్టు నెచ్చెలియయ్యెన్,
నీచెలిమి నీతఁడును సంకోచముతే కర్త పూజఁ గొనుఁ బ్రజచేతన్'' ౩౫౨

వ॥ అనివక్కాణించుటయు ఫలవతియిట్లనియె, ౩౫౩

కం॥ "నాపై నీకు ననుగ్రహమే పొడమిన మఱియునొకటి యిమ్ము వరమ్మున్,
శ్రీపార్వతీమనోహర ! యాపని నన్నధికసమ్మదాంబుధి ముంచున్, ౩౫౪

తే॥ నాదుజనకుండు జాబాలి నావిధమున నుత్తమొలతోడ నిటుఁ బడియుండుఁగాక,
బ్రహ్మవర్ణవిరుద్ధమై పరఁగు నాదు నాటుగాంచి తపించు చహర్నిశములు, ౩౫౫

కం॥ కలు మూచూచును, వండినఫొలఁ బొడగాంచును, యథేచ్ఛఁ బొలుపారెడి నా
చెలువున కలమటుగుడుచును గలకాల మతండు నాదుకట్టెదుట శివా !'' ౩౫౬

వ॥ అనినవిని మహాదేవుండు ౩౫౭

కం॥ "ప్రకృతము నీవాక్రుచ్చిన సకలము నేతద్విధమున జరుగునుగానన్
మకముండు మిఁక శుభాంగిరో ! స్వకీయలోకమున కేను జనుచున్నాఁడన్" ౩౫౮

వ॥ అని చెప్పి యంతర్ధానంబుఁ జెందుటయుఁ జిత్రాంగదుం డచ్చోట గొప్ప దేవళంబుగట్టించి దేవదేవుండగు శంకరుని లింగంబును సంస్థాపించి దివారాత్రంబు లతంద్రితుండై యర్చించి సంవత్సరాంతంబున శమితజాడ్యుండై సురూపంబుధరియించి విమానంబుపై స్వర్గంబునకుఁ జనియె, జాబాలి ప్రజ పరిహసింప దిగంబరుండై యా పీఠంబున కేతెంచి నిజపుత్రీప్రదర్శ్యమాన తత్తద్వికారవీక్షణసంజనితదుఃఖయుతుండై సర్వదా యుండుచు ౩౫౯

— స్త్రీల యుత్కృష్టత్వాపకృష్టత్వప్రశంస —

శా॥ 'ఇస్సీ! బ్రాహ్మణవర్ణమందు మసఁగా యీవృద్ధురాచార, మే
నన్నింపన్నుఁడ యాఁచుసంతుఁగనుఁ, దబ్బారీసక్తత్వంగ మే
నస్త్రీమానుదమయ్యె నాకు, నథము ల్నిత్యంబుఁ దగ్గోని రే
తస్సిక్తంబును జేయుచుందు, రెటుఁగం దద్ధస్యవకా దుర్గతుల్" ౩౯౦

వ॥ అని యాఁచుపుట్టువున గర్హించుటయు యోగినులు కోపాన్వితలై ౩౯౧

ఉ॥ "యోగముఁబూని నాఁడె నని యుద్ధురగర్వముతోడ మూర్ఖ! సు
స్త్రీగణమెల్లఁ దిట్టెదవు, స్త్రీలక పుట్టిరి శేషకూర్మ, లా
భోగిపకూర్మరాజముల భూమి భరించుచునున్న, వాభువిన్
బాగుగ నిల్చియున్నది ప్రపంచముసర్వము, నట్లుగావునన్ ౩౯౩

తే॥ స్త్రీలచేతన సుప్రతిష్ఠితము విశ్వ, మల్పకాలంబులోనన యధికయోగ
మెనసి యున్నతపదమున కేగనున్న యుష్మదాత్మజయును జాల యోగ్యురాలు,
తే॥ నీవ యింకను ఛాందసభావమూని శుద్ధమూర్ఖుండవగుచుంటె చూచుకొనుము,
నీవ యింక నవిద్యాప్రభావమునను ఘోరసంసారవారిధిం గూలుచుంటి" ౩౯౪

వ॥ అనినవిని జాబాలియిట్లనియె, ౩౯౫

ఉ॥ "స్త్రీలు వినింద్య, లేపనిని దీఱఁదుఃఖము దెచ్చిపెట్టుచుఁ,
క్రీలలసౌఖ్యమిచ్చుసుఖ మిందును నందును గానరాదు, హా
చ్ఛాలము పూరుషాళికిది, శుంభనిశుంభదశాననాదులే
స్త్రీలనుగూర్చి కాదె మును తీఱినవారయి రెందఱందఱో, ౩౯౬

క॥ తాదృగ్బ్రాహ్మణు గౌతము గాదిలి పెండ్లా మహల్య, కడ కావడయున్
దా దేవేంద్రునితోడం బోఁదలపడె, స్త్రీస్వభావమును గనుగొనుఁడీ" ౩౯౭

వ॥ అనియిట్లు వక్కాణింప ఫలవతియతనిదిక్కు మొగంబై యిట్లనియె, ౩౯౮

శా॥ "మూఢాత్మా! యబలాజనమ్ము సకలమ్మున్ నింద్యమం చెద్దియో
గాఢంబైన పరిసక్తి యోగినులతోఁ గావించుచున్నాఁడ, వా
ప్రౌఢిన్ నాకడఁగానిపింపు, మిపుడే ప్రత్యుత్తరంబిచ్చి నీ
రూఢాహంకృతిపెల్లడంతు నెటు నూరుం జేసు లేకుండఁగన్, ౩౯౯

శా॥ "స్త్రీమాహాత్మ్యము సంఘటించుననియుం జింతింప కం దాత్మజన్
దేహంబెల్లను వాయఁగొట్టితివె, యీదృక్క్రూర్మ మస్పృశ్యుఁడే
నాహా! చేయునె, బుద్ధియున్నె యిసుమంతైనన్ మదిన్ నీకు, నీ
మాహాత్మ్యంబు బడుగంబెట్టఁ జేరిలకు మీఁకన్ మత్సన్నిధానంబునన్, ౪౦౦

తే॥ కోపినంగూడ నీమెయిం గొంచెమేని కరుణయున్నది యేపారం గానఁబడదు,
మరల నేమంచు స్త్రీగుణ సెరములేక ధర్మపన్నంబులం జెప్పఁ దరలినావు ౪౦౧

కం॥ పోవును బ్రాయశ్చిత్తము గావించినకడప నెట్టికలుషములైనన్,
స్త్రీవధపాపముఁబాపెడి త్రోవం జెప్ప మీవ నుగికిఁ దోఁచినయెడలన్ ౪౦౨

శా॥ నీచే దెబ్బలుతిన్నయందులకు నేనిక్ నేను జింతిల్లరా
నీచా! నన్నుశపించి దిప్పమొలబానిం జేసి, తాపాతకం
బాచంద్రార్కము నెన్నువీడదన, దక్షాటం బదేసఃఫలం
బీహోటం బడియుండుచుం గుమవ్రమే నేకాకిఁ గాపుండఁగక్,

౪౦౩

కం॥ తిట్టవు స్త్రీల నిఁకెన్నఁడుఁ గొట్టవు కట్టియలతోడఁ గూఁతుండ్రి నిఁకన్,
నెట్టుకుకుం దగినంతటి చెట్టతనం జేమిగలనొ స్త్రీకడఁ జెపుమా, ౪౦౪

కం॥ నెలనెలకుం బ్రవహించెడి యలఘుతర రజఃప్రవాహమందునఁబడియే
కలుషంబుఁ గొట్టుకొనిపో నలివేణులు నింద్యలెట్టులగుదురు కుమతీ !" ౪౦౫

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు జాబాలి ౪౦౬

కం॥ "పరపురుషసంగమంబునఁ దరుణులు చాండాలులగుట తప్పనియగి, యా
దురితాత్మ రాంధ్ర నిప్పులఁబొరలిచినైనను విశుద్ధి పొనరుపవశమే" ౪౦౭

వ॥ అనుటయు మఱియు నక్కన్యక యిట్లనియె, ౪౦౮

ఆ॥ "ధీవిహీన! మరల స్త్రీజన మపవిత్రమనుచు బిట్టు పేర్ల కాలకింపు,
మనువు దీనిఁగూర్చి మును రచియించిన పద్దియంబొకండు పఠనసేతు, ౪౦౯

ఆ॥ విప్రపాద మావుపృష్ఠ మ్మజాహాయముల ముఖంబుఁ బ్రియతములు ధరిత్రి;
నంగనాశరీర మాపాదమస్తకమ్మను బవిత్రమగుచుఁ బొగడఁబడెడు". ౪౧౦

వ॥ అనవుడు మఱియు జాబాలి ౪౧౧

ఆ॥ అంతటను విశుద్ధ లగయ గోబ్రాహ్మణు, లజము హయము ముఖమునందు శుద్ధ,
మంగనాశరీర మాపాదమస్తకమ్మను నశుద్ధ, మద్ది ముట్టనగునె ౪౧౨

వ॥ అప్పలుకుటయు వెండియు ఫలవతియిట్లనియె, ౪౧౩

ఆ॥ "కాంతయున్నయిల్లు కల్పకావాసంబు, ధనదుఁ డాగృహస్థు ననుచరుండు,
వానికరమునందె వఱలుఁ జింతామణి, లేనివాఁడె కాంతలేనివాఁడు" ౪౧౪

వ॥ అనినవిని మఱియు నమ్మునీశ్వరుండు ౪౧౫

తే॥ "కామినీభూత మేయింటఁ గదలకుండు నష్టకష్టంబులును దాని నంటియుండుఁ
దద్గృహస్థుండు సకలసంతాపములకు నాస్పదంబయి నారక మనుభవించు" ౪౧౬

వ॥ మరల నక్కన్నియ యిట్లనియె, ౪౧౭

క॥ "ధర్మార్థకామమూలకశర్మములన్నియును భోగసంస్థాయములుక్

నిర్మించువార లల సహధర్మిణులయినట్టి స్త్రీలు ధారుణిలోనన్" ౪౧౭

వ॥ వెండియు జాబాలియిట్లనియె, ౪౧౮

కం॥ "ధర్మార్థకామనాశకకర్మములును సమధికంపుఁ గష్టశతములున్
దుర్మార్గురాండ్రు స్త్రీలు వినిర్మింతురు గాన వాండ్ర స్నేహము తగునే" ౪౨౦

వ॥ ఫలవతి యిట్లనియె, ౪౨౧

కం॥ "నాలుగు పురుషార్థములును నాలుగు వహ్నిప్రదక్షిణంబులచేతన్
బాలలగు స్త్రీలు పరిణయవేళనె చూపింతు రందురు విభులకు నెలమిన్" ౪౨౨

వ॥ జాబాలి యిట్లనియె, ౪౨౩

ఆ॥ "వహ్నిచుట్టు బిట్టు వైవాహికములోనె త్రిప్పి మొదలుపెట్టు స్త్రీ స్వకాంతు
సంతతంబు నిన్ను సంసారవనిట్లు త్రిప్పుచుండు ననుచుఁ దెలుపుపొంటె" ౪౨౪

వ॥ ఫలవతి యిట్లనియె, ౪౨౫

తే॥ "కర్ణములదాఁక వ్యాప్తమౌ కన్నుగవయు బలిసినట్టి చన్నులుం గలవధూటిఁ
గాంచి సుజ్ఞానియైనను గామవశుఁడు గాక యేమానవుం డుండఁగలుగు నిలను"

వ॥ జాబాలి యిట్లనియె, ౪౨౭

ఆ॥ "రంతుకాముఁడగుచు రమణి డగ్గఱెడి యేయజ్ఞజనుఁడు నాశమందకుండుఁ
బండటన్న భ్రాంతి మండెడియగ్నిలోఁ ద్రింగనెంచి దూకు మిడుతవోలె" ౪౨౮

వ॥ ఫలవతి యిట్లనియె, ౪౨౯

సీ॥ "మొనలుండుచోఁ గైదోఁ కనుగొనరానంత బలుపులై నునుపులై వెలుఁగునవియు
బలుగుండు రాతికిం దులయనం దగినంత కాఠిన్యమును గల్గి క్రాలునవియుఁ
గొమ్మన వలయంపు దిమ్మ తేర్పఱచిన ట్లుద్ధవృత్తాకృతితోడ నుండునవియుఁ
బోడగన్న మాత్రానఁ బురుషుల హృదయము ల్హరియింప దక్షమై యలరునవియు
నైన స్త్రీస్తనముల నాసక్తి సేవించువాఁడ పుణ్యజనుఁడు వాస్తవముగఁ,
బుణ్యజనతముండు పో మధుమాంససేవనము నాచరించువాఁడు మఱియు," ౪౩౦

వ॥ జాబాలి యిట్లనియె,

కం॥ "మండలములును నాభోగ లఖండాకృతి నపుడ ముక్తకంచుకములు నౌ
కుండలులఁ దాఁకుపనియును దండిద తాదృక్స్తనములఁ దాఁకుటకంటెన్" ౪౩౨

వ॥ ఫలవతి యిట్లనియె, ౪౩౩

కం॥ "హృదయంగమాంగులగు నీసుదతుల సంభోగమొకటె సుఖదము గాదె
న్నఁ దదుపగూహనమును సమ్మదముం గలిగించు, మేన మొలిచెడుఁ బులకల్"

వ॥ జాబాలి యిట్లనియె, ౪౩౫

కం॥ "మదమత్తలైన యేతత్సుదతుల సంభోగ మొకటె దోషముగా దె
న్నఁ దదంగస్పర్శనము దురితముఁ గూర్చును, నరకమునను ద్రోయును బురుషున్"

వ॥ ఫలవతి యిట్లనియె, ౪౩౬

ఆ॥ అంగనానురాగ మార్జించుతిర్యాతి నెవ్వఁ డధిక సౌఖ్య మెనయకుండు,
నెవఁడు కాఁడు పత్రిజకు నెంతయు స్పృహణీయుఁ, డెవనిసుకృతి మోజవృద్ధి కాదు" ౪౩౯
వ॥ జాబాలి యిట్లనియె,
కం॥ స్త్రీలంపటుఁడగువానికి నేఁలను ముక్తిగలుగు, నెటులాతనికిన్
మేలౌనఁగూడెను, నెవ్వఁడు చాలఁబ్రశంసించు వాని సజ్జనుఁడనుమన్ ౪౪౦
వ॥ ఫలవతి యిట్లనియె, ౪౪౧
కం॥ సంసారంబునఁజొచ్చి రిరంసుతమను కీటమునకు రమణీయస్త్రీ
పూసలతెనున్న రుచించుఁ, బుమాంసునకిఁకఁ జెప్పనేల పతియుతుఁడగుటన్
వ॥ అనవుడు జాబాలి వేఁడియునిట్లనియె ౪౪౩
కం॥ "మలమునఁబుట్టిన క్రిమికిన్ మలము సదా యభిరుచించుమాదిరిగా ని
చ్చలు సంసారమునంబడి పలవించెడి కాముకునకుఁ బడఁతి రుచించున్" ౪౪౪
వ॥ నావుడు ఫలవతి ౪౪౫
కం॥ "పురుషుల కత్యంతము సుఖకరమగుస్థానం బొకండు కనఁబడమిని ద
త్పరమేష్ఠి యరసియారసి స్థిరముగనుండన్ సృజించె స్త్రీరత్నంబున్" ౪౪౬
వ॥ అనినవిని మునియిట్లనియె, ౪౪౭
కం॥ "జగమును బంధించుటకుం దగుసాధన మెదియటంచుఁ దడవారసి యీ
వగలాడుల సృజియించెను భగవానుఁడు బ్రహ్మ పురుషపదనిగళముగన్" ౪౪౮
వ॥ అనియిట్లు మునిశార్దూలుండు బదులుచెప్పియు మాటకుమాట తెగులను
సామెత ననుసరించి పదపడి ప్రత్యుత్తరంబునీయనొల్లక ౪౪౯
ఆ॥ "బాలవయ్యుఁ బూర్వపక్షంబు సేయుచు నున్నదాన వస్మదుక్తులెల్ల,
నట్లుగాన నా కనర్హంబు నీతోడ వాదులాడు టింక వాస్తవముగ, ౪౫౦
కం॥ ఈదృక్శాస్త్రవిచక్షణ వీదృక్షవు నాదుబిడ్డ, వేధస్యండన్,
లేదిఁక నీపైఁగోప మ్మోమ్దుహితనా! స్వేచ్ఛఁ గ్రీడనొనరుచు మింకన్" ౪౫౧
వ॥ అనిపలుకుటయు యోగిసిమధ్యగతయగు ఫలవతి ఓడియపడి స్నేహవత్సలుఁ
డగు తండ్రికి నమస్కరించి యిట్లనియె, ౪౫౨
కం॥ "తెలిసియొ తెలియకనో నే నీపలుకుల నన్నిటిని బూర్వపక్షము సేయన్
దలపడినదాన, నది మదినిలుపకు, క్షంతవ్యరాల, నేఁగదు బాలన్, ౪౫౩
కం॥ ఈపీఠమందుఁ బ్రథమము నీపూజయొనర్చెయు భక్తి నిత్యంబు జనం,
బాపైని సకలపీఠశ్రీపూజన, మూర్ధ్వగతిని జెందుదు రవలన్" ౪౫౪
వ॥ అని యిట్లు వక్కాణించె, జాబాలియు నతని సుతయుఁ జిత్రాంగదేశ్వరుం
డును దత్స్థానంబున నిట్లువసించిరి, వారి మువ్వురిం బ్రత్యహంబును బూజించువాఁడు
సిద్ధింబొందెడు, భూతలంబున వానికసాధ్యం బొకింతయు నుండదు, రాజముఖ్యు
లచేఁ బూజింపఁబడి దివ్యభోగంబు లనుభవించెడి, నీయాఖ్యానంబుఁ జదివినవారును
విన్నవారు నిందు నందు సర్వకామంబులం బొందుదు"రనుటయు ఋషులిట్లనిరి,

—♦ హరలబ్ధవరులైన యమరు లసురులఁ బాఱఁదోలుట ♦—

కం॥ "అడిదములం దులఁదూఁగెడి బడితెలచేఁ జావమోదఁబడినదయియు నా
బిడ జీవించుటచూడఁగఁ గడువెఱఁగుజనించెఁ, జెపుము కారణ మనఘా !"
వ॥ అనియడుగుటయు సూతుండు, ౪౫౮

తే॥ "మాఘకృష్ణచతుర్దశి మహితుఁడైనయట్టి గంధర్వుతోడ నా యవనిదేవ
తనయ పుణ్యదమైనట్టి తదమరేశ్వరంబునఁ బ్రవేశమొనరించె దంబుమీఱ,
ఆ॥ అది యకాలమృతిని హరియించుటయె కాక కాలమృతినిగూడఁ గలుగనీయ,
దదికతంబుగాఁగ నమ్మునికన్యక బిట్టుకొట్టఁబడియు గిట్టదయ్యె" ౪౫౯
వ॥ అనుటయు మునులు వెండియునిట్లనిరి, ౪౬౦

కం॥ "అమరత్వము కృపసేసెడి యమరేశ్వరుఁ డెవరిచేత నాస్థలమునఁ బూ
ర్వమునఁ బ్రతిష్ఠితుఁ ? డెట్టిమహిమగలఁ ? డంతయును జెప్పవే దయతోడన్"
వ॥ అని యిట్లడిగిన సూతుండు ౪౬౨

కం॥ "దక్షప్రజాపతికి సుత లక్షీణద్యుతిసమేత లదితియు దితి, యా
ఋక్షేశముఖులఁ గశ్యపుఁ డీక్షించి వివాహమాడి యెంతయుఁ బ్రీతిన్ ౪౬౩
వ॥ కాఁపురంబు సేయుచుండుటయు నదితికి దేవతలును దితికి రాక్షసులును
బ్రభవించి రాక్షసులచే దేవతలుకొందఱు ధ్వంసముచేయఁబడిరి, కొందఱు పరాజితు
లైరి, కొందఱు దెబ్బలుతిని భయంబునఁ బాఱిపోయి,రంత దేవమాత యచ్చోటికేతెంచి
నక్తందివంబులు తపంబుండుడు యుగచతుష్టయంబున కుర్వీం బగుల్చుకొని శివలిం
గంబు వెలువడియెఁ, బదపడి యాయమ ప్రస్తుతించి ప్రణిపాతంబొనరించుటయు ౪౬౪
కం॥ "భవదభిమత మెయ్యదియో పువుఁబోఁడిరో ! వేఁడు, మిచ్చిపోయెద వేగన్,
ధవళాంశుశేఖరుఁడ, నీస్తవనములకు మెచ్చి సుప్రసన్నుఁడనైతిన్" ౪౬౫
వ॥ అని గగనాంగణంబున నశరీరవాణి వెడలుటయు నదితి ౪౬౬

ఆ॥ "మామకీనసుతుల మదమున దితిసుతుల్ యుద్ధమునఁ బొకార్చుచున్నవారు;
వారు వారిచే నవధ్యులై మఱి నిరాయాసులై వసింప నగు మహేశ ! " ౪౬౭
వ॥ అని ప్రార్థించుటయు భగవానుండు ౪౬౮

ఆ॥ "అస్మదీయమైన యట్టి యీలింగంబు సంస్పృశించి యెవరు సంగరమున
కరుగఁగలరొ వార లబ్దంబువఱకు నవధ్యులగుచునుంద్రు వాస్తవముగ, ౪౬౯
వ॥ అని గగనముఖంబునం బ్రకటించి విరమించుటయు నదితి హతశేషులగు
సుతులం దోడ్కొనివచ్చి యాలింగంబును గనంబఱచి తన్మాహాత్మ్యంబంతయు వక్కా
ణింప వారలెల్లరు నమస్కరించి శక్రపదం బాక్రమించుకొని స్వర్గభోగంబు లనుభవిం

చుచు నందనవనంబున విహరించు దానవులపైఁ గవిసి, రంత వార లదిగనుంగొని ధృతశ
స్త్రాస్త్రవర్యులై యెదురునడచుడు నుభయబలంబులకును ఘోరయుద్ధంబుజరగె, నంత
నమరు లసురుల ఛిన్నభిన్నంబుగావించిన హతశేషు లచ్చోటువాసి పలాయితులై
పాతాళోధిన్నాశ్రయించిరి, పదపడి పాకశాసనుండు స్వరాజ్య మఖిలంబును స్వాధీనపఱ
చుకొనియె, దానవులు తత్క్షేత్రమహాత్మ్యమంతయు శుక్రముఖంబునవిని మాఘకృష్ణచతు
ర్దశీదినంబునం దాముమ దల్లింగంబు నర్చింపఁ బ్రయత్నించుటయు నింద్రుఁడయ్యది
నారదువలన నెఱింగి తల్లింగసంరక్షణంబునకుఁగా ముప్పదిమూఁడుకోట్ల దేవతలంగూడి
యక్షేత్రంబుఁ బరివేష్టించె, రాక్షసు లయ్యది వీక్షించి భయంబునం బాఱిపోయి, రంతఁ
బ్రభాతంబున మరల సురలెల్లరుం గూడుకొని ౪౭౦

తే. ॥ ఈమహాక్షేత్రమునువీడి యిపుడు మనము స్వర్గమునకేగువో రాక్షసప్రవరులు
లీలఁజనుదెంచి భక్తి నీలింగమునకుఁ బూజచేసి యవధ్యతం బొందఁగలరు,

ఆ॥ కానఁ గోటికొకరుగా మనలోపలి వీరు లిచట నుండితీరవలయుఁ,
దక్కఁగలిగినట్టి దైవతములు నింద్రుఁ డేగి స్వర్గలోక మేలవలయు" ౪౭౨

వ॥ అని యాలోచించి యష్టవసువులును ద్వాదశాదిత్యులును నేకాదశరుద్రులును
నశ్వినులును లింగసంరక్షణార్థ మందువసించి తక్కంగలవార లింద్రసహితంబుగాఁ
ద్రిదివంబునకరిగిరి, యిట్లిటిచేఁ బ్రతిష్ఠింపఁబడి దేవాలకు మృత్యువుతేమండఁజేయు
కతఁబున నాలింగంబును దక్షేత్రంబును నమరేశ్వరంబునాఁ బ్రఖ్యాతంబులయ్యె,
నాటాలిచేఁ గొట్టఁబడియు నాకన్యక సమయమికిఁగల కారణంబిది" యని వక్కాణించు
టయు నమ్మహర్షులు ౪౭౩

—• వసురుద్రాదిత్యుల పేళ్ళు •—

కం॥ ॥ వసురుద్రాదిత్యులయును నసమవరారూపులైన యశ్వినులయుఁ బే
ళ్ళసదృశవాగ్వైభవయుత ! వినువక వేర్వేఱఁ జెప్పవే దయతోడన్ " ౪౭౪

వ॥ అని యడుగుటయు సూతుండిట్లనియె, ౪౭౫

తే॥ యత్ర్యంబకావ్యయుఁడును మృగవ్యాధుఁడును వృషధ్వజుండు నజైకపాత్సంజ్ఞుఁడీశ్వ
రుఁడుఁ గపాలియు మఱి యహిర్బుధ్న్యుఁడుం బినాకి శర్వుండుదహనవృషాకపులని

వ॥ ఏకాదశరుద్రులయు ధరుండు ధ్రువుండు సోముండు మఖుండు ననిలుండు
ననలుండుఁ బ్రత్యూషుండుఁ బ్రభాసుండు నని యష్టవసువులయు సూర్యుండు భానుం
డుఁ దాపనుండు నర్యముఁడు ధాత భగుండు గభస్తి ధర్మరాజు స్వర్ణరేతుండు దివా
కరుండు మిత్రుండు వాసుదేవుండు నని ద్వాదశాదిత్యులయు నాసత్యుండు దస్రుండు
నని యశ్వినీదేవతలయు నామంబు, లీముప్పదిమువ్వురు సురనాయకులును దానవవధా

క్షమై నిత్యంబు నీక్షేత్రంబునం దుందురు, పరమపదంబునభిలషించువిచక్షణు లష్టమీచతుర్దశీతిథుల రుద్రులం బూజించునది, స్వర్గంబువాంఛించువారు దశమియందును విశేషించి యష్టమియందును వసువులనారాధించునది, సత్వంబుగోరువారు సప్తమియందును షష్ఠియందును దివాకరుల సేవించునది, ద్వాదశినాఁడు దేవవైద్యులైన యశ్వినుల నర్చించునది, దాన నీరోగులయ్యెద"రని యిట్లు వక్కాణించి మఱియునూతుండు

—♦ శుకవ్యాససంవాదము ♦—

తే॥ "అట్లు వటికేశ్వరుఁడను నాఖ్యగలిగి యింకనొకదేవుఁ డచ్చోట నెసఁగుచుండు,
హరుఁడు పుత్రప్రదుండు నాపాపహరుఁడు ధీరవరులార! శౌనకాదిమునులార!

వ॥ శుకుం డరణ్యంబునకుఁజనుటయు హాటకేశ్వరంబునఁ దొల్లి వటిక తపంబుండి వ్యాసునివలనఁ గపింజలుఁడను పుత్రుంగనియుండె" ననిన విని మునులిట్లనిరి,

తే॥ "ఎవ్వరీవటికాహ్వాయ? యెందుకొఱకుఁదపముజలిపెను? శుకుఁ డేల తల్లిదండ్రి
విడిచి యడవికేఁజనియె? నావెనుక వ్యాసునెనసి వటిక కపింజలు నెట్లుకనియె?"

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు వెండియునూతుండు ౭౧

సీ॥ స్వాంతంబులోన నీషన్మాత్రమేనియు నభిలాషములులేని యతివిరాగి
తనొ్నరు ల్దూషించుచున్నప్పుడైనను నలుకవహింపని యధికశాంతుఁ
డపయిదియనకుండ నఖిలవిద్యలఁగూడఁ గొనవెళ్ళఁజదివిన కోవిదుండు
ఎదఁదలంచినమాత్ర నెటువంటిపనినేని లీలఁ గావింపఁజాలినమహాత్ముఁ
డట్టి మహనీయతముఁడైన వ్యాసునకును మదిని గార్హస్థ్యమునెపూని మంచిదైన
గతినిసాధింపఁ గోరికగలిగె, వంశ మంతరింప నుపేక్షించు టర్హ మగునె, ౭౨

వ॥ జాబాలికడకేగి యతనిసుతను వటికయనుదానిఁ బింజలాపదనామధేయ నిమ్మని ప్రార్థించి యొసంగినఁ బరిణయంబై తత్సమేతంబుగానుండ నావిడ గర్భంబు ధరియించెఁ, బండ్రెండువత్సరంబులు గతించినను శిశు వుదయింపక గర్భస్థుఁడయియె విన్నవానినెల్ల వ్యాద్గతంబుచేసి, ౭౩

సీ॥ అభ్యసించెను జతురామ్నాయముల శ్రద్ధ సస్వరంబుగ నంగసహితముగను,
మనుయాజ్ఞవల్క్యాది మహనీయకృతములౌ ధర్మశాస్త్రములను దగఁ బఠించె,
స్కాందాదికాష్టాదశమహాపురాణంబు లుపపురాణంబులు నొగి గ్రహించె,
సుజ్ఞానబోధకసూత్రోపనిషదాదిమోక్షశాస్త్రములను గుక్షినిలిపె,
నవ్యమైనట్టి యుచ్చస్వనమున సలిపె రమణ స్వాధ్యాయపారాయణమును సతముఁ
గడుపులోనన యంతయు నడపెఁగాని యివలకరుదేరనెంచఁ డొకింతయేని,

వ॥ జఠరమాశ్రయించి యతఁ డట్లు వృద్ధిఁజెందిన కొలందిఁ దల్లి యత్యంత బాధితయై యుమ్మలికంబుగుడుచుటయు వ్యాసుండు విచారపడి ౭౪

ఆ॥ “ ఎవఁడవీవు ? నాదునింతిగర్భంబునం జొచ్చి బాధపెట్టుచుం గరంబు
నివలకరుగుదేర వెన్నాళ్ళకుం, బిశాచంబువో లెనుంటి సత్యముగను” ౪౭౬
వ॥ అనినవివి గర్భంబిట్లనియె, ౪౭౭
సీ॥ నీచాతినీచపిశాచంబు నేనాదు, జనులఁబీడించు రాక్షసుఁడనాదు,
సేవనీయంబైన దైవతంబుననాదు, నవనిప్రాపైన మానవుఁడనాదు,
వండికాయముగల దంతావళమునాదు, రయమునఁబాఱు గుఱ్ఱంబునాదుఁ,
గుజనభక్ష్యంబైన కోడిపుంజుననాదు, మిక్కిలిససువైన మేఁకనాదు,
వృథ నెనుబదినాల్గువేలయోనులలోనఁ బుట్టి బిట్టుతిరుగునట్టిచెట్ట
నే నెవండననుచు నీతోడఁజెప్పికొందును మునీంద్ర ! జ్ఞానధూతతంద్ర ! ౪౭౮
ఉ॥ ఇయ్యెడలన్ నరుండనయి యీనరగర్భమునాశ్రయించి యి
ట్లొయ్యన నేను వృద్ధియగుచుంటిని, నావల కేగుదేరఁగా
నియ్యకొనన్ వ్రాదబ్జమున, నెంతయు సంసృతివార్ధి ముక్కలన్
గుయ్యిడు లేకదా యవలకుం జనుదెంచి యొనర్చెదముక్, ౪౭౯
శా॥ అత్యంతండనరై నిరంతరము యోగాభ్యాసముం జేయుచున్
శత్రుప్రాయపుసంసృతింబడక మోక్షంబేను సాధింతు, ని
ద్ధాత్రిన్ గర్భములోననుండుపఱకే తద్జ్ఞానవైరాగ్యప్రా
గ్యాత్రజ్ఞప్తులు సర్వజంతువులకుం గల్గున్ నిజంబారయన్, ౪౮౦
ధృవకోకిల॥ ఎపుడు గర్భమునుండి యీవల కేగుదెంచునొ జీవుఁడ
ల్లపుడె వానిని విష్ణుమాయ సమావహించెడు, నంతటన్
విపులమై మునుపున్నయట్టి వివేకమంతయు విచ్చిపో
నుపథదూరగుఁడౌచు సంసృతిఁజొచ్చి వందురు నిచ్చలున్,
ఆ॥ కానసెంత మాత్ర మేనుగర్భమునుండి నిష్క్రమింపఁదలఁప నిశ్చయముగ,
నిటనెయుండిమోక్ష మే గడియించెద క్ష్మాసురాగ్రగణ్య ! జనశరణ్య ! ” ౪౮౨
వ॥ అనియిట్లు పలుకుటయు సాత్యవతేయుండు ౪౮౩
మత్తకోకిల॥ “ ఆవహింపదు విష్ణుమాయ త్వదంగ మింతయుఁ బుత్ర ! నిం
దావహంబగు గర్భనారక మంద కీవలకేగుమె,
మ్మావలన్ ఘనయోగమూని భవాబ్ధిదాటుదు, వౌదు నేఁ
దావకాననదర్శనంబునఁ దత్ప్రత్యాణవిముక్తుఁడన్” ౪౮౪
వ॥ అనవుడు మరల గర్భంబిట్లనియె, ౪౮౫
ఆ॥ “ విష్ణుమాయనన్ను వేస్పృశింపకయుండ నీవు విష్ణుఁ బూటయిమ్మునాకు,
నట్టులిత్తువేని యావలకరుదెంతు, లేకయున్న నిదియె నాకువసతి” ౪౮౬

వ॥ అనియిట్లు నొడువుటయుఁ బారాశర్యుండు ద్వారకకేగి సమాచారమంతయుఁ జక్రపాణికి నివేదించి తనగృహంబునకుఁ దోడ్కొనివచ్చినఁ దద్వ్యాసుదేవుండు

క॥ "మామకీనమైనమాయ నిన్ స్పృశియింపకుండఁ బూటపడితినో కుమార !
నాదుమాటయందు నమ్మకముంచి యీవలకురమ్ము, ముక్తివడయఁగలవు" ౪౯౮

వ॥ అని వాక్రుచ్చుటయుఁ గుక్షిస్థుండు తత్క్షణంబ వెలువడి దైత్యారికిని దలిదండ్రులకును జోతవెట్టి వనవాసంబునకుఁ బయనమైన వ్యాసుండిట్లనియె, ౪౯౯

క॥ జాతకర్మముఖరసకలసంస్కారమ్ము లొనరుపబడగవలయు ఘనతనీకు
నాయనుంగుగొడుక ! నీయింటనీవుండ కకట ! యడవికేలయరిగెదయ్య " ౫౦౦

వ॥ అనవుడుఁ గుమారుండు ౫౦౧

క॥ వెనుకటి జన్మములందున ననఘా ! సంస్కారశతము లైయున్నవి, యీ
ఘనసంస్కారంబులెకా నను సంసారార్ణవమ్మునకు నీడ్చు నలల్, ౫౦౨

వ॥ అనిన విని శ్రీకృష్ణుండిట్లనియె, ౫౦౩

కం॥ "శుకమువలెనీభవత్సుతుఁ డకలంకుఁడు పలుకుచుండె, నాహేతువునన్
శుకుఁడను పేరఁ బరంగెడునిఁక జగతిని యోగవిద్య నెంతయుఁగృతియై, ౫౦౪

సీ॥ ఈతఁడు మోహమాయల జయించినవాఁడు, స్వగేహమందు సం
ప్రీతివసింపఁ, డట్లగుటఁ బృథ్వ్యమరేంద్ర ! యథేచ్ఛ నేగఁగా,
కీతనిపుట్టువున్ గుఱించి యెంతయుఁ బ్రేమమునుంపఁబోకు, నీ
పైతృకమైన యాఋణము పాసె, సుతాస్యముఁ జూచుమాత్రనే " ౫౦౫

వ॥ అని యిట్లు చెప్పి హృషీకేశుండు వెడలిపోవుటయుఁ బుత్రుంగాంచి వ్యాసుండు ౫౦౬

శా॥ "గార్హస్థ్యంబుననుండకున్నఁ బితృవాక్యంబుం బ్రపోషింపరా,
దర్హంబైనతదుక్తి చేయక యెవం డజ్ఞానసంయుక్తతన్
గర్హించుంగడు వాఁడు దుర్గతిఁబడుం గాఁబట్టి యోపట్టి ! నీ
దుర్హేత్వోఘము గట్టిపెట్టి చనకెందున్ మామకీనాజ్ఞ చే " ౫౦౭

వ॥ అనుటయు శుకుండిట్లనియె, ౫౦౮

ఉ॥ "ఎట్లిపు డేను నీకు జనియించినవాఁడనొ యోగిచంద్ర ! నా
కట్లుజనించియుండితివి యన్యభవంబుననీవు, నీకున
ప్పట్లను నేనుగూడఁ బితృపాదుఁడ, నీనుడినాకుఁగార్యమై
నట్లు మదుక్తి నీకును సమాచరణీయము ధర్మమైనచోన్, ౫౦౯

క॥ కానఁ దపోవనమునకుఁ బ్రయాణంబొనరించు నాకు నడ్డము చెప్పం
గా నీవుఁ బ్రయత్నింపకు మానీశ! సదావిరచ్యమాణసుకోశా!" ౫౧౦

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు వెండియు వ్యాసుండు ౫౧౧

క॥ "పుణ్యము లెన్నియొ యొనరిచియున్న నె బ్రాహ్మణునియింట నుదయించునరుం,
డున్నతి నటు శ్రుతిసంస్క్రియలన్నియు జరుపుకొని ముక్తినందును గానన్" ౫౧౨

వ॥ అనిననిని శుకుండు మఱియు నిట్లనియె, ౫౧౩

ఆ॥ "జ్ఞాని గాక యుత్తసంస్కారములతోనె పూరుషుండు ముక్తిఁ బొందు నెడల
వ్రతముఁ బూనినట్టి పావండజనమెల్ల ముక్తి నొంది బిట్టు మురియఁగలదు" ౫౧౪

వ॥ నావుడు వ్యాసుండు ౫౧౫

సీ॥ "ఉపనీతుఁడై విప్రుఁ డుచ్చైస్స్వనంబుతో స్వాధ్యాయపాఠంబు జరుపవలయు,
నటుమీఁదటను గృహస్థాశ్రమముం బూని దయతోడ నతిథులం దనుపవలయు,
నంత వానప్రస్థుఁడై ఘోరతపముండి యణిమాదిసిద్ధుల నందవలయుఁ,
బదపడి ముండియై బ్రహ్మవస్తు వెఱింగి జనులకు సద్బోధ సలుపవలయు,
నిట్టు క్రమక్రమముగ నెల్లయాశ్రమముల ధర్మములను గూడఁ దప్పకుండ
నడపఁగలిగినట్టి నరుఁడె మోక్షంబును బొందుఁగాని యొరులు పొందఁగలరె"

వ॥ అనుటయు మఱియు శుకుండిట్లనియె, ౫౧౬

సీ॥ బ్రహ్మచర్యమున నిర్వాణంబు గలుగుచో లలి నపుంసకులకుం గలుగవలయు,
నల గృహస్థుఁడు ముక్తుఁడగుచో జగంబెల్ల భవబంధమున వీడఁబడఁగవలయు,
వనవర్తులకు నపవర్గంబు దొరకుచో దుష్టసత్త్వములకు దొరకవలయు,
సన్న్యాసులకు మోక్షసామ్రాజ్యమబ్బుచో నతిదరిద్రులకును నబ్బవలయుఁ,
గాన బ్రహ్మచర్యగార్హస్థ్యవనవాససన్న్యసనము లెట్లు సాధకంబు
లగును మోక్షమునకు నవనీసురశ్రేష్ఠ! నిజయశోధవళితనిఖిలకాష్ఠ! ౫౧౭

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు మరలఁ బారాశర్యుండు ౫౧౮

క॥ "రెండవయాశ్రమమందున నుండుచు సత్సరణి నరుగు నుర్వీప్రజకున్
దండిగ నిహ్యపరములు రెండును గీర్తించె మనువు స్పష్టోక్తి సూతా!"

వ॥ అని పలుకుటయు శుకుండు వెండియు నిట్లనియె. ౫౨౧

క॥ "గృహకారాగారంబున బహుబాంధవబంధనముల బద్ధంబగుచున్
సహమోహరాగమగు ప్రజ కహహా! సత్సరణి నరుగ నగునొకో యరయన్ ౫౨౨

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు సాత్యవతేయుండు వెండియు ౫౨౩

ఉ॥ “కష్టము సార్వకాలమును గానభూములనున్కి పుత్రకా!
కష్టమె కాక దేవపితృకర్మములెవ్వియు సాఁగనేర, వీ
నష్టికిఁగుందుకంటె సదనంబుననుండి సుఖంబుగానె యా
త్మేష్టము చింతచేసికొను టెంతయు మంచిపథంబుగాదొకో” ౫౨౪
వ॥ అనినవిని శుకుండిట్లనియె, ౫౨౫
ఉ॥ “భావమునం బరాత్పరుని భావనసేయుచునుండునట్టి స
ద్భావులకున్ సకాలమునఁ బ్రాప్తములౌను దపఃఫలంబు, లే
భావనలేక గేహమునవర్తిలువారికి సజ్జనాననం
బేవడిఁ గానఁగాఁబడ దిదే యనుభావ్యఫలంబు వారికిన్” ౫౨౬
వ॥ నావుడు వ్యాసుండు ౫౨౭
ఆ॥ “తనదునింటిలోనఁ దానుండుచునుసదా ధనముఁగూడఁబెట్టి దయ దరిద్ర
తతికి నింతపెట్టి తానింత తినియెడి గృహియె సుఖముఁగాంచు నిహపరముల, ౫౨౮
వ॥ అనుటయు శుకుండు మఱియు నిట్లనియె, ౫౨౯
తే॥ “దైవవశమునఁజేసి చంద్రమునివలనఁ దాపముజనించు, మీతిహోత్రంబువలనఁ
గలుగుశీతము, ధనపరిగ్రహమువలన సౌఖ్యమును లేకపోవు నోసంయమీంద్ర”
వ॥ అనినవిని పారాశర్యుండు వెండియు ౫౩౦
కం॥ “బలుపుణ్యంబులచేతనె యిల దుర్లభమైనయట్టి యీనరదేహం
బొలయు, నదిగలుగుపై నెది గలుగకయుండును గృహస్థు కాఁగల్గినచో
వ॥ అనివచించుటయు మఱియు శుకదేవుండిట్లనియె, ౫౩౩
తే॥ “జనుఁడు జనియించినప్పుడు జ్ఞానయుక్తుఁడగుచునున్నను గృహమేధియైనవెన్క
దారపుత్రాదులంగూడి తానుబడు నవస్థఁగనుగొన నయ్యది వాసిపోవు” ౫౩౪
వ॥ మఱియుఁ బరాశరసూనుండు ౫౩౫
ఉ॥ బూడిదలోపలంబడి ప్రమోదమునం బొరలాడునట్టి యా
గాడిదపిల్లకోమలత గన్గొనువారికె ప్రీతిపుట్టఁగా
బూడిదబుస్సనాకృతిని బొల్చుచు నాడుచుఁ బాడుచున్ సదా
కూడఁజరించునర్భకుని క్రొన్నడి బిట్టుముదంబుగూర్పదే” ౫౩౬
వ॥ అనవుడు శుకుండు మఱియునిట్లనియె ౫౩౭
కం॥ “దుమ్మునఁబడిపొరలాడుచుఁ గమ్మఁగఁబొకుక్కుచు నశుద్ధికరుఁడగు బాలున్
రమ్మని యొద్దకుఁజీఁచి ముదమ్మునఁబడువాఁడు మూర్ఖతముఁడనవలదే”
వ॥ నావుడు సాత్యవతేయుండు ౫౩౮

కం॥ "పున్నామంబగునరకం బున్నది యమపట్టణమున నొక్కటిభయదం,
బన్నరకంబునఁ గూలు సమున్నతిఁజెడి పుత్రహీనుఁ డోతనుజాతా !" ౧౪౦
వ॥ అనివచించుటయు శుకుండు వెండియు నిట్లనియె, ౧౪౧
తే॥ "పుత్రువలననె స్వర్గంబుపొందు నెడల శునకములు శలభంబులు సూకరములు
నన్నియుం బొందవలయు సంయమివరేణ్య!యింక మానుష్యమందేమి హెచ్చుగలదు
వ॥ అనినవిని వ్యాసుండు వెండియు ౧౪౩
కం॥ పుత్రుఁడు పితరులఋణమను బాత్రుఁడు వేలుపుల ఋణము ప్రభవించు నహో
రాత్రులనె తీరిచెదరు ప్రపౌత్రుఁడు స్వర్లోకమునకుఁ బంపును మనుజున్
వ॥ అని వక్కాణించుడు శుకుండు వెండియు నిట్లనియె, ౧౪౫
ఆ॥ గద్దగూడఁ జాలకాలంబుజీవించుఁ, బిల్లలను మఱెన్ని పెట్టిపెంచు,
నదియుఁ దాను మోక్షమార్జింపఁగలదొకో యబ్ధిమేఖలామరాగ్రగణ్య ! ౧౪౬
వ॥ అనివాక్రుచ్చి వనమ్మునకుఁ జనుటయు ౧౪౭

—• వ్యాసునకు వటికయందుఁ గపింజలుఁడుపుట్టుట •—

ఆ॥ ఇట్లు తనతనూజుఁ డింటిపై నిస్పృహుఁడగుటయెఱిఁగి పింజలాభిధాన
కనులనిండ నీరుగమ్మ నేడ్చుచు వ్యాసఋషివరేణ్యుతోడ నిట్టులనియె ౧౪౮
కం॥ "పుత్రునిబడయుటకై నే గాత్రముశోషింపఁజేసి కావింతుఁదపం,
బాత్రిణయను మెప్పింతు, ధరిత్రీసురవర ! యనుజ్ఞ కృపసేయఁగదే" ౧౪౯
వ॥ అని తననిశ్చయంబుఁజెప్పి తదనుజ్ఞవడసి హాటకేశ్వరంబునకరుగుదెంచి శంక
రుంబ్రతిష్ఠించి తదగ్రంబున నిర్మలోదకంబును విస్తీర్ణంబును నైన యొకవాపిం ద్రవ్వించి
తపంబుండి భగవంతుండగు త్రిపురాంతకుండు సంతుష్టుండై వరంబడుగుమన ౧౫౦
తే॥ 'జననముద్ధరించు సౌశీల్యమును నస్మదీయహృదయహ్లాద్విధేయతయును
గలిగి లలిఁజెలంగఁగలిగిన సుకుమారు నొకకుమారు నొసఁగు మోగిరీశ' ! ౧౫౧
వ॥ అని యిట్లు ప్రార్థించుటయు శంకరుండు ౧౫౨
మ॥ 'కలుగున్ నీకు నభీష్టుఁడైన సుతుఁడో కల్యాణి ! వేఱొక్కతో
య్యాలియైనం బ్రతిశుక్లపంచమిని నొక్కబ్దంబు త్వన్నిర్మితో
జ్వలవాపీసలిలాభిషిక్తయయి యుష్మత్థాపితాస్మద్విని
ర్మలలింగార్చన సేసె నేనియు సుపుత్రప్రాప్తియౌ రూఢిగన్ ! ౧౫౩
వ॥ అని యంతర్ధానంబుఁజెంద వ్యాసునివలనఁ బింజల కపింజలుంగనియె,
నతండు హాటకేశ్వరంబునఁ గేలీశ్వరింబ్రతిష్ఠించి యారాధించె'' ననిన విని ఋషు
లిట్లనిరి,

—త్రిపురాసురసంహారము—

కం॥ "కేళీశ్వరీప్రభావం బోలిం దజ్జనన మేటికుదయించెనొ యే
కాలమునందో యిదంతయు నాలింపఁ దలంపుగలిగె ననఘా! మాకుఁ, ౫౫౫

కం॥ శ్రీమాతయుఁ గాత్యాయనిచాముండులయుం జరిత్ర శ్రీవణించితి, మీ
వే మాకుఁ జెప్పియుంటివి, యీమాతచరిత్రగూడ నెఱిఁగింపు దయన్, ౫౫౬

ఆ॥ నమనమాదియైన నానావిధోపచారములచేతఁ దన్ను రహి భజింప
నేమిఫలమొసంగు నీదేవతేశి? కేళీశ్వరాభిధాన మేలవచ్చె?" ౫౫౭

వ॥ అనియడిగిన సూతుండిట్లనియె, ౫౫౮

మ॥ "ఒకటే దేవత దేవదైత్యనివహం బోమన్ వధింపన్ ధరన్
బ్రకటించున్ బహురూపముల్, త్రిదశు లెప్పట్లన్ వ్యథోపేతులై
సుకముం బాయుచునుండఁగాఁగలరో యచ్చో నప్పరాశక్తి తాం
చక లోకత్రయ మాక్రమించి యొకచో సంజాతయౌచుండెడిన్, ౫౫౯

వ॥ మహిషాసురవధార్థమై కాత్యాయనీరూపంబునను శుంభనిశుంభులంబరి మార్పఁ జాముండారూపంబునను గాలయవనుఁబోకార్ప శ్రీమాతృరూపంబునను నంధకాసురుసమయింపఁ గేళీశ్వరీరూపంబునను నవతీర్ణయయ్యె"ననిన మునీశ్వరులు ౫౬౦

తే॥ "అంధకాసురుఁ డెవ్వనియాత్మజుండు? కింప్రభావుం? డెటులువాఁడు కీర్తిశేషుఁ
డైనవాఁ? డెందుకొఱకుఁగా నంబ వానిఁ బిలుకుమార్చెను? సకలంబుఁ దెలుపు

వ॥ అనియడుగుటయు సూతుండిట్లనియె, ౫౬౨ (మత్స్య'' ౫౬౧

ఆ॥ "దక్షుబిడ్డ దితికిఁ దనయుఁడై జన్మించి యలహిరణ్యకశిపు వసురారి
యిందుఁదొట్టిసురల నెల్లరనోడించి స్వయమయేలియుండె స్వర్గమతఁడు, ౫౬౩

వ॥ తద్వధార్థ మమరులు వర్మచర్మయుతంబులగు నతిముఖ్యానేకశస్త్రింబుల నిర్మించియుఁ జంపఁజాలమిని విష్ణుండు దొడలపైనిడుకొని గోళ్ళచేఁ జీల్చివైచె, వాని కిరువురు కొమరులు, జ్యేష్ఠుండు ప్రహ్లాదుండు, కనిష్ఠుఁ డంధకుండు, హిరణ్యకశిపువు మృత్యువువాతఁబడినపిదప నమాత్యులు ప్రహ్లాదుంగూర్చి వినయోపేతులై ౫౬౪

కం॥ "పితృపైతామహమగు నీవితతాఖిలరాజ్యభరము వేడుకమై ను
న్నతభుజపీఠి వహించుచుఁ గ్రతుభుజులజయింపుమయ్య కదనములోనన్" ౫౬౫

వ॥ అనుటయుఁ బ్రహ్లాదుండిట్లనియె, ౫౬౬

ఉ॥ "చేయనురాజ్యమేను నరసింహునిసాక్షిగ నెంతమాత్రమున్,
జేయమికుండు హేతువును జెప్పెద శ్రద్ధమెయిన్ వినుండు, దై

తేయుల దైనరాజ్యమున దేవత లాకను బెట్టికోరుతా,
మాయసురారులందఱికి నంబుజనాభుఁడు రక్షకుండు తాన్, ౫౬౮

తే॥ విడుతుఁ బ్రాణంబులైనను, విడుచువాఁడ నింటనుండిన సర్వస్వమేని గాని
భక్తి వర్పించి కేలొగ్గిడఁబడిన చక్రితోడ సంగర మొనరింప నోడువాఁడ" ౫౬౯

వ॥ అని వక్కాణించుటయు మంత్రు లన్యోన్య మాలోచించి రెండవపుత్రు రాజ్యంబున స్థాపింప వాఁడు రాజ్య మమాత్యులపైనుంచి పితామహు ధ్యానించుచు.

సీ॥ పండి పైన్మాఁకుల నుండిరాలిన పండ్ల విరచితాహారుఁడై వేయిరేండ్లు
ఆగ్గలంబుగ జీర్ణమైన పర్ణములనె వినువక మెసవుచు వేయిరేండ్లు
కడుశ్రద్ధఁ బలుపరు ల్వడియఁబోసినయట్టి తోయంబు ద్రావుచు వేయిరేండ్లు
యాదృచ్ఛికంబుగా నగ్రభాగముఁజేరు వాయువుం బీల్చుచు వేయిరేండ్లు
తపముఁజేయఁజేయఁ దచ్చతుర్వర్ష సహస్రముల కుఁజివర నంతరంగ
ముదియాసమేతనుగుటయు సంప్రీతి హంసవాహుఁడచటి కరుగుదెంచి ౫౭౦

వ॥ "నీతపంబునకు మెచ్చి వరమీయవచ్చితి నడుగు" మని యతండు జరామరణంబులు లేకుండ ననుగ్రహింపుమనుటయు, ౫౭౧

ఉ॥ "ఉండునె యొక్కఁడేనియును నుర్వి జరామరణోజ్ఝితుండు? జా
తుండగువానికెల్ల నవి తో నరుదెంచెడి, నైననేమి, ధ
న్యుండవు, నీకు నీఁదగని దుండదు, కావున నిచ్చినాఁడఁ, బ్రీ
తుండవు కమ్ము, లెమ్ము, పరితుష్టిగ రాజ్యముఁజేయు, పొమ్మికన్". ౫౭౨

వ॥ అనిపలికి యంతర్ధానంబుఁజెందుటయుఁ గొంత కాలంబున కంధకుండు,

ఉ॥ "మాజనకుం బితృవ్యుఁ బరిమార్చిరి వేల్పులు మాయఁబన్ని తా,
మీజగజెట్టులం గపటమే యొనరింపకయున్న చో నురల్
తేజముచేత నాలమునఁ దీర్పఁగఁజాలరు, కాన నట్టి దు
ర్బీజులఁ బట్టి యందఱిఁ బీఁచమడంచెద, సంహరించెదన్, ౫౭౪

ఉ॥ స్తవ్యములైనకార్యముల సల్పి స్వకీయకులాన కంతకున్
నవ్యయశంబు లేకమను నందనుఁ డాలయసన్నిధాన వా
స్తవ్యమహాధ్వజంబువలె ధారుణి నెంతయు నిష్ప్రయోజకుం,
డావ్యవహారశూన్యుఁగను నయ్యయు భాగ్యవిహీనుఁ డారయన్" ౫౭౫

వ॥ అనినవిని మంత్రిసత్తములు ౫౭౬

శా॥ "యుక్తంబియ్యది దానవేంద్ర! మన కెంతో వైరు లవ్వారు, దో
శ్శక్తిం బట్టి వధింత మందఱిని, యుష్మత్పాల్యమౌ స్వర్గ మా

సక్తిం బాలనసేయ వీరెవరు, యజ్ఞంబందుఁ బూజించి త్వ
ద్భక్తవ్యంబును వీరికిచ్చుటకు నా భూదేవు లెవ్వారిలన్, ౫౭౭
క౦॥ లోకంబులెల్ల బలిమిని గైకొని సంరక్షణంబు గావింతము, త
న్నాకిస్క్రియమాణములో క్రతుభాగంబులెల్ల హరియింత మిఁకన్'' ౫౭౮
వ॥ అని సమయంబొనరించి శక్రునిపై దాడివెడలుటయు నతండును సకలా
మరులతో నెదురునడచి మహాభయంకరంబగు వజ్రంబు నంధకునుద్దేశించి విడువ నా
దనుజోత్తముండు దానిచేఁ గొట్టంబడి హాసంబొనర్చుచు ౫౭౯
క౦॥ చూచితి బహుకాలమునకు నీచేతులదైనలావు సేను మహేంద్రా!
నాచేతిలా వదెట్టిదో చూచెదుగా కరుగుదెమ్ము చూపింతు నిఁకన్,, ౫౮౦
వ॥ అనిపలికి ౫౮౧
సీ॥ గణగణమనిమ్రోయు గంటలే యొకనూఱు చుట్టును జెలువారునట్టియదియు
విశ్వకర్మయె తాను విశ్వప్రయత్నంబులొనరించి నిర్మించి యొసఁగినదియు
యమజిహ్వాచాడ్పున నత్యంతభయదమై గుండె జల్లనఁజేయుచుండునదియు
నూఱ్వెట్టికొలిచిన నూఱుమూరలకును దరుఁగనిపొడవునం దనరునదియు
పలురకాలయినుముకలిపి విస్పష్టమై యెత్తనలవిగాక యొసఁగునదియు
నైన గదనువై వనద్దానితాఁకుచే నట్టిమూర్ఛనొంది యమరవిభుఁడు ౫౮౨
వ॥ జెండాకట్టియం బట్టుకొని గజమూర్ధంబున నొరగుటయు మహాసేనుండు
శక్తినివిడువ దానవుండు గ్రమ్మఱించె, నంత నా షడాననుండు విల్లందుకొని హస్త
లాఘవంబు గనంబఱచుచు ననేకబాణంబు లవ్వానిపై నేయఁబ్రారంభించుడు నఖిలా
మరులు నదియె సందుచేసికొని బాణవర్షంబున దానవానీకిని గప్పివైచిరి, పదపడి
రాక్షసులెల్లరును దేవతాసైన్యంబునంబడి ప్రహారంబులం బీడవెట్టి వారు పరువెత్తిరి,
తాదృగ్భంగపాటునొందిన సురల విలోకించి వృషవాహనుండు సగణుండైవచ్చి
భయపడకుండని యాశ్వాసించి యాథర్వణమంత్రంబులఁ బరాశక్తి నావాహనించి సహ
దైవతంబుగా సాష్టాంగపడి స్తుతించుటయు దేవి యిట్లనియె, ౫౮౩
తే॥ " నను నథర్వణమంత్రంబులను బఠించి యేలయావాహనమొనరించి తిందుమౌళి!
చెప్పు మేఁజేయవలసిన చేతయున్న నిపుడె యద్దాని నెఱవేర్చి యేగుదాన" ౫౮౪
వ॥ అనియిట్లు వక్కాణించుటయు మహేశ్వరుండు, ౫౮౫
శా॥ "ఈ యింద్రాదిసమస్తదేవతల దైత్యేశానుఁడౌ నంధకుం
డాయత్తక్లేశులఁజేసి వెళ్లనడఁచెన్ హా స్వర్గమందుండి, యీ

న్యాయాపేతుని సంహరింపఁ జనుచున్నాఁడన్ శుచీ! కావునన్
సాయంబీవుపొనర్పఁగావలయుఁ దత్సంగ్రామరంగంబునన్, ౫౮౬

క॥ కేళీమయంబవగు మను వేలకుమించినటువంటి విశ్వతాకృతులన్
దాలిచి వైశ్వానరమున హేలం బ్రభవించియుంటివీ వటుగానన్, ౫౮౭

క॥ కేళీశ్వరియనఁబరఁగుచు హోళిఁ జతుర్దశిని మఱియు నష్టమి నీదృ
గ్లీలాన్వితి నినుఁగొలిచెడి త్రైలోక్యస్థితుల కిమ్ము తదభీష్టంబుల్" ౫౮౮

వ॥ అని వక్కాణించుటయు నా కేళీశ్వరి, ౫౮౯

సీ॥ శ్రవణించుమాత్రాన జనులు విస్ఫురిమఁజెంది భువిమీఁదఁబడిపోవ బొబ్బలిడుచు
వీక్షించుమాత్రాన వెఱపుఁజెంది భటాళి వెనుక కేగ నొడళ్ళు వెంచికొనుచు
సమరమన్ మాత్రాన శస్త్రాస్త్రములఁబట్టి బహ్వస్త్రముఖాదులపైని బడుచు
ననిఁజొచ్చుమాత్రాన నత్యంతమును బొంగి విఱిచి తల లొన్నటఁ బెట్టుకొనుచు
మాతృగణములు తన కతిమాత్రముగను సాయమొనరింప నీశాన సైన్యములకు
నగ్రభాగంబునంజేరి యాహవంబు జరుపఁదలపడుటయు దైత్యసముదయములు ౫౯౦

వ॥ హసించువారును భర్త్సించువారును స్త్రీబలంబను లజ్జచేఁ గొట్టనుంకింపక పౌరుషంబున నిలుచువారును నై యుండునెడ నారదుం డంధకునకాశంబునకుం జని

తే॥ "యుద్ధమొనరింప సిద్ధమైయున్న వీరు స్త్రీలుకా రంధకాసుర! స్త్రీజనౌఘ
సహితయై చక్రిచిహ్నితకళయనుతోడనున్న కేళీశ్వరీనామ్ని యొక్కకృత్య, ౫౯౨

క॥ హరుఁడు తనమేనికండలు కఱకఱమఁ దఱిగి యిప్పకల వేలిచి యీ
పరమేశ్వరిఁ బుట్టించెను, దురమొనరుచు నతఁడు నాపె తోడుగ నీతోన్, ౫౯౩

తే॥ మంత్రబలమున స్త్రీజనమహితముగను వహ్నికుండంబునను సింహవాహయగుచు
జననమందిన యాపెతో సహితుఁడయియె యుగ్రుఁ డుగ్రాకృతిని వచ్చుచున్న వాఁడు,

శా॥ "మీమీయిండ్లవసింపుఁడీ క్రితుభుజుల్! మీరంచు దైత్యాదులన్
హే మోపేతులుగాఁగనుంచి వెస నీజీవంబులం దీయనా
కామధ్వంసి విరించిముందఱఁ బ్రతిజ్ఞంబట్టెఁ గాఁబట్టి నీ
వేమాలోచనచేతో చేసి తగుచెద్దింబేయు మోహాంధకా !" ౫౯౫

వ॥ అనివాకుచ్చుటయు నంధకుండిట్లనియె, ౫౯౬

క॥ "రుద్రుదునకును జడియను, దద్రుద్రునితాతకును జడియ రూఢిగనే, నీ
తుద్రలగు స్త్రీలతోడ నస్యద్రీతిగ నాచరింప సంగ్రామంబుల్" ౫౯౭

వ॥ అనియిట్లు వక్కాణించుటయే తదవుగా శక్తిమంతులై యుద్ధమొనరించు భూను మాతృగణంబులచే సాయుధంబుగను సవాహనంబుగను సర్వభక్షితులై కొండ

లును బూర్ణభక్షితులై కొందఱును వధింపఁబడి కొందఱును మహాక్రందనంబొనరింప విని యంధకుండు క్రోధమూర్ఛితుండై ఖడ్గంబు కేలనందుకొని పరువెత్తి విధ్వస్తులను భక్ష్యమాణులను బలాయనపరాయణులను నిహతుల నికటంబునంబడి ప్రలపించు తత్ప్రియభార్యలను సమరోద్యతలగు యోగినులను వీక్షించి యదలించినను వార లెంతమాత్రము భయపడక దానవులం బట్టి సంహరించుచును భక్షించుచును బ్రవర్తించుటయు నతండు తనశరీరంబు దాఁ గాపాడుకొనుచుఁ బెద్ద బొబ్బపెట్టి తమోస్త్రం బుం బ్రయోగింప ముల్లోకంబులును నంధకారబంధురంబులయ్యె, నట్లిది మిత్తినికాని యిది పల్లనికాని తాఁదప్ప నితరుఁ డోకించుకయుఁ దెలిసికొనఁజాలక పరితపించుచుఁ నయ్యోగినులఁ దీక్ష్ణశరంబులం బరిహరించియుఁ దాదృగ్రూపలగు తరుణులు పదిరెట్లు ప్రభవించుటం దిలకించి యస్త్ర ముపసంహరించి శుక్రాచార్యుపాలికింజని

ఉ॥ "యోగిను లేఁచి యెప్పగిది యుద్ధమొనర్చుచునున్నవారొ యీ
భాగమునం గనుంగొనుము భార్గవ ! మంత్రబలంబుసేర్మి నీ
స్త్రీగణ మస్మదస్త్రములచేత నవధ్య, మెటో వధించినన్
వేగజనించి కృమ్మఱ ననిం దెగటార్చెడి మద్బలంబులన్, ౧౯౯

కం॥ కావున వేసఁ దద్విద్యను నీవును సాధింపవలయు, నే శ్రీయుతుఁడన్
గావలెనని నీకుండిన నీవిధమొనరింపు మార్య ! హితమతివగుచున్ " ౨౦౦

వ॥ అనిప్రార్థించుటయు శుక్రుండు సిద్ధిప్రదాయకమ్మగు హాటకేశ్వర క్షేత్రమ్ము నకుం జని త్రికోణకుండంబును నిర్మించి విధ్యుక్తంబుగా వీతిహోత్రింబున స్వమాంసంబు వ్రేల్చిన రుద్రునకుం బోలెఁ గౌళీశ్వరి సంతుష్టయై వచ్చి ౨౦౧

తే॥ " మాంసముంగోసి కృష్ణవర్త్మంబునందు వేల్వ నో భార్గవశ్రేష్ఠ ! వితగనీవు,
ప్రమథపతిచేత భావింపఁబడినదానఁ, జేయవలసినదేదొ నీకుఁ జెప్పుమద్ది " ౨౦౨

వ॥ అనియడిగిన శుక్రుండిట్లనియె, ౨౦౩

ఆ॥ 'త్రిణయనునకుఁబోలె దేవి ! యంధకునకు నోగిని సాయపడుచు నుండవలయు,
మాతృగణముతిన్న మనుజాశనులఁ గ్రస్న మరల నెట్టులేని మనుపవలయు' ౨౦౪

వ॥ అనియిట్లు వాంఛించుటయుఁ గౌళీశ్వరి ౨౦౫

ఆ॥ 'మాతృగణముతిన్న మనుజాశనులఁదొట్టి సమరనిహత సర్వసైన్యములును
బ్రతుకఁగలవు శుక్ర ! మృతవతీవిద్యామహత్త్వముననుఁ, శాంతినందు మింక' ౨౦౬

వ॥ అనిచెప్పి మృతుల బ్రతికింపఁజేసెడి యావిద్య నుపదేశించుటయు శుక్రుండు ప్రహృష్టాంతరంగుండై యంధకుపాలికేగి, ౨౦౭

తే॥ "శంభునకుంబోలె నాకుఁ బ్రసన్న యగుచు నొసఁగెఁ గేళీశ్వరీదేవి యొక్క విద్య,
తన్మహత్త్వను హతులైన దైత్యవరుల నెల్లరను బ్రతికించెద నింకఁ జూడు, ౬౦౯

ఉత్సాహము॥ పరమశక్తియగుచు జగముఁ బర్వియుండు నీపయి
నరసి భక్తినిలుపుచుండు మష్టమిం జతుర్దశిన్,
సురవిరోధి! భక్తిచేత సులభసాధ్యగాఁ నీ
జరుపుదండనమున కాపె సాధ్య గాదెఱుంగుమా" ౬౧౦

వ॥ అని బోధించుటయుఁ దద్దానవేంద్రుండు భావభక్తి సమన్వితుండై యాదేవిని మాతృకల నందఱిని యథాశాస్త్రంబుగఁ బూజించి నానావిధస్తోత్రంబుల స్తుతించి,

కం॥ "అజ్ఞానంబున నీతోఁ బ్రజ్ఞలు భాషించి కోపపడితిని, ద్రిజగ
ద్రాజ్ఞీ! క్షమియింపుము నావిజ్ఞప్తం బాలకింపు, వినతుఁడనయితిన్" ౬౧౧

వ॥ అని యభ్యర్థించిన దేవి యిట్లనియె, ౬౧౨

కం॥ "ఈశనఃప్రభావమున నను వశురాలను జేసికొంటి వత్స! యగును నీ
కీ శుభంబు, కాదు నాదుదరికేనను వ్యర్థముగ, నడుగు ప్రీతి వరంబున్" ౬౧౩

వ॥ అనవిని యంధకుండు, ౬౧౪

మత్తకోకిల॥ "ఈసురూపముతోడ నీదగు నిద్ధవిగ్రహ మెంతయున్
భాసురస్థలమందుఁ జేరిచి భక్తిఁ బూజయొనర్చు నా
ధీసమేతుల వాంఛితంబులఁ దీర్చి ప్రోచుచునుండినన్
నీ సుకీర్తి జగంబునందున నిల్చియుండెడి నిచ్చలున్" ౬౧౫

వ॥ అనవుడు వెండియు దేవియిట్లనియె, ౬౧౬

ఉత్సాహము॥ "ఎవఁడు నాకిదే సురూప మేరుపఱచి యొక్క స
ద్భవనమునఁ బ్రతిష్ఠఁ జేయు భాగ్యమును గడించునో
భవవిముక్తియుం ద్రివిష్టపంబుఁ బ్రాజ్యరాజ్యమున్
దివిజవైరి! వానికేను దృప్తిమై నొసంగుదున్" ౬౧౭

వ॥ అనియిట్లు వాక్రుచ్చి యాదేవి మాతృగణంబులతోడం గూడి యంధకుండు చూచుచుండ నంతర్ధానంబుఁ జెందుటయు శుక్రుండు సిద్ధించిన యావిద్యచే మృతులగు రాక్షసులనందఱిను బ్రతికించె, వారిం గూడుకొని దానవేంద్రుండు ప్రహృష్టాంతరంగంబున సురపురంబుం బ్రవేశించి నిత్యంబును విశేషించి యష్టమీచతుర్దశులను దద్దేవిం ధ్యానించుచును బూజించుచును నింద్రవైభవం బనుభవించె, నంతఁ దత్ప్రభావంబువిని వ్యాసపుత్రుఁడగు కపింజలుండీస్థానంబునఁ గేళీశ్వరిం బ్రతిష్ఠించి పరమసిద్ధిం బడసెఁ, బరమేశ్వరియగు కేళీశ్వరీదేవి యీవిధంబున నేర్పడినది, కావున శ్లాఘ్యయు ధ్యేయయుఁ బూజ్యయు నయ్యెడి ౬౧౮

ఆ॥ అంధకుఁడును దనదు నాచార్యుఁడిడినట్టి మృతవతీసమాఖ్య మేటివిద్యఁ
గీర్తనీయమైన కేళీశ్వరీకృపాబలము నలుకయిడు నవధ్యతయును ౬.౧౯

వ॥ చూచుకొని మహేశ్వరుపై ద్వేషించి దూతం బిలిచి ౬.౨౦

కం॥ “చను కైలాసంబునకుం, జని శంకరువంకఁ దిరిగి చక్కఁగ నేఁజె
ప్పిన సందేశం బంతయు వినిచి మరలిరమ్ము పొమ్ము వేగమ దూతా! ౬.౨౧

ఉ॥ ఇంద్రుని జంకఁబెట్టుకొని యేమి యొనర్పఁగఁజూచుచుంటి, వా
యింద్రుని విడ్చిపెట్టిన యథేచ్ఛ వసింతువు నీవు, లేనిచో
నింద్రుని నిన్ను నీదుసతి నీవు వసించు గిరిన్ గణంబులన్
సాంద్రమదీయబాణహతి నాశ మొనర్తుఁ బ్రమాణపూర్తిగన్” ౬.౨౨

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నాదూత ద్రుతంబుగం బోయి యప్పరుష
వచనంబుల వినిపింప వృషభధ్వజుండు కుపితుండై ౬.౨౩

సీ॥ దక్షయజ్ఞవినాశనక్షముఁడగుచుఁ దా వినుతికెక్కినయట్టి వీరభద్రు
గణములలో నగ్రగణనీయుఁడై చాల ఖ్యాతిగాంచిన మహాకాలసంజ్ఞు
వాహనాకృతిఁ దన్ను వదలక యేప్రొద్దు నమ సేవకుఁడైన నందికేశు
బ్రహ్మాదిసురలకుం బ్రథమపూజ్యుండౌచు సిద్ధులనొడఁగూర్చు సింధువదను
ఘోరనాదు మహాబలు ఘోరకంఠు నయ్యఘోరు నొక్కొక్కరుఁ డనుచరులను
గోటికోటిఁగఁ గైకొని కుమతియైన యంధకాసురుఁ జంపిరా ననుపుటయును ౬.౨౪

వ॥ తద్గణంబులు బలవంతుఁడగు నా దానవునిచే నాసాదింపఁబడిన యింద్రపురికి
ధృతాయుధులై యరిగిన దానవులును ధృతాయుధులై కదనంబున నెదురునడచి, రంత
గణంబులు దైతేయులతో రౌద్రంబుగం బోరి జితులై శితికంఠుకడకుఁ బాఱిపో
నతండు తాన బయలు వెడలుటయుఁ దక్కంగల దానవులు దశదిశలకుం బఱచిరి కాని
యంధకుం డెదుగుచనియె, నంత, ౬.౨౫

సీ॥ కఱకఱమని గొంతు తఱుగుకొం చవలకు గ్రక్కనఁ జనెడి చక్రములతోడ
గుఱిచూచి విడిచినంత రయంబ పోయి వర్మము గూడఁ జించు బాణములతోడ
నొరనుండి పెఱుకఁగన్ మిఱుమిట్లుగొలిపెడి యమలాతినిశిత ఖడ్గములతోడఁ
జేకొద్ది యెత్తి వైచినయంతమాత్ర శిరముఁ బగుల్చెడి ముద్గరములతోడ
నన్యతోమరాదికాయుధంబులతోడ ప్రతిగోత్రభిదుల విధముదోఁప
నొండొరులఁ రణంబు నొనరించి యొనరించి ముష్టియుద్ధమునకు మొనసెరపుడు,

వ॥ అప్పటికిని నంధకుండు చంపశక్యుఁడు గాక తనపట్టునం ద్రవ్యంబకు బం
ధించి మూర్ఛితుం గావించుడుఁ జిటికసేపటికి శితికంఠుండు తెలివినొంది వింతగకుం

దచ్ఛిరంబున వైచె, వాఁడును ఖడ్గంబున వ్రేయుటయు ఖండపరశువు కౌబేరాస్త్రం
బున బ్రయోగించి తద్హృదయంబునఁ దాడనంబొనరించె, నంత నతండు నెత్తురుగ్రక్కు
చుఁ దలక్రిందుగా ధరణిం గూలుటయు శూలంబున గ్రుచ్చియెత్తి గిరగిరం ద్రిప్ప
దానవుండు వినుతించుటయు హరుండు పరితుష్టుండై ౬౨౭

కం॥ "భగవానిచేతఁ బడియును బిగివిడి సాహసంబుగొనుట పెరవీరునకే
మగటిమిగా, దనుజుఁడ, వీవగఁ బొగడుదు నీకు వీరవ్రతమగునొక్కో,, ౬౨౮

వ॥ అనినవిని యంధకుండిట్లనియె, ౬౨౯

కం॥ "శూలాగ్రంబునఁ జేరిచి ఖేలన మొనరింపనుండ గెడపుమునను, మా
ర్జాలము చెరలాటము వహో! చాలఁగ నెలుక కగుఁ బ్రాణసంకట మెపుడున్, ౬౩౦

వ॥ నావుడు భగవానుండు . ౬౩౧

ఉత్సాహము॥ 'లేదు నీకుఁ జావు గాన లీల శూలమున నిటుల్
నీదువక్షమునను గ్రుచ్చి నింగికెత్తినాఁడ, మ
ర్త్యాద! యందువలన నీవిఁక ఘుసముర్ఝితుఁడవై
నాదుగణములందుఁ జేరి నన్ భజించుచుండుమా, ౬౩౨

వ॥ అనుటయు నంధకుండిట్లనియె, ౬౩౩

ఆ॥ "నేటినుండి నీకు నేను నాతోడుచూ కింకరుండనగుచుఁ గెలననుందు,
నపగతంబు మామకాసురభావంబు, గిరినివేశ! ఘోరదురితనాశ!" ౬౩౪

వ॥ అని యిట్లువక్కాణించిన వెండియు శంకరుండు ౬౩౫

కం॥ 'నీయెడలఁ జాల సంతసమాయెను వత్సా! వచింపు మభివాంఛితమో,
వీయఁగఁదగనిదె యగుఁగా, కేయభ్యంతరము చెప్ప కిచ్చెద నీకున్" ౬౩౬

వ॥ అనవుడు మఱియు నంధకుఁడు ౬౩౭

కం॥ శూలాగ్రస్థాపిత మత్తాలోపమతనుఁడవగుచుఁ దనరెడి నీ యా
ఖ్యాలార్చఁ బ్రతిష్ఠించు సుశీలున కపవర్గమిమ్ము శివ! కృపగలవేన్, ౬౩౮

వ॥ అని యభ్యర్థించుటయు మహేశుండు వల్లెయని యస్థిశేషుండును గృశాం
గుండును నగు నయ్యసురుని శూలాగ్రంబునుండి తప్పించె, నంత వాఁడు గణంబులం జేరి
దేవదేవుని ముందర గీతంబుఁ బాడుటయుఁ దద్రటనంబు భృంగరటనంబు వోలె శ్రోత్ర
సుఖావహమగుటం జేసి త్రిపురారి భృంగిరిటుండని నామంబు విధియించె, నిట్లతండు
దేవదేవుని గణంబులలోఁ జేరి సర్వకృత్యంబులయందును విశ్వసింపఁదగినవాఁడయ్యె,
నది మొదలుకొని యీలోకంబున దేవదేవుండగు మహేశ్వరుండు తాదృగ్రూపంబున నె
జనులచే స్థాపింపఁబడుచు నలౌకికంబగు పరమసిద్ధి ప్రసాదించుచున్నవాఁడు, ౬౩౯

—• నారసింహమంత్ర ప్రభావము •—

చం॥ అకతలఁ గొంత కాలమున కంబుజమిత్రకులప్రసూతుఁడై
తవుననఁ దేజరిల్లు సురథక్షితిపాలుఁడు భ్రష్టరాజ్యుఁడై
యవనిసురాగ్రగణ్యుఁడగు నాత్మపురోహితు నవ్వసిష్ఠ పా
దవనజయుగ్మమందుఁ బడి తాఁ గడుదైన్యముతోడ నిట్లనున్, ౬౪౦

ఉత్సాహము॥ మామకీనమైనయట్టి మంచిచెడ్డలరసి బి
ట్టోముచుండునట్టినీవి టుండఁగానె విద్విష
ద్భూమిపతులు నాదురాజ్యమున్ హరించి రయ్యయో!
యేమటంచుఁ జెప్పుదున్ మహీసురేంద్ర! కావునన్ ౬౪౧

తే॥ భాగ్యహీనుండనైన నాపయి ననుగ్రహించి రాజ్యము మగుడ లభించుమార్గ
మెడఁదయోజింపవలయును ఋషికులాగ్రగణ్య! నీకన్న గతి నాకుఁ గానఁబడదు ౬౪౨

వ॥ అనియిట్లువచించుటయు వసిష్ఠుండు ౬౪౩

తే॥ "అట్టులగుచో మదుక్తంబు నాలకించి యఖిలసిద్ధిప్రదాయకమైనయట్టి
హాటకేశ్వరమునకునీ వరుగు సరగ సురథభూపాల! యత్యంతసుగుణజాల! ౬౪౪

తే॥ అరిగి ద్విభుజోద్యతోగ్రశూలాగ్రవిద్ధదీర్ఘపీనాంధకాసురదేహుఁడగుచు
భైరవాకారమునునుండు పార్వతీశు నటఁ బ్రతిష్ఠించి పూజింపు మధికభక్తి, ౬౪౫

ఆ॥ రక్తపుష్పములను రక్తానులేపనంబులను ధూపములను బూని నార
సింహమంత్రమునను జేయుము తత్పూజ, బలయుతుండవగుచుఁ బగరఁద్రుంతు ౬౪౬

కం॥ కరముశుచియగుచునుండుము సురథా! తత్పూజసల్పుచో, లేకున్నన్
దొరలెడుఁ బ్రత్యూహంబులు, చిరమువిచారించి నిజముచెప్పినవాఁడన్" ౬౪౭

వ॥ అనినవిని యారాజతిత్వరితంబునఁ దత్క్షేత్రంబునకుంబోయి భైరవుం
బ్రతిష్ఠించి శుచియై బ్రహ్మచర్యంబునఁ బదివేలనారసింహమంత్రంబు జపించుటయు
భైరవుండు సంతుష్టుండై ౬౪౮

కం॥ "ఏతన్మంత్రజపంబునఁ బ్రీతింబొందించితీవు పృథివీధవ! నన్,
నాతోడఁజెప్పుకొనుమికఁ, నీతలఁపు నొసంగువాఁడ నిశ్చయముగ నేన్" ౬౪౯

వ॥ అనివక్కాణించుటయు సురథుండిట్లనియె, ౬౫౦

ఉ॥ "వైరులు నాదురాజ్యమును వచ్చి బలాత్కృతిమై హరించి, ర
వ్వారల సంహరించి యది వైళమ నాకు ననుగ్రహించుచున్
వేఱొకఁడేని యీమనువు వేయిపరు ల్జపియించుచో నిటన్
గూరిమి వారివాంఛితముగూడ నొసంగుచునుండు భైరవా!" ౬౫౧

వ॥ అని వేఁడుటయు భైరవుండు వల్లెయని యంతర్ధానంబుఁజెందె, సురథుండు రణంబున రిపువుల రూపుమాపి నిజరాజ్యంబు గైకొనియె” నవిన విని మునీశ్వరులు.

—• చక్రపాణిప్రతిష్ఠ •—

సీ॥ “ఇంద్రాదిక శ్రేష్ఠబృందారకులు లోకహితమునకై సృజియించినవియు
నల విభీషణపురోగామరారులచేత భక్తిమై రచియింపఁబడినయవియు
హనుమదాది కపీశు లరుదెంచి సంప్రీతి మంచిగా నేర్పఱిపించినవియు
భీష్మాదులెందఱో పేర్మిఁ బ్రకొనుటకై మిగుల శ్రద్ధను వినిర్మించినవియు
నైన తీర్థదేవతాయతనంబులు వేనవేలు మాకు విశదపఱచి
నావు, మఱియు దర్శనస్పర్శనములనే యొవి యభీష్టదములో యీవు చెపుమ”

వ॥ అనవుడు సూతుండిట్లనియె, ౨౫౪

తే॥ “వాస్తవంబిది సంయమివర్యులార! యచటఁగల యాలయంబుల యాశ్రమముల
లింగముల లెక్కఁ జెప్పంగలేను నేను, బ్రహ్మకేని యసాధ్య మిప్పని తలంప,

వ॥ అందు శంఖతీర్థంబున సమాహితుండై యేకాదశిని స్నాతుఁడగువాఁడు సమస్తఫలంబులం బొందఁగలిగెడిఁ, బ్రొద్దుపొడుపునలేచి శ్రద్ధాభక్తి సమన్వితులై జనులు సిద్ధేశ్వరసమానులగు నేకాదశరుద్రుల దర్శించిన సకలరుద్రులను వటాదిత్యుని దర్శించిన ద్వాదశాదిత్యులను మాహిత్థనుదర్శించిన సకలదుర్గలను స్వర్గద్వారప్రదుండగు వినాయకుదర్శించిన సకల వినాయకులను శర్మిష్ఠప్రతిష్ఠించిన జ్యేష్ఠగౌరినిదర్శించిన సకలగౌరులను జక్రపాణినిదర్శించిన సకలవిష్ణుమూర్తులను దర్శించినవారలగుదు” రని యిట్లు వ్యాకుచ్చుటయు శౌనకాదులు ౨౫౬

తే॥ “ఈవుచెప్పినవానిలో నింతవఱకుఁ జక్రపాణి చెలంగఁ డాస్వామి నెవఁడు
తాఁ బ్రతిష్ఠించె? నెట్టిది తత్ప్రభావ? మెపుడుతద్దేవు దర్శించి యెఱఁగవలయు?

వ॥ నావుడు సూతుండిట్లనియె, ౨౫౭

ఆ॥ “అర్జునుండెనిలిపె నాచక్రపాణిని, శయనబోధనములఁ జని యమున్న
నందు నీరమాడి యాదేవు నీక్షింప బ్రహ్మహత్యయేని బాయఁగలదు, ౨౫౮

వ॥ భూభారోత్తారణమునకును ధర్మసంస్థాపనమునకును నరనారాయణు లుభయులును బ్రహ్మచే నవతరింపఁజేయఁబడిరి, యీనరనారాయణులే ద్వాపరాంతంబునఁ గృష్ణార్జునులై ధరాపృష్ఠంబునం దవతరించి పరస్పరాత్యంత స్నేహంబునం బ్రవర్తించిరి. రక్షోవినాశార్థమై దశరథాత్మజుండగుచు రాముండువోలెఁ గృష్ణుండు నవతరించినవాఁ, ధర్మజుఁడ యుధిష్ఠిరుచే నాజ్ఞాపింపఁబడి యింద్రప్రస్థపురంబునుండి యర్జునుండు తీర్థ

సేవనంబునకు వెడలియుండె, ధర్మజుండ ట్లేలయాజ్ఞాపించెనన్నఁ జెప్పెదవినుండు, ద్రౌపదీసహితుండై రహస్స్థలమందున్న యన్నయగు యమనందను సందర్శించి యింద్ర నందనుండు ప్రణతుండును వినయావనతుండును నై ౬౬౦

తే॥ "మానవాధీశ ! విప్రులధేనువులను దోలుకొనిపోవుచున్నారు దొంగవాండ్రు, ఆదురాత్ములవధియించి యాల మలప, వలయు నాయుధ, మందుకై వచ్చినాఁడ"

వ॥ అనివిన్నవించుటయు యుధిష్ఠిరుండిట్లనియె, ౬౬౧

కం॥ "సోమ్మధనంజయ! యచటికిఁ, జి మ్మాతస్కరుల నీదుశితశస్త్రమునన్, దెమ్ము మహీసురగోవుల, సమ్మతియిచ్చితిని లెమ్ము సత్వర మింకన్, ౬౬౩

చం॥ పరసతిఁ గన్నతల్లివలె భావనసేయు వివేకి యౌచుగా, కొరుఁడు వివిక్తదేశమున యుగ్మలిఁగూడి వసింపఁ గాంచుచో హారహారయంచుఁ దొల్గవలె నావల, కట్లు తొలంగఁడేని దు ష్పురుషుఁడె వాఁడు, పాపియును, జుట్టమెయైన నీఁకేమిచెప్పనౌ, ౬౬౪

తే॥ కాన నేకాంతమందునఁ గాంతతోడఁగూడివర్తించువానిని జూడఁగూడ, దందు బంధువుఁజూచుట యతివిగర్హ్యా, మాత్మహితకాంక్షి పాటింపనగునుదీని,

శా॥ ఏనున్ ద్రౌపది యొక్కశయ్య మనుచో నేతెంచితీ, వందునన్ ధేనువ్రాతము గ్రమ్మతించుపిదపం దీర్థంబులం గ్రుంకిర, మ్మీమ్మనస్సంతయు ద్వాదశాబ్దములుగా నీఁగున్, ధరిత్రీజనం బానందించు నుతించు నిన్ను విజయా ! యావీఁకఁ గావించుటన్" ౬౬౬

వ॥ అని యిట్లు వచించుటయు వల్లెయని ధనుర్బాణంబులం గైకొని తత్క్షణంబ రథం బధిరోహించి శితశస్త్రధరుఁడై ద్విజులఁ దిరస్కరించి దొంగలు గోవులఁ దోలుకొని పోవు మార్గంబునం జని వేగంబ వారి సంహరించి మహాత్ములగు బ్రాహ్మణులకు ధేనువుల సమర్పించి యనేకతీర్థంబులం దాడుచును ననేకాయతనంబుల దర్శించుచును పాండునందనుండు క్రమంబుగా నీ క్షేత్రంబునకు నరుదెంచె, నతఁడు పూర్వ మాక్షేత్రమును దక్షుచుగా నవలోకించియున్నవాఁడె, దుర్యోధనువివాహంబున కేగుచు నటు వచ్చియుండుట వినియుండరో కో, యంత మున్ను తాఁబ్రతిష్ఠించి యున్న యర్జునేశ్వరలింగంబును బుష్పధూపానులేపనంబులం బూజించి కౌరవులును పాండవులును స్థాపించిన తక్కటిలింగంబులకును మ్రొక్కిపెట్టి యాత్మగతంబున

కం॥ "నేను నరుండను, గృష్ణుఁడు శ్రీనారాయణుఁడు తాను, సిద్ధమిది, యటుల్ గాన నిటఁ జక్రపాణిని బూని ప్రతిష్ఠింతు జనులు పూజయొనర్పన్, ౬౬౭

తే॥ ఉర్విఁ గనివినియెఱుఁగని యొక్కగుడియు రాణఁ గట్టింతు నీచక్రపాణికిచటఁ
జెడదు కల్పాంతమునను నీక్షేత్రరాజ, మట్టి శాశ్వతమైయుండు నాలయమును"

వ॥ అని నిశ్చయించుకొని యాపాండవానుజుండు విష్ణ్వాలయంబు వినిర్మింపించి చమత్కారపురస్థులగు భూసురులఁ బిలువంబంచి తన్మతానుసారంబుగాఁ జక్రపాణిఁ బ్రతిష్ఠించి యనేకదానంబులం గావించియు ననేకశాసనంబుల వేయించియు నా బ్రాహ్మణులకుఁ బరమసంతోషప్రదంబులగు మఱికొన్నింటి సమర్పించియు వారిఁ గూర్చి దోసిలి యొగ్గి నిల్చఁబడి

చం॥ "నరుఁడని పూర్వజన్మమున నన్ను వచించెడివార, లొక్క భూ
సురునకు నాత్మజుండఁ, గడుసుందరమౌ బదరీవనంబునన్
జిరము తపంబొనర్చితిని, సిద్ధినిగాంచితి, నంతఁ బాండు భూ
వరసతి కుంతి గర్భమున వచ్చి జనించితి మానవుండనై, ౬౭౧

భుజంగప్రయాతము. జగత్ప్రసిద్ధమై రహింప శ్రద్ధ నస్మదాఖ్యతో
నగోపమానమైన యాలయంబుఁ గట్టఁజేసి యం
దగణ్యశోభమైన విగ్రహంబు నిల్పినాఁడఁ గా
నఁ గొల్వుఁడీరు చక్రపాణినా వచించుచున్ సదా, ౬౭౨

ఉ॥ సూర్యుఁడుఁ జంద్రుఁడున్ మఱియుఁ జుక్కలు వర్తిలుదాఁక నాదు పే
రార్యులు విష్ణులోకమున నవ్వహమున్ స్మరియింపఁ జేయుఁడీ,
భూర్యఘమీఁగెడిన్, శయనబోధనవేళలఁ జైత్రమాసపున్
హార్యహమందు నుత్సవము నాచరతవ్యము మీకు భక్తిమై, ౬౭౩

చం॥ బదరినివీడి నేను బహుభక్తియుతంబుగ నీయుపేంద్రు స
త్పదములం బూజ సేయుదును బ్రాహ్మణులార! మదుక్తమైన పై
యాదమల నీచతుర్భుజుని యర్చనచేయుజనం బఘంబులన్
వదలి విరించలోకమున వాసముచేయుచునుండు పోయిగన్, ౬౭౪

కం॥ ఏవంవిధముగ మఱియును నీవిష్ణుక్షేత్రమందు నెసఁగెడి తత్త
ద్దైవతములఁ గడుభక్తిని సేవించెడిజనము గూడ శ్రేయము గాంచున్" ౬౭౫

వ॥ అనికీర్తించుటయు నమ్మహీసురులు వల్లెయని, రట్లు పాండునందనుండు నవ్వరము వారలకై పెట్టి ప్రశాంతమైన యంతరాత్మతో నన్యతీర్థంబులును సేవించి స్వకీయపట్టణమ్మేగె, హృషీకేశుం డిట్లు చక్రపాణివపుర్ధారియై జంతువుల పాపంబులం బోఁదోలుచు నందు వెలసియున్నవాఁ, డిప్పటికిని నవ్విష్ణుకల చైత్రసాధకార్తిక మాసంబుల శాస్త్రోక్తవిధానంబునఁ బూజనీయుండును విశేషించి వందనీయుండును నయ్యెడి,

—• అప్సరఃకుండనిర్మాణము. •—

తే॥ అట్లుమఱియొక్కటియుఁగల దాస్థలమున రూపతీర్థంబనం గడు రూఢమగుచు,
నట విరూపుండు భక్తి నీరాడెనేని యగుసురూపుండు సరవి మహర్షులార! ౬౭౮

వ॥ తొల్లి లోకకర్తయు భగవంతుండును నగు బ్రహ్మ విస్తృతంబగు చతుర్విధ సృష్టిం గావించి రూపసంచయసంయుతయగు నొక్క దివ్యాప్సరసం బుట్టింప నుద్దేశించి సకలదేవతాశరీరంబులనుండియు నొక్కొక్క నువ్వుగింజయంత రూపంబును గైకొని తన్నుఁగూడ మోహింపఁజేయఁగల యత్యాశ్చర్యకరశరీర సృజియించి కైలాసంబున కరిగి మహాదేవునకు జోహారొనర్చిరమ్మని యనుపుటయు నయ్యది సత్వరంబుగం బోయి పార్వతీపరివేష్టితుండగు శంకరుదర్శింప నతండును నావిడం గనుంగొని పరమాశ్చర్యభరితుండై పార్శ్వస్థయగు పర్వతరాజపుత్రివలని భయంబున దృష్టిం బఱపఁడయ్యె, నంత నయ్యచ్చరఃచ్చెకంటి మహేశ్వరునకుఁ బ్రణామంబొనర్చి శ్రద్ధాపురస్సరంబుగం గృతాంజలిపుటయై ప్రదక్షిణంబాచరించుడు నాదేవుండు తదాకృష్టలోచనుండై యాపె యేదిక్కునకుఁదిరిగిన నాదిక్కునకెల్ల ముఖంబుగల్పించుకొని గౌరీభీతచిత్తంబునఁ గంతంబు నొకించుకయుం గదల్పకయె వర్తిల్లెఁగాని యాసమయమునం దందున్న నారదమహాముని హైమవతి కభివందనంబొనర్చి ౬౭౯

కం॥ "నీమగని కాముకత్వం బేమాదిరి నున్నయదియొ యీక్షింపుముమా!
యీమగువ సొగసునంతయుఁ దా మొగములు నాలుగింటఁ దాలిచి కనెడిన్,

చం॥ జగములమూఁటు దివ్యటులు చాలరహిన్ వెలిగించి కాంచినన్
సొగసున నిన్నుఁబోలఁగల సుందరియుండమి నే నెఱుంగుదున్,
మిగిలినవారికందఱికి మిక్కిలివేద్యమె యిద్ది, ప్రేమగల్
దగిలిచి మేనినిండఁ దెయితక్కను బోగము దెంత నీకడన్, ౬౮౦

వారస్త్రీయఁట, పార్వతీసహితుఁడై వర్తించు గంగాధరున్
జేరన్ వచ్చినదంట, యాపెపయిఁ దచ్చిత్తంబు లగ్నంబఁట
య్యారే! తానటునుండఁగానె శివుఁడన్యాసక్తచిత్తుండుగా
గౌరీరూప మదెంతయంచుఁ గ్రతుభుక్కాంత ల్కడున్ నవ్వరే, ౬౮౧

చం॥ మనసటు నాటిపోయినది, మానక యాయన ప్రాజ్ఞకోటిచే
ననయము దూరమునుంచఁబడు నగ్గణికం దనమేడమీఁద నే
యునుపఁగలాఁడు, నీదుపనీ యత్తదియేయిఁక, సిగ్గుచేతఁ గి
మ్మన కిటుకూరుచుండెనిపు డంబరో! బెల్లముఁగొట్టు రాయినాన్" ౬౮౨

వ॥ అనిబోధ సేయుటయు ముఖచతుష్టయంబుచే వికృతుండైయున్న నిజనాథు వీక్షించి యాపర్వతాత్మజ బిట్టుకోపంబున మహిషీధర్మమాశ్రయించినదై యాయన కన్నులన్నియుం గప్పివైచె, నంత నఖిలశైలంబులును విరిసిపోయె, సప్తసముద్రంబులును జెలియలికట్టలుదాఁటె, నట్లు ప్రళయంబుతోఁచుటయు నిమిషమాత్రంబున బ్రహ్మకు దినక్షయమై రాత్రిసంప్రాప్తించె, సకలంబును జలమయంబయ్యె, నంత భృంగినందిపురస్సరులగు సర్వగణంబులును దత్కాలహాళనుండును భయంపడి యాగుకేశ్వరిదిక్కు మొగంబై ౬౧

కం॥ "విడువుము విడువుము జననీ! మృడుని కనులు మ్రొసి యేలమిడికింతువుమున్
విడువకయుండినచో నిప్పుడె నాశమునొందఁగలదు భువనత్రయమున్" ౬౨

వ॥ అనిప్రార్థించినను విడిచిపెట్టమిఁ బ్రాణంబులకంటె గరీయసియగు నాయమను వారింపనేరక మహాదేవుండు లోకంబులపైఁగల కృపాళుత్వంబున లోకరక్షాకరంబై చెలంగ లలాటంబున నొకనేత్రంబు సృష్టించె, నంతదేవతలు ౬౩

ఆ॥ "త్ర్యంబకములచేత నలగారుచుంటచేఁ ద్ర్యంబకుండటంచు నధికభక్తిఁ
గీర్తనీయుఁడింకఁ గృత్తివాసుండుతా నఖిలసురనరోరగాదులకును" ౬౪

వ॥ అని వాక్రుచ్చి, రంతఁ బర్వతపుత్రిక యాదేవుని కనులమీఁది చేతులుదీసి కోపసంరక్తలోచనయై ముందఱనుండు తిలోత్తమం దిలకించి ౬౫

కం॥ "పాపాత్మురాల! యుష్మద్రూపముచేతను విడంబితుండయ్యె నిసీ
నాపతి, నాలుగుమొగములు ప్రాపించె, విరూపవగుచుఁ బడియుండు మిఁకన్"

వ॥ అని శపించుటయు

సీ॥ చతికిలఁబడి చూడఁ జాల నసహ్యమై జలుబునీళ్ళుస్రవించు చట్టముక్కు
విరియఁబాఱినయట్టి తుటుచవెండ్రుకలతోఁ జెలువము నోలోప్పవు చిట్టినెత్తి
సినువులు బెదఱిపో నిమ్నోన్నతములౌచుఁ బాచివీడని పెద్ద బట్టపండ్లుఁ
గుండేఁడు ముదిజొన్నకూడేని క్షణములోఁ బట్టింపఁదగినంత బానకడుపుఁ
గలిగి యొకని మేమ కాలంబులోపలఁ జారుదేహమెల్ల మాఱిపోవ
వేపమానయగుచు నావె యాపార్వతి కెఱఁగి దోసిలొగ్గి యిట్టులనియె, ౬౬

చం॥ "ననుసృజియించి లక్షణమె నల్వ గిరీశునకుక్ భవానికిన్
బ్రణతియొనర్చి రమ్మనుచుఁ బంపఁగ వచ్చినదానఁగాని నీ
వెనిమిటిమీఁదికోర్కి భ్రమపెట్ట సమాగతఁగాను, దోషహీ
నను శపియించితంబ! యిది న్యాయముకాదు, మరల్పుశాపమున్" ౬౭

వ॥ అని యిట్లు వేడుటయు సత్యంబును దీనంబును నగు తద్వాక్యంబును విని భవాని పశ్చాత్తాపసమేతయై ౬౯౨

తే॥ "స్త్రీస్వభావమునను జేసి శీఘ్రకోప మాగతంబయ్యె, నగుఁగాక యరుగుదెమ్ము, భూస్థలంబున కిప్పుడే పోద, మచటఁ గలదు రూపదమను తీర్థ మలఘు వబల! ౬౯౩

ఆ॥ మాఘసితతృతీయ మజ్జనమొనరింప నేరుపఱచియుంటి నేనె దానిఁ, బోయి దానఁ బ్రొద్దుపొడువకమున్నె నీరాడుచేడె సుందరాంగియగును, ౬౯౪

కం॥ నిరతము మాఘతృతీయను జరుపుదుఁ దత్తీర్థమందు స్నానము, నేఁడా వరతిథి; యవటికి స్నానముకొఱకేఁగఁగ నిశ్చయించుకొంటిని గలికీ!" ౬౯౫

వ॥ అని చెప్పి యాతిలోత్తమను హాటకేశ్వరక్షేత్రమందలి రూపతీర్థమునకుఁ దోడ్కొనిపోయి విధిపూర్వకంబుగా మొదటఁ దాఁ దీర్థంబాడి యావిడచేత నాడించుటయుఁ దత్క్షణమ యాభామిని యథాపూర్వంబుగాఁ గాంతిమతియై సంతసించి సురేశ్వరికిఁ గేలుమోడ్చి యాశ్చర్యపడుచు హర్షగద్గదభాషణంబుల నిట్లనియె, ౬౯౬

కం॥ "మున్నున్నయట్టి నాదగు సన్నుతరూపంబు నాకు సమకూరెను గాన న్నలువపట్టణమునకు సున్నతిమెయి నేగుదాన నోసఁగు మనుజ్ఞన్" ౬౯౭

వ॥ అనియిట్లు వక్కాణించుటయు గౌరి ౬౯౮

కం॥ "ఏదేని యొక్కవరమును నీఁదలఁచినదాననీకు నిందునిభాస్యా! నాదగుదర్శన మెపుడును గాదు వృథా, కోరుకొమ్ము గ్రక్కున, నిత్తున్" ౬౯౯

వ॥ అనినవిని తిలోత్తమ మఱియు నిట్లనియె, 200

కం॥ "నేనీ క్షేత్రములోన భవానీ! నాపేర నొక్కవరతీర్థంబున్ వే నిర్మింపఁగఁదలఁచినదానను, ఖ్యాతంబొనర్పు ధర నద్దానిన్, 201

తే॥ అఖిలకాంతలు రూపభాగ్యములుగలిగి యలర నటఁగూడ వర్షాంతమందు నీవు స్నానమొనరించుచుండఁగాఁజను మహేశి! కరుణసేయుము మిదే నాకు ఘనవరంబు" 202

వ॥ అనిప్రార్థించుటయుఁ బ్రమ్మఱగౌరీదేవి 203

ఆ॥ "చైత్రసితతృతీయ సర్వదా మధ్యాహ్నమునను నీదుతీర్థమునను స్నానమాచరించుదాన నఖిలకాంతాజనక్షేమమునకు నీవుచెప్పినట్లు, 204

సీ॥ ఎవ్వతె యాతృతీయఁ గర మెక్కుడుభక్తిని నేగుదెంచితా నివ్వరతీర్థమందునను నెంతయు నాచరితావగాహయా నవ్వనితాశిరోమణి సుఖాన్విత రూపసమేతగూడనై నివ్వటిలున్ సమస్త రమణీస్పృహణీయతమై ధరాస్థలిన్, 205

౦॥ పురుషుం డేనియు నెవఁ డవ్వరతీర్థమునను మునుంగు వాఁడును సప్తోత్తరజన్మంబుల సుఖితయును దరుణీభ్రమకృత్సురూపధరుఁడును నగుఁదాన్" 206

వ॥ ఆవిశ్వామిత్రుండును నయ్యచ్చోటనచ్చెకంటి విస్తీర్ణంబును విమలోదక పూరితంబును నగు నొకకుండంబు ద్రవ్వించి తత్సవిధంబునఁ బార్వతిం బ్రతిష్ఠించి సంతుష్టాంతరంగుఁడై బ్రహ్మలోకంబునకుఁ జనియె, నదిమొదలుకొని యయ్యప్సరఃకుండంబు స్నానమాత్రంబున సకలజనులకును సౌభాగ్యంబొసంగుచును జలజాక్షులకు విశేషించి సంతతిప్రదమగుచును జగత్ప్రఖ్యాతంబయ్యె! ౨౦౭

శా॥ ఏమీనాంబక భక్తి రూపమయమౌ నీ యప్సరః కుండమం
దామూర్థంబును తీర్థమాడి సితికంఠార్ధాంగి దర్శించి యి
ట్లే ముమ్మాఱులొనర్పఁ దత్క్షణమ యాయేణాక్షి జన్మాదిగాఁ
దా మున్ జేసిన ఘోరపాపములచేతన్ ముక్తయై క్రాలెడిన్, ౨౦౮

వ॥ అచ్చటనే గౌరీకుండసమీపమునం దాయను కింకరియగు జయ యొకకుండ మేర్పఱచియున్నయది, తృతీయాదివసంబునం దందుఁ గృతాభిషేకయగు నబల సంతతిసౌభాగ్యసంపన్నయుఁ బతివల్లభయు నయ్యెడి, నట్లందు విజయాకుండమని మఱియొక తీర్థంబునుం గల, దందు గొడ్డురాలైనను స్నానమొనర్చిన బిడ్డలంగని స్వప్నమందైనను బుత్రమరణదుఃఖంబునుగాని పుత్రవియోగదుఃఖంబునుగాని పొందకుండెడుఁగాక వంధ్యయైనను దత్తీర్థంబునం గ్రుంకఁ బెక్కండ్రు కొడుకులం బడసి స్వర్గంబున వసించు"నని యిట్లు నొడువుచుయు ఋషీశ్వరులు ౨౦౯

కం॥ "శుద్ధాంతఃకరణులు ప్రతిషిద్ధప్రాణివధులైన క్షితిసురులకు సం
సిద్ధి తడవైనయప్పటి శుద్ధతి సమకూరుమార్గ మొగిఁ జెప్పఁగదే" ౨౧౦

వ॥ అని వక్కాణించుచుయు మరల సూతుండిట్లనియె, ౨౧౧

ఆ॥ "మాఘమాసమునను మౌని విశ్వామిత్ర హ్రదములోన నుషస్సునందుఁ గ్రుంకి
ద్విజున కధికభక్తిఁ దిలపాత్రమిచ్చుచో బ్రహ్మలోకమొందుఁ బాపమెడలి, ౨౧౨

వ॥ మఱియు సుపర్ణేశ్వరుమ్రోల నుపవసించి ప్రాయోపవేశంబునఁ బ్రాణంబులు వదలువాఁడు జన్మరహితుండయ్యెడు, నియ్యవి బ్రాహ్మణులకు దేవతలుగూడ మెచ్చఁదగు సాత్త్వికసిద్ధులు, తక్కటితీర్థంబులును దక్కటి దేవాలయంబులును స్వర్గప్రదంబులే కాని మోక్షదంబులు కానేరవు. సకలతీర్థంబులవలనను సకలదానంబులవలనను గలుగు ఫలంబుమ శ్రద్ధాసమన్వితులై యీయాఖ్యానంబు శ్రవణించువారు కాంచుదురు, జను లేతచ్ఛ్రవణంబువలన జన్మకోటిసంసిద్ధంబులగు కలుషంబులు వదలి నూరుతరముల వారి నుద్ధరింపఁగలుగుదురు, శ్రవణాంతంబున గోభూహిరణ్యవస్త్రాలంకారాది వివిధ దానంబులం గథకుండు పూజనీయుం, డెవ్వఁడట్లు పూజించు వాఁడు సాక్షాత్సత్యవతీసూనుండగు వేదవ్యాసుఁ బూజించినవాఁడెయగు, ౨౧౩

శిభద్రోపాఖ్యానము.—

కం॥ "తనరెడుఁ బుష్పాదిత్యుండను మఱియొకదేవుఁ డచట, నాదేవుఁడు తా
మును యాజ్ఞవల్క్యనామకమునిచేతఁ బ్రతిష్ఠితుండు మునివరులారా! ౨౧౪
సీ॥ పుత్రసంతతిఁగోరి పూజించుమనుజుండు సత్పుత్రులం గాంచి సంతసించు,
నర్థంబుఁ గాంక్షించి యర్చించుమర్త్యుండు లక్షాధికారియై లలివహించు,
నరివినాశముగోరి యజయించు సుజనుండు హతసమస్తారియై యశముఁ బెంచు,
విద్యార్థియై కొల్చు విమలవంశభవుండు విద్వద్వరిష్ఠుఁడై విపులమించు,
మిత్రవారసప్తమీకృత తద్దేవదర్శనంబువలనఁ దద్దినంపుఁ
బాపమెల్లఁ దొలఁగు బ్రాహ్మణవరులార! తద్దఁ బెద్దదయ్యెఁ దత్క్షణమున, ౨౧౫
వ॥ ఆ సప్తమీభాను వాసరంబునం జేయు పుష్పాదిత్యపూజచే సూర్యోదయంబునఁ జీఁకట్లువోలె సంవత్సరకృతంబగు పాతకంబును సంక్షయంబుఁ జెందెడి, ఫలహస్తులై యాదేవునకు నూటయెనిమిది ప్రదక్షిణంబు లొనరింపఁ బుట్టినది మొదలు గిట్టువఱకుం జేసిన యెట్టికలుషంబులును విలయంబునందు, నదియునుం గాక యాప్రదక్షిణంబులుచేయు జనం బేకోర్కులుగోరిన నాకోర్కులెల్ల సిద్ధించు, నిష్కామునకు మోక్షంబె ఘటిల్లెడు, మేషసంక్రమణంబు గాని తులాసంక్రమణంబు గాని యాదిత్యవాసరసంయుతంబైనప్పు డాదేవునకు స్నపనక్రియ యొనరింప నభీష్టంబు సిద్ధించుఁ గావునఁ బుష్పాదిత్యుండు పూజనీయుండును దర్శనీయుండును నయ్యెడిఁ, జమత్కారపురస్థ సర్వదేవతాదర్శనంబునంగలుగు ఫలం బీయొక్కని దర్శనంబుననే చేకూరెడు"
నని యిట్లు వక్కాణించుటయు బుషులిట్లనిరి, ౨౧౬
ఆ॥ "వాస్తవముగ యాజ్ఞవల్క్యవాచంయమవరుఁడు తత్ప్రతిష్ఠ జరిపియున్న
నీ సుదైవతమున కిట్లు పుష్పాదిత్యనామ మేరుపడుట కేమికతము?" ౨౧౭
వ॥ అనిన వెండియు సూతుండు ౨౧౮
కం॥ "ఏతద్విషయంబున నొకయైతిహ్యముఁ జెప్పువాఁడ, నదివినుఁడి పైఁ ద
ద్ధేతువు తెల్లంబగు మీ కోతాపసవర్యులార! యాకొట్టుఁ డిఁకఁ జ, ౨౧౯
సీ॥ తొవలరాయిడికానిత్రోవ కడ్డంబాచుఁ గోఁటగోడలు చాలఁ గొమరుమిగుల,
గురుతల్పమెక్కిన కూళ వీఁడని శశిం బ్రాసాదముల సతుల్పందినుంప
నారామతరుశాఖలందలి పుష్పము ల్పగటిచుక్కలుగ నభ్రమునఁ దోఁప
సింధువు ల్చుట్టును జేరివసించె నాఁగ మత్స్యాకరములు లెంకలను వెలయ
వైదిశంబని విఖ్యాతివడయు నొక్కపట్టణంబునఁ దాఁ బట్టభద్రుఁడగుచు
వ్యాధిదుర్భిక్షచోర వివర్జితముగ వసుధఁ బాలించె మును చిత్రవర్మనృపతి, ౨౨౦

వ॥ ఆపురంబున జాతిచే క్షత్రియుండై మణిభద్రుండని యొక్కరుఁడుండెడు,

సీ॥ తెంపలిచెట్లకే వేసి కోఁటీలను గుంజంగఁదగు మరుగుజ్జతఁడు,
కాయమంతటఁగూడ ఘనమైనముడతలు గలిగియున్నట్టి దుర్గలితుఁడతఁడు,
తలయును మొలయును వెలతెలగా మేనిపస గోలుపోయిన ముసలియతఁడు,
సొమ్ము వశూన్యమా సర్వాంగములతోడ రోఁతఁబుట్టించు విరూపుఁడతఁడు,
వలసినంత ధనముగలిగినవాఁడయ్యుఁ దానుదినక యొరులకేని యిడక
వడ్డిఁబెంచి బీదవారల కొంపలమ్మించిమించుచుండు కించతండు, ౭౨౧

సీ॥ ఎద్దానియధరోష్ఠ మీక్షింప దొండపం డెద్దానివిగ్రహం బించుకోల
యెద్దానికనుదోయి యిందీవరవిశాల మెద్దానిగుల్ఫంబు లెఱుఁగరాని
వెద్దానివెన్నడు మెన్న ముష్టిగ్రాహ్య మెద్దానియందంబు హృదయహారి
యత్స్పష్టగాత్రంబు లత్యంతరక్తముల్ యన్నారి మూఁడింట నతిగభీర
యట్టి యఖిలలక్షణాన్విత నిజజాతికన్య యొకతె తనదుకంటఁబడఁగ
నట్టివికృతుఁడయ్యు నమ్మణిభద్రుఁ డాతన్విఁ బెండ్లియాడఁదలఁచి యపుడు

వ॥ దారిద్ర్యపీడితుండగు దానితండ్రిం బిలిచి తన కిమ్మని యడుగుటయు నాతఁ
డాసంగతి భార్యకు వినిపింప నాయమ దుఃఖితయై మూర్ఛిల్లెనంత నానిరుపేద యాపె
నేదదేర్చి

సీ॥ "ధనవంతునకుఁ గన్యధారవోయఁగలేని విత్తహీనునివిద్య విద్యయొక్కొ,
యైశ్వర్యసంయుతు నల్లుఁగాఁబడయని నిర్భాగ్యునేరుపు నేరుపొక్కొ,
యర్థవంతునియింటి కాత్మజం బంపని యర్థశూన్యుని యర్థ మర్థమొక్కొ,
భాగ్యవంతున కాత్మభవఁ బత్నిఁజేయని భాగ్యహీనుని ప్రజ్ఞ ప్రజ్ఞయొక్కొ,
భాగ్యయుతునకుఁ జుట్టమౌఁ బరుఁడుగూడఁ, జుట్టమును బరుఁడగు భాగ్యశూన్యనకును
గిరులనుండి సరిత్తులక్రియఁ బెరుంగు నర్థములనుండి పను లెల్ల నగుచునుండు,

ఉ॥ పూజ్యుఁడుకానివానికిని బూజయొనర్చుచునుందురి పోయి సం
త్యాజునిగూడ శ్రద్ధమెయి దగ్గఱఁజేరి నుతింతు రన్వహం
బిజ్యునక ట్లవంద్యునకు నెంతయు వందనమాచరింతురి త
త్ప్రాజ్యధనప్రభావమున ధారుణిలోపల సర్వమానవుల్, ౭౨౬

చం॥ ఆశనమునుండి యింద్రియముల ట్లఖిలక్రియ లౌనుగానఁ దా
దృశమగు కార్యసాధనము పృథ్విఁ గనంబడ దెంచిచూడఁగా,
శిశువులుమున్నుగాఁగలుగు జీవులు సర్వులుగూడ దానికిన్
వశులయి నిప్పులోనయిన వచ్చి పడన్ గమకింతు రెంతయున్, ౭౨౭

కం॥ ధనవిరహితు లగుచోఁ దమ జననీజనకులనుగూడ సంత్యాగముఁజే
యను సాహసింతు రితక్కినజనులను విడుచుటకు నేమిసంశయముండుఁ" ౨౨౮

— మణిభద్రుండు పుష్పుఁడను బ్రాహ్మణుని గొట్టించి యవమానించుట —

వ॥ అనియిట్లు రహస్యంబుగా బోధించుడు నాయమయు నందుల కియ్యకొనియె నంత నాక్షత్రియుండు మణిభద్రుని పాదంబులుగడిగి హస్తంబున సాక్షతంబగు జలంబు విడుచుటయు నతండు ౨౨౯

ఆ॥ "పెండ్లిసేయు మిపుడె ప్రీతి నాకును నీదుకూఁతునకును నెలమిఁ గూడియుండఁ,
దన్నిమిత్తముగనె త్వద్గృహంబునకేను వచ్చినాఁడ మామ! వాస్తవముగ" ౨౩౦

వ॥ అనిపలుకుటయు నా క్షత్రియుండిట్లనియె, ౨౩౧

కం॥ "దినవారగ్రహము లియ్యెడ ననుకూలములై రహింప, వదియుకుఁగా కి
ప్పుని దక్షిణాయనమునను బొనరింపఁగ రాదటండ్రు భూసురవర్యుల్, ౨౩౨

ఆ॥ ఇట్టిసమయమునను నెవతెవివాహంబు జరుపఁబడునొ వెస విచారముడిగి
దాని కొక్కయేడు దాఁటకమున్న వైధవ్యమేరుపడును దప్పకుండ, ౨౩౩

ఉ॥ జ్యోతిషికు ల్వచింప నిటు సంశ్రవణంబొనరించినాఁడ, నా
హేతువుచేత వేగపడ కీవు శుభగ్రహ దినాదికాన్వితం
బై తగు నుత్తరాయణమునం దరుదెంచి వివాహమాడి సం
ప్రీతినిబొమ్ము, కల్గుదురు బిడ్డలునీకు, శుభంబుచేకురుఁ" ౨౩౪

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు మణిభద్రుండు ౨౩౫

ఆ॥ "అగ్నిదేవతాక మగుఁగాక నక్షత్రమగునుగాక దక్షిణాయనంబు,
మంచిమూర్తమునకు మనము యోజింప సంవత్సరాంతమగును వాస్తవముగ, ౨౩౬

ఆ॥ మన్మథాగ్ని లేచి మామకదేహంబుఁ దగులఁబెట్టఁజొచ్చెఁ, దాళఁజాలఁ,
గరుణయుంచి యిపుడె కల్యాణమొనరింపు, మడిగినంత విత్త మిడుదునీకు" ౨౩౭

వ॥ అని వేగిరించుటయు నాక్షత్రియుండు ధనలోభంబునంజేసి యిష్టంబులేమి దుఃఖార్తయు నశ్రుపూర్ణేక్షణయు నగు నాత్మజాత నగ్నిసాక్షికంబుగా నతని కంటఁగట్టి యాక్షణంబ యంపించె, మణిభద్రుండు తత్సుందరాంగిని దనయింటికిం దోడుకొనిపోయి వలదు కుయ్యో మొఱ్ఱో యని వాపోవుచున్నను బలాత్కారంబున సురతంబున కుపక్రమించి యనేకవిధంబుల బెదరించియుఁ బీడించియుఁ దెల్లవారుఘఱు కెల్లెట్లో తన వ్యసనంబు తాఁ దీర్చుకొనుచు నిదియేమియంత్యకాలమని యొక్కఁడుఁ

జీవాట్లు పెట్టుచుఁ గోయను నీర్ష్యం బరిచారకుల నందఱిని వెడలనడచి పుంస్త్వహీనుండగు పురుషునొక్కనిమాత్రి ముంచుకొని ౨౩౮

సీ॥ "పూర్వంబు మద్గృహంబున జీతమునకుండి ప్రీతిపాత్రుండైన భృత్యు నేని
కడుపు కాటుకకట్టఁ గట్టినకడ నెల్లఁ గలయఁదిర్గెడి బిచ్చగాని నేని
యింద్రియపాటవం బిసుమంతయును లేక వర్తించు ముదుసలివాని నేని
వ్రతశీలుఁడై యెల్లవాంఛల దిగనాడి చరియించుచుండెడి సాధు నేని
గీ॥ నాదు కడపలోనఁ బాదంబు నిడకుండ నీ వహర్నిశములు నిలువరింపు"
మనుచుఁ గాఁపు పెట్టి తన డైన వడ్డివ్యాపారమునకు రాచబాటలోన ౨౩౯

వ॥ ఒక్క మేడ యేర్పఱచుకొని మంత్రులుం దానును బగలెల్ల నందయుండుచు దురాత్ముండై పిల్లనిచ్చిన మామకుం గూడఁ బిడికెఁ డన్నంబు పెట్టక కట్టు పుట్టంబులం దప్పఁ గాంత నేని కనకాభరణంబులం గై సేయక యామద్వయంబున కావాసంబున కరుదెంచి భార్యకును దనకును బ్రాహ్మణున కొక్కనికిని సరిపోవు తండులంబులం గొలిచిపోసి యన్నంబు తిన్నతోడన వ్యావహారిక మందిరంబున కరిగి మరల సాయంకాలంబున కరుదెంచుచుండుటయు ౨౪౦

సీ॥ పాథఃప్రపూర్ణమహాపల్వలంబునుండి మహిమీఁదఁబడినట్టి మత్స్యభంగి
రవి యస్తమించిన యవలఁ జెట్టఁ త్యక్తవల్లభయౌ చక్రవాకిపగిదిఁ
బతిసంచరించెడి పథమెఱుంగఁగ లేక యల్లాడు నల రాజహంసిమాడ్కి
నతిభయంకరమైన యటవీస్థలంబులోఁ దగఁడు మార్పడఁ గుందు మృగివిధమునఁ
దద్దురాత్ము పత్ని తాద్బ్రహ్మహార్మ్యమంతటికిని నొకతయగుచు నెంత
వఱకుఁ గూడఁ బ్రొద్దు జరుగమికిని నిత్య ముమ్మలికము గుడుచుచుండవలసె, ౨౪౧

వ॥ అతం డహరహంబును నన్నమున కరుదెంచెడి యవనీసురుం జూచి ౨౪౨

తే॥ "బాపఁడా! మద్గృహమున సాపడెడియంత సేపుఁదలవంచుకొనియుండు, చెప్పినాఁడ,
నట్లు కాకుండఁ దలయెత్తి యస్మదబలవంకఁ జూచితి వేని నీ కింక మనవు" ౨౪౩

వ॥ అని చెప్పుచుండెడివాఁడు, చెప్పుటయే కాక తలయెత్తి తనతరుణిం బరికించి నందులకై యనేకుల తలలు బ్రద్దలొనరించి కూడ నున్నవాఁడు, దానం జేసి భీతిల్లి యెవ్వరును వాని యింటికి భోజనంబునకుఁ బోవకుండిరి, యంతఁ గొంతకాలంబునకుఁ బుష్పదను భూసురుండు తీర్థయాత్రాప్రసంగంబునఁ దత్పురంబున కరుదెంచె, నతండు చూడ సొంపైనవాఁడును బూర్ణవయస్కుండును, దారి నడచినడచి యాఁకలిగొని మట్టుచు మధ్యాహ్నంబున నం దరుదెంచి యాయా గృహస్థుల యిండ్ల కన్నార్థియై యరుగనరుగ నంత

అను మణిభద్రునింటికిం బోమ్మని మాపుటయు నతనిం గనియునేగి భోజ్యంబును యాచించి ౨౮౪

కం॥ "తలకాయ వంచుకొనియే సలుపంగవలె భోజనంబు క్ష్మామరవర! యా
లలి సలుప కస్మదంగనం దిలకించితివేని పైని దెబ్బలువడెడిన్" ౨౮౫

వ॥ అని తానును నాజ్ఞాపింపంబడి ౨౮౬

కం॥ "వేదాధ్యయనమొనర్చితిం, బోదలంచితిం దీర్థసేవంబొనరింపంగ, నా
మీందట నాకలిగొంటిని, దాదృశుండ నీకేల యన్యదారనుం జూతున్" ౨౮౭

వ॥ అని వాక్రుచ్చుటయు మణిభద్రుండు మంచిదిరమ్మని తనవెంట రాజమార్గంబునం దోడ్కొనిపోయి ద్వారపాలకుండగు కొజ్జావాని సమీపంబునం దాబాపనిం గూర్చుండంబెట్టి గృహంబునం బ్రవిష్టుండై పరిమితధాన్యంబు భార్యకుం గొలిచియిచ్చి దేవతార్చనచేసికొని వైశ్వదేవాంతంబున వసుధామరు నాహ్వానించి చరణంబులు గడిగి యర్ఘ్యపాద్యాదులాచరించి యన్నంబువడ్డించుటయు నతండు కూర్చుండి భుజించుచు నధోముఖుండయియె యంబుజసన్నిభంబులగు నతని యర్ధాంగి యంఘ్రులవలోకించి యవలోకించి వయోవంతుండగుట వలపుపట్టనేరక ముఖంబువీక్షించె, నంత మణిభద్రుండు కుపితుండై నపుంసకుంబిలిచి వీని విడంబింపుమనుటయు వాండువచ్చి ధరామరు శిరస్స్ఫోటనంబుగావించెం, దత్క్షణంబ యతండు నెత్తురుగ్రక్కుచు నేలంగూలుడుం దద్భృత్యుం డాయన పాదంబులు రెండుం బట్టుకొని జనసంచారభూయిష్ఠంబగు చతుష్పథంబువఱకు జఱజఱ నీడ్చుకొనిపోయె, నప్పు డప్పురవరంబునంగల ప్రజలెల్లరు నది విలోకించి యత్యంతము హాహాకారంబునొనరించి, రందుం గొందఱు జాలింబూని చల్లనీళ్లుచల్లి చెవులుమూసిరి, యంతం గొంతవడికి నెట్టకేల కాబ్రాహ్మణుండు తెలివినొందె ౨౮౮

ఆ॥ "ఎవనిముల్లెంగూడ నే దొంగిలింపను, నెవనియాలిమీంద నేని పడను,
నిట్టివానింబట్టి కొట్టించె మణిభద్రుం, డార్యులార! చూడుండయ్య మీరు, ౨౮౯

ఆ॥ తీర్థములనుగుఱింకం ద్రిమ్మరుచున్నాండ, బ్రాహ్మణుండను, మఱియు బ్రహ్మచారి,
నట్టివాని నింటి కన్నంబునకుంబిల్చి యిట్లొనర్చినాండు, హితమెయిద్ది? ౨౯౦

కం॥ ఈండెవ్వండు నీపురమున లేండొకో జనులార! యున్న లేశముగూడన్
గీడొనరింపనిబాపని మా డేలా పగులంగొట్టు మణిభద్రుం డిటుల్" ౨౯౧

వ॥ అని విలపించుటయు జనులిట్లనిరి, ౨౯౨

శా॥ "రాజానుగ్రహపాత్రుండైన యితం డీర్ష్యాపూరితుండౌచు నీ
ద్విజం బెక్కురుజన్నిగట్టులను గుయ్యోయ్యనాంగం గొట్టించె, ని

స్నీ జాల్మ! యనలేఁ డొకండుఁ, గనుకం జింతిల్ల కేతెమ్ము, నిన్
బూజింపంగలవార మన్నమిడి యోభూదేవ! మేమియ్యెడన్" ౨౫౩

—* పుష్పుండు సూర్యునివలన వరంబును బడయుట *—

వ॥ అనియిట్లు బోధించుటయుఁ బుష్పుండు క్రుద్ధుండై ౨౫౪
ఆ॥ "ఈదురాత్మకునకు నేను బ్రతిక్రియ యాచరించుదాఁక నన్నమును భు
జింపఁ గానఁ దెలియఁజెప్పుఁడీ యేదేవుఁ డిట వరప్రదుండొ యిద్ధమతులు!" ౨౫౫
వ॥ అనియడుగుటయు మఱియుఁ బ్రజలిట్లనిరి, ౨౫౬
తే॥ "ఒక్కఁడే దేవుఁ డిచ్చోట నున్నవాఁడు శీఘ్రసిద్ధిప్రదుండయి క్షితిసురాగ్ర్య!
మఱియునొక దేవతయు నిందుఁ బరఁగుచుండె, భక్తులకు నావెగూడ శుభంబు
వ॥ అనినవిని క్రమ్మఱఁ బుష్పుండు ౨౫౭ [లోసఁగు, ౨౫౮
తే॥ "ఎవ్వరాదేవి? దేవుండు? నీస్థలమున కెంతదవ్వున నున్నార? లేదిస్థాన?
మంతయును మీర లోజనుల్! సుంత కరుణయుంచి వాక్రువ్వుఁడయ్య, నుతించువాఁడ,
వ॥ అని వేఁడుటయు వెండియుం బ్రజలు ౨౬౦
తే॥ "అల చమత్కారపురమున యాజ్ఞవల్క్యసుప్రతిష్ఠితుఁడైనట్టి సూర్యదేవుఁ
డున్నవాఁడని మును వినియున్నవార, మనఘ ప్రత్యయకారకుండఁట యతండు,
ఆ॥ సవితృవారయుక్తసప్తమి నాఁటనెమ్మది ప్రదక్షిణములు మిగులభక్తి
హస్తధృతఫలముగ నాదేవునకుఁ జేయ నభిమతార్థసిద్ధి యగునటంద్రు, ౨౬౧
తే॥ అట్లు కాశ్మీరసంస్థితయైనయట్టి శారదాదేవిముందఱఁ జాలభక్తి
నుపవసించినయంతనే యొనరుసిద్ధి, యేమిగలదింకఁ జెప్ప మహీసురేంద్ర!" ౨౬౩

వ॥ అనినవిని యప్పు డచ్చోటనుండి చమత్కారపురంబునకరిగి సప్తమీభాను వాసరంబున స్నానం బొనరించి శుచియై సమాహితమతిం దద్యాజ్ఞవల్క్య ప్రతిష్ఠితుం డగు నాదిత్యున కేకైక నారికేళ ఫలప్రదానపూర్వకంబుగా నష్టోత్తరశత ప్రదక్షిణంబు లాచరించి క్షుత్క్షామకంఠుండును బరిశ్రాంతుండును దృఢభక్తియుతుండును నై తదగ్రంబునం గూరుచుండి "యదేతన్మండలం జపతి, సప్తయుంజంతి రథమేకచక్రం" మొదలగు మంత్రంబులును మఱియు సూర్యప్రీతికరంబులగు స్తోత్రంబులును మఱియొక భానువారంబువఱకు నుచ్చైస్స్వరంబునం బఠించినను దద్దేవుండు పరితుష్టుండు గాకునికి జ్యేష్ఠమాసీదినంబునఁ బరమవైరాగ్యమూని భూనామమంత్రంబున స్థండిలార్థంబుగా భూమి నుపార్జించి హస్తమాత్రంబగు స్థండిలంబు స్థండిలంబునం గల్పించి యగ్నిమీళేయను మంత్రంబున నం దగ్ని నారోపించి త్రృణైః పరిస్తృణామి యను మంత్రంబున

బ్రహ్మాసనంబొసంగి సుత్రామాణ మను మంత్రంబున సమిధల స్థాపించి ప్రోక్షణ పాత్ర లాసాదించి సకలపాత్రలను స్రువాదులను యథాక్రమంబుగం బ్రోక్షించి యంత హవిస్థానంబున నిజతనువుం గల్పించి యాచార్యవిధానంబుచే నూర్ధ్వాయత్వా యనుమంత్రంబున దేవతాస్థానమందు న్యాయమైన గ్రహణప్రోక్షణంబులుగావించుచు "అయంతఇధ్మఆత్మా" యనుమంత్రంబున సమిధల మంత్రించి "అగ్నయేస్వాహా, సోమాయస్వాహా, యను రెండుమంత్రంబుల రెండాజ్యాహుతులు వేల్చి భూర్భువ స్స్వయని వ్యాహృతిహోమంబొనరించి 'ఏతేశత"మున్న గు మంత్రంబుల దారుణంబుగా వ్రేల్చి దేవా! ప్రత్యక్షుఁడగుమని యాహ్వానించి పదపడి శస్త్రంబుచే ఖండించి లోమంబులనుండియు దిశలనుండియు విదిశలనుండియు నిజమాంసములు హవిర్భుజుని యందు వ్రేల్చివ్రేల్చి తుద కాత్మనుగూడ వ్రేల్వంబోవుటయునూర్యుండుప్రత్యక్షంబై సాదరంబుగా స్వకరంబునం బట్టుకొని ౭౬౪

చం॥ సలుపకువిప్ర! సాహసము, క్ష్మాస్థలి నెవ్వఁడు నెప్పుడేని యే
స్థలమున నిట్టిహోమమును సల్పియెఱుంగఁడు గాన నేను నీ
సలిపినదాని కెంతయును సంతసమందినవాఁడ, నేమిగా
వలయునొ చెప్పు, మీఁదగనివాంఛితమేని యొసంగిపోయెదన్" ౭౬౫

వ॥ అని యనుగ్రహించుటయుఁ బుష్పండిట్లనియె, ౭౬౬

కం॥ "తుష్టిం జెందితివేని మదిష్టం బొడఁగూర్చెదేని యి మ్మిరుఘుటికల్,
దుష్టాత్ముఁడొకఁడు నాకు ననిష్టము గావించెఁ, జని జయింపఁగవలయున్, ౭౬౭

సీ॥ క్షత్రియజాతినే జననమందెనుగాని కులమున కయశస్సు గూర్చినాఁడు
అర్థార్జనంబునం ధాటితేలెనుగాని పిసినిగొట్టుతనంబుఁ బెంచినాఁడు
వామనుండనుఖ్యాతి వడయఁగల్గెనుగాని కరము వైరూప్యముం గాంచినాఁడు
ముదతలువడ నొడ లున్మాదకుఁడయ్యెనుగాని స్త్రీమోహమునఁ బట్టు చిక్కినాఁడు
పాడుదేహాభిమానంబు వీడలేక పరమనీచాత్మకుం డనంబడుచు సకల
జనులచే దూష్యమాణుఁడై జగతి వైదిశాఖ్యపురమున మణిభద్రుఁడనెడివాఁడు

తే॥ గుటికలనురెంట నొకదానిఁ గొంచు నేను బుక్కిటం బెట్టుకొని యెన్ని పూఁటలుందు
నన్ని పూఁటలు మణిభద్రుఁడగుచు నుండవలయును వికల్ప మొక్కింత గలుగకుండ,

తే॥ వెండియును దాని నానోటినుండి తీసి యెపుడు రెండవదానిని నే ధరింతు
నపుడు నారూపమును నేన యందవలయు వాని చెడురూపు వానికే వదలిపెట్టి,

చం॥ ఇదియునుగాక వానియిలు నేఁజని చూచినయంతమాత్ర నే
పదిలముచేసియుంపఁబడు బంగరు వెండి ధనంబు ధాన్యమున్

విదితములై చెలంగవలె, వేయువచింపఁగ నేల, వాని యా
స్పద మఖిలం బెఱింగి ప్రజ వాఁడెయనంగ మెలంగఁగావలెన్, ౭౭౧

ఆ॥ వానిరూపుదాల్చి వానిగృహంబులో నుండునపుడు తత్పురోత్తమమున
నెవనికేని భేదమేర్పడరాదుమా సకలవర్తనమున సవితృదేవ! " ౭౭౨

వ॥ అనియిట్లు వరంబుఁగోరుటయు భాస్కరుండు ౭౭౩

తే॥ "నోటధరియించుమాత్రన నూత్నరూపములవడంజేయుఘుటికాద్వయముగ్రహింపు,
మొకటి నల్లని దందులో, నొకటి తెల్లనిదిగనుండును బుష్పావనీసుపర్వ! ౭౭౪

క॥ నల్లనిఘుటికం బుక్కిట నల్లనధరియింప నతనియాకృతి వొందుమున్,
దెల్లనిదిదాల్పఁ గ్రమ్మఱఁ దొల్లిటియాకృతి ఘుటిల్లుఁ దప్పకనీకున్" ౭౭౫

వ॥ అని వక్కాణించుటయు వెండియుఁ బుష్పుండిట్లనియె, ౭౭౬

ఆ॥ "అస్మదీయహృదయమం దొక్కసందేహ మేరుపడియె నోసురేశ! యిపుడు,
దానిఁ దీర్చితేని తప్పక నీకీర్తి విస్తరించు, దానివిను వచింతు. ౭౭౭

మత్తకోకిల॥ ఆదిహారవుసప్తమిన్ ఫలహస్తుఁడై యొకనూటికి
న్మీఁద నెన్మిదివారముల్ పహినీకుఁ దా వలగొన్నచో
నేదురాత్మునకేని మెచ్చి యభీష్టమిత్తువటంచు నే
వైదికోత్తమజనుల్ వచింప దివాకరా! శ్రవణించితిన్, ౭౭౮

ఉ॥ "పాపికి మూఢచిత్తునకె వైశవ సిద్ధియొసంగు నీవు యా
త్రాపరతఁ జతుశ్శ్రితులఁ దప్పక పారము సేసినట్టి యీ
పాపని సప్తరాత్రు లుపవాసములం గృశియింపఁజేసి హా
మోపరి దర్శనంబిడే, తహా! యిది యేమికతంబొ చెప్పుమా" ౭౭౯

వ॥ అని యిట్లు ప్రశ్నించుటయు సూర్యుండు ౭౮౦

కం॥ "తామసభావముతోడను నో మహీసుర! నీ విదంతయును జేసితి, విం
కేమనిచెప్పుదు నీతోఁ, దామసమునఁజేయుపని వృథాయగుచుండున్" ౭౮౧

వ॥ అనివాక్రుచ్చి సూర్యుండు ఖండితంబులగు నతని యవయవంబులు నిర్వ
ణంబులుగా స్వకరంబున స్పృశియించి ప్రసన్నవదనుండై మఱియునిట్లనియె, ౭౮౨

ఉ॥ ఇట్టులె సౌమ్యభావమున నెంతయు నక్కసమిత్కుశాక్షతల్
వెట్టి మహాపరివారములు వేర్చినవాని మనంబులోన ను
న్నట్టి సమస్తవాంఛలను నాతఁడు కోరనివానిఁగూడ నేఁ
బట్టుమటంచు నిత్తుఁజుమి బ్రాహ్మణ! యన్న నిజంబుఁ జెప్పితిన్" ౭౮౩

వ॥ అనియిట్లుపలికి సహస్రాంశుఁడేమార్గంబునఁ జనినదియు నేర్పడకుండ దీపంబు
వోలెఁ గనఁబడక యచ్చటనే యంతర్ధానంబుఁజెందె, ౭౮౪

—౬ మణిభద్రుఁడు రాజభటులచేఁ జంపఁబడుట ౬—

ఆ॥ పుష్పుఁడల్లు తమ్మెపూనె స్త్రీవలెను ఘుటికలఁ గడించి కొలఁదిమీఱు
చిరబుభుక్షచేత విరిసెగా భుజియించి మణిభద్రునకు వచ్చి యంత, ౨౮౬

వ॥ నీలఘుటికం దన తాలువునఁ బెట్టుకొనఁ బ్రాయఁ దత్క్షణంబ మణిభద్రుఁడై కనుపట్టి, సంత సంతసంబునం బొంగుచు రాజమార్గంబునం జని మణిభద్రునింటం బ్రవేశించి ద్వారపాలుండగు మండుని దనచెంతకు రప్పించి సనవునం బొసంగి

తే॥ "మండ! బహురూపములవాఁ డొకండు వచ్చి నాదు వేషము వేయుచున్నాఁడు వీటఁ
వాఁడు మనయింటిలోనికి వచ్చునెడల నడ్డగింపుము, మోసమా నరుఁడు దెం" ౨౮౭

వ॥ అని యాజ్ఞ యిచ్చుటయు వాఁడు వల్లెయని ద్వారంబు గాచియుండె, నంతఁ బుష్పుండు మాహికానామ్ని మణిభద్రు మగువం గాంచి ౨౮౮

ఉ॥ "మాహిక! యీపురంబునను మాజనకుండగు వీరభద్రుఁడు
త్సాహము దూలియుండెడి, నతండు ధరించినపాతచేలముల్
నాహృదయంబుగూడ మలినంబునొనర్పఁగఁ గానవచ్చె నేఁ
డీ హితబోధఁ జేసెఁజుమి యెంతయుఁ గోపమునన్ బజాఱునన్, ౨౯౦

శా॥ "ఛీఛీ! తండ్రిని మోసగించి మిగులన్ సింగారియౌకన్య నో
నీచా! పెండిలిసేసికొంటి, వొక కానిన్ వాని కేఁజూడవా
నాచీమధ్యమ ముందె మోపి కరణిన్ శుక్రాంకుకన్యన్నగా
నీచేఁ జేయఁగఁబడ్డ, దెంత తినసేనిన్ దాని కయ్యో కో, ౨౯౧

ఉ॥ కావున దానితండ్రికిని గట్టిగ వే పదివేలమాడలు,
వావిరిఁబోఁడి సంతసిల నాత్మ రుచించినయన్ని కొన్నిగల్
శీవినోసంగు, సంతసము లేనిచొ గర్భము వాల్ప, వాత్మజా
భావముచేత వంశము దివంబుననుండియుఁ గ్రిందికింబడున్, ౨౯౨

కం॥ చిర కాలము నుండియు సత్పురుషులకున్ నిలయమైన పూతాన్వయమున్
గొఱివలెఁ దగులఁబెట్టకు, కొఱమాలినవాఁడవౌచు కొడుకా! తువకున్"

కం॥ ఏతత్పిత్రాపదేశము నాతిరో! నాలోభ్యమునకు నాశకము, భవ
చ్చేతఃప్రీతిం జేతును, దేతెమ్మిఁక నింటిలోని దివ్యాంబరముల్, ౨౯౪

కం॥ వ్యవహారంబులలోపల నవనీపతి మెప్పువడసి యార్జించిన వ
య్యవి, యతనికరుణ నాపయి యువతీ! పండాంగసుగుచు నుండెడి నెపుడున్,

ఉ॥ ఈనిఁక వాని సంగములనెల్ల ధరింపుము, వస్త్రభూషణ
ప్రావృతచారుదేహవయి హర్షపయోధిని నోలలాడు, మి

ష్టివును నేనుఁ గూడి యొకచోటను బంగరుపళ్ళెరంబునన్
సావధిగా భుజింతము శుభాస్యరో! సజ్జనకాంక్షచొప్పునన్ ౨౯౬

వ॥ అనినవిని యావిడ సంతసించుచుం దదుక్తవిధంబున భోజనాచ్ఛాదనంబు లొనరించి నిర్వికల్పచిత్తయిన వర్తించుటయుఁ బుష్పుండు మోహపరవశుండై తదనంతర కృత్యంబునకుఁ దానుకొనియె, నంతలో మణిభద్రుండు డాఁకలిగొని వ్యవహారగృహంబు నుండి లేచివచ్చి తనయింటఁ గాఁ బ్రవేశింపఁబోయి ద్వారపాలుండగు కొజ్జావానిచే నిషేధింపఁబడియు హఠంబునఁ గడపలోపలఁ గాలు పెట్టునంతఁ గనుకు కజ్జిడివెసి కొని బుజ్జ బ్రద్దలుగావించె, నంత నేలంబడి కర్తవ్య మెఱుంగలేక వాఁడాక్రోశించుండఁగా నవ్మార్గంబునంజను జనులు చచ్చెఁ జచ్చెనని కలకలంబొనరించి ౨౯౭

తే॥ "ఛీఛలా! యేమికార్యంబుఁ జేసితివిర, మొద్దువై కూటిలో మన్నుఁబోసికొంటి, వీయొనర్చినపనినుండి యిపుడు నీవు చచ్చితివి రాజుచేతిలో సత్యముగను" ౨౯౮

వ॥ అని చీకొట్టుచుండఁ బోయిరి, ౨౯౯

క॥ "నా యిల్లు దూఁటగాఁ జూచి, దొంగ తానై పేరెడివాఁడు
నై యిటు వచ్చిన ముండ లేదు, బహుమూల్యముగాని యతం
డీ యిల్లెకెడి నా యను గుదొరగాఁ, డేలాగొ తద్వేషముల్
వేనన్ నేరిచి యాస్న సేయుటకుఁ గా విచ్చేసె నిచ్చోటికిన్, ౩౦౦

తే॥ ఇంటిలోపలికిం బోవఁబోయటుంచు నఱుచుచున్నను సరకుసేయక ప్రవేశ
మొనరుపంబోవుటయు నతఁడు యొక్కదెబ్బఁ గొట్టినాఁడదె తలమీఁదఁ గోపవశత,

క॥ మణిభద్రుఁ డిపుడు బలభిన్మణిహర్మ్యములోన భోజనముఁజేసి సఖ
ర్మిణి కాళులొత్తఁ బరుండె నె, నణుమాత్రమెఱుంగఁ డితని యాగమనంబున్"

వ॥ అని యిట్లు పలుకుచుండుటయు నా కలకలంబువిని పుష్పుండు మణిభద్రు రూపంబునం దలవాకిటికేవచ్చి ౩౦౧

చం॥ "అనుదిన మస్మదీయమగు నాకృతిదాల్చి వచ్చుమందు వీఁ, డనుచితమాచరించెఁ గను యాచకుఁగొట్టి నపుంసకుండుతా,
దిన మొకతీరు వేషమును దిద్ది ధంజిలఁజేసి భూప్రజన్
ధనముగడించు వర్థిజనతండముఁగొట్టుట ధర్మమౌనొకో" ౩౦౩

వ॥ అని వక్కాణించుచుండుటయు మణిభద్రుండు లేచి యగ్రభాగంబున నాత్మసముండగు పురుషుఁ గలయవిలోకించి ౩౦౪

కం॥ "ఎక్కడివాఁడవురా యోతెక్కలికాఁడా! కృతాస్మదీయాంగుఁడవై
రొక్కమున నందు వలలోఁ జిక్కంజేసికొని యింటఁజేరితి విటులన్ ౩౦౫

ఆ॥ ప్రభువుపాలికేగి పాపీ! నపుంసక నిను వధింపఁజేయుదనుకనుండఁ
కాచటకేఁచని యిసీ తలవాంచుమా, మ్రొక్కుటికి వృథాగ నీలిగెదవు" ౨౦౬

వ॥ అని పలికించుచుండఁ బుష్పండిట్లనియె, ౨౦౭

శా॥ నారూపంబును నీవె దాల్చి, కడఁకన్ నాయింటికే తెంచితి,
ట్లోఁతి! నేనిపు డింట లేనిచొ నున్నాఁడ, గొంపోయి నిన్
మా రాజేంద్రున కొప్పఁజెప్పెదను, జంపంబు చు నాతండు, పో
పోరా క్రూరా! వితాన నేల యసువు ల్వోఁగొట్టుకొం దీగతిన్, ౨౦౮

వ॥ అంతలో ట్లొండొరులు బాహాబాహిం బోరు దొరకొనుటయు నితరులు వచ్చి యొట్టకేలకు విడిపించిరి, పదపడి మణిభద్రు బందుగులందఱు దెంచి తారార్థమై పోరు వాలిసుగ్రీవులుం బోలెఁ గ్రోధతామ్రాయతాక్షులై నీవుగొంగవన్న నీవుగొంగవని వివదించుకొను వారియిరువురిలో మణిభద్రుఁ గుఱుతింపలేక తదుభయులం దోడ్కొని రాజద్వారంబు సొచ్చి ద్వారపాలు ద్వారంబునఁ జేరోలగంబుండు పృథివీపతికి విన్నవింప నయ్యెడయందు నడతెంచి వేషభాషలలో నుభయులకుంగల విభేదంబు దెలియనేరక విమర్శింప మొదలిడి రహస్యంబులును బ్రత్యక్షంబులును నగు నంశంబు లిరువురిం బ్రశ్నించి యిరువురికలనను యథాన్యత్తమైన ప్రత్యుత్తరంబు వడసె, నంత బందుగులందఱు నొక్కొక్కని విడఁదీసి గోత్రసూత్రంబులు పరిప్రశ్నింప నుభయులుం దప్పక చెప్పి, రంత నయ్యింగారవమణుఁ డెల్లరం బలికించి ౨౦౯

కం॥ "ఇమ్మణిభద్రులయిరువురు నేకముగాఁ జని యతనిసతిని నెగ్గొనితేఁ, దా
నొమ్మనుటను దగపతిఁ దెలుపఁగ నమ్మ ప్రమాణమ్ము, తెలియరాదిఁక వేఱన్" ౨౧౦

వ॥ అని పిలువనిచ్చి తద్బంధువులం బంప వార లావెలఁ గభిలరేఖ నెఱింగించి తోడ్కొనివచ్చిరి, పదపడి యాయమ ప్రచ్ఛాదితశిరస్కయు వ్రీడావనతాననయునై రాజసమ్ముఖమ్మున నిల్వఁబడుటయు నాయన ౨౧౧

ఆ॥ "నిజమెఱుంగలేము నీ రాజసుముఖిరో మే, మిత్త్రబంధువులును నెఱుంగఁజాల,
రీవె చాలసేపు భావించి నీప్రియభర్త యెవరో యిగచు గుర్తెఱుంగబట్టు" ౨౧౨

వ॥ అనియాజ్ఞాపింప నాప్రతీపదర్శిని ౨౧౩

కం॥ "మణిభద్రుఁడను తన యీ నా స్వామిగుణవిహీనుని నన్నుఁ గాల్చుకొని తినుచున్నాఁడ,
డణుమాత్రసుఖములే దీక్షణపముకడ నాకుఁ, బిసినిగొట్టు కరంబున్, ౨౧౪

కం॥ నాతండ్రిని వంచించి వృథాతురతను నన్వివాహమాడినవాఁడీ
ప్రేత, యిపుడిత్తునను కలధౌతం బిప్పటికి నీయఁదలఁపఁడు మదిలోన్, ౨౧౫

ఉ॥ రెండవపూరుషుండు పొనరి[illegible] నైహికశౌర్య మేంతయున్,
వెండిజరీచెఱంగులగల [illegible]
నిండిన దండి [illegible] గాఁ, చేపు మా
తం(డికి [illegible] ౨౧౬

క౦॥ ఇతఁడే నా [illegible]
మతిహీనుఁడైన [illegible] ౨౧౭

వ॥ అని [illegible] దెలిసి
కొని ద్వితీయుని [illegible] ౨౧౮

క౦॥ "నను [illegible] నీ
యనఘుఁడ నను [illegible] జలధిశశాంకా!

ఆ॥ ఈద్వితీయుఁ డనుఁ [illegible] దిరుగుచుండు,
[illegible] టిలోకివచ్చి యేమేమొ [illegible] తుదకు మగఁడ యయ్యె"

వ॥ అని వాపు[illegible] వేలాడఁగట్టి
నాజ్ఞాపించి వధకులకొ[illegible] సమీపమునకుఁ గొంపోవఁబడుచు

సీ॥ "కలుగనే కలుగదు [illegible] లకు,
విడువనే [illegible] బాహువులకుఁ
దొలఁగనే [illegible] పుష్పకోమలులకు,
నుండనే యుండ [illegible] సంఘమునకుఁ
దొయ్యలుల, కివి [illegible] బోలె [illegible] గానె
యుండుదురు కాని [illegible] యుగ్మలులకు.

తే॥ శుక్రనీతిని [illegible] శాస్త్రములయందు
మఱి [illegible] (స్త్రీ [illegible] నచటు,

తే॥ అమృత [illegible] లకును,
దాఁ జేసినయ [illegible] పురుష[illegible]

తే॥ లత్తుకంబోలి [illegible] కాశ్యపసి
బలిమిఁ బడవైచికొందు, [illegible] గలిగియుండు,

తే॥ దు[illegible] సంసారవిషశాఖి కబలమూల,
మట్టిమూఢుఁడి కడు దూరమందు [illegible] కీడఁ బీడ గలుగకుండు,

తే॥ సంస్కృతి [illegible] దేవ(ప్రదక్షిణవ్యాజమునను
దనదు (ప్రథమసమావేశముననె [illegible] జూడనగునె,

శా॥ నిత్యవిరక్తమైన నిర్దయత్వమునను జాడ్యకృత్యమునను స్వకుల మెల్ల
ని దపాలు సేయుచుండు రీసుందరుల్, సుందరులవె వీరి గుణములకును,
తే॥ పూర్వికల్గడియించిన భూరికీర్తి ధనశీలితములను నిజపుల్ప్రియకృహముల
నల్లఁ జేయు నకృత్యంపుఁ జెలువలన దీపపుంగడ్డ ధనముఁ దీఁగఁ బోఁడి,
సీ॥ పురుషహృత్పద్మముల్ పొంపారి ముకుళింపఁ జేయంగ జంద్రుని కాంతిగాఁగ
ధర్మమున్ పెనుమ్రాను ధరణిపైఁ బెన్మనఁ గూలద్రోయుట కోరు గాలిగాఁగ
గామార్ణవంబులోఁ గాలువెట్టుకొనుట కుపలి కౌనిద్య మొసలిగాఁగ
మోక్షంబు సేరిటి ముక్తిమార్గ నగరంపు మార్గంబునకు కవాటముగాఁగ
సంతతిచయంబునకుఁ జెఱసాలగాఁగ ఘన త్రివిష్టపసృతి కొక్క గర్తగాఁగ
ఘోరసంసారపిశాచి గుణయుతంగ బ్రహ్మచేత సృజింపఁగఁబడిరె బద్ధంతి
కం॥ మగవారిని బంధింపఁగఁ దగుసాధన మింతయేని దక్కొటి దేత
ద్భగవానున కగుపడమని వగలాడి సృజించె సుదృఢపాశము గాఁగన్" ౨౩౦

వ॥ అను పద్యంబులు చదువుచు బహుప్రకారంబుల విలపించి స్త్రీనిగూర్చి
చింతించి ౨౩౧

సీ॥ "సంసారసంబంధి సౌఖ్యంబు లేనియు ననుభవింపఁగ నైతిఁ దనివి దీఱఁ,
గడు లోభినగుచు నొక్కఁడ నేని యింత దానముఁ జేసికొనఁగ నైతి విమలమతిని,
నొక్కదినంబేని జక్కఁగాఁ గూర్చుండి జపియింపఁగా నైతి శైవమనువు,
జ్వలితాగ్ని నాజ్యాహుతుల భక్తి నేనాఁడు వేల్వఁబూనఁగ నైతి విధియుతముగఁ,
గావలసినయంత విభవంబు గలిగియుండియును బొనర్పఁగ నైతి నే నొక సుకృతి,
గడియ తీఱిక లేకుండఁ గాలమెల్ల వ్యర్థపుచ్చితి నకట! ధనార్జనమున, ౨౩౨
తే॥ లోభికిం గల్గుసంపద దాత లోకమునను బట్టియుండఁగ, [illegible] బోఁడు
తాను దన ధనమును జేతఁ గానె నైనఁ గాక కితరులకిచ్చు ధన్యుఁడెవ్వఁడు, ౨౩౩
కం॥ దానము భోగము నాశము మానుగనవి మూఁడుగతులు మహి ధనమునకున్,
దేని నిడఁడో భుజింపఁడో దానికి మూఁడవదియైన ధ్వంసమె గతియౌ, ౨౩౪
ధన్యాత్ముఁడయ్యు దాతగాకుండుచో క్షితి దరిద్రులందుఁ జేర్పఁబడును,
పామాన్వసునికిఁ దత్సముద్రము నిర్జలప్రదేశముగఁ దలంపఁబడదె, ౨౩౫
కం॥ ఎప్పుడును వచ్చుచుఁ బోవుచు నుపయుక్తంబయి ధనంబు యోగ్యులయొద్దన్
ఫలవ్యర్థాన్వితంబగుఁ, గృపణునికడ నిలుకవోవుఁ గిన్మినకుండన్, ౨౩౬
దీనుల కీవలెఁ దినవలెఁ గానీ సంచయము తగదు కలిమి ఘటిల్లన్,
మానుల నీగలుకూర్చిన తేనియ పెరజనులుత్రావి తృప్తులౌరే, ౨౩౭

తే॥ ఏది యాచింపఁబడి యర్థి కీయఁబడదొ యేది యజ్ఞంబులోన వ్యయింపఁబడదొ
యా కదర్యసురక్షితం బైన ధనము చోరపార్థివగృహములఁ జేరుఁ దుదకు,
ఆ॥ దానమే గుణంబు ధనవంతులకుఁ జూడ, దాతలకు గుణంబు ధనసమృద్ధి,
రెండుగూడ నొకట నుండక యున్నచో నగుచు మోస, మిది యథార్థ మరయ,
ఆ॥ పడపుఁజెలిమి నయముఁ బతులకుఁ గూడ భోగ్యగాక భార్యపోల్కి నెపుడు
నొకని యింటిలోనె యుండెడి లక్ష్మిచే నేమి చేయఁబడెడి నెంచిచూడ, ౨౪౦
కం॥ జనులకుఁ బ్రాణాధారము ధనమే యగుఁ గాని భక్ష్యతతిగా దరయన్,
ధనియైన లోభి యతిశయముగ నే ధరియింపఁబడెడి భూమి నిజముగన్ ౨౪౧
తే॥ పసిడికొట్టులకృపచేతఁ బృథివిఁ దాఁచు మోయుచున్నాఁడు గాఁధపాన్నాయకుండు
తత్ఫణీంద్రుఁ డా యామ్మచేతను ధనంబు భూగతం బొనరించుదు పూనివారు ౨౪౨
వ॥ అని తిన్నఁగాఁ దిట్టుకొని బహుఖండంబులఁ బ్రేలపించు వణిక్పుత్రుం బట్టి
కొనిపోయి రాజభటులు నిష్ఠురంబుగం దిట్టుచుఁ జెట్టునకు వ్రేలఁగట్టుటయు ౨౪౩

— పుష్పుండు మణిభద్రుని గృహక్షేత్రాదులు స్వాధీనము చేసికొనుట —

తే॥ పుష్పుఁ డనుశంకితూ ష్యము లొప్పుకొనఁగ మాహికాభివృద్ధియై యుప్పగుడు గూడి
బంధువుల వెంటగా మోద మెసఁగుచును వంగనరిగెను మణిభద్రు సద్మమునకు,
వ॥ ఆ తండ్రి యనుగ్రహంబున నొక్కరుండును నతని వాస్తుస్థితి యెఱుంగక యుండ
నట్లు పితృపైతామహంబగు నదరయునకుం బోలె నరిగి తన్మనస్వంబునం గూడుకొండి
బంధువుల నందఱం బిలిచి ౨౪౪

ఉత్సాహము॥ తాను చివరనుండి తొంగి తా నచేయలక్ష్మినేఁ
డీసు శధ్య మాటవలన నెట్లో నిల్చెఁ గ్రమ్మఱున్,
ధీసమృద్ధుఁడగుచు నేను లోన్యముఁ నుటన్
బాపిపోవకుండె లక్ష్మి, బాగుగా నెటింగితిన్, ౨౪౫

కం॥ కావున మద్బంధువులకు దేవబ్రాహ్మణులకును మదైశ్వర్యం
బే విధఁ దించితినో సంతసముగ, బోఁడిచెదఁ దీనితనము పూర్తిగ నింకన్,

వ॥ అని యొకరికిఁదగినరీతి వారికి వస్త్రభూషణంబు లొసంగి వేదవిదులగు విప్రులం జేసి పేరవయుచు బిలువఁబంచి యొక్కొక్కరి కొక్కొక సేలుజోడు సదక్షిణంబుగా సమర్పించి యాటపాటలవారికిని విశేషించి యంధపంగ్వాదులకు నన్నంబు పెట్టించియు సంతుష్టంబు లిప్పించియు నందఱం బుచ్చివైచి తరుణియుం దానును భుజి

చిరి, పరకీయమైన విభవం బవ్విధంబుగా నతనికి సంప్రాప్తమగుటయు భార్యాసహితం బుగా స్వేచ్ఛమై ననుభవించె, ౧౪౯

— : పుష్పుఁడు పాశుపతిహోత్రార్థము హాటకేశ్వరంబున కరుగుట : —

తే|| మరుదినంపు రాత్రి మాహిక పుష్పుండు నిద్రించి మేల్కొనఁ డొద్దఁజేరి
యెఱుఁగఁగోరి వివర మెవరు నవి కపుండ ముట్టుకొని పదంబు లిట్టులనియె,
ఆ|| "యావజ్జీవ మసంశయంబుగను నాకై తీవు నాథుండవై, వా
దేవానాంప్రియము సంత్యజించితివి ద్వత్ప్రత్యక్షమై కాన నీ
ప్రావీణ్యం బది యైంద్రజాలికమొ మంత్రప్రాప్తమో దేవతా
సేవాలబ్ధము చెప్పు, మీదృశుఁడవై చెన్నొందె దట్రంబుగన్, ౧౫౦
తే|| నగలు నాణెము లిడి నాకు సొగసుఁజేసినట్టి తొలిదినమునసె నీ యఖిలవార్త
కపటసంభవమని యెఱుఁగంగఁగలిగితిని మనోనాయకా! నేను నిశ్చయముగ"
వ|| అని యిట్లు వక్కాణించుటయు నతండు పక్కున నవ్వి కౌఁగిటఁజేర్చుకొని ౧౫౨
ఉ|| "బళిబళి ప్రాణనాయకిరో బాగుగ నస్మదవంతమంతయున్
దెలిసికొనంగఁ గల్గితి, త్వదీయముఖాబ్జము చూచినందుకై
ఖిలమణిహృద్రుచేతఁ దల కాయపయిం బ్రహరింపఁబడ్డయా
సులలితకాయుఁడన్ ద్విజుఁడ సుందరి! నేనిఁక నేమి చెప్పుదున్, ౧౫౩
సీ|| హాటకేశ్వరమునకేగి యటుఁజెలంగు సూర్యభగవానుఁ గొల్వ నాయార్యుఁడంత
నాకు మణిభద్రురూపమున్ జ్ఞానముఁ బ్రసన్నుఁడై దయచేసె నో చంద్రవదన!"
వ|| అని మధురాక్షరంబుగా నుడువుటయు నప్పడంతి మఱియునిట్లనియె, ౧౫౪
చం|| "నినుఁగనుగొన్న తత్క్షణము నీరజబాణున కగ్గమైతినాఁ
డినుఁడు తదాకృతిన్ మరల నీయకయుండఁడు, గాన నేగి య
య్యనఘు భజింతు, నిట్టినిమ నక్కునఁజేర్చకయున్న నాకు నీ
యనుపమరూపమేమిటికి, యౌవనమేమిటికిన్ వృథా విభూ!" ౧౫౫
వ|| అనవిని పుష్పుండు నోటనున్న ఘుటికఁ దీసి యా యన్నమిన్న మున్ను న్న రూపంబును ధరించుటయు నాపె సంతసంబునం బొంగుచుఁ బులకాంచిత గాత్రియై యతనిని గాఢంబుగం గౌఁగలించుకొని ౧౫౬
| "ఇపుడు సఫలమయ్యె నెంతయు నా జన్మ రూపయౌవనములు రూఢముగను,
మదినిగోరినట్టి మన్మథవిగ్రహా మీవు మగఁడవై తిఁ కేమిగాదవ, ౧౫౭

ఆ॥ ఇంతవఱకు నే నొకించుకయైనను బంచబాణసుఖముఁ బడసినదియుఁ గాఁగ,
ముసలినొద్ద నేమి యుచ్చటం దీవు, నీ కగ్గమైతి స్వేచ్ఛ ననుభవింపు॥ ౨౫౯

వ॥ అని వాక్రుచ్చుటయుఁ బుష్పుం డిట్లనియె, ౨౬౦

ఆ॥ "యామన్మథవయసముల నొగిఁ బ్రవేశింతునా? ముక్కయందుదున త్వాదంగమందుఁ
బెద్దకాలమునకుఁ బ్రేయసీ! లభియించి, తేమి సేయఁదోఁప, దేమనందు" ౨౬౧

వ॥ అని పలికి మన్మథవశుండై మైథునంబున కుపక్రమించి యెంతప్రొద్దు చని నదియుఁ జెప్పఁజాలఁ దెల్లవాఱినదియు నెఱుంగ నేరక యింతియుఁ దానును నేకాకృతిని భజించి యత్యుధనుఃకలాశిక్షాదక్షులై యినుం డుదయించుటయు నల్లయుండ మెల్లన నోటం బెట్టుకొని మరల మణిభద్రురూపంబు ధరియించి యట్లు పగలెల్ల మణిభద్రుండును రాత్రిఁ బుష్పుండును నై పెద్దకాలముండి కొడుకులను బిడ్డలను గొడుకుల కొడుకులను గాంచి వృద్ధుండై ౨౬౨

ఆ॥ "మాయఁబన్ని నేను మణిభద్రుఁ జంపించి మగఁడనైతి వాని మానవతికి,
సంతుఁ గూడఁ గంటి, సంతయుఁ జిమ్మిరి, హాటకేశ్వరమున కరుగువాఁడ," ౨౬౩

—॰ పుష్పాదిత్యమాహాత్మ్యము ॰—

వ॥ అని చింతించి కొడుకులకు వేఱువేఱ భాగంబులు పంచియిచ్చి లెక్కలేని రొక్కంబును గొంచుఁ జమత్కారపురంబున కరిగి యాదిత్యున కాలయంబు గట్టించి సర్వాంగసుందరంబుఁ జేయించుకొని చాతుశ్చరణబ్రాహ్మణులకు సతీసహితంబుగా సాష్టాంగపడి ప్రాయశ్చిత్తము చేయించుటకును దద్దేవునకుఁ బుష్పాదిత్యసంజ్ఞం బొసఁగుటకును ప్రార్థింప వారలు

ఆ॥ "త్వద్విశుద్ధికొఱకుఁ దగిన ప్రాయశ్చిత్త మాచరించువార మంతెకాని
యాజ్ఞవల్క్యకీర్తి హాని యించుకమాత్ర మేము నిశ్చయముగ నిష్టపడము."

వ॥ అని చెప్పుటయు నందు మధ్యస్థవృత్తులగు మతికొందఱు ౨౬౪

కం॥ "ప్రాయశ్చిత్తనిమిత్తము దేయం బొకలక్షధనము ద్విజతతి, కటులే
యీయాదిత్యుని వృత్తికినై యిమ్మొకలక్ష మతఁ డభిలషితంబుగ" ౨౬౫

వ॥ అని యందఱుం గలసి లక్షద్వయపరిమితధనంబు పుష్పునివలనం గైకొని తదారాధితుం డగు దేవుఁ బుష్పాదిత్యసంజ్ఞం బిలువం దొడంగిరి, యాజ్ఞవల్క్యప్రతిష్ఠితుం డైనను నాదేవునకుఁ బుష్పాదిత్యసంజ్ఞ యీవిధంబుగా నేర్పడినది, ౨౬౬

—౨ పురశ్చరణసప్తమీవ్రతవిధానము ౨—

శా॥ పుష్పాదిత్యుఁడటంచుఁ బేరుకొని యాభూదేవు లాభాస్కరున్
బుష్పాద్యర్చితుఁ జేయుచుండుటయు సంపూర్ణప్రమోదంబుతోఁ
బుష్పం డమ్మణిభద్రు భూమిపతిచేఁ బోకార్పఁగం జేసి త
త్పుష్పాంగిన్ హరియించుటాది సకలంబున్ స్వీయవృత్తాంతమున్ ౨౬౯

వ॥ వక్కాణించుటయు వార లలిగి ౨౭౦

కం॥ "ఛీపాపిష్ఠుఁడ! నీకిఁక నేప్రాయశ్చిత్తముండ, దీనీచిత్తం
బీపాటఁ దిసికొనిచను, నీపాలిట బ్రహ్మహత్య నిలఁబడియుండెన్, ౨౭౧

తే॥ భూసురుఁడు క్షత్త్రియుఁడు వేరి మూవురును ద్విజాతులని స్మృతిశాస్త్రవిచక్షణులు వ
చించుచురు కాన క్షత్త్రియుఁ ద్రుంచినట్టి యీవు బ్రహ్మఘ్నుఁడైతి విసీ కుశీల!"

వ॥ అని నిందించుటయుఁ బుష్పుండు దుఃఖించుచు బ్రహ్మస్థానంబునుండి
బయలు వెడలె, రోరూయమాణుండగు నతని విలోకించి నాగరబ్రాహ్మణులు కొందఱు

శా॥ "సర్వజ్ఞప్రతిముండు గానిద్విజుఁ డీస్థానంబునం దుండఁ, డా
యుక్తి దేవులయిండ్ల లేని స్మృతిముఖ్యోద్గ్రంథము ల్గానరా,
వీ ర్త్వింక్షింపుఁడు వానిఁ బ్రాజ్ఞులుకరం, బేదేనిసంశుద్ధి యా
పూర్వాచార్యులు వ్రాసినట్టిసుకృతు ల్బోధింపఁగం గల్గెడిన్" ౨౭౪

వ॥ అని వాకుర్చ్చుటయుఁ జండశర్మయను నొకబ్రాహ్మణుండిట్లనియె, ౨౭౫

తే॥ "ఏను స్కాందపురాణమం దెప్పుడును బురశ్చరణసప్తమియటంచు రమణఁ జదువు
చుందును, బురశ్చరణమునను౦డిపోలె దానను౦డియుఁ బోవుఁ బాతకము, నిజము,

కం॥ కానఁ బురశ్చరణాభిధమై నెగడెడి సప్తమిని మహాశ్రద్ధమెయిన్
దానొనరించును గావుత, మేనఃక్షయమగును వెంటనే రూఢముగన్, ౨౭౭

తే॥ ఇదియునుంగాక తస్మేదినీశ్వరుండె భటులచేతను మణిభద్రు ప్రాణముల హ
రించెఁ గావున బాప మేతెంచునెడల దానికిన్ బాధ్యుఁ డాతండె తథ్యముగను,

తే॥ ఎవఁడు న్యాయాధికారిడై వ్యవహృతిఁగల నిజమెఱుంగక నేరంబు నిర్ణయించి
శిక్షఁ జెప్పును దాన సంసిద్ధమైనపాతకంబున కాతఁడే బాధ్యుఁ డరయ, ౨౭౯

తే॥ మఱియు నాతండ్రి భూసురమధ్యమునను బ్రీతి నీతనికిచ్చి నా పెండ్లిచేసె
ననుచు వచియించె నాతని యర్ధదేహి యా పెకే కాక యెవరి కాయఘము చెందు?

కం॥ అపకృతుఁడైయీతఁడు తా నపకృతిగావించెమగుడ, నా హేతువునన్
విపరీతముగాదిది, యిఁక సుపథముగనె నిశ్చితంబు సుజ్ఞానులచేన్, ౨౮౧

కం॥ కృతమునకుం దగుమాదిరి ప్రతికృతియును హింసమునకుఁ బ్రతిహింసనమున్
గృతమైన దోషముండదు, హితను యగును దుష్టదోష్యవ్యాప్తిఁ జేఁత కనన్"

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు భూదేవులు ౮౮౩

తే॥ "అట్టులగుచో ద్విజోత్తమ ! యా పురశ్చరణసమాహ్వాయసత్తమి రమణ మీవ
రామునకు నీవు వాకొను, రమణ దానివలన సంశుద్ధుఁడయ్యెడు వడి నితండు" ౮౮౪

వ॥ అనిపలుకుటయుఁ జండశర్మ యతని కదివచియించె, నతండు దాని వాచ
రించి యొక్కసంవత్సరమునకు గతకల్మషుండయ్యె" ననిన మునులిట్లనిరి, ౮౮౫

ఆ॥ "ఆ పురశ్చరణాభిధమైనయట్టిసత్తమిని నెట్టివేళను సలుపవలయు ?
సలుపువేళను దానికి వలసినట్టి విధియదెట్టిది ? చెపుమయ్య విస్తరించి" ౮౮౬

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు సూతుండు ౮౮౭

తే॥ "రోహితాశ్వుఁడడుగ రూఢి నా మార్కండముని వచించెఁ బూర్వమునను దీని,
నిపుడు మిమ్ముఁగూర్చి యే వచియించెద, వినుఁడు శౌనకాదిమునులు! మీరు, ౮౮౮

వ॥ మార్కండమహాముని హరిశ్చంద్రకుమారుండగు రోహితాశ్వుండు దగ్గఱి

కం॥ "తెలిసియొ తెలియకొ జన మియ్యిలపై నొనరించుపాప మేమార్గమునన్
దొలఁగంగలదో యించుక తెలుపంగదె సంయమీంద్ర ! తేజస్సాంద్రా! " ౮౯౦

వ॥ అనియడుగుటయు మార్కండేయుండిట్లనియె, ౮౯౧

ఆ॥ "మానసిక మొకండు మఱి వాచికము రెండు కాయికంబు మూఁడుగా నఘంబు
మూడువిధములుగను భువిలోన జనులకుఁ గలుగుచుండుఁజుమ్ము కాశ్యపీశ! ౮౯౨

కం॥ వాని వినాశనమునకై భూనాయక! మూఁ డుపాయములుగల, వవి నీ
కేనువచించెదఁ గర మవధానముతోఁ గూరుచుండి తప్పక వినుమా, ౮౯౩

కం॥ మానసమై యేపాపము మానవులకు సంఘటించుమహిఁ బశ్చాత్తా
పానంతర మదియుండదు క్ష్మానాయక! నిముసమేని సత్యంబిదిమా, ౮౯౪

ఆ॥ వాచికంబు వేగపడి యాచరింపక మది విమర్శచేసి మానవుండు
మానుకొనినయెడల మాసెడి నయ్యది యర్కతేజ! రోహితాశ్వరాజ! ౮౯౫

సీ॥ కాయికపాతకంబు ద్విజకాండమునొద్దకు నేగి చెప్పి యా
ధీయుతు లాజ్ఞ యిచ్చినవిధిం గృతనిష్కృతి యైయెఱుఁ లేక భూ
నాయకుచే విమృష్టుఁడయి న్యాయ్యపుఁబద్ధతిఁ ద త్సుశిక్షితుం
డైయొక తొలంగద్రోసికొననౌను యథార్థముగన్ మహీవిభూ ! ౮౯౬

ఆ॥ సిగ్గుచేత ద్విజులఁజేరి వచింపక రాజదండనంబు నొందనొంద
కేవఁడు మేనున్న యేనప్పుతోడనే కూలు వానిశిక్షకుండు యముఁడె, ౮౯౭

కం॥ కావునఁ బాపాత్మకుఁ డిల జ్ఞావిబుధులనడిగి వారియాజ్ఞతి యెటులౌ
నావిధిఁ బ్రాయశ్చిత్తము గావించుకొనంగవలయుఁ గడుయత్నమునన్" ౮౯౮

వ॥ అని యిట్లుచెప్పుటయు రోహితాశ్వుండు ౯౯

ఆ॥ "అఖిలపాతకముల నపనయించుటకుఁగా నుపకరించు వ్రతము హోమవిధియొ
దానమో వచింపు దయఁ బురశ్చరణవివర్జితముగ నఘముఁబాయుపొంటె, ౧౦౦

ఆ॥ అనుదినంబు మర్త్యుఁ డఖిలకార్యములలో సలుపు నీతో యంతో కలుష మూర్తి
వానికన్నిటికిని వరుసఁ బ్రాయశ్చిత్తమాచరించుకొనఁగ నలవియగునె? " ౧౦౧

వ॥ అనినవిని వెండియు మార్కండేయుండిట్లనియె, ౧౦౨

కం॥ "కలదు పురశ్చరణంబను కలుషఘ్నవ్రత మొకండు, గ్రహపతిహితమై
చెలఁగుఁ బురశ్చరణాహ్వాయమిళితంబైనట్టి సప్తమీతిథి యధిపా! ౧౦౩

ఆ॥ ఆచరింపఁబడిన యద్దానిచే మేనఁజెలఁగుచున్నయట్టి చిత్రభానుఁ
డపనయించుఁ బ్రాగ్భవార్జితపాపంబ, యేతదుద్భవాఘు మేమిలెక్క, ౧౦౪

కం॥ కావున నేవారున్నచ్చిన యీవిధమునఁజేయఁగడఁగుమీ నరనాథా!
తావక దేహమునంగల యావత్కలుషమును ఘనుఁడవయ్యెదు వేగన్" ౧౦౫

వ॥ అనవుడు రోహితాశ్వుండు ౧౦౬

కం॥ యమివర! పురశ్చరణసప్తమి యేవిధిచేతఁజేయవలయునో మఱియున్
శ్రమమన కది సలుపందగు సమయంబెదో యానతిమ్ము శ్రీకరణింతు లలిన్"

వ॥ నావుడు మఱియు మార్కండేయుండిట్లనియె, ౧౦౭

ఆ॥ "మాఘశుక్లసప్తమీఘస్ర మర్కవాసరసమేతమగుచుఁ బరగునెడల
మకరరాశిలోన మార్తాండుఁడుండఁగా నావ్రతంబుఁజేయనగును రాజ! ౧౦౮

శ్లో॥ పురశ్చరణకృత్యాయాం సప్తమ్యాం దివసాధిప!
ఉపవాసం కరిష్యామి అద్య త్వం శరణం మమ ౧౦౯

తే॥ అనెడిమంత్రంబు జపియించి యరుణుపొడుపుకంటెఁ బూర్వము పలుదోమి యధిక
బతితపావ.ండజనములఁ బలుకరింపకుండ నుండంగవలె నాఁడహో నృపాల! [నిష్ఠఁ

తే॥ అంత నపరాహ్ణసమయమం దధికభక్తి స్నానమొనరించి శుభ్రవస్త్రములుదాల్చి
చిత్రభానుని ప్రతిమను సిద్ధపఱచి దానికిం బూజగావింపఁదగు ధరేశ! ౧౧౨

సీ॥ మఱి పతంగాయ నమయని పాదములను మార్తాండయని జానుమధ్యమునను
దివసనాథాయని దీప్తగుహ్యమునను ద్వాదశాత్మాయని తత్సునాభి
పద్మహస్తాయని బాహువులను దీక్ష్ణదీధితేయనుచు వ్యాప్తిఁ బిదియందుఁ
గమలాభయంచును గంఠంబు తేజోమయాయయంచును మస్తకాంతరమున

పాదమాదిగ శీర్షపర్యంత మిట్లు రక్తపుష్పంబులను సమర్చనముచేసి
విధియుతంబుగ ధూపంబువేసి యవల నెలమిఁ గర్పూరహారతి నీయవలయు,
కం॥ ఎఱ్ఱనిపసనముచేతను బిఱ్ఱుగఁజుట్టంగఁబడిన పృథుపాత్రములో
నెఱ్ఱని బెల్లపుటన్నము నొప్పుగ నైవేద్య మవల నొసఁగఁగవలయున్,
ఆ॥ ఎఱ్ఱదారములను నెంతయు వింతగా వత్తిఁజేసి తైల మెత్తిపోసి
వేడ్కతోడ జ్యోతివెలిగించి యారార్తికంబొసంగవలయు క్ష్మాతలేశ!
తే॥ శంఖముననుండి యుదకంబు సంగ్రహించి సఫలమును రక్తచందనసంయుతమును
నాచరించి యథావిధి నర్ఘ్యమీయవలయుఁ దదనంతరంబున వసుమతీశ! ౯౧౬
కం॥ "తెలిసియొ తెలియకొ నాచే సలుపంబడియున్నయట్టి సకలాఘములున్
దొలఁగింపు మర్ఘ్యముంగొని బలుప్రాయశ్చిత్తమిది దివాకరదేవా!" ౯౧౭
కం॥ అనియిటు సూర్యుం బూజితునొనరించి యనంతరమున నుర్వీసురపూ
జన మాచరింపవలయును ఘనముగఁ బుష్పానులేపగంధాదులచే, ౯౧౮
ఆ॥ కుడుకఁబెట్టి శక్తికొలఁది దక్షిణనిచ్చి తృప్తుఁజేసి యవనిదేవునిట్లు
పుచ్చుకొనఁగవలయుఁ బో పంచగవ్యంబు కాయశుద్ధికొఱకుఁ గాను దాను
ఆ॥ తోసిల్లోగ్గియంతె నానూర్యభగవానుఁ వంక నిశ్చలముగఁ బఱపిదృష్టి
వక్ష్యమాణమంత్రవరమును బఠియింపవలయు రోహితాస్యవసుమతీంద్ర! ౯౨౦
శ్లో॥ "ఇదంవ్రతం మయాదేవ గృహీతం పురతస్తవ
అవిఘ్నం సిద్ధిమాయాతు ప్రసాదాత్తవ భాస్కర," ౯౨౧
ఆ॥ మాఘమాసమాది మార్తాండదేవున కావిధమునఁ బూజయాచరించి
ఫాల్గునాది పుష్యపర్యంత మట్టులే చేయుచుండవలయు క్షితిబిడౌజ! ౯౨౨
ఆ॥ కుందకుసుమపూజ గుగ్గులుధూప మన్నము నివేదనంబు విమలగోమ
యంపుఁ బ్రాశనంబు నర్ఘ్యంబులయ్యెడి ఫాల్గునంబులోనఁ బార్థివాగ్ర్య! ౯౨౩
తే॥ చైత్రమందున సురభిచే జరిపి పూజ గుణిక నైవేద్యమునుబెట్టి కోరి సర్జ
రసముతో ధూపమునువేసి రహిఁ గుశోదకమును బ్రాశనమొనరింపఁ గలుగు శుద్ధి,
కం॥ మోదుగుపూలం బూజయొఁ గాదనక నివేదనంబు కలు మాంసంబున్
గా దధి ప్రాశనమొనరిచి యీఁదగు వైశాఖమునను ఘృతధూపంబున్, ౯౨౫
కం॥ కలిగొట్టుపూలచేతను బెలుచన పూజించి పేలపిండి నివేదిం
చి లలిం గపిలాఘృతే ముత్కలికం బ్రాశనముచేయఁదగు జ్యేష్ఠమునన్, ౯౨౬
ఆ॥ అవిసెపూలఁ బూజ యగరున ధూపంబు విమలధారికను నివేదనంబు
సలిపి ఘృతమొ మధువో యెలమి నాషాఢమాసమునఁ బ్రాశనంబు జరుపవలయు,

ఆ॥ కడిమిపూలఁ బూజగావించి దగరపుంబొగల నెగయఁజేసి మోదకములు
లలి నివేదనంబు సలిపి గోమయజలాశనముచేయవలయు శ్రావణమున,

తే॥ జాజిపూవులచేతఁ బూజనముచేసి నఖసముద్భూతధూప మెంతయును వేసి
పాలు నైవేద్యమొనరించి భాద్రపదములోనఁ బాలనె త్రావనాఁ దానుగూడ, ౨౯

తే॥ ఆశ్వయుజమాసమందున నంబుజములఁ బూజ ఘృతపూరి నైవేద్యమును బొనర్చి
కుంకుమంపుఁబువుం బొగను విధించి కప్పురము ప్రాశనముచేయనొప్పు భూప!

కం॥ తులసిం బూజ నివేద్యము కలకండయుఁ బొగను రమ్యకాసుంభికమున్
వలయు లవంగప్రాశన మల కార్తికమాసమున మహావీరనృపా! ౩౦

తే॥ గుంటగలిజేరుపూవులు గుడము పేణి వేడ్క నర్చనధూపనైవేద్యములను
నోలి నుపయోగపఱచి కంకోలభోక్త కావలయు మార్గశిరమున గహ్వరీంద్ర!

కం॥ శతపత్రికచేఁ బూజన మతులితసహజంబు ధూప మల పౌషమునన్
దతశుష్కలి నైవేద్యం బతిబల! ప్రాగుక్తమెల్లఁ బ్రాశ్యమ్మగుఁబో,

తే॥ ఇట్లు పండ్రెండుమాసంబు లనుభజించి యంతఁ దనయింటనుండిన యర్థమంత
సరిగ నాఱవభాగంబు సర్వపాపశుద్ధికై యీయవలయు భూసురున కధిప!

కం॥ తరువాత శక్తికొలఁదిగ ధరణీసురవరుల కన్నదానముగూడన్
జరుపునది, యివ్విధము భాస్కరస ప్తమిఁజేయఁ దొలఁగు సకలాఘములున్"

వ॥ అనియిట్లు మార్కండేయుండు లోహితాశ్వునకుం జెప్పినచొప్పునఁ జండశర్మ పుష్పునకుఁ జెప్పుటయు నతండును దద్వ్రతం బాచరించి నిజగృహంబునఁగల స్వర్ణరజతంబులను నితరంబునను నాఱవపాలు సమర్పించె, నావిత్తభాజనంబు నాగరబ్రాహ్మణులు తిలకించి ౩౬

—: సూర్యవరమునఁ జండశర్మాదులు బ్రాహ్మణాగరులగుట. —

ఆ॥ ద్రవ్యలోభమునను దక్కటిభూమిదేవులఁ దిరస్కరించి పుష్పునితఁడు
తానె పెద్దయగుచుఁ బూని ప్రాయశ్చిత్తశుద్ధుఁజేసెఁ జూడుఁ డిద్ధమతులు!

ఉ॥ ఆఱవపాలు తద్ధనమునందు గ్రహించినవాఁడుగాన నీ
వీతఁడి బాహ్యభూతుఁడిక, వీనిగృహంబున కేగి యన్నమున్
నీరముఁ బుచ్చుకొన్న యవినీతులఁ జుట్టరికంబుఁజేయు న
వ్వారును నేఁటినుండి కులబాహ్యులుగా గణనీయులెంతయున్"

వ॥ అని సమయంబుచేసి స్వనికేతనంబుల కేగుటయుఁ జండశర్మ పుష్పునుద్దేశించి ౩౯

కం॥ "ఈయార్వేషులు నిదఱుఁ బ్రాయశ్చిత్తమునకిష్టపడుటనె నీకేఁ
జేయించినాఁడ, నైనను న్యాయమె ననుఁ బతితుఁ జేసినారలు వీరల్, ౯౪౦

ఆ॥ కాన మందు నిష్ఠకలలోనఁ బడి నేను వేగఁ బ్రాణములను విడుచువాఁడ,
స్వజనులందఱని విసర్జించి బ్రదుకుట కెంతమాత్ర మింక నిష్టపడను" ౯౪౧

వ॥ అని వాక్రుచ్చుటయుఁ బుష్పుండిట్లనియె, ౯౪౨

ఉ॥ ఇందులకై విచారపడ కీవు ద్విజోత్తమ! భూమిదేవతా
బృందము ద్రవ్యలోభమున నొనరించినవారు నీకు, వా
రందఱు నెంతవిత్తమును యాచనచేతురొ యంతయిచ్చి నీ
వెందినయట్టి నింద్యతను శీఘ్రమపాపెద, నీర్ష్యయాపెదన్ " ౯౪౩

వ॥ అనియిట్లు వాక్రుచ్చి సత్వరంబుగా బ్రహ్మస్థానంబునకుఁబోయి ౯౪౪

కం॥ ధనలోభంబునమీరలు ననుఁగూరిచి చండశర్మనామకుపై నిం
దను మోపితి, రటుగావునఁ గొనుఁడీ ధనమిత్తు మీరుకోరినయంతన్" ౯౪౫

వ॥ అనుటయు నాగరబ్రాహ్మణు లెల్లరుం గనులెఱ్ఱఁ జేసి ౯౪౬

కం॥ "ఛీ ఛీ పాపాత్మా ! నీ వాచాదోషమున జివ్హ వ్రయ్యలగును బో,
మిమ్మ చండశర్మ సవిధిగఁ బాచితమొనరింపకునికి బాహ్యుండయ్యెన్, ౯౪౭

కం॥ ఒక్కఁడె ప్రాయశ్చిత్తము నిక్కముఁ నొనరించి యితఁడు నింద్యుండయ్యెన్,
యెక్కరు బ్రాహ్మణులకుఁగా నొక్కనికిం బాచితంబు నొనరుపవశమే, ౯౪౮

ఆ॥ ఈయకార్యమునకు నెల్లపురాణముల్ స్మృతులు ధిక్కృతమ్ము లితనిచేత,
విత్తమునకు నితని వెలిచేయ దానికి మొగము వాయలేదు మూర్ఖ ! పొమ్ము.

కం॥ ప్రాయశ్చిత్తము నలుగురుధీయుతులను గలిపికొని విధింపఁగవలెనం
చాయా స్మృతులు వచింపఁగఁ జేయించెనితం డొకండె శ్రేష్ఠుఁడననుచున్,

ఆ॥ కాన యుష్మదీయకల్మషమంతయు వచ్చి యితనియొడలు చొచ్చెనిపుడు,
దానఁజేసి మేము పూని బహిష్కారమును విధించినాము చనుమిఁకీవు, ౯౫౧

వ॥ అనివచించి స్వనికేతనంబులకుఁ జనుటయుఁ బుష్పుఁ డింటికేగి

కం॥ "ఎందాఁకసాహసింపదొ యందాఁకం బ్రజకు సిద్ధి యలవడ, దటుగా
నం దద్ద సాహసించెద నెందుఁ గృతఘ్నతకు స్థానమేర్పడకుండన్" ౯౫౩

వ॥ అనినిశ్చయించి సప్తమీభానువాసరంబు రాఁ బుష్పాదిత్యునకు నూటయెని
మిది ప్రదక్షిణంబులొనరించి నిజాంగంబులు శస్త్రంబున ఖండించి వీతిహోత్రంబున
వ్రేల్చి కాయశేషంబుచేఁ బూర్ణాహుతిం బొనరింపఁబోవుటయుఁ బూష ప్రత్యక్షమై

ఆ॥ "నృప ! సాహసమును బొనరింపకోయి నీయెడఁ బ్రసన్నుఁడైతి నిప్పుడు నేను,
మరల నీవు నేమివలయునో చెప్పుకో, మ్మిచ్చిపోవువాఁడ నీహితమును" ౧౫౬

వ॥ అనివాక్రుచ్చుటయుఁ బుష్పుండిట్లనియె, ౧౫౭

తే॥ "క్ష్మాసురశ్రేష్ఠుఁడైనట్టి చండశర్మ నాగరబ్రాహ్మణులచేత నానిమిత్త
మై బహిష్కృతుఁడయ్యె, నాయనను వారితో సమానునిజేయు మోతోయజాప్త
తే॥ శాస్త్రముంజూచియే నాకు శ్రద్ధతోడఁ బాచితంబొనరించె నాబ్రాహ్మణుండు,
అట్టులైనను వెలిపెట్టి రకట యతని నందఱుంగూడి యసహిష్ణులగుచువారు"

వ॥ అనవుడు సూర్యభగవానుండు ౧౫౮

తే॥ "నాగరబ్రాహ్మణుం డొక్కఁడే గరిష్ఠుఁ, డతనినుడి కన్యథాచేయ నలవిగాదు,
అందఱును నేకమై పల్కినట్టిమాట యన్యథాయాచరింపంగ నగునె వశము, ౧౬౦
ఆ॥ అగునుగాక, యీతఁ డవని బ్రాహ్మండన ఖ్యాతినంది కరము పూతుఁడగును,
నితనిసుతులుగూడ నెంతయు విఖ్యాతి రాజమాన్యులగుచు రాజిలుదురు,
ఆ॥ ఇతనిచుట్టములును హితులును నిట్టిరే యై చరించువార లవనియెల్ల,
మత్ప్రసాదమునను ద్వాత్రిప్రత్యవయవము స్రవణంబగును ధరామరేంద్ర !" ౧౬౨

వ॥ అనిపలికి యంతర్ధానంబుఁ జెందుటయుఁ బుష్పుఁ డత్యంతాంగుండై చండశర్మ
యింటికరిగి వివర్ణవదనంబుననుండు నతని విలోకించి ౧౬౩

—: నాగరేశ్వరోత్పత్తి: —

సీ॥ "నీనిమిత్తముగను నేఁ దనుత్యాగంబు జరుపుటకునుగూడ సమ్మతించి
సరసిజాప్తు సుప్రసన్నుని గావించుకొన్నవాఁడ, మెప్పుగన్నవాఁడ, ౧౬౪
శా॥ నీపాతిత్యము తత్కృపాబలముచే నేఁడేఁ తొలంగుంజుమీ,
నీపుత్రుల్మొదలైన నీకులజులున్ నిన్నొల్లి యీనాగర
క్ష్మాపీయూషభుగాళికంటె ఘనులై సంతుష్టిమం, బ్రందుచే
నా పుణ్యంపు సరస్వతీనదితటంబందుండు లేలెమ్మికన్ ౧౬౫
ఉ॥ ఉండుట కొక్కయాశ్రమము యోగ్యముగన్ రచియించి యందు నీ
యుండను నేన యుండఁగల, నగ్గలపున్ ధవముండె వాకు, నీ
దండవసించునందఱిని దప్పక పోవణ పేతుఁ గాన వీ
కుండిన మానసజ్వరము నో ద్విజవర్య! త్యజింపుమీ యికన్" ౧౬౬

వ॥ అనిన విని చండశర్మ పుత్రపౌత్రబంధుసమన్వితంబుగా నగరంబుఁ జొట్టివచ్చి
నమస్కరించి కనుల వెంట నీళ్ళుగార్చుచుఁ బుష్పుంగూడి యుత్తరాభిముఖంబుగం

బోయి సరస్వతీ దక్షిణతీరంబున బంధువులం దానును నివసించి, రాయనకు నగరమున నుండునప్పు డిరువదియేడులింగంబుల నీక్షించినంగాని భుజింపనని దీక్షయుండెడిది, దాని స్మరించి రేయింబవళ్ళను హృదయంబు దహియింపఁబడ సరస్వతీనదిని స్నానమొనర్చి నమోంతంబుగాఁ బ్రతిలింగంబు పేరుం జెప్పుచు వేఱువేఱ షడక్షరమంత్రంబు జపించుచుఁ బ్రత్యహంబును బంచాంగుళశతకర్దమంబున నిరువదియేడులింగంబు లొనరించి పుష్ప ధూపానులేపనంబులం బూజించి సుస్నిగ్ధమైనను సుస్థితమైనను శివలింగము కదలింపఁగూడ దని వానిమీఁదనే మఱి వాఁడు సప్తవింశతిలింగంబులు సంస్థాపింపఁ గొంతకాలంబునకు గర్దమపర్వతంబగుటయు నతనిభక్తికి శివుండు సంతుష్టుండై భూమిం బగుల్చుకొని లింగ రూపంబున దర్శనంబిచ్చి ౯౬౭

ఆ॥ "చండశర్మ! నీదుసద్భక్తికిని మెచ్చుకొనినవాఁడఁ బ్రీతి నెనసినాఁడఁ,
గాన నేఁటినుండి కడుఁ శ్రద్ధ నీలింగములకు విధియుతముగఁ బూజజరుపు, ౯౬౮
తే॥ సప్తవింశతిలింగముల్ శ్రద్ధతోడఁ బూజసేయంగఁ గల్గెడి పుణ్యఫలము
గలుగునీ, కన్యులైనను గలుగనిట్లు కలుగుఁ దత్స్థల, మింక నేమిగలదు చెప్పు"

— • పుష్పుండు నాగరాదిత్యుఁ బ్రతిష్ఠించుట • —

వ॥ అని యదర్శనంబుఁ జెందుటయుఁ జండశర్మ తల్లింగంబున నాలయంబుగట్టించి నగరస్థలింగంబుల ప్రతికృతియగుట నాగరేశ్వరాఖ్య నర్పించి పెద్దకాలంబునకు విమానారూఢుండై శివలోకంబుఁజేరె, బుష్పుండును దత్తీరంబునం దాదిత్యుఁ బ్రతిష్ఠించి పూజించి యా దేవుండు దర్శనమిచ్చి వరంబువేఁడుమనుటయు ౯౭౦

తే॥ అల చమత్కారపురమునం దలరుచుండు నీదు పండ్రెండుమూర్తులు నిర్జరులకుఁ
బూజ్యములు, వానిఁబూజించి పొందుఫలము పొందవలె నీ భవన్మూర్తిపూజకుండు,
తే॥ ఆలయంబునుగట్టించి యందు నగరసంస్థితములకుఁ బ్రతికృతిసలిపియుంటి,
దీన నీమూర్తి నాగరాదిత్యసంజ్ఞ ఖ్యాతినందునుగాక లోకమున దేవ!" ౯౭౨

వ॥ అనిప్రార్థించుటయు నా దేవుండు వల్లెయని యంతర్హితుండయ్యె, నంతఁ బెద్దయుంబ్రొద్దునకుఁ బుష్పుండును విమానమధిరోహించి సూర్యలోకంబునకరిగె" నని చెప్పుటయు

క॥ విద్వత్కవితాదిసఖిల సద్విద్యావద్విజాగ్ర్యసముదాయమహా
హృద్వాంఛాసంపూరణగద్వాలాద్యవనిపాలకప్రతిమవిభూ! ౯౭౪

గద్య॥ ఇది శ్రీ... జానపాటి పట్టాభిరామాభిధానసమాంధ్రీకృతంబగు స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండంబున షష్ఠాశ్వాసము.

నాగరఖండము.

—♦ సప్తమాశ్వాసము. ♦—

కం॥ శ్రీమల్లక్ష్మీగంగానామసుతాపాణిపీడనమహోత్సవద
త్తామూల్యసదుపధాచయ ! సామాత్యనికాయ ! శ్రీపరాంకుశరాయా ! ౧

తే॥ అవధరింపు, మవలియాఖ్యానమును జెప్పుమనుచు శౌనకాది మునివరేణ్యు
లడుగుటయును రోమహర్షణి పరమేశు హృదయమున స్మరించి యిట్టులనియె, ౨

—: చండశర్మభార్య శాకంభరిం బ్రతిష్ఠించుట :—

వ॥ చండశర్మభార్య, శాకంభరి సరస్వతీతటంబున దుర్గం బ్రతిష్ఠించి శేయుం
ంవళ్ళ భక్తిచేఁ గొలుచుటయు నాయమ ప్రసన్నయై ౩

తే॥ " బిడ్డ ! నీచేయు తపమునఁ బ్రీతురాలనై నదానను, మంగళమగును నీకు,
నేమికోరెదో కోరుమీ వీక్షణమున నడ్డుచెప్పక సమకూర్చి యరుగుదాన " ౪

వ॥ అనవుడు శాకంభరి యిట్లనియె, ౫

తే॥ " హాస్యమునఁ బ్రీతిఁజెందెడి హాటకేశమధ్యమస్థ చతుష్షష్టిమాతృగణము
లను బలులనిచ్చి భజియింప నొనరుసుకృత మీ త్వదర్చనకృజ్జన మెనయఁగాక "

వ॥ అనివేడుటయు నాదేవి ౬

॥ " ఆశ్వయుజశుక్లపక్షమం దరుగుదెంచు నలమహానవమీదిన మధికభక్తి
నను సమర్చించువాఁడు నీమనసులోని ఫలము సకలంబుఁ బొందు నప్పటికి నపుడె "

వ॥ అనిచెప్పి యంతర్ధానంబుఁజెంది శాకంభరియను పేరఁ బ్రఖ్యాతయయ్యె,
ది మొదలుకొని సరస్వతీతీరంబునఁ బుత్రపౌత్రదౌహిత్రులతో వృద్ధిఁజెంది బహిష్కృ
నాగర బ్రాహ్మణులు విద్యాధనంబులఁ జమత్కార పురబ్రాహ్మణులకుఁ దీసిపోక
మహోత్కృష్టులై వర్తించిరి, కొంతకాలంబునకు విశ్వామిత్రుండు శపింప సరస్వతి
రుధిరవాహినియై రక్షోభూతప్రేతపిశాచంబులచే సేవింపఁబడుటయుఁ దద్భక్ష్య
ణులై బహిష్కృతనాగర బ్రాహ్మణులు నర్మదాతటస్థ మార్కండేయాశ్రమంబు
కుఁబోయి వసించి " రని యిట్లుచెప్పుటయు ఋషులు

— : గంగాజలంబుల శ్యామకర్ణంబులగు గుఱ్ఱములు పుట్టుట : —

కం॥ “ ధీమచ్ఛ్రేష్ఠుండగు విశ్వామిత్రుం డేల నదికి శాపంబిడెఁదా ?
నేమి యపరాధ మొనరిచె నామునికి మహానది ? దయ ననఘా ! చెపుమా ” ౧౦
వ॥ అని ప్రశ్నించుటయు సూతుం డిట్లనియె, ౧౧
కం॥ “ కలిగెను విశ్వామిత్రున కలఘువసిష్ఠునకుఁ బూర్వ మత్యంతం బా
కలహాము బ్రాహ్మణ్యముకై యిలామరవరేణ్యులార ! యేమందు నీకఁతా,
వ॥ విశ్వామిత్రుండు క్షత్రియుండయ్యు బ్రహ్మఁదొట్టి బ్రాహ్మణులందఱి చేతను బ్రహ్మర్షిగాఁ బేర్కొనంబడియెఁ గాని వసిష్ఠునిచేతమాత్రము పేర్కొనం బడఁ, డం దుచే నుభయులకును వైరంబుఘటిల్లె ” నని యిట్లు వాక్రువ్వ వెండియు శౌనకాదులు,
కం॥ “ క్షత్రియుఁడయియును విశ్వామిత్రుఁడు బ్రాహ్మణులలోన మేటి యెటయ్యెన్,
ధాత్రభిమతుని వసిష్ఠుఁడుమాత్రము విప్రుఁడని యేలమన్నింపఁడు తాఁ ” ౧౪
వ॥ అనియడుగుటయు వెండియు సూతుం డిట్లనియె, ౧౫
ఉ॥ “ ఉండెను మున్ ఋచీకుఁడను నొక్కమహాముని, ధాత్రి నంతయున్
నిండఁగ స్వీయకీర్తి వ్రతనిష్ఠితుఁడై యతఁ డెంతయుం దపం
బుండుచుఁ దీర్థసేవ కనియోజఁ బ్రయాణముసేసి యేగ నొ
క్కండ యొకప్డు భోజకటకంబను గాధిమహీశు వీటికిన్, ౧౬.
వ॥ ఏగి యటమ్మండు కౌశికీనదిం గ్రుంకి తత్తీరంబునం దపించుచు. సర్వావయవ శోభనయై యరుదెంచిన రాచకన్నియం బొడగాంచి మరుబారి కగ్గంబై ౧౭
ఆ॥ “ ఎవరికూఁతురీపె ? యెందునిమిత్తమై యేగుదెంచియుండె నీస్థలమున ?
కెచటికేగుచున్న ? దింతయుఁజెప్పుఁడీ వినఁగ వేడుకయ్యె జనములార ! ”
వ॥ అనియడిగిన జనులిట్లనిరి. ౧౯
కం॥ “ ఏత త్త్రిలోక సుందరి ఖ్యాతుండగు గాధితనయ కడుగుణవంతుం
డై తగ పెనిమిటిఁ బడయుటకై తా నేతెంచె గౌరి నారాధింపన్, ౨౦
ఉ॥ ఈనదితీర్థమందలగు నెంతయు మన్నతమౌచు దేవతా
మానితయైన హైమవతిమందిర, మచ్చటికేగి యామె త
ద్ధ్యానముఖోపచారములఁ దద్దయు సల్పి శ్రేవస్సుఖంబుగా
గానముఁబాడి మాపటికిఁ గ్రమ్మఱ నేగుచునుండు నింటికిన్ ” ౨౧
వ॥ అనినవిని యతండు గాధిగృహంబున కరుగుటయు నాపార్థివుఁడు సమ్ముఖంబుగం బోయి కృతాంజలిపుటాంగుఁడై

తే॥ "విస్పృహుఁడవైన నీవును నేఁ డదేలొ రాకఘటియించినది మునిరాజ! యిటకు
నుడువు మదియంతయును నాకుఁ దడయ కిపుడ, శ్రీమదిష్టంబు నెఱవేర్ప సిద్ధముంటి?
వ॥ అనినోడువుటయు ఋచీకుండిట్లనియె, ౨౪

కం॥ "వరవర్ణినియగునీసుత పరగుననర్పించి పెండ్లిసల్పు మహీశా!
గిరిజగుడికడల నావిడ దరిసించి స్మరార్తిఁబడితిఁ దాళఁగఁజాలన్" ౨౫

వ॥ అనినవిని గాధి యయ్యది యసవర్ణవివాహమనియు నతఁడు దరిద్రుండు వృద్ధుండు ననియు నర్పింపకున్న నలుగుననియు నాలోచించి ౨౬

తే॥ "కన్యకాదానమున మాకుఁ గలదు శుల్క, మద్ది యొసఁగ దవేని మహాత్మ! నీకు
నాదు పుత్రి నర్పించి న్యాయ్యమైనపద్ధతి వివాహమొనరించి పంపువాఁడ" ౨౭
వ॥ అని వ్యాజంబుఁ బన్నుటయు ఋచీకుం డిట్లనియె, ౨౮

కం॥ "చెప్పుము కన్యాశుల్కం బెప్పగిదిని దీసికొనుట కేర్పఱచితివో,
గొప్పదెయగుఁగాకది, నేఁ దప్పక యీ సిద్ధముంటి ధాత్రీనాథా! ౨౯
వ॥ అనియిట్లువాక్రుచ్చుటయుఁ బార్థివుండు ౩౦

చం॥ "ఒకచెవి నల్లనై మిగిలియుండిన మై యఖిలంబుఁ దెల్లనై
ప్రకటితవాయువేగమునఁ బాఱెడిగుఱ్ఱము లేడునూరు లో
డక యెవఁడిచ్చు వానికి నిడంగలవాఁడను నాదుబిడ్డ, దీ
నికినిఁక భిన్నమార్గమున నేను బ్రవర్తిలఁజాల సంయమీ!" ౩౧

వ॥ అని వక్కాణించుటయు నమ్ముని వల్లెయని కన్యాశుల్కంబునకుంజని గంగాతీరంబునం బ్రవేశించి "అశ్వావోఢ" యను సూక్తంబును జపింప సర్వశ్వేతంబులును శ్యామైకశ్రవణంబులును నగు నేడునూటుల గుఱ్ఱంబు లేడునూటుల సాదులతోడం గూడి గంగాజలంబునుండి బయలువెడలె, నాఁటగోలె నయ్యది యశ్వతీర్థంబని విఖ్యాత్య మంత ఋచీకుండు హయోత్తమంబుల భోజకటకంబునకుఁ దోలించుకొనిపోయి గాధికొప్పఁజెప్పుటయు నాతఁ డవ్వానిఁ దీసికొని కూఁతునిచ్చి వివాహంబు గావించె, నట్లు పాణిపీడనంబు పరిసమాప్తిగా మునివర్యుఁ డామెతోఁ గాపురంబుచేయుచు సంతోషసమయంబున వరంబుగోరుకొనుమన నాక పోయి తల్లికిఁజెప్ప నాయమ యిట్లనియె,

కం॥ "తనయరో! నీపతి నీ కత్యనుకూలుండగుచు వాంఛితార్థం బిడుచో
ననఘుంబగు బ్రాహ్మణ్యము నెనసిన యొకయాత్మజాతు నిమ్మను మెలమిన్, ౩౩

కం॥ పుత్రకులు లేకయుంటిని బుత్రీ! నే నందువలనఁ బోయి త్వదీశున్
క్షాత్రంబుగలిగిన రిలుపుత్రుని నాకును నొసంగఁ బురికొల్పఁగదే" ౩౪

వ॥ అనిన విని యాయువతి ఋచీకుని సమీపించి జనని చెప్పినదంతయుం జెప్పిన విని యతండు పుత్రేష్టియందు బ్రహ్మతేజస్సహితంబుగా నొకటియు క్షత్ర తేజస్సహితంబుగా నొకటియు రెండు చరువులు సిద్ధపఱచి బ్రాహ్మ్యచరువు భార్యకిచ్చి ౩౫

క॥ "దీనిం బ్రాశించి కరీద్యానా! యశ్వత్థపాదపాలింగనముం
బూనిక గావింపుము, సత్పూనునిగనె, దతఁడు బ్రాహ్మ్యశోభితుఁడగుఁ దాక్,

క॥ రెండవ చరువు త్వదంబ, దఖండన్యగ్రోధతరువుఁ గౌఁగిటనిడ నా
ఖండేందుఫాలకుం బుత్రుం నుదయించెడిని క్షాత్రరూపముతోడన్, ౩౭

వ॥ అని చెప్పిపంపుటయు నత్తరుణు లిరువురును సంతసంబునం బొంగిరి, పదపడి తల్లి బిడ్డంగూర్చి ౩౮

శా॥ "సామాన్యంపు స్వకార్యమందును జనుల్ శ్రద్ధాళులైయుండి తా
మేమాత్రంబో విశేషముంచుదురు పుత్రీ! కాన నమ్మౌని పెం
డ్లామా నీకిడియున్నయట్టి చరువున్ మంత్రప్రభావాన్వితం
బై మీఱం బొనరింపకుండఁ, డిది సత్యంబయ్యెడిం, గావునన్ ౩౯

క॥ నాచరువు నీవుగొనిమును నీచరువును నాకొసంగు నీరేజముఖీ!
నాచెట్టును నీవేకొని నీచెట్టును నాకొసంగు నేస్తముతోడన్, ౪౦

ఆ॥ దాన సామ్రాజ్యధారేయుఁడైనయట్టిసుతుఁడు నాకుజనించెడి శూరుఁడగుచు
భూమిసురమాత్రుఁడైనచోఁ బుత్రి! నీకు భూరిసంతోషమిఁజాలుఁ బుత్రుఁడరయ"

వ॥ అని చెట్లయెడలను జరువులయెడలను వ్యత్యయంబుగావించె నంత నయ్యింతు లిరువురుసు ఋతుస్నాతలై భర్తృసంయోగంబున గర్భంబులు ధరియించిరి, గర్భిణియైన యా త్రిలోకసుందరి చేష్టితంబుం దిలకించి ఋచీకుండు ౪౨

క॥ "ఛీ పాపిని! నీచేసిన యీపని యేమిటిది? నీకు నిచ్చినచరువున్
నీ ప్రసువునకిడి యావెది సాపడితి యథేచ్ఛనీవు శ్రమ విఫలముగాన్ ౪౩

సీ॥ ఆ పెకుం జెప్పిన యల వటవృక్షముం జేరి నీకౌఁగిటఁజేర్చినావు,
నారచీరల మూలఁ బాఱవైచి యమూల్యచీనాంబరములఁ గై సేసినావు,
కస్తూరి మొదలైన గంధవద్ద్రవ్యంబు లొడలినిండం బూయఁగడఁగినావు,
అవనీసురార్హమా నాచారములవీడి రాచకీవివహింపఁ జూచినావు,
వరుస జపముం దపంబును వదలినావు, అరుణుపొడుపున స్నానంబె మఱచినావు,
ఈదృశంబగు నీచేష్టలెల్ల నేను దెలిసి చీయనునందాఁకఁ దెచ్చినావు, ౪౪

సీ॥ శమదమంబులు లెస్స సాధించి నీతల్లి పృథివిఁ దాపసినాఁగఁ బేరువొంది,
జపహోమములఁ జాల సల్పి యొప్పుఁ ద్వదంబ యఘవినిర్ముక్తయుం చనఁగఁబడియె,

గొప్పతీర్థములందుఁ గ్రుంకి నీజనయిత్రి పరిశుద్ధురాలునాఁబడియె జగతి,
స్వాధ్యాయపాఠముల్ శ్రవణించి నీయమ్మ ధీమతియని పేరుదెచ్చుకొనియె,
క్షత్రియాంగన యిటు బ్రహ్మచర్యంబూన బ్రాహ్మణివి రాచవీవికిం బాలుపడితి,
కాన క్షత్రియుఁడే నీకుఁగలుగుఁబొమ్ము బ్రాహ్మణునిఁగాంచనాసెయే పాత్రురాలు,
తే॥ వేఁకటిధరించు స్త్రీలు వేవిళ్ళననుసరించియే తారు సంతతిఁ గాంచుచుందు,
రట్టిభావంబు లయ్యెడ నేరుపడునో యట్టిపుత్రుండుగలుగుఁ దదంగనలకు,

వ॥ అని వాక్రుచ్చుటయు నాయమ చేతులుజోడించి దీనవదనంబున నిట్లనియె,

మ॥ "భవదుక్తంబు యథార్థమయ్యెడిఁ బ్రభూ! బాహ్యంపుఁజిహ్నంబులె
య్యవియుం జూడక చెప్పుచుంటివి యతీతానాగతోదంతముల్,
భువిరాడ్బాలున కీవు తండ్రివగు టెప్డుం గూడ, దట్లౌటచే
బ్రవరుండైన ద్విజుండె నాకు సుతుఁడై రాఁ బ్రసాదింపుమా" ౪౮

వ॥ అని యిట్లు నొడువుటయు ఋచీకుండు ౪౯

తే॥ బ్రహ్మతేజోయుతంబౌచుఁబరగ నీకు క్షత్రతేజోన్వితముగ నీజననికిని జ
రుద్వయం బొడగూర్ప మాఋవునోవర్చితింక దీనికి వ్యత్యస్త మెట్లొనర్తు, ౫౦
తే॥ అబల! శాస్త్రవ్యతిక్రమ మాచరింప నధముఁడని నన్ను నిందింతు రవనిజనులు,
ఏమిచేసితో చేసితి, వింక దీని కన్యథాయొనరింపఁ గా దటుగు మవల

వ॥ అని పలుకుటయుఁ దత్పత్ని మఱియు నిట్లనియె,

తే॥ అట్టులగుచోఁ ద్వదాహృతమైనయట్టి క్షాత్రతేజంబు మత్పౌత్రగాత్రమునఁ బ్ర
విష్టమగుఁగాక, నీకన్న వేత్తయైన బ్రాహ్మణుండె కుమారుఁడై పరఁగవలయు ౫౩

వ॥ అనవుడు ఋచీకుండు ౫౪

ఆ॥ "అట్లె నీదుపుత్రుఁ డవనీసురశ్రేష్ఠుఁడగును సంతసిమ్ము చిగురుఁబోఁడి!
పౌత్రుఁ డధికమైన క్షాత్రంపుఁదేజాన యుద్ధదుర్ధరత్వ మొందఁగలఁడు" ౫౫

వ॥ అని పలుకుటయు నాయమ యంతయును దల్లికి నివేదించి పదియవమాసంబున బ్రాహ్మ్యలక్ష్మీసమేతుండగు కుమారుంగనియె, నాయన జమదగ్నియన విశ్రుతుం డయ్యెఁ, దత్పుత్రుండు రాముండన మహాయశుండై యిరువదియొక్కమాఱులు ధాత్రి నిఃక్షత్రియంబొనరించె, గాధిభార్యయు దశమ

— విశ్వామిత్రుఁడు రాజ్యమును వదలిపెట్టుట —

మాసంబున బ్రాహ్మ్యలక్ష్మీసమావృతుండగు పుత్రుంగాంచె, నతండు విశ్వామిత్రుండన దినదినప్రవర్ధమానుండై యౌవనంబువహించియుఁ బితృపైతామహంబగు స్వరాజ్యంబు నిచ్చగింపక నిత్యంబును వేదాధ్యయనసంపన్నుండై బ్రాహ్మణోచితమార్గంబున నుందు

చున్నను గాధి స్వరాజ్యంబున నిరోహించి సకళత్రంబుగా వనంబునకుం జనియె, విశ్వామిత్రుండును రాజ్యస్థుండై కొంతకాలంబునకు మృగయావ్యసనంబునం దగిలి యడవి కరిగి

సీ॥ దుష్టులనన్నింటిఁ దునుమాడి తునుమాడి యడవిదున్నలఁబట్టి యగనిఁగూల్చి
ఖడ్గమృగంబుల ఖండించి ఖండించి పృథువరాహంబులం బిలుకుమార్చి
మదప్రచేతంగుల మ్రందించి మ్రందించి క్రూరసర్పంబులం గూల్చివైచి
పులులమొత్తంబులం బోకార్చి పోకార్చి బలుసివంగుల నేలఁ బండఁబెట్టి
సింహములమీఁదఁబడి యిట్టుసంహరించి శరభములఁద్రుంచి మధ్యాహ్నసమయమునకు
క్షుత్పిపాసలకుం జిక్కి సొక్కి మిగుల నల వసిష్ఠాశ్రమంబున కరుగుటయును, ౫౭
వ॥ అమ్మౌని యెదురేగి యర్ఘ్యమిచ్చి యాగమనకారణమడుగ, ౫౮
ఆ॥ "వేటలాడియలసి గాటంపుదప్పిచే మంచినీళ్ల కరుగుదెంచినాఁడ,
జల్లనీరుఁద్రావి శ్రమఁబాసినాఁడ, నిం కాజ్ఞయిడిన నింటి కరుగువాఁడ" ౫౯
వ॥ అని నొడువుటయు వసిష్ఠుండిట్లనియె, ౬౦
తే॥ "మట్టమధ్యాహ్నమైనది, చట్టు లగల వెలుఁగుచున్నాఁడు వినువీథి వేఁడివేల్పు,
కాన భుజియించి యపరాహ్నమైన వెనుకఁ బయనమొనరింతు నిలువు నృపాల! నీవు"
వ॥ నావుడు విశ్వామిత్రుండు ౬౨
కం॥ "చతురంగసైన్యములతో యుతముగ నిట కరుగుదెంచియుంటిని, నది ద్వా
ర్స్థిత, మట్టుగాన నవిలంబితముగ నా కాజ్ఞయిమ్ము మెల్లగఁ జనెదన్, ౬౩
కం॥ తనసేవకు, లాఁకలిగొని కనుగొనుచుండంగ వారిఁ గాదని యొకఁడే
తినువాఁడు గుణవిహీనుఁడు, ఘన నరకములోనఁగూలుఁ గడ కతఁ డరయన్"
వ॥ అని పలుకుటయు వెండియు వసిష్ఠుండిట్లనియె,
ఉ॥ "ద్వారమునందు నీభటులు తారు బుభుక్షితులై వసించుచో
వారలనందఱం బిలువు, వైళమ తృప్తులఁజేసిపుత్తు, మ
ద్భూరితపఃప్రభావమునఁబొందిన నందినియన్ సుధేను వేఁ
గోరిన యాపదార్థమును గొంకక యిచ్చుచునుండు నిచ్చలున్" ౬౬
వ॥ అనినవిని సైన్యంబును రప్పించి స్నాతుండై కూరుచుండుటయు నందిని వసిష్ఠుచేఁ బిలువంబడి యేమియాజ్ఞయనిన నమ్మౌని ౬౭
మ॥ "సబలుండై చనుదెంచినాఁడు మన విశ్వామిత్రరాజర్షి, యీ
పబువున్ భృత్యులు సంతసింపఁ దొరగా భక్ష్యంబులున్ భోజ్యముల్
సబహూకారముగా నొసంగి తదిభాశ్వగ్రాససంసృష్టిఁజే
యు బళీయంచు భవన్మహత్త్వమును దా నుర్వీశుఁ డగ్గించెడిన్ ౬౮

వ॥ అనిచెప్పుటయు నయ్యది వల్లెయని తత్క్షణంబ పదివేలమందికి సరిపడు పదా
ర్థంబును సృష్టించె, నంతఁ దద్భృత్యులు వడ్డించిరి, క్షణకాలంబులో నిట్లు సపరివా
రంబుగా సంతృప్తినొంది విశ్వామిత్రుఁ డాశ్చర్యపడుచు మంత్రులంజూచి ౧౯

మ॥ " అహాహా! యెంతవిచిత్రమియ్యది, కరం బాకంటికిం జిక్కియు
న్న హయేభోష్ట్రముఖాఖిలాస్మదురుసైన్యం బేను మీరందఱుక్
బహుధా తృప్తిపడంగ మృష్టమగు నన్నంబుం బ్రసాదించి భూ
రిహితంబుం బొనరించె నీమ్మొదవు మంత్రిశ్రేష్ఠ! లీక్షింపుఁడీ, ౨౦

కం॥ కావున నీయావును గొనిపోవుద మెట్లేని మనము శంక, కరణ్యా
నీవాసి భృత్యహీనుఁడు నా విప్రుండితఁడు చేయునది యేముండున్ " ౨౧

వ॥ అని వసిష్ఠుం బిలిచి ౨౨

ఉ॥ " నందిని నాకొసంగు మునినాథ! యరణ్యమునన్ వసించునీ
కెందులకిద్ది యొక్కనికి? నిచ్చెద దీనికిఁగాను నీకు నీ
డెందము చందముం దెలుపు, లీవిఁ జెలంగు హయంబులో కరీ
ద్బృందమొ యగ్రహారములొ యేవొ త్వదిష్టములన్ వచింపుమా " ౨౩

వ॥ అని యడుగుటయు నతఁ డిట్లనియె, ౨౪

తే॥ " హోమధేనువిది నృపా! మాకుఁ గామదోహినియు, నందువలన నీయనేను,
బ్రాహ్మణునకుఁ దలఁప సామాన్యమాగోవె యమ్మఁదగదు, దీని నమ్మ నెట్లు,

తే॥ ఆవునమ్మియెవ్వఁ డర్థంబు గ్రహియించు వాఁడు పంచముండు వాస్తవముగ,
జననినమ్మినట్టి చండాలుఁడే యతం డని వచించె మనువు విను జనేశ! ౨౬

తే॥ దానసామభేదదండంబులకు నేను సాధ్యపడెడునట్టి జనుఁడఁగాను,
చేయునేల దీని నీయ నుమ్మాటికిఁ, జనుము తిన్నగాను స్వగృహమునకు " ౨౭

వ॥ అనవుడు విశ్వామిత్రుండు ౨౮

తే॥ " రసఁజెలంగునట్టి రత్నంబులన్నియు రాజకీయములుగ రహిఁవచింత్రు,
రిదియు రత్నభూత, యే దండమున నేని గొనుదుఁగాన సామమున నె యిమ్ము "

వ॥ అని పలికి పట్టుకొనుండని భటుల కాజ్ఞాపింప వారు లగుడపాషాణంబులం
గొట్టి కట్టివేయుటయుఁ దన్నందిని యఱచుచుం బోయి ౩౦

॥ " ఇచ్చితివొకొ నను తేనికి సచ్చరితా! యతనిభటులు స్వామిఁడవోకన్
వచ్చి ప్రహరింపఁజొచ్చిరి, నొచ్చె మదీయాంగమెల్ల, నోరాడ శఁకన్ " ౩౧

వ॥ అని యడిగిన వసిష్ఠుం డిట్లనియె, ౩౨

తే॥ "ప్రాణము ల్కంఠగతములౌ నట్లు నేని యిచ్చుటకుఁగాఁ బ్రయత్నింపనేను నిన్నుఁ
గాన నీదేహమును నీవు కాచుకొమ్ము పొమ్మనందిని! మత్ప్రభావమ్ము వలన"

వ॥ అని చెప్పుటయు నయ్యావు నిష్ఠురంబుగా నఱవఁ దచ్ఛబ్దంబులనుండి సాయుధులై మ్లేచ్ఛశబరపుళిందులు లెక్కకు మిక్కిలియై యుదయించి విశ్వామిత్రబలంబుల వెనుకకుఁదఱిమి, రంత నమ్మహీపతి చతురంగసైన్యసహితంబుగా సమరంబు సలుపుటయు నామ్లేచ్ఛు లశ్వగజపదాతుల హతముచేసిరి, హతశేషు లవలకుఁబాఱిరి, మ్లేచ్ఛులు మేదినీశ్వరుం జుట్టుకొనిరి, వసిష్ఠుఁ డది విలోకించి నందినిం బిలిచి ౨౪

కం॥ "తురకలచే నావృతుఁడగు నరపాలుని గావుమమ్మ నందినిరో! త
త్కారణం బ్రజ సత్పథమునఁ జరియించు, నమార్గమునను జను లేరున్నన్"

వ॥ అనుటయు మ్లేచ్ఛాదుల వారించుటకుఁగా వచ్చుదాని విశ్వామిత్రుండు కత్తిచే వ్రేయ మొదలిడియె, వసిష్ఠుఁ డతని బాహుస్తంభనంబొనరించె, నంత నతండు వసిష్ఠు నుద్దేశించి ౨౬

కం॥ "కఱకుం దురకలచేతను బోరిగొనఁబడు నన్నుఁ గాచి భూసురవర! స
త్కారణను బాహుస్తంభన పరివర్జితుఁ జేయుమయ్య, ప్రస్తుతిసేతున్,

ఆ॥ మదపరాధమునను సదమదమయ్యె నా సైన్యమెల్లఁ, గానఁ జనుదు లింకఁ,
గానఁబడదు నాకుఁ గాసంతయేని ప్రయోజనంబు చూడ యుద్ధమునను,

ఆ॥ దుర్వినీతుకడకుఁ దోతెంచు సిరి విద్య చాల కాల ముండఁజాలదచట,
నతిమదమున గర్వినై యున్న యట్టి నే నాలమునను నిల్వఁజాలనట్లు" ౨౯

వ॥ అని ప్రార్థించుటయు నట్లు కావించి వసిష్ఠుండు నవ్వుచు నిట్లనియె, ౩౦

కం॥ "మన్నీఁడ! స్తంభదోషము చన్నది నీభుజమునందుఁ జనుమింటికిఁకన్,
దిన్నయిలుగ్రుద్దలింపకు, మెన్నఁడుఁ బగఁబెట్టుకొనకు మిఁక విప్రులతోన్"

వ॥ అని విడిచిపుచ్చుటయు విశ్వామిత్రుండు క్రీడాయుతుండై వీటికరిగి

ఆ॥ "క్షాత్రబల మిసీ! యసారంబు, తద్వీర్య మంతకన్నఁ గడు నిరర్థకంబు,
బ్రహ్మబలమె బలము పరికింప, నవ్వారి తేజమే యమోఘ తేజమరయ,

కం॥ ఏతద్బ్రహ్మబలంబును నేతీరుననైన నేను నెనయఁగవలయున్,
తాతలనాఁటి స్వరాజ్యము ప్రీతిం ద్యజియించి తపము పెంపఁగవలయున్"

వ॥ అని నిశ్చయించుకొని రాజ్యమందు విశ్వసహుండను తన కుమారు స్థాపించి తపోవనంబునకుఁ జనియె, ౩౫

విశ్వామిత్రుండు వసిష్ఠుని సంహరింప శక్తిని బుట్టించుట

కం॥ ఈవిధి రాజ్యత్యాగము గావించి సలజ్జుఁడైన గాధితనూజుం
డావల శ్రీమద్ధిమవ ద్గ్రావమునఁ దపంబుసలిపెఁ గడుఁదీవ్రముగన్, ౯౬

వ॥ వర్షాకాలంబున నిరాచ్ఛాదిత స్థలంబునను గ్రీష్మకాలంబునఁ బంచాగ్ని మధ్యంబునను హేమంతంబున సలిలంబునను నుండి ఫలమూలకృతాహారుండై మున్నూఱేండ్లును శీర్ణపర్ణాశనుండై మున్నూఱేండ్లును జలాహారుండై మున్నూఱేండ్లును వాయుభక్షకుండై పదివేల యేండ్లును బరబ్రహ్మమును ధ్యానించుచుండుటయు నతని తపశ్శక్తిం దిలకించి త్రిదశాధిపుండు తన్నతండు తన స్థానంబునుండి పడఁద్రోయునని తత్సమీపంబునకుఁబోయి కడు భయపడుచు సామవచనంబుల నిట్లనియె, ౯౭

కం॥ "విశ్వామిత్ర! త్వదాచరితేశ్వరపూజనమువలన నెంతయు నీపై
విశ్వాసమొదవె వారు సమాశ్వాసితుఁడైతి, వడుగు మభిమతవరమున్" ౯౮

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు విశ్వామిత్రుండు ౯౯

కం॥ "బ్రాహ్మణ్యమిమ్ము నీమది బహ్మముగా కథికతృప్తిఁ జెందఁగఁబోఁ, ద
ద్బ్రాహ్మత్వముకొఱకే యీ బ్రహ్మధ్యానంబు సలుపఁబడియెడిఁ గాసన్" ౧౦౦

వ॥ అని యడుగుడు వెండియు నింద్రుం డిట్లనియె, ౧౦౧

కం॥ "ద్విగుణములౌ నిరువదినాలుగు సంస్కారములుఁగూడ లోపములేకుం
డఁగఁ బుట్టవలయుఁ గానీ, యగునే బ్రాహ్మణుఁడు భిన్నమగు మార్గమునన్,

కం॥ క్షత్రియుఁ డీగాత్రమునను ధాత్రిని బ్రాహ్మణుఁడుగాఁడు, తథ్యము విశ్వా
మిత్ర! యిది, కావునం దగుమాత్రపువరమడుగు మీఁదు మాటాడ కిఁకన్"

వ॥ అనవుడు మరల విశ్వామిత్రుండు ౧౦౪

తే॥ "తక్కఁగలవానినెల్లను లెక్కసేయ కుండు టట్లుండ బ్రహ్మత్వ మొకటిదక్క
నీవు పాలించు స్వారాజ్యమేనియొల్ల, నింద్ర! యేటికిఁజనుమింక నింటికీవు"

కం॥ పడసిన బ్రహ్మత్వమునే పడయఁగవలె వదలకుండఁ బట్టినపట్టున్,
బడయఁగ లేకుండినచో విడువఁగవలెఁ బ్రాణములను, వేయేలయిఁకన్ ౧౦౫

వ॥ అనిన విని దేవనాయకుండు సర్వదేవసమావృతుండై స్వర్గంబునకుఁ జనుటయు విశ్వామిత్రుండు మగుడ నొక వేయివత్సరంబులు తపంబు గావించి యంతట నిలభక్షకుండై యధికతపంబు మొదలువెట్టి దగ్ధకిల్బిషుండగు నతనికడకు బ్రహ్మ స్వయంబుగా దేవర్షిసహితుండై చనుదెంచి, ౧౦౬

కం॥ "విశ్వామిత్రమహీధరణీశ్వర ! తుష్టుండనైతి నీ తపమునకున్
శాశ్వతసుఖమగు నీకు, మహైశ్వర్యం బేరియిత్తు, నడుగు వరంబున్" ౧౦౮

వ॥ అనుటయు విశ్వామిత్రుం డిట్లనియె, ౧౦౯

కం॥ "తుష్టుండవైతి వేని మదిష్టం బొడగూర్చెదేని యిడు బ్రాహ్మణ్యం,
బష్టైశ్వర్యములే మదిష్టంబులుగావు దీని కితరము లెవియున్" ౧౧౦

వ॥ నావుడుం బరమేష్ఠి బ్రహ్మదేవుండు ౧౧౧

తే॥ "క్షత్రియుండయి ధాత్రిలో జాతుఁడైనవానికి ద్విజత్వ మేరీతివచ్చు నరయ,
శ్రుతికి స్మృతికి విరుద్ధ వికృతి, యదేల యిట్టివరమును గోరెద వీ విశేశ!"

వ॥ అని వాక్రుచ్చుటయు వెండియు విశ్వామిత్రుం డిట్లనియె, ౧౧౩

ఆ॥ "చను మనుత్తమంపు సత్యలోకమునకుఁ దడయకింక నీవు తమ్మిచూలి !
బ్రాహ్మణత్వమేని పడయుదు, లేనిచోఁ గాయమేనివిడుతుఁ గడకు నేను" ౧౧౪

వ॥ అనవుడు దేవర్షి మధ్యగతుండగు బుచీకుం డిట్లనియె, ౧౧౫

ఉ॥ "ఈతని పుట్టువున్ గుఱిచి యే నల బ్రాహ్మసుమంత్రరాజిచేఁ
బూతముగాఁగ నొక్క చరువున్ మును సిద్ధముచేసి దానిలో
నాతతమైన బ్రాహ్మణకయంత్రయు యోజనచేసినాఁడ, నా
హేతువుచేత బ్రాహ్మణుఁడె యీతఁడు క్షత్రియజాతిఁ బుట్టియున్" ౧౧౬

ఆ॥ రాజ్యమం దితండు గహిమీఱనుండియు బ్రాహ్మ్యమంత్రముల ప్రభావమునను
బ్రహ్మకర్మములనె ప్రచురించుచున్నాఁడు, బ్రాహ్మణుండటంచుఁ బలుకఁదగఁడె,

కం॥ కావున నో చతురానన ! యీ విశ్వామిత్రు బ్రహ్మఋషియని పిలుకం
గావలయునీవు, మేమును నావిధమునఁ బిలుచువార మందఱ మింకన్, ౧౧౮

వ॥ అని యిట్లు వచించుటయు బ్రహ్మ పెద్దయుంబ్రొద్దు విచారించి ౧౧౯

కం॥ "నిను బ్రాహ్మణునొనరించితి ననఘా ! మనుదీరితంబు నాలించియిఁకన్
దనువుకృశింపఁ దపింపకు, తనువే తొలిసాధనంబు ధర్మంబునకున్" ౧౨౦

వ॥ అని విశ్వామిత్రు నాశ్వాసించుటయు ఋచీకుఁ దొట్టి దేవర్షు లందఱును
బ్రహ్మర్షియని ప్రతిపాదించి, రంతఁ దన్మధ్యగతుండగు వసిష్ఠమహాముని ౧౨౧

తే॥ "తెలిసియుండియు క్షత్రియువలనఁ బుట్టి నట్టివానిని బ్రాహ్మణుఁడనను నేను,
అల ఋచీకునియందలి యాదరమున నట్లు వాక్రుచ్చుచున్నాఁడ ననఘ ! నీవు"

వ॥ అని పితామహునిచేతను నారదాదులచేతను ననేకభంగులం జెప్పఁబడియు
నదెఱం బరిత్యజించి వెళ్లిపోయి హాటకేశ్వరక్షేత్రంబున బ్రహ్మశిలయందు సరస్వతీ

తీరంబునం దాశ్రమం బేర్పఱచుకొని తపంబు సేయుచుండె, విశ్వామిత్రుండును నతని జంపుటకుం గా దదాశ్రమంబునకుం గొంతదూరంబున నాశ్రమంబు గట్టుకొని ఛిద్రంబులు వెదకుచుం బెద్దయుం బ్రొద్దు వసించెం, గాని యట్టిఛిద్రంబు లెవ్వియు దొరక, వంత నాయనపై నాభిచారికహోమంబు ప్రారంభించుటయు నాగుండంబునుండి

సీ॥ బహువికారంపు రూపముతోడం బ్రతిజనుం గఱవం బోయెడి కోఁతిస్కంధ మెక్కి
తగిలినమాత్రానం దఱుగుకొం చవలికిం బఱచు నాయుధములం బట్టి కేళ్ళం
గడునిష్ఠురంబైన కంఠస్వనంబుచేం బ్రిద్దలుగా మహీప్రజలచెవులు
విరియంబోసిన నెత్తివెంట్రుక లిటునటు ఘనపరాగము నూడ్చికొనుచు రాంగ
శ్రాద్ధదేవు జిహ్వచాడ్పున నత్యంతభయద యొక్క శక్తి బయలువెడలి
తను సృజించినట్టి ఘనుని విశ్వామిత్రు నెదుర నిల్వంబడుచు నిట్టులనియె. ౧౨౪

తే॥ "చెప్పుము మునివర! నే నేమిచేయవలయు, మూండులోకంబులం గూడ మోహరించి
సంహరింపంగవలసిన సంహరింతు నాలసింపక యిపుడ త్వదాజ్ఞవలన" ౧౨౫

వ॥ అని యిట్లు పలుకుటయు విశ్వామిత్రుం డిట్లనియె, ౧౨౬

కం॥ "నాపగవాండుం గుత్సితతాపసియును నగు వసిష్ఠు తలదఱుగుము పా
మోౢపుత్త్రి! నినుసృజించుట యీపనిగూరిచియె, యింక నేమడిగెదు నన్"

వ॥ అని చెప్పుటయు నయ్యది వసిష్ఠాశ్రమముగూర్చి పయనమయ్యె, నింతలోనన వసిష్ఠాశ్రమంబున ననేక దుర్నిమిత్తంబులుపొడమె, గొప్ప యగ్నికణంబులు రాలె, నస్థిమిశ్రితంబై రుధిరంబు వర్షించె, నక్కలు దిక్కుదిక్కులం జేరి యాక్రందనముం జేయ మొదలిడియె, నట్టిమహోత్పాతంబులం దిలకించి వసిష్ఠుండు ముందఱం గనుంగొనుటయు జ్వాలామాలాసముజ్వలంబగు కృత్తి కనంబడియె, నంత దివ్యచక్షుస్సునం జక్కగా విలోకించి తన్నుం జంపుటకుంగా విశ్వామిత్రునిచే సృజింపంబడిన కృత్య యియ్యదియని యెఱింగి నిలునిలుమనుటయు నది కదలమెదలనేరక పడియుండె, న ట్లథర్వణమంత్రంబులచే స్తంభింపంబడి స్త్రీరూపమును ధరించి ౧౨౮

ఉ॥ "సామము నాల్గువేదములం జాలగరిష్ఠము, తన్మహామను
గ్రామముచేత వ్రేల్చి యల గాధిసుతుండు ననున్ సృజించె, ని
ష్ఠామను వప్రమాణమగు, నందున నైపుము మత్పరిహార మీ,
వో మునివ! నీదుప్రాణముల నేమిదు స్వల్పతరంపు స్పర్శచే" ౧౨౯

వ॥ అని ప్రార్థించుటయు వసిష్ఠుం డిట్లనియె, ౧౩౦

తే॥ అట్లయిన నాదుమర్మంబు నంటకుండ వచ్చితాంకుము, మఱుమాట నుచ్చరింప
మఱియు నాథర్వణములైన మంత్రములను దద్దక్షపతోడ నపసంవ్యాతంబులయ్యె

వ॥ అనియిట్లుపలుకుటయు విశ్వామిత్రప్రయుక్తయగు తద్దారుణశక్తి యవ్వసిష్ఠు శరీరంబు స్పృశియించి క్రిందఁబడియె, నంత నతండు సంతసించి దానింబిలిచి ౧౩౨

ఉ॥ "ఇప్పటినుండి పంచజనులెల్లరు మిక్కిలి భక్తితోడ నిన్
దప్పక కొల్చుచుంద్రు శుభదాయిని! చైత్రసితాష్టమీతిథిన్
గొప్పగ నీదువిగ్రహము గోరి భజించుచునుండు భూజనం
బప్పటినుండికూడ నొకయబ్దము దాఁక నిరామయంబగున్ ౧౩౩

కం॥ ఆదికారణముగ నీవిఁకఁ గదలక యీస్థానమునన కలకాలంబున్
సదయంబుగ వర్తింపుము ముదమున నాగరులు సేయు పూజలుగొనుచున్" ౧౩౪

వ॥ అని వాక్రుచ్చుటయు నాకృత్య నాఁటినుండి యచ్చటనే వసించి భూజనులయు విశేషించి నాగరులయు నర్చనంబు లంగీకరించి ఫలప్రదయగుచు ధారాభిధానంబున విఖ్యాతయైయుండె" ననుటయు మునులిట్లనిరి, ౧౩౫

—* విశ్వామిత్రసృష్టకృత్యకు ధార యనుపేరు వచ్చుట *—

భుజంగప్రయాతము॥ "చమత్కారపూర్వస్థ ద్విజన్మాళి తా మా
యమం గొల్వ నున్నట్టి యాహేతు వేమా?
సమేయాకృతిం బొల్చు నాశక్తి ము న్నే
క్రమం బట్టు ధారాఖ్యగా సంఘటించెన్?" ౧౩౬

వ॥ అని యిట్లు ప్రశ్నించుటయు నెండియు సూతుండు ౧౩౭

తే॥ "ఆపురంబున ధారాఖ్యనలరు నొక్క నాగరబ్రాహ్మణాంగన యోగులార!
సతి తపస్విని యైన యాచానకును నరుంధతికి స్నేహము ఘటించి రూఢమయ్యె"

వ॥ అరుంధతి వసిష్ఠసహితంబుగాఁ జమత్కారపురస్థ శంఖతీర్థంబున స్నానమొనర్ప నరుగుదెంచి వాయుభక్షణంబుతో నంగుష్ఠాగ్రంబుననిల్చి యుగ్రతపంబొనర్చుచు దివ్యవపుర్ధరయైయున్న యాబిడం బొడగాంచి ౧౩౯

కం॥ "ఎవరియనుంగుంగూతుర? వెవరవునీ? వెందుకొఱకు మీక్షేత్రమునన్
మివులఁ దపంబొనరించుచు నివసించితివమ్మ యధికనిష్ఠాన్వితవై?" ౧౪౦

వ॥ అని యడుగుటయు ధారయిట్లనియె, ౧౪౧

తే॥ దేవశర్మాఖ్యనాగరద్విజవరేణ్యు నాత్మజను నేను, బాల్యంబునందె నాకు
నేరుపడియెను వైధవ్య, మిందువలన దేవతాసేవఁజేయంగఁ దివురుచుండి ౧౪౨

ఆ॥ శంఖతీర్థమహిమ శంఖేశుమహిమయు నాలకించి యిచటి కరుగుదెంచి
యామహానుభావు నారాధనములోన నున్నదాన, దీక్షగొన్నదాన," ౧౪౩

వ॥ అని యిట్లు నోడువుటయు నరుంధతి ౧౪౪

ఉ॥ "నీపయిఁ జూచుమాత్రమున నెమ్మిజనించెఁ గరంబు నాకు, క
ల్యాణప్రియ! యస్మదాశ్రమమునొద్దకు, నీవును నేను రేపునన్
మాపు సరస్వతీతటమునన్ వసియింతము, శాస్త్రచింతనం
బే పనిగాఁగఁ బెట్టుకొని యీశ్వరుఁ గొల్చుచునుంద మెంతయున్" ౧౪౫

వ॥ అని వక్కాణించుటయు నా నాగరబ్రాహ్మణ పితంతువు జననీజనకులను బంధువులను వీడ్కొని యరుంధతితోఁ బయనమైచనియె, నట్లాపెకుం జెలియై పెద్దకాలంబుండి వసిష్ఠవధార్థమై విశ్వామిత్రవిసృష్టయగు తచ్ఛక్తి యటకురా నాయమకుఁ గైలాసశిఖరోపమంబును నానారత్నవిచిత్రితంబును నగు దేవళంబు గట్టించి చైత్రశుక్లాష్టమీదినంబున నదీజలంబుల స్నానముచేయించి బలియొసంగి సంస్తుతించుటయు నాదేవి ౧౪౬

తే॥ "బిడ్డ! నీస్తోత్రమునకు సంప్రీతనైతి, నెంతయును భద్రమయ్యెడు నింకనీకుఁ,
గోరుకొను మేదొ వరమును, మాఱుమాట నుడువకుండఁ ద్వదిష్టంబు నిడుదు నేను"

వ॥ అని వచించుటయు ధారయిట్లనియె, ౧౪౮

ఉ॥ "నాగరుఁ డీసితాష్టమిదినంబునవచ్చి ప్రదక్షిణత్రయిన్
బాగుగఁజేసి మంచివగు పండులుమూఁడు నివేద్యమిచ్చి తా
సాగిలిమ్రొక్కి నీకుఁ గడు సంస్తవనంబొనరించెనేని నీ
వాగుఱిఁజేసి ప్రోవవలె రూఢిగ నోజనయిత్రి! యాతనిన్" ౧౪౯

సీ॥ గొడ్డురాలగు కాంత కోరి నిన్గొల్చుచోఁ బుత్రవతిం జేయఁ బూనవలయు,
దౌర్భాగ్యవతి నిన్నుఁ దద్దసేవించుచో సౌభాగ్యవతిఁజేసి సాఁకవలయు,
సౌందర్యహీన నీసంస్తుతిజరుపుచోఁ జక్కనిచక్కఁగాఁ జలుపవలయు,
నామయగ్రస్త నీయడుగులఁబ్రాలుచో నారోగ్యవతిఁజేసి యనుపవలయు,
ధారయనెడిపేర ధరణి విఖ్యాతవై నెమ్మి నాదుపేరు నిల్పవలయు,
నిది మదిష్ట మంబ! యీవు నాచేఁతకు సంతసించి వర మొసంగుదేని," ౧౫౦

వ॥ అనవుడు దేవియిట్లనియె, ౧౫౧

ఆ॥ "నేను ధారనాఁగ నీవుకట్టించిన యాలయంబులోన నధివసించి
ఘనయశంబునీకు గడియించి పెట్టెద నిచ్చలుం దపస్విని! నిజముగ, ౧౫౨

తే॥ ఇచటికే నాగరుండు తా నేగుదెంచి భక్తి ముమ్మాఱు వలగొని ఫలము లొక్క
మూఁడు నాకు సమర్పించు వాఁడు రోగరహితుఁడైయుండు నొకవత్సరంబు దనుక

వ॥ అని వాక్రుచ్చి యంతర్ధానంబుఁ జెందుటయు ధార యరుంధతీసహితంబుగా నందు నివాసంబుఁ జేసె, నిప్పటికిని నాకాశంబున నరుంధతికి సమీపంబుగాఁ గానవచ్చెడు.

—§ ధారాతీర్థోత్పత్తి §—

విశ్వామిత్రవిసృష్టయగు తచ్ఛక్తి పదతాడనంబున భూమి బ్రద్దలు కాఁ గంగ ప్రత్యక్షమైన విధంబున నచట శీతలజలధార బయలు వెడలె, నందు స్నాతయైన వంధ్య పుత్రవంతురాలయ్యెడు, నన్యులు స్నానమొనర్చి దేవీదర్శనంబు గావించిన ధన ధాన్య పుత్ర రాజ్య సుఖంబులు గలిగెడి; ధారాదేవి నూటయెనిమిది గోత్రాల నాగర బ్రాహ్మణులకును కులదేవత యగు కతంబునఁ దద్ద్వారంబుననె యయ్యాత్రం జేయవలయు, నట్లు కానినాఁడు తత్పురేశ్వరి తుష్టిం బొందదు, స్వసృష్ట

—* వసిష్ఠవిశ్వామిత్రుల పోరాటము *—

యగుశక్తి యిట్లు తనకోర్కి దీర్పక వ్యర్థమగుటఁ గనిసి విశ్వామిత్రుండు బ్రహ్మాస్త్రం బభిమంత్రించి వసిష్ఠుమీఁదికి వదలె, దాని ననుసంధించు మాత్రంబుననె మహానినాదంబు బయలువెడలె, నంబరంబునుండి యగ్నికణంబులు రాలె, వసిష్ఠుఁ డదియెఱింగి ముందున్న బ్రహ్మాస్త్రంబు రోజించి విశ్వామిత్రు నేమియుం జేయక తదస్త్రంబు బ్రహరింపుమని పనుపుటయు నయ్యది చని దాని నణఁచివైచె. విశ్వామిత్రుండు క్రమ్మఱ వజ్రాస్త్రంబు వైవ నది వజ్రాస్త్రంబుచే వినాశితంబయ్యె, నశ్లేయాస్త్ర మాయస్త్రంబుచే హతంబగుచుండుటయు సముద్రంబు శోషించె, గిరిశృంగంబులు క్రిందఁబడియె, నెత్తురువాన వర్షించె, నకాలంబునఁ బొడము నా ప్రళయచిహ్నంబుల నవలోకించి యమరులెల్లరు నంబుజాసను నంతికంబున కరిగి విన్నవించుటయు నతండు పెద్దయుం బ్రొద్దు విచారించి ౧౫౪

కం॥ "విశ్వామిత్రవసిష్ఠులు విశ్వాసవిహీనులగుచు వివిధాస్త్రములన్
శశ్వద్యుద్ధముసలిపిరి విశ్వమునకు మనకు మిగుల వెఱపు జనింపన్" ౧౫౫

వ॥ అని యుధ్యమానులగు నయ్యుభయులపాలికిం జని ౧౫౬

కం॥ "చాలింపుఁడయ్య జగములు కూలక పూర్వంబె మౌనికుంజరు! లాలం,
బేల మహాస్త్రములన్నియు నోలిఁ బ్రయోగించుకొందు రొండొరు లిటులన్"

వ॥ అని వాక్రుచ్చుటయు వసిష్ఠుండిట్లనియె, ౧౫౭

ఆ॥ "ఆత్మరక్షపొంటె నస్త్ర మస్త్రమునఁ బ్రశాంతమగుచునుండె నంతె కాని
గాధినానుఁ జంపఁగాదు నే నస్త్రప్రయోగమాచరించు టో మహాత్మ!" ౧౫౮

కం॥ ఈయన నను దునుమాడని చేయుచునుండెను మహాస్త్రవితతిని నాపై
న్యాయముగాదిది నీకని యీయుపదేశంబు లటనె యుపయోగ్యంబుల్ ౧౬౦
వ॥ అనవుడు బ్రహ్మదేవుండు విశ్వామిత్రుదిక్కు మొగంబై ౧౬౧

కం॥ "విశ్వామిత్ర! వసిష్ఠుని విశ్వంబును నాదుమాటవిని కావుము, వహా
నీశ్వర! దివ్యాస్త్రంబుల శశ్వన్మోక్షణము వలదు, చాలింపు మికన్" ౧౬౨
వ॥ నావుడు విశ్వామిత్రుండు ౧౬౩

ఆ॥ "ఎంతకాలమునకు నీతండు నను బ్రాహ్మణునిగఁ జేయకొనఁడు ఘనుఁడననుచు,
నట్లుగాన మిగుల నాగ్రహముదయించె నితనిమీఁదఁ, జంప నిదియె కతము, ౧౬౪

కం॥ కావున నను బ్రాహ్మణుఁగా వేవేవచియింపుమనుము, వెంటనె నేనున్
గావలెనని యీతనిపైఁ బోవిడిచిన యస్త్రవితతిఁ బోరి వారింతున్" ౧౬౫
వ॥ అనవుడు బ్రహ్మ వసిష్ఠునితో నిట్లనియె, ౧౬౬

కం॥ "అనుము వసిష్ఠా! నీ వీతని బ్రాహ్మణుఁడని మదాజ్ఞదాటక యిపుడే,
అన నితఁడు బ్రాహ్మణుండగు, మనుదు చిరంజీవివగుచు మహిపై నీవున్"
వ॥ అనినవిని వసిష్ఠుండు ౧౬౮

కం॥ "విను నేను క్షత్రవంశజు నన బ్రాహ్మణుఁడని సురేశ! యస్మద్వ్యధమున్
బొనరింపలేఁడు క్షత్రియుఁ, డనుమానముపలవ దేతదర్థము లోనన్ ౧౬౯

ఆ॥ బ్రహ్మతేజమెపుడు పరతేజమున వినాశంబునొందదిద్ది సత్యమనుచుఁ
దెలిసికొనుము మొదలు నలువ! యనంతర మర్హమెదియొ యది సమాచరింపు"
వ॥ అనుటయు నతండు విశ్వామిత్రువంకదిరిగి ౧౭౧

కం॥ "విశ్వామిత్ర మహీదేవేశ్వర! దివ్యాస్త్రసమితి యిటులుంచి యిఁకీ
విశ్వంభరామరుని నని 'శాశ్వాగచ్ఛ' యను, మొట్టె యటు లనకున్నన్"
వ॥ అని పలుకుటయు నతండు ౧౭౩

ఆ॥ "అస్త్రములప్రసక్తి యటువెట్టి నేనింక ఛిద్ర మెదియొ వెదకి శీఘ్రముగను
నీదురాత్ముఁబట్టి యెటులేని వధియింతుఁ, జనుము నీవు నీదుస్థానమునకు" ౧౭౪

—♦ విశ్వామిత్రుండు సరస్వతీనదిని శపించుట ♦—

వ॥ అని వాక్రుచ్చుటయు వల్లభుని చతురాననుండు స్వలోకంబునకుఁ జనియె,
విశ్వామిత్రుండు మశకంబు గజవధంబునకుంబోలె వసిష్ఠవధకై రంధ్రాన్వేషణంబు
సేయుచు నొకనాఁడు స్త్రీరూపిణియగు సరస్వతీనదింబిలిచి ౧౭౫

తే॥ "అవ్వసిష్ఠుఁడు తా భవదంబువులను మున్గునపుడు మహావేగమున్వహించి
  నాదుపాలికిఁగొనితెమ్ము నది! వధింతు, దొరక దంకొకచ్ఛిద్రంబు సరిగ నాకు"

వ॥ అని యిట్లు పలుకుటయుఁ దన్నది తద్వాక్య మంగీకరింపకున్న శపించునని భయపడియు ౧౬౭

ఉ॥ ఏనొనరింపఁజాలను మునీశ! మహామహుఁడైన యాత్మభూ
  సూనున కవ్వసిష్ఠునకుఁ జూచుచుఁజూచుచు ద్రోహ, మెన్న, నీ
  కైన నసహ్య మిద్యది, స్వయంబుగ బ్రహ్మఋషీ! యటంచు నిన్
  దాననె బ్రహ్మదేవుఁడె, ముదంబును జెందఁగరాదె దానితో, ౧౬౮

కం॥ నిను బ్రాహ్మణుఁగాఁ జేర్కొనఁడనికద నీకున్నక్రోధ మాయనమీఁదన్
  జనకుం డనుతర్వాతను దనయుం డనకున్న నేమితలుఁ గరయంగన్, ౧౬౯

ఆ॥ మనసుచేతనేని మహి బ్రాహ్మణుంజంపఁ దలఁచునట్టివాఁడు తప్తకృచ్ఛ
  మనను గాని శుద్ధిసెనయఁడంచని యిట్లు మనువు నుడువఁడొక్కొ మౌనినాథ!

తే॥ బ్రాహ్మణుం బరిమార్చెదఁ బాపమనక యనుచు వాక్కున వచియించునట్టివాఁడు
  సరవిఁ జాంద్రాయణంబును సలుపవలయు నని మహాదేవుఁ డిట్లు వాకొనినవాఁడు,

కం॥ కాన వసిష్ఠవిషయమై నీనుడివినయట్టిదాని నే నొనరింపన్
  జే నెంతమాత్రమైనను, నీనచ్చినవిధమొనర్పు నీవిఁక నార్యా! ౧౭౨

వ॥ అనినవిని విశ్వామిత్రుండు కుపితుండై ౧౭౩

కం॥ "నావాక్య మాదరింపక యీవిధిఁ బ్రత్యుత్తరంబు నిచ్చితిగానన్
  దావకజలమంతయు దుశ్శైవలినీ! రుధిరమగును జను మిటుమీఁదన్" ౧౭౪

వ॥ అని శపియించి సప్తవారాభిమంత్రితంబగు జలంబు తజ్జలంబునం జల్లుటయుఁ బావనంబును శంఖసన్నిభంబును నగు నాసారస్వతోదకంబు రక్తమయంబయ్యె, నంత భూతప్రేతపిశాచంబులు చేరవచ్చి యయ్యది త్రావి యాడుచును బాడుచును నవ్వుచును వసించె, దత్తీరంబునఁ దపముండు తాపసులును బహిర్భూతులగు చండశర్మ ప్రభృతులును లేచి దూరమేగిరి, వసిష్ఠుఁ డర్బుదపర్వతంబునకుఁజనియె, విశ్వామిత్రుండు హాటకేశ్వరంబున కరిగి యాశ్రమంబుగట్టుకొని సృష్టికగణదత్తుండై బ్రహ్మతో స్పర్ధఁ జేయఁదగు దారుణతపంబు సేయంగడంగె" నని చెప్పుటయు ఋషులిట్లనిరి, ౧౭౫

—* సరస్వతీ శాపవిమోచనము *—

కం|| “ సారస్వతనీరంబటు తా రుధిరంబగుచు నెంతకాలమువుండెను ? నే
ధీరుని కారుణ్యమున యథారూపంబయ్యె మరల ? దానిని జెప్పుమా ” ౧౩౬
వ|| అనియిట్లడుగుటయు సూతుండు ౧౩౭
ఆ|| “ పెద్దకాలమట్లు పృథులమౌ తన ప్రవాహంబు రక్తమగుచు రాక్షసాళి
చేతఁ ద్రావఁబడుటఁ జింతించి యాసరస్వతి వసిష్ఠమౌని సవిధమునకు ౧౩౮
వ|| చేరంజని యిట్లనియె, ౧౩౯
మ|| ‘ భవదర్థంబుగ నాకుఁ గౌశికుఁడు శాపంబిచ్చె, నాదంబుయు
ప్రవరుం డొక్కరుఁడేని నాదునదికిన్ రాఁజాలఁ, డప్లోటచేఁ
బ్రవహద్రక్తగ నుండఁజాల, విమలాంభఃపూరఁగావించి మౌ
నివరా ! నీదుకృపార్ద్రదృష్టి సరవిన్ నింపంగదే నాపయిన్, ౧౪౦
కం|| త్రైలోక్యంబు సృజింపఁగ నేలోపము లేకయుండ నెంతయుఁ బెంపన్
గీలెజేఁగి త్రుంప శక్తత నీలో లేకుండలేదు నిజముగఁ దపసీ ! ’ ౧౪౧
వ|| అనియిట్లువచించుటయు నతండు వల్లెయని యర్బుదపర్వతంబునుండి క్రిందికి దిగి సరస్వత్యుత్పత్తిహేతువగు జువ్విమ్రాను సమీపించి సమాధిగతుండై వారుణమంత్రంబుల జపించుచు నీక్షణరంధ్రయుగళంబున నిలాతలంబు నీక్షించుటయు రెండు రంధ్రంబులుచేసికొని యుర్వినుండి యుదకంబు బయలువెడలె, నందు సరస్వత్యుద్భవమూలమగు ప్లక్షవృక్షమూలమందలి రంధ్రంబునుండి వెడలిన వారివేగంబుచే రక్తమంతయుఁ దద్రంధ్రంపుటడుగునంజేరె, రెండవరంధ్రంబునుండి స్వభ్రమంబుగా వెడలిన జలంబు సాభ్రమతియనుపేర వేఱొకనదియయ్యె, నట్లు పిప్పలాదప్రతిష్ఠితంబగు

—* పిప్పలాదజననము *—

కంసారీశ్వరలింగంబు నందున్నయది, తద్దర్శనంబున నొకనాఁటి పాతకంబును నమస్కారంబున నాలునెలల పాతకంబును బూజనంబున సంవత్సరకృతపాతకంబును నశించు” నని వాక్రుచ్చుటయు శౌనకాదులు ౧౪౨
ఆ|| “పిప్పలాదుఁడెవరు ? పితనామమెయ్యది ? యాతఁ డేలనిలిపె నచట లింగ ?
మద్ది యెటుల ఖ్యాతమయ్యెఁ గంసారీశ్వరాఖ్య ? నానతీయుమార్య ! మాకు”
వ|| అని యడుగుటయు వెండియు సూతుండిట్లనియె. ౧౪౪
తే|| ప్రశ్నభారంబు నామీఁదఁ బడియెనిపుడు, పడుదుగాక, సరస్వతీప్రాణనాథు
నంఘ్రిసరసిజములకు సాష్టాంగమెరఁగి చెప్పెదను భూమిసురులార ! వేరివినుఁడు,

వ॥ యాజ్ఞవల్క్యుని చెలియలు కంసారియనునది కుమారబ్రహ్మచారిణియై పావనంబగు నన్నయాశ్రమంబునఁ దపంబుండుచుండుటయు నొకనాఁడు యౌవనవంతుఁడగు నయ్యాజ్ఞవల్క్యువీర్యం బొక్కయప్సరస్త్రీదర్శనంబున స్ఖలించి పరిధానంబు పరిప్లుతంబుగావించె, నంత నతనిచే విడిచి యవలవైవఁబడిన యాకట్టుపుట్టమును బ్రభాతంబున ఋతుస్నాతయగు కంసారి యెఱుంగక మొలకుఁజుట్టుకొని జలకమాడుటయుఁ దద్వీర్యనిక్షిప్తంబగు సలిల మామె భగమధ్యంబునం బ్రవేశించి గర్భహేతువయ్యె, నాగర్భంబు శుక్లపక్షమందలి యుడురాజుంబోలె దినదిన ప్రవర్ధమానమగుటయు నాతపస్విని యుగ్గలంబగు దుఃఖంబున లజ్జితయై గర్భమగుట కాశ్చర్యపడుచు వ్రతచర్యానియమంబున నేరికిం గనంబడక రహస్థలంబునం దాత్మగోపనంబు గావించుకొనియె, నట్లు పదియవమాసంబు ప్రాప్తంబగుటయు నర్ధరాత్రంబునం దర్భకార్కసదృశద్యుతియగు నర్భకుంగని కొలఁదిపాటి వలువంగప్పి మనుష్యసంచారంబులేని యరణ్యంబునకుం గొంపోయి కనులనిండ నీరుగ్రమ్మఁ గరుణంబుగా నేడ్చుచు నొక్కరావిమొదట నాబోట్లైంబెట్టి ౧౯౫

సీ॥ "అశ్వత్థద్రుమ ! విష్ణురూపమగుదీ, వస్వప్న వర్గంబునన్
శశ్వత్కీర్తి గడించి, తండ్రువలనన్ సర్వత్ర పాపాత్మకన్
విశ్వాసోజ్ఝితనైన నాదుకొమరున్ వీక్షించి రక్షింపు, మీ
శశ్వర్థంబుగ నిన్ను నేను మిగులం జేమోడ్చి ప్రార్థించెదన్" ౧౯౬

వ॥ అని యావృక్షరాజంబుక్రిందఁ గంటికిఁ గడవెఁడు నీరంబుగా నేడ్చు తత్తపస్విని నుద్దేశించి ౧౯౭

ఉ॥ "ఏడువకమ్మ వీనికయి, యీనిసు శ్రగఖుఁడౌ నుతధ్యుఁడన్
వాఁడుశపింప భూస్థలికివచ్చి జనించిన దేవమంత్రి, యో
చేడె! శతప్రకారములఁ జెల్వునుగాంచు నథర్వవేదమున్
వీఁడు నవప్రకారముల వే యొనరించి ప్రసిద్ధిఁగాంచెడిన్, ౧౯౮

ఆ॥ పిప్పలద్రుమము పితమహా వీనిచేఁ గాన బ్రతికినంత కాల మితఁడు
పిప్పలాదుఁడన్న పేరును ధరియించి ఖ్యాతిగాంచఁగలఁడు భూతలమున; ౧౯౯

చం॥ పురుషుఁడులేక నాకు నెటు పుత్రుఁడుకల్గెనటంచుఁజాల న
బ్బురపడుచుంటి వీవుమది, బోధయొనర్చెదవిన్ము కారణం,
బెఱుఁగక యువ్మద్రగజుని యొచ్చగువీర్యముచేత సిక్తమై
ధరమను స్నానవస్త్రమును దాలిచి స్నానము సేయ నీ వతన్ ౨౦౦

కం॥ జలములఁగలసి తడిరోజ్జ్వల వీర్యము తావకీనభగముఁజేరన్,
తెలి! ఋతుకాలము నీకది యలమటపడెదేల, కర్త నాత్మజుఁ డంతన్" ౨౦౧
వ॥ అని మేఘనిస్వనంబుతో నాకాశవాణి బయలువెడలుటయును వజ్రపాతోపమంబగు తద్వాక్యంబువిని హాహాకారంబుసేయుచు నాతపస్విని ఛిన్నవృక్షయగు తీఁగ కడుపున భూతలంబున కొరగె, నట్లాకె యచటఁ బడియుండుడు యాజ్ఞవల్క్యుండు శూన్యంబగు స్వాశ్రమంబు వీక్షించి ౨౦౨
కం॥ "ఎక్కడికేగిన యదియో యక్కట! నాయనుఁగుఁజెలియ, లద్దాని వినా యెక్కడిదిఁక నాశ్రమ, మెక్కడిబంధుగులు. సర్వ మిఁక శూన్యమయా"
వ॥ అనివిలపించుటయును నొకతాపసుండిట్లనియె, ౨౦౪
తే॥ "నీకనిష్ఠసహోదరి నిశ్చలత్వమూని పడియున్న యది రావిమ్రానియొద్ద, నేను బ్రత్యక్షముగఁ జూచినాను, గాన వేగముగలేపి తోడ్కొని రాగదయ్య"
వ॥ అని యిట్లువక్కాణించుటయు ససంభ్రమంబుగం దదుక్తస్థలంబునకుఁ బరుగెత్తుకొని పోయి యాయాసపడు ననుజ నవలోకించి చిరకాలము శీతలజలంబుల సేచనం బొనరించి చెవులు మూయ నాయమ కించుక తెలివివచ్చె నంతలోఁ గాత్యాయనియును మైత్రేయియుం జనుదెంచి ౨౦౫
ఆ॥ "సర్పదష్టవగుచు క్షమఁబడిపోయితో సన్నిపాతతాపసహితవైతొ, గ్రహమె సోఁకినదియొ, గట్టిగాఁజెపుమమ్మ యేమివచ్చినదియొ యిపుడువదినె!"
వ॥ అనియడుగుడు భార్యాసహితుండై పజ్జ నిలబడియున్న యన్నం గన్నదై యాకంసారి సిగ్గిలి పలుకనేరక ప్రాణంబులు విడిచెఁ, బదపడి ప్రాణరహితయగుట యెఱింగి బహుకాలంబు పనవిపనవి దహనంబుగావించి నీళ్ళువిడిచి సభార్యుండగు యాజ్ఞవల్క్యుండు స్వాశ్రమంబునకుఁ జనియె. రావిపండ్లరసంబున రక్తంబువెట్టి మెల్ల మెల్లఁ బిల్లండు పెరుఁగుచుండుటయు నొకకాలంబునకుఁ దీర్థయాత్రా తత్పరుండగు నారదుండు మార్గవశంబున నచటికేతెంచి పిప్పలాస్వాదనతత్పరతమై నిర్జనారణ్యమం దేకాకిగా ద్వాదశార్క సమద్యుతిం దనరంగలించు నబ్బాలుంగని యాశ్చర్యపడుచు
తే॥ "సింహశార్దూలయుత వనసీమలోన నొంటిమైనుంటి వెవఁడవీ వోకుమార! తండ్రి యెచ్చటనున్నాఁడు? తల్లి యెచట? ఘోరవనమున మననేమి కారణంబు?"
వ॥ అని యడుగుటయుఁ బిప్పలాదుండు ౨౧౦
సీ॥ "అస్మదుద్భవమున కాదికారణమైన నాదుతండ్రి పవిత్రనామమేమొ
నవమాసములుమోసి ననుఁగాంచినటువంటి జనయిత్రి యెచటికిం జనినయదియొ
పితృమాతృసంబంధి పృథుబంధుసముదాయ మొగి నెవ్వరెచ్చోట నున్నవారొ

యిచటికిం జనుదెంచి యిట్లు ప్రశ్నించుచు హితమతివైన నీ వెవ్వరగుదొ
యెదియూ నేనెఱుంగ, నెట్టులో యిచ్చోట బ్రదుకుచుంటి రావిపండ్లు మెసవి"
యని వచించుటయును నాదేవముని విని జ్ఞానదృష్టి నతని కథయెఱింగి ౨౧౧

ఉ॥ "నాకు సుబోధమైనయది నాయన! నీదుచరిత్రమెల్ల, సు
శ్లోకుఁడు యాజ్ఞవల్క్యముని శుక్రమునుండి తదీయసోదరీ
ప్రాకటగర్భమందుఁబడి భ్రాత యతధ్యుని శాపసత్త్వ భూ
లోకమునన్ జనించిన త్రిలోచనతుల్య గురుండ వీవుచూ, ౨౧౨

కం॥ సురకార్యార్థంబై యిక్కరణిని ధరఁబుట్టితీవు, కావున నీఁక నీ
కరణీయంబు వచించెద, స్థిరమతివై కూరుచుండి తిన్నగ వినుమా, ౨౧౩

కం॥ శతశాఖలు గలయదియై శతకల్పముగాఁగనుండె సరిగ నథర్వం,
బతిగూఢార్థంబగు తచ్ఛ్రుతి సంకుచితం బౌనర్పఁ జూడఁగవలయున్, ౨౧౪

కం॥ తొమ్మిదిశాఖలు మఱి కల్పమ్ములు నైదును నమర్చి బహుసుఖముగ న
ర్థమ్మగు రీతిని సంస్కరణమ్మొనరింపంగదోయి నాయన! వేగన్, ౨౧౫

ఉ॥ నీయమ యాజ్ఞవల్క్య ధరణీసురువీర్యముచేఁ బరిప్లుతం
బై యలరారు వల్వ తన యంగమునందు ధరించి స్నానమున్
జేయ నమోఘవీర్యయుతనీరము యోనినిజేరె, నందునన్
నాయన! యంతనీవు జననంబును గాంచితి, వేమిచెప్పుదున్, ౨౧౬

చం॥ అవమతినైఁపలేక భవదంబ బలాత్కృతిఁ దక్షణంబునం
దవనికిఁ బాసిపోయినది, యయ్యయు మామయు యాజ్ఞవల్క్యుఁడే
యవుచును హాటకేశ్వరమునందు వసించుచునున్నవాఁడు, త
త్సవిధముఁజేరఁబొమ్ము, కడుసాధువతండు, సమాదరించు నిన్, ౨౧౭

కం॥ ఎనిమిదవయేడు నీకిపు, డనఘా! యుపనయనయోగ్యమగునీడిది, త
న్మని యాయుపనయనముఁజేయును, జను, మాలస్యమేలయొనరుచు దింకన్" ౨౧౮

వ॥ అని వాక్రుచ్చుటయుఁ బిప్పలాదుండు సిగ్గుచేఁ దలవంచుకొని కొంత
తడవుండి పదపడి దీనవదనుండై యిట్లనియె. ౨౧౯

ఆ॥ "ఇట్టి చెట్టపుట్టు వేఁబుట్టి మాతృవియోగజనితదుఃఖ మొందుటకును
బ్రాగ్భవమున నేమి పాపంబుఁజేసితి నుడువు, ప్రాణములను విడుచువాఁడ" ౨౨౦

వ॥ అని యడిగిన నారదుండు ౨౨౧

ఆ॥ "పూర్వజన్మమందుఁ బొనరించియుండ వీ వెట్టిపాపము, నింకనేమియనిన
జన్మమునకువచ్చి తనియుండఁ బుట్టితి, వీయవస్థ కదియె హేతువయ్యె" ౨౨౨

వ॥ అనినవిని కనులెఱ్ఱఁజేసి పైకిఁజూచుటయుఁ దద్దృష్టిపాతంబునఁ దత్క్షణమ శనైశ్చరుండు స్వవిమానంబునుండి క్రిందఁబడి జనకునాదేశంబున నధోవక్త్రుండయి యుండె, నంత నారదుండు శనింజూచి ౨౨౩

ఆ॥ "బాల్యభావమునను బడఁద్రోసె నితఁడు నిన్ గాంచ కతనఁగోపగించు మిగుల,
నేను జెప్పినాఁడఁ గానఁ దధోగతిగా నవనిఁబడక యభ్రమంద నిలువు" ౨౨౪

వ॥ అని స్తంభింపఁజేసి బాలుండగు పిప్పలాదు డిట్లనియెంబై ౨౨౫

తే॥ కోపపడకయ్య యీతండు కుగ్రహంబు, తప్ప కష్టమమందున్న దైవతముల
నేని బీడించు, జన్మమందే వసింప నధికపీడాకరుఁడు; ద్వితీయమున నట్లె" ౨౨౬

ఉ॥ ఈతఁడు క్రోధదృష్టి నిను నీక్షణచేసిన భస్మమౌదు, సం
ప్రీతి సుతుండుగల్గెనని వేడివెలుంగగు దేరఁ బుట్టిన
ట్టే తన దృష్టులంబఱపి యెంతయుఁ జర్మపినద్ధమైన త
త్తాతపదంబుజద్వయము దగ్ధమొనర్చె, నఁకేమనన్ వలెన్" ౨౨౭

వ॥ అనినవిని యాబాలకుండు మహాభయంబున నారదుంగూర్చి యిట్లనియె,

ఆ॥ "ఎటుప్రసన్నుఁడగునో యీతండు నాయెడం దెలియఁబలుకుమయ్య దేవమౌని!
ఇంతవాఁడటంచు నెఱుఁగక పడద్రోయఁబడినవాఁడు గగనపథమునుండి" ౨౨౯

వ॥ నావుడు నారదుం డిట్లనియె, ౨౩౦

సీ॥ "స్వకచారమునన యీజగమంతటికిఁ గూడఁ గృతశుభాశుభములౌ ఫేటములును
క్షీరంబు మొదలైన సారవస్తువులచే మానవులం దన్పు ధేనువులును
మంచిచెడ్డల విచారించి భూప్రజలను సరిగ నేలఁగఁజూచు క్ష్మాపతులును
ధర్మ మధర్మంబు దగ నెఱింగి ప్రజాళి బాగోగులరసెడి బ్రాహ్మణులును
బూజ్యమానులగుచుఁ బూజింత్రు, మఱి యవమానితులగుదు నవమానపఱతు,
రందువలన వేగ నరిగి యగ్గింపుము, సుప్రసన్నుఁడగును సూర్యసుతుఁడు" ౨౩౧

వ॥ అని యిట్లు నుడువుటయుఁ బాలకుం డతిభయంబునఁ గేలుమోడ్చి ౨౩౨

కం॥ "దండమునీకు శనైశ్చర! దండము యమసంజ్ఞ! నీకు, దండము సౌరీ!
దండమునీ కోపింగల! దండం బోబభ్రురూప! దండము కృష్ణా! ౨౩౩

ఆ॥ క్రోధసంస్థ! నీకుఁ గోటినమస్కృతుల్, రౌద్రదేహ! నీకు రహిఁ బ్రణామ,
మంతకా! గ్రహింపు మస్మన్నమస్కృతి, మందసంజ్ఞ! యిదె నమస్సునీకు"

వ॥ అని వినుతించుటయు శని యిట్లనియె, ౨౩౫

కం॥ "ఆనందమయ్యె నర్భక! నీనుతివలనం గరంబు, నీహృదయమునన్
దేనిపయి వాంఛయున్నదొ దానిం బ్రార్థింపు మిచ్చెదను శీఘ్రముగన్" ౨౩౬

వ॥ అనవుడుఁ బిప్పలాదుండు ౨౩౭

ఆ॥ "ఈదినంబునుండి యీవు బాలకులకు నెనిమిదేండ్లవఱకు నెట్టిబాధ
గలుగకుండఁజేసి కాపాడవలెఁ జుమీ యస్మదీయసూక్తి యాదరించి, ౨౩౮

కం॥ ఏతత్స్తోత్రము నెవ్వఁడు ప్రాతఃకాలమున లేచి పఠియింపఁగలం
డాతనిఁ బీడింపక సంప్రీతుం జేయంగవలయు మిత్రతనూజా! ౨౩౯

కం॥ భవదీయవాసరంబునఁ దవిలియెవం డర్హరీతిఁ దైలాభ్యంగం
బు విధించుకొనునొ వానికి దివసాష్టక మెట్టివ్యథయుఁ దేవలదు శనీ! ౨౪౦

ఆ॥ ఇనుముచేత నీదుతనువు నేర్పఱిచి కర మథోముఖంబుగాను దాని
నూనెలోన నునిచి దాన స్నానమొనర్చ నిడుములుడిపి లాభమీయవలయు, ౨౪౧

ఆ॥ శని! త్వదీయసార్ధసప్తాబ్దయోగంబు రాఁ ద్వదీయవాసరమ్మునందు
సతిలలోహ మెవఁడు క్ష్మాదేవునకునిచ్చు వాని బాధపెట్టవలదు నీవు, ౨౪౨

కం॥ భవదుద్దేశంబుగఁ దా నెవఁ డర్థిం గృష్ణధేను విడుబాపని, కో
రవిసుత! యర్ధాష్టమ భవదుఃఖం బాతనికిని బాపఁగవలయున్, ౨౪౩

ఆ॥ నల్లవలువఁగట్టి నల్లనిపూలచేఁ బూజ గుగ్గులంపుఁబొగ యమర్చి
నల్లనువ్వులనొ ఘనంబగు జమ్మిపుల్లలనొ వ్రేల్చునతనిఁగలఁచవలదు" ౨౪౪

వ॥ అని కోరుకొనుటయును శనైశ్చరుండు వల్లెయని నారదుని వీడ్కొని స్వస్థానంబునకుఁజనియె, నారదుండు కరుణాన్వితుండై బాలకుం దోడ్కొని చమత్కారపురంబునకరిగి యాజ్ఞవల్క్యునకొప్పఁజెప్పి దివ్యదృష్టిం బొడగాంచిన యతనియాఖ్యానం బఖిలంబును నివేదించి మఱియును ౨౪౫

శా॥ "ఈపిల్లండు త్వదీయవీర్యమునఁ దా నిద్ధాత్రి జన్మించుటన్
నీపుత్రుండు, స్వస్సృప్రజాతుఁడగుటన్ నీమేనయల్లుండు, మి
మ్మేపాపంబును జెంద, దెన్నిదవదే డేతెంచె, నేలాలసిం
పో పుణ్యా! యుపనీతుఁజేయు మితనిన్ యోగ్యత్వముం గాంచెడిన్" ౨౪౬

వ॥ అనిబోధించి యంతర్ధానంబుఁజెందుటయును యాజ్ఞవల్క్యుండు తత్పాపంబు దలంచుకొని శేయుంబవచ్చును దన్నుఁదాఁ దిట్టుకొని విషాదపడుచు శాంతింబొంద నేరక యాపిల్లనియందుఁగల యాయాచిహ్నంబులవలన నాత్మజుంగాఁ దెలిసికొని పోషించుచు నుపనయనంబు గావించె, నంతఁ గొంతకాలంబునకు బ్రహ్మయచటికి స్వయముగా నేతెంచి ౨౪౭

—॰యాజ్ఞవల్క్యుఁడు హాటకేశ్వరమున శివలింగమును స్థాపించుట॰—

క॥ "ఈపిల్లవానింగూరిచి యోపాఖుండ ! నీవు చింతనొందం బనిలే,
దేపాపమెఱుఁగ వీవిట, నైపోయెను దైవశకత నంతయు నిటులన్ " ౨౪౮
వ॥ అని చెప్పుటయు యాజ్ఞవల్క్యుండిట్లనియె, ౨౪౯
తే॥ "అట్టులైనను దేవ ! నా కాత్మశుద్ధిగలుగకున్నది, యేమంచుఁదెలిపికొందుఁ,
గాన నివృత్తి యే దెనిగలిగియున్నఁ, జెప్పుమీ చేసికొనియెద శీఘ్రమేను " ౨౫౦
వ॥ అనియిట్లనుగుటయు బ్రహ్మ మఱియు నిట్లనియె, ౨౫౧
ఆ॥ నీకుఁ జిత్తశుద్ధి నిక్కంబుగా నెటుం గలుగకున్నయెడలఁ దెలియఁబలుకు,
నాలకించిదాని హారలింగముం బ్రతిష్ఠింపు, వేగ క్షయముఁజెందు నఘము, ౨౫౨
చ॥ ఎఱిగియె లే కెఱుంగకయె యెట్టులొ బ్రహ్మవధాంగనావధా
ద్యురుతర పాతకంబులనె యోజనొనర్చినుగాక, యాతఁడే
హారునకు నైదురాల్నిలిపియైనను దేవళముక్ రచింప నా
దురితము లంతమొందు రవితోఁచిన గాఢతమంబుచాడ్పునన్, ౨౫౩
క॥ కలికాలం బేతెంచుడుఁ గలుషములకుఁ జోరఁగ గాక కడుఁ బావనమై
వెలయు నల హాటకేశస్థలిఁ గట్టఁగఁబడెడిగుడికిఁ జాలఫలఁ బా, ౨౫౪
చ॥ కలిసనుదెంచునన్న భయకంపముచేతను నెంతఁదాఁకఁదా
ఫలగహితంబుగాక యిల భాసిలుచుండునొ యంతదాఁక నే
నలఘుతరాధ్వరక్రియల నం దొనరింపఁదలంచుచుంటి, నిం
దులకయి తేఁగనుంటిఁ జని తోడనె పుష్కరతీర్థమాద్విజా ! ౨౫౫
క॥ కలికాలమువచ్చుటయును నలఘుతరంబైన[illegible]ట్టి యా క్షేత్రము గా
కిలఁగల బలుతీర్థములును ఫలరహితములై నశించు బ్రాహ్మణవర్యా ! " ౨౫౬
వ॥ అనియిట్లువాక్రుచ్చి చతుర్వదనుఁ డంతర్ధానంబుఁజెందుటయు యాజ్ఞవ
ల్క్యుఁడా క్షేత్రమహిమయెఱింగి శివలింగముం బ్రతిష్ఠించి ౨౫౭
క॥ "అష్టమినాఁడుఁ జతుర్దశి నిష్టదమగు నాదులింగ మెవ్వఁడు తా సం
తుష్టిగ నభిషేకించునొ నష్టమగును వాఁడొనర్చినయఘములెల్లన్, ౨౫౮
ఆ॥ జననిచెట్టఁబట్టు చండాలుఁడేని యీ యస్మదీయలింగ మధికభక్తి
స్నపనపూర్వకముగ సరిగఁ బూజించుచో శ్లాఘితాఘుఁడగును క్షణములోన,
క॥ ఒకదినమొనరించిన మామకలింగార్చనమువలన మాయును దాఁద
ప్పక యొకపక్షపుఁబాపము, పకత[illegible]క్రియమాణమిట్లు బాగుగ నాచేన్ " ౨౬౦
వ॥ అని మేఘగంభీరనిస్వనంబున వాక్రుచ్చుటయు నాఁటగోలె నాహాటకేశ్వర
క్షేత్రంబున యాజ్ఞవల్క్యేశ్వరుండని యొక దేవుండు విఖ్యాతుండయ్యె, నది[illegible]

— ♦ పిప్పలాదుండు కంసారీశ్వరంబను లింగంబుఁ బ్రతిష్ఠించుట ♦

యుం దిలకించి పిప్పలాదుండు తనతల్లి శుద్ధగాలగుటకుఁగాఁదన్నామంబున లింగం
బును స్థాపించి గర్తాతీర్థసముద్భూతుండును మధ్యగుండును నాహితాగ్నియు గోవ
నాభిధానుండును నగు నొక నాగరబ్రాహ్మణు రావించి ౨౬౦

కం॥ "ఏతన్నగరస్థానము భాతిని దీక్షితుఁడవైతి బ్రాహ్మణ! నీవుక్,
ఖ్యాతాష్టషష్టిగోత్రప్రీతికి నాయకుఁడవగుచుఁ బెంపొందెదిలక్, ౨౬౧

కం॥ వివిధక్రియలందును నోయవనీసుర! యరువదెనిమిదగు గోత్రములుక్
భవదు క్తిమీఁదవర్తిలు రవిశశితారకలు నింగి రాజిలుదాఁకక్, ౨౬౨

కం॥ గోవర్ధనాభిధానా! నీవే తల్లింగమునకు నిచ్చలుఁ బూజల్
గావింపుండని నాగరభూవిబుధులఁగూర్చి బిట్టు బోధింపవలెన్, ౨౬౩

ఆ॥ వృద్ధిఁబొందఁగలదు వేవిధంబుల నీదు వంగసంబు దీనివలనఁజేసి,
క్షయము గాంచు నట్టుసలుపకయున్నచో, లేదు సంశయంబు లేశమిందు, ౨౬౪

కం॥ భవదన్వయసంజాతులు శివలింగంబునుభజించి చేసెడియాయా
వివిధకృతు ల్సిద్ధించినయవియగు దీక్షిత! తదీయమగు ననుకంపన్" ౨౬౫

వ॥ అనివక్కాణించి యతని యంగీకృతిం బడసి మఱియును ౨౬౬

కం॥ "గోవర్ధనాఖ్య! నాగరభూవిబుధులఁ దోడితెమ్ము, పా న్మతిశీఘ్రం,
బావారి కభిమతంబుగ దేవునకుం బేరువెట్టి తృప్తుఁడనగుదున్, ౨౬౭

వ॥ అని తద్ద్వారంబున విచక్షణులును శ్రుతాధ్యయనసంపన్నులును యజ్ఞకర్మ
పరాయణులును నగు నాబ్రాహ్మణులఁ బిలిపించి నమస్కరించి ౨౬౮

కం॥ "మాయమ్మ చచ్చిపోయిన, దాయమ కంసారినాఁగ నలరారెనము,
న్నాయమ నుద్దేశించియె యీయెడ లింగప్రతిష్ఠ యేనొనరిచితిన్, ౨౬౯

తే॥ మీవలనసిద్ధి ఖ్యాతమై మీఱవలయు, యాజ్ఞవల్క్యేశ్వరము నిది యప్పమీఁచ
తుర్దశుల నభిషేకసంతుష్టములయి శ్రీయమొదఁగూర్పఁగల, విది సిద్ధమరయ" ౨౭౦

వ॥ అని పలుకుటయు నాబ్రాహ్మణులెల్లరు నాలింగంబునకుఁ గంసారీశ్వరుండని
పేరు వెట్టి, రేవఁడీపుణ్యోపాఖ్యాన మాదేవునెదుటఁ బఠించు శ్రవణించు వాని మాన
సికపాపంబును బరదారకృత పాపంబును బిప్పలాదోక్తవిధంబున విలయంబుగాంచుఁ,
[illegible]గంబున నీలరుద్ర పారిణరుద్ర భవరుద్రంబులఁ బఠించిన బ్రహ్మహత్యా పరచక్రా
[illegible]వృష్టి భయంబులు నశించు, నథర్వణవేదం బఖిలంబును బఠింప నతిక్షయంబు
[illegible], వానలుగురియు, రాజదోషంబురా నారాజు ధార్మికుండును సర్వలోక
[illegible]ండును ప్రజాపాలనతత్పరుండును నగు, నుపసర్గభయంబు వచ్చినను బిప్పలా
[illegible]ంబున మెలమెల్లఁ దద్దోషంబును వారించు, వేయేల, యేవ్యసనము సంభవించి
[illegible] నగంబున నథర్వణవేద పారాయణంబొనరించుచోఁ ద్వరితంబుగనశించు,

—♦ పద్మావతీ చరిత్ర ♦—

తే॥ అట్లు మానుష్యమైనసిన యబ్ధితనయ నిల్పినటువంటి పంచపిండికయు నచటఁ
జెలఁగుఁ, దద్గౌరి వీక్షణసేయుమాత్ర స్త్రీలు సౌభాగ్యమునుబొంది చెలఁగఁగలరు,

వ॥ సూర్యుండు వృషభరాశిగతుండై యుండ జ్యేష్ఠశుక్లచతుర్దశీతిథిం దత్పంచ
పిండికాగౌర్యపరిభాగంబున రేయుంబవల్లును దోయంబుస్రవించు యంత్రంబుగట్టించు
స్త్రీకిఁ బరమసౌభాగ్యంబు ప్రాప్తించు, గౌరీసంబంధములగు సమస్త వ్రతంబులును
సమస్త దానంబులును గావించిన నెంతఫలంబుగల్గు నంతఫలం బీయంత్రమూలంబున
సిద్ధించుఁ, గావున నాఁడువాండ్రు సౌభాగ్యంబుఁబొందఁ బ్రయత్నపూర్వకంబుగా
జ్యేష్ఠమాసంబున జలయంత్రంబును గట్టించునది, ౨౨౩

సీ॥ తత్త్రితీదములెయ్యైతనరు వ్రతంబుల నెన్ని కావించిన నేమిఫలము,
కాయకష్టము బిట్టుగలిగించునియమంబు లెన్ని గావించిన నేమిఫలము,
చిత్తమేకాగ్రంబుఁజేసి మంత్రజపంబు లెన్ని గావించిన నేమిఫలము,
ఆజ్యాహుతులతోడ నధికమౌ హోమంబు లెన్ని గావించిన నేమిఫలము,
సప్తజన్మములును సౌభాగ్యయుతయౌచు వంధ్యగాకయుండ వారిజాక్షి
జ్యేష్ఠసితచతుర్దశిం గాళిపై జలయంత్ర మునుపవలయు నంతెకాని" ౨౨౪

వ॥ అనవుడు శౌనకాదిమహర్షులు ౨౨౫

కం॥ "గౌరి చతుర్భుజయని భువి సూరిజను ల్చెప్పుచుండ్రు, చూచిన నదియే
తీరునఁ గనఁబడియెడి, నీక నేరీతిం బంచపిండ యీయమ యయ్యెఁ ?" ౨౨౬

వ॥ అని ప్రశ్నించుటయు సూతుండిట్లనియె, ౨౨౭ [గౌరి

తే॥ "ఎపుడు ప్రళయంబుగాఁగల దపుడు పంచపిండమయమగు మెయి దాల్చుచుండు
పరమశక్తి తదీశ్వరి పాఱులార ! నిచ్చలును ముజ్జగంబుల నిలిచియుండు ౨౨౮

వ॥ ఈయమ పృథివ్యాపస్తేజోవాయ్వాకాశంబుల స్వప్వర్థమై రక్షించుఁ
గావునఁ బంచపిండికయగుచుండెఁ, గేవలగౌరీపూజనంబున కన్నఁ బంచపిండికా
గౌరీపూజనంబున వేయురెట్లు ఫల మధికంబు, జ్యేష్ఠమాసంబున ధారాపాత్రం గట్టి
పూజించుటో మఱియు విశేష, మీ విషయమై కాశీరాజభార్యావృత్తాంతరూప
పురాతనేతిహాసంబు విష్ణువు ప్రశ్నించిన లక్ష్మి యిట్లనియె, ౨౨౯

క॥ " కాశీపుర భేదనమున కీశుఁడు జయసేనుఁడనఁగ నెసఁగెను మును, పా
ధీశాలికిఁ బదినూఱుల యాశీవిష వేణులుండి రర్ధాంగులహా ! ౨౩౦

ఆ॥ మద్రదేశమేలు మహిపు విష్వక్సేను నను(గుఁగూఁతు రస్మదంశజాత
పరమసుందరాంగి పద్మావతీనామ్ని పతికిఁ గరము ప్రీతిపాత్రమయ్యె, ౨౩౧

క॥ అనుదిన మా యంగన ప్రొద్దుననే నిద్ర లేచి ప్రాతర్యోగ్యంబగు గం
గను డాయుచుఁ దత్తీరంబునఁ జెలఁగెడి పుట్టమట్టిఁ బ్రోక్షించినరిచి తాఁ ౨౮౩

సీ॥ పంచపిండాత్మిక భగవతి రచియించి పంచమంత్రము లుచ్చరించుకొనుచుఁ
జీనాంబరముగట్టి శ్రీగంధముం బూసి పూలెట్టి సాంబ్రాణి పొగలు వేసి
నానాసుభక్ష్యము ల్నైవేద్యమొనరించి సంగీతముంబాడి చక్కఁ నాడి
దశవర్షలగు విప్రతామరసాక్షుల కాయాయి దానంబు లాదరించి
భూరివాదిత్ర నిస్వనంబులు సెలంగ వెండియును నింటికే తెంచుచుండుటయును
దినమొకింతగఁ బెరిఁగి యాతీఁగఁబోఁడి కగ్గలంబయ్యె సౌభాగ్య మంబుజాక్ష !

క॥ తమకంటె నధిక సౌభాగ్యము గాంచి తదబ్జనయన యలరారుటయుఁ
గ్రమముగ సపత్ను లెల్లరు నమితంబగు దుఃఖమొంది యాత్మలలోనన్ ౨౮౪

మత్తకోకిల॥ పంచపిండభజించి యీదృశభాగ్యముం గడియించెఁదా
నంచుఁగొందఱు మంత్రసత్త్వ నయ్యెనిట్లని కొందఱుం
సంచితంబయినట్టిపుణ్యము చాలనుండుటచేత ని
ట్లంచుఁగొందఱుఁ బల్కుచుం బహుహాయనంబులు చన్నపైన్ ౨౮౫

క॥ భాగీరథీతటంబున నాగుణవతి పంచపిండ నర్చించు నెడన్
దా గుమిగూడినదై యా స్త్రీగణ మటుచనియెఁ గతము తెలిసికొనంగన్, ౨౮౬

చ॥ పనివిను వారినందఱను బాగుగఁజూచి తదబ్జనేత్ర తా
నొనరుచు పూజ నైన మటులుంచి కృతాంజలిపూర్వకంబుగా
వినయవిధేయత ల్సెలఁగ వే యెదురేగి “ యిటేగుదెంచు నా
పని యదియేమి ” యంచుఁ దగు ప్రశ్నమొనర్ప సపత్ను లెల్లరున్ ౨౮౭

క॥ “నీసౌభాగ్యముచేతను మాసౌభాగ్యంబు దహ్యమానంబగుటం
జేసి విషణ్ణులమై ని న్గాసితి మేఁటితోఁప కిటుల నాళీకముఖీ ! ౨౮౮

ఆ॥ అనయమీవు మృణ్మయంబైన పంచపిండను భజించి దీని నెనసినావొ ?
మంత్ర మేదొ జపించి మఱి యిట్టులైతొ ? గోప్యంబు గాకయున్న నది వచింపు ”

క॥ అనుటయుఁ బద్మావతి యిట్లను, “ యీవ్రతమపూర్వమైనయది గోప్యము, వా
కొనఁగూడ దేరికిని, నైనను మీకు వచింతువినుఁడు నళినదళాక్షుల్ ౨౯౦

ఆ॥ గౌరిపూజ నేను గావించుచుండంగ నేగుదెంచినార లీర లిటకు
నదియుఁగాక యాదు రక్కలుఁ జెల్లెండ్రు, నేలయీర్ష్య మీపయినను నాకు,

ఆ॥ నేను బ్రాగ్భవమున మానినీమణులార ! కుసుమసంజ్ఞమైన గొప్పవీటు
వీరసేనుఁడనెడి పేరఁ జెలంగెడి యవరజునకుఁ దనయ, నధికవినయ, ౨౯౧

కం॥ అట్టినను నొక్క వణిజునిపట్టి కిడెను నాదుతండ్రి, పంచాతురముల్
పెట్టెను వారణంబుగ నప్పట్టున మాతల్లి, నాదుభాగ్య మదేమో, ౨౯౩
సీ॥ పెట్టుచు నాకె నక్కుఱిచి "బిడ్డరో! యియ్యవి గౌరిపూజలో
చిట్టుపయోజ్యముల్, మఱియు వీనిఁ బఠించి భజింపకుండ నె
ప్పట్టున నేనియుఁ జలిలపానము సేయకు, తన్మహాత్త నీ
పట్టినపట్టు నెగ్గు" నని బాగుగఁ దత్క్రమమెల్లఁ జెప్పెడుఁ జ ౨౯౪
సీ॥ పెండిలిసేసి నాదుపిత పెన్మిటివెంబడిఁ బంపినాఁడు న,
న్నండజయానలార! యట నత్తకడుంగడు మూఢురాలు, నా
కుండిననోము నోఁచుకొన నొప్పక యేవొ పనుల్విధించు చు
ద్దండతఁజూపఁగం దొడఁగెఁ దజ్జరఠాంగన యేమిచెప్పుదుఁ జ,
ఆ॥ ఆ పెచూడకుండ ననుదినంబే నీళ్లకరిగి నప్పు డచటి బురదమట్టిఁ
బంచపిండికలను బాగుగాఁ గావించి పంచమంత్రకుల సముచితముగ ౨౯౫
తే॥ భక్తిఁ బూజించి మరల నాపంచపిండికలను జెఱువునఁబడవైచి నిలయమునకు
వచ్చుచుండెడిదాన నీవహిని రహిని నట్టు లొకనాన్ని యబ్దంబు లరుగుచుండెను ౨౯౬
తే॥ మండువేసవిలోన నామగఁడు బేరమునకునై దూరదేశంబుఁజనుచు నన్ను
వెంటఁగొంపోయెఁ, బెనుకూపమంటఁజూచి విడిసెను సార్థముగ నొక్కవిపినమందు
కం॥ ఆనూయిచుట్టు నగ్గలమైన బిడా రుంటఁజేసి యువతిల నొకచోఁ
బానీయాకృతిలోడం గానంబడెడి మరుభూమి కడకరిగితి నేఁ జ, ౨౯౭
చం॥ అరిగి నిరాశనై మరలునంతకు నెత్తికిఁ బ్రొద్దువచ్చెఁ, ద
త్కరములు మేనఁబాఱి కడుఁగాఱియ పెట్టెను, గాళ్లు బొబ్బలై
చుఱుకుచుఱుక్కనం బొడువ శోణిపయిం బడిపోతి, లోహ్టశం
బరతృణవర్జితంబయిన బావి నిపాతితుఁడై నృగుండు ముఁ జ ౨౯౮
కం॥ ఇసుమున యజ్ఞంబొనరిచి వెస భక్తిగ్రాహ్యులైన వేలుపులను సం
తసమునఁదేల్చుట మన్మానసమున స్ఫురియించె నేమనంగల దింకఁ జ, ౩౦౦
ఆ॥ అంత నేనుగూడ నైదుదోసిళ్ల సికతమునే మహాశిగాఁగఁజేసి
యైదుమంతరముల నర్చించి ప్రాణము ల్విడిచితిని రయంబ పడఁతులార! ౩౦౧
ఆ॥ ఆవిశేషమున దశార్ణభూనాయకు ననుఁగుబిడ్డనగుచు జననమంది
విదితపూర్వజన్మవృత్తాంతనైతి, నింకేమిచెప్పవలయు నింతకన్న, ౩౦౨
కం॥ వయసున మీకంటెను జిననయిననను సౌభాగ్యమునకు నైతిని బెద, ని
శ్చయమిది, యటుగావున మృణ్మయపిండము లైదొనర్చి మఱిమఱిభక్తిఁ జ ౩౦౩

శా॥ గౌరీభావన నిత్య మర్చనములం గావించుచున్నాను, నా
కీర ల్వ్యాజ్యలుగానఁ జెప్పితిని మీ కీగోప్యవృత్తాంత, మో
నారీరత్నములార! నాదయిన యౌన్నత్యంబు సర్వంబు త
ద్గౌరీదేవి యనుగ్రహో ప్తమచుఁడీ, తథ్యంబు వాక్రుచ్చితిన్ ” ౩౦౪
కం॥ అనియిటు వాక్రుచ్చుటయును వినయము పెనఁగొన నమస్సు విధియించి తదం
గన లా పెత్తోడ నంజలియొనరిచి వెస నిట్టులనిరి యౌవనమాలీ! ౩౦౫
కం॥ “ ఏమంత్రపంచకముచే నామాహేశ్వరి ప్రసన్నయయ్యెనో మాకీ
నామంత్రపంచకంబును బ్రేమను వచియింపుమమ్మ ప్రియమొనగూడన్ ” ౩౦౬
కం॥ నావుడు “ యథేచ్ఛగం దద్దేవిని బ్రార్థింపుఁ ” డనుచుఁ దన్నగ నాప
ద్మావతి మంత్రిము లైదును వేవక్కాణించె ” ననుచు వివరించుటయున్ ౩౦౭
కం॥ “ మును పద్మావతిచేత సమనుష్ఠితంబయి సపత్నులందఱికిని శ్రీ
తిరి జెప్పఁబడిన మంత్రములను జెప్పుము నాకు, వాని లా వెట్టిదియో ” ౩౦౮
వ॥ అని విష్ణుదేవుండు ప్రశ్నింప లక్ష్మీదేవి ౩౦౯
శ్లో॥ “ నమఃపృథివ్యై క్షాంతిశ్చ నమ ఆపోమయే శుభే
తేజస్విని నమ స్తుభ్యం నమ స్తే వాయురూపిణి
ఆకాశరూపసంపన్నే పంచరూపే నమోనమః ” ౩౧౦
వ॥ అనుమంత్రంబు లుచ్చరించి ౩౧౧
తే॥ వీనితోడఁ బద్మావతి తాను బూర్వ మీశ్వరీపూజయొనరించి యితరసతులు
పొందఁగారాని రాజ్యంబు పొంది హాటకేశమున రత్నమయగార నెలమి నిలిపె,
కం॥ ఆగౌరిం గొలిచిన యెలనాగను బెనిమిటి ప్రియంబునం గాంచును దా,
నోగరుడవాహ! మఱియును వేగమ నశియించు దాని వృజినములెల్లన్, ౩౧౩

—• పద్మావతి పంచపిండికం గొల్చి దేవత్వంబు వడయుట •—

కం॥ ఈవిధమునఁ బద్మావతి దేవీపూజనమువలనఁ దీఱని రాజ్య
శ్రీవడసియు సౌభాగ్యము యౌవనముం గలదియయియు ననపత్యతమై ౩౧౪
కం॥ రేయుంబవలును దుఃఖము కాయము దహియింప నుండు కాలమునఁ దప
శ్శ్రీయుతుఁడగు దుర్వాసుం డాయింటికి నేగుదెంచె “ హరహర! ” యనుచున్
ఆ॥ ఏగుదెంచు నతని నీక్షించి తద్భ క్త యెదురునడచి యర్ఘ్యమిచ్చి వేగ
నాసనంబువైచి యందుఁ గూర్చున్నపై స్వాగతంబుజరిపి యధికభక్తి. ౩౧౬
ఆ॥ “నీదు కాళ్ళధూళి నిజశిరోజములచేఁ దుడిచినట్టినాకుఁ దులితుఁడైన
ధన్యతమవిభుండు ధరణీతలంబున మఱియొకండుగలఁడె మౌనినాథ! ౩౧౭

క॥ చెపు మస్మదీయగృహమున కిపు డీవరుదెంచు కార్య మెద్దియొ, యేత
ద్వ్రపుల సమస్తం బిమ్మనునపుడైనను వెనుకదీయ కర్పింతు వెసన్" 3౧౯

క॥ అనియిటు వాక్రుచ్చుటయును "జనవర! నీ యింటిలోనఁ జాతుర్మాస్యం
బును వ్రతికాగ్రహణమును బొనరుతు, శుశ్రూష చేయఁబూనఁగవలయున్"

ఉ॥ అని ముని యాజ్ఞయిచ్చుటయు "నట్లెయొనర్చెద" నంచు నాతఁడ
ప్పుని తన భార్యకున్ నుడువ భక్తిఁ దదంగన బిడ్డ తండ్రికిన్
బొనరుచున ట్లుపాసనము ప్రొద్దును మాపును జేసె మౌనికిన్
దనయెడలం గృపారసము శ్రద్ధజనింపఁగ జీవితేశ్వరా! 3౨౦

శా॥ చాతుర్మాస్య ముగించి యేగునెడఁ దచ్ఛాపాయుధుం డాయమన్
శ్రీతిన్ దగ్గఱఁ జేరఁజీటి "చెపుమీ బిడ్డా! త్వదిష్టంబు" నాఁ
జేతుల్మోడిచి యిట్లనున్, "విను మునిశ్రేష్ఠా! మహారాజ్ఞియన్
ఖ్యాతింగాంచియుఁ బ్రేమమందు మనియున్ సంతానముం గాంచమిన్, 3౨౧

క॥ రేయుంబవలు దహింపఁగఁజేయంబడుచుంటిఁగానఁ జెప్పు మపత్య
శ్రీ యొనగూడు నుపాయం, బోయనఘా! వ్రతమొ నేమమో దానంబో" 3౨౨

చం॥ అనవుడుఁ జాలసేపు తన యాత్మను యోజనచేసి యాతఁడి
ట్లనియెను, "బూర్వజన్మమున నమ్మరో! నీ యవసానకాలమం
దునను బ్రతప్తవాలుకలతోడను గౌరి నొనర్చి కొల్చి, తం
దున నిట దవ్యామానవయి దుఃఖమునందెదు రాజ్యమొందియున్, 3౨౩

క॥ దేవత మనుసంయుక్తిని భావములందుండుఁగాని పాషాణమునన్
దా వసియింపదు, మఱియును బావన మృత్కాష్ఠములను భాసిల దెపుడున్, 3౨౪

తే॥ భక్తిగలభావమున మంత్రబలమునుండి యరుగుదెంచిన యీశ్వరి నరుణకిరణ
తప్తవాలుకలంజేర్చి తద్దఁగొల్చి తందునను నీదుమెయిఁ దాప మధికమయ్యె, 3౨౫

ఆ॥ కాన రత్నమయముగాఁజేసి పంచపిండాఖ్యగౌరి భక్తి పాటకేశ్వ
రమున నిల్పి యంత రవి వృషభగుఁడుగా వారియంత్ర మామెపైని గట్టి, 3౨౬

క॥ రాత్రిందివములు ధారాపాత్రంబుననుండి జలము పైఁబడుకోలఁదిన్
గోత్రాధీశ్వరతనుభవగాత్రంబున శైత్యమొదవుఁ గమలదళాక్షీ! 3౨౭

ఆ॥ అచటఁ జల్లఁబడుదు నట్లె నీదాహంబు శాంతిఁబొందఁగలదు సక్రమముగ,
దాహమాఱ గర్భధారణ మొనరించి ఖ్యాతుఁడైనపుత్రుఁ గాంచఁగలవు" 3౨౮

క॥ అనియిటు వాక్రుచ్చుటయును విని పద్మావతి "మహాత్మ! వితథంబగు నీ
మనుజత్వముతో నాకిఁకఁ బనిలేదు, మదిన్ విరక్తి ప్రభవించెఁ గదున్, 3౨౯

ఆ॥ సకలదేహధారి నికరంబు బ్రదుకును నేటివఱదవంటి దెంచిచూడఁ,
గాన మామకీన మానుషభావంబు తొలఁగువ్రత మెదేని తెలుపుమయ్య" 330

కం॥ అనియడుగుడు దుర్వాసోమునివర్యుఁడు కొంతసేపు ముకుచివరను దృ
ష్టినినిల్పి ధ్యానమొనరిచి మనుజాధిపురాణితోడ మతి యిట్లనియెన్, 331

కం॥ "కలదొకపుణ్యవ్రతమో యలివేణీ! గౌరికద్ది యతితుష్టికరం,
బిల దానిం బొనరించిన యెలనాగలు దేవభావ మెనయుదురోజన్, 332

తే॥ గోమయాఖ్యమహాదేవి గోమయమునఁ జేసి గోలోకమొందిరి స్త్రీలు కొంద,
ఱామహాదేవిఁగావింపు మబ్జవదన! దేవతాభావముం బొంది తేజరిలెదు" 333

కం॥ అనియిటు వక్కాణించుడుఁ గనుగొని మునివర్య "యెట్టి కాలంబున నీ
ఘనవ్రతము చేయఁగావలయును? విధియెది? చెప్పుమయ్య యోఋషి!" యనినన్,

కం॥ దుర్వాసుఁడు పద్మావతి గుర్వనుకంపామతిఁ గనుగొని యిట్లను, "నో
చార్వంగి! దీనినొనరిచి నిర్వృతిగాంచెదరొ స్త్రీలు నీకదివినుతున్, 334

తే॥ భాద్రబహుళతృతీయను భాస్కరోద్భవమునకుం బూర్వమే లేచి పండ్లుదోమి
శ్రద్ధమై గౌరినామము ల్చదువుకొనుచు సలుపవలె నుపవాసంబు జలజనయన!

కం॥ అంత నిశాగమమున నో కాంతా! మృణ్మయములైన గౌరమ్మలునా
ల్గెంతయొ బాగుగ నొనరిచి యంతఃపరిశుద్ధితోడ నర్చింపవలెన్, 336

శ్లో॥ "హిమాచలగృహే జాతా దేవి త్వం శంకరప్రియే
మేనాగర్భసముద్భూతా పూజాం గృహ్ణ నమోస్తు తే" 337

కం॥ అనుమంత్ర ముచ్చరించుచుఁ దనయా! తొలిజామునందుఁ దద్దేవికిఁ బూ
జనమొనరింపఁగవలయును, విను పూజాద్రవ్యములను వినిచెద నింకన్, 338

కం॥ ధూపము కర్పూరంబున, దీపము ఘృతసిక్తరక్తదృఢసూత్రమునన్,
బాపురెయన నొనరిచి జాతీపుష్పాలంకృతిని విధింపఁగవలయున్, 340

కం॥ కుడుములు నైవేద్యంబుగ నిడి యొట్టినివలువఁగట్టి యెంతయు మోదం
బొడగూడ మాదిఫలమున నుడురాజనిభాస్య! యర్ఘ్య మొసఁగఁగవలయున్,

శ్లో॥ "శంకరస్యప్రియే దేవి హిమాచలసుతే శుభే
అర్ఘ్యమేనం మయాదత్తం ప్రతిగృహ్ణ నమోస్తు తే" 342

మ॥ అనుచీమంత్రమ యర్ఘ్యదానమున రోజ్యంబొను గ్రాల్గంటి! యో
ఘనవృత్తంబునఁ బాయపూవులను దద్గౌరీమహాదేవి య

ర్చనముం జేతురో యామహీరుహాపుఁ గాష్ఠంబేచుమీ దంతధా
వనముం జేయఁగ నర్హ్య మావ్రతమునన్ వర్తించునవ్వారికిన్, ౩౪౩

క॥ అర్ఘ్యమునకు నుత్తమగు మాదిఫలము ప్రాశనముఁజేసి యవలి జామునందు
నగరుధూపమునను నొగిగుణకాని వేదనమునను గువలయమునను భక్తి ౩౪౪

శ్లో॥ "వామమర్ధంశరీరస్య యా హరస్యవ్యవస్థితా
సామేపూజాం ప్రగృహ్ణాతు తస్యై దేవ్యైనమోనమః" ౩౪౫

కం॥ అనునీమంత్రముచేత న్ఘనముగఁ బూజించి యర్ధనారీశ్వరయం
చును జెప్పఁబోవు మంత్రింబునఁ గొబ్బెర నర్ఘ్యమిచ్చి భుజియింపవలెన్,

శ్లో॥ "అర్ధనారీశ్వరౌయౌచ సంస్థితౌపరమేశ్వరౌ
అర్ఘ్యమే గృహ్యతాం దేవౌ స్యాతంసర్వసుఖప్రదౌ" ౩౪౬

కం॥ తిగజామున శతపత్రములఁ గడుం గైసేసి గుగ్గిలంపుఁ బొగ లైచ
కెగఁబ్రాఁక ధారికాత్మకమగు నైవేద్యంబుతోడ నధికశ్రద్ధన్ ౩౪౭

శ్లో॥ "ఉమామహేశ్వరౌదేవౌ యౌతౌసృష్టిలయాన్వితౌ
తౌగృహ్ణీతా మిమాంపూజాం మయాదత్తాం ప్రభక్తితః" ౩౪౮

ఆ॥ అనెడిమంతరమున నర్చించి యటుపైని జాజికాయతోడ సరిగనర్ఘ్య
మొసఁగి యదియె తాను మెసవంగవలయుఁజూ మద్రిరాజతనయ ! మహితవినయ!

శ్లో॥ "ఉమామహేశ్వరౌదేవౌ సర్వకామసుఖప్రదౌ
గృహ్ణీతా మర్ఘ్యమేతంమే దయాంకృత్వా మహత్తమాం" ౩౫౧

కం॥ అనునిది త్రిప్రహారార్ఘ్యపు మనువగుఁజూ రాజతనుజ! మఱి నాల్గవజా
మునఁ బంచపిండికాగౌరిని మార్కొవపుష్పములఁ బరిమళ్ళతఁగాఁగన్ ౩౫౨

కం॥ కావించి గ్రంధిరజ మాదేవికిఁ బొగవేసి నేతఁదేలెడి పూరిన్
నైవేద్యంబొనరిచి నిజభావము పరిశుద్ధమగుచు భాసిలుచుండన్ ౩౫౩

శ్లో॥ "పృథివ్యాదీనిభూతాని యానిప్రోక్తానిపంచచ
పంచరూపాణిదేవేశి పూజాంగృహ్ణా నమోస్తుతే" ౩౫౪

కం॥ అనుమంతరమునఁ బూజనమొనరిచి యందుగుఫలంబు నొగి నర్ఘ్యముకై
వినియోగింపఁగవలయును, దనయా ! యదియేఫలంబు దాఁ దినవలయున్, ౩౫౫

శ్లో॥ " పంచభూతమయీదేవీ పంచధా యా వ్యవస్థితా
అర్ఘ్యమేనం మయాదత్తం సా గృహ్ణాతు సురేశ్వరీ " ౩౫౬

కం॥ శౌర్యముగనఁబడ, దితరులభార్యల బలిమిని హరింపఁ బొల్పడి రకటా!
యార్యబ్రాహ్మణవిబుధాచార్యులఁ బూజించుటన్న సరిపడ దెడఁదన్, ౩౮౩
సీ॥ వివిధజాతులచేత వేదముల్చదివించి యర్థార్జనము సేయు నల్పమతులు
కడు నీచుఁడేని కాల్గడిగియిచ్చినదాన నాసక్తిఁగ్రహియించు నర్థలోభు
లాచారమునువీడి యగుపడినదియెల్లఁ దృప్తిమై మెసవెడి తిండిపోతు
లాల నెద్దులఁ బెంచి వ్యవసాయవృత్తిచేఁ గాదెలనింపు నిష్కరుణచిత్తు
లాచమనమేని చేయని యలసులగుచు భూమిసురు లుండుచున్నారు భూతలమున,
వైశ్యజాతులు మొదటికే వసుధలేరు, పాడు కలి వచ్చుకతమునఁ బ్రకృత మిట్లు!
తే॥ శూద్రులే ధర్మకాములు క్షోణినిపుడు, శూద్రులే సుతపస్వులుం జూడఁజూడ,
లోకయాత్రాక్రియలనెల్ల లోపములనుజూపి నవ్వెడివారును శూద్రజనులె, ౩౮౪
కం॥ ధనము వయోయుతమగు స్త్రీజనమును నెవ్వానియింట సౌందర్యంబుగనుం
డునో వానితోనె సఖ్యము పొనరించుచునుండి రిపుడు భూస్థలి మనుజుల్,
తే॥ బ్రహ్మచారులు విధవలుం బారికాంక్షు లాదిగాఁగలవారికే యధిక కామ,
మకట! పైవేషభావలే యరయఁ గాని నీతిబాహ్యంబు లవ్వారి చేతలెల్ల,
కం॥ పాపాక్రాంతంబయి యిప్డీ! ప్రకృతము తీర్థవితతి చెఱుపంబడె, వా
ణీపతి! యవి కలిభయమున వాపోవుచు దెసలకడలు వట్టఁగవలసెన్, ౩౮౭
సీ॥ స్వల్పనీరములైన జలదము లఱచుగా వర్షింపవయ్యె నవ్వసుధలోన,
వృష్టిలోపముచేత వేసినసస్యము ల్పైరుఁగవయ్యెఁ గరంబు పిరివిగాను,
సస్యముల్పైరుఁగమిఁ జాల కాహారంబు సురభులు పాలీయఁజూడవయ్యె,
నిచ్చినపాలలో నెంతయు జిగిలేక కొల్లగా నాజ్యంబు వెళ్ళదయ్యె,
నీవొసంగినట్టి హెచ్చైనవరముచేఁ గలి ప్రవిష్టుఁడగుచుఁ గ్రాలుచుండ
మనుజలోకమెల్ల మలమల మాడిపోయెను బితా! యిటేలయొనరిచితివో, ౩౮౮
మ॥ కలికాలంపుమహత్త్వమేమనుచు వక్కాణింతునీతోడ, యు
గ్మలు లుచ్చాటనవిద్యనేర్చి మిగులన్ గయ్యాళులై భర్తతోఁ
గలహంబాడుచు వందగాంఢ్ర బటువుం గౌఁగిళ్ళలోఁజిక్కి వ
త్తిలుచుం జేయఁగడంగి రత్తబతము ల్దేవేశ! యాలించితే, ౩౯౦
సీ॥ ఏకుటుంబములోను శోకారవాఢ్యమై పెండ్లామువగలవుం బెనఁగులాడె,
యేయగారములోను న్యాయావిశిష్టమై తండ్రికొమాళ్ళకుం దగవులాడె,
యేయింటిముందును నీర్ష్యాసమేతలై యత్తయుం గోడలు మొత్తుకొనుదె,
యేవాడయందును నిహిహీయనం బ్రజల్ చుట్టంబు లాండోరు లొట్టుకొనుదె,
యేబజారునఁ గనుగొన్న నింటివారు జీతగాండ్రును బోరికి సిద్ధనుగుదె,
యేపురంబునఁజూచిన నేలికలును జోరులును బోరులానరింపఁ దారసిలుదె? ౩౯౧

తే॥ ఇంత కాలంబునుండి నే నిటకు రాక యెలఁగుటకు హేతు వేమనితలఁచితావొ,
కలహములఁగంచు మర్త్యలోకమునను౦టి, నెడఁద జిలవుట్టెఁ, గ్రమ్మఱ నడతు నటుకె
కం॥ గులగుల వెట్టెడిఁగడు నిచ్చలు నస్మన్మార్థహృదయ చరణంబుల, నా
గులగుల సురనరహరులకుఁ గలహంబులుగలిగినపుడు క్రమముగ నణఁగుక్ ” ౩౯౩

—• బ్రహ్మ లోకరక్షార్థమై భూతలంబునకుఁ గమలమును వదలుట. •—

వ॥ అనియిట్లువార్ధుచ్యుతుయుఁ బితామహుండు పుష్కరంబుపొంతఁ జింతా
వ్యాకులితేంద్రియుండై

ఉ॥ “ భూమిని మామకీనమగు పుష్కరతీర్థము తప్ప కేత దు
ద్దామకలిప్రభావమునఁ దా లయమందును గాన దాని నే
దో మఱియొక్కచోటఁ గలియుండమిఁజూచి ప్రవేశపెట్టెదక్,
క్షేమముపొంటె నచ్చటికిఁ జేరును దక్కటి యెల్లతీర్థముల్, ౩౯౫

కం॥ కలికాలం బంతయు నిర్మలజలముఁతోడ నచట మని యాతీర్థ
మ్ములు కలిసనుపైఁ దమతమనిలయమ్ములనుండు మరల నిరపాయముగక్ ” ౩౯౬

వ॥ అని హృదయంబున నిశ్చయించుకొని ధ్యానించి కరగతంబగు కమలమును
విలోకించి ౩౯౭

కం॥ “ కలిసొచ్చనట్టి ధాత్రీస్థలమునపం బోయి పడుమ జలజమ ! వేగక్,
లలిఁ బుష్కరతీర్థముఁ దత్థ్సలముగఁజేర్తు నీకు సహవాసముగక్ ” ౩౯౮

వ॥ అనిచెప్పిపంపుటయు నయ్యది మహీతలంబెల్లఁ గ్రుమ్మఱి ౩౯౯

సీ॥ నిరశనవ్రత మెచ్చునియతిమైఁ బూనియు దినమున కొకపూటఁదినియు మఱియు
రెన్నాళ్ళకొకసారి యన్నంబు మెసవియు మూన్నాళ్ళకొకమాఱు భోక్తలయియుఁ
గృచ్ఛచాంద్రాయణకృచ్ఛంబులూనియుఁ బారాకసువ్రతభాక్కులయియు
మాసోపవాసముల్చేసియు నశ్మకుట్టకులయ్యుఁ బర్ణభక్షకతమనియుఁ
బండ్లుదినియు భయముపడక దంతోలూఖలులయియును ద్విజేంద్రు లలఘుతపము
నాచరించుచున్న యాహాటకేశ్వర క్షేత్రసవిధమునకుఁ జేరఁబోయి ౪౦౦

సీ॥ పావన భూదేవపాపఠ్యమానమై మేటిఋత్త్విధ్వను ల్మిన్నుముట్టఁ
దత్త్వవిత్సందోహతంతన్యమానమై శాస్త్రార్థపాఠము ల్సందడింప
శ్రౌతానలత్రయజాజ్వల్యమానమై క్రతుభూమి సంప్రీతిగలుగఁజేయ
దేవాధ్వపర్యంతదేదీప్యమానమై బహుళయూపస్తంభపంక్తి యొంపఁ
బావనంబని యొకచోటఁబడియు లేచి మఱియునొకచోటఁబడి వడి మగుడలేచి
యింకనొకచోటఁబడిగొమ మునీంద్రులార ! పడినకడనెల్ల గుంటలై పరిఢవిల్ల, ౪౦౧

వ॥ ఆకుంటలమూఁడింటను స్ఫటికసన్నిభంబును స్వచ్ఛంబును నగు జలం బూనుటయు జలజాసనుండు స్వయంబుగంజనుదెంచి వేదవేదాంగపారగులగు వివిధ విప్రులచే వేష్టితంబును వ్రతచర్యాపరాయణులగు ననేకతపస్వులచే నాక్రాంతంబును నగు హాటకేశ్వరక్షేత్ర మంతటం గలయ నవలోకించి ౪౦౨

తే॥ "అహాహా ! యీక్షేత్ర మెంతరమ్యము కనంగ, బ్రాహ్మణప్రియ మత్యంతపావనంబు.
గాన విప్రజనాశ్రయంబైనయిచట యజ్ఞ మొకటి యథావిధి నాచరింతు, ౪౦౩

కం॥ ఆ పుష్కరముల మూఁడిటి నీపురికిందెచ్చి వాని నీగోతులలో
నాపూరితముల్సేసెదఁ బాపపుఁ గలిదోష మెల్లఁ బాసెడికొఱకై" ౪౦౪

వ॥ అనినిశ్చయించుకొని ధరాతలంబునఁ గూరుచుండి తడవు ధ్యానించి జ్యేష్ఠ మధ్య కనిష్ఠపుష్కరంబుల మూఁడింటిని రావించి సంతసంబు వెలిపుచ్చుచు ౪౦౫

శా॥ "ఏకత్పుష్కరనామతీర్థములు మూఁ డిచ్చోటికిన్ నేను సం
ప్రీతింగైకొనివచ్చినాఁడఁ గలిదోభీతిన్, జనుల్వచ్చి సు
స్నాతుల్గానిట శ్రద్ధతోడ నెపుడున్ నాశంబులేకుండ వి
ఖ్యాతంబైతగు సిద్ధిఁబొందుదురు మత్కారుణ్యమేపారఁగన్, ౪౦౬

తే॥ ఎవరు కార్తికపూర్ణిమ నిచట శ్రాద్ధమాచరింత్రో సమాహితులగుచువచ్చి
యల గయాశీర్షమందున నాచరించు శ్రాద్ధపుం బుణ్యమును వారు సంతరింత్రు, ౪౦౭

కం॥ ఆం దాద్యంబగుపుష్కరమందునఁ గార్తికిని గృతము యజ్ఞము నాచే,
నందోనరుచు స్నానాదులఁ బొందుదురు శతాధికంపుఁ బుణ్యము మనుజుల్, ౪౦౮

కం॥ వైశాఖపూర్ణిమాతిథి నే శాస్త్రోక్తప్రకార మిఁక రెండవదౌ
నీశుభపుష్కరమునఁ గలినాశమునకుఁ జేసెదను ఘనంబుగఁ గ్రతువుల్" ౪౦౯

—♦ బ్రహ్మ యజ్ఞార్థ ముపకరణంబులం గూర్చుట. ♦—

వ॥ అని వాయుదేవు దక్కు మొగంబై ౪౧౦

సీ॥ "తిమిరహ్రద్ద్వాదశాదిత్యులతోడను శోభిల్లు నష్టవసువులతోడ
రౌద్రమూర్తులయిన రుద్రులతోడను విపులులైన మరుద్గణములతోడఁ
దౌర్యత్రికాఢ్య గంధర్వులతోడను సుకృతులౌ లోకపాలకులతోడ
విద్వద్వరేణ్యులౌ విద్యాధరులతోడ సంసిద్ధులౌ సిద్ధచయముతోడ
ద్రుతముగా బిడౌజుఁ దోడ్కొనిరమ్ము బొమ్మనిల ! యస్మదాజ్ఞ యావధరించి
యారభిష్యమాణ యజ్ఞకర్మంబున బాసటయి వసింపవలయుఁగాన" ౪౧౧

వ॥ అని యానతిచ్చుటయు నతండు హరిహయు నగారంబునకరిగి యంతయు నివేదింప నాయన సర్వగీర్వాణ గణంబులతోడ జనుదెంచి చతుర్ముఖునకు సాష్టాంగ మొరఁగి యేమియాజ్ఞయన నతండిట్లనియె, ౪౧౨

కం॥ "నేను గలికాలభయమునఁ బూనికి సఫలంబుగాఁగఁ బుష్కరములుమూఁ
డానీతంబులు సేసితి, మానుగ వైశాఖి మూఁడు మఖములొనర్తున్, ౪౧౩
ఆ॥ తన్నిమిత్తముగ శతక్రతూ! సంభారములను సిద్ధపఱచవలయు నీవు
పిలువఁబంపు వేదవేదాంగపారగులయి తద్వ్రతులైన యవనిసురుల" ౪౧౪

వ॥ అని యిట్లు సెలవొసంగుటయు శతమఖుండు సవినయంబుగా వల్లెయని సత్వరంబ సంభారంబు లన్నిటిం దెప్పించి యర్హులగు నవనీసురులరావించె, నంతనంబుజాసనుండు యథాశాస్త్రంబుగను నర్హదక్షిణంబుగను యజ్ఞంబులాచరించె" నని యిట్లు వాక్రుచ్చుటయు ఋషులిట్లనిరి, ౪౧౫

~ యజ్ఞప్రారంభము ~

తే॥ "సూత! యాక్షేత్రమందున ధాతచేతఁ గ్రతువుకృతమయ్యెనని యొది కీర్తితంబొ
యది మహాద్భుతమొదవించె, నధ్వరముల నాతఁడేకద యష్టవ్యుఁ డరసిచూడ,
కం॥ యష్టవ్యుఁడైన యేతత్స్రష్టయె యజమానుఁడగుచు జన్నమొనర్పన్
విష్టపముల నాయనకిఁక యష్టవ్యుఁ డెవండొ చెప్పుమ యనఘా! మాకున్, ౪౧౭
సీ॥ ఎవరు ఋత్విజులైరి యీయనప్రత్యక్షమం దధ్వరక్రియ లాచరింప?
నాయగ్రజన్ముల కంబుజాసనుఁడు తా నెయ్యది దక్షిణ యిచ్చినాఁడు?
యజ్ఞముం జేయింప నధ్వర్యుఁ డెవ్వరు? హోతృత్వ మెవ్వరికొసఁగఁబడియె?
నెవ్వఁ డాగ్నీధ్రుండు? నెవ్వాఁడు బ్రహ్మగా సంస్థితుండయ్యెఁ దత్సదమునందు?
నెవ్వ రుద్గాత? యాచార్యుఁ డెవ్వరచట? నబ్బురముగల్గఁజేయు నీ యజ్ఞగాథ
యంతయును సవిస్తరమ్ముగా నానతిమ్ము, వినఁ గుతూహలమయ్యెడి మనమునందు"

వ॥ అని యిట్లు ప్రశ్నించుటయు సూతుండు ౪౧౯

ఆ॥ "నేను మీకుఁగాను నిఖిలమౌ యజ్ఞీయవార్త దెలియఁబఱతు వరుస వినుఁడు,
ఎవరొ తత్సదస్యు లెవ్వరో ఋత్విక్కు లేని దక్షిణార్థ మీయఁబడెనొ, ౪౨౦

వ॥ అవ్విధంబున యజ్ఞకాముండగు నతనిపాలికి నమరనాథుండును నష్టమూర్తిము నఖిలామర్త్యగణసహితంబుగా నరుగుదెంచుటయు మర్త్యధర్మసమాశ్రితులగు గారి విలోకించి వారిజాసనుండు వినయోపేతంబుగం గృతాంజలిపుటుండై ౪౨౧

ఉ॥ "స్వాగతమయ్యెమీకు సురసత్తములార! యనుగ్రహింపుఁ, డీ
బాగగు నాసనంబులకుఁ బై నుపవిష్టులుకండు చక్కఁగా,
యాగములందు మంత్రిముమహాత్తను గష్టముగానువచ్చు మీ
రాగతులైనవారలు స్వయంబుగ, ధన్యుఁడనైతి నేనిఁకన్" ౪౨౨

అని పలుకుటయు దేవత లిట్లనిరి, ౪౨౩

క౦॥ "భవదీయాధ్వరపుంగ్రియ కెవ్వ రేమియొనర్పవలెనో యి మ్మాంశతి, గీ
ర్ధవ! తద్యాథార్థ్యంబును సవిశేషముగా వచింపు, శ్రవణింతు మొగిన్" ౪౨౪

వ॥ అని యిట్లు వచింపుచుయు వెండియు బ్రహ్మదేవుండు ౪౨౫

ఆ॥ "విశ్వకర్మ! నీవు వేవేగఁజని యజ్ఞమంటపము రచింపు మంజులముగ,
యజ్ఞవేదికలును నట్లె పత్నీశాల యమరుపుము మనోజ్ఞమై రహింప, ౪౨౬

సీ॥ ఎటనెద్దివిహితంబొ యటునద్దియుండఁగఁ బృథుకుండము త్రీరిపింపుమయ్య,
గ్రహములు చమసము ల్సహిత మేమఱకుండఁ బాత్రలన్నియు సిద్ధపఱచుమయ్య,
కాష్ఠమయంబైన కడియముల్దగిలించి యూపము ల్నాయించి యుంచుమయ్య,
పాత్రలుంచుట కర్హభంగిగం గుదిరించి పాయులు త్రవ్వింపఁగఁ బూనుమయ్య,
చషకములకయి పదివేలుఁ బయి శతాష్టకంబు నిటికెలఁగాల్పింపఁ గడఁగుమయ్య,
వరహిరణ్మయపురుషునొక్కరు రచించి తెచ్చియిమ్మయ్య నీవయ్య దేవశిల్పి!

సీ॥ సురగురూ! పదియాఱుగురు ఋత్విజుల నీవ యార్జింపు, మన్యుల కది యశక్య,
యమరనాయక! శ్రాంతులై వచ్చు ద్విజుల కీ వంగమర్దన సేయు మధికభక్తి,
నరవాహనా! దక్షిణల నిచ్చుపని నీది తిలకించి యొపుడెద్ది దేయమగునొ,
హరి! నీవు బాగోగులరయుచుండుము సదా క్రియమాణమౌ ప్రతికృత్యమునను,
లోకపాలురార! మీరు సుకృత్యముల్ దెసలు భూతవితతి తిరుగకుండ,
నెవరి కెది ప్రియంబొ యెఱిఁగి యజ్ఞేశ్వరా! యొసఁగుచుండు ధనమొ వసనములనొ

క॥ వసురుద్రాదిత్యమరుద్వసరంబులతోడఁగూడి విశ్వేదేవుల్!
మెసవఁజనుదెంచుజనులకు విసువక వడ్డించి తృప్తిపెట్టుఁడు మీరల్" ౪౨౯

వ॥ అని యాదేశించుచుండ ససంభ్రమంబుగా విశ్వకర్మసనుదెంచి ౪౩౦

ఆ॥ "సవనమంటపంబు సంసిద్ధమైనది యంచ తేజి నెక్కియాడు రాత!
యన్యభవగువీరితాఖిలపరికరమ్ములును సిద్ధమయ్యె లలితముగను" ౪౩౧

వ॥ అనిచెప్పుచుండ బృహస్పతి యరుగుదెంచి ౪౩౨

కం॥ "దేవా! పదియాఱ్గురుభూదేవతలను దోడితెచ్చితిని, వారలదౌ
ప్రావీణ్యంపుఁబరీక్షం గావించి వరింపు యజ్ఞకర్మంబునకున్" ౪౩౩

వ॥ అనిపలుకుటయు బ్రహ్మ స్వయంబుగా వారిం బరీక్షించి ఋత్విక్త్వంబున
నియోగించి యర్హణంబుగావించె" నని వక్కాణించుటయు ఋషులిట్లనిరి. ౪౩౪

ఆ॥ "ఎవరి కేమి కార్య మేర్పాటుచేసెనో యా సరోజయోని యధ్వరమున
వారివాని పేళ్ళు వరుసఁగాఁగీర్తింపు రోమహర్షణీ! కరంబు ప్రేమ" ౪౩౫

వ॥ అని ప్రశ్నించుటయు వెండియు సూతుండు ౪౩౬

సీ॥ "భృగునకు హౌత్రంబుఁ బ్రీతి గావించి త్త్వము గాలవాహ్వయమునికి నొసఁగె,
మైత్రావరుణసంజ్ఞ మఱిఁ జ్యవనుం జేసె, సలిపెనచ్ఛావాకు లలి నురిచి,

నధ్వర్యుఁగావించె నల పులస్త్యమునీంద్రు, నత్రిఁ బ్రస్తోతగా నాచరించె,
నొనరించె నున్నేత నోజ సనాతను, రహి నుంచె నేష్టగా రైభ్యమునిని,
బ్రాహ్మణాచ్ఛంసి గర్గుండు, బ్రహ్మ నారదుఁడు, భరద్వాజుఁ డాగ్నీధ్రుఁ, డడుగ నేల
మనపరాశరసూనుండె మాన్యులార! తాతయజ్ఞంబునం దాను హోతయయ్యె, ౪౩౭
౦॥ జడదారులార! శాండిల్యుఁడు దాఁ బ్రతిహర్తయుచటు, సుగ్రావ్త్రత్వం
బిడె గోభిలాఖ్యముని, కాతఁడు సామమునందుఁ జాల దక్షుం డరయన్, ౪౩౮
॥ కౌథుమాభిధానముఁడు దాఁ బ్రస్తోత యజ్ఞభవుఁడుజరుఫు సధ్వరమున,
నంగిర స్తపస్వి యచట సుబ్రహ్మణ్యుఁడైనవాఁడు పుణ్యమానులార! ౪౩౯
వ॥ యజ్ఞసిద్ధిహొంతె నాబుత్విజులఁ జతుర్ముఖుండు సవినయంబుగా వస్త్రా
ర్ణశోభితులం గావించి గృహోక్తవిధానంబునం బూజించి ౪౪౦
॥ "ధరణిసురులార! వీఁడు మీశరణుఁజొచ్చుచున్న వాఁడు ప్రసాదింపుఁ డూర్జితముగ
యజ్ఞదీక్షం బ్రవేశింప నాజ్ఞయిచ్చి వెసఁ గృతార్థునిజేయుఁడీ వేడుకొందు" ౪౪౧

— శ్రీ బ్రహ్మ నాగర బ్రాహ్మణులకు వరమిచ్చుట —

వ॥ అనియిట్లు దీక్షారంభంబుఁ జేయనుండుట యు నాగరబ్రాహ్మణులెల్లరును
గ్రాత్తగసముద్భవుండగు మధ్యగుం బిలిచి ౪౪౨
గ॥ "ఓరీ మధ్యగ! నీవుపోయి ద్విజన్ముల్యచ్ఛని దుర్మతియై
నా రాజీవభవున్ గురించి చెపు మీవ్యాహార, మహ్యుద్భవం
బారంభించు సుపూరితంబయినపై వర్జించి యీ క్షేత్రమున్
గౌరీనాథుఁడు మాదుపూర్వికులకుం గా నిచ్చెఁ బూర్వంబునన్, ౪౪౩
సీ॥ నాటన్మొదలుగురబ్జజు క్షేటకైరి యరయ నిది మాకుఁ గైవసమైనదాది,
ధిక్కరించియొటుంగ రం దొక్కరేని నినువినా మమ్ము నోర్క్రూర! నీతిదూర!
తే॥ నాగరద్విజులకు వెలిగాఁగ నిచట యజ్ఞయాగములంజేయువతఁడు వధ్యుఁ,
డందువలనిఫలం బాతఁ డొందఁజాలఁ, డిటుల నీ క్షేత్రమిదు నాఁడె యీశుఁడనియె,
తే॥ కాన నిటుజన్నమొనరింపఁబూనెదేని నాగరులఁబిల్చి కావింపు బాగుగాను,
లేనిచో యజ్ఞఫలమును లేశమేని పడయఁజాలవు ధర వారు బ్రదికియుండ" ౪౪౪
వ॥ అని వాక్రుచ్చుటయు నమ్మధ్యగుండు యజ్ఞమంటపమ్మునకు దూరమ్ముగా
బ్రాహ్మణపరివారితుండైయున్న బ్రహ్మపాలికింజని నాగరోక్తంబు వక్కాణింప
మానుమభావవిశిష్టుఁడైన యన్నలువ సాంత్వపూర్వకంబుగా నతని కిట్లనియె, ౪౪౫
తే॥ "మధ్యగా! నీవునొడివినమాట నిజమె కాని యిటుచేయవలెనన్న కాంతుఁగాక
పొరపడి వరించినాఁడను బూర్వ మఖిలబుత్విజులఁ గాన నేనింక నేమిసేతు,

కం॥ కావున నీస్థానమునకు రావింపుము పోయి నాగరబ్రాహ్మణులన్,
నే వారినెల్లఁ గొని పోవుదు మఖమంతు పమ్మపొంతక వేగన్"
వ॥ అనవుడు మధ్యగుఁడు
తే॥ "శివుఁ దేవత్వమునకీడి యిపుడు మనుజభావముం బొందియున్నాఁడ వోవి
యట్టి సామాన్యుఁడైన నీయంతికమున కేగతిం దద్విజాగ్రణు లోర్వఁగలారు!
కం॥ ఆవులు పశువులలోపల నేవిధమున శ్రైష్ఠ్యము వహించెనో జగమం
దావిధమున నాగరులకు క్ష్మావిబుధసమూహమందు శ్రైష్ఠ్యముగలిగెన్,
ఆ॥ అట్లు గాన నీవు యజ్ఞసంప్రాప్తికై చిత్తమందు వాంఛ సేయుదేని
రాణవెలయు నాగరబ్రాహ్మణులయనుగ్రహము వడయుమెమ్మ కమలజన్మ
వ॥ అనినవిని ధాత భీతుండై ఋత్విక్సహితంబుగాఁ దత్కల్పితనాగర బ్ర
సన్నిధానంబున కరిగి సవినయంబుగా సాష్టాంగపడి కరములు జోడించి
శా॥ "ఏతత్క్షేత్రమునందు మీకు వెలిగా నేకర్మముం జేసినన్
ఖ్యాతిం జెందక వ్యర్థమౌట మదికిన్ జ్ఞాతంబె, కానీ సమా
సీతం బిందుఁ ద్రిపుష్కరంబు, లవియే నిక్షేపమూల్గాను సం
ప్రీతిం గైకొని స్వీయతీర్థములుగం బ్రేమింపుఁడీ నాగరుల్ !
శా॥ మీ యాధిక్యమెఱుంగ కర్త్విజులు సంప్రీతిన్ సురాచార్యచే
నేయానీతులు, గాన నైంచి క్రతువున్ వీరే సమాసీనులై
చేయింపన్ వెలవిండు, గండు, కలిసంసిద్ధించినస్థేనియున్
నా యీ తీర్థము త్వత్కృతాఘములఁ జెండాడన్ సమర్థంబగున్"
వ॥ అని ప్రార్థించుటయు నాగరబ్రాహ్మణు లిట్లనిరి,
కం॥ "నాగరులకు బాహ్యముగా నీగతి మఖ మీవు సేసెదేని క్రమముగా
సాగింతురు వెరమరలును, బాగుగఁ గావింత్రు భూమిపాలురుగూడన్,
తే॥ విన నగుఁగాక నేనిది యాచరింపకుండ నుండనటంచని మొండిసలిచి
మమ్ములం జిన్నపుచ్చక మానవేని తరలు మాయొద్దనుండి యేతత్క్షణంబ"
వ॥ కావునఁ జతురాననుండిట్లనియె,
తే॥ "ఏతదాదిగాఁగ నిచ్చోట నాగరబ్రాహ్మణాగ్రణులకు బాహ్యయుగను
శ్రాద్ధమో మఖంబో సలుపుచో నది వృథాయగును గాని ప్రాప్యమును ప
కం॥ నాగరు లేతత్క్షేత్రము బాగుగ లేదనుచు నెటకో పనివిని శ్రద్ధన్
గానుతా కావించినఁ గాఁగల వయ్యవియు వ్యర్థకార్యము లింకన్,
తే॥ ఇట్లు మర్యాదచేసితి నేనుగానఁ గరుణయుంచి మదీయయజ్ఞమున కాజ్ఞ
యిడరు భూదైవతములార ! యిపుడపోయి సక్రమంబుగ దాని సుపక్రమిం

— నారదుఁడు సావిత్రిందోడ్కొనిరా బ్రహ్మలోకంబున కేగుట —

వ॥ అని వాగీశుండు వాక్రుచ్చి సంతుష్టులైన నాగరబ్రాహ్మణుల యాజ్ఞం గైకొని వృతులైన విప్రుల ద్వారంబున యజ్ఞంబొనర్ప యత్నించుటయు విశ్వకర్మవిశ్వేపి నాగరానుమతంబున మస్తకమండనంబు గావించెఁ, బదపడి బ్రహ్మదేవుండు వాద్యమాన వాద్యంబులను గీయమాన గీతమ్ములను బఠ్యమాన వేదంబులను శ్రవణించుచు ససంతోషంబు గానుండి పులస్త్యుఁ డరణిం బట్టుకొని పత్నీ పత్నీయని బహువారంబులు పలుకుటయు దారం దోడితెమ్మని నారదునకు సంజ్ఞ చేసె, నతఁడరిగి సమరప్రియుండగుటం సావిత్రికిఁ జతుర్ముఖునితో భేదంబు గలిగించువాఁడై ౪౬౪

కం. "నను నాజనకుఁడు నీకడ కనిపినవాఁ డోమరేశి! యాయన నీతో డనుగూడి యజ్ఞమంటపమునకుం జనవలయునంటు, మూర్తము వెట్టెన్, ౪౬౫

ఉ. ఒక్కత వేగి యెట్టులటు నుండెదవమ్మ యనాథవోలెనీ,
వక్కమలాశచీముఖసురాంగనలం బిలిపింపు, చుట్టునన్
గ్రిక్కిరియంగనుండి కడుఁ గీర్తనసేయఁగ వారలేగుదె
మ్మక్కడికిన్ విలాసముగ నధ్వరశాల యలంకరింపఁగన్" ౪౬౬

వ॥ అనిచెప్పి తండ్రిపాలికింజని ౪౬౭

ఆ. "జనక! నేను నాదుజనయిత్రిపాలికిం జేరమెత్తిపోయి పిలిచివాఁడఁ,
గాని కూరుచున్న కడనుండియేని యా కలభయాన తాను గదలదయ్యె" ౪౬౮

వ. అనినవిని యాత్మభువుండు పులస్త్యదిక్కుమొగంబై ౪౬౯

ఉ. "పొమ్ము కుమారనీవు, మతిపోయిన మాయమఁ దోడితెమ్ము, సో
మమ్ముభరమ్ముచేనణఁగు మత్పిరముం దిలకిమ్ము, యజ్ఞకా
ర్యమ్మునవేళ దాఁటఁగల, దాచరణీయము మంటపప్రవే
శమ్ము, ముహూర్తమెంతయును సన్నిహితంబయియున్న దారయన్" ౪౭౦

వ. అనినవిని యమ్ముని యతిత్వరితగతిం జని యాటపాటలయం దమర కర్తలైయున్న యమ్మంగని ౪౭౧

శా. "దేవీ! నీవు విచారశూన్యవయి యీతీరుంట యుక్తంబె? యా
దేవజ్యేష్ఠుఁడు సోమభారమున నార్తిం జెందుచున్నాఁడు, నీ
యావత్కార్యము లట్టెపెట్టి యరుదెమ్మవ్వేటి, కయ్యజ్ఞకా
లావస్థవ్యముహూర్త మిప్పటికి స్వల్పంబౌచు శేషించెడిన్" ౪౭౨

వ॥ అని పలుకుటయు సావిత్రి యిట్లనియె, ౪౭౩

కం. "నాయన ! మానాయన నారాయణముఖసకలనిర్జరప్రవరయూథుం
డై యుండ నే నొకర్తను రా యోగ్యమె యిఁదవోలె రాణచెడంగన్, ౪౬౪
ఆ. కాన నొక ముహూర్తకాలంబు సుత ! నిరీక్షించుచుండుమనుచుఁ జెప్పుమరిగి
యింతలోనె గౌరి యిందిర యింద్రాణి మెరసురాంగనలును నరుగుదెంతు, ౪౬౫
ఆ. వారితోడఁగూడి వచ్చెద నేను దద్యజ్ఞమంటపమున కర్హభంగి,
నపుడె గంధవాహు నాస్త్రీలఁ దోడితేఁ బనిచియున్నదాన ననఁగుఁదనయ ! "

వ॥ అని యిట్లు వచించుటయు నతం డతిత్వరితగతింజని సోమభార్గార్దితుండగు
సురజ్యేష్ఠుంగని ౪౬౬

శా. "రా దేమందుఁబితా ! మదంబ, గృహకార్యవ్యగ్రియైయున్న, ద
న్మాదంబెత్తెనొయేమొ, దేవవనితామధ్యస్థయై వత్తునం
చేదో వాక్యము చెప్పిపుచ్చినది, యం దీక్షింప నాస్త్రీలలో
లే దొక్కర్తయు, నెప్డువచ్చెదరొయాలేమ లుదరూహ్యంబగున్, ౪౬౮
కం. ఇయ్యది యున్నపరిస్థితి, యయ్యా ! తెలిసికొని దీని నాచరణీయం
బెయ్యదొ యోజింపుముమది, నయ్యెం గాలాత్యయంబు యజ్ఞంబునకున్"

వ॥ అనిన విని బ్రహ్మదేవుండు సమీపస్థుఁడగు శక్రుదిక్కుమొగంబై ౪౭౦

~ బ్రహ్మ యింద్రుని గన్యాన్వేషణమునకుఁ బంపుట ~

తే. "హరిహయా ! విను సావిత్రి యరుగుదేర దెంతయును బుద్ధిశూన్యయై యిప్పుడిచటి
కట్టిభార్య బలాత్కృతిఁ బట్టితెచ్చి జన్నమొనరింప నేనింక సమ్మతింప, ౪౭౧
కం. శాలాప్రవేశసముచిత కాలాత్యయ మించుకేని కాకుండఁగనే
మేలైన యనుద్వాహితబాలికఁ గొనితెమ్మొకర్తఁ బనివిని మఘవా ! " ౪౭౨

వ॥ అనినవిని శక్రుండు సమన్వేషించుచుం బోవువాఁడు ౪౭౩

సీ. గరిమ షోడశకళాపరిపూర్ణుఁడౌ నిశాకరుఁ బోల్పఁదగు నెమ్మొగంబుతోడ
నాకర్ణదీర్ఘంబులై చెల్వుమీఱుచుఁ గలువ రేకుల గేరు కనులతోడ
సాముద్రికాఖ్య సచ్ఛాస్త్రసమ్మతమైన కమనీయతమ లక్షణములతోడఁ
బ్రాయంపురాక బల్బాగుగాసూచించు స్తనపురోగాంగసౌష్ఠవముతోడఁ
దక్రఘటమొండు లీలమైఁ దలధరించి యరుగుదెంచెడి గోపకన్యక నొకర్తఁ
గాంచి "యెవ్వర ? వెవరు నీకన్నతండ్రి ? యయ్యెనా లేద పెండ్లి" యంచడుగు
[టయును
తే. "మంగళమునీకు దేవ ! నేమజ్జిగమ్మకొనుటకై యేగుదెంచిన గొల్లపిల్లఁ,
గావలసియున్నచో నీకుఁ గాని కొంకుమంతచొప్పునఁ బోసెద, మూల్యమిమ్ము"

—♦ ఇందుమీఁదు గోపకన్యకం బరిశుద్ధఁ జేయుట ♦—

వ॥ అనినవిని యింద్రుండు దాని గోపికఁగాఁ దలంచి రమ్మురమ్మని రయమ్మునఁ దచ్చిరమ్మునఁగల తక్రఘటమ్ము భూస్థలమ్మునను డొల్లనేసి యేడుచుచున్నను విడువక గోవక్త్రంబునఁ బ్రవేశపెట్టి గుహ్యామార్గంబున గుంజివైచి జ్యేష్ఠకుండస్థ శుద్ధజలంబుల జలకమాడించి పరిశుద్ధంగావించి చలువవలువగట్టించి సంతసించుచు సకలదేవతాసహితంబుగం జదురుదీర్చికూరుచున్న చతురాస్యసవిధమునకుఁ బట్టుకొని పోయి ౪౮౬

ఉ. "సర్వసులక్షణాఢ్యయయి చక్కనిచుక్కనఁ దేజరిల్లు నీ
పార్వతిశర్వరీణముఖి వివాహము గానిడి, తక్రమమ్ముకొం
చుర్విఁ జరింప గొల్లదని యొయ్యన గోముఖమందుఁ ద్రోసి బి
ట్టార్వ గుదప్రదేశమున నాగతఁజేసితి వెండి శుద్ధగాన్" ౪౮౭

వ॥ అని చెప్పుటయుఁ వాసుదేవుం డిట్లనియె ౪౮౮

ఆ. గోవులయును భూమిదేవులయును గులం బొకడె ద్విప్రకార మొందె జగతి
మంత్రసమితి యొకట మఱియొక్కచో హవిర్వితతి యుండి బిట్టు వెలయుచుండ.

కం. గోగర్భంబుననుండి సమాగతయగు నీపె బ్రాహ్మణాన్వయభవయే
యాగాఁగానఁ బెండ్లియాడుము యాగారంభార్హ కాల మరుదేరకమున్" ౪౯౦

వ. రుద్రుండిట్లనియె, ౪౯౧

ఆ. "విను గవీముఖప్రవిష్టయై పశ్చిమద్వారమునను మగుడబయలువెడలు
కతన నీదుపత్ని గాయత్రియను పేరఁ బూజనీయయగును భూతలమున" ౪౯౨

వ. అనవుడు బ్రహ్మ బ్రాహ్మణులదిక్కు మొగంబై ౪౯౩

తే "గోపకన్యకయయ్యె నీగోల తాను బ్రాహ్మణశ్రేష్ఠయగు టెట్లొ బాగుగా వి
మర్శనముఁజేసి చెపుఁడయ్య మఱియుమీరు బ్రాహ్మణోత్తములార! మీభావమేమొ

వ. నావుడు బ్రాహ్మణులిట్లనిరి, ౪౯౫

ఆ. "గోపభావమెడలి యీపెతా బ్రాహ్మణశ్రేష్ఠయయ్యె, మేముఁజెప్పినార
మట్లుగాన నింక నాలసింపక నీవు పెండ్లియాడుమయ్య ప్రీతిధాత" ౪౯౬

వ. అని యిట్లందఱు నంగీకరించుటయు బ్రహ్మ యాయమ పాణిగ్రహణంబు గావించెఁ, బరమపవిత్రయై యమ్మహాదేవి సోమమ్ము దలఁదాల్చె, నిట్లుచతురాననుండు గాయత్రిని భార్యఁగాఁబడసి పరమసంతోషంబునఁ బయనంబై యజ్ఞమంటపంబుఁ బ్రవేశించె, గాయత్రియు గోపభావంబువదలి యాఁదల నరణిం బెట్టుకొని వాద్యంబులు వాయింపఁబడ గంధర్వగానంబులు గావింపఁబడ వేదఘోషంబులు వియత్పథంబుముట్ట

సర్వదేవద్విజోపేతుఁడగు చతుర్ముఖునితోడ నడచె, నంత విశ్వకర్మ యేతెంచి విధాతకుఁ గేశనిర్వపణంబును గాయత్రికి నఖనికృంతనంబును గావించెఁ, బులస్త్యుఁ డౌదుంబరదండంబును శృంగసహితకృష్ణాజినంబును జేతికిచ్చె, మౌంజీమయంబగు మేఖలచేఁ గటిం గైసేసి మౌనధారిణియగు గాయత్రితో నజుండు యజ్ఞశాలం బ్రవేశించి పరిశిష్టంబు జరుపుచుండఁ బ్రవర్గ్యసమయంబున దిగంబరుండొకఁడు కపాలపాణియై నిషేధింపఁ బడుచును సదస్సునం జొచ్చి గంతులువేయఁ గడంగుటయు సదస్యులు ౪౯౭

ఉ. " ఎచ్చటినుండివచ్చితిర యీ వికృతాకృతితోడ మూఢ ! నీ
చొచ్చుట కీ మఖీయమగు క్షోణి యనర్హము, వెళ్ళిపొమ్మువే,
వచ్చునొప మబ్జభవవాసవముఖ్యసురాళికిన్ ద్విజుల్
కచ్చెఁ గాలుద్రవ్వి నినుఁ గట్టెలతోడను గొట్టి నెట్టెదర్ " ౪౯౮

వ. అని యదలించుటయు వాఁడిట్లనియె, ౪౯౯

ఉ. "అయ్యెడు బ్రహ్మయజ్ఞమని యత్యధికంబగు దూరమందునన్
నెయ్యురు చెప్ప రోయుచును నేనరుదెంచితి నన్నచింతనిం,
దయ్యయొ ! తిట్టఁబూనితిరి, యంధదరిద్రవినీచు లెంతయున్
సెయ్యయు నన్నముం దిని గణించినయజ్ఞమె యజ్ఞమయ్యెడిన్, ౫౦౦

కం. అన్నసమృద్ధము కానిది జన్నమె కాదరయ, మఱియు సంతుష్టియమునకున్
దెన్నది, యిద్దానికేఁగా నున్నది శాస్త్రప్రమాణ, మొగివినుఁ డీరల్ ! ౫౦౧

శ్లో. అన్నహీనో దహేద్రాష్ట్రం, మంత్రహీనస్తు ఋత్విజః,
యాజ్ఞికం దక్షిణాహీనో, నాస్తి యజ్ఞసమో రిపుః "

వ. అని యిట్లనోడువుటయు బ్రాహ్మణులు ౫౦౩

ఉ. "అన్నముఁగూర్చి నీవిటుల నాగతుఁడౌటయె నిక్కమైనచో
నున్నదిపొమ్ము సత్ర, మట నొక్కమొగిన్ భుజియించుచున్న వా
రన్నముఁ దాపసుల్ కృపణు లంధులు దీనులు, విత్తవస్త్రసం
పన్నతఁగోరినన్ ధనదుపాల లభించును దానశాలలోన్, ౫౦౪

తే. అంతియేకాని యేలోప మరయ లేని బ్రహ్మయజ్ఞంబు దూషించి పాతకంబు
మూటగట్టుకొనంబోకు మూర్ఖ ! నీవు, పొగడఁదగినది యిది, భూరిపుణ్యదంబు "

—§ దిగంబరుఁడు యజ్ఞమంటపమునఁ గపాలంబు వైచుట §—

వ. అనినవిని యతండు కపాలంబు నేలంబడవైచి దీపంబువోలె నంతర్ధానముగుటయు ౫౦౫

కం. సదమున వైవంబడి యిట్లెదురఁగ నుండం గపాల మింక నెప్పగిదిన్
గుదురును యజ్ఞక్రియ, లియ్యది యవలకుఁ ద్రోయ నెవరు నగుడ రకటా!" ౫౦౭

వ॥ అని సదస్యు లొకపురుషుని బహుభంగులం బ్రేరేచుటయు వాఁడు దండంబున దాని నవలఁ ద్రోయుటయే తడవుగా నట్టిదె మఱియొక్కతలపుఱ్ఱె యచటఁ గనంబడియె, నదియును దీసివేయఁబడుడు నింకొకటి సిద్ధమయ్యె, నిట్లు నూఱులు వేలు లక్షలు కోట్లు వచ్చి యజ్ఞవాటమంతయు వ్యాపింప యజ్ఞకర్మ ప్రదూషకంబులగు తత్కపాల సంఘంబులం గనుంగొని యందఱును హాహాకారంబొనరించి, రంతఁ బితామహుండును కృతాంజలిపుటుండై ౫౦౮

— బ్రహ్మచేఁ బ్రార్థితుండై శివుఁడు కపాలంబులఁ బోఁద్రోలుట —

కం. "దేవా! యజ్ఞం బీవిధిఁ గావు టనర్హంబుమిగులఁ, గాఁబట్టి కపా
లావిర్భావం బణఁచుము యీవుండం గర్మలోప మేర్పడఁ దగమిన్" ౫౦౯

వ. అని మహేశ్వరుఁ బ్రార్థించిన నతం డిట్లనియె, ౫౧౦

ఆ. "అది మదిష్టమైన యాహారపాత్రంబు, వైరమేల దానిపైని ద్విజుల,
కదియఁగాక యొక్కయాహుతియేనియు వేయఁజూడ రకట! వీరునాస్, ౫౧౧

తే. కాన నిర్విఘ్నముగ నీదు క్రతుసమాప్తి యభిలషించెదవేని నీ వాత్మలోన
నుఱుకపాలంబులో హవ్యముంచుఁడంచు భూసురాధములకు వేగఁ బోయిచెప్పుమ,

చం. మఱియును నాలకింపు మొకమాటవచించెద, నెల్లవేల్పులన్
గుఱిచి యెటుల్ హవిస్సు శుచియుండదునందున వ్రేల్తు రట్లు నన్
గుఱిచియు మంత్రపూతమగు నుత్తమహవిస్సును వ్రేల్వనౌఁ, ద్వద
ధ్వర మటులైనఁ బూర్తియగుఁ, దప్పినఁ గాదు, నిజంబుచెప్పితిన్" ౫౧౩

వ॥ అని యిట్లువచించుటయుఁ బితామహుండు ౫౧౪

శా. "నీరూపంబులు భిన్నరూపములుగ న్లెక్కింపరాకుండఁ బొ
ల్పారున్ లోకములోన, నన్నియును సంభావ్యంబు, లం ధీమఖా
కారంబొక్కటె, యట్లుగాన రహి నీకర్మంబు నిర్విఘ్నమై
మీఱంగావలెఁ గాని చేడ్పడుటలో మేలుండ దూహింపుమా, ౫౧౫

కం. శ్రుతికివిరుద్ధంబుగ నీక్రతువుం గావించుటన్నఁ గడుఁగష్టము, నీ
కుతుకముదీర్చక వేఱొకగతి నేఁగను నుత్సహింపఁ గ్రతువిధ్వంసీ! ౫౧౬

తే. నేఁటినుత యజ్ఞముల భూమినిర్జరులకు నలపురోడాశరూపమౌ హవ్యమెల్ల
మృత్కపాలంబులను బ్రాప్య, ముత్కటంపుశాసనంబిది, దాఁటంగఁజనదు దీన్ని ౫౧౭

కం. నిన్నుద్దేశించియును మహోన్నత! శతరుద్రియమున హోతవ్యము, మేల్
జన్మమ్ములనెల్ల జగన్నున్నత! తన్మంత్రవరము జాప్యము శ్రద్ధన్, ౧౧౮

కం. సమ్మతిఁగపాలముల ద్వారమ్మున నీరూపమిచటఁ బ్రకటించితిగా
న మ్మహనీయ! కపాలేశమ్మన నీలింగ మొకటి సంస్థాపింతున్, ౧౧౯

తే. ఈకపాలేశలింగంబు నెవఁడు మొట్టమొదటఁ బూజించి యజ్ఞంబు మొదలువెట్టు
వాఁడు నిర్విఘ్నముగఁ దుదవఱకు దాని నిర్వహింపఁగఁగలిగెడి నిశ్చయముగ" ౧౨౦

వ॥ అనివాక్రుచ్చుటయు నసంఖ్యాకంబులగు నాకపాలంబులన్నియు హరునిచే నంతర్ధానంబుగావింపఁబడియె, నంతఁ జతుర్వదనుండు సంతసించి తత్క్షణమ తత్క్షేత్రంబునఁ గపాలేశ్వరలింగంబును స్థాపించి ౧౨౧

తే. "నా త్రిపుష్కరములఁ గృతస్నానుఁడగుచు నీకపాలేశలింగంబు నెవఁడు భక్తిఁ
బూజనముసేయు వాఁ డతిపూజ్యుఁడగుచు నపునరావృత్తమగులోక మందఁగలఁడు,

కం. కార్తికశుక్లచతుర్దశి నార్తత నీలింగసవిధమందునఁ గృతసం
కీర్తనత జాగరము నిర్వర్తించిన జన్మసిద్ధపాపము తొలఁగున్" ౧౨౩

వ॥ అనివక్కాణించుటయుఁ ద్రిపురాంతకుండు సంతృప్తుండై యజ్ఞమంటపస్థ వేదీమధ్యంబునం గూరుచుండె, బ్రాహ్మణులు విస్మయోత్ఫుల్లనయనులై యమ్మహేశ్వరునకు నమస్కరించి మగుడ యజ్ఞకర్మ మారంభించిరి, యీప్రకారంబునఁ దచ్చతుర్ముఖుండు యజించుచుండుటయు నాసమాచారంబువిని ౧౨౪

సీ. బ్రహ్మదేవుఁడుతాను బత్నీసమేతుఁడై యెటు యజ్ఞదీక్ష వహించినాఁడొ
పైతామహంబౌచుఁ బరఁగు నాజన్న మే తెన్నున వర్తించుచున్న యదియొ
స్వీకృతార్త్విజ్యులై చెలఁగెడి తత్రత్య కాశ్యపీసురు లెంతగట్టివారొ
హాటకేశ్వరసంజ్ఞ నలరారుచున్న యాక్షేత్రంపువిధ మద్దికీదృశంబొ
చూచివత్తమటంచు నచ్చోటి కాద్యవాసరర్క్ష సమేతవైవస్వతతిథి
మట్టమధ్యాహ్నమునఁ దప్యమానులగుచు దాక్షిణాత్యులుకొంద ఱుద్ధతిని వచ్చి

వ॥ ఒక జలాశయంబున దిగి స్నాతులగుటయు ౧౨౬

సీ. వక్రనాసంబుల వంకలన్నియుఁదీఱె, బానపొట్టలు బిట్టు పలుచఁబాఱె,
శంకుకర్ణంబులు చక్కనై కనుపట్టె, నత్తులందఱిగొంతె యడుగువట్టెఁ,
జేటచెవు ల్చాలఁ జిన్నవైరహింమించెఁ, బెదవులదైర్ఘ్యంబు ప్రిదులఁగాంచె,
స్థౌల్యంబువిడనాడి తలలు సొంపునహెచ్చె, నొడళులందఱిసల్పు సడలఁ జొచ్చె,
నిడుపుకుతికెలు సమములై నివ్వటిల్లె, వ్రణకిణంబులఁ జరణము ల్వదలఁబడియె,
గోళ్ల వెడలును బోడుపును సళ్లసాగె, బక్కిపండ్లును గుందపుప్పంబులయ్యె. ౧౨౭

వ॥ అట్లు మన్మథాకారులై యమ్మునులు స్వాంగంబులఁ గలయవిలోకించుకొని యది యొక్కతీర్థంబుగా నెఱింగి ౫౨౮

కం. "ఇం దవగాహన మొనరిచినందున నే రూపవంతులైతిమి మన మి,
ట్లిందునఁ జేసి జగంబుల నం దెడు నిది రూపతీర్థ మన విఖ్యాతిన్, ౫౨౯

కం. ఎవరిట శ్రద్ధాయుతులై యవగాహన మాచరింత్రో యవ్వారలు తా
రవుదురు రూపోపేతులు భవభవమున గతసమస్తపాతకులగుచున్, ౫౩౦

కం. జలముల నేనియు నేతత్స్థలమునఁ బితరుల నెవండు సంతృప్తులుగన్,
సలుపు గయాశ్రాద్ధాధికఫలమును నవ్వాఁడు రూఢిఁ బడయంగలుగున్, ౫౩౧

కం. ఎవరిచట రత్నదానము లవనీదేవులకు భక్తి నర్పింతురో వా
రవనీశ్వరులగుదురు ప్రతిభవమువనుం దీర్ఘమహిమఁ బ్రభుత నెలంగన్, ౫౩౨

కం. ఉందుద మేతత్తీర్థము దండనె మన మింక, నెంతదండిదియైనన్
గొండొకతీర్థముకడ కిటనుండి చనన్ వలవ దెంతయును రూఢముగన్" ౫౩౩

— ప్రథమ దివస యజ్ఞవృత్తాంతము —

వ॥ అని యొండొరు లనుకొని యొక్కరొకరు యజ్ఞోపవీతమాత్రంబుగాఁ దత్తీర్థంబును విభజించుకొనిరి, యిప్పటికిని జగద్గురువు ప్రథమ మాతీర్థోదకంబును నిత్యమ్మును స్పృశించు, నిష్కాముఁడయ్యు నందు నీరమాడిన మర్త్యుండు సిద్ధిలక్షణంబగు పరమ శ్రేయంబు పడయంగలుగు, నివ్విధం బమ్మునులందఱు నా సరస్సుం బంచుకొని సాయంసంధ్యాదికంబును నచటన నిర్వర్తించి నిశాముఖంబున దీక్షితుఁడై యజుఁడు మానమూని కూరుచున్న యజ్ఞమంటపమునకుఁ బోయి యాయనకు జోతవెట్టి పగటి యజ్ఞక్రియాకరణంబునఁ బరిశ్రాంతులై యింద్రాదిసురలు కాళ్ళుగుద్దుచుం బరిచరింపఁ గూర్చుండియున్న ఋత్విజులకడకరిగి వారికందఱికిని నమస్కరించి తదగ్రంబునం గూరుచుండి క్రతుగాథలం గాలంబుపుచ్చుచు సోమపానవిషయంబున నుద్గాతకును నధ్వర్యునకును బరస్పరము పొడమిన వ్యత్యాసంబున ౫౩౪

సీ. వాస్తవార్థంబును వాక్రుచ్చి రొకకొంద ఱొకపక్షమునఁ జేరకుండఁ దామ,
తుందుడుకొప్పంగ నిందసేసిరి కొంద ఱపక్షమున నేది యేర్పరింప,
కగ్గలంబగు వాద మాచరించిరి కొంద ఱదియెల్ల మీమాంస ననుసరింప,
మాధ్యస్థ్యమూని సమ్మతవెట్టి రొకకొంద ఱనుకూలపరిశిష్ట మాశ్రయించి,
తగవులాడిరి కొంద ఱంతయును గినుకఁ గడుఁ బురోడాశచయనాదికములఁ గూర్చి,
యిట్టి వాదోపవాదంబు లినుమడింపఁ బుచ్చి రారాత్రి యంతయు భూమిసురులు,

-• రెండవదినమున యజ్ఞశాలలో నొకబ్రహ్మచారి పామును వేయుట. •-

వ॥ రెండవదినంబగు ద్వాదశీతిథి నఖిలదేవతలకును నాశ్చర్యజనకంబగు నొక కథ ప్రవర్తిల్లె, ద్విజోత్తములారా! దాని తెలియంగ తెలింగించెద సావధానులరై యాల కింపుఁడు, వేదపారగులగు విప్రర్షులు యజ్ఞకర్మ మారంభించుటయు బ్రహ్మచారియొకం డొక నీరుకట్టియం బట్టుకొని వచ్చి సదంబునం బ్రవేశించి ప్రహసించుచు భయంకరం బగు నప్పామును బ్రాహ్మణాంతికంబునం బడవైచె, నంత నయ్యురగం బిటు నటు తొరతొరం దిరిగి సవనకర్మప్రసక్తులగు బ్రాహ్మణులనడుమఁబడి ప్రేమం బ్రవర్తించు హోత శరీరమంతయుం జుట్టుకొనుటయు నతండు ప్రాయశ్చిత్త భయంబునఁ బదంబు గదలింపక చయనన్యస్తలోచనుండై నోరెత్తి పలుకకుండెఁ గాని విషజంతుప్రశంసచే విప్రుల హాహాకారంబుమాత్రము విశేషించె, మైత్రావరుణకర్మస్థుఁడగు హోతకొడుకు సర్పవేష్టితుఁడగు జనకుం దిలకించి యప్పని వటుకృతంబౌట తెలిసికొని భయాతిశయం బునం బ్రభవించు కోపావేశంబున

క॥ "పాపాత్మ! సదమునందున హా! పామును వైచినాఁడ, వటు గావున నా
శాపంబును గ్రహియించుచు నా పామవ యగుము పొమ్ము వ్యర్థుఁడ! యింకన్"

వ॥ అనిశపించుటయు వటువిట్లనియె, ౯౩౮

కం. "జలసర్పమిద్ది, సభలో విలాసముగ దీని నేను వేసితి, నీయ
య్యా లలితదేహమునం గ్రాదలిగి యిటు ల్యాపమీయ నర్హమె నీకున్" ౫౩౯

వ॥ అనివాక్రుచ్చి సర్పాకారంబుధరియించి దుఃఖించుటయు బ్రాహ్మణు లతని చుట్టుం జుట్టుకొని, రతఁడు వైచిన పన్నగము హోతృశరీరమువిడిచి యన్యత్రచనియె, నంత నవ్వటువు బాష్పపూరితనేత్రుండై భృగువుపాలికింజని ప్రణమిల్లి గద్గదస్వరంబున

క॥ "వనజాసను ఘనుఘండను సనాతనుని సుతుఁడ నేను, జ్యవనాఖ్యుఁడ నీ
తనయుఁడు శపించె నిర్దోషిని, శాపవిమోచనంబు సేయు మహాత్మా!" ౯౪౧

వ॥ అని వేడుకొనుటయు భృగువు కరుణించి చ్యవనుం దిలకించి ౫౪౨

శా. "తాతా! విప్రవటున్ శపించితివి, యుక్తంబౌనె నీకున్, విషో
పేతంబైనభుజంగమంబె నను దాఁబీడింపఁగంజాల, దే
రీతిన్ నిర్విషమౌ జలాహి యిఁక ధర్షించున్, ననుంగూర్చియే
యాతం డియ్యది వైవఁ, డందునను శాపాంతంబు గావింపుమా" ౯౪౩

వ॥ అనిపలుకుటయు నతండిట్లనియె,

తే॥ "అబ్ధి మర్యాదవీడుచో నర్యముండు శీతలత్వంబునొందుచో శీతభానుఁ
డధికతోష్ణత్వుఁడైనచో వస్మదుక్తి యన్నృతమగుఁగాని యండాఁక నట్లుకాదు, ౫౪౯

—• బ్రహ్మచారి శాపవిమోచనము •—

వ॥ ఇట్లు భృగుసుతుండు పలుకుటవిని పితామహుండు తాన సర్పరూపధరుఁ డగు మనుమఁడున్నచోటికి వచ్చి

చం॥ “ చిలువతనంబువచ్చుటకుఁ జింతిల కస్మదుదీరితంబు ని ౫౪౬
శ్చలముగవిన్ము, తొమ్మిదవసర్పకులంబు సృజించుకోర్కె ని
ట్టులమయియుండెనా, కది దృఢంబుగ నీవలనం బ్రపూర్ణమా,
బలమగు కట్టుబాటున విభాసిలుఁ దత్కుల మివ్వసుంధరన్, ౫౪౭
తే॥ మంత్ర కాంద్రకు నోషధీమహితులకును బాధగలిగింపకుండ నీఫణికులంబు
భక్తిఁ బూజింపఁబడుచుండుఁ బ్రజలచేత నఖిలసర్వాంసహాచక్రమందుఁ దనయ!
కం॥ ఏతత్క్షేత్రస్థముఁ బరిపూతంబును నైనయట్టి పుష్కరమున సం
స్థాతవ్య, మచట నియమాన్వితంబుగఁ దపమొనర్చి నినుఁబిలిచి రహిన్ ౫౪౯
సీ॥ తనదుబిడ్డనొసంగి యొనరించుఁబెండ్లి కర్కోటకాభిధానకుండలీంద్రుఁ,
డంత నవమమైన యహికులంబు సృజింపఁబడి చెలంగుఁ గట్టుబాటుగలిగి, ౫౫౦
తే॥ శ్రావణకృష్ణపంచమిని జక్కఁగఁ బూజితమయ్యెడుం జుమీ
క్ష్మావలయంబునందు నవమంబగు సర్పకులంబు, త్వత్సరః
పావనవారి నేఁటిసుత పంచమహాఘవినాశకారియై
కేవలనాగతీర్థమనఁ గీర్తివహించు జగత్త్రయంబునన్, ౫౫౧
కం॥ ఎవరీశ్రావణపంచమి నవగాహనమాచరింతు రాతీర్థమునన్
బవనాశనములభయ మయ్యవనీప్రజ కుండ దొక్కయబ్దముదాఁకన్, ౫౫౨
కం॥ విమమితల కెక్కినట్టిఁడు ఋషిసేవితమైనదీన స్నాతుఁడుగా ని
ర్విషుఁడై సుఖముంబడయును, మృషగాదిది యాలకింపుమీ తనుజాతా! ౫౫౩
ఆ॥ పుత్రకామయైనపూఁబోఁడి పంచమిభాస్కరోదయమున భక్తితోడ
ఫలకరాధ్యయగుచు జలకంబులాడుచో గొడ్డురాలుగూడ బిడ్డగనుమ” ౫౫౪

వ॥ అని వక్కాణించుచుండ వాసుకి తక్షక పుండరీక కృశోదర కంబ ళాశ్వ తర శేష కాళియులు యజ్ఞంబున కాహూతులై యరుదెంచి యజున కభివాదమాచరించి
తే॥ “ నాగరాజుల మోశతానంద! మేము, వచ్చితిమి జన్నమున సాయపడమ్మ గాన
సెలవొసంగుము కర్తవ్య, మెలమిమైని సిద్ధమున్నార మద్దానిఁ జేయుటకును” ౫౫౬
వ॥ అనుటయు బ్రహ్మయిట్లనియె, ౫౫౭
ఆ॥ “ నాగరాజులార! నామాటమీఁద నీనాగరాజుతోడ వేగమీరు
నాగతీర్థముననుఁ నయమొప్పనుండుఁడీ, యిదియె మీసహాయ మిప్పుడునాకు, ౫౫౮

—• నాగతీర్థమాహాత్మ్యము •—

సీ॥ డాకినీ మానిసితల లాతికకానఁగ మెక్కి సంచరించెడి దైత్యసముదయంబొ
యొంటిమైఁగనఁబడ్డ యుర్విప్రజం గొట్టి యేచఁగఁజూచు పిశాచగణమొ
సుఖితులైమను గృహస్థులఁబట్టిపీడింపఁ బూనుచుండెడి ప్రేతభూతతతియొ
యురుభుజాబలముచే సరకుసేయకయేరి నతికేయించెడి మానవాధముండొ
దౌష్ట్యమునువహించి తామీమఖంబున విఘ్న మాచరింప వెదలు నెడల
రతు సేయుఁడయ్య చక్షుశ్శ్రవోనాథ! లిదియె మీకుఁ గృత్య మిటుఁ దలంప, ౫౫౯
కం॥ భాద్రపదబహుళపంచమిఁ గద్రూసుతులార! పూజఁ గైకొనుచు మీరల్
భద్రముగ మనుఁడు చనుఁడనుపద్రవమగు నాగతీర్థపాథస్సులకున్ ” ౫౬౦
వ॥ అనియిట్లు నొడువుచుఁ వల్లెయని సర్పరాజులు సనాతనసుతయుతంబుగం
జని యాసరస్సు నాశ్రయించియుండె, నది మొదలుకొని స్నాతులగుజనులకు సకలకామదం
బగుతీర్థంబు నాగతీర్థంబునా స్మృతంబయ్యె, ౫౬౧
సీ॥ భద్రమ్ముల్గలిగించి చెనయఁజూడవు ప్రేతభూతపిశాచము ల్భీతిదముగ,
క్షయకుష్ఠవిస్ఫోటకశ్లేష్మపిత్తాది జాడ్యము లూర్మచూడఁజాల వెపుడుఁ,
గదలింపఁగాలేవు కాసంతయేనియుఁ జింతాభరంబులు స్వాంతములను
ధిక్కరింపఁగఁజాల వొక్కింతయేనియు బలవంతమయ్యు సపత్నగణము,
నాగతీర్థమున సనాతనసుతముఖ్య నాగరాజపూజనం బొనర్చి
శిష్టభూసురులకు మృష్టాన్న మిడునట్టి జనములకును సప్తజన్మములను, ౫౬౨
సీ॥ ఆనాగతీర్థమం దవగాహనము సేయు ప్రజ యక్షయమె సర్వభయముఁ బొంద,
దాతీర్థమాహాత్మ్య మాసక్తి శ్రవణింప నహిపీడఘటియింప దబ్ద మెల్లఁ,
దత్తీర్థమహిమంబు తానె పూనిపఠింప ఫణిదష్టుఁడైకూడ బ్రదుకుజనము,
భక్తి నేతత్కథాభాగంబులిఖియించి యుంచుచో నహిపోటు నుండదరగ,
మట్లగాన శౌనకాదిమునీశ్వరుల్! నాగతీర్థ మెంతయో గరిష్ఠ
మనరలుచుండెడియ్య యంతరంగంబులం, దింతకన్నఁ జెప్ప నేమిగలదు, ౫౬౩
వ॥ మాఘశుద్ధదినంబగు త్రయోదశీతిథిం బ్రాతస్స్నవనంబు గైకొని ఋత్విజులెల్లరుం
దమతమ కార్యంబుల నప్రమత్తులై యుండుటయు ౫౬౪
ఉ॥ పట్టుఁడుపట్టుఁ డందరును బక్కెరము ల్మహిదేవసంఘముల్!
పెట్టుఁడు పెట్టుఁ డన్నమును ప్రీతి భుజించినయంత తృప్తిగన్
బొట్టలనిండ నెల్లరును బోయి తినుండు తినుండటన్న వి
స్పష్టపుఁ బల్కు లొక్కటియె ముఖ్యముగా విననయ్యె నయ్యెడన్, ౫౬౫

——• బ్రహ్మయజ్ఞంబున కొకయతిథి వచ్చుట. •——

వ॥ హేమరత్నంబుల నెవఁడెయ్యదియాశించిన వానికది నాలుగురెట్లుగా లభించెఁ, బర్వతోపమంబులై పక్వాన్నరాసులును నదీసంకాశంబులై ఘృతక్షీరంబులును దానార్థముంపఁబడిన ధనసముదయంబులును గలిగి యాబ్రహ్మయజ్ఞము సర్వకామ సమృద్ధమును సర్వగుణసముదితంబును నై కనుపట్టుచుండ భూతభవిష్యద్వర్తమానవేది యగు నొక్కయతిథి యక్కడికరుదెంచి బ్రహ్మకు నమస్కరించి తదంతికంబునం గూరుచుండి తన యాబాల్యవృత్తాంతమంతయుం జెప్పఁజెప్పఁ గర్మాంతరప్రసక్తులగు ఋత్విగ్బ్రాహ్మణులు విస్మృతంబులగు నిజవృత్తంబులు జ్ఞప్తికివచ్చుటంజేసి యత్యంత గర్వ్యంబగు నాత్మీయవృత్తంబు నభిమానశూన్యతం బ్రకటించినందుల కయ్యతిథి యాత్మజ్ఞానంబున కచ్చెరుపడి యగ్గించుచుఁ గౌతుకావిష్టచిత్తంబులం దదభిముఖులై

క॥ " లోకోత్తర విజ్ఞానము, నీ కేగతిఁబట్టువడెనొ నిజమును మాకుం
వాకొని నీ గురువెవ్వరొ యో కాశ్యపాద్యతిథేయ ! యొగిఁ జెప్పఁగదే, ౫౬౭

ఉత్సాహము॥ ఏమిజ్ఞాన మేమిజ్ఞాన మిచట నీకడం వలెం
భూమి నెచటఁ గనము వినము భూసురేంద్ర ! మేమహో !
తామరసభవుండు దీనిఁ దానుబోధఁజేసెనా ?
యాముురారియా ? హరుండ ? యానతిమ్ము సర్వముం " ౫౬౮

వ॥ అని యడుగుటయు నతండిట్లనియె, ౫౬౯

సీ॥ పింగళయను పేరునం గరంబుఁజెలంగు నానర్తదేశపు నంగనయును
బాలమీఁదఁగలయాస బొత్తిగావిడనాడి కడుసుఖంపడిన పెన్నదప్రులుఁగును
నిదినాదునిలయమం చెట మమత్వములేక వీథులై నకడనుండు విషధరమును
బ్రతినికొక్కొకయింత మకరందరసమును సంగ్రహించెడి మత్తమత్పదమును
ఘటకుఁడై నట్టి యొక యిషుకారకుఁడును మామకీనయురైన కుమారికయును
నైరిగురువులునాకు, నీయాఱుగురి విచేష్టితంబులుగన జ్ఞానసిద్ధియయ్యె "

వ॥ అని యిట్లుపలికిన నెండియు బ్రాహ్మణు లిట్లనిరి, ౫౭౧

సీ॥ " పింగళ మొదలైన వీరార్గురునునీకు వరుస నేవిధమున గురువులైరి ?
వారిసన్నిధి నెట్టివర్తనములఁజూచి జ్ఞానంబు సాధింపఁగలిగితీవు ?
ఏదేశమందుండు నేప్రదేశంబున నీ వుద్భవంబంది వృద్ధిఁగాంచి ?
తెయ్యది నీపేర నెసఁగెడివర్ణంబు ? తేగోత్రమునఁ బుట్టువెనసితీవు ?
ఆనుపూర్వ్యముగను నంతయుమాకు సవిస్తరముగఁజెప్పు ద్విజవరేణ్య !
త్వత్కథామృతంబు త్రావంగ మా శ్రోత్రయుగళు లెదురుచూచుచున్న వివుడు "

—• పింగళోపాఖ్యానము •—

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు నయ్యతిథి ౫౭౩

క॥ "ఈపురమునందుండి కుశస్థలపురమునకు గొన్నాళ్ళకు పోయిన విప్రసింహులు నలువుర్

కాంపురమువీడిచని చేయాపదకో యగ్గమగుచు, నవ్వారలలోన్ ౫౭౪

సీ॥ బ్రాహ్మణశాఖలం బ్రాధాన్యమువహించి యొప్పు నాగరులలో నుద్భవించి

ఛందోగుండను పేర శాండిల్యవిఖ్యాతిగనినట్టి ఋషి గోత్రమునకుఁజేరి

యత్యంతనిష్ఠ షడంగసంయుతముగా నాల్గువేదములు సాంతముగఁ జదివి

శమదమాదిక సర్వసద్గుణసంయుక్తిఁ బళ్ళిమవయసునం బరఁగియున్న

శార్దుండనువానికిని నేను బ్రథమసుతుండఁ, బ్రాణములకంటె నతనికిఁ బరమహితుఁడ,

నాకు యౌవనమేతెంచునాఁటి కట్టిపిత మృతుండయ్యె, నేనుంచుఁ జేరుకొందు,

తే॥ ఇంతలోపల నాన్నమేలునట్టి సుతపుండనురాజు మామకసుగుణములను

గాంచి తనయంతిపురమునఁ గాంచుకినిగ నుంచుకొనియెను నమ్మకంబొదవ మదికి,

క॥ ఆయనకుఁగలరు నూర్గురు ప్రేయసు, లవ్వారిలోనఁ బింగళయనఁగన్

ధీయుత యొక్కర్తుక, యానాయికచేష్టితమె కతము నా జ్ఞానమునన్, ౫౭౫

సీ॥ అత్తరుపన్నీరు మాదిగాఁగలయట్టి తత్తత్సుగంధవద్ద్రవ్యములను

శ్రీవాసవ్యకధూపసిల్హా కాలాగురువంశకాదిక ధూపవస్తువులను

మల్లికాకేతకీమాలతీ చాంపేయపారిజాతాదిక ప్రసవములను

విలువగల్గినయట్టి వెండిబంగరుజరీ చెఱఁగులంచెలువారు చేలములను

వలఘుపరిమళములు కలపంబులను దెచ్చి పడుకటింట్ల సిద్ధపఱచుకొని య

నంగబాధ కగ్గమైయుండఁజొచ్చి రారాణు లహరహంబు రాత్రివేళ, ౫౭౬

క॥ "ఈరాతిరినుఁడిలుచును భూరమణుండు పడుక" కనుచుఁ బొంగనొకతె నన్

జేరంగఁబిలుచు" నవిరొకసారసదళనేత్ర బిట్టు జగడములాడున్, ౫౭౭

క॥ ఈవిధమునన్ందురు లాదేవేరులు వాదులాడి తిట్టుకొనంగన్

భూవల్లభుఁడం దొకరితెఁ దావలచి యలంకరించుఁ దచ్ఛయనంబున్, ౫౮౦

క॥ అంతం దన్నికేఁ దక్కటి కాంతలు నిట్టూర్పువిడిచి కన్నులు బాష్ప

క్రాంతములుగాఁగ నిద్దుర నుంతయులే కతనుబాధఁ జొక్కెడివారల్, ౫౮౧

క॥ "ఆశ మహాదుఃఖంబు, నిరాశమహాసుఖ" మటంచు నాపింగళదా

నాశాపాశముఁగోసి నిరాశను సుఖనిద్రఁజెందు యామినులందున్, ౫౮౨

చ॥ ధవునిక పృంగటమ్ మమచు దర్పకలీలలనోలలాడు నా

సవతులెల్లరోద నింపుకయూ స్పర్ధయౌవన్పక మన్మథార్తిచే

నవశతనొంది చింతిలక యంబరమాల్య విభూషణాదులన్
దవిలిధరించి శుల్కకయుఁ దత్స్థితి హాయిగ నిద్రించుచుండాన్, ౫౮౩
కం॥ నేనును బ్రతివాసరమున నీనారీచేష్టితంబు లీక్షించియొగిన్
లూనాశాపాశౌఘుఁడనై నిద్దురవోవుచుంటి హాయిగనిశలన్, ౫౮౪
ఆ॥ ఎవరు రాత్రివేళ నెంతయునిదురింత్రో వారిజాఠరాగ్ని వర్ధిలెడిని,
దిన్నయన్న మెల్లఁ గ్రన్నజీర్ణించి యగునుబుష్టికరము మిగులనంత, ౫౮౫
ఆ॥ అస్మదీయ తేజ వభివృద్ధినొందుట కిదియొకతము భూసురేంద్రులార!
పింగళాభిధాన పేర్మినీవిధమున నొయ్యనయ్యె మొదటియొజ్జనాకు, ౫౮౬
కం॥ ఆశావశులై పగ లయ్యాశాపూర్తికి యతించునట్టిరు రాత్రుల్
లేశంబును బడుకొన రయ్యాశ త్తీరమినివగచు చాత్మలలోనన్, ౫౮౭
తే॥ ప్రజ్వరిల్లదు జఠరాగ్ని బాగుగాను, దాన నాహారవాంఛయే తగ్గిపోవు,
నంతఁ దేజోభివృద్ధిగా, దట్లుగాన నాశలనువీడియుండుట యర్థాభంగి, ౫౮౮
ఆ॥ అఖిలజనులకోర్కె కవధిగనంబడ దించుకంతయేని యెంచిచూడ,
ఘృతహవిస్సునుండి కృష్ణవర్త్మమువోలె నిచ్చతీరుకొలఁది నింకఁబెరుఁగు, ౫౮౯
కం॥ దుప్పి యెదిగినకొలందిని దప్పక కొమ్మొదుగుమాడ్కి ధరణీ ప్రజకున్
జప్పునఁ దమతోపాటుగ నెప్పుడును మనోరథంబు లెదుగుచునుండున్, ౫౯౦
ఆ॥ ఈ తెలంగెటెంగి యెంతయు సుఖముగా రేయి నిదురవోవురీతిగాను
బవలె యున్న పనుల బాగుగాసవరించుకొనుట యర్థాభంగి కోవిదునకు, ౫౯౧
కం॥ పింగళ నాకున్ గురువగుసంగతియంతయును మీరు శ్రవణించితి, రిం
కం గురరంపుగురుత్వమ్ముంగూడ వచింతువినుఁడు భూసురవర్యుల్! ౫౯౨

—• అతిథి పెన్నడపులుఁగువలన గుణగ్రహణము సేయుట •—

ఉ॥ తాతయుఁ దండ్రియున్ వెనుకఁ దామ గడించియొసంగిపో నసం
ఖ్యాతధనంబు ధాన్యమును నస్మదగారము నిండియుండె, నా
జ్ఞాతులఁదొట్టి బంధుజనసంఘము బెల్లపుబుట్టమీఁది క
ళ్యాతురతం బిపీలికలయట్టు లెగంబడి రాధనంబుపైన్, ౫౯౩
సీ॥ "అవిపెట్టు మివిపెట్టు" మని నాదుముంగిటం గూరుచుండిరివచ్చి కొంతమంది,
భేదముల్గల్పించి వాదముల్పచరించి రంతుచేసిరిహెచ్చి కొంతమంది,
"యటుచేతు మిటుచేతు" మని బిట్టుభయపెట్టి కొనిపోవఁజూచిరి కొంతమంది,
కట్టియల్చేపట్టి నెట్టుకొం చిటుసొచ్చి కొట్టంగడంగిరి కొంతమంది,

ఇట్టు లెవ్వరెవరి కే ధనధాన్యంబు లిడవో వారువారు సేగు దెంచి
బాధపెట్టు వారిపార్శ్వంబునుండి సౌఖ్యం బొకింతయేని కాంచనైతి, ౧౯౪

కం॥ రేయుం బవలును నేనటు లాయుడుములగడచుపొంటె యత్నించియుఁ జిం
తాయుతుఁడనై తిఁగాని యుపాయంబు లభింపదయ్యె బ్రాహ్మణులారా! ౧౯౫

మ॥ అటు చింతించుచునుండనుండ నొకనాఁ డాకాశమార్గంబునన్
జటులత్రోటిగృహీతమాంసమయి యత్నంబొప్పఁ బర్వెత్తు చు
ద్భటపక్షివ్రజ మాపాలంగుఱిచి యుద్ధంబాచరింపంగ ని
ష్కుటమౌసంకటమొందు పెన్నడపులుంగుం గంటి నే నొక్కచోన్, ౧౯౬

ఉ॥ ఈవిధ మాపతత్రి మదమేది తదామిషముం ద్యజించుచున్
బ్రోవయి పోరొనర్చు పెరపుల్గులు తత్పలలంబువడ్డ యా
త్రోవకు వెళ్ళిపోయె, నది కృత్స్నముగం దిలకించి నేను నా
కై వసమైనయర్థమును గ్రిక్కన వీడఁదలంచి యంతటన్ ౧౯౭

క॥ కొడుకుల మనుమలఁ జుట్టుల వడివడిఁబిలిపించి ధనము వశమొనరిచి ము
వ్విడుతలు కృతశపథుఁడనై యెడతే కవ్వారితోడ నీవిధమంటిన్, ౧౯౮

క॥ "లేదింతకన్న మిక్కిలి నాగృహంబున ధనంబు, నమ్మవ దుక్తిన్
వాదములాడకయందఱు నీధనముం బంచుకొని గ్రహింపుఁడుమీరల్" ౧౯౯

కం॥ అనియిటునొడువుడు వారలు పనివిని రర్థంబుగొంచు బాధింపకనన్
మనుచుంటి హాయిగానిట్లు, కనుకం గురరంబు నాకు ఘనగురువయ్యెన్, ౨౦౦

క॥ సెూహాముననుఁ గతమర్థము, మోహాము దుర్గతికిఁగతము, మోక్షమునం బి
ట్టీహఁగలట్టిఁ డనర్థావాహానకర మర్థ మర్థి వదలఁగవలయున్, ౨౦౧

కం॥ జలములఁ జేపలచే భూస్థలమందునఁ బులులచేతఁ దారాపథిఁ ప
క్షులచేతఁ బలలముంబలె బలిమిని నెల్లెడల నర్థి భక్షింపఁబడున్, ౨౦౨

కం॥ జనబాధపరిభ్రాంతులచే ధనికుఁడు నిర్ఘోషుఁడయ్యుఁ దాఁ బీడితుఁడౌ,
ధనహీనుఁడు దోషంబుల నొనరిచియు నుపద్రవంబు నొందఁడు జగతిన్,

కం॥ పడఁబోవుచు నడుగడుగున వడవడ రితరావలంబనమువన ధనికుల్,
తడఁబడుదురు నడివడిచొఁ బుడమిని గల్గుదారిద్ర్యమట్టి పురుషుఁడువోలెన్, ౨౦౪

తే॥ కొంచెమా గోష్పదసదృక్ష కర్కోటి యొడలఁ బ్రియమూపడినను ధనికుండు పయికిఁదాను
లోన శ్లేషంబ్లె మువ్వాని యావనంబు క్రాత్యయూక్తంబనై సదా కానఁబడును,

సీ॥ ఎన్ని రోజాబ్దంబు లెన్నుకుండఁగ నూర కార్జింపఁగాఁబడ దర్థమని,
నార్జితంబైన యుద్యుక్తసుధనముము వెతలుశేషుడ రక్షితము గాదు,

దొరలో దొంగలో దాని హరియింపఁగలుగుచో నేడ్వఁగావలెనెడి నేరమేని,
వ్యయముగావింపఁగవలసినయెడ నేని యయ్యమ్మలికముఁ జెందుకుంటు కష్ట,
మట్లుగాన నట్టి యతిదుఃఖభాజనం బర్థ మేల కాల్పనా తలంప ?
నర్థకాంక్షి కాటికైననుజనుఁబ్రీతి, నర్థహీనుఁ గొమరుఁడైన విడుచు, ౬౦౬

తే॥ కొడుకునకుఁ దండ్రి తండ్రికిం గొడుకుఁ గూర్చు టర్థసంబంధముండనియంతవఱకె,
యర్థసంబంధ మెపుడు తా నంతరించు నపుడె యొండొరులకు వైరమంకురించు,

తే॥ ఇదికతంబుగ నాకున్న యెల్లధనము విడిచిపెట్టినవాఁడ నో విప్రులార !
దాన సుఖముండుచున్నాఁడఁ దద్ద నేను గురరపత్యుపదేశంపుగరిమవలన, ౬౦౭

— * సర్పము వలని గుణగ్రహణము * —

తే॥ వినుఁడు మునులార ! నాకు దర్వీకరంబు గురువయినభంగి చెప్పెద సరవిమీకుఁ,
దద్విచేష్టిత మీక్షించి తడయకేను గృహమువదలిన తెలిఁ గాంచువాఁడ, ౬౦౮

కం॥ గృహమన దుఃఖంబులకున్ గృహమ యగుంగాని సౌఖ్యకృత్తెపుడుంగా,
దహి యితరజంతుకృతమగు గృహమున మనికాదె సుఖము సెననెడి నిచ్చల్, ౬౦౯

చం॥ ఒక గృహమందుఁ గొంతవడి యుండి సుఖంబుగ వెండి యట్టి వే
ఱొకగృహమున్ గుతించి చనుచుండును, నంతియె కాని యద్ది మా
మకగృహమంచు నెందును మమత్వము పెట్టదు పన్నగంబు, దా
నికి స్వగృహంబు లేదు నిజనిర్మితమెద్దియుఁ గాకయుండుటన్, ౬౧౦

కం॥ పరిపరివిధముల శ్రమముల కిరవయి కట్టింత్రు మేడ లెంతయు మనుజుల్,
మరణించు నెడల నేనియు నరుగ వుకద వారివెంట నని సత్యముగన్, ౬౧౧

ఆ॥ గృహముతోడ గృహిణి గృహిణితోఁ గొడుకును గొడుకుతోడఁ గూఁతుఁ బడసి యొజ
తన్నిమిత్తముగను దత్తదకృత్యముల్ సలుపు చాత్మ నెఱుఁగఁజాలఁ డేవఁడు, ౬౧౨

సీ॥ ఒకరివెంబడి నొక్కరొగి నేరుపడియెడి కొడుకులం గూఁతుండ్రఁ గూరిచియును
తత్పుత్రపుత్రికోత్పత్తిహేతువై కొఱరాయ పెండ్లాలఁ గూరిచియును
నగ్గలంబగులిబ్బి వ్యయపెట్టికట్టిన గొప్పవౌ లోగిండ్లఁ గూరిచియును
వ్రీహిముద్గయవాది వివిధధాన్యముఁబండు పేరైన భూములం గూరిచియును
సక్తమగుచు క్షీణరక్తంబులో వనగజములట్లు లోభకర్దమాబ్ధి
మునిఁగి కష్టపడెడు ననయంబు జంతువు లవిదితాత్మతత్త్వమైనకతన, ౬౧౩

కం॥ ఒక్కఁడు పాపములొనరుచుఁ, బెక్కండ్రు తత్ఫలంబుఁ గుడిచి ప్రియపడెదరు, తా
రక్కాలలకు బాధ్యులుగా, రక్కట ! తద్దోషలిప్తుఁడగుఁ గర్తయె తాన్, ౬౧౪

తే॥ ఈశతంబునఁ జేసి ఋషీంద్రులార! యమృతమార్గార్గళంబగు నాత్మగృహము
నుజ్జగించి చరించుచున్నవాఁడెఁ జిరముఁ దిలకించి సర్వవిచేష్టితంబు, ౬౧౬

—• యతిధర్మనిరూపణము •—

ఆ॥ పల్లెనొక్కనాఁడుఁ బట్టణమున మూఁడునాళులుండి యవలనడచువాఁడె
యతియనంగఁబడెడి, నన్యుఁడు యోగవిడంబకుండు తా నిజంబుగాను, ౬౧౭

ఆ॥ పాయలలోననిప్పు బొత్తిగాఁ జల్లారి పొగ యొకింతఁ గూడ నెగయనపుడు
మహిసురాలయముల మాధుకరం బెత్తువారె కాని యతులు కారు పెరలు, ౬౧౮

ఉ॥ ఈదిన మన్నమెట్లొ యని యెప్పుడుఁ జింతిలకుండ దండియై
భూదివిజుండు పిల్చునెడఁ బోయి గ్రహింపఁగవచ్చు భిక్షయున్,
గాదన రెవ్వ రద్దియును, గాని విరాగిననుండుటొప్పు, నిం
కేదొ విధిం జరించునతఁ డెప్పటికిన్ యతి కానె కాఁడిలన్, ౬౧౯

సీ॥ తమిఁ బట్టుపరుపు మెత్తని సెజ్జఁ బన్నుండి బుసకొట్టుచున్ నిద్రపోవుటయును
స్వాశ్రమార్థము గాని వ్యర్థమౌనన్న మెక్కడో యొక్కడం జేరి తిరుగుచుటయును
స్త్రీకథల్వినుటకై చెవియిచ్చి యవ్వారిపై మోహదృక్కులం బఱపుటయును
మల్లెపూవన్నియ మఱపింపఁగలయట్టి కడు తెల్లవల్వలం గట్టుటయును
స్వర్ణమయములైన చక్కనిభూషలం దమయొడళ్ళయందుఁ దాల్చుటయును
బతనహేతువులుగఁ బరికీర్త్యమానముల్గాన విడువవలయు వీని యతులు, ౬౨౦

చం॥ సమముగఁ జూచుకొంచుమది శత్రుని మిత్రునిఁ గూడ నయ్యదే
క్రమమున మట్టిపెళ్ళలటు జాళులఁ బోలెఁ బసిండిఁ గాంచుచున్
గొమరులమీఁద నేనియును గూర్మి వహింప కుపేక్షపై గత
భ్రీముఁడగువాఁడె కాని యతి బ్రాహ్మణులార! తదన్యుఁడెట్లగున్, ౬౨౧

ఆ॥ సరిగఁ జూచుకొనుచు సన్మాన మవమాన మెలమి యాముష్మికము నెనయకుండ
స్వపరదేశములను జరియింపఁగలవాఁడె యతి, తదన్యుఁ డర్థరతి గణింప, ౬౨౨

కం॥ ఏగృహమున భిక్షాదులు బాగుగఁ గావింపఁబడునో బహుమానముగా
నాగృహమునకుం గ్రమ్మఱ నేగనివాఁడే యతి కాని యితరుఁడగునే, ౬౨౩

ఆ॥ పడఁగ దారితీరు పలుమఱుం దిలకించి నేర్చినాఁడ నిట్టినీతి నేను
పలికివాఁడ సర్వసంగపరిత్యాగమిదియె మోక్షమునకుఁ గుదురటంచు, ౬౨౪

ఆ॥ ఈప్రకారముగ నహిక్షేత్రమయ్యె సద్గురువు నాకుఁ బుణ్యచరితులార!
తత్త్వభావమునఁ బఱంగెడి యాతేజ మేరుపడిన యది శరీరమందు, ౬౨౫

—♦ భ్రమరాదులవలని గుణగ్రహణము ♦—

ఆ॥ అల వసంతసమయమందున వృక్షముల్ పుష్పఫలసుగంధభ్రాజితంబు
లై రహింప నొక్కయళి చెట్టుచివర ముక్కునుపలుచియున్న యీవృత్తము, ౬౨౬
ఉ॥ ప్రాఁకుసకొక్కయింత మకరందము గొని తెచ్చిపెట్టఁగా
నేకముగాఁగ నాచునది యెన్నొదినంబుల కొక్కరాశియై
లోకు లనేకు లెంతయును లోలతఁ గ్రోల సమగ్ర మాట యా
లోకనచేసి శాస్త్రములలోపలనుండిన సారమంతయుస్, ౬౨౭
క॥ ఒకచోఁ జేరిచి నేనును బ్రకటించితి గ్రంథములుగ, భ్రమరకృతయునక్
సుకముంబడసినచాడ్పున సకలజను లానిఁ జదివి సమ్మదమందన్, ౬౨౮
క॥ ఈకరణిం దుమ్మెదయును బ్రాకటగురువయ్యె నాకుఁ బదపడి మెయి సు
స్తోకమగు తేజమేర్పడ నేకారణ మింతకంటె నిటులే దరయన్, ౬౨౯
సీ॥ బ్రహ్మమయం బీప్రపంచమంచెఱిఁగెడి యాత్మసాక్షాంతవేత్తలకును
సంకల్పశూన్యత సర్వవ్రతంబులం గావించుచుండు నిష్కలుషులకును
గనకంపుముద్దల గడ్డిపోచఁగఁజూచి ప్రాభవంబెనయు నిర్లోభులకును
బాహ్యంబులోదన పరితుష్టినొందుచు నాత్మనీక్షించు నిరాశులకును
భూరితేజమొదవుఁ బూర్వోక్తగుణములం దొకటనేని లోపమున్నయట్టి
మోహలోభయుతులు మాధవచేతస్కులం బాపులగను దలఁపఁబడుదు రవన్, ౬౩౦
క॥ కని వేదాంతములన్నియుఁ బొనరించి విమర్శనంబు భూజనుల హితం
బునకై వ్రాసినవాఁడను ఘనమతి సమరూపమైన గ్రంథంబుల నేన్, ౬౩౧
ఆ॥ అనఘదేవులార! యాత్మావలోకనమభ్యసించుకొలఁదినైన యనేక
యోగవిదుల జ్ఞానయుతుల సంసేవించి యనుగ శక్తి కొలఁది నడువఁబడితిని, ౬౩౨
క॥ ప్రియశిష్యునకుం జెలె నానయవిదు లాత్మావలోకనక్రమ మెల్లన్
స్వీయమ సమాధిద్వారమున యథావిధి బోధనేసి నమఁబడితి రోగిన్, ౬౩౩
ఆ॥ స్వప్రమాణముగను జతురశీత్యాసనములను గూర్చుమంచుఁ దెలిపి వార
లాచరింపఁజేసి రథ్యాత్మపఠనముల్ గానుపించి రన్ని కారణములు, ౬౩౪
తే॥ అట్లయినను నా కల యాత్మయందు నిలుకడయెయ్యెను లక్ష్యంబు కొలఁగకుండ
నట్టిగురు పెండులభియించునా యటుంచు నక్కడక్కడ వరయువారొక్కనాఁడు
చం॥ ఎదురుగవచ్చె వైన్యయూతమేలిక మా పురవీథియందునా
కొదిగి యొకింటివాకిటి మహోన్నతవేదికమీఁదిక్కొక్క నే
నదిమి కొక్కటేకుపరి యాసనపర్యముకైన యొన్నిరో
ప్రపదము లొద్దతైయమోని బాగొనరించుచునుండె నక్కడన్, ౬౩౫

ఉ॥ అయ్యేకిమీఁదు దవ్వరుగునావల భృత్యుఁడు వచ్చి "యెంతసే
పయ్యెడినయ్య రాఁజచని" యంచటు చక్కఁగనిల్చి బాణముల్
చయ్యనఁజేయు నప్పురుషు సంభ్రమ మొప్పఁగఁ బ్రశ్నసేయఁగా
నయ్యెషుకారుఁ డిట్లనియె నాతనిఁగూరిచి క్రిందఁజూచుచున్, ౬౩౭

కం॥ "నారాచకర్మసక్తుఁడ, నేరాజును జూచియెఱుఁగ నీదారిఁ జనన్
భారంబగుపనియుండిన వేఱొక్కని నడుగు మతఁడు వివరించును దాన్" ౬౩౮

కం॥ అని యీ ప్రకారమున నా జనపతిసేవకునితోడ శరకారుఁడు నే
వినుచుండఁగ వాక్రుచ్చుటయును నాతనిరీతి కెంతయును నబ్బురగాన్ ౬౩౯

కం॥ "ఒకచిత్తముగలుగుటచేఁ బ్రకటితమయ్యెడిని నాకు బ్రహ్మజ్ఞానా
త్మికమైనయట్టియోగం బిఁకనొకవిధమున ఘటింప దిది యూహముగన్ ౬౪౦

కం॥ కావునఁ జిత్తనిరోధమూగావించెద బ్రహ్మసిద్ధిగలుగుటకై" యం
చీవిధమున భావించి మనోవీథిం దాలిచితి ఘను జగదూర్త్రిపున్, ౬౪౧

సీ॥ పాకారిముఖదేవ పరిపాల్యమానమై తేజరిల్లెడి దశదిశలయందుఁ
గన నెంతసేపటికిని దర్శనంబీక తనరారు తద్దిగంతములయందు
నీరూపమయ్యును నీలవస్తుభ్రాంతి గలిగించు నంతరిక్షంబునందు
గిరిసరిత్పురసర స్సరిదబ్ధికాననాద్య పరివృతంబైన యీ ధరణియందు
నందు నిందననేమిటి కఖిలమందు నాపరాత్పరుఁ దప్ప నన్యమును దేని
నేనుజూచుటలేదు, నా కింత తేజమేయుపడుటకు నయ్యదే కారణంబు, ౬౪౨

కం॥ ఈచాడ్పుననయ్యెను నా కాచార్యుఁడు కాండకారుఁ డస్మత్సుతదా
నేచందము గురువయ్యెనో వాచంయములార! వినుఁడు వక్కాణింతున్, ౬౪౩

తే॥ సర్వసంగపరిత్యాగపూర్వకముగ నెప్పు డిలువెడలితినో నే నప్పు డస్మ
దూఢయును బసిబాలకు నొకరుని నెడబిడ్డనుం గొంచు నావెంటఁ బ్రీతివెడలి

సీ॥ "స్వాధ్యాయపఠన భిక్షాచర్యముల నెప్డు శ్రమములొందెడు బ్రహ్మచారియేని
పుత్రకళత్రాది పోషణాతురతమై నస్వస్థుఁడైన గృహస్థుఁడేని
కందమూలఫలాశిగం గృశించుచుసదా వనటఁగూరెడి వనవాసియేని
దినమొక్కయూరికిం దిరిగి మాధుకరంబు యాచించుచుండు సన్యాసియేని
సంయతాత్ముఁడగుచు సరిగవర్తించుచో ముక్తినొందు నిక్కముగను గాన
నాదుమాటవినుము నాథ! యీగార్హస్థ్య ముద్ధరింపఁగఁబంగు నోజ నిన్ను, ౬౪౫

ఉ॥ కాదని నం దృజించి యెటో కాలముపుచ్చఁ దలంచెదేని నే
నేదోవిధిం దృజింతుఁ దను, నీ పసిబిడ్డఁడు బిడ్డగూడ నా
మాదిరి పేనువాయుదురు, మంచియొ చెడ్డో మదీరితంబు నీ
కాదరణీయ, మిందులకు నడ్డుపచింపకుమీ కృపామతిన్, ౬౪౬

తే॥ స్వయముగా గుర్తెఱింగియుఁ జనుటతగునె యన్యతీర్థంబునకు నాథ! హాటకేశ్వ
రంబు తీర్థంబులం దుత్తమంబటంచు క్షితిసురవ్రాతములు చాలఁ జెప్పవిందు. ౬౪౭

శ్లో॥ "పునంతి సర్వతీర్థాని స్నానదానా దసంశయం
హాటకేశ్వరజం క్షేత్రం స్మరణాదపి పావయేత్" ౬౪౮

ఆ॥ అని యథార్థవాదియైన విశ్వామిత్రు నాననంబునుండి యాలకించి
యేను దప్పకుండ నీశ్లోకమును సదా పఠనసేయుచుందు భక్తితోడ" ౬౪౯

కం॥ అనిచెప్ప నెట్టికేలకు "వనిత! గృహస్థుఁడనుగానో వానప్రస్థుం
డనుగానో మనుదు" నని యోఘనమగు తీర్థంబుదరిని గాఁపురముంటిన్, ౬౫౦

కం॥ కరయుగళంబున గాజులు మారువగు చరణాబ్జయుగళి నందెలుకడియాల్
మెఱయఁగ నాడుచుఁ బాడుచుఁ దిరిగెడి నాముద్దుబిడ్డ దినదినమునకున్, ౬౫౧

తే॥ కందమూలాశనంబునఁ గార్శ్యమొందఁగఁడఁగుటయు జాఱిగాజులు క్రమముగాను
నది కనుంగొనుచాలఁది నోయార్యులార! కాఱె నాకును బాష్పము ల్కనులవెంట

కం॥ జాఱియుజాఱియు నవ్వీకుమారిక హస్తముల మూఁడుమాత్రము నిలువన్
సారెకుఁ దత్సంఘర్షణఁ జారుతరంబైన యొక్కశబ్దం బొదవెన్, ౬౫౩

ఆ॥ పెద్దకాలమునకుఁబిదప నందును రెండు గళితమగుచు నెట్టి ఘర్షణమును
లేక యొకడెమిగిలి నాకంటఁబడుడు నయ్యాశ్రమంబుగూడ నవలఁద్రోసి ౬౫౪

ఆ॥ "పెక్కుమందికూడి యొక్కెడనున్నచోఁ గలహ మిరువురైన ఘర్షణంబు
నొక్కఁడైన సౌఖ్యమొనఁగూడు బాలికావలయమటుల నిద్ది, వాస్తవంబు" ౬౫౫

కం॥ అని మనమున ననుకొని నేఁ దనయుని దనుజాతు గృహిణిఁ ద్యజియించి వెసన్
జనితిఁ గడుదూర మెటుపోయినదియు నాయర్ధదేహ యెఱుఁగకయుండన్, ౬౫౬

ఆ॥ ఎచటఁ బ్రొద్దుగ్రుంక నచటఁబరుండుచు నెదిలభింపవేళ కదిభుజించు
చిలఁజరించుచుంటి నిబ్భంగి సంసారబంధమెడలి ప్రజలె బంధువులుగ, ౬౫౭

కం॥ అంత మెలమెల్లగ నునా కింతయు జ్ఞానంబుగలిగె, నిప్పు డతీతా
గంతవ్యవర్తమానోదంతంబంతయు నెఱుంగ దక్షుఁడనైతిన్, ౬౫౮

ఉ॥ ఈవిధ మస్మదీయసుత కేను సుశిష్యుఁడనైనవాఁడ భూ
దేవతలార! యుష్మదుపదేష్టలతీరెదియన్న ప్రశ్నకున్
వావిరి యుత్తరంబిది, యవాస్తవమానుడి యొంతమాత్రమున్
నేవచియింప మీయెదుట నిశ్చయమిద్దియటుం చెఱుంగుఁడీ, ౬౫౯

తే॥ ఇట్లు లోకోత్తరజ్ఞాన మేరుపడియె పుత్త్రికారంబులుగ నగ్రజన్ములార!
దానినుడివిని మీయెడందలకు నమ్మకంబుగలుగఁగ నింక నేమిగలదు చెప్ప" ౬౬౦

వ॥ అనియిట్లువాఁ బ్రశ్నించుటయు భూసురులందఱును ౬౬౧

కం॥ "వానప్రస్థాశ్రమమును సూనుని సుత సతిని విడిచి శుద్ధజ్ఞానం
బూని యెటకరిగితివి? నీవో నయవిద! యెంత కాలముంటివి యాచటన్?" ౬౬౨

వ॥ అనిప్రశ్నించుటయు నతిథియిట్లనియె. ౬౬౩

సీ॥ కనుఁగొంటి వెనువెంటఁ గదలిపోయి యశేషంబుఁ దీరుతీరగు పుణ్యతీర్థములను
సేవించితి వోయింటు ఘనదేవతాలయస్థలములఁ దీర్థప్రసాదములను
దపముంటి ముక్కంటిదయఁగోరి యాపగాపరిసరభూములం బరమనిష్ఠఁ
బన్నుంటి నేనొంటిఁ బర్వతగుహాలయం దాత్మస్వరూపంబు నరసికొనుచు
నట్టు లుండియుండి యజుఁడుదా జన్మంబులసలుపుచుంట స్వయము తెలిసికొంటిఁ
దెలియఁబడుటఁ దద్దివ్యతకు వారాణసివద్దనుండి యిపుడు వచ్చుచుంటి" ౬౬౪

వ॥ అనియిట్లు ప్రత్యుత్తరంబుచెప్పుచుండుటయు ౬౬౫

—♦ అతిథికడకు విష్ణ్వింద్రాదిదేవతలు వచ్చుట ♦—

సీ॥ అధ్వరక్రియ ముంతయవకాశమొదవుడు నెలమిఁ బులస్త్యాదిఋత్విజులును
గార్హ్యజినముంగ సేయఁబడి సోమయాజియై యందున్న యజ్ఞుఁడును
నాఖండలుం దమ యగ్రిమం దిడుకొని గుమిగూడి తమి సర్వసుమనసులును
నలుగురితోపాటు నారాయణాయనునది సార్థకముగాఁగ హరిహరులును
నచటికరుగుదెంచి "యతిథి! నీజ్ఞానంబునకుఁ బ్రమోదమందివారమేము
అనుగువరము దుర్లభార్థంబెటుకుఁగాక యిడుదు" మనుచు నాతఁడిట్టులనియె,

శా॥ "సంతోషించితిరేని నాయెడల వాంఛాపూర్తి గావింతురేన్,
జింతింపం బనియేమి, యీ తనువునన్ దేవత్వముం బొంది మి
మ్మెంతో కూర్చుచు యజ్ఞభాగములఁగొంచే మీకుఁ బైస్థానమం
దంతశ్శుద్ధిగనుండ నిండు వర మోయబ్జాతముఖ్యామరుల్!" ౬౬౬

వ॥ అని యిట్లు కోరుకొనుటయు నిలింపులు ౬౬౭

ఆ॥ "నిశ్చయముగనీవు నిర్జరవరుఁడవై దేవలోకమందుఁ దేజరిల్లు
మంతెకాని యూర్ధ్వరాంశంబు గోరకు మదియొసంగఁ గొంతయడ్డుగలదు, ౬౬౮

ఆ॥ నరుని కధ్వరాంశ మరయక యిచ్చుచో నగును నపరిమాణతాప్తి తుదికిఁ,
గాన దాని నీయఁగాఁజాల మీవును నరుఁడవగుచు ధరణిఁ బరఁగుకతన," ౬౬౯

వ॥ అనవుడు నతిథి మఱియు నిట్లనియె, ౬౭౦

కం॥ "క్రతుభాగవివర్జితమగు క్రతుభుక్త్వముతోడ నాకుఁ గార్యము లే, ద
క్కతమున మోక్షముఁగూరిచి యతించి సాధించువాఁడ నద్దాని వెసన్" ౬౭౨
వ॥ అనినవిని యంబుజాసనుం డఖిలాదిత్యుల కంజలిఘటించి ౬౭౩
మ॥ "వినుఁడీ నాదుహితోక్తి యెల్లసుర! లీవిప్రుండు నాయజ్ఞమున్
గన దూరంబుననుండివచ్చె మతియున్ జ్ఞానాఢ్యుఁడున్ నాగరుం
డును సత్పాత్ర మభీష్ట మిత్తుమనుచుం దోర్దాత్త నన్నార మం
దునఁ దద్వాంఛితపూర్తిసేఁత మనకుం దోడ్తోఁ బ్రశంస్యంబగున్" ౬౭౪
వ॥ నావుడు మహేశ్వరుం డిట్లనియె. ౬౭౫

—♦ అతిథిపూజా మహాత్త్వము ♦—

ఆ॥ "యజ్ఞభాగభోక్తయైనయప్పటికంటె నెక్కుడైనతృప్తి యితఁడువొంద
నొకటి చెప్పఁదలఁచియున్నాఁడ దేవతల్! వినుఁడు సావధానమనసులగుచు,

సీ॥ ఈక్రియమాణయజ్ఞమున కీశుఁడు విష్ణువు, యజ్ఞపూరుష
ప్రాకటకీర్తి యాతనికిఁ బర్యాటు కిద్దియె హేతు, వట్టిసు
శ్లోకునికన్న నియ్యతిథి శుద్ధమనస్కుఁడేఁ గీర్తనీయుఁ డీ
లోకములోనఁ జైత్యకము లోనగు కర్మములందు మూందిఁకన్, ౬౭౭
తే॥ తనదునామముకీర్తించు వెనుక యజ్ఞపురుషునామముకీర్తించి భూసురునకు
నన్న మొసఁగిన యజ్ఞాంశమబ్బునపుడుపడయుతమి కెక్కుడౌతమి పడయు నతిథి,

చ॥ అతిథికిఁబెట్టకుండఁ గృతమయ్యెడి శ్రాద్ధముఖాఖిలంబులున్
వితయయిపోవు భస్మమునవేల్చు హవిస్సులవోలె భక్తిమై
నతనికి వైశ్వదేవవిధియాటయు వెంటనె విష్ణునామసం
యుతముగఁ బూజసేసియిడు నొక్కకణంబును నక్షయంబగున్, ౬౭౯

వ॥ అనిన విని బ్రహ్మ విష్ణు పురస్సరులగు బర్హిర్ముఖు లందఱుం దథాస్తని, రది మొదలుకొని యతిథిపూజ యేర్పడియెఁగాన యత్నపూర్వకంబుగా నతిథిపూజ యనవరతం బాచరించుచుండునది, యజ్ఞపురుషు గౌరవించి యతిథి నవలఁద్రోయు టనర్హం, బతిథిపూజకన్న గృహస్థులకు వేఱొక ధర్మం బుండ, దెవనియింటనుండి యతిథి భగ్నాశుఁడై మరలు వానికిఁ దన పాపముసంగి పుణ్యంబు గొనిపోయెడి. ౬౮౦

సీ॥ అతికష్టములువచ్చి నప్పుడేని యబద్ధమాడకుండునుగాక యధికదీక్ష
నిష్ఠాకలైనతమ నీర్వ్రేసికడుగు సదాచారవంతుండె యగునుగాక
తలక్రిందుగాఁబడి తపమునేయునుగాక రొండలు శుష్కింపఁజేయుచుఁ గరంబు

పఠియించుఁగాక దేవనిగఁ దాఁ గూర్చుండి యొగిని సాంగోపాంగముగను శ్రుతులు
విద్వద్వనీసురులఁ బిల్చి వేనవేలు బహుమతు లీయఁగాక యెప్పటికినపుడె
యొలిసత్కార్యము లీయుచుండుఁగాక యతిథిఁ బూజింపకున్న నయ్యవి వృథాయె.

వ॥ దూరంబునుండివచ్చి యతిథు లెవ్వఁ డింట సుఖింతురో వాఁడె గృహస్థుండు గాని యన్యులు గృహరక్షకుల, పూర్వజన్మంబునఁ బుణ్యము చేయని పురుషులకు శ్రాద్ధదాన పిత్రియోక్తులు ఘటింపనేర, వతిథిని సంతోషపెట్టిన నఖిలామరులును సంతోషపడుదు, రతఁడు విముఖుఁడైన నందఱును విముఖులగుదురు కావునఁ బుణ్యసమృద్ధిఁగోరువాఁ బ్రాణపరిదానము చేసైనను నతిథి నానందపెట్టునది శ్రాద్ధీయుఁడు వైశ్వదేవీయుఁడు సూర్యోఢుఁడు నని యతిథి త్రివిధంబుల వర్తిల్లెడి. భోజనార్థాగతులగు తక్కటివారందఱును సామాన్యులనంబడియెదరు. శ్రాద్ధసంకల్పానంతర మరుదెంచువాఁడు శ్రాద్ధీయుఁడు. దూరపథంబునుండి శ్రాంతుండై వైశ్వదేవాంతమున వచ్చినట్టిఁడు వైశ్వదేవీయుఁడు, తత్పూర్వమరుదెంచువాఁ డతిథి యనంబడఁడు.

సీ॥ ఆపత్తులనువచ్చి యక్కఱల్దీర్చుచుఁ జాలఁగూర్చెడి ప్రాణసఖుఁడు గాని
యింటిలోఁదిరుచు నయ్యింటివాసాలెక్కపెట్టంగఁ జూచు నప్రియుఁడు గాని
పొట్టఁబొడ్చిన నొక్కపాడియక్షరము గూడ నుండని శుద్ధమూర్ఖుండు గాని
సభలలో మెప్పొంది సత్కృతుండగుచు నుద్దండుఁడైనను పండితుండు గాని
వైశ్వదేవవేళ వచ్చినవాఁడెపో యతిథి స్వర్గమిచ్చు నతఁడె గృహికి
గోత్రనామాత్ర మెఱుఁగఁగోరక జందెముం గనియె కుడువఁబెట్టఁజనును నతిథి, ౬౭౩

వ॥ శ్రాద్ధవైశ్వదేవములయం దతిథి యరుదేరకున్న నతనిపేర నగ్నియం దాజ్యాహుతి వ్రేల్చునది, యయ్యతిథి కన్నదానమాచరింప నశక్తుఁడగువాఁ డతఁడు తృప్తిపడునట్లల్పాహారమైన నర్పించి యనుపునది. భోజనానంతరమో రాత్రివేళనో వచ్చినయతిథి సూర్యోఢుండని చెప్పంబడు. నతనికి యథాశక్తి నన్నమో ధనమో ధాన్యమో యర్పించునది. ౬౭౪

సీ॥ చామలు నివరి దూసరి గంటె గునుగులు మొదలైన తృణధాన్యములకు నేని
ఛదసంచయముల నాచ్ఛాదింపఁబడి వినిర్మలత నొప్పారు భూస్థలులకేని
హ్రాదినీకమలాకరాంధువాపీముఖానీతంబులగు మంచినీళ్ళకేని
సత్యేతరంబులై స్వాంతంబు రంజింపఁ గడుసమర్థములైన నుడులకేని
లోప మెవరియింటిలోపల నుండదో వానివానిచేత నేని యతిథి
నాదరించిపంపనగుఁజుడీ గార్హస్థ్యమానినులన్న సుజను లుర్వియందు, ౬౭౫

సీ॥ స్వాగతంబిచ్చిన సంప్రీతిపడుఁ గడుం జిత్రభానుఁడు తాను జిత్తమందు
నాసనంబొసఁగిన నానందమునుబొందుఁ దచ్ఛతానందుండు తాఁగరంబు

పావనతమమైన పానీయములతోడ నర్ఘ్యమర్పించిన హరుఁడు తనియ
భక్తిమైఁబూజించి పక్వాన్నములతోడ నన్నదానము సేయ హరియుమురియఁ
బాద్యమీయంగఁబడ దినపతిమొదల ప్రకతుభుజు లీప్రీతులయ్యెద, రతిథి సర్వ
దేవతామయుఁ డటుగాన దినదినమును నర్చనీయుఁడతండుర్వి నధికభక్తి, ౬౭౬

ఆ॥ అర్చనీయుఁడైన యతిథి రాకున్న బో నతని పేరుచెప్పి యన్నమేని
మడువఁబెట్టవలయు విడుకక గృహమేధియైనయగ్రజన్ముఁ డర్హభంగి " ౬౭౭

వ॥ అనియిట్లుచెప్పి సూతుండు వెండియునిట్లను. " విప్రోత్తములారా! యట్లు
మహేశ్వరాదులఁ బలుకుటయు నతిథి ౬౭౮

ఆ॥ " హాటకేశ్వరాఖ్యనలరు నీక్షేత్రమం దొకటఁ దిపమునలిపియుంటిఁ బూర్వ,
మమరిపించియుంటి నటనొక్కతీర్థంబు స్నానదానములను సలుపుకొఱకు, ౬౭౯

కం॥ మంగళవారముతోడను సంగతమగు చవితినాఁడు సకలామరులున్
బొంగుచుఁ దత్తీర్థంపుఁ గురంగట వసియింపవలయు రాత్రిందివముల్, ౬౮౦

ఆ॥ ఆదినంబునందె యాతీర్థమందున స్నాతులైనయట్టి జనములకును
సర్వతీర్థఫలము సమకూరవలయును ద్వత్ప్రసాదమునను దక్షణమున " ౬౮౧

—• ప్రస్థాత విశ్వావసువును శపించుట •—

వ॥ అనిప్రార్థించుటయుఁ దత్సురోత్తములెల్లరుం దథాస్తని రంత నాలవదినం
బున ఋత్విజులు యజ్ఞకర్మ మారంభించి సోమపాన పశుహింసాదికంబు నిర్వర్తించు
టయుఁ బ్రస్థాత యేకాంతంబుగా సదోమధ్యంబునం బ్రవేశించి తత్పశుగుదమాంస
హోమకత్పరత్వంబున వ్యగ్రుండైయుండ మాంసభక్షణలాలసుండగు నొక్కయువకుండు
సనుదెంచి యద్దాని భక్షించె. భక్షమాణుండగు నతని విలోకించి ప్రస్థాత ౬౮౨

కం॥ " ఛీఛీ! హోమమునేయను నీచా! పశుగుదమునిచట నేఁబెట్టుకొనన్
నీ చాపల్యముచూపుచు మాచావితి దూష్యమయ్యెఁబోయది యింకన్, ౬౮౩

శా॥ స్వేచ్ఛంబై నపదార్థసంచయమెకా సప్తార్చి హోతవ్య, మీ
యుచ్ఛిష్టంబునుబెట్టి యెట్టులిఁక నే హోమంబు గావింతురా?
తచ్ఛిష్టేతరులైన రాక్షసుల చేతద్దుష్క్రియ ల్గాన నో
తుచ్ఛా! నీవును రాక్షసుండవగుచున్ దుఃఖింపుమా మ్మింతటన్ " ౬౮౪

వ॥ అనిశపించుటయు ౬౮౫

సీ॥ ఈక్షణంబులురెండు నెఱ్ఱనై కనుపట్టె నౌత్తిపెంౘకుకలెల్ల నిట్టనిలిచెఁ
బాచిపట్టికరంబు పండ్లు నల్లగనయ్యెఁ గర్ణము లొమ్మదులకరణిఁదోఁచెఁ
గడు భీమణంపు టాకారంబువాటిల్లె దిగజారెఁ గ్రిందికి మిగులఁ బెదవి
కోలమొగం బొడ్లకున్ భీతిపుట్టించె మాంసంబు మేదస్సు మంటఁగలసె

నరము లెముకలు చర్మముం గడకుమిగిలెఁ దలఁపునకుఁదెచ్చెఁ జాముండ దొ్రిష్ట్రజనుల
కిట్లు రాక్షసభావంబు నెనసెనతఁడు తత్క్షణంబునఁ దచ్ఛాపసత్త్రయోమెం, ౧౯౬
సీ॥ అఖిలప్రపంచంబు నవలీలసృజియించి తనరారునటువంటి ధాతృపౌత్రు
సకలవాచంయమసంస్తూయమానుఁడౌ నల పులస్త్యమునీంద్రు ననుఁగుఁగొడుకు
వేదవేదాంగాది వివిధవిద్యలుగూడ శ్రద్ధమైఁజదివిన సన్మనీషి
క్షమచు విశ్వావసుసమభిధానంబుచేఁ బిలువంగఁబడియెడి యలఘుచరితు
మంత్రపూతమైనమాంసంబుదినుటకై యేఁగుదెంచి భూసురేంద్రుచేత
శప్తుఁడైన యానిశాచరాకారుని జూచి యచటనున్న క్షోణిసురులు, ౧౯౭
సీ॥ కొందఱుచనిభీతి గోరాజవాహను కాళ్ళపైఁబడి రీశ! కావుమనుచుఁ
గొందఱుపోయి యాయిందీవరాక్షుని శరణుఁబొందిరి రక్ష హరి! యటంచుఁ
గొందఱేగి రయంబ బృందారకజ్యేష్ఠుప్రాపుఁజొచ్చిరి దేవ! పాహియనుచుఁ
గొందఱు గాయత్రికూరుచుండిన యజ్ఞశాలడాఁగిరి యంబ! యేలుమనుచుఁ
గొందఱు జపించి రెంతయు గుండెపగిలి శుద్ధమనమున రక్షోఘ్నసూక్తములను
నంద ఱన్నివిధంబులఁ దొందరపడి వందురి యతండు తనదైనచందమునకు, ౧౯౮
వ॥ కనులవెంట గిరగిర నీళ్ళుదిరుగ బ్రహ్మపాలికిం బరువెత్తి ౧౯౯
కం॥ “మనుమఁడ నీకుఁ బులస్త్యుని తనయుఁడఁ బ్రస్థాతృశాపదగ్ధుఁడనై యీ
దనుజాకారమ దాలిచితిని జిహ్వాలౌల్యమునను దిని పశుగుదమున్, ౨౦౦
కం॥ ఎఱుఁగక హోమార్థముగం బరికల్పితమైనదాని భక్షించితి నో
పరమేష్ఠి! తిరిగి నరత న్దరుణించుచు రాక్షసత్వనాశకుఁడగుమా” ౨౦౧
వ॥ అనినవిని పితామహుండు ప్రస్థాతతో సామపూర్వకంబుగా నిట్లనియె. ౨౦౨
ఆ॥ బాలకుండు వాదుపౌత్రుండు వీఁడు గురైఱుఁగఁ డెదియుఁగాన నెంతయును స
హించి రాక్షసత్వ మెడలంగఁజేయుము మహీసురేంద్ర! నాదుమాటవినుము” ౨౦౩
వ॥ అనినవిని యమ్మౌని ౨౦౪
ఆ॥ “ పశుగుదం బశుద్ధపఱచి ప్రాయశ్చిత్తమునుజనింపఁజేసె ననఘ! యితఁడు
గాన యజ్ఞవిఘ్నకరుని శపించితి నెపుడు రాక్షసత్వ మపనయింప” ౨౦౫
వ॥ నావుడు బ్రహ్మదేవుండు ౨౦౬
క॥ ఏతత్క్రతుసిద్ధికిఁగా నాతతగోభూప్రదానహవనము లెల్లన్
జేతును బ్రాయశ్చిత్తం బీతని దైతేయభావ మెడలింపు దయన్” ౨౦౭
వ॥ అనుటయు మరల నతం డిట్లనియె. ౨౦౮
కం॥ అనలము శీతలమగునో వనజారికి వెచ్చఁదనము వచ్చెడినో నే
ననుమాట యన్యథాయా ననిమిషపరివృఢశతామలాంఘ్రిసరోజా! ౨౦౯

రాక్షసులు భుజించు శ్రాద్ధములు

వ॥ అనియిట్లు ప్రస్తాత పలుకుటయు రాక్షసరూపుండైన విశ్వావసుం గని బ్రహ్మ యిట్లనియె. ౨౧౦

క॥ "నీ వీరూపముతోడన గౌతమా! నేను చెప్పినోపంగానిచోఁ
బావనము చమత్కారపురి కరుణాదికే [illegible] ప్రియము [illegible]. ౨౧౧

ఆ॥ లంకనుండివచ్చి లక్షోపలక్షల యసుర [illegible] నాగరికింపు
చున్నవారు కోరి యున్నతపద. [illegible] రాజసము నాగర ప్రియముగ. ౨౧౨

క॥ భూతప్రేతపిశాచము లాతత కూశ్మాండములును [illegible]
ప్రేతులగు దనుజులును గల శేకత్తే [illegible] నింకను దనుజా! ౨౧౩

ఆ॥ అచటికరుగునట్టి యవనీప్రజల వారు నిగ్రహింతు [illegible] నిమిషమునను
నెదుట నాగరుఁడు సమీక్షింపఁబడినచో భయమునఁ బొంది పక్షి పారుచుంద్రు.

తే॥ అట్లుగావున నచ్చటి యఖిలదానవులకు నేలికగను పొమ్ము పుత్ర! నీవు
ఇపుడె రాక్షసరాజ్యంబు నేను నీకు నిచ్చినాఁడను శీఘ్రమై యేలుమనుచు" ౨౧౫

వ॥ అనియిట్లు చెప్పుటయు రాక్షసుండిట్లనియె. ౨౧౬

ఆ॥ "అసురవరులమీఁద నాధిపత్యంబును బొందు నాకు నేవి భోజ్యములవి?
భృత్యతతికి నేమి పెట్టంగవలయును? కరుణయుంచి చెప్పఁగదె సురేశ! ౨౧౭

క॥ ఏరాజు భృత్యజనులను గూరిమిఁ బోషింపకుండు ఘోరతరంబౌ
రౌరవనరకమునం బడు నారాజని విన్నవాఁడ నార్యులవలనన్" ౨౧౮

వ॥ అనియిట్లు వక్కాణించుటయుఁ జతురాననుండు ౨౧౯

క॥ "తిలదర్భహిరణ్యములం గలితముగానట్టి శ్రాద్ధకర్మము తీర్థం
బులఁ బెట్టఁబడినదైనను బలిమిని నీకొసఁగినాఁడ బాలక! కొనుమా. ౨౨౦

సీ॥ కంపలవెంబడిగల యశుద్ధముదిని బలిసియుండిన యూరఁబందిగాని
పశుచర్మకృతములౌ పాదరక్షలు దెచ్చి కొరుకు చిల్లులందూఱు కుక్కగాని
బూడిదలంబడి పొరలుచుఁ గడుఁ గఠోరంబుగాఁ గూయు గార్దభముగాని
ప్రవహార్తవార్ద్రవస్త్రచ్ఛన్న మృదుతనూవల్లియై యున్న పుష్పవతిగాని
చూచుచుండఁగఁ బెట్టెడి క్షోణిసురుల శ్రాద్ధములఁ బోయి నీవు సమృద్ధముగను
గుడుచుచుండుమి యవ్వార లిడుపదార్థములను భృత్యయుతంబుగం బుత్ర! యెపుడు

తే॥ ద్వాదశాంగుళములుగూడ దాఁటిపోయి మూలరహితంబులైనట్టి మాఱుదేలి
దర్భలంజేర్చి విధిరహితముగ నెట్లొ పెట్టు శ్రాద్ధంబులన్నియు బిడ్డ! నీవి. ౨౨౧

ఆ॥ తిలలో యవలో తైలకలితంబులో నవ్వూపములో లేక పెట్టఁబడెడి శ్రాద్ధ
ములను బోయి నీవు లలి భుజియింపుమీ యిచ్చినాఁడ వానినెల్ల నీకు. ౨౨౨

ఆ॥ తలకుఁ బోసికొనియు తానంబు సేయకో ధవళమైనవలువ దాలుపకయు
పెట్టఁబడినయట్టి పితృకర్మ మంతయు నీకుఁ గైకసంబు సో కుమార ! ౨_౨౪

సీ॥ వ్యభిచార మొనరించు నంగన పెనిమిటి యొకతెల్లఁ దెల్లని పాడఁగలాఁడు
పుష్పిగోళులతోడఁ బొక్కుడియాతండు గుప్తాంగుడై యుండు గుములునతఁడు
తస్కరత్వమునకుం దలపడినట్టిండు బలుకర్షి కష్టించి బ్రతుకునట్టిఁ
డంగలోపంబున నంగలార్చెడివాఁడు బహుశాంగుడు మంత్రికుడెడివాఁడు
కోఁతివస్నె పండ్లయాతండు నగ్నుఁడుం గాఁపుదాసితోడఁ గాఁపురంబు
సేయువాఁడు వచ్చి యేయార్థికంబునం గుడుచు రక్షింపఁగోరుక ! నీది. ౨_౨౫

తే॥ ఏముఖంబున దక్షిణ యీయఁబడదో, యొద్ది సాశౌచకృతమగు, నెచట బ్రహ్మ
చర్య మాచరితముగాదు చక్కఁగాను వానివానిఫలంబు నీకౌను బిడ్డ ! ౨_౨౬

ఆ॥ శ్రాద్ధ వైశ్వదేవ సప్తతంతువులయం దతిథి యరుగుదెంచి యాదరింపఁ
బడకయున్న యెడలఁ దడయక యవియెల్ల నీయధీనమగును నిశ్చయముగ. ౨_౨౭

ఆ॥ శ్రాద్ధమాచరింప సంకల్పమొనరించి కర్తగాని భోక్తగాని తుదకు
మౌనముననుండ మాటాడఁ గడఁగుచో నదియు నీకు భోజ్యమగును వత్స ! ౨_౨౮

ఆ॥ భిన్నపాత్రములనో మన్ననం గావింపఁ బడినపాత్రములనో పాకభోజ
నాదికంబొనర్చు నాశ్రాద్ధముంగూడ నిచ్చినాఁడ రాక్షసేంద్ర ! నీకు. ౨_౨౯

సీ॥ యచ్ఛాద్ధకృద్భోక్త లాదినంబున బ్రహ్మచర్యంబునకపుడు చపలులగుచు
యచ్ఛాద్ధకర్మమం దెంతయు వికృతముల్చేయంగఁబడును షజ్జిగయు నుప్పు
యచ్ఛాద్ధమందలి యర్చనమంతయు జాజిపూవులచేత జరుపఁబడును
యచ్ఛాద్ధమందున నాయసపాత్రల భోజనంబిడుదురు భూసురులకు
గ్రహణసంక్రమణేతర కాలములను పావనభోజనములు రాత్రియగును దేవ
వద్ది మంత్రక్రియాహీన, మెది త్రిపాత్రరహిత మాశ్రాద్ధములుగూడ రక్కసులవి॥

—♦ యజ్ఞవాటికి సౌదాసుబరిసమ్ముటు. ♦—

వ॥ అనిపలుకుటయు నవ్విశ్వావసువు రాక్షసస్థానంబునకుఁ జనియె. నంత నైదవ దినంబున బుత్విజాలందఱు నవగాహనమాచరించి శుభ్రవస్త్రంబులం దాల్చి శుమ్మరై సదోమధ్యంబునం బ్రవేశించి ఫలస్త్యబోధనుండి హోమంబు వేయుచును బ్రేమ లుప్ప తిరమానమ నందుటయు యజ్ఞశాలాలనుబగు సభలాములును నధికానందంబున నుండెడ మద్గాత సామగానముచ్యమాన తంత్రములఁ జలుపఁదగు చైదంబున తేషుక్రమించి సత్వర రంబులొనరించె. నట్టి నరలు హోమహోమంబు సేయు నుద్గాతసామగానరంబుపక్ర మణము తంత్రకర్షణము చిత్తంబున నాఁడఁగోరి సామగాన క్రియయు సంఖ్యావతి

యు ఛందోగుఁడగు దేవశర్మసమభిధాను సంతానమును నగు నౌదుంబరియను కన్యక
యరుదెంచి యుద్గాత నుద్దేశించి ౨౩౧

— జౌదుంబర్యుద్గాతృసంవాదము —

ఆ॥ " సామసూచ్యమాన శంద్ప్రవర్తన మెట్టులెట్టులగునో యట్టుపోయి
దక్షిణాగ్నిఁ బ్రేల్చి. దాన నీపాపంబు వాయు. లేకయున్న వ్యర్థమిద్ది " ౨౩౨

వ॥ అని సాభిప్రాయంబుగా ననిన విని యా యుద్గాత తదుక్తార్థంబు నాలోచించి
యాశ్చర్యపడుచు నక్కన్నియతో నిట్లనియె, ౨౩౩

కం॥ " ఎచ్చోటినుండినీవిపు డిచ్చోటికి వచ్చితమ్మ యిభయానరో ! యే
సచ్చరితు నకుఁగుబిడ్డవు ? పొచ్చెములేకుండఁజెప్పి పొగడఁగఁబడుమీ " ౨౩౪

వ॥ అనియిట్లడుగుటయు నౌదుంబరి ౨౩౫

తే॥ " ఒక్క గంధర్వు తనయనై యుండి నేను శాపవశమున నిటు దేవశర్మయనెడి
ష్మాసురున కుద్భవించితి సంయమీంద్ర ! విహిత పూర్వభవజ్ఞాన సహితనగుచు " ౨౩౬

వ॥ అనవుడు నుద్గాత మఱియునిట్లనె. ౨౩౭

కం॥ " ఏగంధర్వునికూఁతురవు ? వేగుణవంతుఁడు శపించె నిటువంటి నినుఁ ?
బాగాయె. మానుషత్వత్యాగం బెపుడౌనునీకుఁ దనయా ! చెప్పుమా " ౨౩౮

వ॥ నావుడు మరల నౌదుంబరి ౨౩౯

కం॥ " నారదుఁడు పర్వతుండను పేరుల గంధర్వవరులు విదితులెకద ! య
వ్వారలలోపలఁ బర్వతు గారాబపుబిడ్డ నేను గాశ్యపునరా ! ౨౪౦

ఉ॥ నారదుఁ డొక్కనాఁడు తన నాణెపువీణియ తానభంగవై
తీరున మీఁటు వానిఁగని తీరు తెఱుంగనిదానవయ్యు నే
నూరక నవ్వుచుం గనలునొంది యతండు " మనుష్యధర్మముల్
గూరి హసించినందులకు గోల ! మనుష్యవుగమ్ము పొమ్మనెన్. ౨౪౧

ఉ॥ [illegible]నుషభావమొందినను ష్మాసురవంశమునన్ జనించి యా
స్థానమునందుఁ దత్తనువు త్యాగము సేయునటు ల్వ్యథింపుపోవర
చేనును నాదుతండ్రియును నెంతయు వేఁడఁగ నాదుమోక్షమున్
దాను క్షమించి యిట్లనియెఁ దన్ముని శాపవిమోచకంబుగన్. ౨౪[illegible]

తే॥ " శ్రీచమత్కారపురమున క్షితిసురేంద్రుఁడుం గులీనుఁడు వేదవేదాంగవిదుఁడు
నై చెలంగెడి [illegible] గృహిణి సత్యభామాఖ్య కడుపున జననమంది [illegible]

ఆ॥ ఎపుడు బ్రహ్మ దేవుఁ [illegible] యజ్ఞమాచరించు నపుడుపోయి
యూరకుండ కచటి యుద్గాత [illegible] గాంచి తయముదక్కి [illegible]

ఉ॥ "స్థానముగాని స్థానమున నుంచెదు పూజనుచేసి" యంచు దేవతా
మానినివిశిష్టమౌ సమితి మాత్సరమొంది యెసంగు శాపమోచనం
బౌ నపుడే" యటంచుఁ గలహోన్ముఖ నిట్లు కథించి మాయకం
బైన యమర్త్యమాత్రికి విధిత్వము నిర్మలమైన మానసమ్ము మియ్యెడన్." ౨౪౫

వ॥ అని వక్కాణించినయంత నక్కలహప్రియ యుద్యానదేవతలకు నిట్లనియె. ౨౪౬

ఉ॥ "తుష్టినొసంగితి నీకుఁ బ్రమోదము నెత్తి! నిష్టపదస్థమై ప్రభుత నీకగు దుష్టుల నిన్ను నుద్ధతిగ భూతలమందు నెగడుమిన్ నదియేగతి
దుష్టులె వాదుకృతిన్ వెడలి దోషితులయ్యెద కీవు దేవతా
విష్టపజాత. వెంతయును వేడుక నెమ్మిని నాను నీకిఁకన్" ౨౪౭

వ॥ అనవుడు నౌదుంబరి ౨౪౮

శా॥ "ఆనందంబునుబొంది నాకు నొసఁగంగల్గుచో విప్ర! యిం
కా నేఁజన్నమునందు నేనియును నీయర్చన్ సదోమధ్యము
స్థానంబందున నిల్పి దానియొకఁ సంకు ప్రచారంబు సెం
తేనిం జేయఁగనౌను స్వర్గమున నాఁ దెల్పి యా చాప్పునన్" ౨౪౯

వ॥ అనినవిని యుద్యానదేవత లిట్లనియె. ౨౫౦

—♦ దేవతలు స్వర్గాదివరమిచ్చుట. ♦—

తే॥ "ఇదిమొదలుగాఁగ యజ్ఞమున నెవరు చేసినను సదోమధ్యమందు నిన్ను నిలిపి ప్రీతి
గంధపుష్పాద్యలంకృతంగా నొనర్చి సెలవు శంకుప్రచారము లీవు సెయుఁడు. ౨౫౧

తే॥ అఖిలదేవసమాగమమందె యిట్లు ప్రీతినంటిని నౌదుంబరీ! మదుక్తి
యన్యథా గాదు. మంగళ మగుచు నీకు. స్వర్గలంబగుచు సంతోషమందుమింక. ౨౫౨

కం॥ సదమున నిను స్థాపింపక యుది గావించినను వ్యర్థమే యయ్యెడి బూ
తలలోఁ బ్రేల్వఁగఁబడునయ్యాదివలె నౌదుంబరి! మఖావిఘ్నకరీ! ౨౫౩

సీ॥ కదళీ జంబీర ఖర్జూర దాడిమ సహకార పనసాది సత్ఫలములుఁ
కనకసూత్రమ్యూత కౌశేయరాంకవాద్యత్యర్ఘ్య నూత్న దివ్యాంబరములుఁ
గ్రైవేయ కాంగద కంకణకుండల ముకుటాదికలధౌత భూషణములుఁ
పారిజాతాశోక వకుళాది పరిమళమిళిత నానావిధ ప్రసూనములుఁ
ధూపదీపాదికంబులఁ జేయుదంతి సాంతి సదోమధ్యగతయైన నీకొసంగి
కొలుచు వారెక్కుడ నెక్కుడా నొకఁ గోటిగుణితఫలముగల్గి నెగడఁ దప్పకప్పుడంతి కనఖ!
ఫలసమీహితములగు దెసలను నలి నీకు! యొక్కఁ కపుడె యంబరయానం
బెక్కఁ గొంత నరీక్షింపుము సలిపెద నీపూజ యొడిరయి సద్ధేతువునన్" ౨౫౪

వ॥ అనియిట్లు వారు ప్రహృష్టులయి దేవతలిట్లనిరి. ౨౫౫

తే॥ "యుక్తమైనవాక్య ముక్తము నీచేత భూసురాగ్రగణ్య! భూరిపుణ్య!
యస్మదీయమైన వ్యాహారమునఁగూడ సత్యమగును నిది యసంశయముగ" ౨౫౭

— ఔదుంబరీ శాపవిమోచనము. —

వ॥ అనియిట్లు దేవతలు తథాస్తనుచున్నను సుద్గాతయుండుముండు మనుచున్న మాయమ విమానగృహీతయై వియత్పథంబున విలసిల్లుటయు 'దేవశర్మబిడ్డ దేవియయ్యె' నని నాగర స్త్రీలందఱు నాగుణవతిని జూచుటకు వేగంబుగం జనుదెంచి ఫలమాలర్పించి కొందఱును వలువలొసంగికొందఱును భక్తిచే బహుభంగులఁ బూజించిరి. దేవశర్మయు నాశ్చర్యపడుచుఁ బ్రహ్మప్రాంతగంగంబునఁ బత్నిసహితంబుగం జనుదెంచి ప్రణామమాచరించుటయు ౨౫౮

కం॥ "జనకా! జననీజనకులు తనయులకు నమస్కరింపఁదగునయ్యా! శే
జనుచుంటిఁ ద్రిదివమునకిప్పనివలనను మరల వారుఁ బతనముగలుగున్. ౨౫౯

ఆ॥ ఉండుఁ డిటనె యమ్మయును నీవు నేఁడెల్ల నవిమిషోత్తములను యాచ్నఁజేసి
యీమొదళ్ళలోనె యేఁ దోడుకొనిపోదు స్వర్గమునకుమిమ్ము జనక! నమ్ము" ౨౬౦

వ॥ అని యౌదుంబరి యాశ్వాసించుటయు వార్కిఁ౦చి యనేకజనులాచరించు శాత్మజాతార్చనంబు నవలోకించుచును నఖిలజనులకంటెఁ దమ్ము ధన్యులుగాఁ దలంచుచును దలిదండ్రు లిరువురుం దత్స్థలంబున వ్యవస్థితులైరి. బంధుజనులందఱు నా శాలం బ్రశంసించుచుం జనుదెంచి. రప్పుడు భృగువు సదస్సునుండి చతురాననసవిధంబునకుం జని ప్రాంజలిబంధుండై ౨౬౧

తే॥ "క్రతుసదస్సున నుద్గాత కన్యఁదెచ్చి నెత్తిపైఁబెట్టుకొను టేటి నీతియయ్య!
యీ కతంబునఁ దనమార్గమెల్ల నతఁడు వేదబాహ్యంబుగాను గావించినాఁడు. ౨౬౨

కం॥ తన్నాగరకన్యకకుం గ్రన్నన దేవత్వమిడిరొఁ గ్రతుభుజులకట.
దిన్న నిఁక సోమపానం బన్నారియు మేముఁ గలపి యటుఁ జేయఁగనా" ౨౬౩

వ॥ అని చెప్పుటయు విధి యాయుద్గాతం బిలిచి ౨౬౪

ఆ॥ "ఎవ్వరీకుమారి? యేమిటికీసదోమధ్యమునకువచ్చి మాటలాడె?
నేలగొప్పఁజేసి తీబాలికను నీవు? వాస్తవంబు నుడువవలయు నిపుడు" ౨౬౫

వ॥ అనవుడు నుద్గాతయిట్లనియె. ౨౬౬

కం॥ "శాపభ్రష్టత ధరణీప్రాపితగంధర్వి యీపె బ్రాహ్మణకులమం
దే పుట్టెను. నీముఖమున శాపాంతము చెప్పఁబడియె పమరాశనుచే. ౨౬౭

కం॥ కోపమున శాపమిచ్చియు శాపాంతము వారేఁడే ప్రసాదించెను. నే
నాపయి వరమునొసంగితి నాపైవ కంతుప్రచార మార్గంబునఁ గా" [illegible]

వ॥ అనియిట్లు బ్రహ్మకు సదుత్తరంబుఁ జెప్పుచుండ

— బ్రహ్మయజ్ఞంబునకు మాతృగణంబులువచ్చుట —

సీ॥ గంధర్వులందఱుం గడుభక్తిమై వేం నర్చించుచుండుదు రన్వహంబు
సిద్ధులు స్వాభీష్టసిద్ధిఁగోరి సతంబు వేనిని బూజింత్రు వివిధగతుల
సాధ్యసమూహంబు శ్రద్ధ వేనిభజించి సాధింతు రాత్మీయసంపదలను
మరుదోఘములు వేని పఠిచఱిసేవించి మహనీయతములౌచు మనుదు రెపుడు
నట్టిమాతృగణము లౌదుంబరీస్థితి వెండికొండనుండి విన్నవగుచు
హాటకేశ్వరమున కరుదెంచి యాడుచుం బాడుచును హసింపఁబరఁగుటయును

వ॥ తత్కోలాహలంబువిని బ్రహ్మవిష్ణ్వింద్రాది సర్వగీర్వాణులును విహ్వలు పడి 'యిదియేమి' యని యజ్ఞమంటపమునుండి లేచిరి. పదపడి మాతృగణంబులన్నియుఁ బద్మజునకుఁ బ్రణమిల్లి ౨౨౧

తే॥ "వాయుదేవుండు మముఁబిల్వ వచ్చినార మనఘ! నీచేయుమఖమున. కధ్వరంబు లను హవిర్భాగములులేవుకనుకమాకు రాకమసలితి మిన్నాళ్ళదాఁక నిటకు ౨౨౨

కం॥ ఔదుంబరీప్రభావం బీదినమునఁ జెవులఁబడుడు నేతెంచితి మి
ష్టాదేవ! యాపెఁగని యభివాదనపూర్వముగఁ గొలిచివచ్చితి మిటకున్. ౨౨౩

కం॥ పర్వతుఁడను పేరిటి గంధర్వుఁడు మహనీయుఁ. డతని తనుభవయగు నీ
గీర్వాణసుప్రతిష్ఠిత సర్వాభీష్టంబు లొసఁగు సతులకు నింకన్. ౨౨౪

కం॥ స్థానంబుమాపు మాకు శతానంద! యటన్ వసింతు మందఱమును మే
మానందమునను, నఱువదిపై నెనిమిది మాగణములు. పరికింపు మొగిన్" ౨౨౫

వ॥ అనినవిని యంబుజాసనుండు యజ్ఞమంటపం బష్టషష్టిమాతృగణంబులచేతను త్రయస్త్రింశత్కోటిదేవతలచేతను సంకీర్ణమగుటయెఱింగి శ్రుతాధ్యయనసంపన్నుఁడును నపరబృహస్పతియు నాగరజాతుండును నగు మధ్యగుం బిలిచి మౌనంబువీడి ౨౨౬

ఆ॥ "ఈపుపోయి యఱువదెనిమిదిగోత్రాల నాగరులనుగూర్చి నయముతోడ
నీగణంబు లఱువదెనిమిదింటికి నొక్కొక్కరు స్థానస్థలము నొసఁగుఁడనియు ౨౨౭

[illegible] నీమాతృగణముల కొన్నశీతి గాన నీసాయమును నాకుఁ గరుణయుంచి
[illegible] జెప్పుమయ్య మధ్యగా! వేగిరముగ హామాటగాను" ౨౨౮

[illegible] సతం దతిత్వరితంబుగా నరిగి యా నాగరులందఱి [illegible] నత్యంతవినయోపేతంబుగా నభివాదనమాచరించి యంతయు వ[illegible] [illegible] నాగరు లదివిని యగ్గలంబుగు [illegible] నొక్కొక్కగణమున [illegible] స్థానం బొసంగిరి. పదపడి మాతృకలు పరమేష్ఠికిం బ్రణమిల్లి [illegible] [illegible] ప్రదేశంబులం బ్రవేశించి తదాచరిత నానా [illegible] బాడుచు నవ్వుచు ౨౨౯

కం॥ " చనుమ మతియొక్క స్థలమున. కనయంబు వసింతు మిందె. యస్వత్ర యిటుల్
కనఁబడరు భక్తభూసురు. లెనగా దెద్దియును పాటు కేశ్వరమునకుఁ " ౨౮౦

—♦ సావిత్రి మాతృగణంబుల శపించుట. ♦

వ॥ అని పలుకుచుండు సమయంబునకు సావిత్రివచ్చి యజ్ఞశాలం బ్రవేశింపఁ
బోవుటయు బ్రాహ్మణులు నమస్కరించి ౨౮౧

తే॥ "బ్రహ్మ గాయత్రియను పేరి పడతిమిన్నఁ బరిణయంబయి సవనంబు జరుపుచుండె.
నట్లుగావున సావిత్రి! యరుగకమ్మ యా సదోమధ్యమున కీవు వ్యర్థముగను" ౨౮౨

వ॥ అని నివారించుటయు నాయమ యత్యాశ్చర్యంబున దుఃఖసమేతయు
బాష్పవ్యాకులలోచనయు నై యాడుచుం బాడుచు మత్సాహముం బ్రకటించు
మాతృకలం జూచి గద్గదస్వరంబున నిట్లనియె. ౨౮౩

చ॥ " సవతికి యుక్తగౌరవము సల్పి నమస్కృతిగూడఁజేయ కి
ట్లవమతి నాకుఁ జేసితిరి. యందున మీరిఁక నెన్ని నాళ్ళకే
నవలకు నేగ కింద మనుఁగడాలయు ముండెడు మీ శోకప్వడుఁ.
బ్రవిమలభక్తి నాగరకబ్రాహ్మణపూజయు నుండ దెన్నడుఁ. ౨౮౪

కం॥ చలికాలంబునఁ జలిచే బలుగ్రీష్మమునందు రశ్మిపటలముచేతన్
జలదాగమమున జలముల వలఁ గ్లేశమునొందుచుండుఁ డీలు మిగులన్ " ౨౮౫

వ॥ అనియిట్లు శపించి నాగరస్త్రీరత్నంబులు తనచుట్టుం జుట్టుకొని రోదార్పు
చుండ నందరయుండుటయు నూర్యభగవానుఁ డస్తంగతుఁడయ్యె. యజ్ఞమంటపంబున
యాజ్ఞికబ్రాహ్మణుల శాస్త్రార్థ చర్చారూపంబగు మహాధ్వని బయలువెడలె. నంత
శపింపఁబడిన మాతృక లందఱును ౨౮౬

కం॥ " ఈవిడశాపము తప్పదు కావున నాదుంబరి సకాశంబునకున్
బోవుద మాతుమ ధృవముగ నీ వచ్చిన కొలఁదిఁబాపి యొలమి పొనర్చన్ " ౨౮౭

వ॥ అని యాయమ యంతికంబున కరిగి ౨౮౮

కం॥ " మేమందఱమును దేవిరో! యామతమున కరుగుదెంచు హేతువ్రసంగ
న్యాయమణివై పొలిచెడి నీ ప్రేమ పావిర్భాగములు లభించెను తెలుపన్. ౨౮౯

తే॥ నాగరస్త్రీజనంబుల నడుమఁజేరి పరమ దౌర్భాగ్యయుతయుంబు గరిమనిడి
యుండి సాక్షిత్వయిటనంచు నొక్కయింతయేనియును మాకుఁ దెలియుఁ దెల్పఁబడదు.
ఆ॥ అధికతంబుగాదు న్యాడుచుం బాడుచు నున్న వార మేము తిన్న నిపుడు.
గుడుము చేతికిడినం గొడుక్కబండగను మేము యజ్ఞభాగమబ్బ వార్త పడవు.

కం॥ అందులకై, శపియించెను మమ్ము గాంధర్వపుత్రమా! యావె మమున్
మందరు లెవరుం జెందని కుందుర్గ కొంద్రిగాంచిన గోవ కే మింకన్. ౨౯౦

తే॥ వ్యోమయానంబు మొదలగు నున్నతస్థితులకు సెప్పుదును భంగంబుగలుగకుండ
నాచరింపంగవలయుఁ గల్యాణి! నీవు, త్రిజగముల నీదుమహిమంబు స్థిరతగాంచు"
వ॥ అనవుడు నౌదుంబరి యిట్లనియె. ౨౯౪

కం॥ "సకలసురాసురులకు మతియొకవిధమునఁ జేయరాకయుండెడి సావి
త్రికృతమునకు మాఱొసఁగుట సుకరమె? యైనను యతింతు శుభమొనఁగూడన్.

తే॥ అలువదెనిమిదిగోత్రాలయందు మీరు బ్రహ్మచేత నియోజింపఁబడినవార
లటు నిశావేళలందున హాస్యముఖసంజ్ఞలం బూజగైకొని సంతసిలుఁడు. ౨౯౬

ఉ॥ ఈదినమాది నాగరులయిండ్ల శుభక్రియలందు మీకుఁ బూ
జాధిక మాచరింపఁబడు. నట్టులె కోటులు వీటినాకిటన్
మోదముతోడ హాస్యరసముం గురిపించుచుఁ గొల్చువారిదు. రీ
చైదములందు వేల్పులకు జన్నములంబలె మీకుఁ దృప్తియౌ. ౨౯౭

కం॥ ఎవ రీ యస్మదుదీరితమవు పూజన మాచరింప, రవ్వారలకున్
దెవుళు లుదయించుఁగావున నవనాస్థం బుండుఁడమ్మ యన్నగరమునన్. ౨౯౮

కం॥ శాపవ్యాజంబున మీ కీపగిదిని వరముదొరకె నికనేటికి మీ
రాపచ్ఛంకవహించెద. రీపురిఁ గాఁపురము సేయుఁడీ తమి దేవుల్!" ౨౯౯

—• ఔదుంబరి పూర్వజన్మవృత్తాంతము •—

వ॥ అనియిట్లు చెప్పుచుండ దేవశర్మ పర్వతాఖ్యగంధర్వుండై పత్నీసహితంబుగా నటకువచ్చె. నౌదుంబరి కుపితుఁడైన నారదమహామునిచే శపింపఁబడినప్పుడు ౩౦౦

మ॥ "మలమూత్రాదిక సర్వదోషయుతమౌ మానవ్యగర్భంబునం
దిల నేఁ బుట్టఁగఁజాలఁగావ జనకా! యీ వంబతోఁగూడ భూ
స్థలికిన్ రమ్ము. వరత్వమొంది వసుపం ద్వుత్పత్తి గర్భంబునం
దెలమి న్నన్ను సృజింపు. మట్లయిన నా కేమందు లేమండెడిన్" ౩౦౧

వ॥ అని పర్వతుం బ్రార్థించి యట్లు మనుష్యుఁడై పుట్టి వానప్రస్థాశ్రమంబున [illegible] నతనిభార్యయం దవతరించినది. యీవిధంబున నయ్యధ్వర[illegible] [illegible] యౌదుంబర్యాశ్వనంబుతో నతిక్రాంతమగుటయు నాయమ జనకుఁడగు పర్వతుం గాంచి. ౩౦౨

[illegible] రేపటడ నిచటు నమర్థ. నాపిత! తీర్థంబులెల్ల మండెడి నటు. శ్రే
ష్ఠో పేతత పృథులమై యౌవయి మువ్వురముఁ జనుద మమరయుతముగన్. ౩౦౩

[illegible] నాతు వరంబుమైనయది నారదశాపము చూడ. దేవతా
[illegible] నదుర్లభంబుగను నిత్యమై తగు యాగభాగమే
నాకు లభించె జన్మగమ నాయన! యింకను బొర్లమాపియుం
[illegible] తల్లుతమ సెంతరూ నన్ను భజింపఁగాంచితిన్. ౩౦౪

—• బ్రహ్మ, అవభృథస్నానమునకుఁ బోవుట •—

వ॥ అనివక్కాణించె. నిట్లు హాటకేశ్వర క్షేత్రంబున సర్వకామసమృద్ధిమంతమై
యాయజ్ఞంబు పంచరాత్రంబులు జరుగుటయుఁ దత్సమాప్తియందు ౨౦౪

సీ॥ విధిచోదితములైన విపులదక్షిణలచే ఋత్విక్కులైనట్టి ఋషివరులను
విద్యోత్తమం దగువిధమైన సత్కృతిం దక్కటి భూదేవతల్లజులను
నాచ్ఛాదనప్రదానాదికంబులచేత నంధపంగ్వాదులౌ నగతికులను
బహ్వన్నమున దీనభావంబువహియించి పేరాఁకటంగుందు భిక్షుకులను
జాలఁదనిపి యంతఁ జాతుర్చరణసంపదన్వితులును మఱియు నాగమజ్ఞు
లై రహించు నాగరావనీసురుల రావించి దోసిలొగ్గి వినయమునను ౨౦౫

క॥ "కలికాలమువచ్చుటయును నిలఁగల తీర్థములు గుడులు నెంతయు మ్లేచ్ఛా
దులచేత స్పృశింపఁగఁబడి విలయంబునుబొందు. లేదు విచికిత్స యిటుల్. ౨౦౬

ఉ॥ కావున నేను భీతిపడి ఖస్థిత మామకపుష్కరంబు మున్
దావకభూమిఁ జేరిచితి. దానికి హాటకరాణ్మహాత్తచేఁ
గావలులైన మ్లేచ్ఛు లధికంబుగ మఱి కలికాలమందు నే
నేవిధమైనహానియును నేర్పడకుండెడి నిశ్చయంబుగన్. ౨౦౭

తే॥ తత్కృతంబుగ సవమిటు మత్కృతంబు.కనుకఁ ద్వద్భూమినిష్క్రియంబునను మీకు
నేమివలయునొ వాక్రువ్వఁ డిచ్చిపోదు నధ్వరంబుఫలంబు నా కబ్బునటుల" ౨౦౮

వ॥ అనివక్కాణించుటయు నాగరబ్రాహ్మణులిట్లనిరి. ౨౦౯

తే॥ "యజ్ఞదక్షిణయిూయంగ నభిమతించి యడుగుఁడనెదేని చెప్పెద మవధరింపు.
మానివాసంబునను సదా మనుచునీవు పరమపావనముం జేయవలసియుండు. ౨౧౦

క॥ నీవిచ్చటస్థాపించినపావనపుష్కరమునత్త బాగుగఁజెపు మో
దేవ! యుపగాహనాదిక యావత్క్రియ లేమొనర్తు మట శ్రద్ధమెయిన్" ౨౧౧

వ॥ నావుడు బ్రహ్మదేవుండు ౨౧౨

క॥ "పుష్కరమార్గగతై తత్పుష్కరతీర్థంబు నేను బూర్వమున మహా
దుష్కృతసందోహంబులు శుష్కింప సృజించియుంటి సుచరితులారా! ౨౧౩

తే॥ పుడమి నైమిశ మంబరంబునను బుష్కరము కురుక్షేత్ర మల జగత్త్రయిని విఖ్యా
లగుచు నున్నవియని మీర లాలకింపరే పురాణంబులను సంయమీంద్రులార! ౨౧౪

తే॥ అట్లుగావున నామాట ననుసరించి కార్తికశుక్లపక్షగైకాదశీది
నమునఁ బుష్కర మవనికిన్వచ్చి యైదహంబులుండును యిుష్కద్ధికార్థముగను ౨౧౫

తే॥ అయిదువాళులలోపల నందువచ్చి స్నానమొనరించియో లేక శ్రాద్ధములను
బెట్టియో యత్నయంబైనయట్టిఫలముఁ బొందుదురు శ్రద్ధగల్గినభూమిసురులు ౨౧౬

క॥ నే సత్యలోకమందు నివాసము చాలించి యైదువాసరములు నీ
భానురతీర్థమునందుండను జేసెద సంశ్రయము విమఁడు క్షితిసురవర్యుల్!" ౨౧౭

వ॥ అని పలుకుచుండియు మరల బ్రాహ్మణులిట్లనిరి. ౭౨౯

ఉ॥ "శాంకరమైన విగ్రహము స్థాపన సేసెదమిందు. సర్వదా
నీవకు నుండుచుక్ మఱియు నీదగు తీర్థము గూడ నిచ్చలుక్
దా విలసిల్లఁజేయు మజ! దాన నశించు జనాఘసంచయం,
బీవిడు యజ్ఞదక్షిణ యిదే ఘనమైనది యెంచ మాకిటన్. ౭౩౦

కం॥ ఈవిధమునఁ గావించిన నీవొనరిచినట్టియజ్ఞ మిఁక సఫలంబౌఁ,
దారకమైన ప్రతిజ్ఞయు వారిరి నెఱవేఱు సత్యవచనంబగుచున్"

వ॥ అనవుడు వెండియు బ్రహ్మదేవుండు ౭౩౧

తే॥ "మంత్రమునఁ బిల్వఁగాఁబడి మహితమైన పుష్కరము వ్యోమమునుండి పుడమినున్న
హాటకేశ్వరమునకుఁ దా నరుగుదెంచు. భూమిసురులార! యో జగత్పూజ్యులార!

ఆ॥ అస్మదగ్రమునఁ బయిమ్నాలె శ్రద్ధతోఁ శైలమంత్రమాదిఁ బఠనసేసి
యవల జపము సేయ నఘమర్షణము జాల్లియజ్ఞములు జపించివంతయగును. ౭౩౨

తే॥ సత్యలోకంబునుండి నే పరువవచ్చి జప్యమానంబులగు మంత్రచయము లెల్ల
శ్రవణ మొనరించుచుండుదు ఘ్మనిలింపవర్యులార! జగన్మాన్యచర్యులార!" ౭౩౩

వ॥ అని వక్కాణించుచుండఁ దన్నాగరులందఱు బహుదానపూర్వకంబుగా యాగసమాప్తి కనుజ్ఞ యిచ్చి. రింతలోపల నధ్వర్యుశ్రేష్ఠుఁడగు పులస్త్యుండు నాగరమునారితుండగు బ్రహ్మపాలికిం జని ౭౩౪

శా॥ "ప్రారబ్ధి కతువుప్రతిష్ఠనొండ సరిగం బర్హా ప్రభూ దక్షిణల్
నీయజ్ఞంబు సమాప్తమైనయదిపో నీ రేజసంభవ తాత! [illegible]
[illegible] [illegible] నీచేత [illegible]
[illegible] కర్మ [illegible] గొంతె [illegible] పాలింపుమా. ౭౩౫

తే॥ నాఁడవస్థయు బదమున వరుస నవభృథమ్ము గావింపవలె లెమ్ము తాత! నాడి
నావరింపంగ దక్షిణ [illegible] యంబువుల. పకాశమున కేగుదము విప్రగణముతోడ. ౭౩౬

[illegible] బుత్విక్కులైనయల వల్లరేవ హోతలునల్లురు నేగుదేర
[illegible] యరిగి హోమమాచరింపుము యయుక్తపద్ధతి మగ్ని. ౭౩౭

[illegible] నెల్లబుత్విజానావ నేదుదేర
[illegible] ౭౩౮

[illegible] నగునదెంచి.
[illegible] నుండి [illegible]
[illegible] నుండు [illegible]
[illegible]

సురలును క్షత్రియులున్ విశులు శూద్రులు దీక్షితులతోడఁగూడఁగా
మరిగి ప్రయత్నపూర్వముగ నం దవగాహన మాచరింపనౌ. ౨౩౧

ఆ॥ అట్లుగాన నాగరావనీదేవులతోడి భాషణంబు విడుమింక.
వారుగూడ లేచి వత్తురు నీతోడ నవభృథోత్సవమున నాడుపొంటె" ౨౩౨

వ॥ అనినవిని వనజాసనుండు కృతకృత్యుండగుటకు సంతసిల్లి గాయత్రీసహితంబుగం బయనమై జ్యేష్ఠకుండతీరంబునకుఁ జనియె. సురలును భూసురులును బలిష్యుండును బొంగుచుఁ బుత్రదారసమన్వితంబుగం [illegible]గిరముతిండిపోతుతండ్రి వెంటఁ బుణ్యజలావగాహనంబు పొందెం బోయి. ఱట్లవభృథస్నానార్థ మరుదెంచి యంబరంబునకు హస్తంబులెత్తెడి యఖిలజనులతోడం గూడి యా పుష్కరతటం బత్యంతసంబాధితం బయ్యె. బ్రహ్మగాని బ్రాహ్మణులోనర్చు వారుశేష్టిగాని యొక్కింతయుం గనంబడక యుండఁ దత్కార్యసమాప్తియందుఁ జతురాననుండు సర్వజనహితముగోరి సన్నిధిని సమయంబుగా నిలిచియున్న శతక్రతుం గనుంగొని ౨౩౩

కం॥ "ఏతత్సమ్మర్దమ్మున స్నాతులుగా వచ్చి దప్పునక్ వత్తిలు నీ
భూతలవాసులు దీక్షాన్వితులౌదనగు నన్నెఱుంగ నేరరు గానన్ ౨౩౪

తే॥ వెల్లయేనుఁగుపై నెక్కి వెదురుగడయంచివరఁ దగిలింపు మృదువైన జింకచర్మ
మవభృథస్నానవేళ నట్టి యాచర్మ మెదకములలోనఁ బడవేయు మనుకలేక! ౨౩౫

ఉ॥ స్నానము సేయువేళయని సర్వజనంబు నెఱింగి యయ్యెడన్
స్నానముఁజేసి పొందుదురు శాస్త్రసమీరితమైన శ్రేయమెం
తేనియు దూరసంస్థుఁడును వృద్ధుఁడు బాలుడుగాక సర్వులున్
దానము చేసి ప్రీతి నెంయఁ దత్ఫల మొందుదు రబ్జజాతభవా! ౨౩౬

వ॥ అనివాక్రుచ్చుటయు నతండు నట్లయని పదివడించి [illegible] శాఖవైన వెదురుగడచివరఁ గృష్ణాజినంబు దగిలించి జలమధ్యంబు [illegible] యందుఁ బితామహుండు స్నాతుఁడాముండగుచుండ స్వయంబుగా [illegible] బడవైచె. నంత [illegible] ధర్మ్యగవాక్షులందఱును విశేషించి [illegible] హితులై యందు స్నానమాచర్య [illegible] గతభుజాలతోడం, గృతస్నానులై [illegible] యుండుగా నొక్కనిలుచున్న [illegible] మఱియునిట్లనిరి.

—• బ్రహ్మ యింద్రాదులకు వరములిచ్చుట. •—

ఆ॥ "నీవు పూనకము గట్టి నిలుచుండి శ్రద్ధ నీక్రతువునందుఁ జాలఁ గష్టపడితి.
కన్నె మిన్నయైన గాయత్రిఁ దోడ్తెచ్చి నాకుఁ బెండ్లిచేసినావుగూడ. ౨౩౮

కం॥ కావున యీయుష్మదభీష్టంబావర మర్థింపు మిత్తు. నగు భద్రము నీ.
కీ వనుగునది సుదుర్లభమై వర్తిలుఁగాక. తప్ప నాడినమాటల్" ౨౩౯

వ॥ అనియిట్లు పలుకుటయు నింద్రుండు ౨౪౦

ఉ॥ "ప్రీతుఁడ వైతివేని కడు పెద్దవరంబు నొసంగ నెంచితే
నేతదహంబునందుఁ బ్రతియేటను నేనుఁగుమీఁద నెక్కి వి
ద్యోతితమస్కరాగ్రమునఁ దోఁచు మృగాజిన మీనృతీర్థమం
దాతతభక్తిఁ జిమ్ము నృపుఁ డయ్యెడుఁగాక గతాఘుఁ డబ్జజా! ౨౪౧

ఆ॥ సకలశత్రువుల కజయ్యుఁడై యారాజు వ్యసనములకు నెపుడు వశుఁడుగాక
యుండవలయు నెంతయును సుఖంబుగ దేవ! యిదియె మామకీన మీప్సితంబు

తే॥ అన్యు లెవరేని యీతీర్థమందు వచ్చి తన్మృగాజినయుతముగం దానమాడ
వర్షకృతమైనపాపంబు వారలకును లేకపోవుటగాక నిలింపవంద్య!" ౨౪౩

వ॥ అని ప్రార్థించుటయు బ్రహ్మదేవుండు వెండియు నిట్లనియె. ౨౪౪

ఆ॥ "ఈత్వదుక్తమెల్ల నీప్రకారంబుగా నగును. నేనునుం దథాస్తటంచుఁ
బలికినాఁడ. దీనఁబడకుము సందేహ మెంతమాత్ర మింద్ర! యీవు మతిని. ౨౪౫

శా॥ ఈయానర్తము నేలునట్టియొడయం డీనాడు కుండంబుదా
డాయన్ వచ్చి తటస్థుడైన నను వేడ్కం గొల్చి యేనుంగుపై
హాయిం జక్కఁగఁ గూరుచుండి జలమధ్యంబందునన్ జింకతోల్
వేయంగల్గ జయంబునొంది మిగులన్ విఖ్యాతుఁడౌ ధారుణిన్. ౨౪౬

కం॥ ఇక్కార్యంబున కారయ నక్కార్తిక బహుళపక్షమందలి ప్రతిప
త్తిథ్యంబు ప్రశస్తం బందునుజక్కఁగఁ గుతపంబెచూచి చలుపఁగవలయున్. ౨౪౭

కం॥ ఆపుణ్యదినమున జనములు నేమంబునవచ్చి యిచట నీరాడినచో
నాపుణ్యముఁ బాసి యొకసమఁ దామొనరించినట్టి కోలలఁ దణుమూదు రవలన్" ౨౪౮

వ॥ అని యిట్లు చెప్పుచుండుటయు ౨౪౯

సీ॥ దైవతంబులకును ధన్వంతరికిఁగూడ నచికిత్స్యమైయున్న యట్టిదియును
వల్లకా కేడిన్నవిథంబునం దోఁచు పుట్టంబు మెయినిండఁ గట్టినదియుఁ
ద్రోపవంతనసోయి తోంబడివోటులం బడునట్లు కృశియించి మిడుకునదియు
నమలే కడుగుణో వడుగు వెట్టుచు నొక్క దండంబు నూఁతగాఁ దాల్చినదియు
నైయున్నహ్మణ్యరోగ వశం దరుగుదెంచి తమ్ము చూచును క్లేమమున దనతోడ నంచి
సమీపించి తనవ్ర కంచియొంతయు నమస్కరించి తా నిట్లనియె. ౨౫౦

కం॥ "నీవిటు యజ్ఞమొనర్చుటు దేవా! దూరమున వారిఁ దెలియంబడుదుర్
వారి నిప్పటికెటులో యేవచ్చినవాఁడ నిటుర. నేఁ దందు నిఁకన్. ౨౫౧

ఉ॥ ఇందుఁడు దక్షపుత్రికల నిర్వదియేడ్గురఁ బెండ్లియాడి ము
న్నం దొకరోహిణీసతినె యక్కునఁజేర్చి రమింప నల్గి యా
చందురునిన్ గ్రసింపుమని చయ్యన నన్ను సృజించె దక్షుఁ, డీ
చందమతండు చెప్పుకొన శంకరుఁ డక్కటికంబుఁ జూపుచున్ ౨౫౨

తే॥ ఒక్కపక్షమె చంద్రమునొడలునీకుఁ గబళమయ్యెడుఁ బొమ్మనెఁ, గడమపక్ష
మునను దినుటకు నెదియును గనఁబడమిని బిట్టు కృశియించుచున్నాఁడ నిట్టు నేను.

కం॥ జన్నము ముగిసినపిదపఁ జిన్నగ బ్రాహ్మణుని దనిపి తృప్తోస్మియటం
చన్నుడి తన్ముఖంబున విన్నఁగదా యమ్మఖంబు విశగాఁగుండుఁ. ౨౫౪

ఆ॥ ఏమఖంబుచివర నెంతేని తర్పితుండై ద్విజుండు తృప్తుఁడని యనండొ
యామఖంబు పుడమి వ్యర్థంబె యయ్యెడి నెన్నికోట్లధనము లీయఁబడిన. ౨౫౫

తే॥ అన్ని విధముల బాగుగానైనయట్టి యీమ్మదధ్వరమునను మృష్టాదనంబు
పెట్టి తృప్తోస్మియని యనిపింపుమయ్య యాగమోక్తంబు నెంతయు నాదరించి"
వ॥ అనియిట్లు దీనవదనంబున యాచించుచుయాసంబుజాసనుండు ౨౫౬

చం॥ "ఇదె పొంద లాహితాగ్నులగు నెల్లమహీసురులున్ ధరాస్థలిన్
ముదమున వైశ్వదేవవిధి మున్ బలులిచ్చి యను ర్వ్యకోటికిన్
దదుపరి నీకు నిచ్చెదరు. దాన నగుం బరితృప్తి. గాన నా
సదయుల తక్కులొద్భవుల చక్కికి నేగకు మెంతమాత్రమున్" ౨౫౭

—• యక్ష్మతీర్థోత్పత్తి. •—

వ॥ అని వాక్రుచ్చుటయు మరల యక్ష్మయిట్లనియె. ౨౫౮

ఆ॥ "భారతీకళత్ర! భవదీయమైనట్టి తీర్థమందుఁ జేరి తిన్న నేను
దపముఁ జేసికొనుచుఁ దనుయాత్రగడపెద. నాజ్ఞయిమ్ము వేగ నందుకొఱకు"
వ॥ అనవుడు బ్రహ్మదేవుండు పెండియు

ఆ॥ అట్టులైన నొంతయాశ్రమం బన్యత్ర యమరించుకొమ్ము యక్ష్మగదమ!
యడుగు మీద్విజాళి నభిమతస్థలమింత జన్నమునకు నేను చున్న వోలె" ౨౫౯

వ॥ అనినవిని చమత్కారపురధరణీసురులం బ్రార్థించి వారివలనఁ గొంతనేల యార్జించి యందాశ్రమంబు నేర్పఱచుకొనియె. నచటు భామవాసర[illegible] సంబున స్నాతుండైన యక్ష్మసేవితుం డద్దానిచే విడువంబడియెడు. నిప్పటికిని [illegible] కనుపట్టు. సకలాహితాగ్నులకును విశేషించి నాగరులకును దానియెడల [illegible] గలదు, కలికాలంబువచ్చినను వారికిని వారియుండ్లనుండు చతుష్పాత్తులకును [illegible]

లోకంబు సంప్రాప్తింపదు. ప్రాప్తించినను దక్షాద్యంబునకుఁ దక్కుండజలస్నానంబె నివారకంబు గాని మందులతోడను మంత్రంబులతోడను వైద్యులతోడను బనిలేదని యిట్లువక్కాణించుటయు శౌనకాదులిట్లనిరి. ౨౭౩

—• సావిత్రి యజ్ఞమునకు వచ్చుటకు రావపశకునంబులగుట. •—

సీ॥ "శ్రాంతుఁడు నారదమౌని కుటిలవాక్యంబులు చెప్పి సావిత్రి రాకుండసలిపెననియు
నల పులస్త్యుఁడుపోయి పిలుచునప్పటి కావె పనిచేసికొను చింత మనియెననియు
నలిగి యంతట బ్రహ్మ యాభీరకన్యక నాక్షణమున నె పెండ్లాడెననియు
నగలు భూసురులు నా సుదతిఁ బెద్దగఁజేసి గాయత్రియని పిల్వఁగడఁగిరనియు
నన్నియును నైనతరువాత యజ్ఞశాలకరుగు సావిత్రి భూదేవులాఁగిరనియుఁ
జెప్పితివి. యందు సవతియున్నప్పుడటకు నెందులకుఁబోయె సావిత్రి యెఱుఁగఁజెపుము"

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు సూతుండు ౨౭౪

కం॥ "సావిత్రి తనకుఁ బెనిమిటి కైవసమైయుండెననుచుఁ గడునమ్మి సుహృ
ద్భావమున స్వస్థమానసయై విబుధాంగనలనెల్ల నాహ్వానించెన్. ౨౭౫

సీ॥ మంగళదేవతామహిళయు సర్వమంగళయు బిడౌజు సుగ్మలియు శ్రీయు
స్వాహాభిధానయు స్వధయు నరుంధతీసతియును మేధయుఁ జలజముఖియుఁ
బుష్టినామకయును బుద్ధియుం గీర్తియు ధృతినామధేయయు పతివ్రతయును
నూర్వశీ రంభా తిలోత్తమా ద్యప్సరోవారిజనంబుల వారములును
సర్వమును మహోత్సవాసక్తలగుచు వచ్చుటయును జేచి సావిత్రి వారితోడఁ
బ్రీతి గంధర్వకిన్నరగీతవాద్యసహితముగను బ్రయాణమా సమయమందు ౨౭౬

వ॥ దక్షిణాక్షిచలించియు ఖగమృగగణంబులు కలకలంబొనరించుచు నపసవ్యం బుగా నడచియు దక్షిణాంగంబు లదిరియు సావిత్రికి మనఃక్షోభంబు గావించె నది యుంతింగ కక్షిలామరాంగనలును వాయమపార్శ్వంబునం దాడుచుం బాడుచు హసించుచు యథోత్సాహంబుగ యజ్ఞంబున కేనుముందుపోవలె నేనుముందుపోవలెనని యన్యోన్యస్పర్ధమై నడవం దొడంగి. రావాద్యధ్వనులు విని తవతల్లి వచ్చునదిగాఁ దలంచి నారదుం డచ్చటికి దివ్యధవ్యంబునఁ గనుఅనుండి నీళ్ళు గాఱ గద్గదస్వరంబుతో నిట్లనియె. ౨౭౭

—• సావిత్రికి నారదుఁడు గాయత్రీవివాహవృత్తాంతము చెప్పుట •—

[illegible] చెప్పిన [illegible] వెంద. లంతఁ [illegible] సుమా
[illegible] నేన [illegible] వచ్చుట ! దీక్ష [illegible] కంకణం
[illegible]
[illegible] యెఱుంగ [illegible] ౨౭౮

కం॥ దీక్షారంభముదాఁకను వీక్షించి త్వదాగమంబు వినువేత్తుటచే
నాత్మజమ కన్యకాజకు బుభుక్షం బంపించె నాత్మభువు జనయిత్రీ! ౨౭౦

ఆ॥ అతఁడుపోయి యొక్క యాభీరకన్యక దివ్యరూప బలిమిఁ దోడితెచ్చి
గోముఖమునఁద్రోసి గుహ్యమార్గంబునఁ దీసె శుద్ధయగుచుఁ దేజరిల్ల. ౨౭౧

శా॥ దానిం బెండిలియాడుమంచు సెలవిచ్ దైత్యారి వాక్రుచ్చె. నీ
కానుం డాపెరుఁ జేమపెట్టె సరిపోల్చక్ నీకు గాయత్రియం.
చానై లింపగణంబు బ్రాహ్మణులు నయ్యాభీరవంశోద్భవ
స్త్రీనిక్ బ్రాహ్మణిగాను జేర్కొనిరి. యేస్మృత్యుక్తి యట్లుండెనో. ౨౭౨

శా॥ పత్నీధర్మముచేత నంశ నతఁ డాపదాత్మతీ యోజించె నీ
యత్నంబంతియు వ్యర్థమింక మఱియుఁ యజ్ఞోపయోగంబుగన్
బత్నీశాలకుఁజేర్చి దర్భరశనాబద్ధంబుగంజేసె నా
నూత్నాభీరకుమారి మంజులకటిన్. నాకేల వాక్రుచ్చుటల్. ౨౭౩

ఉ॥ నిందితమైనయప్పనిని నేను గనుంగొనలే కమర్షమున్
జెందుచు వెళ్ళివచ్చితి నిసీయని యధ్వరశాలనుండి. యీ
చందముగు ౯ఱతెంగి యొదిశక్యమె యయ్యదిచేయు. మత్సాప
ద్యం దిగనాడు యజ్ఞభువి కమ్మరో! యేగదో యేగ కాఁగదో" ౨౭౪

వ॥ అనినవిని సావిత్రీదేవి ౨౭౫

సీ॥ మొదలంటఁదెగినట్టి వృక్షావళిచాడ్పున మంచునఁదడిసిన పద్మలతికభంగి
వల్లభచ్యుత చక్రవాకివిధంబున జలశక్తి తెంపైన సరసిమాడ్కి
సంతయంబునఁజెందు చంద్రరేఖాకృతి మృగముబాసిన మృగివడువున
నాతభూమిపతియైన తతసేన[illegible] [illegible] కరియైన నాఁదికరణి
వెండిపోయిన మల్లెపూదండపగిది దూరమొచ్చిన యాఁబెయ్యబాడ మిగుల
వాడఁబాఱిన మొగముతో వైమనస్య మొనసి కదలక నిలుచుండె నేమిగలదు. ౨౭౬

వ॥ అట్టియాయమ నవలోకించి యమ[illegible] నారదునితో నిట్లనిరి. ౨౭౭

కం॥ "చీచీ! కలహప్రియ! నీవాచాలత రాగ[illegible]
మూచూపె. దీనఁ గలిగెడి నాచతురాస్యవరు [illegible]" ౨౭౮

వ॥ అంత హైమవతి సావిత్రిదిక్కు మొగంబై ౨౭౯

చం॥ "ఇతఁడు కలిప్రియుండు జగదీశ్వరి! సత్యమసత్య [illegible]
బ్రతిదిన మీకుకర్ణమునఁ బ్రాణములన్ ధరియించుచున్న వాఁ
[illegible]! నీవు [illegible] నాత్మహితంబును గోరెదేని సం
తతముమ [illegible]" మంచు వచించె నాలి మున్.

ఆ॥ [illegible] రూపవత్య
[illegible] గావ నీదు[illegible] [illegible]

కం॥ స్వయముగ నచటికిఁజని తత్క్రియమాణముగాంచి యర్థకృత్యంబున నా
రయవలయుఁగాని కలహప్రియ నుడివిని యిటనెయుంట శీలతనంబా? ౭౮౨

—♦ సావిత్రి బ్రహ్మపాలికిఁబోయి దూషించుట. ♦—

వ॥ అనిన విని సావిత్రి. ౭౮౩

సీ॥ మాటిమాటికి గీయమానమౌ గానంబు కర్ణకూలంబౌచు గాసిపెట్ట
మర్దలానకముఖ్యమధురగానములెల్ల బంధ్యవాద్యంబుల భాతిఁదోఁప
దత్రత్య సకలసందర్శనం బాత్మకుఁ బ్రేతదర్శనముట్లు భీతిగొలుప
స్వాంగసంగతమైన శృంగారమంతయు నంగారసదృశమై యగుపడంగ
హర్షరహితయయ్యు నమనస్కతంగూరి ప్రతిపదమునఁ దొట్రుపడుచుఁ గరము
కమలనుండి నీళ్ళు కాల్వలై పాఱంగ నేడ్చుకొనుచుఁ బోయి యెట్లొ తుదకు

వ॥ కారాగారంబునంబోలెఁ గ్రతుమండపంబునం బ్రవేశించి దృగ్గోచరంబగు
తద్విధమంతయుం దిలకింపఁజాలక దీనవదనయై నిల్వఁబడుటయు నాయమం గాంచి.

సీ॥ వంచినతల యెత్త వలఁతిగా కతిలజ్జ విధి మొగంబును నేలవేసికొనియె.
నట్లధోవదనుఁడై యటునిటుం గదలక స్థాణుండు పేరు సార్థకముఁజేసె.
నేమియుం దెలియని ధీమంతులకైవడిఁ గిమ్మని యనఁడయ్యెఁ దమ్మికంటి.
బోటమనవేలునం బుడమి గుంటపడంగ రాయంగఁజొచ్చె స్వారాట్టు దిట్టు.
గోళ్ళు గిల్లుకొనుచుఁ గూర్చుండి రటఁగల తక్కినమరులెల్లఁ దద్భీతిఁ.
జదువుచున్న యట్టి సస్వరవేదంబు నాఁగిపోఁగ మొద్దులైరి ద్విజులు. ౭౮౪

వ॥ అంత సావిత్రి సపత్నీసహితుఁడగు స్వపతిం గని కనులెఱ్ఱఁజేసి ౭౮౫

తే॥ ఓ మందకఁడా! నీవు మిక్కిలిముగ్ధుఁడైన గొల్లదానివివాహంబు గూడునొక్కొ?
దాని యరయపక్షములఁ స్త్రీల ధవులఁగూడఁ మాటుయనువులఁబడసినవారు చూడ.

తే॥ పసరములవోలె యుత్కలప్రభవపూరమౌ లక్కచెల్లెంద్రఁ దల్లులం దక్కఁ దక్క
స్త్రీలనందఱ వేఱ త్రినీయుఁగఁ దక్కలోద్భవఁ బెండ్లాడఁదగునె నీవు?
శ్రీ శృంగారమైనదు నీయుద్రావెడిని త్రిష్టుపకాంశ్యర్థ మం
గళమూర్తి మూత్రపురీషములివ్వడిచి కానాభ్రష్టముంజేయు న
ల్పాలభారోద్వాహనంబొనర్ప శ్రమముం బాటింపకుండం బనుల్.
కణమాత్రంబును నుండియుండ దరయన్ జ్ఞానంబు తజ్జాతికిన్. ౭౯౦

ఉ॥ అట్టులె దీనిజాతియును నంబలిచల్లలఁ బొట్టనింపులే
పుట్టుటకుంగలట్టి పృథుభోగముగా మదిఁనెంచి మూత్రముల్
విట్టు నెపెట్టొ భూమిపయి వీడెడుఁగాని యొటుంగ దెద్దియున్.
గట్టిడి వెఱ్ఱిగొల్లలకు జ్ఞాన మదెచ్చటినుండి వచ్చెడిన్. ౭౯౧

కం॥ కడజాతివాండ్రసహితం బోడఁబడి యొనరింపలేని యొహుదుడుకుపనుల్
జడియక చేతురు గొల్లలు బడుగా? యటుగాన నేమిపని నేసి తిసీ! ౭౯౨

తే॥ క్రొత్తపెండ్లముతోడనే కూరుచుండి జన్నమొనరింపవలెనన్న జగతి ఖ్యాత
యైన బ్రాహ్మణకన్యఁ బెండ్లాడరాదె మోసగాఁడవుసో వృథామందః! నీవు. ౭౯౩

సావిత్రి బ్రహ్మను శపించుట.

సీ॥ శౌచవిహీన మున్న పలుకఁజాలఁజేరి తత్తాత్మకయోనిధై
రోఁచెలిమించియున్న యఘరూపిణి యీరోయిఁగొల్లపిల్ల. యా
నీచను జెట్టఁబట్టుటను నీకెఁకఁ బుట్టును గొల్లపిల్లయే.
రోఁచతురాస్య! యంత్యజయూ నుద్భవిలంగ్ తత్తయోని యా త్రటన్. ౧౯౪
కం॥ పితృమాతృశ్వశురుల సంతతులను నుడికింపఁగలరు తక్కన్యలం. గ
ర్హితమగు నీకృత్యంబున క్షితిపయి నీకింకఁ బూజసేయరు మనుజుల్. ౧౯౫
కం॥ నామాటను యాథార్థ్యం బేమాత్రంబైన నుండెనేని విమం బూ
జామానితుఁజేసినజను లీమహిని దరిద్రులగుదు రెంతయు వేధా! ౧౯౬
కం॥ ఈరోఁతచేఁతయొనరిచి యేరీతిని సిగ్గుపడక యిఁకనొక పెదగన్
బేరోలగమందిర్చెద. హారా! యెంతటికైన వతిసాహసివే. ౧౯౭
తే॥ పుత్రులయుఁ బౌత్రులయు నీదు మిత్రములగు తక్కసురలయు భూసురతల్లజులయు
దలలు నేలనుబడిరయు నీసలిపినట్టి సంకరపుఁగైదమునఁజేసి సత్యముగను. ౧౯౮
కం॥ ఉండదు పీడోవం బిక ఖండితముగ. లజ్జలేదు కాముకులకు. నె
ట్లుండును గృత్యా కృత్యము లెందుమ గు ర్తెఱుఁగనట్టి స్త్రీలోలులకున్. ౧౯౯
ఆ॥ మిత్రు శత్రువునిగ శత్రుని మిత్రునిగం గృత్యముం గరంబకృత్యముగ న
కృత్యమైనదానిఁ గృత్యంబుగా నెంతు రకట! కాముకులు జడాత్ములగుచు. ౨౦౦
ఆ॥ జాదగానియెడల నూనృతముంబోలెఁ గన్న గావియెడలఁ గరుణభంగి
మేదినీశునెడల మిత్రత్వముంబలెఁ గామియెడల సిగ్గు గగనమమమ. ౨౦౧
కం॥ లవణసముద్రము మధురంబవుఁగా కవుఁగాక చంద్రుఁ డత్యుష్ణతమం
డవుఁగాక యగ్ని చల్లని, దవుఁగాక కాముకుఁడు లజ్జ గాత్మఁడు జగతిన్. ౨౦౨
ఆ॥ సవతిపోరు నాకు సంఘటించుటకుఁగా తగవ వార్ధకమందు మిగుల నేను
బరువనరులు వేలవుఁగాడోడ్డఁ బెండ్లాడుడువు స్వతంత్రులగుచు దోవమేమి. ౨౦౩
మ॥ వలపుం బట్టఁగలేకయున్నఁ జని సద్వంశోద్భవనంబట్టు ని
ద్దల నీవున్ నిజజాతికన్యకల మీఁదం బక్కులన్ వేసితో.
మ్ముల నేత్రాంగనకన్ను పెక్కురుతుగం దిద్దాదికిం జాడ. దు
ష్కులజం దాదృశిఁ బెండ్లియాడి తిదితో శోకంబు నా కంతయున్. ౨౦౪
ఆ॥ కాన సిగ్గువిడిచి కామలంపటుండవై వసెదు నీదు పేరు మామకీన
మైన శ్రవణయుగళమందునఁ బడవట్టి స్థలముగూర్చి యేగుదాన నేను. ౨౦౫

చ॥ వనుఁబిలిపించియిచ్చుటకి బాసరివారగు వేల్పుటాంధ్రయున్
ఘనులయినట్టి వేల్పులయు క్ష్మాసురవర్యులయున్ సహసమం
దునఁ గడు పోసగించితివి తుందుడుకొప్పఁగ. నట్లుగాన నే
జనుఁడును నీకుఁ బూజనము సల్పకయుండును గా కిఁకన్ విధీ! ౯౦౬
ఆ॥ ఈయువాంబునుండి యేబ్రాహ్మణక్షత్రవైశ్యశూద్రజనము వచ్చినీకు
మంత్రపూజనేయ మహిని దారిద్ర్యసమన్వితంబగుం దదన్వయంబు. ౯౦౭
కం॥ ఈగొల్లపిల్ల చీయన నేఁగూర్చుండెడిస్థలమున నే కూర్చుంటున్
దాఁ గనము సంతు. దివిజస్త్రీగణమొంబోలె స్త్రీలు సేవింప రిలన్. ౯౦౮
సీ॥ అగ్గలంబగుదుఃఖ మందెడు నిద్దాని సేవించినటువంటి సింహమధ్య.
గొడ్డుండై యవమతింగుడిచెడు నిద్దానిఁబూజించినటువంటి పూవుఁబోఁడి.
మహితదౌర్భాగ్యయై మనియెడు నిద్దానినర్చించినటువంటి యంబుజాస్య.
యత్యంతపాపిష్ఠ యయ్యెడు నిద్దానిగౌరవించినయట్టి కలభయాన.
పంచభర్తృకయగు దీనిపగిది దీనిఁగొలుచునెలి నష్టచరిత్రయై చెలువుదొలఁగి
కర మపఖ్యాతిగాంచెడు ధరణిలోన నాదుశాపంబుదగిలి యీనాఁటినుండి. ౯౦౯
సీ॥ సత్యశౌచములకుం జాలదూరంబుగా వర్తించు నిద్దానివంశమెల్ల.
శిష్టసాంగత్యంబు స్పష్టంబుగానుండ దవని పై నిద్దానియన్వయమున.
కల్లువాకిలిలేక యెల్లకాలంబును వనములమను దీనివంగసంబు.
ఆవులఁదెగసమ్మి యాత్మలం బోషింతు రిద్దానిజను లెద్దుమొద్దులగుచుఁ.
[illegible] రిపలచభర్తృకాతిజనులందఱును. నట్టి నీతి నేమ
[illegible] లేని యవ్వారినెవఁ బుట్టుములుపో నిశాచర! కట్టకడకు" ౯౧౦
[illegible] అని బ్రహ్మను బత్నివరయైన గాయత్రిని శపించి ౯౧౧

—• సావిత్రి ఇంద్రాదుల శపించుట. •—

[illegible] వాసవ! పంచభర్తృయగు నీయొపాధమం దార్చి బ
[illegible] నకేనితివు విధికిన్. శక్రు త్సనుం గల్చి నీ
[illegible] ద్యందృయు మత్సుసదకలల్చె జరిథించి శాంపోయి ని
[illegible] యుండునటు కారాగారమం దుంద్రుడా ౯౧౨
[illegible]! నీవుచెప్పి నామగనికిం బంచభర్తృతోడఁ బాణిపీడ
[illegible] నమతించినా [illegible] భృత్యుడగుముపోయి పెరల కింక. ౯౧౩
[illegible] శంకరా! యిప్పుని కూడదంచుఁ జె
[illegible]! [illegible] యూరకయుండు. [illegible].

శ్రీవణ మొనర్పు నాదునుడి. నాకు వియోగము జీవమాయెఁడొ
ధవునిదె కాని నీకు మృతదారవియోగము సంభవించెడిన్.　　౯౧౪

ఆ॥ ఏ మఖంబులోన నీ పంచభర్తృక సోమిదమ్మయగుచు నేమముగను
నా మఖము హవిస్సు నత్యంతచపలత వడి గ్రహించుచుంటి వహ్నీ! నీవు.　　౯౧౫

తే॥ కాన దుష్టసమాచార! కమ్మ సర్వభక్షకుండవు. స్వధతోడ స్వాహతోడఁ
గూడి దుఃఖంబె సర్వదా కుడుకుగాని మనుపట్టుల సౌఖ్యంబు నెనయవింక.

శా॥ ఈ భూదేవులు పంచభర్తృకను దా నెంతే ఘనంజేసి దు
ర్లోభావిష్టత బ్రాహ్మణీసతిగఁ జేర్కొంచుం గడున్ బ్రేల్చినా
రాభీరాదిజఘన్యజోపపతులన్ స్వాధ్యాయవిక్రీత ల
బ్ధాభావంబుగలారు నయ్యెదరు వీ రాదోషభూయిష్ఠతన్.　　౯౧౬

కం॥ ఓహో విత్తపతీ! ధనసాహాయ్యమునే సితీవు సవవిప్లవమం
దీహాతువున నభోగ్యంబౌ హీనా! పొమ్ము యమ్మదర్థము నీకున్.　　౯౧౭

మత్తకోకిల॥ ఆవిధంబునఁ బంచభర్తృక మైన యీ మఖమందు నే
దేవత ల్గురీతిఁ దోడ్పడి తృప్తిచెందిరొ యట్టి దు
ర్భావు లింతటినుండి తా మనపత్యులై కృశియించుకోర
చేవడిన్ దనుజాళిచేత జయింపఁగాఁబడుదుం డ్రిలన్.　　౯౧౮

మ॥ మతి నాభీరి సపత్నియంచుఁ జెదుహామ్యంబు ల్గమిందాల్చి యే
తెఱవ ల్దీని కెలంకులందు శివదూతీపూర్వ లున్నారొ యా
పరమద్వేష్యలు వేయువేలు బరద్ప్యశ్వారంబునన్ లేక యొ
వ్వరికిం బోవఁగరాని గట్లకడలన్ వర్తింత్రభోగంబుగన్.　　౯౧౯

—§ సావిత్రి యొంటికాలఁ గొండయెక్కుట. §—

వ॥ అని యింద్రాదులం గూర్చి పలికి కోపావేశచేతస్కయగు సావిత్రి మారెల
వర్త్రిల్లు నఖిలదేవపత్నుల విడనాడి లక్ష్మీప్రభృతులచే నివారింపఁబడుచున్న దయ్యును
కాముకు నామంబుగూడ వినంబడనియెడకుఁ బోయెదనని యుదఙ్ముఖంబుగం బయనమై
యొడమకాలు తటంబున నూపి కుడికాలఁ బర్వతం బధిరోహించె. నిప్పటికిని దద్వామ
పాదంబు పాపహరంబును బుణ్యప్రదంబును నగుచుఁ బర్వతరోహణ్నానం బొద్భాసిల్లు
చుము. పాపసమాచారుఁడయ్యు నెవఁ డద్దానిఁ బూజించు వాఁడు పాతకవిముక్తుండై
పరమపదంబుఁ బడయు. నెవ్వఁ డెయ్యది యర్థించి యయ్యది యర్చించు నతఁ డా
మనము వాఁ డవశ్య మద్దానిఁ జెందఁగలఁడు. తద్దర్శనంబునం బతివే బరాభూతయై నొప్పె
డివి. పవిత్రాత్రయయయ్యె. ఇప్పటికినంత తద్భక్తస్థానంబునంగాని విశేషించి పెద్ద

మాన్యంగాని పూజించు వాఁడు మనోభీష్టంబుల నన్నింటిని బొందించు. భక్తిచేఁ దద గ్రంబునం దేవెచే నాజ్యంబువోసి రక్తతంతుదీపంబు వెలిఁగింపఁబడు నెన్నితంతువు లెన్ని ముహూర్తములు వెలుంగునో యన్ని జన్మసహస్రములు ౯౨౧

సీ॥ సౌభాగ్యసహితయై క్షమఁజెలంగునుగాని వికృతస్వరూపయై వెలయదావె.
పుత్రపౌత్రులతోడఁ బొలుపారెడుంగాని గొడ్డురాలై మదిం గుందదావె.
యర్థసమృద్ధితో వావణించెడుంగాని దారిద్ర్యమున విధిం దూఱదావె.
సచ్ఛీలయగుచుఁదా సంచరించునుగాని స్వైరిణియైమనం గోరదావె.
యింక విధవయయ్యు నేస్త్రీ తదగ్రమం దాటయాడు నాకె యప్పుడు తనదు
తనువుఁబోలె నద్యతనపురాకృతదుష్కృతములఁ గరము పీడితములఁజేయు. ౯౨౨

వ॥ పాటఁబాటినబోటి యాపాట యెన్ని జంతువులు విను నన్ని వేలయేండ్లు స్వర్గసుఖం బనుభవించు. ఫలదానంబొనర్చినచెలువ ఫలసంఖ్యాప్రమాణంబులగు యుగంబులు త్రిదివంబున వసించు. సావిత్రీదక్షిణపార్శ్వంబున బ్రాహ్మణులకును విశేషించి ముత్తైదువులకును మృష్టాన్నంబు పెట్టిన సిక్థప్రమాణయుగంబులు త్రిదశాలయవాసంబు చేకురెడి. నొక్కరసంబుతోడను నొక్కయన్నంబుతోడను శ్రద్ధాసమన్వితంబుగా శ్రాద్ధంబుపెట్టిన గయాశ్రాద్ధఫలంబుగలుగు. నాదేవి కుడిప్రక్కఁ గూరుచుండి నిజభార్యానీతంబులగు నీరంబులచే సాయంసంధ్యవార్చిన బ్రాహ్మణుఁడు పండ్రెండు వత్సరంబులు సంధ్యోపాసనచేసిన ఫలంబు పడయఁగలిగెడి. సావిత్రియెదుట నుపవిష్టుఁడై జపియించిన మూడువేలయుగంబులు నాటుపదునాలుగు పుట్టువులం బొనర్చిన పాతకంబు నశియించుఁ గావునఁ బ్రయత్నపూర్వకంబుగం జమత్కారపురమునకరిగి యాదేవి నర్చించునది. విశేషించి నుతియించునది. యీసావిత్రీవ్యాఖ్యానము చదివినను వినినను సర్వాంహోనివారణంబును సుఖప్రాప్తియు నయ్యెడి. మీరడిగిన సావిత్రీమాహాత్మ్య మంతయుం జెప్పితి. యిఁక నేమినుడువుదు"నని యనుటయు ఋషులిట్లనిరి.

మ॥ "అటు సావిత్రి సకోపయై చనినపై నాధాత గాయత్రి త
క్కట యాదిత్యులు నేమిచేసిరి? యుపేక్షం బూనిరా? లేక యా
ర్భటి నేమేని పొనర్చిరా? మఱియు శాపగ్రస్తులై వేల్పు ల
చ్చట నెట్లుండిరివార? యార్య! కరుణన్ సర్వంబు వాక్రువ్వవే" ౯౨౪

వ॥ అనియడుగుటయు సూతుండు ౯౨౫

—• గాయత్రి సావిత్రిశాపమును మరల్చుట. •—

క॥ "సావిత్రి యీవిధంబున దేవతలందఱిని బ్రహ్మాదిద్విజనుటయున్
దేవవరయైన గాయత్రీదేవి సదయలేని యంత ధృతి నిట్లనియెను. ౯౨౬

కం॥ "సావిత్రియన్న మాటను నేవిధమున నొయ్యనర్చ నెవ్వరివశమా.
దేవాసురలోకములకుఁగా. నావాక్యము కార్యకారి యయియే తీరున్. ౨౭

సీ॥ భూరిపాతివ్రత్యమునకంతటికిఁగూడ ననపాయకరమైన యాశ్రయంబు
గలశపాథోనిధికన్యక మొదలైన తద్దేవతాంగనాతతికిఁ బెద్ద
స్వారాట్పురోగమ సర్వగీర్వాణులకన్వహం బత్యంత మర్చనీయ
స్తవనీయతమములౌ సద్గుణంబులకెల్ల నబలాజనంబునం దగ్రగణ్య
యమ్మహాభాగ సావిత్రి. యాత్మధవుని దిట్టుచేలన నయ్యది స్త్రీస్వభావ
మలఘువజ్రప్రహారంబునై నఁగాని నైఁచు వాఁడుది. నైఁపదు సవతికథను. ౨౮

ఉ॥ వాశాకే కళపింపఁబడినారు సురల్ ద్విజవర్య. లట్టిన
శ్లోకుల ముప్పదిర్వకయు చూచియుఁజూడనియట్టులుంట యెం
తో కఠినంపుఁజేఁత యది. యోవిబుధాగ్రణులార! కావునన్
మీకిపుడేను శక్యమగు మేలొనరించెద సంతసింపుఁడీ. ౨౯

ఆ॥ వసుమతీసురాది వర్ణచతుష్టయ ప్రజ కపూజ్యుఁడనియె బ్రహ్మనామె
ధర్మకర్మమెడియు ధరణి బ్రహ్మస్థానమునను బ్రహ్మతేజ కనదు సిద్ధి. ౩౦

తే॥ కృష్ణనర్చనమున నేసుకృతముగలుగు లింగపూజను వెద్దిపాసంగుఫలము
సార్వకాలికబ్రహ్మదర్శనమువలన వచ్చు దానికిఁగోటిరెట్లధికఫలము. ౩౧

తే॥ పర్వకాలంబులం [illegible] బ్రహ్మదర్శన మత్యంతఫలదమగును.
డెందమందున సందేహ [illegible] దేశదగ్గమంధు. ౩౨

కం॥ నీవును విశ్వేశ్వరా! [illegible] నరుఁడవైన నగుతనుగా.
కావడిఁగూడఁ బరాత్మ మెం [illegible] వారుల [illegible] గాకే. ౩౩

ఆ॥ రెండురూపములుగ బ్రేపట్టె [illegible] దచట.
నొకటి కృష్ణనామ మొం దర్శ [illegible] ౩౪

తే॥ ఆ భవద్రూపమేదైన యర్జునవరు [illegible]
పిలువఁబడియెడినీవిందుఁ బ్రేమగలిగి [illegible] ౩౫

శా॥ దానంజేసి సమస్తలోకదివిమర్త్యంబోహాసంకల్ప [illegible]
కానల్ మన్కిఁగ మందుహాఁడును మదిం గష్టంబు [illegible]
తేనిం [illegible] గలిగి పోయెన్ భూమి [illegible]
మ్మ్యన్మశీని [illegible]! వీడు సరగంబునన్.

కం॥ ఓహో [illegible] వైరు లాచటఁ దారా
గేహంబునఁ ద్రోసెదనని [illegible] సావిత్రి వెసన్.

ఆ॥ అపుడు బ్రహ్మ తానె యరుదెంచి వడినిన్ను బంధముక్తుఁజేయు భయముపడకు.
మంతఁ జోరఁజొచ్చి యుపజయంబునుబొంద. వింతఁ శ్చయం బిఁకేమిభయము. ౯౩౮
కం॥ అన్నిఁటితిండి కాఁడుగ నిన్నును సావిత్రి గాలినెచ్చెలి! తిట్టెన్.
నిన్నస్పృశించినయంతన యన్నియుఁ బావనములగును నడలకుమింకన్. ౯౩౯
ఆ॥ స్వాహతోడసురల స్వధతోడఁబితరులం దనుపుకొనుచునీవు ధాత్రిలోనఁ
బూజవడయఁగలవుపో హవ్యవాహన! మామకీనవాక్యమహిమవలన. ౯౪౦
ఉ॥ రుద్ర! ప్రియావియోగమున రూపఱదంచు శపించెనామె ని.
న్నద్రికుమారి గౌరియనునాయమ వెన్కటిభార్య కమ్కడా
భద్రగుణాఢ్య యింకనొకపంకజలోచన భార్యయై భవ
చ్ఛిద్రములెల్లఁబోవణఁచు. చింతిల కింతయు సంతసింపుమా" ౯౪౧
వ॥ అని శాపగ్రస్తుల కందఱకిని దన్నివృత్తిపూర్వకంబుగా వరంబులిచ్చి మరల
మౌనమవలంబించి కూర్చుండుటయు సర్వదేవర్షులును ౯౪౨

—• దేవతలు గాయత్రిని స్తుతించుట. •—

కం॥ ఏతద్దేవినిగొలుతురు భూతలమున మనుజులింకఁ. బూర్వము ధాతన్
బ్రీతుంజేసి పిదప నీమాతం బూజింప పొత్తమార్గము దొరకున్. ౯౪౩
కం॥ ఏవనిత మగనిఁగలసినయావల గాయత్రి క్మ్రొక్కి కభివందనమున్
గావించునో యావనితకుఁ గావలసినయంతసంతు గలుగును జగతిన్. ౯౪౪
సీ॥ వంధ్య దుర్భగ యయ్యు సేవనరుణోక్తి శ్రద్ధ గాయత్రి సేవించు సర్వకామ
సౌఖ్యయుతయును ధనధాన్యసహితయు నయి ధరణిఁ జెలఁగెడినాయమ తప్పకుండ॥"
వ॥ అని ప్రశంసించిరనిమాతుండు వక్కాణించుటయు ౯౪౬
కం॥ గోదానాదికలోకిత భూదివిమజ్జనసమూహ! పోషితదీనా
నాథాదికసందోహ! యాదవరగ్రామనిర్మితాత్మమగేహ! ౯౪౭

గద్య॥ ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తకవితాసాహిత్యనిధాన
హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికా గర్భశుక్తి
ముక్తాయమాన విద్వత్సభావిమృష్టతానవకానవిధాన
జానపాటి పట్టాభిరామాభిధాన సుమాంధ్రీ
కృతంబగు శ్రీస్కాందమహాపురాణాంత
గత నాగరఖండంబునందు
సప్తమాశ్వాసము

నాగరఖండము.

అష్టమాశ్వాసము.

కం॥ శ్రీరామభీమవానమద్ధీరత్రయపిత్రుపదీయ! ధిక్కృతబలవ
ద్వైరిసముదాయ! విద్వత్ప్రారంభసహాయ! శ్రీ పరాంకుశరాయా! ౧

కం॥ అవధారు. సూతుఁగనుగొని సవినయముగ శౌనకాదిసంయమివర్యుల్
నవనవముగ మది నుద్భవమవు సంశయ మెడల నిట్టులని రొక్కమొగిన్. ౨

కం॥ "పంచాస్యుం డాక్షేత్రము నెంచి మహాద్విజుల కిచ్చిన వెనుకన్
బంచోత్తరశతసంఖ్యావిరించులు చని రిప్పటికి సరిగనని యనవే! ౩

తే॥ అట్టు లాక్షేత్రమును నాగరావనీసురుల కొసంగిన దీశంకరుండో లేక
యితరుఁడో యని సందేహ మేర్పడియె. దానిఁ దీర్పఁగదయ్య సూతా! వినీత! ౪

తే॥ అమ్మహేశ్వరు నాయువు మద్దియెంతో యూహకింపంగ వేడుకయయ్యె మాకు.
నరనియాయువు హరియాయు వజునియాయు వోజ వివరింపఁగదవయ్య యుచితరీతి"

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు సూతుండు ౬

— నిమేషాది కల్పాంతపర్యంత కాలప్రమాణము —

తే॥ "ఏనుమీకువచింతు మునీంద్రులార! యవహితులరయి యందఱు నాలకింపుఁ.
డజునియాయువు హరియాయు వవ్విధమున శివునియాయువుఁ గీర్తింతు నెఱుఁగువాఁడ. ౭

వ॥ నిమిషములోని నాలవభాగము త్రుటియనంబడు. రెండుత్రుటులు లవము రెండులవములు కలయుఁ బదియేనుకలలు కాష్ఠయగు ముప్పది కాష్ఠలు కలయగు ముప్పది కలలు క్షణమును బండ్రెండుక్షణములు ముహూర్తమును ముప్పదిముహూర్తము లహోరాత్రమును ముప్పదియహోరాత్రములు మాసమును రెండుమాసములు ఋతువును మూఁడుఋతువు లయనమును రెండయనములు సంవత్సరమును మానవుల కయ్యెడు. అట్టి సంవత్సరములోని యుత్తరాయణము పగలును దక్షిణాయనము రాత్రియు నై దేవతల కొక్కయహోరాత్రమగుఁ. బదియేడులక్షల యిరువదియెనిమిదివేల మనుష్యవత్సరముల నొందఁబడగు కృతయుగంబును బండ్రెండులక్షల తొంబదియాఱువేల వత్సరంబుల రెండవది

యగు త్రేతాయుగంబున నెనిమిదిలక్షల యెనుబదినాలుగు వేల వత్సరంబుల మూడవది యగు ద్వాపరయుగంబున నాలుగులక్షల ముప్పదిరెండు వేలవత్సరంబుల నాలవదియగు కలియుగంబున నిర్దిష్టంబు. ఈయుగచతుష్టయము వేయిమాఱులుతిరిగివచ్చిన బ్రహ్మ కొక్కదినంబగు. నట్టిదినంబుల ముప్పదింట నొకమాసంబును నట్టిమాసంబుల పండ్రెండింట నొకవత్సరంబును గా బ్రహ్మ యట్టిసంవత్సరములు నూఱుగువఱకు జీవించు. బ్రహ్మసంవత్సరము విష్ణువున కొక్కదివసమయ్యెడి. నాయనయు నిజమానంబున నూఱేండ్లు జీవించు. విష్ణుసంవత్సరము శివున కొక్కదినంబగు. నాశివుండును బూర్వోక్తక్రమంబున వర్షశతంబుజీవించు. బ్రహ్మవిష్ణుమహేశ్వరులకును గంధర్వోరగ రక్షఃప్రముఖ సర్వదేవాలకును నొక్కొక్క యహోరాత్రమున కిరువదియొక్క వేయి యాఱునూఱుల యుచ్ఛ్వాసనిశ్వాసములు నడుచుచుండు. నా యుచ్ఛ్వాసనిశ్వాసము లొక్కపలమును నఱువదిపలము లొక్కనాడియు నఱువదినాడు లొక్కయహోరాత్రమును నయ్యెడి. సదాశివుని యుచ్ఛ్వాసనిశ్వాసములకు లెక్కలే. దందువలన నతం డక్షయుండనంబడియెడి. నెవరు బ్రహ్మజ్ఞాన సహితులై సదాశివుని బొందుదురో వారు నక్షయులయ్యెదరు. సత్యముచెప్పుచుంటి" నని నుడువుటయు శౌనకాదు లిట్లనిరి. ౮

క॥ "నూఱేండ్లునిండుటయు నజనారాయణఫాలలోచన ప్రముఖులకే
యారీతినాశ మొందిన నేరీతిని ముక్తిగలుగు నితరుల కింక ? ౯

ఆ॥ అల్పజీవులైన నట్టి మనుష్యులే ముక్తు లగుదురనుచు బుధులు సెప్ప
వారిమాటలెల్ల నమ్మయిపోవంగ నిట్లుచెప్పుచుంటి వేల యార్య !" ౧౦

వ॥ అని యిట్లడుగుటయు వెండియుసూతుండు ౧౧

తే॥ "ఆద్యంతములేక సంఖ్యావిహీనమగుచునుండెడి కాలమం దజహరీశు
లాత్మశక్తివర్ష సంపూర్తియగుడు నాశమొందిరెందఱో యణువులచందమునను. ౧౨

వ॥ బ్రహ్మజ్ఞానంబుపడసిరేని దేవతలకేకాదు మనుష్యులకును ముక్తిగలుగుటకు సంశయములేదు. నల్లులు దోమలు మున్నగు పురువులు మనుష్యులచేత గణింపఁబడక యెట్లు పుట్టి గిట్టుచుండునో యట్లు మనుష్యులును నింద్రాదిదేవతలచే గణింపఁబడక పురువులవోలెఁ జూడఁబడుచుందురు. దేవతలకు మనుష్యు లెట్లు కీటస్థానమందుండిరో యవ్యక్త జన్ముండగు బ్రహ్మకు దేవతలు నట్లని యెంచంగునది. బ్రహ్మయు విష్ణువున కట్లుకదా. బ్రహ్మవిష్ణువుల కట్లు కీటసదృశమైరి. హరువిష్ణువును శివశక్తులచేఁ దలంపఁబడు. నట్లు విష్ణువా శివశక్తులకుఁ గ్రిమితుల్యుండో సదాశివునకు వారును నట్లయ్యెదరు. యజ్ఞాది సత్కర్మానుష్ఠానంబునఁ బూతచేతస్కులై బ్రహ్మజ్ఞానంబు గడించినఁ బరాత్పరుండగు సదాశివుని జేరెదరు. సంపూర్ణదక్షిణలైనను గేవలాగ్నిష్టోమాది యజ్ఞంబుల వలన స్వర్గాది లోకంబులందలి పృథగ్విధంబగు భోగంబు లనుభవించి తత్పు

న్యాత్మయానంతరము తిరిగి మహీతలంబునకు వచ్చెదరు. బ్రహ్మజ్ఞానద్వారంబునఁ బరాత్పరుఁగలసిన వారికిఁ బునర్జన్మము సంభవింపదు కావునఁ బ్రయత్నపూర్వకంబుగా బ్రహ్మజ్ఞానము సంపాదించునది. అభ్యాసపరున కొకజన్మమందే జ్ఞానపరిపూర్తి కాక కొఱతపడినను ద్వితీయజన్మంబున ద్విగుణమై తృతీయజన్మంబునఁ ద్రిగుణమై యిట్లు ప్రతిజన్మంబున నేకోత్తరాభివృద్ధియగుటయు మెల్లమెల్లన బహుజన్మంబులకేని బ్రహ్మంబునఁగలయు" నని వాక్రుచ్చుటయు మరల శౌనకాదు లిట్లనిరి. ౧౩

క॥ "నరులకు బ్రహ్మజ్ఞానము ధర నెవ్విధమునను గలుగుఁ ? దత్పంగతి నే
వెలుఁగుదు వేని వచింపుము కరుణాద్భుతులను మమ్ముఁ గాంచి మహాత్మా ! " ౧౪

వ॥ అనియిట్లు ప్రార్థించుటయు సక్కథకుండు ౧౫

క॥ మానవులకు వెస బ్రహ్మజ్ఞాన మిట్లుల్లలుగునను చుఁ జక్క వచింపం
గా నాకు శక్తియెక్కడి ? దేవెలుఁగక మీకుదాని నెట్లువచింతున్ ? ౧౬

వ॥ అయినను మత్ప్రత్యుపదిష్టంబగు బ్రహ్మజ్ఞానకారణంబు వచించెద వినుండు. హాటకేశ్వరక్షేత్రంబున బ్రాహ్మణక్షత్రియకన్యలచే నిర్మింపంబడి బ్రహ్మజ్ఞానప్రదంబులగు రెండుతీర్థంబులుగలవు. తత్తీర్థద్వయంబునం దష్టమీచతుర్దశీదినంబుల నొక్కరోడాది నీరమాడి గర్తమధ్యంబున నుగుష్ఠంబులై కుమారిచేఁ బూజింపఁబడుచు సుప్రసిద్ధంబులై యున్న పాదుకలఁ బూజించువానికి వత్సరాంతంబున బ్రహ్మజ్ఞానంబుగలుగు. స్పర్శనఫలంబుగలుగుటకై యాపాదుకలందు శక్తిచే నుంపఁబడియుండె. ముక్తికాములగు లోకులకవి బ్రహ్మజ్ఞానసుఖావహంబులు కాతంత్రి యచటికేగి జ్ఞానవంతుఁడయ్యెఁ. దదాదేశంబున నే నచటికరిగి యొకసంవత్సరంబుండి పాదుకోళ్ళ నర్చింప జ్ఞానంబుగలిగినది. తత్ప్రసాదంబున లోకులవలన నేనువినిన యత్యంచిత్పురాణశ్రేష్ఠము నిలిచియున్నయది. భూతభవిష్యద్వర్తమానములఁ దెలిసికొనుచున్నవాఁడ. నాతత్త్వకారణంబున వేదపఠనంబొకటివిడిచి భర్తృయజ్ఞమునిచాప్పునఁ దదర్థమంతయుఁ దెలిసికొనుచుంటిఁ గావున ముక్తిగావలెనన్న నచటికరుగుఁడు. స్వర్గప్రదంబులైనను బునరావృత్తికారకంబులగు నీసుత్రంబులవలన నేమిగానున్నది ? సంవత్సరాంతంబున బ్రహ్మజ్ఞానంబుగలుగుఁ గాన నందుఁజని మనుష్యులకు సిద్ధిదంబులగు పాదుకలం గొల్వఁదగు" ననుటయు మఱియు మహర్షులిట్లనిరి. ౧౭

ఉత్సాహము॥ బాగుబాగ హోమహాత్మ ! ప్రాకటోపదేష్టవై
లోగిటిని భవాబ్ధినుండి లలిని దరికి మమ్ములన్.
సాఁగుచున్న యట్టిదీర్ఘసత్రముం ముగించి వే
వేగ మేముకూడ నటకు వెళ్ళఁగలము ప్రీతిమై. ౧౮

—• బ్రహ్మక్షత్రియకన్యల వృత్తాంతము. •—

ఆ. హాటకేశ్వరమున నవనీసురావనీనాథపుత్రికలు ఘనంబులైన
తీర్థములను రెండు దిట్టలై నిర్మించిరని వచించియుంటి వనఘ! నీవు. ౧౯

ఉ. కారణమేదొ పెద్దగను గానఁగరావలెఁగాదె కన్యలై
ధీరులకే యశక్యమగు తీర్థములన్ రచియింపఁ. గాన న
వ్వారికథన్ సమగ్రముగ వర్ణనఁజేసి తదీయపాదుకా
భూరిమహత్త్వమంతయు సుబోధము సేయుము రౌమహర్షణీ!" ౨౦

వ. అనవుడు వెండియు నతఁడిట్లనియె. ౨౧

తే. "తొల్లి ఛాందోగ్యుఁడను పేర దొడ్డబ్రాహ్మణుండొకండుండె నాగరఖండమందుఁ.
దనదుగోత్రంబునం బుట్టు ధరణిదేవులెల్ల ఛాందోగ్యులను ఖ్యాతి నెనయుచుండ. ౨౨

వ. కృత్స్న సామవేదవిదుండై గృహస్థాశ్రమమందుండు నాభూసురున కపర
వయస్సున ౨౩

సీ. గుణములన్నింటికిం గుదురైన మణిపేటి యఖిలలక్షణముల కాలవాల
మరవిందసుందరాత్యంత విశాలాక్షి లలితనితంబాంతలంబకేశ
పాశ్వికశర్వరీప్రతిమాన రుచిరాస్య యమృతనిష్యంది బింబాధరోష్ఠి
విశ్వంభరోపమ విపులకటీభాగ యఖిలాంగసంగత హ్రీస్వలోమ
పంచమాత్మక త్రిగంభీర బహుళశోభ సప్తరక్తయు నగు కన్య జననమంది
శుక్లపక్షీయ శశిలేఖచొప్పునను జనులకు నానందకరయగుచు నలరెఁ జెలంగె. ౨౪

వ. అపరవయస్సునవచ్చెనని యనపత్యతం గుందుచు మందభాగ్యంబున బ్రాహ్మ
ణులఁ బూజింప వారు ప్రసాదించినది కావున ఛాందోగ్యుఁ డాబిడ్డకు బ్రాహ్మణి
యని నామకరణంబు గావించె. నాశిశువుదయించిన దినంబుననే యానగరదేశాధినాథు
[illegible] నట్టిదే యొకబిడ్డపుట్టె. స్వీయకాయప్రభాపటలంబుచే నాతికాగృహంబునంతయు
[illegible] సుప్రభంబొనర్చుటయు జనకుఁ డాయమను రత్నవతియని పిలు
[illegible]గా నంత నయ్యిరువురు కన్నియలు నగ్గలంబగు స్నేహంబుఁజేసి యొకకంచ
[illegible] నొక్కప్రక్కఁ బరుండుచు నొకరిఁజూడకున్న నొకరు బ్రదుకలేనంతటి
[illegible] వివాహంబు సేయుటకుఁ దండ్రి వరాన్వేష
[illegible] బ్రాహ్మణి కత్యంతం జెతెంగి సఖితోడి వియోగం
[illegible] గద్గదస్వరంబుతో రత్నవతిం
[illegible] ౨౫

[illegible] ! [illegible] యప్పుడు. ని
[illegible] వర్ణింపఁ దగదే ౨౬

వ॥ అని యిట్లు వక్కాణించుటయు వజ్రపాతోపమంబగు తద్వాక్యంబు శ్రవణించి సఖియైన రత్నవతి వ్యాకులితేంద్రియయై బాష్పపాతం గావించుకొని రోదనంబు సేసెం. దదాక్రందనంబు విని యాపిల్లతల్లి మృగావతి సంభ్రమంబునం జనుదెంచి ౨౭

తే॥ "ఏలయేడ్చెదు బిడ్డ! నిన్నెవరు గొట్టి? రెవరివలనను నీకేమి యెరుపడియెఁ?
జెప్పుమవ్వారి పేరులు శీఘ్రముగను. బట్టితెప్పించి కొట్టింతు. భయమదేల" ౨౮

వ॥ నావుడు రత్నవతి యిట్లనియె. ౨౯

మ॥ "వినుమీ బ్రాహ్మణి నాకుఁ బ్రాణసఖి. యావేదండరాడ్యానకున్
జనకుండియ్యెడఁ బెండ్లిసేయఁ దలఁగా సంకల్పముంజేసె. నో
య్యన వర్తింటికిఁ గూడఁబడునటెఁ. డాయబ్జాననం బాసి యొ
క్కనిమేషంబును నుండఁజాల జననీ! కాఁబట్టి దుఃఖించెదన్" ౩౦

వ॥ అనవుడుమరలమృగావతి ౩౧

చం॥ "ఇట్టులగుచోఁ గుమారి! నినునిచ్చెడిరాజు పురోహితుండఁడే
వటువగు నొక్కపుత్రకుఁడు. వానికి నీసఖి నీయఁజేతు. న
చ్చటను యథాక్రమంబుగను సఖ్యమునిరత నీవు నావె యు
త్కటసుఖమొందఁగాఁగలరు. కావున నేటికి రోదనంబికన్" ౩౨

వ॥ అనిచెప్పి యారాజ్ఞి ఛాందోగ్యుఁ బిల్వఁబంచి సవినయంబుగా నిట్లనియె. ౩౩

శా॥ "ఏతన్మత్పుత్రి త్వత్పుత్రకున్ విడిచి తా నేకక్షణం బేని సం
ప్రీతిన్ వర్తిల. దట్లు నీసుతయు నాబిడ్డన్ విడంబోలు. దీ
రీతిన్ భేదములేక యొండొరులు వర్తింపంగ నవ్వారలన్
దాతా! యొక్కలఁబాపఁగావలెనో చిత్తంబునం దూహింపవే. ౩౪

ఉ॥ కావున నస్మదుక్తవిధిఁ గార్యము. మదీయమ [illegible] కుమారి నే
వ్యావరమాలికిచ్చి యొసఁగెదను [illegible]
దౌవసుధామరాత్మజున కర్పణసేయుము [illegible]
ప్రీ వనజాక్షులిర్వురికి నెట్టియెడ [illegible]" ౩౫

వ॥ అనియిట్లు ప్రార్థించుటయు ఛాందోగ్యుండు ౩౬

క॥ "నాగరునికడకేఁ నాగరుఁ డేగుణములందున [illegible]
బాగగునని యిచ్చినచో నాగరుఁడే కాఁడువాఁడు నరకము [illegible] ౩౭

ఆ॥ కాన మామకీనసుతునకు సర్వథా యీయఁజేము నాగరేతరునకు
నీవిధమున [illegible] దలఁపకుము దన్యథా [illegible]" ౩౮

వ॥ అని వక్కాణించుటయు [illegible] ౩౯

చం॥ "పతిగ్రహింపనేను. తపంబునొనర్చెద. బ్రహ్మచర్యమే
ప్రతిదినకర్మకాకు. నిష్ఠుఁడగు వానికి నిత్తురుగాక మత్సఖిన్.
గృతమగు నానివాస మటు. నీవు బలాత్కృతిపై ననున్ వివా
హిత నొనరించెదేని త్యజియించెదఁ బ్రాణము లేను నాయనా! ౪౦

కం॥ నిప్పుకలలోనదూఁకియొ యప్పులఁబడియో విషాన్వితాన్నముదినియో
తప్పకప్రాణము విడిచెద. నప్పా! విని శక్యమైనయది చేయుము మీఁకన్" ౪౧

వ॥ అనియిట్లు ప్రతినపట్టుటయు నానెనిశ్చయం బెఱింగి యాబ్రాహ్మణుండు శ్రీమహాత్మ్యాపాపభయంబున కందురుచు మందిరంబునకరిగె. నాకె సంతృప్తకపితృసౌహృదయు సంప్రాప్తయౌవనయునై సంతతంబును సఖిరైన రత్నవతితోడం గూడి సంతసించుచుండె. నంత యౌవనోపేతయు ననుపమానరూపయు నగు నాత్మజాత నవలోకించి యానర్తదేశాధిపతి ౪౨

—: బృహద్బలుండు చమత్కారపురమునకు వచ్చుట :—

తే॥ "కార్యకారణలోభియై కర మనర్హుఁడైనవానికిఁ దనకూఁతుర్నైన కన్య
నెవఁడొసంగునో వాఁడు రౌరవసమాఖ్యఘోరనరకంబునందునఁ గూలఁగలఁడు"

వ॥ అని కన్యాప్రదాన విషయమై పెద్దయుంబ్రొద్దు చింతించియుఁ దగినవరుం గానక సకలదేశస్థితులగు చిత్రకారుల రావించి ౪౪

చం॥ "అరుగుఁడు సర్వదేశముల కచ్చటి రాచకొమాళ్ళ రూపముల్
సరిగలిఖించి చిత్రపటసంచయముం గొనితెండు. వానిఁ దా
నరసఁగఁ జూచి యిష్టుఁడగువానివరించును మత్కుమారి. యీ
కరణినొనర్ప మండదికఁ గట్టిగ వారొడఁ దోస మింతయున్" ౪౫

వ॥ అనినవిని చిత్రకారులందఱుం బయనమై ధరణీతలంబునంగల సకలక్ష్మానాథుల గృహంబులకుఁ జరిగి రూపౌదార్య గుణోపేతులును యౌవనవంతులు నగు రాజకుమారుల రూపంబులు లిఖించికొని యానర్తాధిపతి యాదేశంబునం గ్రమంబుగా రత్నవతికిఁ గనంబఱచుటయు వారిలో దశార్ణాధిపతియగు బృహద్బలుం డాకెచే వరింపఁబడియె. నంత నానర్తపతి సంతసించి బ్రాహ్మణులఁ గొందఱఁ దద్దశార్ణదేశంబునకుఁ బ్రియాణంబు సేసి వారింగూర్చి యిట్లనియె. ౪౬

చం॥ "అరిగిదశార్ణదేశమున కచ్చట నేలికయౌ బృహద్బలున్
గుఱించి మదీయపుత్రికను గూరిమినిచ్చెద, న త్రిలోకముం
దిరిగి వివాహమాడఁ ద్వరితంబుగ రమ్మని నేమఁజెప్పిన
ట్లెఱుంగఁగఁజెప్పి తోడుకొని యిందుకుఁ దెండు భూసురోత్తముల్!" ౪౭

వ॥ అని యిట్లు చెప్పి పుచ్చుటయు వారు బృహద్బలుఁ జేరఁజని యానర్తనాథు వాక్యంబులన్ని యు నాకర్ణింప బృహద్బలుండును సంతసించి చతురంగసైన్య సహితం బయనమై యుతుకఁ జనియెఁ దమత్కారపురంబున వేదవేదాంగపారగులగు విప్రావను

—: పరావసువ్రజలభ్రాంతినిమద్యముద్రావుట :—

వను సాగరబ్రాహ్మణున కపరవయస్సున జన్మించి యతనికిఁ బ్రియసుతుండై యున్న పరావసువను వాఁడు వేదాధ్యయనతత్పరుండై యౌవనంబు వచ్చుటయు వేశ్యాలోలుఁడగు సంగడీండ్రంగూడి తిరుగుచు మాఘమాసంబున నొకనాఁటిరేయి యుపాధ్యాయుగృహం బునుండి వేశ్యాగృహంబునకుఁ బోయి దానికయ్యెఁ బన్నుండి దప్పికావల పరిభ్రాంతి చేర్పడిన దగదీర్చుకొనుటకుఁగాఁ దన్మంచాధఃప్రదేశస్థమగు సురాభాండంబు నిజా చమనయోగ్యంబగు జలకలశభ్రాంతి నందుకొని నిద్రాలస్యసమాపేతుండగుట నిశ్శే షంబునం దామద్యంబు నోటఁబోసికొని యొక్క గుక్కెఁడుమ్రింగి యెఱింగి యక్కలశంబు నేలఁబడవైచి బిట్టు చింతించి ౪౮

కం॥ "కట్టా! నిద్దురమత్తున నెట్టివికారంపుఁజేఁత నేనొనరించితిఁ.
ముట్టుకొనఁదగనిమద్యము పట్టుకొని స్వయంబ త్రావఁ బాల్పడితిఁగదా. ౪౯

కం॥ ఏమియొనరింపవలెనిఁక. నేముఖమునఁ దగుదునడుగ నిలఁ దిరుగఁగ నేఁ.
నే మును ప్రాయశ్చిత్త మదేమైన నొనర్చికొనుట హితమగు నింకన్" ౫౦

వ॥ అని నిశ్చయించుకొని ప్రొద్దుపొడుపున శంఖతీర్థంబునం గ్రుంకి సశిఖంబుగా క్షౌరంబు చేయించుకొని బ్రహ్మఘోషపరాయణుండై శిష్యసహితంబుగా బ్రహ్మాసన మందున్న యుపాధ్యాయుఁ డాయఁబోయి యంత్యజుండువోలె దూరంబున నిలుచుండు టయు సహాధ్యాయు లతని గేలిసేయుచు మాటిమాటికిం గొన్ని వేళ్ళ బోడితలం గొట్టఁ గడంగిరి. తత్ప్రహారంబులకుఁ దాళలేక కనులనిండ నీళ్ళు దెచ్చుకొని దీనవదనుండై యున్న యాతని విలోకించి యుపాధ్యాయుండు ౫౧

కం॥ "ఏమోయి తండ్రి! నీ వెుఁగ మీమాదిరినున్న! దెవ్వ రేమనినారలో?
సామీప్యమునకు వచ్చి యథామతిఁ గూర్చుండు మేల దవ్వరిగ దిటుల్" ౫౨

వ॥ అని యోదార్చుటయుఁ బరావసువిట్లనియె. ౫౩

ఉ॥ "భోగముకొంపకేగి జలపూర్ణఘటభ్రమ మద్యభాండమున్
జేఁగొని త్రాఁగి నీదు పదసేవ కయోగ్యుఁడనైన వాఁడ నే
నో గురువర్య! కాన నెదియో క్రమ మిష్కృతి చెప్పు మద్ది నే
వేగమ చేసికొందుఁ బృథివీసుమనఃపరిమత్తువందునన్" ౫౪

వ॥ అని యిట్లు వ్రాక్రుచ్చుచుండుటయుఁ దత్సహాయు లగు బ్రహ్మచారు లతని
వేశ్యాలంపటతం బరిహసించుచు ౫౫

ఆ॥ "రాజు కూఁతురైన రత్నవతిం జేరి యాపెచనుల రెండు నమరఁబట్టి
పెదవిఁ గొఱికితేని పెద్దప్రాయశ్చిత్తమగును. దుష్కృతంబు వంత మొందు" ౫౬

వ॥ అని వక్కాణించుటయుఁ బరావసువిట్లనియె. ౫౭

ఉ॥ "కాదు వయస్యులార! యిది కాలము గేలియొనర్ప మీకిఁక
న్నే దురవస్థలోఁ బడి యేడుచుచుంటిని. బాల్యమైత్రి న

త్యాదికమైన మీకరణి తద్ధయు పాపయి నుండే నెని యీ
ర్ష్యాదివిశాలిఁ గూడుకొని వేగమచెప్పఁడు తగ్గనిష్కృతిక్ " ౫౯

వ॥ అనియిట్లువక్కాణించుచుండఁ దామును జింతించుచుఁ దత్సవయస్కులు విశ్వావసువు పాలి కరిగి యాసమాచారంబువా(ఱచ్చి. రతండును గర్ణకఠోరంబగు నవ్వార్త విని దుఃఖించి భార్యకుఁజెప్పి తత్సహితంబుగం బిత్తనమువలనఁ బ్రతిపదంబునం బడఁబోవుచుఁ గొడుకుకడ కరిగి బాష్పగద్గదవాక్యంబుల హాపుత్రా! యేమిపనిచేసితి విరాయని పెద్దపేరెలుంగున నార్చుటయు నతం డఖిలంబును నివేదించి యాత్మపరిశుద్ధికై ప్రాయశ్చిత్తము చేసికొందుననియె. నంత విశ్వావసువు వేదవిదులగు విప్రులం దదర్థమై రావించె. బదంపడి పరావసు వాబ్రాహ్మణుల యెదుట నిల్వఁబడి దోసిలొగ్గి

తే॥ మక్కమండలువను భ్రాంతి మద్యరసము ధనసతీభాండమందుండఁ ద్రావినాఁడఁ.
దెలియ కీరాత్రిసలిపిన కలుషమిద్ది. తగిననిష్కృతిసెపుఁడు శుద్ధత ఘటింప" ౬౦

వ॥ అని వచించుటయు వారు ధర్మశాస్త్రములఁ దిలకించి ౬౧

సీ॥ ఎవరు నా కెనగారు భువిలోననని మదిం బర్వుచుండిన మహాగర్వమునను
నెదొపరిసక్తిని మదయించి శ్రమంబుగాఁ గొండంతయైయుండు క్రోధమునను
దోషితోఁ దవకుఁ బ్రాదుర్భూతమైయున్న చిరకాలికంపు సుస్నేహమునను
ఖండితంబుగఁజెప్పఁగా నడ్డుగలిగించు ప్రభవసిద్ధ భయస్వభావమునను
హెచ్చుతగ్గుచేసి యెట్లొ ప్రాయశ్చిత్తమును వచించువానీ నెనయఁగలవ.
మట్లుగానఁ దగినయది చెప్పుదుము మేము. చేతనైనఁ బోయి చేసికొనుము " ౬౨

వ॥ అనిమఱువ్రుటయుఁ బరావసు విట్లనియె. ౬౩

మ॥ "భవదుక్తంబు నొనర్పఁబూనిన మిముం బ్రశ్నింపఁగా నేటికి ?
క్షమియించిరి మద్యపాయినగు న ? న్నిక్లాటఁ బ్రాణాంతకం
బవుఁగా కయ్యది. మీరు యుక్తమగు ప్రాయశ్చిత్తమే చెప్పుఁడీ
యతిదేవులు ! లేకయున్న యెడ మీ కత్యంతపాపంబగున్ " ౬౪

వ॥ అనవుడు బ్రాహ్మణులు ౬౫

[illegible] తప్పద్రావ నంతటి సలసలఁ గాగెడి పయింది స్వాద్యము. మఱియున్
[illegible] ద ప్తద్యాలనాభ్యాచ్యంబు ద్రావఁజను నంతయు తాన. ౬౬

[illegible] ప్రాయశ్చిత్తంబు [illegible]. మీ
[illegible] ౬౭

వ॥ నావుడు [illegible] ౬౮

[illegible] మద్య [illegible]! [illegible]
[illegible] శరీరసంశుద్ధిఁగోరి [illegible] " ౬౯

-* పరావసువు ప్రాయశ్చిత్తమునకుఁ దలిదండ్రు లాక్రోశించుట *-

వ॥ అనియిట్లుపలుకుటయు వజ్రపాతోపమంగు భూసురులయొఁ బుత్రునియు వాక్యంబులవిని విశ్వావసువు కన్నీళ్లువిడుచుచు గద్గదస్వరంబున ౭౦

ఉ॥ ఉన్న ధనమెల్లనిమ్మనియున్నం దనయుండు శుద్ధుఁడగుటకు నిత్తుఁగా.
మన్నింప కిదియెపాచిత మన్నను మీ కొక్క గర్వమైనను నీయఁగా. ౭౧

తే॥ శ్రాద్ధములఁ బిల్వకున్నను సరియె, పంక్తిదూరుఁజేసిన మాబాగె. యూరువిడిచి
పొమ్మనంబోయెదను సహపుత్రకముగఁ, గొడుకయి క్కార్యమునుమానకొమనుపుత్ర"

వ॥ అని ప్రాయశ్చిత్తమునకు విఘ్నకరంబుగాఁబల్కు జనకువాక్యంబులవిని తనూ
జుఁ డిట్లనియె. ౭౩

క॥ "విడువిడు తండ్రీ! యిఁక నాయెడలంగల స్నేహబంధ. మేఁజేయుపని
బడఁగొట్టకు. పాచిత మియ్యెడఁ గావించుకొన నిశ్చయించినవాఁడఁగా" ౭౪

వ॥ అనియిట్లువచించుటయుఁ దల్లి ౭౫

మ॥ "అనఁగుంబుత్ర! పవిత్రతాప్తికయి ప్రాయశ్చిత్తముం జేసెదే
జని నీతండ్రియు నేను దూఁకెదము తజ్జ్వాజ్వల్యమానాగ్నిలోఁ.
గనుగోఁజాలము ప్రాఁగుచున్నఘృతముం గంఠస్థముంజేసి నెం
టని ప్రాణంబులువాయు విన్నఁగొడుకా! నాకోడుకా చెప్పితిగా" ౭౬

వ॥ అనుచుండుటయుఁ దండ్రి కొడుకు నుద్దేశించి మఱియు నిట్లనియె. ౭౭

క॥ "కొడుకా! నీయిమ యీనుడి కడుబాగుగనున్న దెన్నఁగరముహితంబౌ.
దడయక నేనును దీనికి నొడఁబడియున్నాఁడ. నేమియున్నది యింకన్." ౭౮

వ॥ అని యీప్రకారంబునఁ దల్లితాపితరు లాక్రోశించుచుండుటయుఁ దద్వృత్తాంతంబువిని బ్రాహ్మణులందఱుం జనుదెంచి పుత్రశోకసంతప్తుఁడై పత్నీసహితంబుగా మరణంబునకుఁ గృతనిశ్చయుఁడైయున్న విశ్వావసువును నానావిధవాక్యంబుల నోదార్చి పుత్రునకును బోధించిరి కాని ప్రాయశ్చిత్తమును నివారించుటకు శక్తులుకారైరి. తండ్రి కొడుకు లిరువురును ప్రాణత్యాగమునకు వెనుదీయమిని సర్వజ్ఞుండును సర్వసంహారకుండును నగుభర్తృయజ్ఞుఁ డుండు నాస్థపదంబున కరిగి పరావసువు సురాపానము సేసి ప్రాయశ్చిత్తమును వేడుటయుఁ బరిహాసమునకుఁ దన్మిత్రుఁ డిద్దరా చెప్పుటయు ధర్మశాస్త్రంబులుచూచి బ్రాహ్మణులు తప్తఘృతప్రాశనవిధించుటయు విశ్వావసువు సపత్నీకంబుగా నగ్నిం బ్రవేశింపనుండుటయుఁ దన్మిత్రులు దుఃఖించుచుండుటయు మున్నగు సకలసమాచారంబును నివేదించి వినయవినమితోత్తమాంగులై మఱియు నిట్లనిరి.

క॥ "భూతభవిష్యత్ప్రవికృతము లోకాపసవర! యొకింతయును నీమదికిన్
జ్ఞాతములుకాని వుండవు. ఖ్యాతంబిది. మాకుఁదెలియ నంతయు సరిగన్." ౮౦

తే॥ ఈనగరమంతయును నేఁడు మానిచంద్ర! వినుము విశ్వావసుద్వారమునను సంశ
యంబునం బడియున్నది. యందుకొఱకె వచ్చినారము మేము నీవద్ద కిపుడు. ౭౧
క॥ మఱియొకప్రాయశ్చిత్తము సుగ్రావిన యిమ్మహీసురుని శుద్ధికినై
కరుణను వాక్రువ్వవె. యీవెలుఁగని దించుకయునుండ దెన్నఁగ శ్రుతులన్" ౭౨

—* రత్నవతి స్తనంబులనుండి పాలుగాఱుట *—

అని యిట్లువక్కాణించుటయు భర్తృయజ్ఞుండు పక్కననవ్వి ౭౩
తే॥ "ఈద్విజన్ముఁడు సంశుద్ధినైనయుపాంటె నున్న దొక్కసుఖోపాయ మన్నలార!
యున్నదయ్యును లేనిదే యెన్న నద్ది. యివ్విధంబునఁదోచె నాహృదయమునకు" ౭౪
వ॥ అనిపలుకుటయు బ్రాహ్మణు లిట్లనిరి. ౭౫
క॥ "పూర్వాపరవైరుధ్యముపర్వి కనంబడెడిఁ జూడ భవదుక్తమునన్.
సర్వజ్ఞ! యుండెనెటులది? మార్వలుకకమున్నె యెటుల మతి లేకుండెన్" ౭౬
వ॥ అనియిట్లువచించుటయును మరల భర్తృయజ్ఞుండు ౭౭
క॥ "సచ్ఛిద్రంబగుజపమును సచ్ఛిద్రంబగుతపంబు సచ్ఛిద్రమఖం
బచ్ఛిద్రంబగు బ్రాహ్మణు నిచ్ఛామాత్రంబుచేత, నేమందునికన్. ౭౮
సీ॥ అచ్ఛిద్రంబని బ్రాహ్మణాస్యమున నందా నాగరాస్యంబునన్
స్వచ్ఛంబౌనుడి నిర్గమింప నది యట్లౌఁగాని కా దన్యథా.
సచ్ఛీలంబగుబ్రాహ్మణాల మమచున్ త్మ్యదేవతావంశజాం
తిచ్ఛున్ ధర్మనిబంధ మారయక యుక్ష్ శ్లోకోక్తియుక్ సత్యమా. ౭౯
వృత్తకీలు ఈపరాశమువృక్ గుణించి తద్విష్ణుమిత్రులు ప్రాయపున్
శాప లెంతయు నవ్వులాటకుఁ బట్టిరత్నవతీకుచం
బా వెపాలెఱనొక్క శుద్ధుఁడవౌదువంచని. ఇద్దియే
యూపరాశరుసన్మతం. బదె యాను విప్రుప్రతి శుద్ధికిన్" ౮౦
వ॥ అనివాక్రుచ్చుటయు బ్రాహ్మణులిట్లనిరి. ౮౧
[illegible] రాజవిన్న నీక్ష్యమెయి రమ్మని పట్టి వధించుమమ్మ. నీ
[illegible] చూపినం గర మయుక్తము. గావఁ బరాశరుండు ని
[illegible] జత్రుఁ [illegible] పాఠమలన్ వెసఁ గొలుపోవఁగా,
[illegible] నేమ [illegible] కతమునాయని [illegible] ౮౨
[illegible] అనవుడు [illegible] భర్తృయజ్ఞుండు [illegible] ౮౩
[illegible] ధన్యుఁడైయున్న వాఁడు
[illegible] గోరుండై సతింగొన్న వాఁడు

ఆజనసాయకుం డతివిస్తృతంబైన నీతిమార్గంబున నిల్చువాఁడు.
ఆబ్రహ్మవిదుఁడు దేవబ్రాహ్మణులయెడ భక్తివిశ్వాసము ల్పూనువాఁడు.
గావ నేనును మీరును గలసి యానృపాలునింటికిఁ బోదము బయలుదేరుఁ
దయాసాగరులార! యీయాప్యుఁడైన మధ్యగునిద్వారమున దీని మనవి సేయు. ౯౪

సీ॥ అదిఁ బరావసు వన్వేశ్యయింటిలో దాహంబుగొని సురం ద్రావుటయును
గుయ్యిడు చలఁడంత గురుసన్నిధికివచ్చి యన్న ప్రాయశ్చిత్త మడుగుటయును
నతని మిత్రులు రత్నవతి చను ల్గ్రహియించి యపరాంబుగోత్రులుమం చాసుటయును
యుక్తమిత్యాదియంచు నొగిని బరాశరస్మృతి చానఁ గను దూషిసేయుటయును
నొకటి తరువాత నొక్కటి యొయ్యనొయ్య మధ్యగునిద్వారమునఁబోయి మనవి సేత.
మద్దివినిమాతఁ డాగ్రహ మందెనేని సరిగ దాఁకిఁ దెచ్చెడి భరము వాది" ౯౫

వ॥ అని వక్కాణించుటయుఁ బరమసంతోష భరితస్వాంతులై ధర్మయజ్ఞ
మేలు మేలని పొగడి ౯౬

సీ॥ స్వర్గచ్యుతుండైన సత్యసంధుఁ చేత బ్రాహ్మణార్థం బుంచఁబడియె నెవఁడు
శ్రీచమత్కారపురీజనకార్యము ల్సిద్ధించు నెవ్వాని చేత నెప్డు
నెవఁడు గర్తాతీర్థభవుఁడయి పఠియించె వేదవేదాంగము ల్విపులమేధ
ధర్మయజ్ఞుని యాజ్ఞ బహుయజ్ఞములుచేసి యెవఁ డాహితాగ్నియై యొనసె యశము
నట్టి హరిభద్రువేరి మధ్యగుని మధ్యమందుఁ జేరిచికొని ధర్మయజ్ఞసహిత
ముగఁ బరావసుఁ దన్మాత్ర ముదకుఁడైన తత్పితం గొంచు నాగరు ల్తరుణంబ ౯౭

వ॥ రాజద్వారంబు సొచ్చుటయు ద్వారపాలకుండు పోయి రాజునకు నివే
దించె. నయ్యానర్తదేశాధిపతి పురోహిత పురస్సరంబుగం దలవాకిటనుండు తన్నాగ
రుల కభిముఖంబుగా నడచి ప్రథమము ధర్మయజ్ఞునకును నావల హరిభద్రునకును మధ్య
మస్థులగు నలువురకును నితర భూసురులకును నర్ఘ్య మధుపర్క విష్టర గోప్రదానంబు
లొనరించి పదపడి తద్దత్తాశీర్వాదంబులం గైకొని వారి నందఱను సభామంటపమునకుఁ
గొంపోయి యథాక్రమంబుగా బంగరుగద్దియలం గూర్చుండఁబెట్టి తదనంతరంబునఁ
దాను ధరాతలంబున నుపవిష్టుండై దోసిలిఁబట్టి ౯౮

కం॥ "సహధర్మయజ్ఞులై మద్గృహమునకున్ నాగరాళి యేతెంచెను పోఁ
దహహా! ధన్యుండను. ననుగ్రహీతుఁడనునైనవాఁడఁ గృతకృత్యుండన్ ౯౯

ఉ॥ కావున నేనుజేయఁదగు కార్య మదేదొ యనుజ్ఞయిండు భూ
దేవతలార! చేసెద. నదేయము నేనియు నిచ్చెదం బెదన్
బోవఁగ రానిచోటికిని బోయెద మాటలువేయు నేల మీ
కావలెనన్న సర్వవిధకార్యములన్ నెరవేర్తుఁ జెప్పుడా" ౧౦౦

వ॥ అనినవిని హారీతుఁడు సత్వరంబుగాలేచి యాదియం దాద్యులను బడపడి బహ్వృచులను ననంతర మధ్వర్యులను సక్రమంబుగా ఛాందోగ్యులను దత్తదర్థంబు బ్రశ్నించి తదనుజ్ఞవడసి ౧౦౧

ఆ॥ ప్రాణరుద్రములను బఠియింపుఁడాద్యులు! జీవసూక్తములను జెపుఁడు బహ్వృ
చులును! దొల్లిమీరు లలిఁ బృథివ్యాదిసవనము చేసియుంటవలన నిపుడు. ౧౦౨

తే॥ "చదువుఁడధ్వర్యులార ! మీ రదియెఱింగి వేఱువేఱుగ ఛాందోగ్యులార ! మీరు
చదువుఁడీ తేనెలూలుకంగ సామములను పిద్ధికొఱకయి యందఱుం జేయుఁడిటుల. "

వ॥ ధర్మ్యయజ్ఞమతానుసారంబుగా నిట్లాద్విజోత్తములకుఁ జెప్పుటయు నవియు న్నియు వారు పఠించిరి. తత్పాఠావసానంబున మధ్యగుండు ౧౦౪

సీ॥ ఎటు పరావసుచే నెఱుఁగక మద్యంబు పానంబు సేయఁగాఁ బడినయదియొ
యేమని యవ్వాని హితసమూహముచేతఁ బ్రథమంబు వాక్రువ్వఁబడినయదియొ
యెటు స్మృతివిదులచే నట ఘృతపానంబు ప్రాచితంబుగఁ జెప్పఁబడినయదియొ
యెటు ధర్మ్యయజ్ఞుచే నెల్లమహీసురు ల్బడపడి తోడితేఁబడినవారొ
యంతయును భూమిపాలున కమరఁజెప్ప నద్దివిని యాతఁడత్యంతహర్షమునను
నంజలిఘటించి మెయివంచి యాదరమున నెంతయు నయంబుదోఁపఁ దానిట్టులనియె.

ఉ॥ "ధన్యుఁడనైతి. నాగరులు తన్మహిదేవుల మువ్వురకా జగ
న్మాన్యుల రక్షసేయ రహి నాకుఁ బ్రసాదముసేసినారు. నా
కన్యయు ధన్యయౌను మృతిగైకొననుండిన బ్రాహ్మణత్రయిక
హైన్యముసాక తా మనిచి. యంతకుమిక్కిలి యేమికావలెన్." ౧౦౬

వ॥ అనియిట్లుపలికి యతండు తత్క్షణంబ యాకన్యను రావించి బ్రాహ్మణులకు సమర్పించి ౧౦౭

కం॥ "మీమాటవలన నిపటికి నాముద్దులబిడ్డఁ బిలిచినాఁడను గనుఁడో
శ్మాామరులు ! ధర్మ్యయజ్ఞుం డేమనె నదిచేయుఁగాఁక యీవిప్రుడికన్ " ౧౦౮

వ॥ అనిచెప్పుటయు ధర్మ్యయజ్ఞుఁ డప్పరావసువు చేయిపట్టుకొని రత్నవతివిన నిట్లనియె. ౧౦౯

చం॥ " అధరముగ్రోలువేళ ధమదంబఁగఁ జూచెదవేని యీయమన్
మధురమునైనక్షీరములు మాటికి నందుఁ స్రవించు. నీకునె
వ్విధముగుహానిలేక యగు వెంటనె సిద్ధి. వికారమొందెదేన్
రుధిరము నోటనిండఁబడి రూపుచెడీవు పరావసూ ! వెసన్. ౧౧౦

క॥ చనుమొనలపైని నీకరమును వైచినతోడనె క్షీరములు గారెడిచో
మనమున శుద్ధినిఁబొందితినని యనుకొని సంతసింపుమయ్య ద్విజన్మా!" ౧౧౨

వ॥ అని యిట్లాతనిం గూర్చి పలికి కన్యకం జూచి ౧౧౩

చం॥ ఇతని సుతుంగఁ జూడవలె నీవు కుమారి! త్వదోష్ఠపానమీ
క్షితిసురు శుద్ధుఁ జేయుఁ. బరికింపు. కుచగ్రహణంబుచేఁత పా
చితమగునంచుఁ దత్సఖులు చెప్పిరి నవ్వుల. కట్టుగాన స
మ్మతిపడనైను దీని. కవమానమునొందినఁ బాలుఁ డీల్గెడిన్." ౧౧౪

వ॥ అని నొడువుటయు నాపె కల్యాణి సవ్రీడంబుగం బరావసువుతో నిట్లనియె

ఆ॥ "రమ్మవత్స! వచ్చి రయమ ప్రాయశ్చిత్త మాచరించుకొనుమ యాత్మశుద్ధి.
కమ్మగందలంపు మనుమానపడకన. న్నీవు కొడుకవైతి వింక నాకు." ౧౧౫

వ॥ అనియిట్లు నుడువుటయు నతండును దల్లిగం దలంచి తత్సన్నిధిం జేరి యఖిలజను లిప్పు డవలోకింప నాపె పయోధరంబులు పట్టుకొనియెఁ-బట్టుకొనుటయే తడవుగాఁ బా లిండ్లనుండి కుందేందుహిమసన్నిభంబులగు క్షీరధారలు వెలువడియె. నంత నతఁడాస్వాద నమాచరించుటయు నదేవిధంబుగా నాయమ యాననంబునుండి పయమ్ము బయలు వెడలెఁ. బడపడి పార్థివుండును బ్రాహ్మణులును బరావసువు పరిశుద్ధుఁడయ్యెనని పలుమారులు కరతాళంబులు వాయించి. రతండును ననేకపర్యాయము లక్కన్యకుఁ బ్రదక్షిణనమస్కా రంబులు నేసి "మాతా! నీవు పుత్రవత్సలవు. నన్ను క్షమింపు" మని ప్రార్థించె. నది యవలోకించి యానర్తుఁ డాశ్చర్యపడుచుఁ, బ్రాయశ్చిత్తపరిమఁడగు ధర్మ్యయజ్ఞ ప్రశంసించి ౧౧౬

క॥ "ఇట్టిచమత్కారపురిం బుట్టిన బ్రాహ్మణులు గేహముఖ్య కరుదేరన్.
బిట్టుభజింపంగలిగినయట్టెడ నాభాగ్యమెంత దరరేయరయన్. ౧౧౭

క॥ ధన్యయగుగాని యీయవకన్యయు సామాన్యరాలుగాదు తలంపన్.
మున్యధిసాధులకలెఁ గడుమాన్య. మహాభాగ. నిరుపమాన సతులలో. ౧౧౮

ఆ॥ ఈపరావసువును నెన్న ససామాన్యుఁ డట్లగాకయున్న నలవియగునె
యిట్టియువతియొద్ద కేగి వికారముం బొరయకుండుటకును సురలకైన." ౧౧౯

వ॥ అని పార్థివోత్తముం డావిప్రుల సాఁగనంపి కన్నియందోడ్కొని యంతిపు రంబునకుఁజనియె. నంత నాగరులందఱును ౧౨౦

చం॥ "సురయును మాంసమున్ మెసవి చొక్కుచు సోలుచు వేశ్య లిప్పుడున్
నిరతము నాగరాత్మజుల నిందితులం బొనరించు చెంతయున్
దురితము గాన నేఁటినుండి దూష్యములైనవి యుంచఁగూడ దీ
తరుణులు మందిరంబులను. దప్పిన శిక్ష విధింపఁగాఁబడున్." ౧౨౧

కం॥ ఏపడఁపుఁజెలియ యీపురిఁ గాఁపురముం జేయఁజూచుఁ గాదనక దితా
నీపగిది నుండవలయును లేపఁగఁబడుఁ బురమునుండి లేకుండినచో ॥ ౧౨౨

వ ॥ అని వ్యవస్థచేయుటయు నౌదుంబరియు మధ్యగుండును ద్రివారంబులు కర తాళంబులు వైచిరి. యీసందర్భమున రత్నవతిం బెండ్లియాడ నటకు వచ్చియున్న దశార్ణదేశాధిపతి పూర్వోక్త వృత్తాంతంబువిని విరక్తుఁడై స్వపురంబునకుఁ బయనమయ్యె. నతఁడు వెడలిపోవుటవిని యానర్తుఁ డతని వెంటఁబడి ౧౨౩

—* రత్నవతి వివాహమును మానుకొనుట *—

ఆ॥ "నాదుముద్దుబిడ్డ నర్మిలిఁబెండ్లాడఁ బిలువఁబడితివిటకుఁ బృథివిపాల!
వచ్చియున్న కార్య మిచ్చ నొనర్పకే యేలయేగెదయ్య యివ్విధమున !" ౧౨౪

వ॥ అనివాక్రుచ్చుటయు దశార్ణుం డిట్లనియె ౧౨౫

ఉ॥ "నిందితురాలు నీదుసుత. నిక్కము. కన్నెతికంబు గోలుపో
యెం. దనవాతెఱంగఱచి యేఁడో పయోధరమర్దనంబు సే
యం దగునంచు నిష్టపడునాపె కెటుండును గన్యకాత్వ. మిం
కందురయో పునర్భవని యందఱు నీదుతనూజ భూపతీ ! ౧౨౬

కం॥ ఎవఁడు పునర్భువుకడుపున భవమొందునో వాని తొంటిపదిశరములవా
రవతలిపదితరములవా రవిచారితముగను బడుదు రతిదుర్గతులన్. ౧౨౭

కం॥ ఇరువదియొకటవపురుషుని వఱకు నధఃపాతమొందు. వాఁ డాకల్పం
బురునరక మొందుఁ. గావున వరియింప భవత్తనూజ వసుధాధీశా ! " ౧౨౮

వ॥ అనియిట్లు నిర్దాక్షిణ్యంబుగా వాక్రుచ్చి హస్త్యశ్వరథపూర్వకబహూపాయన దానంబున హృదయ మాకర్షించుచున్నను నానర్తు నవమానించి యాత్మీయనగరంబునకు వెడలిపోయె. నంత నానర్తుఁ డింటికేగి వ్యాకులపడుచు బృహద్బలుఁడన్నమాటలర్థాంగికి నమాత్యులకును వినుపించుటయు వారలు ౧౨౯

ఉ॥ "చక్కనిరాకుమారకులు స్యందనఘోటకహస్తియుక్తులై
లెక్కకు మించియుండిరిల. లేవడి యేమియులేదు. వారిలో
నొక్కనిఁ బిల్వఁబంచి భవదుత్తమకన్య నొసంగు. మీతఁడే
దిక్కగు లోకమంతటికి ? తీఱనిదుఃఖముగూరె దేలయో" ౧౩౦

వ॥ అనినవిని యతండు కన్నియ దిక్కు మొగంబై ౧౩౧

తే॥ "పుత్రి! చిత్తరువులలోని భూమిపతుల నెల్లరం జూచియుంటివి యీవుమున్న.
వారిలోపలఁ ద్వన్మనస్సారసమును వికసితముఁజేయు మఱియొక్క విభువరింపు"

వ॥ అనవుడు రత్నవతి యిట్లనియె. ౧౩౩

కం॥ "వరియింప దశార్ణాధీశ్వరువిడిచి మఱొక్క భూమివరు నెన్నటికిన్.
ధరణీశ ! యేలయనుచో నెఱిఁగించెదవినుము దాని హేతువు నీకున్. ౧౩౪

కం॥ ఒకపరికాసింతురున్నృపు. లొకపరివచియింతు రెదిరియొ యార్యోనురు. ల
ట్లొకపరియీఁబడుఁగన్యక. యొకపరియేయగుచునుండు నొగి నీమాఁడున్. ౧౩౫

ఆ॥ ఇదియొతెంగినన్ను నిఁకనొక్కఁమన్నిని కీడుకుఁడవలయు నీవుతండ్రి !
యీవొనర్చెదేని యిది యే తిరంబగుఁ, గాదుధర్మమిద్ది కనుమెఁదఁద” ౧౩౬

వ॥ అనియిట్లువక్కాణించుటయు నాసత్తుండు ౧౩౭

శా॥ “నాచేనీవు దశార్ణభూమిపతికి న్దత్తాలపుందొందరన్
వాచాదత్తవ యైతి కాని శుచివిప్రప్రాజ్ఞమధ్యంబునన్
నీచైయాతఁడు తాఁగ్రహింపఁ. డెటులన్ నీనాథుఁ డాతండిఁకా
నో చెప్పంగదవమ్మ ధర్మమును బిట్టూహించి డెందంబునన్” ౧౩౮

వ॥ నావుడు వెండియు రత్నవతి ౧౩౯

చం॥ “మనమునఁ జింతసేయఁబడు మంచిగఁ గార్యము లాదిలోన. న
ల్లన నవి వాక్కుచేత నవలన్ బహిరుక్తములౌచునుండు. వా
నినె తగువాతఁ జేయుదురు. నేను మదాత్మను మున్నె యన్నరేం
ద్రునకు మనస్సుచేనిడితిఁ. దోడనె వాక్కున నిచ్చితీవునన్. ౧౪౦

ఉ॥ కావున నెట్లునాకుఁ బతిగాఁడొ యతం డిఁకఁ జెప్పుమీవ. యా
భూవిభుఁదప్ప నింకనొకపూరుషు మానసమందు నేనియున్
నావిభుఁగాఁదలంప. నిది నాదగునిశ్చయ. మవ్విభుండు నన్
దావరియింపకున్నఁ జని తాపసినయ్యెద నేను నిక్కమై” ౧౪౧

వ॥ అనినవిని తన్మాతయగు మృగావతి కనులనిండ నీళ్ళుదెచ్చుకొని ౧౪౨

చం॥ “ తనయ! తపంబు సేతువని తద్దయు సాహసమాచరింప. కీ
వనయము సౌఖ్యమొందు మృదులాంగముగల్గినయట్టిబాల వే
యనువునఁ గందమూలఫలహారమొనర్చుచు నారచీరలన్
దనువునఁదాల్చి ఘోరమగు తత్తపముంబొనరింతు కానలన్. ౧౪౩

ఉ॥ కావున ముఖ్యుఁడైన యొకక్ష్మాపతికిచ్చెద నిన్. గుమారికా
భావమునాశ్రయించి యల బ్రాహ్మణి నీపరమాప్తురాలు నీ
వేవిభుఁ బెండ్లిచేసికొని యేగదొ వాని పురోహితాత్మజుఁగా
దా వరియింపనున్నయది తప్పక రత్నవతీ ! సుఖంపడన్ ” ౧౪౪

వ॥ అని వాక్రుచ్చుటయు మఱియు రత్నవతియిట్లనియె. ౧౪౫

ఉ॥ “ కూఁతురిమీఁద నీకుఁ గడుఁ గూరిమియుండిన నిట్టిమాటలన్
మాతరొ ! చెప్ప కెప్పటికి. మ త్తపముం జెడఁగొట్టెదేని త
ర్వాత విషాన్నమూందినియొ వహ్నినిజొచ్చియొ జిహ్వఁ జీల్చియో
యీతనువుం ద్యజించెదను. నేల బలాత్కృతి సేసెదివ్విధిన్ ” ౧౪౬

వ॥ అనియిట్లు దృఢంబుగాఁబలికి పరమాప్తురాలగు బ్రాహ్మణిం గాంగలించు
కొని యంజలిఁబట్టి ౧౪౭

క॥ "చనుమీ జనకునియింటికిఁ బనుపుచున్నాను నేను బ్రాణసఖీ! తా
ఘనుఁడైన నాగరున కిచ్చునునిన్ను. వివాహమాడి సుఖపడు మింకన్. ౧౪౯

తే॥ ఎన్నఁడైనను నీతోడ నేను బరుసమాడియుండిన క్షమియింపుమమ్మ దాని.
నీవునుడివినపరుసం బెదేని యున్న నేను క్షమియించుచున్నాను నిశ్చయముగ"

వ॥ అనవుడు బ్రాహ్మణియిట్లనియె. ౧౫౦

తే॥ "ఎనిమిదేండ్లది గౌరినా నెన్నఁబడెడి. నగును రోహిణి తొమ్మిదియబ్దములది.
దశశరత్ప్రాయ కన్య. యంతకునుమించినది రజస్వలఁ యిటు లార్యు లాడుచుండ్రు.

శా॥ కామార్యంబుగతించె నీదు చిరసాంగత్యంబున న్నాకు. స
ద్భామాధర్మయుతంబు షోడశశరత్ప్రాయంబు వచ్చెన్. స్మృతి
ప్రామాణ్యంబునెఱింగియున్నయెడ మత్పాణిగ్రహం బుర్వి నే
ధీమంతుండునుజేయనొల్లఁ. డటుపై దిక్కేమి రత్నావతీ! ౧౫౧

మత్తే॥ రజస్వలవివాహమై రమణ దానిగర్భంబునన్
బ్రజంగన స్వపూర్వులా పడుగు రొందుదు ర్దుర్గతిన్.
రజస్వలకుఁ బెండిలిన్ రహినొనర్చు నాతండ్రియున్
నిజాన్వయజవింశతిన్ నిరయమందునం ద్రోసెడిన్. ౧౫౩

క॥ కావున నేనును నీతోఁ గావించెద నుగ్రతపముఁ గల్యాణిరో! యిం
కేవిధమగుపనియును లే దావృద్ధులతోడ నమ్మయయ్యలతోడన్" ౧౫౪

వ॥ అని నిశ్చయించి యాకన్యలిరువురును ౧౫౫

సీ॥ ముంగిస ల్పాములు మోము మోమునఁజేర్చి ముద్దాడు నెద్దానిముంగిసులను
నెలుకలు పిల్లులుం జెలిమిమై నెచ్చోట నాటలాడుచునుండు నవ్వహంబుఁ
బులులును జింకలుం బూర్వవైరమువీడి క్రీడించు నెచ్చటం గూడిమిగులఁ
గాకము ల్ఘూకము ల్గలసి యన్యోన్యంబు విహరించు నెచ్చోటి వృక్షవాటి
భర్తృయజ్ఞు తపఃప్రభావమున నిట్టు సత్త్వములకుఁ బరస్పరస్పర్ధ లేని
యట్టివాస్తుపదంబున కఖిలతీర్థసహితమున కేగి యట సుఖాసనముపైని. ౧౫౬

వ॥ కూరుచుండియున్న భర్తృయజ్ఞు సమీపించి కృతాంజలిపుటలై యందు
బ్రాహ్మణి సవినయంబుగా నిట్లనియె. ౧౫౭

ఆ॥ "ఏను సఖియనైన యీరాజకన్యతోఁ దపముఁజేయువాంఛఁ దపోధనుఁ
డవిధమునకు భక్తిఁ జనుదెంచియుంటిమి. దద్విధిన్ వచింపు తాపసేంద్ర!" ౧౫౮

వ॥ అని యిట్లడుగుటయు భర్తృయజ్ఞుండు. ౧౫౯

క॥ చాన! తపశ్చర్యావిధి నేను వచించెదను వినుము. నిశ్శ్రేయస మ
జ్ఞాన నొసఁగూడు. స్వర్గమయినం జెప్పనదియేమి. హస్తగతంబే. ౧౬౦

—◆ బ్రాహ్మణీరత్నవతులు తపస్సు చేయుట. ◆—

సీ॥ చాంద్రాయణంబులు చరియించుటయుఁ దప్తకృచ్ఛ్రంబులాచరించి కృశులగుటయుఁ
సాంతపనంబులఁ సరిగ సల్పుటయును వర్షకాలంబున సాపడుటయు
నొకపూఁటనే తిని యూరకుండుటయును రెన్నాళ్ళకొక్కసారి తినుచుటయు
మూన్నాళ్ళకొకమాఱు భుజియించుటయు నయాచితమైనదాని బోచేయుటయును
దపమునకు ద్వారములుగాఁగ ధాతచేతఁ జేయఁబడినవి-వీనిలోఁ జేతనైన
వాని రాగంబు ద్వేషంబు వదలిచలుపఁ గాంక్షితంబులఁ సిద్ధింపఁగలవు బిడ్డ! ౧౬౧

తే॥ శత్రులందును నత్యంతమిత్రులందు రాలయందును రతనపుక్ జాలమందు
నెపుడు సమమైనభావన యేరుపడునో యపుడ యయ్యెడు మోక్షంబు హస్తగతము

తే॥ ఎవఁడు లింగంబు గ్రహియించి యవల మరలఁ బాపరతుఁడగు వాని సర్వంబు భస్మ
మందు హుతమగునదివోలె వ్యర్థమగును-దపమువిధ మేమిచెప్పుదుఁ దనయ! వీని”

వ॥ అనవుడు బ్రాహ్మణి వల్లెయని రత్నవతీసహితంబుగా స్వచ్ఛోదకపూరితం
బును బద్మినీషండమండితంబును నగు నొక్క జలాశయంబు సమీపించి ౧౬౪

సీ॥ చాంద్రాయణంబును జరియించె మునుమున్న-తరువాతఁ గృచ్ఛ్రసాంతపనములును
దదుపరి వత్సరత్రయము బద్ధశ్రద్ధ నాఱవకాలమం దారగించె-
మూఁడేండ్లు పదఁపడి మూన్నాళ్ళ కొకపరి యుపవాసముల నెంతయును గృశించె-
నొకనాఁడుగాక యింకొకనాఁడు పిమ్మట నొగిని నిరాహారయగుచునుండెఁ
గడఁగి హేమంతమున వారినడుమనిలిచె-నుండెఁ బంచాగ్నిమధ్యమం దెండవేళ-
బట్టబయలున వసియించె వర్షములను బ్రాహ్మణి తపంబుఁజేసెడిపట్లు నిట్లు, ౧౬౫

వ॥ దేవదేవుఁడగు చంద్రశేఖరు ధ్యానించుచు రేయుంబవళ్ళు నావె యట్లుంట
తిలకించి రాజకుమారి పరమసంతోషంబున ౧౬౬

సీ॥ నూటయేఁబదియేండ్లు నూటిగాఁ దపముండె ఫలభక్షణంబును సలుపుకొనుచుఁ-
బండుటాకులఁదించుఁ బదఁపడి యన్నియేం డ్లాత్మలో ధ్యానించె నంధకారి-
నటుతరువాతఁదా నాఱునూఱులయేడు లుదకపానముతోడ నుండె నిష్ఠ-
నావల వెయియేడు లత్యంతనియతిమైఁ బవమానభక్షణ పరతమనిరె.
నెట్టులెట్టులఁ దపముండె నట్టులట్టు లాపెకుం దేజమభివృద్ధియగుడు నప్డు
చంద్రశేఖరుఁ డంబికాసహితుఁడగుచు దరిసెనంబిచ్చి బ్రాహ్మణిగుఱిచి ప్రేమ

క॥ “తనయా! యస్మద్వాక్యము విని చాలింపు మిఁకఁ దపము- వేగ వభీష్టం
బును వచియింపు మొసంగెద- ననుమానమువలదు దేశదర్శ మెహందక” ౧౬౭

వ॥ అని ప్రసాదించుటయు బ్రాహ్మణి యిట్లనియె. ౧౬౯

తే॥ "ఏమి కావలెనింకను నీశ ! నాకు- దర్శనంబునొసంగితి దయనువచ్చి-
స్వప్నమునఁగూడఁ దావకదర్శనంబు దొరకు టెంతయు దుర్లభ మరయ ధరణి"

వ॥ అని యిట్లు పలుకుటయు మరల భగవానుండు ౧౭౧

కం॥ "కాదస్మదీయదర్శన మేతినము వృథాగఁ దాపసీ ! కావున నీ
వేదేని వరముగోరుము- కాదనకది యిచ్చిపోవఁగాఁగలవాఁడన్" ౧౭౨

వ॥ అని వక్కాణించుటయు బ్రాహ్మణి మఱియు నిట్లనియె- ౧౭౩

శా॥ "రత్నవతీసమాఖ్యఁ గను రాణవహించిన యీనృపాత్మజా
రత్నము నాకుఁ బ్రాణసఖి- రాజశిరస్క ! చతుర్థయయ్యుఁదాఁ
బ్రత్నముగం బొనర్చెడిఁ దపంబును నేనుబొనర్చినట్లు- లీ
యత్నము పూర్వ మచ్చటనె యాచరితవ్యము నీకుఁ బూ తిగన్- ౧౭౪

శా॥ చాలింపం దప మీవె తత్క్షణమ నేఁ జాలించెదన్- సంశయం
బేలే విందుల- కీశచెల్మి విడలే కేఁ బెండ్లియున్ మాని యీ
లీలన్ మేలితపంబు సేయుటకు శూలీ ! పూనుకొన్నాను- నా
పాలన్ నీవు కృపాళువైన నిడు మీ పద్మాక్షి యిష్టార్థముల్" ౧౭౫

వ॥ అనినవిని భగవంతుఁడగు శశి శేఖరుండు రాజపుత్రినుద్దేశించి మేఘగంభీర
భాషణంబుల నిట్లనియె. ౧౭౬

తే॥ పుత్రి ! నామాటవిని తపంబును త్యజించి చిత్తముననుండుకోరిక చెప్పుకొనుము-
యీయరానట్టిదైనను నిప్పుడుదాని నీయనున్నాఁడనీకు నేఁ దోయజాక్షి ! ౧౭౭

వ॥ అనియిట్లునుడువుటయు రత్నవతి ౧౭౮

ఉ॥ "కామరతిప్రవేమొత్తములఁ దద్దయు రాజిలు నేది యెద్ది శ్రీ
రామహితంబు బిట్టు తపముండెను బ్రాహ్మణి యత్తటంబునం
దామహనీయమైనప్రాద మాయమ పేరతుఁ దీర్థరాజమై
యీమహి ఖ్యాతిఁజెందవలె నెంతయు హైమవతీమనోధవా ! ౧౭౯

కం॥ ఎవఁ డీతీర్థంబునఁదా నవగాహనమాచరించు నవ్వాఁడు సదా
దివమున వసింపవలయును భవదీయంబగు వరప్రభావమువలనన్- ౧౮౦

కం॥ నేనుదపమున్న యది కూ్రదానామముతోడఁగూడి తత్సమమహిమన్
దానొకతీర్థోత్తమమై యేనస్సు హరింపవలయు నీశ్వర ! సరవిన్- ౧౮౧

కం॥ ఈమహితతీర్థములకడఁ గామార్థ్యంబునఁ దపంబు గావింపవలెన్-
స్వామీ ! యటు నాతాధ్యుతమై మనవలె నీవ తపనులందతిచేతన్" ౧౮౨

వ॥ అని కోరుసమయమ్మునకుఁ బుడమిం బగుల్చుకొని సూర్యసన్నిభంబగు శివలింగంబు బయలువెడలె నంత భక్తవత్సలుండగు మహేశ్వరుండు తత్కన్యకల తపంబునకు మెచ్చి ౧౮౩

ఆ॥ "శూద్రియనఁగనీది సుందరీ! బ్రాహ్మణియనఁగ నీదు చెలిది యనఘయయిన
తీర్థయుగళమగుచుఁ ద్రిజగంబులందును పేరుగాంచఁగలవు వెక్కసేల ౧౮౪

తే॥ చైత్రశుక్లచతుర్దశీచంద్రవాసరమున నిటనాడి నాదులింగమున కధిక
భక్తి నభిషేకమొనరించి పంకజముల నర్చనముసేయ దీర్ఘాయువగు నరుండు" ౧౮౫

వ॥ అనిపలికి యంతర్ధానంబుఁజెందుటయు బ్రాహ్మణీరత్నవతు లిరువురును దత్తీర్థసవిధంబునఁ దపస్సుఁజేయుచు జరామరణవర్జితలై కల్పశతంబుండి యిప్పటికిని నక్షత్రరూపలై తారాపథంబునఁ గనఁబడుచున్న వారదిమొదలుగాని యాతీర్థములు రెండును ప్రసిద్ధికివచ్చె నవ్వదవ్వులనుండి ప్రజలువచ్చి వానిలో స్నానమొనర్చి యాలింగంబును బూజించి పంచమహాపాతకములుచేసినవారైనను దీర్థప్రభావంబున స్వర్గంబున కరుగఁ జొచ్చిరి తలోపల భూలోకంబున యజ్ఞదానదేవతాపూజనాదిరూపమైన ధర్మకర్మంబులు నష్టంబులయ్యెఁ ద్రిదివమంతయు విమానస్థులును నప్సరోగణసేవితులును నగు దేవతలతో స్వర్గఁజేసెడి మానవులచే వ్యాప్తమయ్యె నట్టితతిం బరేతరాట్టు బ్రహ్మలోకంబునకుఁబోయి రెండుపత్రంబులు బ్రహ్మముందఱం బెట్టిచింతను వెలిపుచ్చుచు ౧౮౬

ఆ॥ "ఒకటఁ బాపములు మఱొక్కటఁ బుణ్యము లలవు వీనిలోనఁ గమలజన్మ!
యొకటి చిత్రుచే మఱొకటి విచిత్రుచే వ్రాయఁబడినవివి మదీయసభను ౧౮౭

తే॥ శూద్రి బ్రాహ్మణి యనుపేళ్ళ శుద్ధతీర్థములు గలవు హాటకేశ్వరమునను రెండు
ప్రఖ్యాతమైన శివలింగమును జెలంగు నమ్మహాక్షేత్రమధ్యమం దవ్విధమున ౧౮౮

క॥ అమూఁడంటిమహాత్తను హేమస్తేయాది దారుణోరతులున్
వైమానికులుంబలె స్వర్ధాములు కాఁజొచ్చిరేటిధర్మము లింకన్ ౧౮౯

తే॥ రౌరవముదొట్టి యత్యంతరౌద్రములగు నారకములెల్ల నుండెడివారులేక
పాడువడియున్నయవి ప్రజాపతి! యింకేమిచెప్పుకొందును నీతోడ సిగ్గువిడిచి

సీ॥ ఆత్మలోపల నేని యధ్వరంబులమాట తలపెట్టఁ డొకఁడు నీ విలయమే మొ
పిడికెడుగింజలేని బీదసాదలకుఁదాఁ బెట్టఁ డొక్కఁడు నేమిపట్టుదలయొ
దంభంబునకు నేని దైవతంబులఁగూర్చి నతిసేయఁ డొక్కండు సాత్త్వికతను
శ్రాద్ధంబు గాఁడేని స్వపితృతర్పణమును విడువఁ డొకండు దుందుడుకమిగులఁ
గాన వదలుకొంటి నే నీదు నుద్యోగ మిమ్ము శక్తుఁడైన యింకనొకని
కేమిటికి లిఖించు టీకమ్మలంబు దింక జమ్ముకొందివారిఁ దెచ్చాయఁ దోఁప ౧౯౦

వ॥ అనినవిని పంకజాసనుండు పాకశాసనుంబిలిచి ౧౯౩

తే॥ "శక్ర! నామాటవినినీవు స్థాణుస్థలమునకేగి యిప్పుడ శ్రీహాటకేశ్వరమున
గూర్చి బ్రాహ్మణి యనువేళ్ళ శుద్ధతీర్థములను శివలింగమును బాంసువులను నింపు"

వ॥ అనినవిని శతక్రతుండు సత్వరంబుగా స్థాణుస్థలంబునకుంజని యా తీర్థములను దల్లింగమును బరాగములచేఁ గప్పివైచె- నీకలికాలంబునసహితము సకలపాతకనివృత్తికై యాతీర్థంబులలోని మృత్తికతీసి నీరమాడి తిలకంబు ధరించునది- చతుర్దశీ సోమవాసరంబునఁ దత్తీర్థద్వయసవిధంబున శ్రద్ధాయుతంబుగా శ్రాద్ధంబు పెట్టినవానికి గయాశ్రాద్ధంబుతోఁ బనిలేదని స్వాయంభువమనువు వక్కాణించె- మీరలడిగిన బ్రాహ్మణీ శుద్ధతీర్థవృత్తాంతముం జెప్పినవాఁడ- నియ్యది చదివినను విన్నను నిస్సంశయంబుగా నానాఁటి పాతకంబు నశియించు- నిట్లు తల్లింగపూజనంబున సిద్ధుండును జిరాయువును గావ నరుఁ డీలోకంబునఁ గానంబడఁ"డని వచించుటయు ఋషులిట్లనిరి. ౧౯౪

—✻ నాగరాష్టకుల శ్రైష్ఠ్యవర్ణనము. ✻—

తే॥ "మూఁడునరకోట్లతీర్థము లున్నను సకృత్స్నానగను శ్రవణించియుంటిమి మునులవలన
నఖిలతీర్థంబులందాడ నబ్బుఫల మెటుల లభించును నల్పాయువులకుఁ గలిని" ౧౯౫

వ॥ అనియిట్లుప్రశ్నించుటయు సూతుండిట్లనియె- ౧౯౬

సీ॥ "ముఖ్యంబు లందులో మూఁడు తీర్థంబులు-రాణనొప్పును మూఁ డరణ్యములును-
ముక్తిప్రదాయకమ్ములు మూఁడు క్షేత్రముల్-మునుమున్న వాచ్యము లూఁడుపురులు-
మూర్ధంబులనఁబడు మూఁడుపర్వతములు-కడుశస్తములు మూఁడుగ్రామములును-
మురిపెంబునొడఁగూర్చు మూఁడుతరంగిణుల్-మునివాసయోగ్యము లూఁడువనము-
లఖిలపాపహరములై మర్త్యలోకమందున్నయట్టి వానియన్నిటను నె
వండు స్నాతుఁడగునొ వాఁడు తా సర్వతీర్థావగాహఫలము నందఁగలఁడు- ౧౯౭

వ॥ ఈయిరువదినాలుగింటను నొక్కొక్కమూఁడింట నీరమాడిన సర్వతీర్థస్నానఫలంబు గలుగు"నని యిట్లువక్కాణించుటయు శౌనకాదులు ౧౯౮

సీ॥ "ముఖ్యంబులైన యామూఁడుతీర్థములెవ్వి? రాణనొప్పెడి మూఁడరణ్యములెవి?
ముక్తిదాయకములౌ మూఁడు క్షేత్రములెవ్వి? పూర్వవాచ్యములైన పురములెవ్వి?
మూర్ధంబులనఁబడు మూఁడుశైలములెవ్వి? కడు శస్తమౌ మూఁడుగ్రామములెవి?
మురిపెంబునొడఁగూర్చు మూఁడుస్రోతసులెవ్వి? మునివాసయోగ్యమౌ వనములెవ్వి?
యఖిలపాపహరములై మర్త్యలోకమం దున్నయట్టి వాని నొక్కటొక్కటి
యానతీయు"మనుడు నారోమహర్షణి యెలమిమీఱ వారి కిట్టులనియె- ౧౯౯

వ॥ కురుక్షేత్రంబును హాటకేశ్వరంబును బ్రాభాసికంబును బుణ్యక్షేత్రంబులు సర్వపాతకనాశకంబులు. నీక్షేత్రత్రయంబున స్నానమొనరింప నభీష్టసిద్ధియగుటయ కాక చతుర్వింశతిస్నానఫలంబు ప్రాప్తించెడిఁ. బుష్కరంబును నైమిశంబును ధర్మారణ్యంబును నరణ్యంబు. లీ మూఁడింటను స్నాతుఁడగువాఁడు చతుర్వింశతిస్నానఫలభాక్కయ్యెడు. వారాణసియు ద్వారకయు నవంతియుఁ బురంబు. లీమూఁడింట నాడువాఁడును జతుర్వింశతిస్నానఫలభాక్క. బృందయు ఖాండవంబును ద్వైతంబును వనంబు. లీమూఁడింటఁ గ్రుంకువాఁడును జతుర్వింశతిస్నాతయ. కల్పగ్రామంబును శాలిగ్రామంబును నందిగ్రామంబును గ్రామంబులు. వీనిమూఁడింట స్నానమొనర్చినఁ జతుర్వింశతిస్నానఫలంబుగలుగు. నగ్నితీర్థంబును శుక్లతీర్థంబును బితృతీర్థంబును దీర్థంబులు. వీనిమూఁడింటఁ దీర్థమాడఁ జతుర్వింశతిస్నానుండగు. శ్రీశైలంబును నర్బుదంబును రైవతంబును బర్వతంబులు. వీనిమూఁడింట నీరమాడినఁ జతుర్వింశతిస్నానఫలంబు చేకూరెడిని. గంగయు నర్మదయు సరస్వతియు నదులు. వీనిమూఁడింట నాడువాఁడును జతుర్వింశతిస్నానఫలభాక్కయ్యెడు. నీయిరువదినాలిగింట స్నానమొనర్చిన సార్ధకోటితీర్థస్నానఫలంబు సమకూరు. నొకదాన మునుంగ మూఁడింటమునిఁగినంతయగు. మీచే నడుగఁబడిన దంతయు వాక్రుచ్చితి. మఱియు నేమివినవలతురనుటయు శౌనకాదులిట్లనిరి. ౨౦౦

తే॥ "హాటకేశ్వరమున నసంఖ్యాకములయి యలరుతీర్థంబు లాఖ్యదేవాలయములు
వినిచినాఁడవు నీవు సవిస్తరముగ మాకు సూతాత్మజా! మంచిమాటె కాని ౨౦౧

తే॥ వర్షశతమున కేని విధివంతముగను వానియన్నింటి మునుగంగ వశముగాదు.
అవ్విధంబున దేవతాయతనములను నరుల కవలోకనము సేయఁ దరముకాదు. ౨౦౨

తే॥ అల్పమాయువు కృతయుగమందుఁగూడ మనుజులకుఁ ద్రేత ద్వాపరమునను నటులె.
కలియుగంబునఁ జెప్పంగవలసిలేదు వారియాయువుమాఁగూర్చి వసుధలోన. ౨౦౩

తే॥ ఇట్టు లల్పాయువులుగాఁగ నెఱిఁగి నరుల నధములకుఁగూడ సర్వతీర్థావగాహ
బహుళదైవతదర్శనఫలముగలుగ నొకయుపాయంబువచియింపు ముత్తమంబు" ౨౦౪

వ॥ అనవుడు సూతుండు ౨౦౫

కం॥ "ఈవిషయంబును బూర్వం బా విశ్వామిత్రమౌని యాశ్రమమునకుం
దావచ్చి యడిగె నానర్తావన్యధినాథుఁ డిటుల నార్యులు! వినుఁడీ. ౨౦౬

ఆ॥ "అనఘ! లెక్కలేని ఘనతీర్థములు నాన సలుపఁదగ్గినయట్టి స్నానవిధులు
నేదినమున మఱియు నేవారమున నెట్టు లాడవలసినదియు నదియుఁగాక ౨౦౭

ఆ॥ దానములును దేవతాదర్శనంబులు మునిముఖంబునుండి వినినవాఁడ-
వర్షశతమునకును వానియన్నింటి ఫలంబుఁ బడయ నెట్టిలావరికిని ౨౦౮

ఆ॥ అలవికాదు కాన సులభమైనయుపాయమునను నొక్కదాన మునుఁగుమాత్రి
సకలతీర్థఫలము సమకూరువిధమును నానతీయుమయ్య యార్యవర్య! ౨౦౯

కం॥ ఒకదేవతదరిసించిన సకలామరదర్శనమున సమకూరుఫలం
బకలంక! కలుగువిధమును బ్రకటింపఁగదయ్య నిన్నుఁ బ్రస్తుతిసేతున్" ౨౧౦

వ॥ అనినవిని విశ్వామిత్రుండు పెద్దయుం బ్రొద్దు విచారించి ౨౧౧

చం॥ "విను సరహాస్య మోయధిప! వేనమునింగిన సర్వతీర్థముల్
చని మునుఁగన్ లభించు ఫలసంచయ మబ్బునొ యట్టితీర్థముల్
తనరెడి నందు నాలుగటులన్ సకలాఘహారంబులై నచ
క్కని శివలింగము ల్కరము గ్రాలెడి నిర్వదియేడు తత్స్థలిన్- ౨౧౨

కం॥ ఆలింగంబులనన్నిటి నోలిని దరిసించిన సకలోత్తమమదివివ
జ్జాలముదరిసించిననగు మేలైన ఫలంబుగలుగు మేదిన్యధిపా! ౨౧౩

కం॥ ఏదేవతదర్శించిన నేదేవతఁ గొల్చినను మహీపాలమణీ!
యీదివ్యలింగపూజకుఁ గాదెన- యింకేమిచెప్పఁగావలె నీకున్" ౨౧౪

వ॥ అని పలుకుటయు రాజిట్లనియె- ౨౧౫

తే॥ "వేన స్నానంబుఁ జేసినచో నరుండు బహుళతీర్థావగాహానఫలమువడయు
నట్టిపావనతమములౌ ననఘతీర్థములను దయతోడ వాకువ్వవలయు నార్య!"

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు విశ్వామిత్రుండు ౨౧౬

తే॥ "త్వాంజనక్రియమాణమౌ శ్రాద్ధములఁ గరంబు నిర్విణ్ణులై బహుళంబునందు
వచ్చెడి చతుర్దశిని నమావాస్యయందు మఱియుఁ బిత్రుపక్షమున గయ యరుగుదెంచి

కం॥ తనలో నివసించుటచేతను నొకకూపిక సతంబు తత్క్షేత్రమునన్
ఘనతీర్థంబయి వెలసెను- ననఘా! నాల్గింటిలోన నది యొక్కటిమా- ౨౧౯

కం॥ ఎవఁడతిభక్తిశ్రద్ధలఁ దవిలి యిదంక్షేత్రమందుఁ దానాడునొ త
ద్దివసంబున నే యవ్వాఁ డవుఁ బిత్రుసంతారకుం డిలాధిప! వినుమా- ౨౨౦

ఆ॥ అట్లు శంఖతీర్థమగు రెండవది-తపః ప్రథమదివసమందు భక్తి దాన
స్నానమాచరించి శంఖేశ్వరుం గొల్వ సకలతీర్థఫలము సరవిఁ గలుగు- ౨౨౧

ఆ॥ అట్లు నాదు పేర నలరెడితీర్థంబు మూఁడవది మహీశ! చూడు-భాద్ర
పదసితాష్టమిని సభక్తి నటుం గ్రుంకి యేను నిలిపినట్టి యీశుఁ గొలువ ౨౨౨

ఆ॥ సర్వతీర్థఫలము సమకూరు- శక్రతీర్థాభిధానమునను ఖ్యాతమగుచు
బాలమండనంబు పరఁగుఁ జతుర్థమై హాటకేశ్వరమున నవనినాథ ! ౨౨౩

ఆ॥ దాన నాశ్వయుజములోని పితృపక్షమీదినము మొదలు పంచదివసములును
స్నానమాచరించి శక్రకేశ్వరుంగొల్వ సర్వతీర్థఫలము సంభవించు" ౨౨౪

వ॥ అనినుడువుటయు మఱియు రాజిట్లనియె- ౨౨౫

కం॥ నాపయి నత్యంతము శ్రద్ధోపేతుఁడవై తివేని యుర్వీశ ! గయా
కూపస్నానవిధానం బోపికతోఁ జెప్పుమయ్య యుండినరీతిన్" ౨౨౬

వ॥ అనియడుగుటయు వెండియు విశ్వామిత్రుండు ౨౨౭

కం॥ "రవి కన్యారాశిగతుం డవునెడ నమవసను భర్తృయజ్ఞోక్తవిధిన్
నవిలియాట హాటకేశ్వరభవులుం బరిశుద్ధులు నగు పాపలతోడన్ ౨౨౮

కం॥ శ్రద్ధాపూతమనస్కత శ్రాద్ధంబుం బెట్టునతఁడు స్వపితరులను సం
శుద్ధులఁజేయం గలుగును బుద్ధిమదగ్రేసరా ! విభూ ! నిక్కముగన్- ౨౨౯

ఆ॥ భర్తృయజ్ఞవిధిని పాటింపకుండఁ దత్స్థానజాతులైన ధరణిసురుల
వదలి పెట్టికాని వారిలోనైనను ఖలులఁగాని శ్రాద్ధకర్మమునను, ౨౩౦

ఆ॥ పిలువఁగూడ- దట్లుపిలిచి పెట్టంబడు శ్రాద్ధ మన్నిటను సమృద్ధమయ్యుఁ
జవిటినేలవిత్తు సస్యంబునుంబోలె వ్యర్థమగును భూప ! వాస్తవముగ- ౨౩౧

ఆ॥ అంధునెదుటజరుపు నభినయంబులువోలె బధిరునెదుటఁ జేయఁబడిన గాన
రవమువిధంగి స్థానభవులై నవిప్రుల వదలి చేయుపనులు వ్యర్థమధిప ! ౨౩౨

తే॥ అజ్ఞులైనను స్థానికు లర్హులగుదు- రాగమజ్ఞులు నేనివియుఁ బ్రాజ్ఞులన్య-
లవనినాయక ! పితృదేవతార్చనములఁ దమి విశేషించి సోమపానమున- వింటె-

కం॥ స్థానికుఁడు దొరకకుండినచో ననలమొ దర్భలో త్రిశుద్ధిగ నొక మ
స్థానమునఁజేర్చి శ్రాద్ధను వాని పురస్థలమునందు వసియించి యొగిన్ ౨౩౪

ఆ॥ శ్రాద్ధమాచరించి చాలకాలమునకేని స్థానికుఁడు లభింప వానిఁ బిలిచి
తగ భుజింపఁజేసి దక్షిణయీయవలె- స్థానికేతరునకుఁ దగదుతగదు- ౨౩౫

తే॥ స్థానికుల్పెక్కురున్ననుజాలు నొక్కబాహ్యుఁ డలశ్రాద్ధమును దోషభాక్కుఁజేయు
పంచగవ్యంబుచే నింపఁబడినపాత్రి నొక్క కలుజొట్టుపడికాదె యొగిని జెఱుచు-

సీ॥ ఓ కన్ని వంకరలున్నవో యెఱుఁగని యత్యంతమూర్ఖుండె యగునుగాక
ముకుచెవులొ మ్మొదలైన ముఖ్యావయవముల హైన్యంబుగలయట్టిఁ డగునుగాక
కాళ్లో వ్రేళ్లో యధికంబయియుండుచు నతివికారశరీరుఁ డగునుగాక-
వేదశాఖలలోన విద్వద్విజంబుచే ననయంబు దూషితుం డగునుగాక-

స్థానిపై పిల్వనగుఁజుమీ శ్రాద్ధకృతిని నుత్తముండు లభింపకయున్నయపుడు-
కన్యకాదానమున శ్రాద్ధకర్మమునఁ గులీను నార్జింపవలెఁ గోరెనేని శుభము-

సీ॥ ప్రాఁకులలో రావిమాడ్కి నాయుధముల వజ్రమట్లేళ్ళ దేవనదివోలె
మరలలో హరివలె సరసుల శరధిలా గడవిజంతువుల సింహంబుపోల్కి
గ్రహముల నాదిత్యువహిఁ జుక్కలం జంద్రులలి నద్రులను సురాలయముభాతి
వాజుల నుచ్చైశ్శ్రవంబువిధంబున ద్విపదంబులందున ద్విజునికరణిఁ
గరుల నైరావతముమాద్రిఁ గామినీజనంబులోన నరుంధతిభంగిఁ బక్షి
సంఘమునఁ దార్క్ష్యుచాడ్పున స్థానజాతవిప్రులం దష్టకులజుండు పెద్దయగును-

కం॥ ఈవిధమెఱింగి శ్రాద్ధముగావించెడిసమయమునను గన్యకనోఁగఁ
బోవువడి నధ్వరమునను గావలెనని యష్టకులజు గడియింపవలెన్- ౨౩౯

ఆ॥ అష్టకులుఁడువచ్చి యరుగుపైనెక్కుచోఁ బ్రీతి నాడఁదొడఁగుఁ బితృగణంబు-
గర్జనంబొనర్చుఁ గడుఁ బ్రీతిమైఁ బితామహగణంబు-వింటె మనుజనాథ! ౨౪౦

తే॥ జందె మపసవ్యముగఁదొడ్గి సరిగమాకు లలిని దిలదర్భసహితమౌ సలిలములను
విడుచు దౌహిత్రుఁడని కడువేడ్కతోడఁ జెప్పుకొందురు పితరు లోక్షితిప! మఱియు॥

వ॥ అనివక్కాణించుటయు రాజిట్లనియె- ౨౪౧

తే॥ "అష్టకులజులు తన్నాగరాళియందు శ్రేష్ఠులని స్పష్టముగనీవు చెప్పినాడ-
వల్పమైయుండ దిట హేతు వరసిచూడ-వినుచు మయ్యది నాకు సవిస్తరముగ"

వ॥ అనియిట్లుప్రశ్నించుటయు విశ్వామిత్రుండు, ౨౪౪

ఉ॥ "సత్యము నీవుపల్కినది క్ష్మాతలనాయక! సాంగవేదముల్
నిత్యము వల్లెవేయఁగల నేర్పరు లింకను మున్నవారు సం
స్తుత్యులె నాగరుల్-సవనధూర్వహణంబునయందు శ్రాద్ధపుం
గృత్యమునందుఁ గన్యకలనిచ్చెడిపట్లను వారు యోగ్యులే- ౨౪౫

ఆ॥ ఇంక నేమియనిన నింద్రుండు వారియం దష్టకులులఁజేసె నగ్రణులుగ-
నన్యనాగరులను ననుమతించిరిదాని-కష్టకులులు శ్రేష్ఠులైరి యిట్లు- ౨౪౬

తే॥ అట్లుగావున శ్రాద్ధమం దష్టకులులు భోజ్యులవ్వారు దొరకకపోయినప్పు
డన్యనాగరులను బిల్చునది-మఱొక్క స్థానమునఁబుట్టినట్టిరు తగరు దాన- ౨౪౭

కం॥ శ్రుతులనునాల్గిటిఁజదివిన మతిమద్వరులైనఁగాని మాన్యులుగారిం
దితరద్విజు-లీనియమము కృతమయ్యెను భర్తృయజ్ఞకృతిచేతను మున్- ౨౪౮

తే॥ నాగరద్విజుఁబిల్వ కన్యద్విజుస్మఁ బిలిచి శ్రాద్ధంబొ యజ్ఞంబొ సలుపునెడల
వ్యర్థమగుఁగాని యయ్యది సార్థకంబుగాదు భూపాల! యిఁక నేమికలదు చెప్ప-

—• నాగరబ్రాహ్మణులు పతితులైనవిధము •—

వ॥ అని విశ్వామిత్రుం డువాక్రుచ్చుటయు సానత్రమహీవల్లభుం డిట్లనియె.

ఆ॥ "క్షత్రియజ్ఞుచేతఁ బలుమంది బ్రాహ్మణుల్ శ్రాద్ధయజ్ఞముల నిషిద్ధులైరి-
విబుధవరులు వేదవేదాంగపారగుల్ తీర్థజులును నన్యదేశజులును- ౨౫౧

సీ॥ ముకుచెవులొండదలైన ముఖ్యావయవముల హైన్యంబుగలిగిన యట్టివారుఁ
గాళ్ళో వేళ్ళో యధికంబయియుంటచే నతివికారశరీరులైనవారు
వర్ణాశ్రమాచారవర్తన వ్విడనాడి శ్రౌతపద్ధతిద్రొక్కఁ గోరువారు
నో కన్ను వంకర యున్నవో యెఱుఁగక యగ్గలంబును మూర్ఖులైనవారుఁ
గునఖులైనవారుఁ గుష్ఠామయమువారు శ్రాద్ధయోగ్యులనుచుఁ జాఁటిచెప్పి
మంచిమంచివారి మర్యాదపోవ ననర్హులనఁగ నేటిన్యాయమయ్య? " ౨౫౨

వ॥ అని యిట్లడుగుటయు విశ్వామిత్రమహర్షి ౨౫౩

ఆ॥ "కలవు కారణములు కావలసినయన్ని- వినుము చెప్పెదను సవిస్తరముగ-
మహిసురాంగనలు చమత్కారభూనాథుపడఁతి దానములను బతితలైరి- ౨౫౪

చం॥ మగలు ప్రవాసమేగుతఱి మంచిగవచ్చి మహీశుభార్య మేల్
నగల నొసంగఁ దీసికొనినారు తదంగన- లాకతంబునన్
మిగులఁ బృథక్త్వమేర్పడిరి మీఁదను లోపలఁగూడవారి- క
ట్లాగిని దదన్వయస్థుల కయోగ్యతయేర్పడె శ్రాద్ధపుంగ్రియన్- ౨౫౫

కం॥ పదపడి విద్యాధనముల మదయుతులై తన్నుఁజూచి మాటాడమి బి
ట్టదయుండై దుర్వాసుఁడు మదమేద శపించి పతితముఖ్యులఁజేసెన్- ౨౫౬

తే॥ కుశుఁడురాజ్యంబు సేయుచోఁ గూళలైన రక్కసులువచ్చి భయపెట్ట నొక్కమొగిని
బ్రజలు భీతిని మన్నినిపాలికరిగి చెప్పుకొనిరి మహీశ! తచ్చేష్టితంబు- ౨౫౭

చం॥ అతఁడు విభీషణుఙ్గుఱిచి యంపెను లంకకు వార్తయంత- నా
దితిసుతుఁ డయ్యుదంతమును దెచ్చినదూతకు జోతవెట్టి త
త్పితయగు జానకీపతి పవిత్రచరిత్ర స్మరించుకొంచు శో
ధిత తదనిష్టకారుఁడయి దిక్కులఁ బాఱఁగఁదోలె వారలన్- ౨౫౮

ఆ॥ శరముభీతిఁజెంది గంధర్వలోకంబుఁ జేరి రసురులంతఁ- జేరికూడ
రావణానుజన్ము రాపిడిపడలేక మనుజలోకమునకుఁ జనిరి పిదప- ౨౫౯

చం॥ కుశధరణీశుదాడి నటుఁగూడ వసింపఁగలేక యెంతయున్
గృశులయి బ్రాహ్మణాకృతులఁ బృథ్విఁ జరించిరి- విప్రసత్తచే
శశపడదయ్యె నందుటకు వారలలోన- ననంతరంబు వా

రశనవిహీనులౌచు భ్రష్టమయ్యయిచోటుల కేగి రోగియౌన్ ౨౬౦

క॥ పతితులకున్ సంస్థానము తతము చమత్కారపురము దర్శించి యటన్
గృతవసతులైరి రక్షస్తతి తతిత్రిత్యులనడుమ ధాత్రీరమణా! ౨౬౧

క॥ మాయావిశారదులయిన యాయసురులు విద్యచేత నర్థముచేతన్
బోయి నగ మాక్రమించిరి రాయుర్వీపాల! యాపురోత్తమ మోజన్- ౨౬౨

శా॥ వాటంగోలెను నాగరద్విజులు భూనాథా! నిలింపాహితే
ట్కోటిన్ దాటిరి మాటిమాటికి నెవో క్రూరక్రియల్సేయు- చె
ప్పాటన్ వారిక నర్హులౌదు రవనీబర్హిర్ముఖుల్పెట్టు స
చ్ఛాటీదానముఖప్రశంసితములౌ శ్రాద్ధంబులం గొల్వఁగన్- ౨౬౩

ఆ॥ అట్లుగాన నరకమందునఁ బడఁద్రోయు వీరి శ్రాద్ధకృతుల విడువవలయు-
యత్నపూర్వకముగ నధ్వరంబులఁగూడఁ దగదు వీరిఁబిలిచి యొగిని గొలువ- ౨౬౪

చం॥ మఱియొకదోషముం గలదు మానవనాయక! విన్ము- కూషపా
ద్దరశ మడంచు హేతువున స్థాపితులైరి త్రిజాతు లప్పురీ
వరమున- నాటఁగోలెనది వాడఁబడె న్నగరాఖ్య- నెల్ల నా
గరులుఁ ద్రిజాతులైరి- యటుగావున వారలు భర్తృయజ్ఞుచే ౨౬౫

ఉ॥ వర్జితులైరి శ్రాద్ధమున- వారి స్పృశించినవారె శుద్ధికై
మార్జనఁజేసికోవలయు- మాలనిమూలమునం బొసంగె నీ
దుర్జనశాపసక్తి సవధూర్వహులైనను నాగరాళి- కో
యూర్జితభూరివైభవ! సమర్హులెటయ్యెద రట్టివారికన్ ?" ౨౬౬

వ॥ అని వక్కాణించుటయు నానర్తమహీవల్లభుండు వెండియునిట్లనియె-

క॥ "ఈకారణమును దయతో వాకొనవలయును మునీంద్ర! వరగుణసాంద్రా!
నీకుఁ జరాచరరూపక లోకజ్ఞానంబులోన లోపములేమిన్" ౨౬౭

వ॥ అనియిట్లు పృచ్ఛఁజేయుటయు మఱియు నగ్గాధిసూనుండు ౨౬౮

క॥ "ఇక్కడవాక్రుచ్చెద నీ కొక్కపురావృత్తమును నృపోత్తమ! వినుమా-
మిక్కిలిగ భర్తృయజ్ఞన్యక్కృతులౌ విప్రులెవరొ యదియు వచింతున్- ౨౭౦

విప్రవేషముతో నొక చండాలుఁడు చమత్కారపురిఁ బ్రవేశించుట.

తే॥ వర్ధమానపురంబున వఱలె నొకయంత్యజాఁడు మను కుంభకుఁడనెడి పేరఁ
గలచిత్తుండు నత్యంత కలుషకృత్తుఁ బిల్లికనులుగలాఁడును వల్లెమొద్దు- ౨౭౧

తే॥ కొంతకాలమునకు వాఁడు కొడుకుఁగనుడు వాఁడుమాత్రము కడురూపవంతుఁడయ్యె
నఖిలలక్షణలక్షితుం డఖిలకార్యదక్షుఁడుం గూడ నై శుక్లపక్షచంద్రు ౨౬౩

తే॥ అనుకరించుచుఁ బెంపొందు నతని చక్కఁదనము నగ్గింపఁజొచ్చె భూజనము కరము-
బుద్ధిఁదెలిసి కుటుంబంపు శుద్ధిఁగనుడు నాత్మను విరక్తియుదయించె నతని కకట!

తే॥ అంతఁ జింతావ్రతస్వాంతుఁడగుచునతఁడు దేశదేశంబులకుఁబోయి తిరిగితిరిగి
క్షామసురాకృతితోఁ జమత్కారపురముఁ జేరి మధ్యాహ్న స్నానము సేసికొనుచు

సీ॥ ఛాందోగ్యుఁడను పేరి సన్మౌనిగోత్రమం దత్యంతము గు ఖ్యాతినందినట్టి
డేపాద్దుఁజూచిన నేదియోపవిత్రమును బొనరించుచుండెడి పూతచరితుఁ
డఖిలవేదములఁ దదంగంబులును జేర్చిఁ గొనవెళ్ళఁజదివిన కోవిదుండు
ప్రతివర్షమునను వైభవసమేతంబుగా యాగంబుఁ జేసెడి నాగరహితుఁ
డగు సుభద్రాఖ్యుఁ డవ్వేళ నలరుచుండ మాధుకరమెత్తుకొనుచుఁ దన్మందిరంబు
"భవతి భిక్షాం దదా" తని సవినయముగఁ జని ప్రవేశించె- నింక నేమనవచ్చు-

తే॥ తత్సుభద్రాఖ్య నాగరధారుణీసురునకు నొకకూఁతు- రది మూఁడుచనులుగలది-
పంటిపైఁ బల్లు మఱి పృష్ఠభాగమందు సుడియొకండును నుండెఁ దత్సుతకు హా విధి!

ఉ॥ పుట్టుదరిద్రుఁడుం గులముపోయినవాఁడు విపత్తులోన ను
న్నట్టిఁడుగూడఁ జచ్చెదనటున్న భయంబునఁ దండ్రివచ్చి "యీ
పట్టిని నీకొసంగెదను, పాణిగ్రహింపు" మటంచు దండముల్
పెట్టి కరంబు వేడినను బెండిలి సేసికొనం డతఁ డేమనన్- ౨౬౪

క॥ దేనిపలువరుస యిమ్మడిగానుండునొ యా అఱు నెలలు గడియకమును పే
దానిపతి దుతశరీరుండౌనని సాముద్రికవిదులందురు ధరణిన్- ౨౬౫

తే॥ మూఁడుపాలిండ్లుగలిగిన యాడుపడుచు మామవంగసమంతయు మాయఁజేయు-
లేదు సందేహ మిద్దాన లేశమేని- గాన దూరంబునను వీడనౌను దాని- ౨౬౬

తే॥ పృష్ఠమందున సుడిగలపిల్ల రయమ కులటయై పాపముం జాలఁ గూడఁబెట్టు-
నట్లుగావున భూపాల! యట్టికన్యఁ బరిహరింపఁగవలయు సత్పురుషు లెప్డు-

క॥ అంతనది దినదినంబున కింతింత పెరుఁగుటయును నీక్షించి కడున్
జింతించి యాసుభద్రుఁడు శాంతిం గనలేకపోయె! స్వాంతములోనన్- ౨౭౧

తే॥ "ఏమిసేయుదు- నేనింక నెటకుఁజనుదు- నెట్లు దీనికి మగఁడింక నేలుపడును-
మాటిమాటికి సంప్రార్థ్యమానులయ్యు వీనబధిరాంధపంగులున్ దీనిఁగొనరు- ౨౭౨

తే॥ ఎనిమిదేండ్లది గౌరికా నెన్నఁబడెడి- నగును రోహిణి తొమ్మిదియబ్దములది-
దశశరత్ప్రాయ కన్య- యంతకుమించినది రజస్వల- స్మృతికారు లందురిట్లు-

శ్లో॥ "మాతాచైవ పితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవచ
త్రియ స్తే నరకం యాంతి దృష్ట్వా కన్యాం రజస్వలాం- ౨౭౪

చం॥ అనియిటు ధర్మశాస్త్రముల నార్యులువ్రాసి" రటంచు నెంతయున్
మనమునఁ జింతసేయునెడ మాధుకరార్థము తన్నిపాదుఁ డా
తనియిలు సేరవచ్చుటయుఁ దద్రమణీయతఁగాంచి బ్రాహ్మణుం
డని మది నిశ్చయించుకొని యబ్బురమంది సుభద్రుఁ డిట్లనున్- ౨౮౫

ఉ॥ "ఎచ్చటినుండివచ్చితివి ? యెచ్చటికేగుచునుంటి వయ్యెడన్ ?
మచ్చటయయ్యె నిన్నుఁగన మద్గృహమునకు నేఁడు మోహనాంగుఁడవై
బిచ్చము పెట్టుమంచు నిజువేదవిధంబున నడ్గెదేల ? నీ
యచ్చపుగోత్రమేది ? చెపుమయ్య భవత్ప్రవరాభిధానమున్" ౨౮౬

చం॥ అనవుడు వాఁడు "గౌడవిషయంబున భోజకటాభిధానమై
తనరెడి మామకీనమగు స్థాన- మటం బలుమంది బ్రాహ్మణుల్
మనుదురు- వారిలోపలను మాధవనామక వేదపారగుం
డనఘుఁడు నాదుతండ్రి- యతఁ డార్య ! వసిష్ఠసగోత్రుఁడయ్యెడిన్- ౨౮౭

ఆ॥ ఎంతయునమమండు- నేకప్రవరనూచితుఁడు- మదీయనామ మడిగెదేని
శ్మానురాగరిగణ్య ! చంద్రప్రభుండెందు- రష్టమాబ్దమునన యయ్యె వటుగు-

కం॥ వడివడి వటుగుంబొనరిచి మడిసెను నాజనకుఁ- డంత మాయమ్మయుఁదాఁ
బడియెం దచ్చితిపైన న్నడవులపాల్సేసి- యేమియడిగెద వింకన్- ౨౮౯

ఉ॥ అంత విరక్తిగల్గుటయు నయ్యయితీర్థములందుఁ గ్రుంకుచ
త్యంతము సంచరించి యిటు నాగపురంబునకుఁ బ్రభాసతీర్థ మీ
ప్రాంతమునం జెలంగునట- యచ్చటికేగద నేఁడొ రేపొ- నా
కింతకుమించుకర్మ మిఁక నెయ్యది గానఁగరాదు చూచినన్- ౨౯౦

చం॥ చదువఁగలేదు వేదములు- శాస్త్రము లంతకుమున్నె సున్న- య
య్యదియకతంబుగా నిటుల యాత్రలు సేయుచు భిక్షుకుండనై
బ్రదుకుచునున్నవాఁడ- నెదొ పద్ధతిదొక్కక కూరుచుండినన్
జదువును సంధ్య లేని పశుసన్నిభు నెవ్వఁడు గౌరవించెడిన్ ?" ౨౯౧

—♦ సుభద్రుఁడను బ్రాహ్మణుఁడు చండాలునకుఁ దనబిడ్డనిచ్చుట ♦—

చం॥ అనవిని యాసుభద్రుఁడు ప్రహృష్టముఁజెంది "సుదేశసంభవుం-
డనుపమసుందరాకృతియు- నందును బ్రాహ్మణుఁ- డట్లుగాన నీ
తనికి మదీయకన్యకను దప్పకయిత్తుఁ బ్రతిగ్రహించుచో-
నవఘుకులంబు శ్రేష్ఠవతియై యది దూష్యము సేయులోపలన్" ౨౯౨

కం॥ అనిచింతించి ద్వితీయకుం దెలిపి యాయంతో శ్యద్భవుంగూర్చి "నా
తనయన్ నీవు గ్రహించుచో, నొసఁగ సిద్ధంబున్నవాఁడన్ ద్విజా !

నిను నీపెండ్లము నింటనుంచుకొనుచున్ నిత్యంబుఁ బోషింతు నే"
నని వాక్రుచ్చి యతండు సంతసిలి బిట్టద్దాని కిష్టంపడన్ ౨౯౩

సీ॥ వేయినూటపదాఱు వివిధవరహా నాణెముల్ కనకంపుఁదళియలోఁ గాన్కవెట్టి
వ్రీహిగోధుమముఖ్య విశ్రుతధాన్యముల్ కొలిపించి లబిని గాదెలకు నింపి
యత్యున్నతంబైన హర్మ్యంబునొకదానిఁ గాఁపురంబుంటకుఁగాను జూపి
యేఁటేఁటనుం దప్ప కేటినీట ఫలించు పల్లంపుభూమి నర్పణముచేసి
మంచియావులమందఁ దోలించి యింటి కపుడు గృహోక్త విధమున నాత్మజాత
నంత్యజునకిచ్చి యుద్వాహమాచరించి తనఁ గృతార్థునిగా నెంచుకొనియె ద్విజుఁడు.

సీ॥ తీరుతీరగుపండ్లు తెప్పించుకొనితించు బలుపిండివంటలు సలుపుకొనుచు
ఫలరసంబులు నప్పుపట్టినతేనియల్ గోక్షీరములు దధి గ్రోలుకొనుచు
సాళ్లోళ్ళగప్పుచు సకిఁగూడియొప్పుచు గడికొక్కతీర్చట్టఁ గట్టుకొనుచు
సిగఁ బూలుచుట్టుచు శ్రీగంధమలఁదుచు మెయినిండఁ గ్రొన్నగ లెట్టుకొనుచుఁ
దత్సుభద్రాఖ్యనాగరధరణిసురుని పట్టిఁ బెండ్లాడుపిదప నాపంచముండు
కడువిలాసంబుగా నుండఁగడఁగెఁ గాని యొకవిశేషంబు వానిని బ్రకటపఱచె.

కం॥ అతఁడేగుదారివెంబడి జతజతలై కుక్క లఱవసాగను మఱియున్
క్రితిపారమునలివెడివో నతులితముగఁ బడియె రక్త మాస్యమువెంటన్. ౨౯౬

చం॥ అదిగనిసంశయించి ప్రజ "యంత్యజుఁడీతఁ" డటంచుఁజెప్పఁగో
మొదలిడఁ దత్సుభద్రుచెవి ముల్కులవోలెఁ బడెం దదుక్తు- ల
య్యదనునఁ బెద్దపెద్ద లకటా! యని యయ్యపవాదపోకకై
యెదొయొక నిష్కృతింజలుప నెంతయు యోజనచేసి యంతటన్ ౨౯౭

కం॥ చని బ్రహ్మస్థానమునకు జనునొక్కనిఁ బంపి యల్ల చండాలుని జ
య్యనఁ బిలిపించుడు వానికి ఘనభయమున మొగమునందుఁ గళ లోపించెన్. ౨౯౮

తే॥ మధ్యగునిద్వారమున నంత మహానుపర్వు లతని కులమును స్థలమును నడుగుటయును
గడగడవడంకి గద్గదకంఠుఁడగుచుఁ బట్టిదోసిలి మెలమెల్ల నిట్టులనియె. ౨౯౯

చం॥ "ఎనిమిదియేండ్లవాఁడనయి యే మన నా తలిదండ్రు లిర్వురున్
దనువును బాసిపోయిరి. పదంపడి తద్వ్యథతోడ లేచి స
న్మునితతివెంటఁ దీర్థముల మున్గుచుఁ గ్రుమ్మఱుచుండ మీపురం
బునను సుభద్రుఁడన్ ద్విజుఁడు పుత్రికనిచ్చి సమాదరించె నన్. ౩౦౦

కం॥ ఏకప్రవరుఁడ. భువనప్రాకటవాసిష్ఠగోత్రభవుఁడ. వినుఁడు సు
శ్లోకులు! గౌడాభిధవర శ్రీకరదేశమున మధుపురిన్ మనువాఁడన్" ౩౦౧

కం॥ అని యిటువక్కాణించుడు విని "నీదుకోలంబు మాఱు విచికిత్స్యంబై
కనుపట్టెఁగాన ఘటశోధనముం గావించి తెలుపఁదగు నద్దానిన్. ౩౦౨
తే॥ అట్లుగావున ఘటమెక్కి మద్దుచెప్పి కిల్బిషంబున సంశుద్ధిసెనసి యవల
నఖిలభోగంబు లిచటన యనుభవింపు"మని ద్విజాతులు పలుకుడు నతఁడు మఱియు
తే॥ "మూసలోఁ గ్రాఁగు బంగారమును గ్రసింతు. దూఁకుదును మండునిప్పులందొట్టుపడక
విసము నేనియు భక్షింతు విప్రులార! యింక ఘటశోధనము సేయ నేమి లెక్క. ౩౦౪
కం॥ ఉండిన నా బ్రాహ్మణ్యము పండితసభ నిలుపుకొనఁగ భయమేమి? ద్విజుల్!
రండు ఘటశోధనము మీదండన సుఖముగ నొనర్తు. దయఁగన కొడలిన్." ౩౦౫
కం॥ అని సాహసమొనరించుడుఁ గని రవివాసరమునందు ఘటశోధనపున్
బని నిర్దేశించి వెసం జని రిండ్లకు భూమిసురులు. చనె మాదిగయున్. ౩౦౬
మ॥ చనివాఁడంతట భార్యతోడను రహస్యస్థానముంజేరి "యో
వనబోఁడీ! నను మాలఁడంచుఁ గనుగొన్నా రీపురీబ్రాహ్మణుల్
మననీరింకిట. నట్లు గాన నిపుడే మాయూరికింబోద. మీ
వనుమానింపక లెమ్ము" నాఁగ విని యాయబ్జాక్షి కోపంబునన్. ౩౦౭
కం॥ "నరకాగ్నిఁ గూలుకంటెను దురితాత్మా! యగ్నిలోన దూఁకుట మేలౌ.
నెఱిఁగియు మాలనివెంబడి యురుదెంతునె యింకఁగూడ నడుగులనొత్తన్. ౩౦౮
శా॥ ఏకత్స్థానమునంతయుం జెఱిచితి. వింకన్ శిరచ్ఛేదయై
ఖ్యాతింగాంచిన తాతపాదునిలు దూష్యంబొనటుల్సేసి. తీ
హేతుద్వంద్వముచేత నెవ్వఁడును దా నీక్షింపకుండంగ నే
పో. తర్వాత విపక్షముద్రమున నిన్ ముంపంగలా రండటున్. ౩౦౯

— చండాలస్పృష్టాములకుఁ బ్రాయశ్చిత్తము. —

చం॥ అనియిటు లుచ్చరించుటయు నప్పురవాసులు గాఢనిద్రలో
మనునెడ గోచిపెట్టుకొని మాలఁడు చచ్చితిరాయటంచు భీ
తిని జనె నిట్టువాకిడడుఁ. దీక్ష్ణకరం డుదయాద్రినెక్కఁ జోఁ
గనుగొని దీక్షితాత్మభవ కన్నుల నశ్రుకణంబు లుర్లఁగన్. ౩౧౦
ఉ॥ ఏడుచుకొంచుఁ దండ్రికడకేగి "పితా! యిదియేమిపాప? మె
వ్వాఁడో మహీసురుండనని వచ్చినయంతన నన్నొసంగి, త
వ్వాఁడిపు "డంత్యజుండ" నని వాకొని నా కెటో పోయెఁ. గాన నీ
నాఁడె ప్రదీప్తపావకమునంబడి వీడెద నేను బ్రాణముల్" ౩౧౧

చం॥ అనవిని దీక్షితుండయిన యల్ల సుభద్రుఁడు వాతధూతవా
ఘనతరువట్లు చేష్టలుడుగన్ మహిపైఁబడి శీతవారిసే
చనమునఁ గొంతసేపటికి సంజ్ఞనుబొంది సబాంధవంబుగ
వ్యెనరుచుచున్ విలాపములు మూర్ధము మోఁదుకొనెన్ మహీపతీ! ౩౧౨

తే॥ అంత సంపర్కదూషితులైనయట్టి యెల్లపాటులు నచ్చోటి కేగుదెంచి
యాసుభద్రుని నాతని యాత్మజాతఁగొంచుఁ దద్భర్తృయజ్ఞుని పంచకరిగి- ౩౧౩

పృథ్వి॥ “ సుభద్రుఁ డవిచారతన్ సుతనొసంగి చంద్రప్రభున్
సభార్యకముగా రహిన్ స్వగృహమందుఁ బోషించినాఁ.
డభాజనుఁడు నంత్యజుం డనుచు వాఁ డెఱుంగంబడెన్
విభావరినిలేచితా వెడలిపోయె నెచ్చోటికో.   ౩౧౪

తే॥ సార్థసంవత్సరంబు నయ్యంత్యజుండు దైవపిత్ర్యకార్యములలోనఁ దర్పితుండు.
తెలిసికొనఁడయ్యె నెవఁడు నీకలువమతిని. ప్రకటమయ్యెను నేఁటికిఁబంచముఁడుగ-

తే॥ అగమయ్యెను. నీస్థాన మంతయును సుభద్రుసంబంధమునఁ జేసి భర్తృయజ్ఞ!
నీవె దక్షుఁడ విద్వాని నిగ్రహింప. నేమిచేసెదవో చేయు. మేల తడవు?   ౩౧౬

కం॥ కొందఱు భుజియించిరి తన్మందిరమున. నింకఁగొంతమందియు నుదకం
బుం ద్రావిరి. మఱికొందఱు విందొనరిచి రతనిఁబిలిచి వేశ్మంబులలోన్-   ౩౧౭

కం॥ తత్పాపసంభవంబగు నుత్పాతమువాఁతఁబడకయుండినవాఁ డే
తత్పురమునఁ గనఁబడఁ. డో సత్పురుషా! యేల పెక్కుసంభావణముల్-   ౩౧౮

కం॥ నీవే పుణ్యస్థానముఁ గావించితి మున్ను దీనిఁ గరుణాళూ! మా
కీ వందఱకును గురుఁడవు. కావున శుద్ధులనొనర్చి కావఁగవలయున్ ”   ౩౧౯

కం॥ అని మొఱపెట్టుటయును దద్ఘనుఁడు శ్రుతిస్మృతిల్యాస్త్రములును గలయ వెదకి వా
కొనియెం బ్రాయశ్చిత్తము జననాథా! బ్రాహ్మణులకు సముచితభంగిన్-   ౩౨౦

సీ॥ చాంద్రాయణంబును శతముపర్యాయము లీ త్రమతిం దాఁ జరియించుటొకటి
తనయింటిలోపలఁ దనరారునటువంటి యఖిలభాండంబుల త్యాగమొకటి
అదిఁ దాఁజేసిన యాధానమును వెండి విధ్యుక్తముగను గావించుటొకటి
లక్షహోమవిధానదీక్షావిచక్షణుండయి నూత్నదీప్తితో నలరుటొకటి
భర్తృయజ్ఞుఁ డర్హభంగిఁ బ్రాయశ్చిత్త మాసుభద్రకునకు నానతిచ్చి
యతనియాత్మజాత కగ్నిప్రవేశంబు తప్పదనుచుఁ జాఁటి చెప్పెనకట!   ౩౨౧

ఆ॥ ఎవ్వరెన్నిసారు లేగి సుభద్రునియింటఁగుడిచి తృప్తిఁ బొందినవారో
యన్నికృచ్ఛ్రములను నాచరించుకొనుం డటంచుఁ జెప్పె వారి కందఱికిని-   ౩౨౨

ఆ॥ అట్టులెన్నిమాఱు లాతనిలోగిట సలిలపానమెవరు సలిపియుండి.
రన్ని పరులు వారి సరిగి ప్రాజాపత్యమును బొనర్చుకొనఁగ మొదలయిడియె-   ౩౨౩

సీ॥ తత్స్థానగతులకుం దత్స్పృష్టులకును నొక్కొక్క ప్రాజాపత్యమొగి విధించి
చెప్పి తదర్ధంబు స్త్రీశూద్రులకుఁ దదర్ధము బాలవృద్ధుల కమరఁజెప్పి
యొంగిని బ్రహ్మస్థానమునఁ గోటిహోమంబు స్థానసంశుద్ధికై సలుపఁబనిచి
రసజాతియంతయు వెస వీడనియమించి పాఱవేయించి మృత్పాత్రములను
హస్తమెత్తిమీఁది కఖిలనాగరులను బేరెలుంగుతోడఁ బిలిచిపిలిచి
భర్తృయజ్ఞుఁడపుడు "బ్రాహ్మణులార! వినుఁ"డంచు నింకనొక్కమాట యిట్టులనియె
సీ॥ తనయింటఁగల యెల్లధనసంచయంబును లక్షగాయత్రియు దీక్షితుఁడును
నర్ధచతుర్థాంశ మంత గాయత్రియు నతనియింట భుజించినట్టివారు
అష్టభాగధనంబు నంత తన్మంత్రముం దద్గృహంబున నీరుద్రావినట్టి
రాత్మశక్తికొలంది నయ్యాభయంబును దుశ్శ్వపచస్పర్శదూషితులును
తన్మనువుల కొసంగి జపియించుచో శుద్ధియగును. వినుఁడు మఱియు నందఱకును
దప్పకుండ గోప్రదానంబు కార్యంబు స్పర్శదోషమెల్ల సమసిపోవ- ౩౨౫
కం॥ నేనును బ్రాణాయామము లూని శతత్రయము నిత్య మొనరుచుకొనుచున్
మానెద దివాశనం బిట్లైనన్ శుద్ధుండనగుదు నబ్దంబునకున్" ౩౨౬
ఆ॥ అని యిటు లృచించి యాభర్తృయజ్ఞుండు మధ్యగాస్యమునను మరలఁబిలిచి
యాద్యుఁడైనయట్టి యల్ల బ్రహ్మస్థాన మెనసియుండు ద్విజుల కిట్టులనియె- ౩౨౭
కం॥ "ఏతద్దివసంబాదిగ ఖ్యాతుండగు నాగరునకు కన్నియనిడనా.
నీతి రెఱుఁగక యిచ్చినయాతనిఁ బతితునిగ నెన్నవగు ద్విజులారా! ౩౨౮
ఉ॥ ఎవ్వఁడు నాగరేతరుని నింటికిఁ దోడ్కొనిపోయి శ్రాద్ధమం
దవ్యసుధామరోత్తమునె యర్చితుఁజేయునో తత్పితృవ్రజం
బవ్వడి దేవయుక్తముగ నావలకుంజను. నాగరున్వినా
యొవ్విధిఁజేయఁగాబడియు నీపయి శ్రాద్ధము వ్యర్థమయ్యెడిన్- ౩౨౯
కం॥ యాగముల సోమపానము బాగుగనే యాచరింపఁబడుఁగాక మహిన్
నాగరుఁడు లేనిచోనది వేగ సురాపానమగును వినుఁడు ద్విజాతుల్! ౩౩౦
తే॥ శుద్ధిలేనట్టినాగరు శ్రాద్ధమందుఁ గుడువఁబెట్టినచో నదిగూడ వ్యర్థ
మెల్లనాగరజనులకు నెడఁదనరని యేరుపఱచితి మర్యాద యిట్లు నేను- ౩౩౧
కం॥ కాన నిజస్థానంబును బూని విశుద్ధంబు సేయుపొంబె ద్విజన్మల్
మానక శుద్ధిం బొనరుచుకొనా వేఁటేఁట" నమచుఁ గ్రొత్తగ నిటులన్- ౩౩౨
తే॥ భర్తృయజ్ఞుండు నాగరబ్రాహ్మణాళి కొక్క మర్యాదగావించె నోయిలేశ!
పావకంబైన ప్రశ్నకుఁ దగినయుత్తరంబువచ్చెను. దదనంతరంబ మఱియు- ౩౩౩

—• నాగరప్రశ్న నిర్ణయము •—

తే॥ పుడమివేల్పు లెల్లరు బుద్ధిశాలియై రహించెడి యుల భర్తృయజ్ఞుఁగూర్చి
దోయిలిఘటించి కరము సంస్తుతులొనర్చి యిట్టు వినయంబుదోఁపఁగా నిట్టులనిరి.

ఉ॥ "శోధితుఁడైన నాగరుఁడె సోమము ద్రావఁగఁ గన్యనీయ శ్రా
ద్ధాధికృతుం బొనర్పను సమర్థు లటంటివి. కులంబు గోత్రముల్
బోధయొనర్పఁ జాలని ప్రబుద్ధులు మున్న గువారి పట్టు నా
శోధన మేవిధింబొసఁగుఁ జూచి వచింపఁగదే మహామతీ!" 335

చం॥ అనియిటు ప్రశ్న సేయుటయు నా ద్విజులఁ గని భర్తృయజ్ఞుఁ డి
ట్లనియెను. "బ్రహ్మ రూపపు మహీధర మీరలు నాదుశీర్షమం
దునిచితి. కాను గాక. నళినోద్భవుఁ గూరిచి కేలుమోడ్చి మీ
మనసులఁ బట్టునట్టులు సమస్తము చెప్పెద నాలకింపుఁడీ. 336

మాలిని॥ "అవిదితపితృవంశుం డన్యదేశాగతుండై
సవినయముగ మీతో నాగరుం డేనటన్నన్
దవుఁగతిఁ బరిశుద్ధిన్ సల్పి పంపుండు గర్భా
భవసహితులరై యో బ్రాహ్మణశ్రేష్ఠులారా! 337

సీ॥ అధికమౌదక్షిణ యార్జించుటకుఁ గాదు బిఱుసువాఁడని కోర్కెఁ బేర్కొఁ గాని
యపకృష్టుమీఁదికిం గృపణతం బరువెత్తు వ్యగ్రమౌ కోపంబువలనఁ గాని
యెదో యొక్క యత్యల్పహేతువు వంజేసి యుదితమౌ ద్వేషంబుమండి కాని
శుద్ధియిచ్చినపైని చ్యుతిగల్గునని మదిం బీఁట వెట్టినయట్టి భీతిఁ గాని
పాచితంబును యాచించు పతితజనుని శుద్ధుఁజేయుని నాగరతోణిసురుల
బ్రహ్మహత్యోద్భవంబగు పాపమెనయుఁ. గాన నెటువంటివారికిం గార్య మద్ది.

ఆ॥ అస్మదుక్తమైనయట్టి ముత్తెఱఁగులశుద్ధి వడయునెవఁడు శ్రద్ధతోడ
వాఁడు దూరదేశవాసియే యగుఁగాక నాగరునిగ నెఱుఁగనొఁగులము. 339

క॥ మును జనయితృవంశంబును జనయిత్రీవంశ మవల సంశోధితముల్
బొనరిచి శీలంబును నటువెనుకను శోధింపఁదగు వివేకముతోడన్. 340

క॥ ఈ మూఁడింటను శుద్ధుఁడు సామాన్యపదార్హుఁడగును. సకలద్విజులున్
నేమమున నేటికొకపరి తామును శుద్ధులగుటొప్ప స్థానం బటుగాన్. 341

ఆ॥ అంమునొ ఆపుఁబూర్వమధ్యాంతమున శుభముకావునదునను జితేంద్రియులయి
శాంతి దాంతి గలిగి చాతుశ్చరణసంపన్నులయియున్న యవనిసురుల 342

ఆ॥ వారిమధ్యమందు వాసి గర్తాతీర్థ వాసి భూసురుని పత్ని క్రిం గూరు
చుండఁబెట్టి నాలు గుత్తమపీఠికల్ వారియెదుట జేయవలయు సరిగ. ౩౪౩
సీ॥ ప్రథమపీఠం బందు బహ్వృచుకొలుచును. నన్యమౌపీఠంబు యాజుషునకు.
మఱి తృతీయంబు సామగునిసిమిత్తము తరువాతి దాద్యుండు తావసింప
వేఱొక్క పీఠంబు వేయనౌ నచ్చోటు ముద్రిశార్థము విప్రముఖ్యులార!
శ్రీసూక్త శాపన శ్రీవిష్ణుదైవత పాశావతంబులు పావమాన
జీవసూక్తములును జెప్పనౌ బహ్వృచుఁ డపుడు శాంతికముగ. నటు చతుఃప్ర
కారమైన ఋషులకల్పంబు మండలబ్రాహ్మణంబును మధుబ్రాహ్మణంబు ౩౪౪
కం॥ గాయత్రీబ్రాహ్మణమును శ్రేయస్కర పురుషసూక్త శివసంకల్పా
లా యంగపంచకంబును బాయని రుద్రములు నిష్ఠఁ బఠియించి వెసన్ ౩౪౫
సీ॥ అధ్వర్యుఁ డొనరించునది శాంతికంబును. ఛందోగుఁడును జేర్మి సౌవ్రతంబు
దేవవ్రతంబును దినమణి చంద్రమోవ్రతములు విష్ణుసంహితయు జ్యేష్ఠ
సామము నేకవింశతిదాఁకనౌ రథంతరమును గాయత్రి మఱియు వినుఁడు
భారుండసామసంపన్నంబులౌ సామరుద్రము ల్చదువనౌ రాఘముగను.
స్కందసూక్తము బ్రశస్త గర్భోపనిషత్తు నీలరుద్రసహిత ప్రాణ
రుద్రములు మఱి నవరుద్రముల్ క్షురిక నాద్యుఁడు పఠింపవలయు యుక్తఫణితి.
తే॥ అంతఁ బాణ్యావాఘోష గీతాదికములు సెలఁగ శ్వేతాంబరంబులు లలి ధరించి
శ్వేతగంధము మెయిఁబూసి శ్వేతపుష్పమాల మెడవైచి యాధరామరులకడకు
మ॥ చని కేల్మోడిచి శుద్ధికాముఁడును "దీక్షాదేవులార నీవు ప్రా
ర్థనముం జేయుము నానిమిత్తము మహాత్మా! శుద్ధిగావింత్రువా"
రని యమ్మధ్యగుఁగూర్చి పల్కనగు. న ప్డాతండు గోచర్మముక్
దనశాయంబునఁ దాల్చి యువ్విధమునం దా వేడనౌ వారలన్. ౩౪౮
కం॥ "ఏతన్నాగరభూసురుఁ డేతెంచినవాఁడు శుద్ధినీప్సించి. భవ
చ్ఛేతమునకు రుచియించినఁ బ్రీతి నొసంగుండు శుద్ధి పృథివీదేవుల్!" ౩౪౯
చం॥ అనియిటు ప్రార్థ్యమానులయి యమ్మహిదేవులు వేదసూక్తవా
చనమున శుద్ధసల్పుటయొ సల్పకయుంటయొ చెప్పనౌను. వా
క్కున నది శుద్ధికాముఁగూర్చి వచింపఁగరా. దదఃప్రకా
రనియతి సేవచేసితిని బ్రాహ్మణు! లింకను వాలకింపుఁడీ. ౩౫౦
ఆ॥ అంత శుద్ధికాముఁ డధ్వర్యు ఛాందోగ్యు నాద్యు నన్యుఁ జూచునది క్రమముగ.
వారు మదిని దృప్తివడసినచో మాక్షముల్ సౌమ్యములును భద్రసంయుతములు ౩౫౧

సీ॥ మాంగల్యజనకముల్ మంత్రలింగములును వృద్ధికృష్టిదములు శ్రోత్రములును
నైంద్రవారుణములు నై విరాజిల్లెడి వాక్యము ల్పఠియింపవలయు నెలమి.
మనమున సంతృప్తి యొసఁగకయున్నచో నైఋత్యములును వినాశకరము
లాగ్నేయములు మఱి యామ్యము ల్పడు రౌద్రములును నరిష్టము ల్పలుకవలయు-
నదిని సంతృప్తిపడిన యమ్మహీసుపర్వు లచట శ్రోత్రసారతితేం యజ్ఞకతికిఁ
బుణ్యదానంబు సేయనౌ భూమిదేవపుఙ్గవులార ! జగద్హితచర్యులార !		౩౫౨
ఆ॥ కృష్టిపదక ములుకతోడ వర్తించెనీవారి పీయుటుంచు వదలవలయు.
నెల్లకృత్యములను నీప్రకారంబున జనుచు నిర్ణయింపఁ, గనుఁడు ద్విజులు !		౩౫౩
తే॥ ప్రాకృతోక్తులచేత నే ప్రజలుచేయుమాడ్కి నిర్ణయమైనపై మధ్యగుండు
చక్కఁ దాళత్రయంబు నొసంగవలయు నందఱికిఁగూడ నిర్ణయమగుట దెలియ ॥

— • భర్తృయజ్ఞవాక్యనిర్ణయము • —

కం॥ అనవిని బ్రాహ్మణులందఱు మునివరుఁడగు భర్తృయజ్ఞమునిఁ వినయా
వనతులయి నిల్వఁబడి యిట్లని. రదివిను చెప్పవాఁడ నవనీనాథా !		౩౫౪
తే॥ "మనుజభాషను గాక యామ్నాయభాష భూసురేంద్రులు మధ్యముం బొందియున్న
యెవనికిం దాము నిర్ణయమీయవలయు? నెటు త్రితాళాలమధ్యగుం జేయవలయు? "
ఆ॥ అనుడు భర్తృయజ్ఞుఁ డనియె "బ్రహ్మస్థానమునను గూరుచుండి ఘనులు నాగ
రులు వచించువాక్యములు దబ్బఱలుగావు శుభముగాని లే కశుభముగాని		౩౫౬
తే॥ అట్లుగావున వేదవాక్యములచేతఁ జూపుచుందురు శుభమో యశుభమొ వార.
లర్థియై వచ్చి ప్రశ్నించునట్టి వాని కో మహీసురులార ! యింకేమిగలదు.		౩౫౭
తే॥ కాన మాటికిమాటికిఁ గార్యనిర్ణయంబు గావించువఱకును నడుగవలయు
శుద్ధికామునిమిత్తమై క్షోణిదేవులార! మధ్యస్థుఁ డవహితుండగుచు మిగుల-		౩౫౮
తే॥ బ్రహ్మశాలాప్రవిష్టుల భాషితంబు వ్యర్థమైన నశించు మహాత్వమెల్ల.
దానఁ గ్రోధంబుగలుగు. నద్దాన ద్రోహ. మంతఁ గలుగమ్మ. గాన నిట్లనుగఁబడెదు
తే॥ అందఱుం గుమిగూడ మధ్యగుఁడు లేచి యిచ్చుఁ దాళత్రయంబు శుద్ధిచ్చువనతఁ
గామమువారించు మొదటిది కడకు ద్రోహముఁగ్రోధమును రెండవది. లోభగుణము నెల్ల
ఆ॥ పాయఁజేయు మూడవది గాన ముమ్మాఱు తాళములను నీయఁదగు" నటంచు
భర్తృయజ్ఞుచేతఁ బలుకంగఁబడుటయు నెలమి ద్విజులు మఱియు నిట్లనిరి.		౩౬౧
తే॥ "శ్రమను నాథర్వణ బ్రాహ్మణము చతుర్థముగను గీర్తింపఁబడియెడిఁబూర్వమందు
నాగరబ్రాహ్మణుల కది యోగతిం బ్రథమపుఁబ్రశ్నంబు దానయ్యె మునిశశేంద్ర !

క॥ అనియిటు ప్రశ్నించుటయును విని యమ్ముని "యిచట నీర్ష్యవిడువుం డేత
ద్వినిమయము వేనచేసితిఁ గని స్వస్థానము విశుద్ధిగలిగి రహింపర్. ౩౬౪
తే॥ ఋగ్యజుస్సామ సంజ్ఞల నెసఁగునట్టి క్రతువులెల్లను బాదత్రికములు గాని
రైహికములయి వెలసెడి యాభిచారికములుగావు వినుండు నాగరులు! మీరు
తే॥ సర్వలోకహితార్థమై సృష్టచేత నాభిచారికమంతయు నార్యులార!
యొగి నథర్వణవేదమం దుక్తమయ్యెఁ. గార్యసిద్ధికి నది యగుం గారణంబు. ౩౬౬
క॥ ఏతద్ధేతువుచేతను భూతలమున నది చతుర్థముగనున్నను నా
చేతం బ్రథమంబుదిగా నీతతిఁ గావింపఁబడె మహీసురులారా!" ౩౬౭
వ॥ అనివాక్రుచ్చెనని విశ్వామిత్రమహర్షి వక్కాణించుటయు నానర్తమహీ
రమణుండు ౩౬౮
తే॥ "ఈవిధంబున శుద్ధ్యర్థమేగుదెంచి నాగరులమోలనుండిన నాగరుండు
తానెటు లృద్ధిగాంచునో తత్ప్రకార మానతీయుము వాచంయమాగ్రగణ్య!"
వ॥ అనిప్రశ్నించుటయు నమ్మహాముని యిట్లనియె. ౩౭౦
తే॥ "ఈవిధంబున సమూహాయ మేసపడుడు 'నీదుగోత్రం బెద్ది? యేది నీదుప్రవర?
శాయనమయొవ? రాయమ శాయనయొవ?' యనుచుఁ దచ్ఛుద్ధికాముని నడుగవలయుఁ
తే॥ అటు సగోత్రప్రవరమగు నతనియున్వయము నెఱింగి యనంతర మతనితల్లి
నామెతల్లిని మఱియును నామెతల్లి శుద్ధికృతియుం దెలుంగనౌ క్షోణిపురులు! ౩౭౧
సీ॥ పితను పితామహుఁ బ్రపితామహుఁగూడ నెవరంచుఁ బ్రశ్నించి యెఱుఁగవలయు
మాతఁ బితామహి నటఁ బ్రపితామహిం గ్రమముగాఁ దెలిసికోఁ గడఁగవలయు.
మాతామహుని వెండి మాతృపితామహుం దత్ప్రపితామహుం దలచవలయు.
మాతామహియు నోజ మాతృపితామహి ప్రపితామహి యెఱుంగఁబడఁగవలయు.
నిటు మహావిటపింబోలి యొదుఁగుచున్న యట్టి తద్వంశవృక్షముం దెలిసికొనుచుఁ
బ్రీతి సిందూరతిలకముం బెట్టినొసట శుద్ధినీయంగవలెఁజుమీ క్షోణినాథ! ౩౭౩
క॥ చాతుశ్చరణను మంత్రవ్రాతంబున దీవనములు వరుసగ నిడి సం
ప్రీతిమెయి నంత మధ్యగుచేతఁ బ్రదిశాళముల నీయఁజేయఁగవలయున్. ౩౭౪
క॥ పదపడి తద్ద్వారమునన సభయతఁ "నీనాగరుండు సామాన్యపదా
స్పదుఁడయ్యె శుద్ధిఁగని" యని పదుగురునిఁ జెప్పవలయు బాగుగ భూపా! ౩౭౫
తే॥ అవల నగ్నిగృహంబున కరిగి సరవిఁ దృప్తినొందించి మిగుల నాదేవు భక్తిఁ
"బంచవక్త్రేణ" యనుమంత్రపఠనముననొసఁగి పూర్ణాహుతిని భూసురేంద్రులకును
తే॥ అన్నదానంబు గావించి యంతశక్తిఁ దోఁచిన దక్షిణ మీయంగవలయు రాజ!
ద్విజాళి తమప్రోల సిందూరతిలకకలితు సలిపి పరిశుద్ధుఁ డితఁడంచుఁబలుకుటయును

క॥ "మావంశము నిల్పంబడె నీవడి" యని తత్పితరులు సెంతయు నాత్మన్
భావించి తృప్తిపడుదురు భూవల్లభ! యపుడె శుద్ధి పూర్తియగుం గా. ౩౨౮

ఉ॥ ఎవ్వఁడు వంశభూమిరుహ మెంతయు శోధితముం బొనర్చి తా
నివ్విధి శుద్ధిఁజేసికొన నెంచునొ వానికిఁ దక్కరీతిగన్
నెవ్వగఁ గూర్పఁగావలయు నేర్పరులౌచు మహీసురాళి యిం
కెవ్వఁడునుం బ్రమత్తుఁడయి యీవిధ మొందక యుండఁ బార్థివా! ౩౨౯

క॥ అష్టకులోద్భవుఁడైనను స్పష్టంబుగ నివ్విధముగ సంశోధితుఁడే
యష్టవ్యుఁడు శ్రాద్ధమున. నశిష్టునియెడ నింక నేమి చెప్పఁగవలయున్. ౩౩౦

క॥ శుద్ధుఁడు కానిద్విజుఁ డే శ్రాద్ధమునం దధికృతుఁడుగ నల్పంబడుఁ ద
చ్ఛ్రాద్ధంబు బూదినిడిన సమృద్ధ గవీఘృతమువోలె వృథయగు నధిపా! ౩౩౧

తే॥ అట్లు గావున విశ్వప్రయత్నముగను శోధనీయులు నాగరక్షోణిసురులు
ఆత్మకులమెల్లఁ బరిశుద్ధమగుటపొంటె నటులె స్వస్థానమును శుద్ధమగుటకొఱకు"

—• ప్రేతశ్రాద్ధము •—

వ॥ అనియిట్లు వక్కాణించుటయు వెండియు నాభూవల్లభుండు. ౩౩౩

ఉ॥ "నాగరవంశశుద్ధివిధి నాకు వచించితి విస్తరించి తా
నీ గ్రహచారమూలమున నెంతయు నష్టనిజాన్వవాయుఁడై
బాగుగఁ దల్లిదండ్రులనె బ్రాహ్మణసన్నిధిఁ జెప్పలేని యా
నాగరుఁ డెట్లు శుద్ధుఁడగు? న్యాయవిదగ్రణి! యానతీయుమా" ౩౩౪

వ॥ అని యడుగుటయు మతియు నమ్మౌని యిట్లనియె ౩౩౫

తే॥ "నన్ను నీవడిగినమాడ్కి నాగరులును భర్తృయజ్ఞుని నడిగి రీప్రశ్న మున్ను.
నష్టవంశునిమిత్తమై న్యాయమార్గ మేదొ యోజించి యతఁడవ్వ డిట్టులనియె ౩౩౬

తే॥ నష్టవంశుండువచ్చి నే నాగరుండననుచు సభలోనఁ జెప్పుచో నతని శీల
మును బరీక్షించి ప్రథమంబు వెనుక శుద్ధినీయవలెఁ గాని యవలకుం ద్రోయఁజనదు.

క॥ నాగరధర్మములుం గడుబాగగు వ్యవహారములును బరికించి యతున్
దాఁగూడఁ బ్రవర్తించెడి నాగరు మన్నింపవలయు నయమార్గమునన్. ౩౩౮

తే॥ ఆతనిశుద్ధినిమిత్త మీయంగవలయు ఘటము. నది శుద్ధమైనచోఁ గర మతండు
శుద్ధుఁడును శ్రాద్ధయోగ్యుండు సోమపానయోగ్యుఁడుం గన్యకాదానయోగ్యుఁడున్నియుండు

తే॥ అఖిలమౌ స్థానకర్మమందతఁడు మతియునగుచు సామాన్యపదయోగ్యుఁ డనుచు నిట్టుల
భర్తృయజ్ఞుండు నాగరబ్రాహ్మణులకుఁ జెప్పె. నది యేను నీకును జెప్పినాఁడ.

ఆ॥ నష్టవంశుఁడైన నాగరువెడలనౌ నిది ద్వితీయశుద్ధి సదయహృదయ!
కనుక మతియు నేమివిన నిచ్చగించెదో యడుగుముత్తరంబు నుడువనుంటి" ౩౪౧

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు వెండియు నానర్తధరాఖండలుండు ౩౯౨

సీ॥ "అగ్గలం బుగ్రమై యొనరు యజ్ఞంబులా తపము పెంపున మహాధన్యులైరొ?
బహుదక్షిణాకమై పాపటంటాకవా మఖములనొనరించి మాన్యులైరొ?
వేదశాస్త్రార్థ్యమై విశ్వ ప్రమాణ్యమా చదువున లబ్ధసౌజన్యులైరొ?
యపగతలౌభ్యమై యనితరాలభ్యమా త్యాగంబునను ఘాతహైన్యులైరొ?
యూర్జితంబైన యెవ్వో హేతు వుండకున్న శుద్ధిమైనసీన నాగరక్షోణిసురుల
యందఱు లేనియాశ్చర్యవృష్టి యభ్యర్ధనల కెట్టులేర్పడె? చెపుము మునీంద్ర! నాకు"

వ॥ అని పృచ్ఛఁజేయుటయుఁ గుశికనందనుండు మఱియునిట్లనియె. ౩౯౪

ఉ॥ "నాగరులందఱుం గుణసనాథులె. యైనను వీరికిన్ మహా
యోగమొకండు పుట్టె పురుహూతునిచేతను సుప్రతిష్ఠితుల్
గాఁగనొవర్చె నిమ్మహిమె కారణ మష్టకుల ప్రినూతులే
నాగరధారుణీసురజనంబున గౌరవభాక్కులై మనన్" ౩౯౫

వ॥ అని యిట్లు వచించుటయు నానర్తదేశవిభుండు ౩౯౬

తే॥ "ఎప్పుడావసుధామరు లింద్రుచేత సంప్రతిష్ఠితులైరి యీ స్థలమునందు?
బలిమి నేల ప్రతిష్ఠింపవలసివచ్చె? విస్తరంబుగ వాక్రువ్వవే మహాత్మ!" ౩౯౭

వ॥ అని ప్రశ్నించుటయు గాధిసూనుం డిట్లనియె. ౩౯౮

శిఖరిణి॥ "హిరణ్యాక్షుండన్ రాక్షసునకును నయ్యెంద్రునకు సం
గరం బెంతో ఘోరంబుగ నడచెఁ బ్రాక్కల్పమున నో
ధరాజానీ! యం దెందఱో పడిరిపో దైత్యులు సురల్
చిరం బన్యోన్యంబుం గడుఁబెనఁగి యోలిన్ నిహతులై ౩౯౯

తే॥ అంత నింద్రనిహతులైన యసురులెల్ల స్వగురువిద్యాబలంబున బ్రదుకఁజొచ్చి-
రొక్కరేనియు జీవంబునొందరైరి వేల్పులు. దానిఁజూచితా వెఱఁగుపడుచు

కం॥ ఒకనాఁ డింద్రుఁ డుపేంద్రుని నికటంబున కరిగి యిట్లనెను. "లోకోద్ధా
రక! ధారాతీర్థంబునఁ బ్రకటప్రహరణములకును భయపడ కెడఁదన్ ౪౦౧

ఆ॥ ఎదురునడచువారి కేగతిగల్గునో ప్రాణభీతిచేతఁ బాఱిపోయి
మృతిని గాంచువారి కేగతిగల్గునో నాకు శ్రీజనార్దనా! వచింపు" ౪౦౨

కం॥ అనియడుగుడు మధుసూదనుఁ "డని ధారాతీర్థభూమి నభిముఖులై యీ
ల్గినవారు పునర్జన్మంబును బొందరు ఛిన్నబీజపోల్కి సురేశా! ౪౦౩

చం॥ భయమునఁ బాఱుచున్ రిపుల బాణతతిన్ నిజపృష్ఠమందునన్
రయమునఁ గొట్టగాఁబడి ప్రణష్టకళేబరులైన భృత్యు లెం
తయుం నిలఁ బ్రేతలయ్యెదరు" నాఁ బురుహూతుఁడు వెండియుం గడున్
వయమునఁ గేలుమోడిచి జనార్దనుగూరిచి భక్తి నిట్లనున్. ౪౦౪

ఆ॥ "క్రాంతమందివ యమరు లెంతయు శూరులై పగర కెదురు నడచి ప్రాణములను
విడిచి. రెంతొమంది వెన్నిచ్చిపాఱుచు నిహతులైరి యుద్ధమహిని దేవ! ౪౦౫

క॥ కావునఁ బ్రేతత్వం బీదేవతలకుఁ గూడఁ గలిగితీరునొ లేకా
శ్రావలులగు దానవులకె యేవంవిధనియతిఁగలదొ యెఱిఁగింపు" మనన్ ౪౦౬

క॥ "సందేహములేకుండఁ బురందర! వెన్నిచ్చిపాఱి రణమున హతులౌ
నందఱు నం ప్రేతత్వముసంచును రేశనైననేమి. యదిగాక మఱిన్ ౪౦౭

తే॥ విపముద్రావియు లేక యుప్వితిహాత్రచుంచు దూఁకియు మడిసిన యాత్మఘాత
కులు కృతఘ్నులుగూడ నోసురభేది! యధిగత ప్రేతవిగ్రహు లగుదు రవని ౪౦౮

తే॥ పనులకొమ్ములచేతఁ బొడ్వంగఁబడియు వన్యమృగములకోఱల వ్రచ్చఁబడియు
మృతినిగాంచినయట్టియు వృత్రహా! ప్రేతలయ్యెద రుగ్రత ప్రీతులగుచు" ౪౦౯

క॥ అని మధుసూదనుఁ డనుటయు విని లేఖర్షభుఁడు మరల "విష్ణూ! యత్నిం
తునుగావునఁ బ్రేతత్వంబును వారు దొలంగు తెఱఁగు బోధింపు" మనన్ ౪౧౦

ఆ॥ "భాద్రపదమునందు బహుళచతుర్దశీతిథిని వారిఁగూర్చి దేవనాథ!
గయను భక్తిపూర్వకముగ శ్రాద్ధముఁ బెట్ట ముక్తిగలుగు నిక్కముగను నస్ప్రడై" ౪౧౧

క॥ అని హరి పల్కుడు శక్రుం "డని శస్త్రచ్ఛిన్న దేహులగు వారికి నీ
దినమే యెటులొ శ్రాద్ధమ్మునకై యన్నింటిలోన ముఖ్యం" బనఁగన్. ౪౧౨

క॥ "భూతప్రేతపిశాచము లాతతకూశ్మాండములును నమరారులుఁ దా
మేతద్వాసరమందున భూతేశుసకాశమునకుఁ బోయి యదృచ్ఛన్ ౪౧౩

క॥ "అరుణుఁడు కన్యారాశికిఁదిరిగిన యీసమయమందు దీనులమా మా
కొఱకై యొకదిన మీయవె కరుణను వంశజులు శ్రాద్ధకర్మము సేయన్. ౪౧౪

ఉ॥ తద్దినమందుఁ బెట్టఁబడు తద్దినమందు భుజించి వెండి మే
మద్దినమేగుదెంచుకఱ కాత్మను దృప్తినిబొందియుందు" మం
చొద్దికతోడ వేడుటయు నుగ్రుఁడనున్ "విమఁ డీచతుర్దశిన్
దద్దయు భక్తి శ్రాద్ధమును ద్వత్కులసంజనితుండు పెట్టుచోన్. ౪౧౫

క॥ ఏడాదివఱకు క్షుధచేఁ బీడితులరుగారుమీరు. ప్రేతలు! చనుఁడీ.
యోఁడేని భవద్వంశపువాఁడు గయం బిండమిడిన వడిముక్తులరే. ౪౧౬

ఆ॥ శస్త్రవివిహతులకు స్వర్గమేన్ బ్రాప్తించు నిశ్చయముగఁ బ్రేతనేతలార!
యీదినమున శ్రాద్ధ మెవరికి నక్షతమా నబ్దమెల్ల వారి కంగలార్చ. ౪౧౭

క॥ ఎవఁడీదినమున శ్రాద్ధముఁ దవిలి యొనర్పండొ భువిని దత్పితరులు తు
ద్విగ్నులయి వత్సరాంతము నవయుచునుండెదరటంచు నలువ వచించెన్. ౪౧౮

తే॥ అట్లుగావున సర్వప్రయత్నములను సలుపదగు నీచతుర్దశి శ్రాద్ధకర్మ
మద్ది యొకరినిగూర్చియే యగునుగాక ప్రేతలకుఁ జెంది యధికమౌప్రీతిఁ జేయు"

క॥ అనియిట్లు చంద్రచూడుఁడు మును ప్రేతశ్రాద్ధమునకు ముఖ్యంబుగ నీ
దినము విధించెను. జని నీకనుఁగులై యగుచో నొనర్పు మది వారలకున్. ౪౨౦

—• గ యా శ్రా ద్ధ ఫ ల ము •—

మ॥ భవదగ్రంబయి యుద్ధ్యమానులయియో ప్రాణాలు గాపాడుకో
నవలం బాలుమఁ గొట్టఁగాఁబడిరొ యత్యంతంబు ప్రస్తంబునం
దెవ రాలంబున మిత్రివాతఁబడిరో యీవేగి యవ్వారికిన్
సవిధానంబుగ నాచరింపుము గయాశ్రాద్ధంబు వృద్ధశ్రవా! ” ౪౨౧

ఆ॥ వారు తృప్తులగుచు వరసగాఁ బ్రేతత్వమునను ముక్తులగుదు ” రని మురారి
యానతీయుట వినుచు హరివాయుం డింకను నెదియొ తెలియఁగోరి యిట్టులనియె.

మ॥ “ ప్రతివర్షంబును నీదినంబె గయకుం బద్మాసనుం డేగి త
త్పితృదేవార్థము శ్రాద్ధముం జలుపు గోవిందా! యటుల్గాన నే
నిత మేన్ శ్రాద్ధముఁబెట్టుపొంటె నటకుం బ్రీతుండనై పోదు. నీ
క్షితి నింకొక్క మహాస్థలంబు చెపుమా శ్రేయఃప్రదం బేగెదన్ ” ౪౨౩

క॥ అని యీరీతి వచించుచు మనమున ధ్యానించి చిరము మాధవుఁడపుడి
ట్లను. “గలదు దానికంటెను ఘనమగు తీర్థంబె కూపి కామధ్యమునన్. ౪౨౪

ఆ॥ హాటకేశ్వరమున నదియుండు. దానిలో నఖిలతీర్థసహితముగు మవచ్చి
సంక్రమించుగయ నృపా! తచ్చతుర్దశీదర్శతిథులయందుఁ దద్దమహిమ. ౪౨౫

మ॥ రవి కన్యన్ మన నష్టవంశభవవిప్రశ్రేష్ఠులంబిల్చి యం
దెవఁడేన్ శ్రాద్ధముఁబెట్టుచోఁ బితరు లెంతేనిం దరిం ద్రిత్రిద్ర! యి
భ్భువిఁ బ్రేతత్వము నొందినట్టిరె కడుం బూతత్వముం దాల్ప నా
దివమందుండెడి వారిసంగతి యిఁకం దెల్పంగ నేముండెడిన్. ౪౨౬

తే॥ తన్మహాక్షేత్రమున సముద్భవముఁజెందినట్టి యష్టకులోద్భవు లనఘులగుటఁ
జేసి యానర్తపతియిచ్చు భూసువర్ణములను బట్టుటకు కొల్లక తొలఁగిపోయి. ౪౨౭

ఆ॥ మంచుఁగొండపై నచంచలులై తపంబున్న వారు. వారియొద్దకరిగి
సామపూర్వమైన సదుపాయములచేత గౌరవంబుఁజూపి కడుజవమున. ౪౨౮

తే॥ తోడుకొనివచ్చి వారియెదుట యథావిధిగను శ్రాద్ధంబుఁబెట్టుము. తీరు నీదు
నభిమతము. వచ్చినటువంటియష్టకులజు లచట సుఖముండుదురు త్రిదివాధినాథ!

క॥ నీతో పాటుగ మేమును నేతద్భూసురుల శ్రాద్ధహేతువుచేతన్
బ్రీతిం బూజించెద ” మని యీతీరునఁబల్కి యంబుజేక్షణుఁ డంతన్. ౪౩౦

ఆ॥ పాలకడలికరిగె. బరమహర్షముఁజెంది తత్క్షణంబలేచి తద్బలారి
హిమనగంబుఁజేరి యాక్షించెద త్రత్యులైన యష్టకులంల నగ్రజముల. ౪౩౧

—• ఇంద్రుఁడు తపస్విరూపమున నాగకులుని దర్శించుట •—

ఆ॥ నియమసంయమములు నిత్యసదాచారములును గలిగి కామమును సహించి
క్రోధము త్యజించి గురుత వానప్రస్థులగుచు మనిరి చూడఁ దపసులెల్లను. ౪౩౨
సీ॥ చాంద్రాయణవ్రతాచరణులు కొందఱు పక్షకాలాశన వ్రతులు కొంద
ఱేకాంతరితభుక్తి నేకము కొందఱు. కొందఱు పాషాణకుట్టకులును
గలుఁగు దంతోలూఖలులు మఱికొందఱు సమ్యక్షకులు కొందఱు అందులోన
నెండిన యాకులనే తినువారు కొందఱు ఱెక్కఁగొండ అనిలభక్షకులు మఱియు.
నట్టి యుచ్ఛిష్టకులజాల కమరవిభుఁడు కిన్నరులచేత నెంతయు గేయమానుఁ
డగుచు నైరావతంబెక్కి యరుగుదెంచు నంతయును దత్సమీపస్థులైన జనులు.
కం॥ 'మీయాశ్రమమున కింద్రుం డాయాతుండగు ద్విజులార! సర్వజనకు యథా
న్యాయమయినట్టి పూజను జేయుం' డని చెప్పుటయును జెంది వితానా ౪౩౪
కం॥ పులకితవిగ్రహులై యంజలులం బట్టుకొని యెదురువచ్చి వినతాముఖన్
"దలఁప నిరీహులు. వైనను గలకతమెది యటు కరాను. గావుక నమ్యక్". ౪౩౫
చ॥ అనుడు మహేంద్రుఁడో మహానుభాగులార! త్వదగ్నిహోత్రము
ఘనముగ సాగుచున్నదె? సుఖంబుగ నీరలు వేదశాస్త్రముల్
దినదినముం బఠించెదరె? దేనను విఘ్నము లేక యుండఁగన్
బొనరుచుచున్నవారె తపముల్? మహనీయులు! చెప్పుఁడీ దగన్. ౪౩౬
తే॥ పాటకేశ్వరమన్నను నఖలతీక్ష్ణమయము. దానినివిడిచి యిష్టంపుగొండ
కేలయరుదెంచితిరి చలి కిడుములొందఁ? జనుద మరుదెంచుచుఁగలఁ దక్షాం
తే॥ తామరసనేత్రు వానతి తలధరించి యట గయాకూపకను జనస్రగనంతు
భక్తి శ్రాద్ధంబుఁ బెట్టుదుఁ బాలులార! దండు. మీకుండవలకు క్షేత్రత్వ మల్ప
కం॥ పిల్లల నిలాంగనము మనసక్కను శ్రోత్రాగ్ని దేవసహితంబుగ శో
భిల్లుచుఁ దోడ్కొని నాతోఁ జల్లగ నరుదెంచు నగనచారులగుచున్. ౪౩౯
ఆ॥ భద్రమగును మీకుఁ బదపడి యచ్చటఁ బలమునంద ముక్తకులజులార!
ప్రేతతృప్తికొఱకుఁ బితృపక్షమున జతుర్దశిని బెట్టుచుండు శ్రాద్ధమేను. ౪౪౦
చం॥ అనవుడుఁ బాలురిట్లనిరి. 'యచ్చోటు క్రమమ్మున మేము తొక్క. మిం
కను నటు వేదశాస్త్రములు గట్టిగఁ బాఠముసేసి స్నానులై
మను ఘనయాజ్ఞికుల్ ... సమ్మనె కేవఁగనేల. శ్రీశ్వరుం
డీవఁ జని వారిమూందలఁ బనిన్. నెఱపేజేచికొమ్మ్మ నెమ్మదిన్'. ౪౪౧
ఉ॥ నావుడు దేవనాథుఁడను. నాగరులే మఱికొంతమంది భూ
దేవులటం గలారని నతించితి కష్టకులాగ్ర్యులార! మీ.

రావిధ మంగయుక్తముగ నన్నిశుశ్రీతు ల్పతియించి యాజ్ఞికుల్
గావుటయన్న వాస్తవమె కాని గుణంబు ఖపువ్వు మచ్చటన్॥ ౪౪౨

సీ॥ ఒండొరు ల్విద్వేషమూని తామెంతయుఁ దగవులాడుటలోన దత్పులెపుడు.
నిఁకఁ గట్టివిటేని పొయ్యనిబెట్టినట్టులే మాటలాడిన. లేదు మార్దవంబు.
మఱి దురహంకారపరిపూర్ణు. లాత్మలో నొకరినొక్కరు గెల్చు నూహచాలఁ.
దపముమాటఁదలంపఁ దలనొప్పి. భోగలాలసులును. మఱియు స్త్రీలంపటులును.
నిట్టి దుర్గుణములకెల్ల నిరవువార. లఖిలసద్గుణములను మీయందుఁగలవు
వారి పశ్రీంసించె మిమ్ముల. నట్లుగాన రావలయుమీరు శాతోద రమణ నటుకు"

తే॥ అని యిటు ల్యాచియించుడు "నదేకతముగ విడిచితిమి మేము స్వస్థాన. మడుగనేల
కానిచో స్వర్గమార్గఁబుఁ గానఁబఱచు బహుసుతీర్థంబు నద్దానిఁ బాయఁగలమె.

శా॥ నీతో నచ్చటి కేము వచ్చునెడలన్ నిత్యంబు నీర్ష్యాసమో
పేతుల్ ద్వేషపరీతులైన స్వజనుల్ పెల్లాగముంజేతు. రా
చేత లెన్నఁటిలు కోపహేతువులు. మాచేతం గృతంబైన యీం
తో తీర్థింబగు తత్తపంబు తృయామా నోయిందరీ! యద్దానిచే. ౪౪౫

ఆ॥ అంత మోక్షమునకు నంతరాయముగల్గు. నట్లుగాన నెట్టులరుగుదెంతు ?
మదియుఁగాక యచట నానర్తభూపాలుఁ డెంతయునుఁ బ్రసిద్ధుఁ డీగియందు.

ఉ॥ గుఱ్ఱము లేనుఁగు ల్నగలు గోవులు మున్నగువాని సర్వదా
యొఱ్ఱంగనిచ్చుచుండు నతఁ. డొల్లమటన్న నమర్షమూను. నా
వెఱ్ఱిమునీనికోపమున వీరి విరోధము సైఁచి యొక్కటే
బిఱ్ఱునఁ జేయఁజాలమటుఁ బెద్దతపంబు పులోమజాధవా ! ౪౪౬

చం॥ మనము చలించినం దపము మంచిగ సిద్ధినిబొందనేర. దం
దునఁ ద్యజియింపఁగావలసె దొడ్డదియైన మదీయధామమున్.
జనపతియిచ్చువానిని వెసన్ గ్రహియించినచోఁ దపంబు నా
శనముగుఁ దప్పకంము మును చెప్పి వచించుటు యీ వెఱుంగవే. ౪౪౭

సీ॥ శ్రీ దశసూనాత్యలం దవిలి కావించిన కటికకుఁ దుల తిలఘాతకుండు.
త త్తిలఘాతకదశకంబునకు చేటు కలుగియు నల వృత్తఘాతకుండు.

శ్లో॥ శ్రీ దశసూనాసమ శ్చక్రీ దశచక్రిసమో ధ్వజీ
దశధ్వజిసమా వేశ్యా దశవేశ్యాసమో నృపః.

ఈ శ్లోకము ద్వితీయాశ్వాసము ౩౦వ పుటలోఁగూడఁ దెనిఁగింపఁబడినది. కాని యక్కడ సాంప్రదాయికార్థము గ్రహింపలేక మఱొకరీతి వ్రాసితిని. అచటఁగూడ నీవైపద్యము నే చదువుకొనునది. ఈ స్థలమున వ్రాయఁబడిన టీక ననుసరించి పైపద్య మార్థ్రీకృతము.

తద్వృత్తఘాతకదళకంబునకుఁ దుల్య విటసమూహాక్రాంత వేశ్యకాంత.
తద్దళవేశ్యకాంతలకు సమానుండు శిక్షకుండగు నృపశేఖరుండు.
కాన లోభమునకుఁ గైవసంబైయున్న సకలనాగరులకు జతగ మేము.
రమణ రాజోసంగు రత్నాదికమ్ముల నెటుగ్రహింపవలయు నింద్ర! యనుము ౪౪౬

సీ॥ "తండ్రియాజ్ఞ గొనుకు తలఁదాల్పకుంటకుం గొడుకులపైఁ దండ్రి కూర్పమికిని
నత్తపైఁ గోడలు బత్తిచూపమికిని గోడలి నత్త పోరాడుటకును
మగనికిఁ బెండ్లాము మార్మసంగుటకును బెండ్లమున్ మగఁ డేడిపించుటకును
నన్నతోఁ దమ్ముఁన కానుకూల్యములేమి కన్న తమ్మునితప్పు లెన్నుటకును
నక్క చెల్లెలిసేమంబు నరయమికిని జెల్లె లక్కను గరము ద్వేషించుటకును
జుట్టములు నొండొరు లిట్టు గొట్టుకొనుట కమ్మహాక్షేత్రపుం మహాత్మ్యమ్మె కతము.
ఆ॥ ఆపురంబుక్రింద హాటకేశ్వరదేవుఁ డున్నవాఁడు. వాని యుగ్రప్రతాప
తపనుఁ డఖిలజనులఁ దపియింపఁజేయుటం బో రొకళ్ళకొకరి కేరపడెదు. ౪౫౧

కం॥ వినరే సీతాలక్ష్మణు లనఘుండగు దాశరథియు నరుదెంచి యటన్
మననుఱుగలియక యొండొరు లనుకోఁదగనట్టిమాట లనుకొను టలుకన్. ౪౫౨

చం॥ అయినను నొక్కమాస మట శాగ్రహావర్జితుఁడై వసించినన్
గయివసమౌను మోక్షము. సుఖంపను స్వర్గతుఁడై యదేవిధం
బయిదుదినంబులున్న. ననఘాత్ములు! కావున రంతు పోద మ
య్యయనముఁగూర్చి. కల్గదిఁక నచ్చటిపాలుల కిక్క్వ మీపయిన్. ౪౫౩

ఉ॥ వారలు మిమ్ముఁగన్గొనియు వారలఁగన్గొని మీరు నింకఁ గ్రో
ధారుణితాక్షులౌదురని యాత్మఁ దలంపకుఁ డార్యులార ! మీ
కేరికి వస్తువాహనము లీయఁడు బల్మియొనర్చి పామి. యీ
తీరగు మత్ప్రసాదమున. దీనికి సందియముండ దింతయున్. ౪౫౪

కం॥ మీ పుత్రులకుం బౌత్రుల కేపురుషులు కన్యకలను నీయంగలరో
యాపురుషులకున్ వెయిరెట్లౌ పుణ్యము గలుగు బ్రాహ్మణాగ్రణులారా! ౪౫౫

కం॥ రవి కన్యాగతుఁడగునెడ నెవఁడు గసూకూపి రాక నెంతయు శ్రాద్ధం
బు విధించెడినో గయాశ్రాద్ధవిధికి వెయిరెట్లుఫలము తక్కరగతమా. ౪౫౬

ఆ॥ శ్రాద్ధమునకుమీరు చనుదెంచరేని నాతోడనిప్పుడటుకుఁ జూతుఁ దేవ
దపము భంగమొంద శపియించియేగుదు. నెతెఁగి సత్వరముగ నరుగుదెండు" ౪౫౭

కం॥ అనియీవిధమున ననియని తాన కింద్రుఁడు తనదు కనులకొన లెఱ్ఱఁగఁజే
సినఁ గని చనుదే లేచిరి యొనమంద్రుడుకాలాలపెద్ద. లెవరన వారల్ — ౪౫౮

సీ॥ కశ్యపుఁడను పేరఁ గా లెక్కఁ బ్రథముండు కౌండిన్యుఁడన ద్వితీయుండు పరఁగు.
వసిష్ఠాభిధానుఁడుం బొగడఁ దృతీయుండు, భార్గవుఁడనఁ జతుర్థాఖ్యవాఁడు.
ద్వ్యహుఁడు నాఁబడి నొదికీయఁ బంచమహాతఁ, దగును పైజావాపుఁ దాఅవతఁడు.
కాశ్యపాఖ్యగలవాఁడు సప్తముఁడు. దగు ద్వైశసంఖ్యకుం డష్టముండు.
నీటులాష్టకమును గాక యగ్నిష్వాత్తముఖ్యులౌ పితౄళ్ళు మొట్టమొదల.
యాప్పనీ మూలైన యల్ల విశ్వేదేవతలను బిలువఁబంచెఁ గులిశధరుఁడు. ౪౫౯
తే॥ అప్పిథంబున వారి నాహ్వానమును పి కదలెఁ గడుశ్రద్ధమైఁ జమత్కారసగరి.
యపుడె లోకపితామహుండైన బ్రహ్మ చనియె శ్రాద్ధార్థమై తాను సరిగ గయకు.
క॥ ఆయనచేఁ బిలువంబడి యాయమరేంద్రుండు పెట్టనగు శ్రాద్ధమునం
దాయానంబొనరింపక వే యరిగిరి గయకుఁ దాము విశ్వేదేవుల్. ౪౬౧

—• ఇంద్రుఁడు విశ్వేదేవతల శపించుట •—

క॥ వేగంబెయుఁ దత్పురమున కేగి గయాకూపి నాడి యెంతయు శ్రద్ధన్
దాఁ గుతపకాలమందున "నాగచ్ఛంతు పితర" యని యాహ్వానిం పన్. ౪౬౨
ఆ॥ దేవరూపులగుచు దివిపైఁ గొందఱుఁ బ్రేతరూపులగుచుఁ బ్రీతిఁ గొంద
ఱంద రరుగుదెంచి యష్టకుల బ్రాహ్మణుల సకాశమందు నిలువఁబడిరి. ౪౬౩
క॥ కాని విశ్వేదేవులు తానంబడ రైరియుందుఁ. గాలవిలంబం
జేని సహించి తదీయాయానంబున కెదురుచూచె హరివాయుఁ దచటన్. ౪౬౪
ఆ॥ అగ్రపూజ్యులగుట నవ్వారి రాకకై యెదురుచూడఁ జూడ నివ్విధమున
నింతలోన నారదర్షి యేతెంచి యయ్యింద్రుతోడ నరవి యిట్లులనియె. ౪౬౫
క॥ "విశ్వేదేవులు గయకున్ విశ్వస్పృహాహూతులగుచు వెంచేయఁగ నా
కేశ్వర ! మాంచితి. నీపై విశ్వాసమొయున్న నేల వెడలరు రటుకున్". ౪౬౬
క॥ అనియిట్టిధమునఁ గలహాశనముని వచియించుటయును శతమఖుఁ డటనుం
డినభూమిదేవులెల్లనువిన రోషావిష్టుఁడగుచు నే యిట్లనియెన్. ౪౬౭
శా॥ "విశ్వేదేవులు లేకె పెట్టుమను నీవేళం బితౄశ్రాద్ధ. మీ
విశ్వాబంధున నిక్లై పెల్లరును గావింపంగలా. రిందుఁ ద
ద్విశ్వేదేవుల కగ్రిపూజయిడి యావన్నం పృత్కశ్రాద్ధ ము
త్కర్షం జేయుచుమీను మానవభువిం దాఁబడ్డ వర్షఁబటుల్". ౪౬౮
క॥ అనియిట్లుపలికి స్వారాట్టని మును పాతులైన దెబ్బజులందఱకుం దా
నొనరిచె శేకోట్టిష్టకులను సాకల్యముగ నో యిలావిభవంద్రా! ౪౬౯

ఆ॥ ఇట్టితతిని నెవ్వరెవరికిఁ బిండంబు వైవఁబడెనొ వారివారి కైన
యతను వాణియొకటి హరిహయా! వినుమంచు బయలునుండి సరవి బయలు వెడలె.

క॥ "ప్రేతలగుచు నపగతసంప్రీతిని మనువారికెల్లఁ బిండములిడి యా
ప్రేతత్వంబును బాపితి వైతేయరిపూ! త్వదీయ దయ యెంతదయా. ౪౭౧

ఆ॥ యుజ్యమానులగుచు నోరగి స్వర్గంబున దివ్యరూపములను దేజరిల్లు
వారు ముక్తులైరి వాసవా! నీ పెట్టు శ్రాద్ధమునను నీ ప్రసాదమునను." ౪౭౨

క॥ అనియిట్లు బయలు వెడలుడు విని యనిమిషపతి ప్రమోదవివశత నాహా
యని తత్తీర్థమహాత్త్వము వినుతించెఁ గరంబు. నట్టివేళను సరగన్. ౪౭౩

శా॥ వేధశ్రాద్ధము పూర్తిచేసి గయ విశ్వేదేవతశ్రీపతి స్వ
ర్నాధున్ డాయఁగవచ్చి "వెండియును గాహ్యం బింద్ర! శ్రాద్ధంబు. ని
ర్బాధంబౌనది మత్సనాథమయినం. బాడౌను లేపన్న చో.
నీధర్మంబు గ్రహించి శ్రాద్ధఫల మెంతే నొంద నూహింపుమా. ౪౭౪

ఆ॥ తాత మొట్టమొదలు తాఁబిల్చుటం జేసి గయకు నేగి శ్రాద్ధకర్మమును ము
గించి నీదు శ్రాద్ధకృత్యంబునకు దవ్వునుండి వచ్చియుంటి మో మహేంద్ర! " ౪౭౫

చ॥ అనవిని నూళశీరుముఖుఁ డాగ్రహపూరితుఁడై " ధరిత్రి నీ
దినము మొదల్గ నెంతయును దీనత మిమ్ముఁ బిల్చి శ్రద్ధమైఁ
బొనరుపఁబడ్డ శ్రాద్ధ మటుపూర్వము పెట్టిన శ్రాద్ధమున్ ఫలం
బును నిడఁజాల వీరలు కుబుద్ధిని జేసిన చేఁత పెల్లునన్. ౪౭౬

క॥ ఏకోద్దిష్టంబుల నరలోకంబున నెల్లవారలుం జేయఁగలా
రీకరణిఁ గట్టుచేసితి. మీ కిటఁబని లేదు పొండు మీ యిండ్లకుఁకన్. ౪౭౭

క॥ భూతప్రేతాదికమగు నేతచ్ఛ్రాద్ధక్రియలకు హేతువయిన దే
జాతము విశ్వేదేవులు ప్రోతురొ యద్దాని నేను బ్రోచెద నింకన్. ౪౭౮

ఆ॥ యత్నపూర్వకముగ యజమానమేన సంయోజనంబొనర్చి యోజ శ్రాద్ధ
మేను వాతమొనర్ప నేగదు నయ్యాని దూరదూరమునకు ద్రుతముగాను" ౪౭౯

క॥ అని గంభీరంబగు వాణిని విశ్వేదేవతలకు నిష్ఠురముగ వా
కొని మతి "వీరలు లేకుండని శ్రాద్ధము పెట్టుఁడింక నాగరు! లనుచున్ ౪౮౦

ఆ॥ ఆజ్ఞయనిరివార. లంత విశ్వేదేవతలు కుగబ్ధిమూనిఁగి పలవరింపఁ
గమలనుండి నీళ్ళు కాల్వలై పాఱెను ధరణితలము నెల్లఁ దడుపుచును. ౪౮౧

క॥ ఆవెచ్చనికన్నీటం బ్లావితమగు నేలపైని బ్రభవించెను భూ
తావలియు నందములు సంఖ్యావర్జితముగను వింటె యానర్తపతీ! ౪౮౨

సీ॥ కప్పు వైచినయట్లు కంటికింగనుపట్టు బహుదీర్ఘ మగు కొంటెపండ్లతోడఁ
గఱకుకొయ్యలమాడ్కిఁ గడునిక్కిపొడిచి వంచిన వంగనటువంటి చెవులతోడఁ
గొసలువో(పి)ంచిన కుశలవిధంబు గాఁ జక్కనిల్చిన శిరోజములతోడ
నగ్నికణంబుల ననుకరించుచు బిట్టు రక్తంబు గక్కు నేత్రములతోడ
నతిభయంకరంబులౌ ప్రాణు లొకకొన్ని యండజములను జననమందిలేచి
శాపనిహతులైన సకలవిశ్వేదేవతలగురించి యిట్లుపలికె నపుడు. ౪౮౩
కం॥ "మాకందతికినిమిక్కిలి యాఁకలియగుచున్న. దితరమదుగంబో. మీ
వా కవధరించి వేగమ మాకుఁ భోజనమునిడుట మంచిదిమీకున్". ౪౮౪
కం॥ అనియిటువారుచ్చుటయును విని వారల కిట్లులనిరి విశ్వేదేవుల్.
జనలోకంబున మనుజులవిహాగ శ్రాద్ధములు శ్రద్ధఁ బెట్టెదరింకన్. ౪౮౫
ఆ॥ వానియందొసంగు వరభోజనంబులఁ గుడువుఁ డేగిమీరు కొడుకులార!
యనియిటులువచించి యరిగిరి బ్రహ్మలోకమునకపుడు వారు కష్టముగను ౪౮౬
ఆ॥ అరిగి కేలుమోడ్చి "యార్య! నీచే మేము ప్రాజ్ఞమంత్రికులము శ్రాద్ధమందుఁ
గాన మున్నెవచ్చి గయలోన శ్రాద్ధనిర్వర్తనంబు సేయువలసివచ్చె. ౪౮౭
కం॥ తన శ్రాద్ధమునకెయుండుగఁ జనుదేరము మే మటంచు సక్రోధుండై
ఘనవాహనుండు మమ్ములఁ బనివడ శపియించె శ్రాద్ధబాహ్యులు గాఁగన్. ౪౮౮
కం॥ నీసన్నిధి కరుదెంచితి మో స్రష్టా! మమ్ము శ్రాద్ధయోగ్యులు గాఁగన్.
జేసి కరుణింపు మనుటయు నాసారసయోని యతికృపాళుండగుచున్. ౪౮౯
కం॥ సహితద్విశ్వేదేవుఁడు సహకూశ్మాండగణుఁడగుచు శక్రునికడకున్.
రహిఁ బయనమయ్యె. నా వృత్రహుఁడచట దివౌకసులకు శ్రాద్ధక్రియలన్. ౪౯౦

—♦ బ్రహ్మ విశ్వేదేవతల ననుగ్రహించుట ♦—

కం॥ నిర్వర్తించినవాఁడై సర్వంసహాఁ దీర్థయాత్ర సలుపఁగడఁగె. న
ద్దిర్వురు నొకచోఁగూడ సుపర్వేశుఁడు సరవి నర్ఘ్యపాద్యంబులతోన్. ౪౯౧
ఆ॥ ఎదురుగానుబోయి యిచ్చియవ్వాని సాష్టాంగముగనుమ్రొక్కి ప్రాంజలియయి
స్వాగతంబునీకుఁ జతురాస్య! నా జన్మత్రయముగూడ నీదుదర్శనమున. ౪౯౨
కం॥ తెలియఁగఁబడినది. పూర్వము సలిపితి శుభకర్మమేను. సలుపుచునుంటిన్.
సలుపుదుఁ బరలోకంబునఁ గలదంతయు వ్యక్తమయ్యెఁ గట్టిగ నాకున్. ౪౯౩
తే॥ అంతయును నిర్వహించెద. నట్లుగాన నిస్పృహుండనైన నీవును నేఁడిటేల
రావలసివచ్చెనో చెప్పు రయమనుడు నింద్రుతోడఁ జతుర్ముఖుం డిట్టులనియె.

ఆ॥ "పితరుంబిల్వకుండ నేనును శ్రాద్ధంబుఁ బెట్టవలనుపడదొ ప్రీతితోడ
నగ్రపూజ్యులైన యట్టి విశ్వేదేవతలను శ్రాద్ధబాహ్యతములు గాను. ౪౯౭

తే॥ చేసితివి గాన నటువంటి చేఁతఁ జేసినట్టి నీచే నమంగళ మాచరితము.
అప్రమాణంబు గావించి తఖిలమైన శ్రుతుల స్మృతులను. నిఁక నేమిగతియొయొ బుఁగ

శా॥ పితరింబూర్వము నేను నిల్పితిని. నా వెన్కన్ నిమంత్రించితి.
వీరీతిం బరికించ వీరియెడఁ దప్పేలేదు. కానన్ బహి
ష్కారంబున్ మరలింపు. శ్రాద్ధమున దౌర్గత్యత్వంబు గోల్పోకమున్
వీర ల్వందురుమన్న వారు మిగులన్ వీక్షింపు మాఖండలా! ౪౯౮

క॥ ఏతత్పూర్వకముగనగు నాతత్శ్రాద్ధంబు సఫలమగునని మను సం
ప్రీతిక చించితి బ్రాహ్మణజాతమున. కసత్యమెట్లుసలిపెదు దానిన్". ౪౯౯

క॥ అనియిటువక్కాణించుడు "ఘనఘా! నేనను దురాగ్రహంబున శపియిం
చినవాఁడఁ. గాన నామటి యనృతంబెటుగాకయుండు నటుచేయుమిఁకన్".

క॥ అనవుడు వెండియు వనజాసనుఁడిట్లను. "యూమ్మౌనుక్తి సత్యంబగున
ట్లొనరించెద విశ్వేదేవనిమిత్తం బాలకింపు వాసవ! దానిన్. ౫౦౦

క॥ ఏకోద్దిష్టంబని కడువీఁకను నేశ్రాద్ధమీవు విశ్వేదేవుల్
లేకుండఁ బెట్టుమంటివొ పాకారీ! యద్ది పెట్టఁబడు లోకులచే. ౫౦౧

ఆ॥ కాని ప్రేతపక్షగతమౌ చతుర్దశియందె శస్త్రహతుల కది సమగ్ర
మా మృతాహమునను నట్లు విశ్వేదేవతావివర్జితముగఁ దద్విజాళి. ౫౦౨

క॥ సలిపినశ్రాద్ధమునను ఫలమొలయును మద్వాక్యమహిమ. నోరు శీరీతిన్.
సలిపిన ఫలముండదు నాపలుకున విస్సంశయముగ బల్యభియాతీ! ౫౦౩

ఆ॥ శస్త్రనిహతిఁజచ్చు జనునకుఁ దచ్చతుర్దశిని గాక యితరతరుణమునను
సలుపఁదగదు శ్రాద్ధ మలఘువిశ్వేదేవతావివర్జితముగ దేవనాథ! ౫౦౪

క॥ సలుపంబడుచో భూతంబులు తచ్ఛ్రాద్ధాన్న మెల్ల భుజియించు"నటం
చల బ్రహ్మ యీవిధంబునఁ బలుకుటయును సమ్మతించె వజ్రధరుండున్. ౫౦౫

క॥ లోకపితామహుఁడగు తన్నాకిజ్యేష్ఠునిగుఱించి వినయసంయుతులై
వాకొనిరి యీవిధంబున వీఁకను దదనంతరంబ విశ్వేదేవుల్, ౫౦౬

క॥ "మాకన్నిటం బుట్టెరి యీ కొదుకులు తుదితులగుచు. నిచ్చితి మేమున్
బాకారిమీఁదియలుకను మాకుంజెడినట్టి శ్రాద్ధమఖముల దేవా!

క॥ కావున నస్మద్వాక్యము నా వాసవువాక్యమును యథార్థంబగు న
ట్లే వాలోచించి కరుణ మావారందఱకిఁ దృప్తి మతిమఱిఁగలుగన్ ౫౦౯

తే॥ మంచియాహారమును నిరూపించి(ప్రోవు" మని కరంబిట్లు ప్రార్థింప వినివిధాత
"బ్రాహ్మణులు శ్రాద్ధవేళలఁ బాత్రములకుఁజుట్టు భస్మంపురేఖలం బెట్టుచుంద్రు.

క॥ ఏకోద్దిష్టమొ పార్వణమో కాకిఁకొక్క శ్రాద్ధమో యగుఁగా కా
రేకలు లేకుండినచో మీవాడుకలు గుడుచునది సమృద్ధిగ నచటన్. ౫౧౦

ఆ॥ పాప్పములను దఱుపఁబడుట భూమి కుశబ్దవాచ్యయయ్యె. దానివలనఁబుట్టె
నందగణము. దానసైరి మీ ర్కానఁ గూశ్మాండులనుచు ఖ్యాతినందఁగలరు" ౫౧౧

క॥ అని పేరువెట్టివారల కొసరిచి ముత్తెఱఁగులుగను నొగి నగ్నికి వా
యూన కాదిత్యున కర్పించినవాఁడయి యీవిధమునఁ జెప్పెను మరలన్. ౫౧౨

మ॥ "యజురాఖ్యంబగు వేదమందుఁగల యా "యద్దేవ" యన్బు క్రియన్
బ్రజ లవ్వారికి భాగమీయనగు. నింకం గోటిహోమంబులో
నిజభాగంబున వీరు తృప్తులగుచున్ నిశ్చింతమైనుండు" రం
చజుఁడీరీతివచించి తత్క్షణమునం దంతర్థిఁ జెందెం జుమీ. ౫౧౩

క॥ ఆవిధమాగాను విశ్వే దైవతములు ప్రీతులైరి. తత్కూశ్మాండా
ఖ్యావళియు విశేషించి ముదావృతమయ్యెను నరేంద్ర! యాలించితో కో. ౫౧౪

తే॥ అట్లుకూశ్మాండజంబగు నగడువలన బ్రాహ్మణులు శ్రాద్ధములయందు భస్మరక్ష
సలుపఁగడఁగిరి. నాగరశ్మాసురాళి కీదృశంబగురక్షరే. దేలయనిన ౫౧౫

ఆ॥ వారిస్థానమందె మీఱి కూశ్మాండముల్ జననమందుకతన సదయమగుచు
వారిశ్రాద్ధములను గోరవు ఛిద్రముల్. భర్తృయజ్ఞుఁడుడివె భస్మరక్ష. ౫౧౬

తే॥ హరిహాయుండును బరమేష్ఠియరుగుపిదపఁ దచ్చమత్కారనగరస్థ ధరణిసురుల
కందఱకిని గృతాంజలియగుచు వినయ మెంతయునుదోఁప భక్తిమై నిట్టులనియె.

తే॥ వినుఁడు నామాట నాగరవిప్రులార! వినినతరువాతఁ జేయుఁ డవ్వేఁక దాని.
దేవదేవుఁడయిన శూలి దివ్యలింగ మేను స్థాపింపఁదలఁచితి నీ పురమున" ౫౧౭

చం॥ అనియిటులన్ వచించుటయు నర్హతమంబగు స్థానమెక్కడ
య్యనిమిష నేతకున్ మహీసురావళి చూపెను. దత్స్థలంబునన్
ఘనమగులింగము న్నిలిపి కైవసముం బొనరించివారికిన్.
జనఁ బ్రదివాలయంబునను స్వాంతము రంజిల నమ్మహేంద్రుఁడున్. ౫౧౮

— ఇంద్రుఁడు బాలమండనమున లింగప్రతిష్ఠ సేయుట. —

వ॥ అనవుడు నా సుత్రమహీపతి. ౫౨౦

ఆ॥ "ఆర్య! చెప్పితివి గయాకూపికామహత్త్వము సవిస్తరముగఁ గ్రమముగాను.
బాలమండనము ప్రభావంబుగూడ మాకు నెఱుఁగఁజేయుమయ్య కరుణయుంచి.

కం॥ పతియును నేస్థానమున స్వరపతి లింగప్రతిష్ఠ నూతనముగఁ దా
జరిపెను? దత్పూజనమున ధరణిజనులు పొరయఁగలుగు తత్ఫల మేమో". ౫౨౨

వ॥ అని ప్రశ్నించుచున్నయు విశ్వామిత్రుం డిట్లనియె. ౫౨౩

కం॥ "శివలింగము నిలుపుటకై పవిధరుఁ డా క్షేత్రమధ్యభాగంబున నె
ప్డవనీబ్రహ్మర్షిముఖులను బవిత్రమగు స్థలము వేడె బాగుగ నపుడే ౫౨౪

సీ॥ ఎచట దితీదేవి యెంతయుం దపమొండె సురలగెల్వఁగఁజాలు సుతునిగోరి
మరుదాహ్వయములతో గరిమమై నెచట నా దితి కుద్భవించిరి సుతులు వెక్కు
రెచటఁ దత్సుతులెల్ల నింద్రుచే హితులయ్యు వృద్ధినొందిరి చాల వ్రతులుగాక
యెది మేధ్యతమమైన యుద్ధపదంబంచు మేటికీర్తిగాంచె వాఁటుఁగోలె
నట్టి బాలమండనాఖ్యమౌ స్థానమా బాప తెగువెంచి చూపుటయును
గ్రతుభుగీశ్వరుండు కలయ విలోకించి యిష్యతోడ భక్తి నిట్టులనియె. ౫౨౫

తే॥ "సద్గురూ! శివలింగసంస్థాపనంబు సలుపఁదలఁచినవాఁడ నీస్థానమందుఁ
బ్రళయమునఁగూడ క్షతిలేనిభంగిదాని కౌశముహూర్తంబు పెట్టు మత్యుత్తమంబు".

కం॥ అనియిటువక్కాణించుడుఁ దనమనమునఁ బెద్దప్రొద్దు ధ్యానించి యతం
డను "మాఘసితత్రయోదశి యినవాసరయుతమౌఁ బుష్యయుక్తాన్వితముగ్. ౫౨౬

కం॥ అయి కడు బాగుగనున్నది. స్వయముగ శివలింగమీవు స్థాపింపుము. సం
క్షయమందకుండునది. హరిహరి! యాకల్పాంత మధిగతాభ్యుదయంబై." ౫౨౭

కం॥ అనవిని యానందాంబుధి మునిఁగి శునాసీరుఁ డదియె ముహూర్తంబున గా
యనవాదనములతోడను మొనయుచుఁ బుణ్యాహఘోషములు సెలఁగంగన్.

ఆ॥ బాలమండనంబు పజ్జఁ దల్లింగ ప్రతిష్ఠఁ జేసి భూమిదేవతలకుఁ
దనియఁ గుడువఁబెట్టి దక్షిణ యాఘాటమనెడి స్థాన మిడియె నగ్రహంగ. ౫౩౦

కం॥ మాంతకాలమునందుండెడి, దింకం జుట్టును గరంబు నింపగుగోడల్
పొంకముగఁ గలిగినది సుగుణాంకా! యాస్థానమదె సమర్పితమయ్యెన్. ౫౩౧

తే॥ ఇట్లు సామాన్యముగనిచ్చి యెల్లద్విజుల కష్టకులజులఁబిలిచి "చంద్రార్క-కాలి
కంబుగా మీకుఁ బంద్రెండు గ్రామముల సమర్పణము సేతుఁ గైకొనుఁ డార్యులార!

కం॥ కైకొనియవి యీలింగము వీఁకం జింతించు చెప్రకు విప్రులు! మనుఁ" డం
చీకరణిని వాకొనుటయుఁ బౌరాణింగూర్చి యిట్లుపలికిరి వారల్. ౧౩౩

ఆ॥ "విప్రధనము మఱియు విబుధులధనమును నటు తటాకభవను నల్పమేని
యెవఁడుతినునొ వాని యేడేకుతరముల ప్రాక్తనులును గ్రిందఁబడఁగలారు. ౧౩౪

తే॥ అస్మదన్వయభవుఁ డెవఁడైన వానిఁ గుడుచుచో మే మధస్థలిం గూలఁగల, మ
టంచు భయమందుచున్నార, మందువలన యీవ్వ్రముక్తముగావింప నొప్పుకొనము"

చం॥ అనియిటు తేద్దు రాడుటయు నప్పుడుఁ బ్రవరప్రయాప్తకీ
ర్తనుఁడగు దేవశర్మ కృతపాప్రిగుపకాయఁడు శ్రీఁ డేదియో
మనమున నుండియుండు టనుమానముఁజేసి భయంబు భక్తియున్
బెనఁగొన దోసిలొగ్గి యతిపేశలభావముతోడ నిట్లనున్ ౧౩౬

పంచచామరము॥ "అపుత్రకుండనైన నాదు నన్వయంబు వర్ధిలన్
గృపం గృతజ్ఞుఁ డింక దేవరిక్థవర్గకుండునా
సుపుత్రు ధర్మవేత్త నిమ్ముచోఁ ద్వదీయ శంభులిం
గపూజసేతు" నా నతండు కౌతుకంబునొందుచున్ ౧౩౭

సీ॥ సకలప్రపంచంబు సుయముగాంచెడి దాఁకఁ దనసంతతిని నిల్ప దక్షుఁడగుచు
మనుజులెల్లనుగూడఁ దనుజూచి సేర్చుకో వ్రితముఁబూని యథార్థవాదియగుచు
దుష్కృతి యెంతయు దూరంబునకుఁబోవ ననవరతంబు ధర్మాత్ముఁడగుచు
దేవస్వమును దానుదినకుండుటే కాక ప్రజల కయ్యది బోధపఱచుకొనుచుఁ
జెలఁగునట్టి సుతుఁడు గలిగెడునీకుఁ, దదన్వయమునఁబుట్టు వాత్మజాతు
లందఱుం గడు న్మహాత్మత వేదపారగతఁ దత్సమానులగుదు రిలను ౧౩౮

కం॥ మఱియొకవ్యాహారంబును ధరణీసురవర్య! వినుము, తద్విధమున నిం
దరుదెంచియున్న భూసురవరులందఱుఁ గూడ వినుఁడు. వక్కాణింతున్. ౧౩౯

ఆ॥ కాలమండనాఖ్యఁ బరఁగు నీతీర్థమం దీచతుర్ముఖముల నెసఁగునట్టి
యలఘులింగ మనఘ మస్మత్ప్రతిష్ఠితంబైనయది చతుర్ముఖాజ్ఞవలన. ౧౪౦

కం॥ ఎవరీతీర్థంబునఁదా మవగాహనమాచరించి యాహ్నికమగుపై
నవహితుఁడై పితృతర్పణము విధింతురొ తత్పితలకు మోక్షముగలుగున్. ౧౪౧

తే॥ ఈ మహాదేవునకు భక్తి నేనొసఁగిన ద్వాదశగ్రామములనుండు మేదినీసు
రులు పితృశ్రాద్ధమున ముందు సలుపవలయు నీమహేశ్వరశ్రాద్ధంబు నేమమునను.

తే॥ అట్లు ప్రథమంబు కావించి యధికభక్తి నిజపితృశ్రాద్ధకృత్యము ల్సెఱపుకొనిన
విఘ్నములులేక యెంతయు వృద్ధిగలుగుఁ, గాకయుండిన విఘ్నము ల్గలిగితీఱు.

తే॥ మాఘశుక్లత్రయోదశి మఱవకుండ వచ్చి యిచ్చటి కాగ్రిమవాసిజనులు
బాలమండనమునఁ గ్రుంకి భక్తి నేతదాఖ్యలింగంబుఁ బూజింప నబ్బు సుగతి.

కం॥ మామకలింగార్పిత సద్గ్రామస్థద్విజుల కెంత కాలంబైనఁ గేల్
మైమఱచి పీడసలిపెడి పామరు లగుదురు వినాశభాజులు ధరణిన్. ౫౪౫

తే॥ ఆసముద్రసరస్సులో నవనిమీఁద మను సుతీర్థంబులన్నియు మాఘమాస
మందు శుక్లత్రయోదశి నరుగుదెంచు బాలమండనమునకు నోపాపులార"! ౫౪౬

ఆ॥ అనియుపన్యసించి యగ్రమందున్నట్టి యష్టకులఁగాంచి యాగ్రహమున
వీరలేడుగురును వినక నామాట కృతఘ్నులైరి. కాన దండ్యు లింక. ౫౪౭

—♦ ఇంద్రుం డష్టకులనాగరుల శపించుట. ♦—

కం॥ కృతమును మఱచిన సకలక్షితిజనముం గూర్చి యిటులఁ జెప్పినవాఁ డా
ఋతవాదియును స్వయంభూసుతుఁడును నగు మనువు మున్ను-చూడుఁడు దానిన్

శ్లో॥ కృతఘ్నేచ సురాపేచ చోరే భగ్నవ్రతే శఠే
నిష్కృతి ర్విహితా సద్భిః కృతఘ్నే నాస్తి నిష్కృతిః. ౫౪౯

సీ॥ సర్గాదిగా వేదశాస్త్రంబులన్నింటిఁ బాలించుకొనివచ్చు బ్రాహ్మణులను
దధిపయోఘృతముల ధరణీజనంబును దృప్తిపెట్టుచునుండు ధేనువులను
సృష్టికృత్యమునఁ దత్స్రష్టకు బాసటై ప్రజ వృద్ధిఁజేసెడి భామినులను
బిట్టుజతంగూరి కట్టినఁ గొట్టినం బ్రతిసేయలేనట్టి బాలకులను
నెవరి తెరువుఁబోక యొచటనో కూర్చుండి ధ్యానమునుబొనర్చు తాపసులను
దునుమఁదగదు. కాన దోషులేయగుదురు గాక, వీరి దునుమఁగడఁగ నేను" ౫౫౦

మ॥ అనివాకుచ్చి సదర్భమైన జలమున్ హస్తంబునం బట్టి "ని
ర్ధనులై పోఁగలవారు వీరు, మఱియుం దద్వంశజుల్గూడ నే
జనులన్ యాచనఁజేసి యన్నమును వస్త్రంబున్ సమార్జించి జీ
వనముంజేతురొ శన్నఁబోలెఁ దుద కవ్వారిన్ విసర్జించుచున్. ౫౫౧

ఆ॥ కఠినమానసులును గరుణావిహీనులుం దిండిపోతు లగుచుఁ దిరుగుచుందు"
రనిశపించి మరల నవశిష్టనాగరభట్టులనుగుఱించి యిట్టులనియె. ౫౫౨

ఆ॥ "ఇమ్మహేశు మిమ్మనెల్లరఁ బూజించి భూతలీయసుఖము పొందుపొంటె
నైదుదినములుండు నభ్రాంతమందిందుఁ, జూపుఁడయ్యవారుఁ జోటొకండు". ౫౫౩

కం॥ అనియిటు వాక్రుచ్చుటకును ననుకూలంబై నస్థలము నగుపఱచి వెసన్
మనముల నుప్పొంగుచు నిట్లనిరి శునాసీరుతోడ నవనీదేవుల్. ౫౫౪

ఆ॥ " బ్రహ్మకాలమనుచుఁ బంచరాత్రములును మనుజలోకసుఖము ననుభవింపు,
మలఘుగీతవాద్యములతోడ నీవు మహోత్సవంబు సేయుచుండు మచట " ౫౫౬
కం॥ అనవిని యత్యంతంబును మనమున సంతోషమంది మఘవంతుండ
య్యనఘద్విజులకుఁ బూజనమొనరిచి స్వర్లోకమునకు నొయ్యనఁ జనియెన్. ౫౫౭
ఉ॥ మాఘసితత్రయోదశిని మర్త్యులు దేవమునింగి యొక్కమా
ఱా ఘనమైనతీర్థముల యన్నిట మున్గి గడించునట్టి సం
శ్లాఘనయోగ్యపుణ్యమును జక్క గడింతురొ తాదృశప్రభా
వాఘహ బాలమండన మహాత్మ్యము సర్వము నీకుఁ జెప్పితిన్ " ౫౫౮

— గౌతముఁ డింద్రాహల్యల శపించుట. —

వ॥ అనియిట్లు నొడువుటయు నానర్తధరాపురందరుండు. ౫౫౯
తే॥ " ఏలభూలోకమందున నింద్రునకిని యేనుదినములవఱకెయం చేరుపడియెఁ ?
దక్కవేలుపులుంబోలెఁ దక్కనాళ్ళు మనుటకభ్యంతరంబేమి ? యనఘ! చెపుమ
ఆ॥ వత్సరాంతమందు వచ్చి యాపాకారి యవనినుండునట్టి యహములెవ్వి ?
యిందుకొఱకుఁగాను నేనేల సృష్టి ? మంతయును వచింపవయ్య నాకు. " ౫౬౦
వ॥ అనియడుగుటయు విశ్వామిత్రుండు వెండియునిట్లనియె. ౫౬౧
ఆ॥ "పంచరాత్రములకుఁబైని ధరాస్థలి నేలయునికిలేదొ యింద్రునకును
వినిచెదం దదర్థ మనఘాత్మ ! యొకగాథ. యవహితుండవగుచు నాలకింపు ౫౬౨
కం॥ అలరె బృహత్కల్పంబున నెలమి బృహత్సేనుఁడనెడి యింద్రుఁడు త్రిజగం
బులకు దొరయయి యటం బూజలఁగైకొను చసురవర్గసంహారకతన్. ౫౬౩
కం॥ ఒకసమయంబున నాతం డకుటిలుఁడగు గౌతమర్షి యబల నహల్యన్
సకలాంగసుందరిం గని ప్రకటంబగుమోహమునను బ్రతిదివసంబున్. ౫౬౪
చం॥ సమిధలకున్ ఫలంబులకు సంయమి మిత్రులతోడఁ దా నర
ణ్యమునకుఁబోవువేళలను నాకమునుండి ధరిత్రి డిగ్గి యా
కమలదళాక్షి నెంతయును గౌఁగిటఁజేర్చి రమించుచుండుడున్
సమిదళనుండు గౌతముని సన్నిధికేగి వచించె నంతయున్. ౫౬౫
చం॥ అదివిని తత్క్షణంబ యతఁ డాత్మగృహంబునకేగి చూచుచున్
మదవతిఁగూడియుండు శతమన్యుఁడు దిగ్గనలేచి భీతిమైఁ
జెదరినవస్త్రమేని సరిచేసికొనం దడవుండకున్కి న
య్యదిరియొలలిం బలాయనపరాయణుఁడయ్యె. నిఁకేమి చెప్పుదున్. ౫౬౬

పంచచామరము॥ అహల్యగూడ వచ్చి సట్టి యాత్మనాథుఁ జూచి తా
మహాభయంబుతోడ లేచి మ్లానమైనయాస్యమున్
మహింబడంగ వంచి మాటుమాటు లేకయుండ నా
గ్రహంబుఁ బెంచి గౌతముండు కన్నులెఱ్ఱఁ జేయుచున్. ౫౬౮

శా॥ "శక్రా! నాప్రియభామినిన్ జెఱచి-తీచైదంబు మాన్యంబు గా
దే. క్రూరా! కృపణంబు లూడిపడు నీకిమ్మ్రుత్తిఁ జేసి-యీ
వక్రత్వంబున కిద్ది చాలమిని నీవక్త్రంబుజఁ బింకమో
న్యాక్రాంతంబగు-వేయియోనులకు నీ వాధారమై తేకుమా. ౫౬౯

తే॥ మూఁడుజగములఁ దొంనని మురియఁబోకు కలఁడె! వానవె యాపదల్గలుగు నీకు-
నందు భూలోకమునను నీ వడుగువెట్టఁ బగిలి తల తక్షణము వేయిబ్రద్దలగును"

మ॥ అని యింద్రున్ శపియించి పత్నిదెస కాస్యంబున్ వెసం ద్రిప్పి క
న్గోనలన్ నిప్పులురాలఁ జూచుచును నెగ్గుల్వల్కి భర్త్సించుచున్
"జనదూష్యంబగుచేఁత చేసితివి-కానన్ రాయివై యుండు మా"
మ్మని యిబ్భంగి శపించు టేఁ దడవుగా నయ్యోష ఱాయై పడెన్. ౫౭౦

కం॥ వృషయాను దచ్చాపంబున వృషణములం గోలుపోయి వేవక్త్రము వే
ఝషకేతునిండ్లు గలదయి మషిఁ బూసిన కాగితంబుమాడ్కి గాఁగన్. ౫౭౧

ఆ॥ వ్రీడతోడ నేగి విజనమౌ మేరుకందరముఁ జొచ్చెఁ దనదు పుక్కిఁ జనక-
తెలియఁ జాలరైరి తెఱఁగంటు లాతండు కొండబిలములోన నుండి నంత. ౫౭౨

కం॥ నాకము రాజకమగుటను భీకరదానవులచేతఁ బీడితులగుచున్
బాకాభియాతి లేమికి శోకించిరి నాక-లతని సుదతియు నటులన్ ౫౭౩

చం॥ భయపడుచున్ సుపర్వగురుపార్శ్వముఁ జేరి "మహాత్మ! మామక
ప్రియుఁ డెట కేగెనయ్య" యని పృచ్ఛ యొనర్చుటయుం జిరంబు ధ్యా
నయుతతనుండి జ్ఞాననయనంబున వీక్షణఁ జేసి చక్కఁగన్
రయమునఁ దేవయుక్తము పురందరుసన్నిధి కేగి యిట్లనున్. ౫౭౪

ఉ॥ "ఏమిది రాజ్యభోగములనెల్ల విసర్జనఁ జేసి నిర్జనం
బౌ మహి నాశ్రయించితివి-యన్నియుఁ గల్గియు ధ్యానమౌనితే-
వేమినిమిత్త? ముగ్రతప మీగతిఁ జేయుచునుంటి-వెందునీ
కేమితటస్థమయ్యె?" ననియొంతయుఁ బ్రశ్నముఁ జేయఁ జేయఁగన్ ౫౭౫

కం॥ భగవదనతఁ గడుసిగ్గున మొగమెత్తఁగలేక బాష్పములఁ దడిసి మొదల్
విగతాధముగా దైన్యం బగుపఱచుచు జంభభేది యపుడిట్లనియెన్- ౫౭౬

కం॥ "ఏల నిఁక నెంతమాత్రము త్రైలోక్యముగూడఁ-జూడు తద్గౌతమరు
ణ్మాలంబుగ నాకియ్యెడ నేలీలలుగలయవస్థ యేర్పడినదియో. ౫౭౭
కం॥ వేయోనిఛిహ్నములగల యీయాననమునను బోయి యేమని యాదై
తేయారుల సంభావనఁజేయఁగలవాఁడ ? నీవెచెప్పు మాచార్యా ! ౫౭౮
కం॥ శోభాయమాన యాశచి, నాభార్య, తదంగనాజనమతల్లి, ముఖం
బీభగముఖమునఁజని నే నేభంగిని ముద్దులాడి యిష్టముదీర్తున్ ? ౫౭౯
ఆ॥ మర్త్యలోకమునను మహనీయులెల్లరు నాకుఁజేయుపూజ నష్టమయ్యె
నొక్కకారణమున నుగ్రుఁడై గౌతమసంయమీంద్రుఁ డిచ్చు శాపమునను" ౫౮౦
కం॥ అనియిటువాకుృచ్చుచుఁ గడుఁ బనవుచు వేలుపులతోడఁ బయనంబై య
మ్మునిశార్దూలముపాలికిఁ గొనకొని పవిని స్వయంబ గురుఁ డిట్లనియెన్. ౫౮౧
చం॥ "హరిహయుచేత వీడఁబడినట్టి జగంబులు మూఁడుగూడ న
ధ్వరములులేక దానవులబాధల కగ్గములయ్యె, సిగ్గునన్
మరల స్వకీయరాజ్యమును మానసమందునఁ గోరఁడాతఁ డే
త్రైఱఁగున నేని శాపము త్రిప్పు మనుగ్రహముంచి సన్మునీ ! " ౫౮౨
చం॥ అనవిని గౌతమర్షి "యయథార్థము గాదు మదుక్తి, నోటవా
కొనఁబడు దానిలోన నిఁకఁ గొంచెమొనర్ప" ననన్ సురేజ్యుఁ "డీ
యనిమిషులెల్లరున్ హరియు నట్లు స్వయంబుగ నమ్మహేశుఁడున్
వినయముతోడవచ్చి నిను వేఁడుచునుండినవారు చూడుమా. ౫౮౩
తే॥ నలువనుడి కన్యథా నీవు నడపఁగూడ, దట్లుగావున విప్రేంద్ర ! యమరపతికి
శాపమోక్షము గావించి సత్కరింపు" మనుచు నతని మనోదార్ఢ్యమును నెఱింగి
ఉ॥ వెన్నుఁడు మున్నుగాఁగలుగు వేల్పులతోడ విరించిమోలకున్
గ్రన్ననఁబోయి "వాసవుని గౌతముఁ డల్గి శపించె, నీసడిన్
గన్నని శాచరాళి త్రిజగంబుల వ్యాకులపెట్టఁ జొచ్చె, నే
మున్నది యింక, సిగ్గుపడి యొల్లఁడు రాజ్య మతండు" నావుడున్ ౫౮౫
ఆ॥ పద్మజుండు త్ర్యక్షపద్మాక్షసహితుఁడై యింద్రుఁడున్న గుహకుఁబోయి
రయమ గౌతమర్షి రావించి యతనితో నెల్ల రాలకింప నిట్టులనియె. ౫౮౬
కం॥ "కామాతురుఁడై యింద్రుఁడు నీమడఁతిం జెఱచుటన్న నింద్యమె-నీత
ప్పేమియు నుండదు తాదృగ్ధి మంతులఁబట్టి బిట్టు దిట్టుటలోనన్. ౫౮౭
తే॥ కాని తపముల కొరవు కడుంబలికస్య-మెల్ల త్రైలోక్యరాజ్యంబు నితఁడు మరలఁ
జేయునట్లు ప్రసాదంబు నేయుమయ్య గౌతమా ! యింక నీ కేమికఱపవలయు.

ఆ॥ ఇచ్చి యండములను నితనికిఁ గ్రమ్మఱ నాననమును రహితయోనిఁ జేసి
భూతలమున కెపుడుఁ బోవఁడా నభ్యంతరంబుగలుగకుండ రయము సలుపు " ౫౯
కం॥ అనియిట్లుబోధపఱచిన విని యనిమిషనిష్ఠమైన విశ్వాసముతోఁ
గొనితెచ్చి మేషవృషణము లునిచె సహాల్యాపపతికి సుర్వీరమణా! ౬౦
కం॥ ఆయ్యాడుగు అలమీఁదం జయ్యనఁ జెయివైచుటయును జక్షుస్సులుగా
నయ్యె నవన్నియుఁ బదపడి యెయ్యమునను గౌతముం డనిమిషులతోడన్ ౬౧
శా॥ " వేగంటిం బొనరించినాఁడ మఘవున్ వేల్పుల్! వినుం డెంతయున్
బాగా వీక్షణశోభగల్గి మను నీపై నేకదాస్యంబుఁ దు
శ్చాగాండుండయికూడఁ దొంటిదగు పుంస్త్వంబందు లోపంబు లే
కింకండెందు స్వరాజ్యమున్ సలుపుఁగాని యేగలేఁ డుర్వికిన్ " ౬౨

—§ ఇంద్రగౌతమసంవాదము. §—

మ॥ అనివాక్రుచ్చుచు నింతలోపలఁ ద్రికోణాకీర్ణ మౌ వేల్పురా
యని మోమయ్యె మునీంద్రుసత్తను సహస్రాక్షుండు శోభాయుతం
బున నేస్థానము గౌతమర్షి చరణాంభోజంబులన్ వ్రాలి " యో
యనఘా! మర్త్యమునందు నాకగు సపర్యల్చాల దుష్ప్రాప్యముల్. ౬౩
కం॥ వానికి భంగము వాటిలె నేని త్రిలోకేశసంజ్ఞ యెడలెడి నటులన్
గానటులఁ బ్రసాదింపుము " నా నాతం డక్కటికమునను విన నమరుల్ ౬౪
తే॥ అయిదురాత్రులు భూలోకమందు నీకు భక్తి జరుపంగఁబడుఁ బూజ ప్రజలచేత
నెంతయుం దృప్తినొందెద వీవు దాన నొక్కవత్సరమగు దాన నొందినట్లు. ౬౫
సీ॥ ఏదేశమున నానో యీయుత్సవంబు దా నాదేశమునఁ గఱ వదుగు వెట్టు
దేవురి నైదునా శ్రీమన్మహోత్సవమగు నాపురిదోరకగు నక్షయంబు
ఏగ్రామజనులెల్ల రీమహంబును జేతు రాగ్రామజనులకు వ్యాధులుండ
వేపల్లెలోపల నీపండు వగుచుండు నాపల్లియం జింత లాశ్రయింప
వెచటఁ బంచరాత్ర మీక్రమం బలరారు నచట నాపుపాడి కతిసమృద్ధి,
యధికమేల యిట్టులగుచోటు లోకయుద్ధ మఖిలసుఖములకును నాస్పదములు "
కం॥ అనియిటు వక్కాణించుచు వనమున రోజించిచాల మఖవంతుండి
ట్లనె, " నాదునుత్సవంబున కనఘా! పాత్రీశస్త్యమిడితి, కట్లగు నెడలన్. ౬౭
సీ॥ ఏడాకులరఁటుల నెంతయురమ్యమై జాజిపూవాసన ల్చాలఁగలిగి
మంకెనపూలచే మతిమతివ్యాప్తమై కలువలు తామర ల్కరమెసంగి
తుమ్మెద లెల్లెడ జుమ్మని కదుమ్రోయఁ బండువెన్నెలల రేల్నిండియుండఁ

పచ్చని పైరులం బంటపొలంతి దా నఖిలసత్త్వములకు హర్షమిడఁగ
నలరునట్టి శరత్కాలమందు మనుజులమ్మహోత్సవ మొనరించునట్లు చేయు,
మీగతిని బాలవృద్ధుల కెల్ల రకది మిగుల నానందదాయకం బగునుగాక" ౫౯౮

కం॥ అని వక్కాణించుటయును మునినాథుఁడు శ్రవణయుతమున నీకు జనుల్
పొనరించెదరు మహోత్సవ, మెనయుము సంతృప్తి నిర్జరేశ్వర! మతియున్ ౫౯౯

తే॥ రేవతీయుతమందున నాకధాటి మానభంగంబుఁ జేసితి గాన నీదు
ప్రకృతి పరికటీకృతంబుగా విక్రుతక్షంగిఁ జపనమయ్యెమునీశుఁ దద్భంబునందు. ౬౦౦

ఆ॥ దాన మామకీనధవళయశోజ్యోత్స్న యలమ యూఁగులోకములను గూడ,
నితరుఁడెవఁడు నిట్టి యేనన్ను గావింప భయము నొందు భంగపడుదు ననుచు. ౬౦౧

కం॥ శ్రవణాదిపంచతారలు భువిపయి వేర్వేఱ నీదుపూజనమునకున్
సవనసమానములగు వాసవ! తీర్థమయంబులును నసందేహముగన్. ౬౦౨

కం॥ ఎవఁడే కోర్కెనిఁ గోరుచు భవదర్చన సేయు పటియుఫలపుష్పములన్
పవిధర! వానికి లబ్ధములవు నవి, కానీ త్వదర్చయ యనన్యమెటన్. ౬౦౩

శా॥ ఈ వస్మత్ప్రియ బ్రాహ్మణిం జెఱచినాకెట్లాకుఁ జెట్లన్ భవం
బౌ విచ్ఛిన్నసుయష్టి వేదవిదకవ్యానిత్యకర్మ్యల్కానన్
తీవిం దావకసర్వమంత్రములచే నిల్పంగలాకందునీ
ప్రావీణ్యంబునఁ జొచ్చి మానవకృతార్చం గొన్మ సంతృప్తియా. ౬౦౪

కం॥ ఎవఁడే విధి సుస్తంబగు భవదీయంబైన మూర్తి బాగుగ లేపున్
భువి వాని కావిధంబున నవు నగ్గలమైనసిద్ధి యస్వప్న పతీ! ౬౦౫

తే॥ పంచరాత్రవ్రతస్థుఁడు బ్రహ్మచర్యమూనినట్టిఁడు నగుచు శాస్త్రోదిత ఫల
పుష్పములతోడ నీపూజ పొనరుచునరుఁ డిరపతీ రతాఘుముం జితుపఁగలుగు.

శ్లో॥ "నమశ్శక్రాయ దేవాయ శునాసీరాయ తే నమః
నమస్తే వజ్రహస్తాయ నమస్తే వజ్రపాణయే" ౬౦౬

క॥ అనునీమనువున నెవ్వఁడు నినుఁగూరిచి యర్ఘ్యమిడునొ నిత్యమెయిని వాఁ
డును నన్యదారసంగమఘనపాపమునుండి తొలఁగుఁ గ్రతుభుగధీశా! ౬౦౭

ఆ॥ ఎవఁడు నీకు నాకు నిపుడైన సంవాద మధికభక్తిఁ జదువు నాలకించు
వాఁడు వత్సరంబువఱకు నాచరించిన వృజిన మంతరించు వేల్పుఱేఁడ!" ౬౦౮

తే॥ అనినవిని తెలుగఁటుబు హర్షపడుచుఁ జనిరి యమరావతికి శక్రసహితులగుచు-
గౌతముండును క్రోధసంకలితుఁడగుచుఁ దనదునాశ్రమభూమికిం జనియె నపుడు.

— అహల్యా శాపవిమోచనము —

కం॥ చని గౌతమముని యాగతి యనుఁగుం గొడుకయిన యా శతానందునకున్
వినుచుడు జరిగినసంగతి వినయావనతుఁడయి యతఁడు వే యిట్లనియెన్.

తే॥ "తండ్రి! యంతయు సరియె. నా తల్లికేల శాపమోచన మబ్బంగి సలుపవైతి?
నా పెలే పెడిపనికూడ నరసిచూడ నలవి కానిది కాదని. కట్లుగాన. ౬౧౨

కం॥ దీనుఁడ నత్యంతితుఁడను నా నాదు పదంబతో సమాగము మగున
ట్లో నాయన! కరుణించుము నానతయి మ్మాకె శుద్ధయగు పాచితమున్. ౬౧౩

కం॥ అనియిట్లు వేడుకొనుటయు మునియిట్లను. మద్యభాండమును శుద్ధముఁజే
యను సాధ్యమైన నగు విటజనరేతస్సిక్తభగను సంశుద్ధియిడన్. ౬౧౪

కం॥ కలుద్రావిన బ్రాహ్మణుఁడును నిల వాఁజీహోమమునను నెనయు విశుద్ధిన్
బలు తింగిని సాధించియుఁ గులటాంగన శుద్ధగాదు కొంచెముకూడన్. ౬౧౫

కం॥ తఱచుగను సురాభాండము పరిశుద్ధినిగాంచు వహ్నిఁ బతితంబై. య
ట్లే రణిఁ బరపురుషరేతఃపరిపూరితభగయయు నగ్నిఁబడి శుద్ధయగున్. ౬౧౬

కం॥ ఈ కారణమునఁజేసియె యాకాదు కా యుష్మదంబ కొసఁగితి శాపం
బేక్ప్రభమ్ములకలనము నాకె విశుద్ధాత్మగా దగ్కని నొడువుటయున్. ౬౧౭

ఆ॥ అట్టులైన నగ్ని యందైన దూఁకుదుఁ. బడుదుఁ బోయి పెద్ద బావి నేని.
గరళ మేనితిందుఁ. గాని మాతృవియోగమును సహింపఁజాల జనక! నేను. ౬౧౮

మ॥ మనుహారీతపురోగమర్షి కృత ధర్మగ్రంథము ల్లేవె? యిం
కను నైతిహ్యపురాణము ల్గలవు వీఁకన్ వాని శోధించి నా
యన! మాయమ్మకుఁ జెప్పు మేదొ యొకప్రాయశ్చిత్త. మద్దానిచే
తను శుద్ధంబొనరింతుఁ. గాదనిన సంత్యక్తంబులౌఁ బ్రాణముల్." ౬౧౯

తే॥ అని శతానందుఁ డనుటయు విని మహర్షి పెద్దయుం బ్రొద్దు ధ్యానించి ప్రేమ నతనిఁ
గౌఁగిటను గ్రుచ్చి బాహుయుగ్మమున మఱియు నెలమి మూర్కొని తచ్ఛిరం
[బిట్టులనియె. ౬౨౦

ఆ॥ "తనయ! యాత్మహత్య యొనరించికొని యిట్లు కలుష మేల మూటగట్టుకొనెద
వింతసాహసంబు నేల కావించెద? నాలకింపుమయ్య యస్మదుక్తి. ౬౨౧

కం॥ పుత్రా! నీజనయిత్రి పవిత్రయగుచు మామకీనవేశ్మములోనన్
రాత్రిందివములు మనుఁ. జిన్నెత్రమునం గంటి దీని నేను నిజముగన్. ౬౨౨

ఉ॥ రావణుసంహారించుటకు రాముఁడు నాఁగ నరాకృతిన్ ధరన్
శ్రీవిభుఁ డర్కవంశమునఁ జెల్వుగఁబుట్టుఁ దదంఘ్రిసోఁకునన్
బావనయౌచు నీప్రసువు మానవరూపము దాల్చుఁ గ్రమ్మఱన్.
గావున నంతదాఁక తమగల్గి నిరీక్షణనేయు మాత్మజా!" ౬౨౩

క౦॥ అనవిని మంచిదియని యమ్మునినూనుఁడు జనని శాపమోచన కాల
మ్మున కెదురుచూచు చుండెను. దనయుల కుండదె యపేక్ష తల్లులమీఁదన్. ౬౨౪

తే॥ అంత బహు కాలమునకు జనార్దనుఁడు పంక్తికంఠవధార్థమై పంక్తిరథుని
యింట రామావతారంబు నెత్తియుండ బాల్యమందునె యాభగవాను నేను.

చం॥ క్రతువును సాఁగనీక బహుకష్టము పెట్టెడి దుష్టరాక్షస
ప్రతతిని రూపుమాపుటకు బల్మిని దోడ్కొనిరాఁగ నేడ్తెఱన్
హత మొనరించె వారల. మదధ్వరముం బరిపూర్ణమయ్యె నో
క్షితిపతి వీనులంబడియె సీత స్వయంవరమాట యయ్యెడన్. ౬౨౫

ఉ॥ ఏలిక లంద అం దరుగ నేనును దద్రవివంశభూమిభృ
ద్బాలకుఁడైన పంక్తిరథుపట్టినిఁ దోడ్కొనిపోతిఁ. బోవఁ బో
నోలిని గౌతమాశ్రమమునొద్ద విశాలశిలాస్వరూపయై
నేలఁ బరుండియున్న సువినీత యహల్య గనుంగొనంబడెన్. ౬౨౬

చం॥ పదపడి రాముఁగన్గొని "కృపామతి నియ్యుపలంబుమీఁద నీ
పదవనజంబు మోపుమయ పంచజనత్వమునొందు. గౌతమ
క్షితియితయీపె. యల్కఁబతిచేత శపింపఁగఁ బడ్డదై యిటన్
బెద శిలయైన" దంచు నిటు నేను వచించినవాఁడ భూధవా! ౬౨౭

ఆ॥ అటు మదుక్తమగుడు నవికల్పముగ నతం డతికుతూహలమున నట్లుచేయ
నపుడెయద్ది మానవాకృతిధరియించి దివ్యరూపయగుచుఁ దేజరిల్లె. ౬౨౯

క౦॥ అంతం దా మునుసలిపిన మంతువు స్వాంతంబునందు స్మరణమునకు రా
నెంతయు బిడియంపడు చకాంత జోహారులొనర్చి గౌతమమునికిన్. ౬౩౦

క౦॥ "పరపురుషునితో సురతము జరిపినగరితకు విరించి సముచితమని యే
ర్పఱచిన ప్రాయశ్చిత్తము సరవినివచియింపవయ్య స్వామీ! నాకున్. ౬౩౧

క౦॥ నేనది దుష్కరమైనను బూని యొనర్చికొని శుద్ధిఁబొందెద"నన న
మ్మౌనియుఁ బెద్దయుఁబ్రొద్దద ధ్యానించి తదబ్జముఖికిఁ దా నిట్లనియెన్. ౬౩౨

తే॥ అఱువదెనిమిదితీర్థంబులందుఁగ్రుంకు చాచరింపుము నూఱు చాంద్రాయణములు
వేయికృచ్ఛ్రంబులును. వాన వీన నుండి యీవు సంశుద్ధవయ్యెద విందువదన!"

మ॥ అని యిబ్భంగి వచింప నావె "యటులే" యంచుం బ్రతిజ్ఞన్ వహిం
చినదై తత్స్థలవర్తిలింగముల నన్నింటిన్ సమర్చించు చొ
య్యన వారాణసియాదిగాఁగలుగు నా యష్టోత్తరంబైన వ
స్థ్యనఘక్షేత్రములం జరించెఁ బృథివీశా! యెంతయున్ భక్తితోన్. ౬౩౪

ఆ॥ ఆవిధంబునఁజరియించు చక్రఘాటి హాటకేశ్వరమున కేగి యట్టికను
నాగరుం డొక్కరుఁడు వచ్చి నాగలోకపుం బథంబగు నాగబిలంబు పూడ్చె.
తే॥ తత్పథంబున నేగి పాతాళమునకు నఖిలదేవాదిదేవుఁ డాహాటకేశు
పూజ సేయుచునుండిరి పూర్వమందుఁ దీర్థయాత్రికులౌ మును ల్పార్థివేంద్ర! ౬౩౬
ఉత్సాహము॥ అంత "దేవదేవుఁడైన హాటకేశు దర్శనం
బింతదవ్వువచ్చికూడ నేను జేయకున్న వో
నుంతయేని యాత్రవలని సుఫలముండ దందుచే
నెంతయుం దపంబొనర్తు నేతదర్థ మిచ్చటన్." ౬౩౭
తే॥ అనివిచారించి కర ముగ్రమగు తపంబు సలుపుచును శివలింగసంస్థాపనంబు
చేసి ముప్పూఁటలును సమర్చించుకొనుచు గౌతమునిఁబోల యటఁ జాల కాలముండె
ఆ॥ మంచియెండవేళఁ బంచాగ్నిమధ్యమం దారుబయట వాన కాలలోనఁ
గొంతుబంటినీటఁ గ్రుంకి హేమంతమం దాయహల్య తపము నాచరించె. ౬౩౯
కం॥ అంతంత శ్రమలకోర్చి యింత తపించినను హాటకేశ్వరలింగం
బింత కనఁబడదు ధాత్రీకాంతా! యంతటను గొంతకాలంబునకున్. ౬౪౦
కం॥ మరలెత్తెఁ దల్లిమీఁదం దరలి శతానందమౌని తత్తత్తీర్థో
త్తరముల నన్వేషించుచు నరిగెను శ్రీహాటకేశ్వరాహ్వయమునకున్. ౬౪౧
ఆ॥ అరిగి ఘోరతపము చరియించుజనయిత్రిఁ గాంచి మానసంబు కరఁగి నీర
మగుడుఁ గరయుగంబు మొగిచి దైన్యంబుతో బిట్టుదుఃఖపడుచు నిట్టులనియె.
ఆ॥ "ఇచటఁజేరి కాయ మేటికి శుష్కింపఁజేసె దుగ్రతపముఁ జేసికొనుచుఁ
దిరిగి తెలుఁగుదేశతీర్థంబు లటనుండు శంభులింగములను జక్కఁగంటి. ౬౪౩
తే॥ ఈరసాతలగత హాటకేశలింగ మేనరుండును వీక్షించియెఱుఁగఁ డవని.
నొకటి దర్శింపఁబడకున్న నుండుఁగాక. నాదుతండ్రియె నీకిచ్చినాఁడు శుద్ధి.
తే॥ అట్లుగావున నేగుద మరుగువెమ్మ జనకునాశ్రమమునకు నోజనని యింక.
దారులం జూచుచున్నాఁ డతండు నీదురాకకై కర్షకుండు వర్షమునుబోలె."
ఆ॥ అనుడు "నెంతవఱకు హాటకేశ్వరదేవ దర్శనంబు నాకుఁ దనయ! కాదొ
యంతవఱకుఁగూడ నరుదేర నాదేవుదరిసెనంబొనర్చి యరుగుదెంతు" ౬౪౬
కం॥ అనుడు శతానందుం "డోజననీ! యిది గట్టియైన జనకుసకాశం
బున కేనును నీతోడన చనియెదనని శంభులింగసంస్థాపకుఁడై ౬౪౭
శా॥ ముప్పూఁటల్పుష్పచందనాదికములం బూజించు చాలింగమున్
బప్పుం బువ్వయుఁ బాలు నెయ్యి పెరుగు న్నైవేద్యముల్పెట్టుకొం

చుప్పుం గారము లేని యోగిరము సూర్యుండేగుపైఁ దానుదిం
చిప్పాటుం దపముండె నాతఁడును నెంతేఁగాల మోయేలికా! ౬౪౮

శా॥ వేదోక్తంబగుసూక్తము ల్చదువు చన్విప్రోత్తముం డెంతయో
యాదేవున్ భజియించెఁగాని యెటులున్ వార్షంపషం డాతఁడా
మీఁదన్ గౌతముఁ డెంతో కాలమునకుం బ్రేమాస్పదుండౌ సుతున్
దా దర్శింపఁగఁబోయి యందు నిజమాతంగూడి యుగ్రంబుగన్ ౬౪౯

కం॥ తపమున్న కొడుకుఁగని మొద లపరిమితంబైన హర్షమందియు మగుడన్
నృప మానవసహజంబగు నపథమునఁ బ్రవిష్టుఁడగుచు నాత్మగతమునన్ ౬౫౦

ఉ॥ "కష్టముకష్ట మార! యధికంబు తపంబు చరించుకొంచు పై
పుష్టినిబాసె నాదు వరపుత్రుఁ, డెటుల్గానిపోదు నింటికిన్?
నష్టనిజానవాభయగు నాసహధర్మిణి దర్భకజ్ఞనాఁ
జేష్టలుదక్కియున్న యది చేయఁగఁదగ్గదియొద్ది నాకిఁకన్? ౬౫౧

మ॥ అని చింతించి "తపంబు చాలు నిఁక లెండా, యింటికింబోద" మం
చని వాక్రుచ్చుడుఁ దత్తనూభవుఁడు "తాతా! యీపనిన్ మాన్పఁగన్
జననింగూర్చి యనేకధా నుడివితిఁ. దద్ధాతుకేశుం గనుం
గొనకే రాదఁట. యామెవచ్చుపటి కేరున్ రాను పో మ్మింటికిన్. ౬౫౨

ఉ॥ ఈయది నాదునిర్ణయ. మిఁకేయది యుక్తమటంచుఁదోఁచునీ
కాయది యాచరింపుము మహామహా!" నావుడు గౌతముండను "తం
డ్రీ! యిది నీదునిశ్చయమయేనియుఁ జూపెద హాటకేశ్వరున్
నీయమకుం దపోమహిమ నే"నని చెప్పి యనంతరంబునన్ ౬౫౩

సీ॥ ఆఱవ కాలమం దారగించుటకుఁగా బ్రతమూనె మును నూఱువత్సరములు.
ఒకనాఁడుమాని వేఱొకనాఁడు 'కుడువంగ సాహసించెను నూఱుసమలు పిదప.
మూన్నాళ్ళకొకసారి భుజియింపదొరకొనె నంత నింకొక నూఱుహాయనములు
ఫలభక్షణముతోన నిలిపె శరీరంబు నటుపైని మతిమొక్కయబ్దశతము.
నీళ్ళుత్రాఁగియుండె నిష్ఠమై నూఱేండ్లు. గాలితినియె తుదకు గడవెఁ గాల.
మవ్విధమున వేయియబ్దము లపముండె గౌతమర్షి గూడఁ గాశ్యపీశ! ౬౫౪

చం॥ అపుడు భువిం బగుల్చుకొని యర్కసమద్యుతి సర్వలక్షణం
బు పయికివచ్చె లింగ- మదెమూర్తమునన్ భగవానుఁడైన ఖం
డపరశువుం దవీయనయనంబులకుం దగ గోచరించి స
త్కృపమెయి దాపుఁబోయి తనకేలునఁ గేలు గ్రహించి యిట్లనున్- ౬౫౫

ఉ॥ "గౌతమ! నీవ్రతంబునను గల్గెఁ బ్రమోదము- హాటకేశ్వర
ఖ్యాతము మామకీనమును నై మను నేత దనాదిలింగము

ద్యోతిత నాగలోకమునసుండి మహీస్థలి కేగుదెంచె నీ
చేతఁ జరింపఁగాఁబడెడి శ్రేష్ఠతపంబు కతంబున న్మునీ ! ౬౫౬

చం॥ ఎదియుదిఁగోరి నీవు సుతుఁ డింతి తపంబు చరించుచుంటిరో
యది లభియించె నీదుసతి యర్హ్యదియెన్మిది క్షేత్రరాజముల్
వదలకసంచరించుటను వచ్చినయట్టిఫలంబు గాంచుఁగా
కిదియునుగాక వేఱయొక డీవును గోరు వరం బొసంగెదన్ ." ౬౫౭

చం॥ అనియిటుపల్క గౌతమమహాముని " దేవ ! రసాతలంబునన్
మను నెడ హాటకేశు నొకమాఱు గనుంగొనఁ గల్గుపుణ్యమే
జనముల కీస్థలంబునను జక్కఁగఁ గన్గొనఁ గల్గఁజేయు మిం
కను గర మెక్కుడై యొలయఁగావలయున్ ఫల మేతదర్చనన్ . ౬౫౮

తే॥ చైత్రశుద్ధచతుర్దశి సరిగవచ్చి యెక్కుడగుభక్తి నీ హాటకేశలింగ
మునకుఁ బూజన మొనరించు మనుజులెల్ల రయగవలయును త్రిదశాలయమున కెలమి

తే॥ నాదుసతిచేత సుతుచేత నవ్యముగఁ బ్రతిష్ఠితములౌ లింగము లిష్టతోడ
నదెదినంబునఁ బూజించునట్టిప్రజయుఁ గలుషములనుండి తొలఁగఁగవలయు గిరిశ !"

క॥ అని కోరుకొనుడు " నగుఁగాకని యాఖండేందుమౌళి యంతర్ధానం
బునుజెందె నాఁటఁగోలెను జనులకుఁ దద్దర్శనమున సమసె నఘంబుల్ . ౬౬౧

క॥ నరులు శతానందేశ్వరు మతియు నహల్యేశ్వరుం గ్రమంబుగఁ బూజిం
చి రహిం ద్రిదివాలయమున కరిగిరి పరసతులఁగూడినట్టియగూడన్ . ౬౬౨

తే॥ అంతలో స్వర్గమంతయు వ్యాప్తమయ్యెఁ గలుషతరమగు మానవగణముచేత
నిఁకను నీవెంతయనిన నీవెంతయనుచు నరదు సేయకయుండి రామరల నరులు

సీ॥ క్రతుకర్మ మొనరింపఁ గడఁగనే యొకఁడేని తల్లింగదర్శనతత్పరతను
సువ్రతంబొనరింపఁ జూచెనే యొకఁడేని లింగత్రయిం గాంగలించుకొనుచు
దానంబుసలుపంగఁ దలఁచెనే యొకఁడేని యాలింగముల మూఁటి యర్చవిడిచి
తీర్థసేవయొనర్పఁ దిరిగెనే యొకఁడేని యాహాటకేశంబు వదలకరిగి
యట్లు లింగదర్శనాదికంబులచేత స్వర్గమాక్రమించి జనచయంబు
స్పర్థ పేరు సురలు భయపడి వ్యథతోడ నింద్రునొద్ద కేగి యిట్టులనిరి ౬౬౪

శా॥ " భూలోకంబున సర్వధర్మములునుం బోకాడెఁ బాకారి ! దు
శ్శీలంబయ్యెను వచ్చి యిచ్చటికి సుశ్రీయందు మాతోడనే
పోలంజూచెడిఁ బూరుషాళి సకలంబున్ గర్వసంయుక్తమై
క్రాలుం జాలఁగ హాటకేశ్వరమునాఁగన్ క్షేత్ర మెక్కుం డటన్ . ౬౬౫

ఉ॥ అం దల గౌతమర్షియుఁ దదంగనయైన యహల్యయున్ శతా
నందుఁడునాఁగఁబిల్వఁబడు నందనుఁడుం దపమూండి పెద్దప్రా

ద్దండఱు నన్నిలింగముల హాయన స్థాపనచేసినారు- త
త్సుందరలింగపూజనము చూ కత మిందులకుం బురందరా! ౬౬౬

కం॥ గౌతముఁ డీతీరునఁ దనుఁ బ్రీతుంగావింపఁ దపము సెల్లిన మఱియున్
శాతాళంబుననుండియు నేతెంచినవాఁడు హాటకేశ్వరుఁ డటకున్ ౬౬౭

మత్తకోకిల॥ తత్ప్రభావముచేత నేర్పడె ధాత్రి నీవ్యవహార. మీ
పత్ప్రయోజనమేనిలేదిఁక శ్రాద్ధదేవున కారయన్-
దత్ప్రసిద్ధములైన నారకతండ ముత్తదియయ్యె- నే
తత్ప్రకార మెఱింగి చేయుము దానినాఁగెడి చైదమున్- ౬౬౮

ఆ॥ యజ్ఞవిధులు మగుడ నవనీతలంబున సాఁగవలయు దేవతాగణేశ!
వానివలనితృప్తి వేనను గలుగదు మనకు నెంతమాత్ర"మనుడు నతఁడు ౬౬౯

కం॥ శామా ద్యంతశ్శ్రుతుస్తోమంబును బిలిచి "మీరు తొందరగం ద
ద్భూమిపయికి దిగి యందఱు సామర్థ్యముకొలఁది నేనుశాసించువిధిన్- ౬౭౦

ఆ॥ గౌతమేశ్వరునకు ఘన శతానందేశ్వరునకు నల్లె మఱియు ననఘుఁడౌచు
నచటనుండియున్న యహ్యాహల్యేశ్వరునకును నికను బూజనంబు లెలమి ౬౭౧

చం॥ జరుపకయుండ మానవుల స్వాంతములన్ మఱలింపుఁ"డన్న నా
హరిహరయాశాసనంబు తలయందునఁదాలిచి వారు గౌతమే
శ్వరముఖదేవతాత్రితయభక్తమనంబులఁ జొచ్చి యాజనుల్
జరిపెడిపూజ లాఁగి, రరిషట్కముపూనినఁ గానిదేది"నాన్ ౬౭౨

— సిద్ధసేనుఁడు రాజ్యభ్రష్టుఁడై చింతించుట. —

ఉత్సాహము॥ "ఏమి క్షేత్ర మేమి క్షేత్ర మెన్న హాటకేశ్వరం
బో మునీంద్ర! తృప్తిగా దహో యహో! వినన్ వినన్-
నా మనోరథంబుదీర నష్టకల్మషుఁడను గాఁ
బ్రేమ శంఖతీర్థమహిమ విస్తరించిచెప్పుమిఁకన్" ౬౭౩

కం॥ అనియాన త్తన్నృపాలుఁడు వినయంబున నడుగుటయును విశ్వామిత్రుం
డను. "వినుమా శంఖతీర్థమ్మనకుం గతమగు నల్లొక్క మునుపటిగాథన్. ౬౭౪

శా॥ ఆనర్తంబున కీవు ప్రస్తుతమునం దైనట్లె యన్యుండు మున్
దా నాథుండయి కొంతకాల మవనిం బాలించి యామీఁద నెం
తో నింద్యంబగు కుష్ఠరోగమున నే రోలిం గృశించెన్ ధరా
జానీ! యాతఁడు-పెక్కు-తేల-పలుకష్టంబుల్పడెంబో తుదన్- ౬౭౫

సీ॥ తనుఁజూచి భూజను ల్దవుదవ్వులం బోవఁ బెద్దవ్యాధికిఁ బీటఁ బెట్టినాఁడు,
కాలుసేతులు కార్యకారులు కానట్టు లూఁకిపోయినవ్రేళ్ళ నుండినాఁడు,
పడెడివో వడి లేవఁబట్టుటకై నను గొడుకులు లేకుండఁ గుందినాఁడు
పరరాజులరుదెంచి పురమాక్రమింపంగ వాయంచు గడగడలాడినాఁడు,
రణము సేయలేక రాజ్యంబు గోల్పోయి పాటి శైవలాద్రి దూఁటినాఁడు,
అచటఁగూడ ననుదినాగతప్రతిరోధిబాధ్యమానుఁడగుచుఁ బనవినాఁడు, ౬౭౬
చం॥ అతఁడపు డాంద్రఁగూడ నటు నాటవికు ల్హరియించుచున్కికిన్
మతి నెదికార్యమంచుఁ బలుమాఱులు చింతిలి నారదుండు స్వ
స్మృతిస్మృతిగోచరింప మెలమెల్లగఁ దా హరివాసరంబునం
దతనిగుఱించియే గ, నపు డమ్మునివర్యుఁడు తీర్థయాత్రలన్ ౬౭౭
ఉ॥ చేయుచు విష్ణుమందిరము చెంతకు రాఁ దిలకించి యాతనిన్
డాయఁగఁబోయి మెల్ల నచటం గడుదీనతఁ గూరుచుండి కై
దోయి మొగిడ్చి యిట్టులను "మద్విషదనీకతిరస్కృతుండనై
యీయచలంబుఁ జేరితి, నిఁకేమని చెప్పుదు సంయమీశ్వరా! ౬౭౮
సీ॥ అస్మదీయములైన హాస్త్యశ్వరథములే యిపు డాటవికులా తా మెక్కి తిరుగు,
టస్మదీయహిరణ్మయామూల్యభూషలే చెంచుతలిపులు కై సేసికొనుట,
యస్మదార్జితమైన యర్థంబె ప్రస్తుతం బనుభూయమాన మంత్రాళిచేత,
నస్మదుద్వాహితలౌ స్త్రీలె యీనాఁడు దాసీలు తురకల తలియుబోండ్ల,
కరిన్నృపాలుర రాజ్యంబు నాక్రమించు చపహరింపంగ మిగిలిన యాయొకింత
వైభవముగూడ జడనారికలతిఁ జేఁడ కైవసంబయ్యె వల్లడికాండ్ర కిటుల. ౬౭౯
ఉ॥ ఇట్టివిపత్పరంపరల కే గుఱియౌటకుఁ బూర్వజన్మమం
దెట్టియఘంబు సేసితినొ యీవు వచింపు మహానుభావ!" నా
నట్టినిమీలితాత్ముఁడయి ధ్యానమొనర్చి చిరంబు దివ్యమై
నట్టికనుంగవన్ సకల మాత్మ నెఱింగి మునీంద్రుఁ డిట్లనున్. ౬౮౦
సీ॥ సకలశాస్త్రంబులుం జదివినాఁడవుగాని నా వేదియెఱుఁగని కాఁబుదున్న,
వధ్వరంబులు పెక్కు లాచరించితి గాని సంఘసంస్కరణ ముల్లాలపఁగడఁగ-
వనయంబు దానంబు లొనరించితివి కాని బెదరించి పంపవు బిచ్చగాండ్రఁ
బుడమివేల్పుల భక్తిఁ బూజించితివి కాని దూఱియుండవె వేవో కాఱులఱచి-
యట్లు సిద్ధపన్నగాహ్వయపురమునం జంద్రవంశ్యరాజచంద్రుఁడవయి
యించుకంతపాపమేన్ జేసియెఱుఁగవు పూర్వభవమునందు భూప! నీవు" ౬౮౧

చం॥ అనవుడు భూమిపాలుఁ "డటులైనను నీజననంబునందు నా
యొనరిచియున్న యట్టియఘ మొక్కటియుం గనుపట్ట దేలయి
ట్లొనరెను రాజ్యవిప్లవ మహో ముని! యిప్పుడె యుంగనయ్యెఁబో
ధనరహితుండు లోకమునఁ దా మను టెంతయు వ్యర్థమం చెదన్. ౬౮౨

సీ॥ ధనహీనుఁడై నయాతండు జీవించియు మృతుఁడపో యవ్వాని నెవ్వఁడడుగు?
రాజునుగోల్పోవు రాష్ట్రి మున్నదియయ్యె లేనిదే యొకఁడొందు దాన సుఖము?
నశ్రోత్రియునకిచ్చునది యీయనియదయా నెవనిచే నయ్యది యెన్నఁబడును?
దక్షిణాహీనమై ధరనైన యజ్ఞంబు కానిదే యట వేనికాను దృప్తి?
ధనవిహీనునిచుట్టంబ త న్నదేని యడుగునను భీతిఁ బెట్టును బెడ మొగంబు
వెనుక నాచేత సంతృప్తి పెట్టఁబడియుఁ గాంచినన్నిప్డ దవ్వోగు ఘనులభంగి ౬౮౩

తే॥ ఉత్తమాన్వయసంభూతు యోగ్యుడైన విత్తహీనుని స్వజనంబు విడిచిపోవు
సుందర రసాలమైనను శుష్కవృక్షమును బులుంగులు విడనాడి చనువిధమున ౬౮౪

కం॥ తనకార్యంబునుగూరిచి ధనహీనుఁడు ధనికునిల్లు తాఁ జొచ్చెడిచోఁ
గని చీదఱపడుఁగానీ మనసిచ్చి రవంతయేని మాటాడఁడహో! ౬౮౫

కం॥ ఎంచఁదగులోభియైనను సంచితధనుఁడయ్యెనేని చని వానినె యా
చించుచునుందురు మనుజులు కొంచెమొ గొప్పయొ యొసంగఁ గొనునూహ మెయిన్

శా॥ "నాకుం దొల్లి టిచుట్టమీవు వెనుకన్ నాతండ్రి నీతండ్రి య
స్తోకస్నేహము గల్గి వర్తిలిరి యిచ్చో నేలా కో నాపయిన్
నీకే లేదది" యంచు విత్తయుతుసాన్నిధ్యంబునం జేరి యే
మో కోలాహల మాచరింత్రు ద్విజులయ్యున్ లోకు లర్థాశతోన్ ౬౮౬

కం॥ దారిద్ర్యసహితుఁ డెవ్వఁడు తా రాజ్యం బెవఁడు సేయుఁ దన్మనుజుల వ్రా
న్నీరజములకుఁ బ్రకోపం బారూఢిగ నగుచునుండు నమరమునీంద్రా! ౬౮౭

ఆ॥ అధనుఁడయ్యె నెవ్వఁ డడియాసపడుచుండు నెవఁడు కుపితుఁడగు ననీశుఁడయ్యె
నా విచారశూన్యులగువార లిరువురే కాయశోషఁ జేయు కటకములు. ౬౮౮

కం॥ ధనలుబ్ధు లర్థరాత్రము కనుకని సేవింత్రు వల్లకాటును గూడన్
జనయిత నువదలియేనియు ననయము బహుదూరమునకు నరుగుదు రకటా! ౬౯౦

చం॥ ధనికుఁడు మూర్ఖుఁడయ్యె నగు దండిమనీషి మనీషియయ్యె ని
ర్ధనపురుషుండు మూర్ఖుఁడగుఁ దద్ధనవంతుకులంబు నీచమ
య్యును ఘనమౌఁ గులీనుఁడయియుం గులహీనుఁడగున్ దరిద్రుఁడీ
ధనము ప్రభావ మేమనదు దానులఁ జేసెడి నెంతవారలన్. ౬౯౧

—♦ లిఖితుఁడు శంఖుని చేతులు తెగఁగొట్టుట. ♦—

చం॥ అనవిని నారదుండు కరుణాళుతఁ బెద్దయుఁ బ్రొద్దు ధ్యానముల్
బొనరిచి సాదరంబుగను "భూధవ! నీకు విశుద్ధియావిధం
బును నిజరాజ్యమున్ మగుడఁ బొందువిధంబును గూడఁ జెప్పెదన్.
వినుమిల హాటకేశమున విశ్రుతమా నొకక్షేత్ర ముండెడిన్. ౧౯౨

తే॥ మూఁడుజగములవారికిం బూజ్యమైన తన్మహాక్షేత్రమునను దీర్థంబు నొకటి
యఖిలపాపవినాశకంబగుచునుండు. శంఖతీర్థంబటందురు జనులు దాని. ౧౯౩

తే॥ అచట వైశాఖమాసమం దాదివారయుక్తశుక్లాష్టమిని భాస్కరోదయమున
స్నానమొనరించుమనుజుండు సకలకష్టములను దొలఁగి యినద్యుతిగలిగి యొప్పు.

తే॥ అన్నిటం దుర్లభంబైన యద్యదిష్ట మభిలషించునొ నిస్సంశయముగ దాని
నపుడ పడయును శంఖేశ్వరాభిధానతత్తటస్థితశివలింగదర్శనమున. ౧౯౫

ఆ॥ ఇంతదవ్వువచ్చి తీవు స్వదేశస్థశంఖతీర్థవిధమె సరిగవినవె?
శంఖతీర్థవిధము శంఖేశ్వరునివిధ మెఱుకపఱతువినుము మహేశ! నీకు. ౧౯౬

ఉ॥ ఉండిరి శంఖుఁడున్ లిఖితుఁ డుర్విని ముక్కొకతల్లిబిడ్డ లొ
ద్దండులు వేదశాస్త్రముల. ధార్మికవరేంద్రులు. వార్ధిభత్తులై
దండిగ నాశ్రమంబులను దోదవులన్ రచియించి యప్పుడ
ష్టాంగయోగ చూచుకొంచుఁగర మాగ్రతపంబు చరించి రోప్రభూ! ౧౯౭

ఉ॥ ఆమునిజంటలో లిఖితుఁ డగ్రజుఁ డాతనిఁ జూచిరా మదిన్
బ్రేమజనింపశంఖునకుఁ బ్రీతి నొకానొకనాఁడు మెల్లఁద
ద్ధామమునొద్దకుంజని యతం డటలేమిని బ్రొద్దుపోక కా
రామవిహారమున్సలుపు చందలి పక్వఫలంబులం గనెన్. ౧౯౮

క॥ కని యగ్రజు నెడలం గలచనువున నొకకొన్ని ద్రెంపుసమయంబునఁ దా
జను దెంచి లిఖితుఁడు చటికిఁ దను నడుగ కె ద్రెంపినట్టిఫలమ్ములని మీఁదన్. ౧౯౯

చం॥ అలిగి "దురాత్మ! యేమిపని రాయిది? పెంచుచుఁ బెద్దఁ జేయు నా
ఫలములఁ గొన్నవాఁడవు తపఃకృశయమానటు. భూమిదేవతా
కులమునఁ బుట్టి చౌర్యమునకుం దలపడ్డవిధంబుఁ జూచి పె
ద్దలు నిను నిందసేయు దురితంబు గడించితివీవు" నావుడున్. ౨౦౦

ఆ॥ "ఏకగర్భజాతులమిరువుర, మదియునుంగాక జ్యేష్ఠుఁడవును నాకు నీవు
పృథివి నెందువిన్నఁ "బితృసమో జ్యేష్ఠ" యన్ శ్రుతి ప్రసిద్ధయగుచు శ్రుతులఁబడెడి

ఆ॥ కానఁ బిత్ర్యధనమున నూనున కధికార ముండియుండదొకో పండితేంద్ర!
చౌర్యమిదియటంచుఁ జాలఁ గఠోరోక్తులాడుచున్న వాఁడ” వనుడు నతఁడు.

చం॥ ఇరువురఁజీలిపోక యొకయింటన యుండినయప్డు తండ్రిసొ
మ్మరయక తీయవచ్చుఁగొడు. కందున దోషము రాదు కాని యొ
వ్వరిగృహమందువారు స్థిరవాసము సేయుచు వేఱుపోయియుం
మరలఁ దదీయవిత్త మణుమాత్రముగొన్నను జౌర్యమయ్యెడిన్. 203

తే॥ కొడుకుసొత్తు విభక్తుఁడై కూడఁ దండ్రి కొనునుగాకది యొక దొంగతనముగాదు
మనువు దీనికిఁ జెప్పెఁ బ్రమాణముగను శ్లోక మొక్కటి. యద్దానిఁ జూచుకొనుము.

శ్లో॥ త్రయఏవాధనాః ప్రోక్తా భార్యా దాస స్తథా సుతః
యత్తే సమధిగచ్ఛంతి. యస్యతే తస్య తద్ధనం. ” ౨౦౪

చం॥ అనవుడు శంఖుఁ “ డయ్యది మహా త్రకచౌర్యమ యయ్యెనేని నా
యొనరిచియున్న యట్టి యాలఘుఘ్రాగతపంబు నశింపకుండఁగన్
నను మును శిక్షితుంజలుపు ” నా లిఖితుండు దయాన పేర్కొఁడై
యనుజు భుజద్వయిన్ నఱకె నక్కట! స్వచ్ఛత గాన్చి వేటునన్. ౨౦౬

ఆ॥ అహహా! యాబ్రాహ్మణుఁడు ఛిన్నహ స్తయుగళుఁడై వ్యధంపడుచుంగాడ నదినిజాగ్ర
జుని ప్రసాదంబుగా మదిం జూచెఁగాని యన్యథాయెంచఁ డెంతసహాన మొ కనుమ.

కం॥ అంతట సకలేష్టదమని యెంతయు భావించి హాటకేశ్వరమునకున్
జింతిలక పోయి యటనొక కాంతిసరః ప్రాంతమందుఁ గడునిష్ఠ మెయిన్.

సీ॥ వర్షఋవునఁ బెడ్డపర్జ౦బులందుండి శతరుద్రములఁజాల జపమొనర్చెఁ.
జలికాలమున శీతజలములనిలుచుండి సామరుద్రముల వ్యాప్తములఁజలిపె.
నలఘుగ్రీష్మమునఁ బంచాగ్ని మధ్యస్థుఁడై భవరుద్రములలెస్సఁ బఠనసేసె.
వర్షకాలమునఁ బసాపమునుచుం బ్రీతిఁ బ్రాణరుద్రముల స్తోత్రంబుసలిపె.
నొగిని స్కాందనూ క్తయుత నీలరుద్రపారాయణంబుమిగులనాచరించెఁ
దాననిలిపినట్టి స్థాణుభాస్కరవిగ్రహములయెదుటఁజేరి యాద్విజుండు. ౨౦౮

ఆ॥ అంత వేయియేండ్ల కాదిత్యముఖరాష్టమూ ర్తియైనయట్టి మూఁడుకనుల
సామి దర్శనంబొసంగి “ శంఖా! నీదుతపము నన్నుఁ జాలఁ దనియఁజేసె. ౨౧౦

చం॥ ఎదివదిఁగోరి యీతపము నీవు చరించుచునుంటొ దాని ని
చ్చెదఁజెపు”మన్న నాద్విజుఁడు చేతులుమోడ్చి “ మహేశ! నీవు స
మ్మదమునుబొంది యిష్టవరమున్ దయసేయఁదలంచెదేని నా
కరితనులోటుగాక మునుపుంసినభంగి మదీయహస్తముల్. ౨౧౧

శా॥ శాపై నక్కుటికంబుఁజూపుచును గంగాజాట! యీలింగమం
దేప్రొద్దుఁ రవి సంక్రమించినను మింకేత జ్జలాధారముఁ
నావేగం బ్రథితంబొనర్చి యొగి దీనన్ స్నానశాలావారి దు
ప్ప్రాపార్ఘంబును బెద్దఁజేసి యిడు చాచంద్రార్క మిందుంచు" నాన్. ౨౧౨

మ॥ "ఇది వైశాఖసితాష్టమీదినము. వన్నీవాఁడు దర్శించితీ.
వదియే హేతువుగాఁగ నేతదురులింగాకారముంజొచ్చి యుం
డెద నీయొక్కదినంబు. వచ్చి యెవఁడేనిన్ భానువారాన్వితై
తదహోవన్నునఁ దావకీనఘనతీర్థంబందు నుస్నాతుఁడై ౨౧౩

తే॥ త్వత్ప్రతిష్ఠితమన్మూర్తి తద్భక్తితోడఁ బూజింపఁగలిగినఁ దోడుతోడ
వాఁడు కుష్ఠాదిగదముల వీడి నాకు లోకమొందును. వలదిందు నీకుశంక. ౨౧౪

కం॥ మఱియొకనాఁడేనియు నీకరణిని ద్వత్తీర్థజలవగాహ మదర్చా
పరిచర్యల జరిపినవరు లెఱుఁగక చేసినయఘంబు లెల్ల నశించున్. ౨౧౫

శా॥ ఆమాడ్కిం దెగఁగొట్టఁబడ్డ ధవదీయంబైన క్రైదోయియున్
దా మత్రోక్తసమస్తలక్షణయుతైకదోర్యుగనుస్నాతవా
చో మున్నున్నటులుండు వెండి. యిప్పుడే చూపింతు. నిందాడియా
నామూర్తిన్ విధిచోదితంబుగ వెసన్ క్ష్మాపాల! పూజింపుమా. ౨౧౬

శా॥ ఈవైశాఖసితాష్టమీదినమునం దిందాడి మన్మూర్తి సం
సేవింపన్ వికలాంగులైన యొరులున్ శీఘ్రంబుగన్ముక్తి గం
ద్రో విప్రా!" యని యష్టమూర్తి నిజభద్యోతస్ఫురన్మూర్తిచేఁ
దా వాక్రుచ్చి యదృశ్యుఁడౌటయును శాతం దప్పు శుద్ధాత్ముతన్. ౨౧౭

మ॥ అభిషేకం బొనరించి యాసరసిలో నాదిత్యు నర్చించియున్
శుభమౌఁగాకని తన్నుఁదాను గలయంజూడన్ యథాపూర్వమౌ
ద్విభుజంబు ల్కనుపట్టె దేహమునఁ బృథ్వీపాల! యమ్మేదినీ
బుభుఁ డబ్రంపడి నాఁటఁగోలెఁ దప మందే చేసి ముక్తింగనెన్. ౨౧౮

కం॥ కావున నీవును భూవర! యా వైశాఖీయమగు సితాష్టమిదినమం
దావిధముననే స్నానము గావించి యజింపు ముష్ణకరవిగ్రహమున్. ౨౧౯

కం॥ ఎవఁడియ్యది ప్రతిదినమును రవిమందఱఁగూరుచుండి రహిఁ బఠియించున్
శ్రవణింపఁ దదన్వయసంభవులుం గుష్ఠంబుబాతిఁ బడ రొక్కపుడున్." ౨౨౦

—♦ తాంబూలప్రభావము. ♦—

మ॥ అని దేవర్షి వచించుడున్ విని నృపుండౌ సిద్ధసేనుండు త
ద్ఘనవైశాఖసితాష్టమీతిథియు మార్గాండీయవారమ్ముగా

డను రాఁ గల్యమునంద పోయి కడువేడ్కన్ శంఖతీర్థంబులో
మునుకన్ వైచి యివార్చనంబు సెలిపంబో యెట్లొ కష్టంబుగన్. ౨౨౧

ఆ॥ అంతఁ దత్క్షణంబ యపగతకుష్ఠుఁడై దివ్యదేహుఁడగుచుఁ దేజరిలుచు
ధరణిపాల! యతఁడు పరమసంతోషంబు వడసె. నంతకన్న భాగ్యమున్నె.

తే॥ అవలఁ దాంబూలచర్వణప్రాప్తమైనకొలఁదిఁ బాచితమొనరించుకొని యతండు
స్వపితృపైతామహంబగు సకలరాజ్య మాక్రమించుచు శ్రీమంతుఁడై చెలంగె.

ఆ॥ నాగవల్లిపైనె నలిగియో చినిఁగియో చూర్ణమయియొ యున్న పర్ణములను
భక్షణంబు సేఁత పాపంబుగావున దానిఁగూర్చి పాచితంబు వలయు ౨౨౪

ఆ॥ శంఖతీర్థరాజసంబంధమై నట్టి దీని నిటు వినిచినాను సరిగ
నిఁకను నేమివినుట కిష్టంబుగలదొ వచింపవయ్య. చెప్ప సిద్ధమంటి." ౨౨౫

వ॥ అనివక్కాణించుటయు నానర్తనృపాలుండు. ౨౨౬

ఉత్సాహము.—“ చూర్ణపర్ణభక్షణమున క్షోణిసాధునింట వి
స్తీర్ణమైయెసంగులక్ష్మి చెదరిపోయెననుట యా
కర్ణనంబు సేయ నయ్యెఁ గరమువింత. యెటులిఁకన్
నిర్ణయించెఁబాచితంబు ? నీవనుడువు మద్దియున్. ” ౨౨౭

వ॥ అనియడుగుటయు విశ్వామిత్రుండిట్లనియె. ౨౨౮

చం॥ “ తములపుటాకు పావనము. ధర్మదమున్ విధితోడ దాని న
క్తమునఁ బ్రవేశపెట్టనగుఁ దప్పిన దోషము. గావునం బ్రయ
త్నమునను నంతొ యింతొ మును దానముసేసి యనంతరంబునన్
దములము సేయుటొప్పును సనాతనపద్ధతి నుండువారికిన్. ” ౨౨౯

వ॥ అనియిట్లు నొడువుటయు వెండియు నమ్మహీవల్లభుండు. ౨౩౦

కం॥ “ తాంబూలి యేప్రకారమునం బుట్టెను ? దాని చర్వణంబు నశాస్త్రీ
యంబుగఁ జేసెనేని దోషం బెటులఘటిల్లుఁ. జెపుము సంయమివర్యా ! ”

వ॥ అనఁప్రశ్నించుటయు మఱియువిశ్వామిత్రుం డిట్లనియె. ౨౩౨

తే॥ “ ప్రశ్నభారంబునిడితి నాపైని గాని యుత్తరంబిత్తుఁ గౌతుకంబున్న నీకుఁ
జూర్ణదళభక్షణంబునఁ బూర్ణదోష మేలప్రాప్తించునదియును నోలి వినుము.

చం॥ అమృతముఁగూర్చి పూర్వము సురాసుర లబ్ధి మథించి. రద్దు క
వ్యముగనొనర్చి మందరము వాసుకి యోక్త్రముగానుఁజేసి పు
చ్ఛము నసురల్ ముఖంబు బలి చక్కఁగఁబట్టిరి. విష్ణువాజ్ఞచేఁ
గమఠము మోయనొప్పగా నెఁ గష్టమునోర్చి కవ్వపుంపులన్. ౨౩౪

క॥ తిరిగొండ యంత బలిమిని గిరగిరఁ ద్రిప్పంగఁబడుడు క్షీరసముద్రాం
తరమునఁ బ్రభవించెను మొద లుత్తరరత్నములు మూఁ డహోత్తమ. మఱియున్.

సీ॥ అగ్గలంబును నల్లనైనబట్టలతోడ దడ్డమైన యదెవన్నె యొడలితోడఁ
బల్లకీబొంగుఁ బోల్పఁగఁదగు ముకుతోడఁ గడుఁ బెద్దదగు తలకాయతోడఁ
బోలుగజ్జనుబోలు పొడవైన మెడతోడ గుట్టువెక్కెడి జానపొట్టతోడ
నటునిలయం తేసి యలఁతికన్నులతోడఁ గంచిచేటలవంటి కాళ్ళతోడఁ
గప్పుపండ్లతోడఁ గర మడగ్గలిగించు చొకఁడు నట్టిరూపె యొలసి ప్రేలఁ
గొడుకుఁగుజ్జుఁ బట్టుకొని మాలుబరువుననుండు వానిపెండ్ల ముట్టిపడిరి. ౨౩౬

క॥ తరుచుచుఁ దరుచుచు నుండిన గిరివరముఁ బరిత్యజించి గీర్వాణులు వా
శరు లంతకుమిక్కిలి యా వరరత్నములను గ్రహింపఁ బరువెత్తి రటన్. ౨౩౭

క॥ పరువెత్తి యచటనుండిన పరమవికారంపుబొడలి భార్యను భర్తన్
సరిగం గనుగొని వెనుకకు నరుదెంచిరి బిట్టు నవ్వ చన్యోన్యంబున్. ౨౩౮

క॥ పదపడి బలి సాంజలియయి యదితిజులకు మాకు ముఖ్యుఁడగు హేతువుచే
నెది మొదలు పుట్టు నయ్యది త్రిదశజ్యేష్ఠుండు పొందితీరఁగవలయున్. ౨౩౯

ఆ॥ తత్సమర్పణమునఁ దప్పక యీమంథనమున నిష్టసిద్ధి యామరుమనకుఁ.
గాన నయ్యజుండు కైకొనఁగాక యీమూఁడురత్నములనుగూడ" ననుడు.

సీ॥ బలిపల్కినది చాల బాగుగానున్నదం చురరీకరించె నాయుక్తి శౌరి.
బాగుబాగని పదింబదిగఁ బ్రశంసించె రూఢి బోశాశంకరుండు దాని
నింతకంటెని కేమ మేమియుండునటంచుఁ బురుహూతుఁడొట్టివేల్పులు పొగడిరి.
మాదొర యెంతయు మంచినోజనచేసెనని నిశ్చయించి వాకొనిరి యసురు.
లంతలోన బ్రహ్మ యనభిలాషుఁడయ్యు వారిమాటమీఁది గౌరవమున
రత్నములనుమూఁడు రమణమై గ్రహియించె. మరల నెల్ల రబ్ధి తరిచి రంత.

సీ॥ సుడియొక్క డొలయాడుఁ బొడమె వారుణి. బలి రహి దానిఁగొనె బలారాతియొసుఱ
నిఁకనొక్క యైరావత మేర్పడఁ గౌస్తుభం బుదయించె. హరి దాని నెద ధరించె.
మఱియొక్క యుదకభ్రమంబురా జాబిల్లి కలిగె. నాతని శూలి తలను జేర్చె.
వేఱొక్కటంబుట్టెఁ బారిజాతము. నందనమున వేల్పులు దాని నాటుకొనిరి.
వత్సయుత కామధేను వాపయిని బుట్టి చనియె గోలోకమునకు ద్వ్యాసరణిఁబట్టి
వైద్యరాజయినట్టి ధన్వంతరియును నమృతకలశంబు గైకొని యవలవెడలె. ౨౪౦

ఉ॥ అంతట నొక్కమాఱె సుర లాశను లీయది మాది మాది యం
చెంతయు గుంజులాడుచును మహీశ్వర! వైష్ణ్యుఁడు దేవతాళికిన్

గాంతసుధాకలశం డలువు క్రవ్యభుగాళికిఁ జేరఁజిక్కె. న
త్యంతము లుబ్ధులై తెరిచి రంబుధి యందుఁ గూడి వెంచియున్. ౨౪౩

చం॥ పదపడి శుభ్రవస్త్రయును పంకజహస్తయునై వెలుంగు శ్రీ
యుదయమునొంది తానచని యోగ్యుఁడటంచు హరిన్ వరించె. స
మ్మదమునఁ గ్రమ్మఱం దనవ మందుచు తేచెను గాలకూటము. మ
య్యాదిగని దేవదానవులు హోయని దూరముపాటి రేమసన్. ౨౪౪

ఆ॥ తీవ్రమైనదానిఁ దీవ్రపరాక్రముండగు కృశానురేతుఁ డందుకొనుచు
భక్షణంబుసేసెఁ బదపడి. యదె హేతు వతఁడు నీలకంఠుఁడై రహింప. ౨౪౫

ఉ॥ మందరవాసుకిప్రభృతి మంథనసాధనముల్ త్యజించి యు
ల్క్యం దదనంతరంబున విలాపరిపాల! సుధానిమిత్తమై
యందఱుఁ బోరొనర్చిరి సురాసురు లొండొరు. యోషిదాకృతిన్
బొంది యుపేంద్రుఁ డప్రసభుల మోహపయోనిధి ముంచె నాదటన్. ౨౪౬

ఉ॥ ఆవగలాడిముచ్చటల కగ్గలమున్ బలి మోసపోయి గో
త్రావర! పొందుసేసి యమృతంబునొసంగెను. దానిఁగొంచు నిం
ద్రావరజుండు స్వాకృతి రయంబుగ వేల్పులఁ జేరి "తృప్తిగన్
ద్రావుఁడు చావులేకమని దైత్యులగెల్తు" రటంచుఁ బల్కెడున్. ౨౪౭

తే॥ వారు మంచిదియని యటుం గూరుచుండి క్రోలి రమృతంబు నందఱుంగూడి పరుసఁ
బడసి యమరత్వముం దత్ప్రభావమునను వసురవీరులఁ బరిమార్చి రాలమందు.

ఉ॥ పానవిధిన్ విధుంతుదుఁడు బాగుగ దైవతవేషధారియై
తానును గూరుచుండి సుధ ద్రావఁగడంగుడు గుర్తుపట్టి రా
భానుఁడు చంద్రుఁ డయ్యసురుఁ. బద్మదళాక్షునకున్ వచించి. రా
ధీనిధి వానిశీర్షమును ద్రెంచె సుదర్శనచక్రధారలన్. ౨౪౮

కం॥ తలదెగఁగొట్టఁగఁబడియును నిల్వాలక యమరభావమెనసిన యామొ
క్కలుఁడగు రక్కసుఁ గనుఁగొని వలమురిదాల్పుఁడు సాంత్వవాక్యంబులచేన్.

కం॥ "వదలుము రాహూ! దైత్యులఁ. ద్రిదశులకున్ సమ్మతముగఁ దేజరిలుము. ని
న్నిది మొదలుగ గ్రహమండలిఁ బదిలముగం జేర్చి భక్తిఁ బ్రజ పూజించున్."

చం॥ అనిపచియింప వల్లెయని యాదితిసూనుల నుజ్జగించి యు
జ్జ్వల గ్రహమండలస్థుఁడయి లాభమె నష్టియొ చేసికొంచు భూ
జనుల సమర్చనంబులను జాలగ్రహించుచునుండె నాతఁడు. ద
య్యాలిమిషు లేంచతమున్ విజయమంది రమాంపతిమంధనంబునన్. ౨౫౧

తే॥ బ్రాఁగా మిగిలిన యమృతము సురలు సందనముఁ గొనిపోయి నాగరాజు
కట్టుకంబము మొదటను బెట్టుటయు నహర్నిశముల వర్షస్థానమైన దాని. ౨౫౩

ఉ॥ ప్రేటులఁ గమండలువు భిన్నముగా నట సంచరించెఁ దా
వాటు ప్రదీపయొక్క. డది వైశయు తద్గజబంధనంబునై
నీటుగఁ బ్రాఁకుచుం గరము నిప్పటిలం బొడగాంచి దేవతల్
గాటు సుగంధముం గలిగి ప్రాలుచునుండు తదీయపత్రముల్. ౨౫౪

తే॥ త్రెంపి భక్షింపఁగడఁగిరి. దేవవైద్యుఁడైన ధన్వంతరియు దాని నరసి సరిగ
నాగబంధోద్భవంబౌట నాగవల్లియన స్మరస్థానముగ నిది యుంచుఁ బలికె. ౨౫౫

తే॥ తములంబయ్యెడి విధమునఁ బ్రముఖంబులతోడ మతియు ఖాదిరపుం జూ
ర్ణముతోడఁగూడ సంయుక్తముఁజేసెనతం డదానిఁ గడుఁ జతురుండై ౨౫౬

ఆ॥ అంతఁ గొంతకాల మరుగుపై వాణికత్సరిక నామధేయధరణినాథుఁ
డింద్రుఁగూర్చి తపము నెంతయుఁగావింప మెచ్చి యుచటికపుడు వచ్చి యతఁడు

తే॥ "ఓయి ధరణీశ! నీచేయు నుగ్రతపమువలన మిక్కిలి సంతోష మొలసె నాకు.
నీదు మదిఁ గోరు కోరిక యేదొ చెప్పు మిచ్చిపోయెద" ననపుడు నెలమి వొంది ౨౫౭

కం॥ ఆ రాజన్యుం డిట్లను. "గోరాజా! మెచ్చి నాదు కోరిక యిడెదేన్
సారెకు నీలోకమునకు నే రా సువిమాన మొకటి యీఁగదవయ్యా." ౨౫౮

కం॥ అనియిట్లు వేఁడుకొనుటయు మనల ఖుఁగవేగమైన మహితవిమానం
బును గరుణ నొసఁగె నింద్రుఁడు. దినదిన మదియెక్కి యతఁడు త్రివమ్ముఁ గలిగెన్.

కం॥ చనుదెంచి త్రిదివమునకుం దను దర్శించి చనునపుడు దైవతవిభుఁడా
యనకుం దాంబూలంబిడి యనిపెనివాఁ డతనివిడి యక్కటికమునన్. ౨౬౧

ఆ॥ పరమహర్షమునను భక్షింప నద్దాని వృద్ధునకును గామవృద్ధియయ్యె.
నంత నింద్రునడిగి యవనికిం గొంపోయి నాటెఁ దనదుతోఁట నాగవల్లి. ౨౬౨

ఆ॥ అది క్రమక్రమముగ నఖిలదేశంబుల వ్యాప్తమగుడు దాని భక్షణమున
నఖిలజనులుగూడ నయిరి కామాత్ములు. యజనయాజనాదు లంతరించె. ౨౬౩

కం॥ అంతం గ్రతుభుక్పంక్తి చింతిలుచుం దమ్మి చూలి చెంతకుఁజని యా
వింత నివేదించిరి. యత్యాతురమున నే యతండు యజనార్థముగన్ ౨౬౪

తే॥ పుష్కరక్షేత్రమునకుఁదాఁ బోవుటయు దరిద్రదేవత కడుఁ దేవురింపుతోడ
నతనికడకేగి యభివాదమాచరించి యెంతయును వినయంబుతో నిట్టులనియె.

తే॥ "బ్రాహ్మణులయిండ్లలోనుండి పనవు మంటిఁ గాన ధనికులగృహములం గాఁపురంబు
సేయ నొక స్థానముఁ జూపవే. యుచటను దృష్టితోడ వసింతు నో దేవ! నేను"

క॥ అనియిటు వ్రాక్రుచ్చుటయును వనజాసనుఁ డాత్మఁ గొంతవడి ధ్యానంబున్
బొనరిచి దరిద్రదేవతఁ గనుగొని యోరాదాఱ్చకొనుచుఁ గడ కిట్లనియెన్. ౭౬౭

సీ॥ "నలుగురుఁవడినట్టి నాగవల్లిదళాలు స్థానంబులగు నీకు జడియకోయి.
పర్ణాగ్రములు నీకు భాగ్యకు నీకును విడుదులగును దుఃఖపడకుమోయి.
తొడిమలన్నియు నీకు కొడుకునకును నీకు నెలవులయ్యెను మదిం గలఁగకోయి.
రాత్రివేళల ఖాదిరంబగు పొడి మీకు ముగురకుం డెంకియౌ వగవకోయి.
యొరుపఱచినాఁడ నీనాలిగింటిని మీకుఁగా దరిద్ర! వీఁక నేగి
భాగ్యవద్గృహములు ప్రభువులగృహములుం జొచ్చి ఛిద్రములను జూచుకొనుము"

క॥ అనియాగతివచియించెను జననాథ! దరిద్రుఁగూర్చి చతురాస్యుఁడు. ది
ని గేఱుంగక యా భూపతి యొనరిచెఁ దాంబూల మవిధి నొగి సిరి తొలఁగెన్.

క॥ తాదృగ్విధతాంబూలాస్వాదనమునన్నైన దోసఁగు సకలంబును నా
భూదయితుఁడు పాచితమునఁ దాఁ దొలఁగంద్రోసికొనియె ధారుణినాథా!

ఆ॥ పర్వకాలమునను బండితబ్రాహ్మణుఁ బిలిచి యతని పాదములను గడిగి
కట్టఁ గప్ప రెండు పుట్టంబు లర్పించి యర్హ్యభంగిఁ బూజ లాచరించి ౭౭౧

ఆ॥ స్వర్ణపర్ణములను స్వచ్ఛమౌ ముత్తెంపుఁ జూర్ణమలఁది చాల శుభ్రమైన
రౌప్యఖాదిరమున రమ్యమై దూర్యపుం గ్రముకములను విడెముగట్టి దాని. ౭౭౨

శ్లో॥ యన్మయాభక్షితం పూర్వం వృంతం పత్రసముద్భవం
చూర్ణపత్రం తథైవాన్య ద్రాత్రౌ ఖాదిరమేవచ
తస్యపాపస్య శుద్ధ్యర్థం తాంబూలం ప్రతిగృహ్యతాం. ౭౭౩

క॥ అనుమంత్రంబున నవ్విప్రునకు సమర్పింపవలయు ముదమున. విప్రుం
డును వక్ష్యమాణమంత్రంబును నుడివి గ్రహింపవలయు భూవర! దానిన్. ౭౭౪

శ్లో॥ యజమానస్య తాప్థాయ సర్వపాపవిశుద్ధయే
అజ్ఞానాత్ జ్ఞానతోవాపి కుతాంబూలం ప్రభక్షితం ౭౭౪
భక్షయిష్యసి యచ్చాన్య త్కదాచిన్మే ప్రసాదనాత్
తస్యదోషో నతేభావీ మమవాక్యా దసంశయం. ౭౭౫

తే॥ ఈవిధంబునఁ దాంబూల మిచ్చెనేని చనుఁ గుతాంబూలభక్షణజనితదోష
మట్లుగావరించి నారదుఁ డవనిపతికిఁ బోచితంబును జేయించి పావె నఘము. ౭౭౬

—♦ సిద్ధసేనుఁడు నాగరబ్రాహ్మణుల సన్మానించుట. ♦—

ఆ॥ అట్లు నారదర్షి యాతని దారిద్ర్యమునకుఁ గుష్ఠరుజకు ముఖ్యమైన
కారణములఁ జెప్పి క్రమ్మఱ ధరణీశ! యొక్కనాఁడు నృపుని కిట్టులనియె. ౨౬౮

తే॥ "నీదు దారిద్ర్యమునకును నిష్ఠురంపుఁ గుష్ఠరుజకును మించిన ఘోరకార
ణమును దివ్యాక్షి గనుఁగొంటి మహినాథ! వినిచినాఁడను నీకు సవిస్తరముగ.

కం॥ ఇఁకనీకుఁ బూర్వఫలనం ప్రకటంబగు పరిభవంబు ప్రాప్తించుట కే
సుకృతము కారణమయ్యెనొ ప్రకటించెద నాఁకింపు పార్థివ వర్యా! ౨౬౯

కం॥ ఆనర్తరాజ్యమందున నీనికిఁ బట్టాభిషేకవిధి జరిగెడినో
యానరనాథుఁడు ప్రథమము తా నాగరసవిధమునకుఁ దరలెను భక్తిన్. ౨౭౦

కం॥ నీవు ప్రమాదవశంబున నావిధముగ జరుపవైతి. వదియునుగాకా
భూవిబుధుల కవమానము గావించితి యాచ్న సేయఁగాఁబడి కూడన్. ౨౭౧

తే॥ తండ్రితాతలనాఁటి యాధరణిసురుల శాసనంబులు త్రెంచి తీసుమెయిని
దాన మార్తురు నిన్నవమానపఱచి. రిమ్ముతచ్ఛాసనంబుల నీవు మరల" ౨౭౨

కం॥ అనియిటు వక్కాణించుచుఁ జనియాతఁడు శంఖతీర్థసవిధంబునకున్
మునిఁగియటు సమర్థ్యగమగు ఘననాగరభూమిదేవగణమును భక్తిన్. ౨౭౩

ఆ॥ పిలిచి కాళ్ళుగడిగి యలఘు శంఖాదిత్యునెదుటఁ జేరి నూటయిరువదాఱు
శాసనంబులిచ్చె. సమసెను దచ్ఛత్రుసంచయంబు తత్ప్రసాదమునను. ౨౭౪

కం॥ ఈశంఖతీర్థమహిమ మిలేశా! యంతయును నీకు నేఁ జెప్పితి నిం
కేశుభచరితము వినెదొ త్వదాశయ మెఱిఁగింపు" మనుచు నమ్ముని మఱియున్.

వ॥ బహువిధేతిహాసంబులు వచించె" నని వ్రాక్రుచ్చుటయు. ౨౭౫

ఆ॥ "హాటకేశ్వరమున నలరారునటువంటి పెక్కుతీర్థములను బ్రీతితోడ
నీముఖమున వింటి మే, మిఁక గాధేయతీర్థపుంమహత్త్వ తెలుపవయ్య" ౨౭౬

కం॥ అనియిటువ్రాక్రుచ్చుటయును మనమున నొకకొంతసే పుమాసహచరు నె
న్నాఁకఁజేసి శౌనకాదులఁ గనుగొని సూతుండు మృదువుగా నిట్లనియెన్. ౨౭౭

—♦ రత్నాక్ష్యుపాఖ్యానము. ♦—

వ॥ పారావారపారంబును నవనీతలాంతంబును నక్షత్రసంఖ్యయుఁ గనుగొనవచ్చుఁగాని విశ్వామిత్రు గుణగణంబు లెక్కింప నొక్కనికిని వశంబుగాదు. క్షత్రియుండయ్యు నెవ్వాఁడు బ్రహ్మత్వము సాధించె నెవ్వఁడు చండాలభావంబెనసిన త్రిశంకునిచే యజ్ఞంబు సేయించి యందు దేవతలకు హవిర్భాగంబు లిప్పించె నెవ్వఁడు బ్రహ్మతోడి స్పర్ధమై సృష్టి కుపక్రమించి క్రతుభుజులు కాళ్ళుపట్టుకొన మగుడఁ జాలించె నా గాధేయు

తీర్థపుం బ్రభావము గీర్తించెద నా మహాత్ముండు ఖననసాధనం బెద్దియు లేకుండం దన చేతిమీఁదుగా నొక కుండంబు త్రవ్వి ధ్యానబలంబునం బాతాళంబునుండి గంగను రప్పించి దానం బూరించె. భూతలంబున కానీతంబగు తద్గంగాజలంబు నిర్మలంబును స్వాదువును నై స్నాతుల సర్వపాపంబులును హరింపఁగలిగియున్నయది. యామునీంద్రుఁ డచట నాదిత్యుఁ బ్రతిష్ఠించియున్నవాఁడు. మాఘశుక్లసప్తమీభానువాసర మాత్రా దంబునఁ గ్రుంకి యయ్యాదిత్యున కభివాదమాచరింప నఖిలకష్టంబులును నఖిలాఘంబులును నశించు. దాని పశ్చిమోత్తరదిగ్భాగంబున ధన్వంతరిచే నిర్మింపఁబడి సర్వరోగ నివారకంబగుచు నొక నడబావియుండెఁ. దొల్లియచట ధన్వంతరి తపంబొనరింపఁ బెద్ద కాలంబునకు భాస్కరుండు ప్రత్యక్షుడై వరమడుగుమన నతండు. ౭౮౯

కం॥ "ఏతత్కుండంబున సుస్నాతుండగునట్టిజనుని సకలామయముల్
ధూతములు కావలయు ఖద్యోతా! నాశితసమస్తదురితవ్రాతా!" ౭౯౦

వ॥ అని ప్రార్థించుటయు సూర్యభగవానుం డిట్లనియె. ౭౯౧

ఆ॥ "ఎంతయుం బ్రశస్త మీ మాఘశుక్లసప్తమి మదీయవాసరమునఁ గూడి.
యిట్టిదినమునందు నే నుదయించుచో నిందుమునుఁగువాఁడు పొందు శుభము.

తే॥ సామయుండైన నగును నిరామయుండు. నిరామయుండైనఁ బడయు నిష్టార్థములను
మొగి నిహాముత్రఫలభోగమున విరాగి యచట స్నాతుండుగా మోక్షమే ఘటించు."

వ॥ అనియిట్లు కీర్తించి యర్యముం డంతర్ధానంబుఁ జెందుటయు ధన్వంతరి సంతసించి స్వస్థానంబునకుఁ జనియె. నంతఁ గొంత కాలంబునకు ౭౯౨

సీ॥ శ్రీమదయోధ్యాపురీపరిపాలకుం డున్నతకీర్తిన్నవాయోద్భవుండు
నడిగిన లేదనఁటువంటి నెఱదాత కృతమునకుం బ్రతికృతివిధాత
యర్థదేహులఁ గాక యన్యులఁ గన్నెత్తియైనఁ జూడని ధీరుఁ డధికశూరుఁ
డత్యంతతేజస్వి యరినిషూదనుఁడునా రత్నాత్ముఁడను మేటిరాజొకండు
పూర్వకర్మవశత భూరికుష్ఠవ్యాధి కర్దమగుచు దాని నపనయింపఁ
దిరిగె ముజ్జగములు. తినె నౌషధంబులు-దానములను దనిపె ధరణిసురుల ౭౯౩

వ॥ కాని యెన్ని చేసినను నెక్కుడయ్యె యాబాధ్య మతని క్షీణింపఁజేయుటయు విరక్తుఁడై రాజ్యభారంబు పుత్రుపైఁ బెట్టి చెప్పవలసినబుద్ధులు సెప్పి స్నేహితుల కప్పగించి దేవతలం బూజించి భార్యలను బంధువులును జెలికాండ్రును సేవకులును వలదు వలదని వారించుచున్నను వినక యగ్నిం బ్రవేశింపనున్న సమయమం దొక దివ్యతేజస్వి యజ్ఞంబు కాశికావడిం గైసేసికొం చరుగుదెంచి యత్యంతవిషాదమందున్న యాపురంబు నవలోకించి యాశ్చర్యపడి యందొకజను నాహ్వానించి ౭౯౪

కం॥ "పెద్దలు పిన్నలుగూడం దద్దయు వాపోవ మదమదక్క యనూనా
పద్ధతినున్నది యీపుర. మెద్దియొకత మిటులమనికి కెఱుఁగం జెపుమా." ౨౯౭
వ॥ అనియడుగుటయు నతం డిట్లనియె. ౨౯౮
ఉ॥ "ఈపురమేలునట్టిదొర యెంతయుఁ గుష్ఠముతోడ సంయుతుం
డై పడలేక బాధ జ్వలదగ్నిఁ బ్రవేశము సేయనున్న వాఁ
డో పథికా! యతండు సుగుణోదధి. యట్టిని వీడియుండలే
కీపగిదిన్ జనంబు తపియించెడిఁ. జెల్లుటునిక్క మండటున్." ౨౯౯
వ॥ అనినవిని యా కార్పటికుండు ద్వరితంబ రాజుపాలికింజని. ౩౦౦
చం॥ "నృప! సకలామయంబులను నిర్వృతిసేసెడి తీర్థముండఁగా
నిపు డొక కుష్ఠజాడ్యమున కెంతయుఁ జింతిలి పావకంబునన్
వపువు దహింపఁజేయకుము. నాయొడలున్ భవదంగమట్లైకా
నపుడట స్నానమున్ సలిపి యైతినిటు లమ్మతీ దివ్యదేహుఁడన్. ౩౦౧
తే॥ సప్తమీభానువారము సవితృనుదయమందుఁ బోయి యజాగ్రత్తుఁ డచట స్నాన
మాచరించిన నీరోగుఁడగును నపుడ. యట్లు పాపవినిర్ముక్తుఁ డగును మఱియు"
వ॥ అనిచెప్పుటయు రాజిట్లనియె. ౩౦౩
సావిత్రి॥ "ఏదేశంబందుండెం దాదృక్తీర్థశ్రేష్ఠం.
బోదివ్యాంగా! నాకీ వాదేశంబి మ్మయ్యా" ౩౦౪
వ॥ అనియడుగుటయు మఱియు నా కార్పటికుండు. ౩౦౫
చం॥ "కలదిల నాగరాఖ్యఁగడు ఖ్యాతము క్షేత్రము. కుష్ఠరోగసం
కలితుఁడనై తదంతర మొకానొకకాలమునందుఁ దీర్థయా
త్రల నొనరించుచుం జనుడుఁ దత్స్థలవర్తి తపస్వియొక్కఁ డి
బ్బలురుజవొందు నన్ను బాగుగఁజూచి కృపావిశిష్టుఁడై. ౩౦౬
ఆ॥ 'జలములనుశయించు చక్రికిఁ బశ్చిమోత్తరదిశం జెలంగుఁ గరముపుణ్య
మైన తీర్థమొకటి యనఘవిశ్వామిత్రమునివినిర్మితంబు మోక్షదంబు. ౩౦౭
ఆ॥ చనుము మాఘశుక్లసప్తమీభానువాసరమునందునీవు సరిగ నటకుఁ
జని యినోదయమున స్నానంబుగావింపు. నీదుకుష్ఠజాడ్యమేదునంత.' ౩౦౮
చం॥ అనవిని యాదివారయుతమాఘసప్తమి నేను దత్స్థలం
బున కతిభక్తితోడఁ జని పుణ్యతమంబగు తద్ధ్రదంబునన్
మునిఁగి వినిర్గతుండనయి మూర్తి కనుంగొన నీదృశంబుగన్
గనఁబడియెన్. యథార్థమును క్ష్మాపరిపాలక! నీకుఁ జెప్పితిన్. ౩౦౯

ఆ॥ అట్లుగాన నీవు నరిగి యాసప్తమీభానువాసరంపు భాస్కరోద
యమున నచటఁ దీర్థమాడుము. నీవ్యాధియడఁగుఁ. బాతకంబు నంతమొందు "
వ॥ అనినవిని యాక్షణంబ రత్నాఖ్యుఁ డాకాశవాణి వెంటం జని మాఘశుద్ధ
సప్తమీభానువాసరంబున విశ్వామిత్రతీర్థమందుఁ గృతావగాహుండై కుష్ఠంబున విడువఁ
బడి సంతసంబునం బొంగుచుఁ గార్పటికునకు మూఁడుకోట్లుమాడలర్పించి,
ఉ॥ త్సాహము:—"భవదనుగ్రహమునఁ జేసి భయదమైనయట్టియీ
తెవులువోయెఁగానఁ బొమ్ము తీర్థవాహ! నేనిటు
దవిలి తపము సేసికొందు దారతోడఁగూడి-యి
య్యవనికేఁగ విభుండు తనయుఁ. డతఁడు దక్షుఁ డోమఁగన్." ౧౧౩
వ॥ అనివచించి యాయనను సేవకులను నిండ్లకుఁబనిచి యాశ్రమంబు గట్టించికొని
కళత్రసహితంబుగా నచట వసించి సిద్ధింబొందె. నతనిపేర వెలసినతీర్థంబు సర్వవ్యాధి
హరంబును సకలపాతకనాశకంబును నయ్యె. దేవదేవుఁడగు దివాకరుం డతనిచే నటఁ
బ్రతిష్ఠితుండై రత్నాదిత్యనామంబునఁ బ్రసిద్ధికివచ్చె. సప్తమీభానువాసరంబునం
దాతీర్థంబునం గ్రుంకి యయ్యాదిత్యు దర్శించినఁ బాపంబులనుండి తొలఁగి సూర్య
లోకంబునకుఁ జను. మఱియొక క్షేత్రం బచట వర్తిల్లెడి. తత్ప్రదేశంబున గ్రామ్యుం
డగు నొకజనుండు కుష్ఠరోగంబున బాధపడుచుండియుఁ బశువులంగాచి జీవించుచు
నొకనాఁడు కొండక్రిందిభాగమం దప్పసులమేపుచుండ నందొక్కటి తృణలోభంబున
యూధంబువిడిచి చని సప్తమీరవివాసరంబున నమ్మడుఁగునం బడుటయు నదియెఱుం
గక వాఁడు తక్కుపసులం దోలుకొని సాయంసమయమం దింటికేఁజనఁ ద్దపశుస్వామి
వానిపాలికింబోయి గద్దించుచు
కం॥ "రాలే దేలర ఖల! యీవేళను మా పాడియావు వేశ్మంబునకున్
దోలుకొనిరమ్ము. దానిని మాలోఁగిలిఁ జేర్పకున్న మననీ నిఁకనిన్." ౧౧౪
వ॥ అనినవిని వాఁడు భయపడి యాక్షణమ పగ లది తిరిగిన మార్గంబువట్టిపోయి
రాత్రివేళయగుట గాఢాంధకారంబునఁ బెనుగొలింబడి కొట్టుకొనుచున్న దాని యఱపు
దూరమున వినరా నందు దూఁకి పంకంబునుండి పైకిలాగి మెల్లమెల్ల నతనియింటికిం
దోలుకొనిపోయి యప్పగించి స్వగృహంబునకుఁజని పండుకొని తెల్లవారినపిదప లేచి
స్వశరీరంబుఁ జూచుకొని కుష్ఠవినిర్ముక్తమై మంచిచాయనుండుట కాశ్చర్యపడి
కం॥ "ఏమిది యాకస్మికముగ నామయ మెడలినది. నిశ్చయంబుగ నిది వి
శ్వామిత్రతీర్థమహిమము. నే మునిఁగితి దానఁ బశువు నెమకుచు రాత్రిన్." ౧౧౫

వ॥ అనివిచారించి యపగతకందూతియై యధిక తేజంబునం బొదలు నప్పుడుపాలకుండు మరల నాతీర్థంబున కరిగి యయ్యటవీమధ్యస్థితుండగు నాదిత్యు ధ్యానించుచు నందుఁ దపంబుండి పరమసిద్ధిం బ్రాపించెఁ. గాన సర్వప్రయత్నములచేతను నందుఁ దీర్థమాడి భాస్కరుం బూజించునది. యిక్కలికాలంబునఁగూడ సప్తమీభానువాసరంబునఁ దత్పుణ్యతీర్థజలస్నానంబున శుచియై యెవఁ డాదేవు భక్తిచేఁ బూజించు వాఁడు విముక్తపాతకుండగుఁ. దదగ్రంబునం గూరుచుండి యెనిమిదివేలగాయత్రీమంత్రంబు జపించిన నీరోగుండును నిష్కల్మషుండును నగుఁ దదుద్దేశంబుతో శ్రద్ధమై నెవఁడు గోదానంబొనరించు వానివంశజుఁడుసహితము వ్యాధిచే స్పృశింపఁబడఁడు. కుష్ఠవ్యాధిచేఁ గుమిలికుమిలి పూర్వ మొకభూసురుం డందు రక్తచందనంబున నాదిత్యప్రతిమ యమర్చి యర్చించుటయు వేయియేండ్లకు దేవుండు ప్రీతుండై దర్శనంబిచ్చి వరంబడుగుమన నతం డిట్లనియె. ౨౧౭

తే॥ "సంతసించితి వేని యోసవిత! నాదు కుష్ఠరోగము హరియించి కూర్పుమయ్య
యట్లు కాకుండ స్వర్గరాజ్యము నిడినను మన్మనఃప్రీతిసేయ. దీమాట నిజము" ౨౧౮

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు సూర్యభగవానుండు ౨౧౯

తే॥ "సప్తమీభానువారము సరిగనీవు పావనాద్రిదమున నాడి పండ్లు చేతఁ
బట్టుకొని నూటయెనుబదిపదులు నాకు వలగొనుము కుష్ఠజాడ్యంబు వదలిపోవు.

కం॥ భూతలగతుఁ డెవఁడైనను నేతద్వ్రతముం జరింప నెల్లగదంబుల్
భూతంబులగునువానికి. నాతర్యాతను లభించు నస్మత్పదమున్." ౨౨౧

వ॥ అనినవిని యాబ్రాహ్మణుం డట్లాచరించి నష్టకుష్ఠుండును నవ్యకాంతియుతుండును నయ్యె. నట్టియాతని నవలోకించి వెండియు సూర్యభగవానుండు

పంక్తి॥ "ఏమిప్రియంబు న్నేమతిచేతున్ నీమతమేదయ్య మహిదేవా!" ౨౨౨

వ॥ అనిప్రశ్నించుటయు బ్రాహ్మణుం డిట్లనియె. ౨౨౩

పంక్తి॥ "ఎప్పటికిన్నీ విప్పదమందే తప్పకయుండన్ మెప్పగు దేవా!"

వ॥ అనియిట్లునొడువుటయు మరల సూర్యభగవానుండు ౨౨౪

మధుమతి॥ "మహీసురేంద్ర! యిఁకన్ రహింవసింతు నిటన్.
గుహారవాసుఁడు నా విహితసంజ్ఞుఁడనై." ౨౨౫

వ॥ అని తదిష్టవరంబిచ్చి యంతర్ధానంబునొందె. నంతఁ గొంతకాలంబునకు శ్రీకృష్ణుండు సాంబునిగనుటయు నతఁడు రాజమార్గంబునఁ జనుచోఁ బురస్త్రీలు మోహించి గవాక్షంబులెక్కి కాంచుచుండెడివారు. ౨౨

—— సాంబోపాఖ్యానము ——

సీ॥ పగ మలందినయట్టి మృగమదంబులతోనె పరువెత్తిపోయెడిఁ దరుణియోర్త
యొకకంటి కిడిన మేల్రకపుఁగాటుకతోనె వడివడినడతెంచుఁ బడఁతియోర్త
కలయదువ్వనియట్టి తలవెండ్రుకలతోన వేవేగనరుదెంచు వెలఁదియోర్త
స్తన్యమిచ్చుచుఁగూడ సంత్యక్తబాలయై శీఘ్రంబ చనుదెంచుఁ జెలియయోర్త
యొక్కకాలి కుపానహ మెక్కఁదొడిగి తక్కకాలునఁ బాదుకం ద్రొక్కకొనుచు
జనును దొరతొర నోర్తుక చంటిబిడ్డ లేద్వ నత్తలు మామ లెంతేని యఱవ.

సీ॥ కదలక మెదల కొక్కర్తుక నిలుచుండుఁ జిత్రంబునందలి స్త్రీవిధమున.
వేఁడినిట్టూర్పులు విడుచు నొక్కర్తుక బుసగొట్టుచును బిట్టు భుజగమట్టు.
పడు గవాక్షమునుండి పడఁతి యొక్కర్తుక క్షితిమీఁద నెంతయుం జేష్టలుడిగి.
చెప్పు నొకర్తుక చెలికత్తెతోడ నాతనిఁగూడినదియె తా ధన్యయనుచు.
నట్లు నవమన్మథాకారుఁడైన సాంబు రూపరేఖావిలాసంబు లాపురాంగ
నలు గనుంగొని మోహ మగ్గలముగాఁగఁ బరవశతఁజెంది రోనిరాబారులార!

సీ॥ పీతాంబరునిచేతఁ బెండ్లాడఁబడి సపత్నీమాతలైనట్టి కామినులును
నవ్వారియందు శ్రీహరివలనం గల్గి యక్కసెల్లెండ్రైన యంగనలును
నన్నదమ్ములచేత నగ్నిసాక్షికముగాఁ బరిణీతలైనట్టి భామినులును
గులగురులైనట్టి కుంభినీదేవుల పాణిగృహీతలౌ పతిరతలును
మోహ మాఁగలేక యాహాయటంచు నాయదుకుమారుఁజూడ నరుగుచుండి,
రదియటుండనిండు. పెదపెద్దలౌ పూరుషులె భ్రమించి రతనిఁ జూచిమిగుల. ౨౩౦

వ॥ అట్లుభ్రమించి విశ్వాసపడువారును నర్థాపేక్షలేకయే యతని సేవింపనెంచు వారును నతనియాననంబు నవలోకింపఁగోరువారును సౌందర్యంబు వర్ణించువారునై వర్తించుచుండిరి. అంతఁ గొంతవడికి క్షపాసమయంబున నందినియను నతని సవతితల్లి తత్పత్నీవేషంబు వేసికొని తచ్ఛయ్యం బరుండియుండుటయు నతండు రతిక్రియలం బరితృప్తినొంది తచ్చేష్టితంబు లసమానాస్పదంబులుగా ౨౩౧

తే॥ “ నాదుప్రాణాలకన్న నెంతయుఁ బ్రియయగు నంగరాజతనూజ యీయదియె యింగు
రతివమత్కృతు లెఱుఁగ. దౌర! గణికలవ నిట్టి రతిచాకచక్యంబు పట్టునదను ౨౩౨

వ॥ అని వికల్పించి దీపంబు దెచ్చి విలోకించి నందినింగాఁ దెలిసికొని ౨౩౩

తే॥ "అఖిలజనులు తఱుచాయని యాననమున నుమియ యమభటులు లగ్గలంబుగమునఁ
దుర్గతిశతంబునం బడఁద్రోయ నకట! యేమిపనిసేసినావె యిసీ కుశీల!" ౨౩౪
వ॥ అని గర్హించుటయు నాబిడ తత్క్షణంబ లేచిపోయె. నంత నతం డార్తనా
దంబునం బ్రలపించి కూర్కు సెందక వర్షశతోపమంబుగా రాత్రిశేషంబు వెళ్ళించి
సూర్యోదయంబున నావశ్యకకార్యంబులుసహిత పవలఁద్రోసి ధర్మశాస్త్రవిదుం
బిలువఁబంచి ౨౩౫

తే॥ "అక్కసెల్లెండ్రతోడను నంబతోడఁ గన్నకూఁతుండ్రతోడను గలసినతని
కెవ్విధము శుద్ధియగునో వాక్రువ్వవయ్య ధర్మశాస్త్రంబులన్నియుఁ దగఁబఠించి."
వ॥ అనిపలుకుటయుఁ దద్బ్రాహ్మణుం డిట్లనియె. ౨౩౬

కం॥ "పరనారీసంభోగము జరిపినపురుషులకు సర్వసాధారణమై
యొరలెడిఁ బ్రాయశ్చిత్తము ధరణీవర! వర్ణతారతమ్యముతోడన్. ౨౩౭
తే॥ అప్పసెల్లెండ్రతోడను నమ్మతోడఁ గన్నకూఁతుండ్రతోడను గలసినతఁడు
తింగినిఁగాక వేఱొక్కతీరుగా విశుద్ధిఁగాంచుట యెటుఁగూడఁ జూచియెఱుఁగ.
తే॥ ధర్మశాస్త్రంబులందు నేతద్వినిర్ణయంబునకు భిన్నమండ. దియ్యది నిజంబు.
స్మృతుల నన్నింటిఁ బలుమఱుం దిరుగవైచియే వచించితి నివ్విధ మేను నీకు.

తే॥ పాచితంబునుగూర్చి ప్రశ్న సేయఁబడి యథేచ్ఛగ నన్యథా నుడువువాఁడు
పాపమునఁ దాను భాగముం బంచుకొనుచుఁ గర్తవోలెను బడును దుర్గతుల వత్స!"
కం॥ తనలోఁతుగోతిలోనం గొనకొని నిలుచుండి యొండుగోమయచూర్ణం
బున నాగళముం బోయించి నిజాంఘ్రిప్రాంతమందు నిప్పుంచఁగనా. ౨౪౧

ఉ॥ కాలుచుఁగాంచుఁవచ్చునది గాత్రము మెల్లగ. నైన దానికిన్
డాలిమిఁబూని యించుకయుఁ దాఁ జలియింపక యేద్వికారమా
లోలుని ధ్యాసతోడఁ బరలోకముఁ జేరిన శుద్ధగాత్రుఁడై
యోలి నఘుంబువాయును విభూ! యిదె తింగినినాఁబడున్ ధరన్" ౨౪౩
వ॥ అనినవిని సాంబుండు తింగిని సాధించుటకు నిశ్చయించి వానుదేవుఁజేరంబోయి
మ॥ "జనకా! నీప్రియభార్య నందిని ధృతాస్మద్దారనేపథ్యయై
వను వంచించె నఘాత్మురాలు. మదిలోనన్ భార్యగానెంచి యా
కెను నేఁ జీఁకటియింటఁ గూడితిని. దత్కృత్యంబు లీక్షించుపై
ననుమానంపడి గుర్తెఱింగితి. నినీయం చావలంద్రోసితిన్. ౨౪౪

శా॥ వాఁటుంగోలెను గుమ్మమేరుపడి యె న్నాదేహమం దంత ని
వ్వీటన్ వర్తిలు ధర్మశాస్త్రవిదులం బిల్పించి ప్రశ్నింప నా
మేటుల్ "తిఁగినినాచరించుకొను, మామీఁదన్ విశుద్ధుండవై
దాఁటుంగల్గు దఘాబ్ధి" యంచనిరి తాతా! దాని సాధించెదన్. ౭౪౬

ఉ॥ నే నెద్దియేని కూడనిపనిం బొనరించిన బాల్యమందునన్
దాని క్షమించి వేగముగఁ దండ్రి! యనుజ్ఞయొసంగు. మే గెదన్
దీనత నన్నుఁ గూర్చి పరిదేవనసేయుఁ ఖదంబ. యామె దుః
ఖానల మార్పుమీవు సదుదాహరణంబులఁ జెప్పి మెప్పుగన్" ౭౪౭

వ॥ అనినవిని శ్రీకృష్ణుండు గద్గదస్వరంబున నతని కిట్లనియె. ౭౪౮

ఉ॥ "ఈపని కాముకుండవయి యీవొనరింప. వెఱిఁగిచేయ వ
ప్పా! పొరపాటునన్ జరిగె. నందున నీకొల యల్పమయ్యెడిన్.
తప్పుపతి యగ్గదండనము సల్పకయున్న నెఱింగిచేయు నా
పాపముమాత్రి మగ్గలము. పాచిత మాచరితవ్య మెంతయున్. ౭౪౯

ఆ॥ కాన నీదు కుష్ఠగద మేది సంశుద్ధి యొనరఁ బాచితంబు నాచ్చరింతు.
దానమును వచింతుఁ దనయ! యాకర్ణించి యవ్విధమునఁ జేయుమా రయంబ.

ఆ॥ పాపములకుఁ దగినభంగిఁ బ్రాయశ్చిత్తములు విధింపఁబడియు మునులచేత
నవి నిషిద్ధమయ్యె సాపేక్షనిరపేక్ష భేదములనుబట్టి బిడ్డ! మరల. ౭౫౧

కం॥ కావునఁ బ్రాయశ్చిత్తము కావింపు మదుక్తరీతిఁ. గలఁ డిహాపరసౌ
ఖ్యావహుఁడై మార్తాండుఁడు శ్రీవిశ్వామిత్రమౌనిచే స్థాపితుఁడై. ౭౫౨

ఆ॥ హాటకేశ్వరమున నలరెడి యాదేవు మాఘశుక్లపక్షమధ్యగమగు
సప్తమి రవివారసహితముం బిత్రుదేవతాకథింబు నగుచుఁ దనరుతఱిని. ౭౫౩

ఆ॥ ప్రొద్దువొడువ శ్రద్ధఁ బోయి యష్టోత్తరశతఫలములుగొంచు సరిగ నొక్క
టొకటి పళ్ళెరమున నుంచుచు వలగొను మన్నిపరులు. కుష్ఠ మపుడ యెడలు.

తే॥ రోగమును నొప్పి లేని పూరుషుఁడు పోయి యెన్ని సారులువలగొన నన్ని యూగము
లాదివాకరులోకమం దధివసించు. నేమివచియింతునీకుఁ తత్స్వామిమహిమ.

ఆ॥ ఆదివాసరమున నాదేవునకుఁ బ్రదక్షిణము లాచరించి కేలుమోడ్చు
వాఁడుగూడ రోగవర్జితుఁడగుఁగానఁ గొలువు మధికభక్తిఁ గొడుక! యతని.

ఆ॥ కుష్ఠమెడలు. నీదు కొలవాయు. దివ్యదేహుఁడవు నగుదు. దుఃఖపడకు కొడుక!
హాటకేశ్వరమున నా మహాశ్రయస్వామియుండియుండ నేమిభయము." ౭౫౭

వ॥ అనినవిని యర్బుదాచలమార్గంబున హాటకేశ్వరంబున కరుగుటకు నిశ్చ
యించి సాంబుండు శుభదినంబున హస్త్యశ్వరథపదాతిసహితంబుగాఁ బ్రయాణంబు

— సాంబుని దీర్ఘయాత్రకుఁ బంపుచుఁ గృష్ణాదులు దుఃఖించుట. —

సీ॥ కొడుకా! యటంచు వాపోని యేడ్చుచుం బ్రేమఁ దరలిరి తోడ్తోడఁ దల్లులెల్లఁ
దరిఁ గేఁదా వెనువెంట నశ్రుపూర్ణాక్షుఁడై కుందుచు దేవకీనందనుండు,
దిగులు వెల్వఁగఁ జాలు దీనాననంబుతో ననుగమించెనుదమ్ము లలరువిల్తుఁ,
డశ్లీలశంకమై నదలించు చందలఁ గదియ నేగెఁ గుమారుఁ గానుపాలుఁ.
డట్లు చాలదూర మరుగుచో బాలని బ్రసువు జాంబవతి పరరివిధమున
విధిని దూఱిదూఱి విలపించుచుం బట్టి బిట్టు కౌఁగలించి యిట్టులనియె. ౨౫౯

ఆ॥ "హా! హతాశనైతి-దేహంబు వాసితి-మందభాగ్యనైతి మఱియు నేను.
ఏకపుత్రనైన నాకీవిపద్దశ యనుభవింపవలసె నక్కటకట!" ౨౬౦

వ॥ అని యిట్లు విలపించు నాయమంగని వాసుదేవుండు ౨౬౧

కం॥ "తల విరియఁబోసికొని కనుకొలఁకుల నీరంబునింపి కుయ్యిడెదేమే
లలిఁ బయనమైన సుతునకు జలజాక్షి! యమంగళంబు సంపాదింపన్. ౨౬౨

తే॥ కుష్ఠమును బాపుకొని నీదుకొడుకు మరలఁ దీర్థయాత్రాఫలంబును దీసికొనుచు
వచ్చు నీయంతికమున కోవనజగంధి! యేలయేడ్చెద వులుకుండు మింక నీవు"

వ॥ అని చెప్పుచుండుటయు యానంబునుండి డిగ్గి సాంబుండు త్వరితంబుగం
దల్లికడకరిగి యొరఁగి నవ్వుచు ౨౬౪

ఆ॥ "తీర్థయాత్రఁ జేసి తిరిగి శీఘ్రంబుగా నరుగుదెంచువాఁడ నంబ! వేను,
అస్మదర్థముగను వ్యర్థంబుగా నీవు ఖేదపడకు మమ్మ కేలుమోడ్తు" ౨౬౫

వ॥ అని వాక్రుచ్చుటయు జాంబవతి ౨౬౬

కం॥ "పులులుం బిశాచములు నిను బలిమిని బాధింపకుండఁ బవలును రేయున్
బలువునికిఁ బాలించుత పల వనదేవతలు గాఢముగు ననుకంపన్. ౨౬౭

సీ॥ తావకశీర్షంబు గోవిందుఁ డోముత-మధుసూదనుఁడు గ్రీవ మమచుఁ గాతఁ,
గేలుదోయిని హృషీకేశుండు కాచుత-దైత్యనాశనుఁడు వ్యాత్తస్థలి నిలుచుతఁ-
బుండరీకాక్షుండు పోషించుతన్ గర్భ-మరయుత శ్రీగదాధరుఁడు కటిని-
జానువుల్ కృష్ణుండు తాను రక్షించుత-ధరణీధరుం డేలుతం బదంబు"
లని కరంబున స్పృశియించి యంగములను గ్రుచ్చి కౌఁగిట శిరమువాసొకొని కరంబు
పనిచి తనయుని శుద్ధాంతజనముతోడ మరలె నిట్టూర్పులన్ విడుచు చురగమట్లు.

వ॥ భగవంతుఁడైన కృష్ణుండును హాలాయుధా ద్యఖిల పుత్ర పౌత్ర మిత్ర యాదవ
పురస్సరంబుగా నశ్రుపూర్ణేక్షణుండును నతిదీనవదనుండును నై యాత్మీయనగరంబు

ప్రవేశించె. సాంబుండు ద్వారకనుండి బయలువెడలి యంబరీషప్రతిష్ఠితుండై యఖిల జంతువుల యఘంబు లడంచుచు పాఱియుండిన సింధుసాగరసంగమంబుఁ జేరఁజరిగి స్నాతుండై శ్రాద్ధ మర్పించి ద్విజదీనాంధకృపణాదులకు వస్త్రరత్నా ద్యనేకదానంబు లొనరించి త్రిరాత్రంబులుండి వ్యవనాశ్రమంబునకుం జని యటఁగూడ యథాపూర్వం బుగా నన్నియు నిర్వర్తించి మెలమెల్లఁ బుష్కరాదితీర్థంబులం గ్రుంకుచుఁ బోయి పోయి సప్తమీభానువాసరంబున స్వపితృసూచితుండగు కుమారార్కుని దర్శించి పూజించి ఫలహస్తుండై ప్రదక్షిణంబు లాచరించుచు సూర్యగాయత్రి జపియించుటయుఁ గుష్ఠంబు నష్టంబయ్యె. నంత నెనిమిదివేల గుఱ్ఱంబులను నాలునూఱుల రథంబులను మూఁడునూఱుల యేనుంగులను నైదు గ్రామంబులను ననేక రత్నంబులను నాగరుల కర్పించి గృహంబునకుఁబోయె. నీసాంబోపాఖ్యానంబుఁ జదివినను విన్నను వానివంశం బునఁ గుష్ఠరోగ మేర్పడదు.' ౧౬౯

—: విశ్వామిత్రుఁడు బ్రాహ్మణ్యము సాధించుట :—

ఆ॥ అవ్విధమున మతిని నఘువిశ్వామిత్రయమిప్రతిష్ఠితుండు నఖిలసిద్ధి
కరుఁడు నైనయట్టి గణనాథుఁ డుండె నా క్షేత్రమందు మౌనిసింహులార!"

ఆ॥ అనుడు శౌనకాదు "లార్య! యాగణనాథుఁ డెవ్విధమున నచట నేరుపడియె?
నెట్టి దతనిమహిమ? మిప్పుడు మాకు వచింపుమీ" యటన్న సూతుఁ డిట్టులనియె.

సీ॥ చేటలవంటి తేనిచెవులఁ దొండంబును మ్మొనగంగ నేనుఁగుమొగము వెట్టి
పరుషవిశిష్టమై పరగంగ రచియించి బాగుగా నాలుగు బాహువులను
గరమువినోదంబుగాఁ గనంబడుటకై యెక్కించి సంప్రీతి నెలుకమీఁదఁ
గుడుములు నుండ్రాళ్ళుఁ గొనకొని భక్షింప నఖిలసిద్ధిప్రదంబై రహింప
గట్టిపట్టి యొకవిశిష్టచే నొకబొమ్మ యనురుచుటయుఁ దొల్లి యద్రియతేచి
తారకాసురునకు దైవతములకైన పోరఁజొచ్చి యిట్టు పోరె నౌర! ౧౭౨

వ॥ ఎవనినుంజేయని యుద్ధమొనరించి లెక్కలేని రక్కసుల యుక్కడంచు టయు క్షతవిక్షతసర్వాంగుండును రుధిరపరిప్లుతుండును దత్సంగ్రామరంగాధికారియు నగు శక్రుండు సంతసించి ౧౭౩

ఉ॥ "మాకొఱకీవు యుద్ధ మతిమాత్రము సల్పి యసంఖ్యదానవా
నీకము గూలఁద్రోసి గణనీయుఁడవైతి విభాస్వ! కావునన్
నీకు సమస్తదేవతలు నిశ్చలభక్తిని బూజసేయుదు
రాకఁ యెఁకెంత విఘ్నములఁ గష్టములొంది తపించు భూప్రజల్. ౧౭౪

క॥ కార్యారంభంబులనీ కార్యుఁడవని పూజసేయు సర్వార్యుల కో
యార్యాకుమార ! తత్తత్కార్యంబులు సిద్ధిఁబొందఁగల వికమీఁదన్ ” ౭౬౪

వ॥ అని బహూమానించి గౌరీశంకరపార్శ్వంబున వదలిపెట్టి సర్వవిఘ్నవినా
శార్థమై పూర్వము ధీమంతుండగు రోహితాశ్వుండు మార్కండేయమహామునింగూర్చి

క॥ “ భగవానుఁడ ! జనులెల్లరుఁ దగుగతి శుచులయి చేయు ధర్మక్రియలం
దగపడియెడు విఘ్నంబులు సుగముగ నారబ్ధపూర్తి చూడకయుండన్. ౭౬౬

సీ॥ దేవతారాధనాదికముతోడంగూడి వర్తించునటువంటి వ్రతము గాని
శుభపువ ముహుర్తనంగూడ యథేచ్ఛమై మహనీని పెను వివాహంబు గాని
హృదయంబునందు నిత్య మేకాగ్రతఁగూర్చి తను కార్శ్యమొనరించు తపము గాని
గోభూహిరణ్య రత్నాభరణాశ్వముఖ నానాప్రకార దానంబు గాని
యున్న నాపై ననుగ్రహమూంచి దాని నానతీయుము వాచంయమాగ్రగణ్య !
భక్తి సత్ప్రాచరితమైన బ్రతికికంటె కాల మెటువంటివిఘ్నము ల్గలుగకుండ ”

వ॥ అని ప్రశ్నించుటయు నతం డిట్లనియె. ౭౬౯

క॥ “ ఈవిషయంబున నీ కుర్వీశ్వర ! కీర్తింతు సకలవిఘ్నవినాశం
బై వివిధపాపహారమగు శ్రీవిశ్వామిత్రమహాచీర్ణవ్రతమున్. ౭౭౦

క॥ విశ్వామిత్రుండని మును విశ్వఖ్యాతినివహించి వెలసె నొకఁడు డీ
విశ్వంభరకుం దానొక యీశ్వరుఁడగు గాధిసుతుఁ డహీనగుణుండై. ౭౭౧

క॥ మహనీయుఁడగు వసిష్ఠున కహితుండయ్యెను నతండహా ! యతఁ డతనిన్
మహిసురుఁడని యనఁడందున బహుళంబగు వైర మేర్పడె నిరువురకున్ ”

వ॥ అనియిట్లు వచించుటయు రోహితాశ్వుండు ౭౭౩

క॥ “ స్వయముగ బ్రహ్మదులె యెంతయు బ్రాహ్మణుఁడనఁగ నతనిఁ దానేలనఁడా
నయవిదుఁడైన వసిష్ఠుం ? డయయో ! యటువంటికచ్చె యతనికిఁ దగునే ? ”

వ॥ నావుడు మార్కండేయుండు వెండియు నిట్లనియె. ౭౭౪

తే॥ “ క్షత్రియుండు పూర్వ మతఁడు-ధాత్రిభరంబు మానియుండు నొకప్పుడు కాననమున
కరిగి వేఁటాడి క్షుత్పిపాసార్తుఁడగుచు నవ్వసిష్ఠునియాశ్రమం బాశ్రయింప ౭౭౫

ఆ॥ ప్రభువటంచెతెంగి జలముల కతనికిం గుడువఁబెట్టి యతఁడు గొప్పఁజేసెఁ-
గోరుదానినిచ్చు గోవొక్క డాత్మీయ మందిరంబునందు మనుటఁజేసి. ౭౭౬

తే॥ గాధిజుఁడు తత్ప్రభావంబు గాంచియపుడు “ హయగజాదులనిచ్చెద నావునిమ్మ
టంచుఁ బరిపరివిధముల నడిగియడిగి సామమున దానమునఁగూడ సాధ్యపడమి.

ఆ॥ అలుకఁ బెంచియుంత నర్థానిఁ బట్టించుకొని చనక వసిష్ఠమునిని గాంచి
"యీ మహీశ్వరునకు నిచ్చితో కోన" న్నటంచుఁ బృచ్ఛసేయ నాతఁడపుడు
కం॥ "నేని న్నన్ముల కిత్తునె? తానె బలాత్కారముగ నితఁడు కొంపోవక
బూనినవాఁ డటు గావున దానికిఁ దగుపనియొనర్పఁ దలఁపడు మింకన్" ౭౯౦
తే॥ అనినవిని నందినీధేను వాన్నృపాలబలము గని యావలించుడు బహులు వెడలె
వక్త్రమునుండి పొగలటు లౌని భయదముగుచు పంక్తులు తేచె సేన నివచ్చితు ౭౯౧
సీ॥ విల్లమ్ములం దాల్చి వీరులై యనిఁ ప్రేల్చి పోరి వైరులఁ గూల్చు బోయవాండ్రు
వశ్యక్రియ ల్నేర్చి వ్యర్థత సపకూర్చి దాయలం దెగటార్చు కోయవాండ్రు
ముతకగోచులు వెట్టి మొలను లిక్కలు గట్టి యరుల చావల నెట్టు నెఱుకవాండ్రు
కత్తులు ధరియించి గడ్డము ల్పెరించి పురమున విహరించు తురకవాండ్రు
వేనవేలుగఁ దద్వక్త్రవివరమున జనించి యరుకింకరులవలెఁ బెంచి యొడళు
"లేమిటికి చమ్ము సృజియించితి" కటంచు నేకముఖముగ నడుగ నా విట్టులనియె.
కం॥ ఈ రాజభటులు బలిమిం గ్రూరత నను గట్టి పట్టుకొని చనుచుండన్
వే తేమికలదు తత్సంహారము సేయుండు మీర లందఱు నొకటై" ౭౯౩
కం॥ అనియి ట్లానతియిచ్చుతఁ జని విశ్వామిత్ర రాజసైన్యంబులతో
ననియొనరిచి వారలు పదిదినములలో మిగులకుండఁ దెగటార్చి రహో! ౭౯౪
కం॥ విశ్వామిత్రుండు కనుగొని యాశ్చర్యదమైనయట్టి యా బ్రహ్మబలం
బు శ్వాసంబులు విడిచి మహీశ్వర! యెల్లరును విన నహోనరవమునన్. ౭౯౫
ఉ॥ "ఇట్టి మహత్త్వ మేరుపడ నేనును నయ్యెద బ్రాహ్మణుండ నా
పట్టికి మోయుమంచు మహిభారము నంతయు నంసపీఠిపైఁ
బెట్టి సుపర్వకోటికిని బెట్టిదమౌ తప మాచరింతు నిం
కొట్టె యటు ల్పొనర్ప కెటులో చరియించిన నిశ్చయంబుగన్" ౭౯౬
ఆ॥ అని ప్రతిజ్ఞపట్టి యత్యంతభీకరంబైన తపము సేయఁబూనెఁ గాని
పడయఁజాలఁడయ్యె బ్రాహ్మణ్యమతఁడంత నాసనంబు వెల్లనయ్యె నకట. ౭౯౭
కం॥ పదపడి కైలాసంబున మదవతి హైమవతిఁ గూడి మనుచుండెడి యా
త్రిదశారాధ్య మహేశ్వరు పదవనజములను భజించి బహుభక్తిమెయిన్. ౭౯౮
తే॥ "దేవ బ్రహ్మత్వకాంక్షినై నీదుశిఖరిఁ దపము సేసెద ఘోరమౌ తత్తపంబు
విఘ్నములులేక పూర్తిగా వృషపతాక! నీవు రక్షింపు శరణుఁ బొందితిని వచ్చి"
కం॥ నావుడు భగవానుండను "నో వసుధానాథ! సిద్ధి నొందు నిమిత్తం
బీవు వినాయకపూజను గావింపుము బ్రాహ్మణుఁడవు గాఁగల వంతన్" ౮౦౦

క॥ అనవుడు విశ్వామిత్రుం డను- "దేవా! తద్విధంబు నానతియి-మ్మే
జని మొదలు విఘ్ననాశంబున కాహేరంబ దేవు పూజయొనర్తుర్ " ౯౦౧

కం॥ అనుటయు శివుఁడనుఁ- "బార్వతి కొనకొని మును నలుగు వెట్టుకొని రాలిన యా
మనుచేతఁ జేసె నొకబొమ్మను-దనయుఁడటంచుఁ జెప్పి మఱిఁ గ్రీడించెన్. ౯౦౨

సీ॥ గంద్రగొడ్డలిఁదొట్టి కటికుటస్త్రిల్వెట్టి యొప్పారు నాల్గుబాహువులతోడ
వంధికకంకతుల్య కుంకష్కస్నలముఁచే రాజిల్లు దంతిశ వక్త్రంబతోడ
గచ్చుఁజేసినమాద్రిఁ గరము సన్నగనొచుఁ బరగుచుండెడి మహోదరముతోడఁ
జూచువారికిఁ జాలఁ జోద్యముం గలిగించు నతిమాత్రమైన దేహంబుతోడఁ
బొట్టిమోకాళ్ళతోడ నాబొమ్మఁదీర్చి "యిది సజీవంబుగానుండి యొప్పుడు నాకుఁ
బుత్రుఁడుగనుండ లోకులు పూజసలుపఁ గరుణసేయుము" నా నేను గరము ప్రీతి.

తే॥ సృష్టిసూక్తము మఱియును జీవసూక్తముం బఠించి స్పృశించుడు భూమిపాల!
ప్రాణములవచ్చె నాతన ప్రతిమ-కపుడు గట్టుపట్టినిగుడిచి నే నిట్టులంటి. ౯౦౩

ఆ॥ "జీవసూక్తమహిమ దేవి! నిర్మించితి నీభవత్కుమారు నేఁ జతుర్థి
నితఁడు నాగణముల కేలికయ్యె గణనాథుఁడనఁబరంగు నీధరిత్రి. ౯౦౪

వ॥ చదువుచు జీవసూక్తమును జాన! చతుర్థి నెవండు వీనికిన్
జెదరనిభక్తిఁ బూజనము సేయునొ వాఁడొనరించునట్టి బె
ట్టిదమగు నెల్లచైదములు తీవి సమాప్తములౌను విఘ్నముల్
మొదటికి నాశమొందఁ బ్రకృతియూర్త్యుదయంబునఁ జీకటుల్వలెన్. ౯౦౫

శ్లో॥ "నమో లంబోదరాయేతి నమో గణపతే తథా
కుఠారధారిణే నిత్యం తథా వాక్సంగతాయచ
నమో మోదకభక్షాయ నమో దంతైకధారిణే" ౯౦౬

కం॥ అనుమంత్రంబులచేతను మును పూజయొనర్చి యంత మోదకములతో
డను నైవేద్యము నర్ఘ్యము ఘనముగ నర్పించి యతలఁ గదుభక్తిమెయిన్. ౯౦౭

కం॥ "నేనొకశుభకార్యంబును బూని యొనర్చెదను శంభుపుత్రా! కరుణన్
దాని సమాప్తముఁజేయఁగనా నిర్విఘ్నంబుగాఁగ" నని వేఁడి యటన్ ౯౦౮

తే॥ విత్తశాఠ్యములేకుండ విధియుతముగ శక్తికొలఁదిని మోదకసంయుతమగు
భోజనంబును బెట్టునా భూమిసురుల" కనుచు నిబ్భంగి నంబిక యగ్రమందు. ౯౦౯

చం॥ పలికితి నేను బూర్వమునఁ భార్గవ! దానికి సంతసించి యా
యలికులవేణి "నేఁటినుత యస్మదభీష్టమునకున్,వినాయకున్

దాలంత నిదేశ్రమంబుగను దోరపుభక్తిం జతుర్థిం గొల్చినన్
దొలంగును విఘ్నసంచయము-తోడనె కార్యములెల్ల నయ్యెడిన్. ౯౧౧

కం॥ గజవదనుని స్మరియించియొ భజియించియొ మొదలువెట్టు పనులన్నియు నే
గజిబిజిలేకుండనెవే విజయంబును గాంచు-నచటు వెలసెడి సిరియున్" ౯౧౨

కం॥ అనినోడివెంగాన నీవును జని గణపతిపూజసేయు చవితి-నభీష్టం
బెనసెదవని పరమేశ్వరుం డనుటయు నగ్గాధితనయుం డాగణనాథున్. ౯౧౩

తే॥ విధియుక్తంబుగం బూజించి విఘ్నవర్జితముగ నత్యంతఘోరమౌ తపమొనర్చి
పడసె బ్రాహ్మణ్యమును గానం బుడమిఱేడ! కొలువుము వినాయకుం
[జతుర్థిం గోర్కెదీర. ౯౧౪

ఉ॥ పుత్రులంగాం బ్రతపుత్రకులు భూరిధనంబును గాంత్రు నిర్ధనుల్
శత్రులగెల్తు రేలికలు శ్రద్ధ వినాయకదేవుం గొల్చినన్-
ధాత్రి నెవండు దేని మదిం దా స్మరియించి తదర్చ సేయునో
పుత్రక! వాండు దాని వేసం బొందు గిరీశుండు చెప్పినట్లుగన్. ౯౧౫

ఆ॥ అందగత్తె గామిం బ్రాణేశ్వరునిచేత వెడలంగొట్టంబడిన వెలంది యీగ
ణేశు పూజసేయు నెంతయు సౌభాగ్య మెనయంగలదు ధాతుణీశ! కాను. ౯౧౬

కం॥ ఎవండీయాఖ్యానము ప్రతిదివసము చదివియును వినియుం దెలిసికొనునో వై
భవయుతముగ వాండొనరుచు వివిధార్థములును ఫలించు-విఘ్నము లెడలున్."

వ॥ అని మార్కండేయుండు రోహితాశ్వునకుం జెప్పెనని సూతుండు వాక్రు
చ్చుటయు. ౯౧౭


గద్య

ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తోభయభాషాపాండిత్య రసవత్కవిత్వ
నిధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికా గర్భశుక్తిముక్తాయ
మాన విద్వత్సభావిష్కృతావధానవిధాన జానపాటి పట్టాభిరామాభిధాన
సమాంధ్రీకృతంబగు శ్రీ స్కాందమహాపురాణాంతర్గత
నాగరఖండంబునం దష్టమాశ్వాసము.

తప్పొప్పుల పట్టి.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౨	౭	చేయూనట్టి	చేయునట్టి
౩	౧౫	జన్య	జన్మ
౬	౨౮	భ్రాతుండై	భ్రాంతుండై
౭	౩౨	యొనరించు కొమ్మ	యొనరించు కొమ్ము
౧౪	౪	నేయు	సేయు
౧౭	౭	తుష్టాత్మ	తుష్టాత్ము
౧౮	౧౭	పాకశాస నుండు	భానుసూనుఁ డిప్డు
౧౯	౬	సవ్యా	సావ్యా
౨౩	౬	యిట్ల	యిట్లు
౩౧	౧౪	తిరిగాద	తిరిగాద
౩౮	౨౬	చింతామణి	చింతామణి
౪౩	౮	నాపాపహ	పాపాపహ
౪౩	౨౦	బింజలాపద	బింజలాపర
౫౧	౧౫	విస్పష్ట	విస్పష్ట
౫౫	౧౩	ఖ్యాలి	ఖ్యాతి
౫౫	౧౪	నమ్రి	నర్మ
౫౭	౭	టోము	ట్టోము
౫౭	౧౫	ఆరిగి	అరిగి
౬౧	౧౨	తదాకృష్ణ	తదాకృష్ట
౬౩	౨౯	స్పహణీయ	స్పృహణీయ
౬౬	౨౪	త్యాజు	త్యాజ్యా
౭౪	౪	పత	పర
౭౪	౧౦	ఛీ	చీ
౭౫	౧౯	రాఁక	రాజీఁక
౭౮	౨౧	తుడ	తుండ
౮౨	౧౨	చదువున్	చరువున్
౯౬	౨౨	క్రీడా	వ్రీడా
౯౭	౧౩	జహ్వ	జిహ్వ
౯౯	౧౪	తాపసియు	తాపసుఁడు
౧౦౩	౨	యోగ్యం	యోజ్యం
౧౧౪	౨	డాయచు	డాయుచు
౧౧౪	౨౨	విపణ్ముల	విపణుల
౧౨౬	౬	త్రిరిపింపు	తిరిపింత్రు
౧౩౩	౨౩	లంధీవఖా	లందీవఖా
౧౫౦	౨౭	సత్యేతరం బులైప్యాంతం	సత్యంబులగు చుఁదత్స్వాంతం
౧౫౨	౧౪	పడి	పడ
౧౫౨	౧౦	తనయు	తనయ
౧౫౮	౨౮	యద్గలం	యగ్గలం
౧౫౯	౧౩	మూండడు	మూండడు
౧౫౯	౨౯	మబ్జ	మబ్బ
౧౬౦	౧	నెపుడు	నెప్పుడు
౧౬౦	౬	నియోజింప	నియోగింప
౧౬౧	౨౦	నిజాసంబు	నివాసంబు
౧౬౩	౮	జలావానం	జలావగాహనం
౧౬౪	౧౪	పోవుట	పోవును
౧౬౪	౧౮	వాడు	వాదు
౧౬౫	౨౫	కొనును	కొనుమ
౧౬౬	౨౬	వివాహో	వివాహా
౧౬౭	౧౨	కటున్	కటిన్
౧౬౭	౧౫	దండము	చందము
౧౬౮	౨౨	దక్కు	దక్కు
౧౬౮	౨౬	బనల్	బనుల్
౧౬౯	౧౮	నూన్నత	నూన్నత
౧౭౦	౧౭	కిల్లు	సిల్లు
౧౭౪	౨౩	మజ్జదుర	మజ్జగద్దుర
౧౭౭	౧	మహా	మహీ
౧౭౭	౨౧	నూత	నూత

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౧౮౭	౧౯	బ్రాహ్ర	బ్రాహ్మ
౧౮౯	౨	బ్రాహణి	బ్రాహ్మణి
,,	౫	దెవరి	కెవరి
,,	౨౧	యెల్లెడఁ	యెల్లెడఁ
౧౭౦	౨౭	నత్త్రిలోక	దత్త్రిలోక
౧౭౧	౨౦	వారలో	వారల్
౧౭౨	౮	పెద్దపేరి అంగు	పేరెలుంగు
,,	౧౮	యెట్లా	యెట్లో
౧౭౪	౧౧	యెటుల	యెటుల
,,	౧౪	నికణ	నికన్
౧౭౫	౨౪	తదనఁతర	తదనంతర
౧౭౬	౧౦	వసుచే	వసువుచే
,,	౨౦	వలికి	పలికి
౧౭౭	౨	నీపగిది	నీపగిది
౧౭౯	౧౭	సేతుని	సేతునని
౧౯౩	౮	దీర్ఘా	దీర్ఘా
౧౯౪	౮	తత్త్రీర్థ	దత్త్రీర్థ
,,	౧౮	దాయకమ్మలు	దాయకమ్ములు
౧౯౪	౨౭	హారమె	హారము
౧౯౫	౬	వాడు	నాడు
౧౯౭	౯	నొసఁగక్	నొసఁగన్
౨౦౩	౧౨	ల్మెట్టు	ల్పెట్టు
౨౦౬	౧౯	నిఁటి	నింటి
౨౧౦	౩	బాదత్రికము	బారత్రికము
౨౧౬	౭	గేయమానుఁ	గీయమానుఁ
౨౧౭	౧౯	నింత	నంత
౨౨౨	౨౫	స్థానమెక్క	స్థానమొక్క
౨౨౪	౧౪	వానతండు	నానతండు
౨౨౬	౧౪	సేనేల	నేనెల
౨౩౦	౨	రుత్సవ	మత్సవ
౨౩౩	౩	డాహోటు	డొహోటు
౨౩౯	౨౧	విహారముల్న ఉప్పుచందలి	విహారియై యచటు రాజిలు
౨౪౦	౨౮	గోం	గోరి
౨౪౧	౧	పాపె	పాపై
౨౪౨	౨	నెఱపం	నెఱపెం
౨౫౦	౧౯	ద్వదళు	దత్పళు



చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.